amaj Foundation Che

అష్టాదశ స్మృతులు

[illegible]

రూ. 50/-

ain. Gurukul Kangri C

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అచ్చ తెలుగు కృతులు పరిశీలనం

7923

DONATION

DONATION

DONATION

DONATION

DONATION

డా॥ కె. వి. సుందరాచార్యులు
ఉపన్యాసకులు
ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల
తిలక్ రోడ్డు, హైదరాబాదు - 500 001.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అచ్చ తెలుగు కృతులు

పరిశీలనం

7923

DONATION

"Forwarded free of cost, and
with the ... Department
of Educ... ... India,
NEW Delhi"

డా॥ కె. వి. సుందరాచార్యులు
ఉపన్యాసకులు
ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల
తిలక్ రోడ్డు, హైదరాబాదు - 500 001.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అచ్చతెలుగు కృతులు - పరిశీలనం

ACCHA TELUGU KṚTULU - PARISEELANAM

ప్రథమ ముద్రణ : 1989

ప్రతులు : 1000

తెలుగు విశ్వవిద్యాలయ ఆర్థిక సహాయంతో ప్రచురితం.

వెల : రూ. 50-00

ప్రతులకు :

కె. వి. లక్ష్మణస్వామి

ఇం. నెం. 23-6-121/2

హరిబావులి, హైదరాబాదు - 500 265.

ముద్రణ : పద్మావతీ ఆర్ట్ ప్రింటర్స్, హైదర్‌గూడ, హైదరాబాదు-500 029.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Studies In Accha (Chaste, Unmixed) Telugu Works

The book entitled "Studies in Accha Telugu Works", a doctoral dissertation is written in three parts.

The first part deals with nature and scope of Accha (Chaste, Unmixed) Telugu, its place in Telugu Literature, the State of Telugu Literature during the productive period of this genre and a brief survey of writers of this literary form.

The Second Part of the book is divided into 6 sub-divisions. Ponnekanti Telagana's 'Yayati Charitram' was the first work to be written in this genre of literature. Arguments are presented to prove this fact. The other sub-divisions deal with the works in Poetry, Prose, Drama, Lexicography and lastly a general survey of known, but lost works of this literary genre. In the sub-division dealing with poetical works an analytical study was made on 8 works based on Ramayana, 9 on Mahabharata, 15 on Bhagavatha/Puranas, 11 on others, 3 Khanda Kavyas (short poems), 3 Dwipadas (Couplets) and 9 Satakas (Poetic Compositions of 100 stanzas) and Stutis (Eulogies). In the prose sub divisions 13 essays, an epistle and a story (containing 100 tales) are studied. Next comes the study of a Drama and a Harikatha. A discussion of 17 Lexicons emerged to supplement the efforts in this literary genre was made in the next sub-division. The second part ends with a general survey made of known, but lost or untraceable works of this literary branch.

In the third Part, The Accha Telugu Poetic diction, the methods that those writers followed in translations, their use of non-native words, poetic acrobatics like

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Chaturvidha Kavitas - Asu, bandha, garbha and chitra kavitas and then lastly the restrictions that the Accha Telugu writers imposed on themselves to show off their erudition and skill have been discussed.

To pen works in Accha Telugu was a novel device. The pioneers of this literary genre were interested more to demonstrate the sweetness of the unmixed, chaste, native tongue rather than an aversion to Sanskrit diction. Their unbounding love towards native tongue was the motive force for sprouting up of this literary genre. It was unfortunately derided and neglected not entirely because of its lapse. All literary forms prevalent, except those based on Pun were introduced into this genre. Perhaps it is one of the causes for the redicule heaped on it leading to total neglect and indifference of this genre. It has its own beauty and charm and if introduced into the courses of study, it would not fail to attract its due attention. All these points have been thoroughly discussed and established in the book.

I hope that literateurs will atleast in future bestow their attention to this neglected genre of writing and research scholars will make a thorough probe into this subject. I conclude with the hope that the known, but seemingly lost or untraceable works will see the light of day and even unknown, unpublished works of this genre will be unearthed.

—Dr. K. V. Sundara Charyulu

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

అంకితం

శ్రీ కల్యాణరామచంద్రస్వామి కైంకర్యంలో తరించి,

కోయిల్ కందాడై వెంకటమ్మ

మాకు___

పోషకత్వ

ధారకత్వ

భోగ్యత్వ

కారకులైన

పితరులు,

కీర్తిశేషులు,



కోయిల్ కందాడై వెంకటకృష్ణమాచార్యులు

గారలకు

సభక్తికంగా సమర్పితం.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సప్తసంతానాల్లో ఒకటైన ఈ కృతి పోషకులు

1. శ్రీ నాగపురి యాదగిరి చారి
శ్రీమతి బాలమణి గారలు
నాదర్‌గుల్, రంగారెడ్డి జిల్లా. రూ. 3000-00

2. శ్రీమాన్ తిరువరంగం పోరెత్తి యాదగిరి స్వామి
శేషకుమారి గారలు
ఏదులాబాద, రంగారెడ్డి జిల్లా. రూ. 2000-00

3. శ్రీ ఎన్. ఆర్. వెంకటేశం గారు
ఉపన్యాసకులు, తెలుగుశాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు. రూ. 1116-00

4. కీ॥ శే॥ శ్రీ చొల్లేటి అంజయ్యాచారి జ్ఞాపకార్థం
భార్య శ్రీమతి చొల్లేటి నర్సమ్మ గారు రూ. 1116-00

5. కీ॥ శే॥ శ్రీ దుల్లూరు వెంకట్రావు గారి
స్మృత్యర్థం కుమారులు
సరూర్‌నగర్, హైదరాబాదు. రూ. 1116-00

6. శ్రీ టి. సుదర్శనాచారి గారు
విశ్వకర్మ, గుల్జార్‌హౌజ్, హైదరాబాదు. రూ. 1016-00

7. శ్రీ కంది నారాయణ, విశ్వనాథం గార్లు
వస్త్రవ్యాపారులు, టొబాకో బజార్, సికింద్రాబాదు. రూ. 1011-00

8. కీ॥ శే॥ శ్రీ మాలె నారాయణ గుప్త
లక్ష్మినర్సమ్మ గారల జ్ఞాపకార్థం కుమారులు
గుమ్మడిదల, మెదక్ జిల్లా. రూ. 512-00

9. శ్రీ తొడిమెళ్ళ భీష్మాచారి గారు
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాదు. రూ. 251-00

10. శ్రీ సన్నిధి కోవెల సుదర్శనం గారు
తెలుగు పండితులు, ప్రభుత్వోన్నత పాఠశాల,
శాలిబండ, హైదరాబాదు. రూ. 251-00

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Dr. N. KRISHNA KUMARI,
Reader,
Department of Telugu,
Osmania University.

Hyderabad,
Dated : July, 1982.

Dr. K. V. Sundaracharyulu's doctoral thesis "A study on the works of Accha Telugu" occupies distinguished and unique place. It can be well said that little research work is carried on this literary form. To some extent it fills the gap hither to felt in the history of Telugu literature. Even in the aspect of language as well, it is novel treatise, which, I feel, is useful for all those engaged in teaching in this aspect of Telugu literature. I wish that the work be printed early. It deserves all encouragement.

Sd/–
(N. KRISHNA KUMARI)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

K. CHAKRAPANI,
Lecturer in English,
A. S. P. Oriental College,
Tilak Road, Hyderabad-500 001. Dated : 6-10-1989.

It is quite an unusual thing that my colleague Dr. K. V. Sundara Charyulu did. He asked to express my opinion about his work "Studies in Accha Telugu Works". I know - the only qualification, I have to give my opinion of his work is patience. I read it patiently consulting him here and there to clear my doubts.

The first task before he took a plunge to pen his monumental thesis was collection of books. This literary form of Accha Telugu had already lost its ground being unjustly derided as a literary gimmick or a futile literary exercise. Accha Telugu works were not hence reprinted. My friend had to go from place to plaoe, tour entire Andhra and some places in Tamilnadu like Madras and Tanjore. While some genial souls came forward to help him, he also had to encounter unshakable indifference and apathy. Promises were made that were not kept up. However, perseverance paid its rich devidends. He could gather enough material to form an opinion and write his thesis.

Dr. Sundara Charyulu's work is original unattempted in the genre of literature. Before the advent of Telagana, the Telugu literature was in Misrandhra, though here and there a few stray stanzas penned entirely in chaste Telugu could be seen. The works were heavily loaded with Sanskrit diction. It occured to Telagana that works written in Chaste Telugu would also equally entertain. He could then show the beauty and melody of Chaste Telugu. That was his aim while he shunned Sanskrit diction, but had no avertion towards it. He had no hesitation to adopt Tatsamas. He was also aware of the fact that rendering proper nouns into Telugu would make matters worse and make the work unintelligible and hence unreadable. His

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

poineering work 'Yayati Charitram' was welcomed with cheers. Immediately many writers inspired by his attempt tried to follow him. Unfortunately some of them had no insight of Telagana. They became more bigoted. They shunned every thing Sanskrit, imposed restrictions galore to the detriment of readability and dragged it to the level of literary circus. However, there are still some works of un-impeachable worth and melody.

Dr. K. V. Sundara Charyulu is himself a pioneer to produce a work on this genre of literature. His object was not to make an in-depth critical study of Accha Telugu works rather than give a general survey of the output. There are lapses - bound to be while treading virgin soil. Each of the sub-divisions in all the three parts of his work allow scope to produce separate dessertations. His attempt was to fill a gap, to ressurect a lost cause, to set aright the record and he did it admirably.

I congratulate him for his book which when published would certainly become basis for other research scholars who encouraged by his attempt would throw more light on this unjustly derided and neglected genre of Telugu literature.

—K. Chakrapani

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డా॥ డి. చంద్రశేఖరరెడ్డి, ఎం. ఏ., పిహెచ్. డి.,
తెలుగు ఉపన్యాసకులు
ఆంధ్ర సారస్వత పరిషత్ప్రాచ్య కళాశాల,
తిలక్‌రోడ్డు, హైదరాబాదు - 1. ఆం. ప్ర.

ఎం. ఏ. పాసై పరిశోధన ప్రారంభించాలనుకోగానే పరిశోధనాంశాల వేటకు బయల్దేరతారు విద్యార్థులు. ఏ విషయాల మీద ఇంతకుముందు పరిశోధన జరిగింది ? ఏం పరిశోధన జరిగింది ? ఏయే విషయాల మీద అసలే పరిశోధన జరగలేదు ? ఇంతకుముందే ఒక విషయం మీద పరిశోధన జరిగే ఉంటే మరో దృక్పథం నుంచో, అందులో చెప్పని విషయాల గురించో పరిశోధన చేయ వచ్చా ? మొదలైన విషయాలతో పాటు ఏ అంశాన్ని తీసుకుంటే వేగంగా ముగించవచ్చు ? తేలిగ్గా పూర్తిచేయవచ్చు ? అన్న విషయాలను కూడా దృష్టిలో పెట్టుకుని ఈ వేట కొనసాగుతుంది. కొంతమంది ఇక పరిశోధనాంశాలే లేవేమో నని దిగులు పడుతుంటారు.

తెలుగు భాషా సాహిత్యాలలో పరిశోధనకు అంశాల కొదువలేదు. జరిగిన కృషి చాలాతక్కువ. పదహారో శతాబ్దంలో ప్రారంభమై ఇప్పటివరకూ నిరంత రాయంగా సాగుతూ వచ్చిన అచ్చ తెలుగు సాహిత్యం మీద ఇదే మొదటి సిద్ధాంత గ్రంథం కావడమే దీనికి ఒక నిదర్శనం. ప్రధాన ప్రక్రియలే అచుంబితంగా ఉండగా సూక్ష్మాంశాల విషయం చెప్పనే అక్కర్లేదు.

అచ్చతెలుగు ఒక విశిష్టమైన ప్రక్రియ. సాహిత్యంలో రచయితలు అనేక రకాల ప్రయోగాలు చేస్తారు. ఈ ప్రయోగ వైవిధ్యంవల్లనే అనేక ప్రక్రియలూ, ఆ ప్రక్రియల్లో శాఖలూ బయల్దేరాయి. ఈ ప్రక్రియల ప్రారంభం కేవలం ఏదో కొత్త ప్రయోగం చెయ్యాలనే రచయిత కుతూహలం వల్ల మాత్రమే జరుగు తుందా, లేక సమకాలీన సామాజిక కారణాలేమైనా ఉంటాయా ? అన్నది కూడా పరిశీలనాంశమే. అచ్చతెలుగు కావ్య రచనకు ఆద్యుడయిన పొన్నిగంటి తెలగన ప్రయోగవైచిత్రే తప్ప మరే కారణమూ చెప్పుకోలేదు. తెలంగాణాలో ఈ రచన ప్రారంభమయింది కాబట్టి, ఇక్కడ మహమ్మదీయ పరిపాలన ఉంది ఉండింది కాబట్టి భాషా విషయంలో ఏదైనా ప్రత్యేక స్పృహ ఏర్పడదానికి అవకాశం ఉందేమో. అయితే అన్వయించదగిన ఆధారాలు అలభ్యం కాబట్టి ఇది సందేహంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాత్రమే ప్రస్తుతానికి మిగిలిపోతుంది. సుందరాచార్యుల వారి ప్రయోగ వాదమే ఇప్పటికి అంగీకరింపబడింది. ప్రారంభమెలా ఉండి ఉన్నా తరువాత మాత్రం ఇది ఒక ప్రయోగంగానే కొనసాగింది. ఆంధ్రదేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ అచ్చ తెలుగు రచనలొచ్చాయి. సంఖ్యాబాహుళ్యం తెలంగాణేతర ప్రాంతంలోనే కనిపిస్తుంది.

ప్రారంభంలో సంస్కృత పద ప్రయోగం లేకుండా తెలుగులో రచన చేయడం ఒక చమత్కారం మాత్రమే అయితే ఆధునిక కాలంలో మాత్రం కొంత భాషాభిమానం ఇటువంటి రచనలకు కారణమయింది. ఎటువంటి భావాల నయినా అచ్చ తెలుగు (దేశి)లో చెప్పవచ్చునని నిరూపించడానికీ, అటువంటి తెలుగు చాలా మధుర మయిందని రుచి చూపించడానికీ కవులు అచ్చ తెలుగు కావ్యాలు రాశారు. పద్య కావ్య రచనకే కాక తక్కిన ప్రక్రియలకు కూడా అచ్చ తెలుగు యోగ్యమయిందేనని నిరూపించే ప్రయత్నం చేశారు.

అచ్చతెలుగు కవులకు భాషాభిమానమే గాని, దురభిమానం మాత్రంలేదు. తమకు అయిదు శతాబ్దాలకు పూర్వమే మొదలయి తమదాకా వచ్చిన తెలుగు సాహిత్యం తత్సమ పద భూయిష్టంగా ఉండగా, సామాన్యులు మాట్లాడే భాషలో కూడా ఈ పదాలు అనివార్యంగా ఒదిగిపోగా, తద్భిన్నంగా రచన చేయడం సామాన్యమయిన విషయమేమీకాదు. పైగా వీళ్ళకు చాల జటిలమైన సమస్యను తెచ్చి పెట్టింది కావ్య వస్తువు. వస్తువును సంస్కృత పురాణేతిహాసాలనుండి తెచ్చుకున్నాక కనీసం పేర్లైనా సంస్కృతంలో లేకుండా రాయడం సాధ్యమయ్యే పనికాదు. అందుకే అక్కడ సడలింపు. దీనివల్ల ప్రయోజనం కొంతే. ఆచార వ్యవహారాలు, మత, సాంస్కృతిక పరిభాష మొదలయినవన్నీ ఇబ్బందులు కలిగించేవే. తద్భవీకరణం ద్వారా వాళ్ళు ఈ సమస్యను పరిష్కరించుకున్నారు. తద్భవీకరణం అంతకుముందు కూడా ఉంది. అయితే అచ్చ తెలుగు కవుల విశిష్టావసరాలు ఈ తద్భవీకరణ ప్రక్రియను విస్తృతపరిచాయి. ఒక తత్సమ రూపానికి ఒకటి కంటే ఎక్కువ తద్భవాలు ఏర్పడ్డాయి. అచ్చ తెలుగు కవుల తద్భవీకరణ ప్రక్రియ ప్రత్యేకంగా పరిశీలించదగిన అంశం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృతంలో సమాస పదాలను అనువదించుకోవడంలో కూడా అచ్చ తెలుగు కవులు రకరకాల ప్రక్రియలు అవలంబించారు. ఇవి కూడా అధ్యయనం చేయదగినవే. అట్లాగే తెలుగులో కొన్ని పదబంధాలను కల్పించారు. వీటి నిర్మాణం కూడా పరిశీలించవలసిందే.

కావ్యానువాద విషయంలో మిశ్రభాషలోకి అనువాదం చేయడానికీ, అచ్చ తెలుగులోకి అనువాదం చేయడానికీ చాలా భేదం ఉంది. అనువాదంలో వచ్చే సమస్యలూ, వాటిని అచ్చ తెలుగు కవులు పరిష్కరించుకున్న తీరూ కూడా పరిశీలించదగిందే.

అన్నిటి కంటే ముఖ్యంగా మతానికీ, తత్వానికీ సంబంధించిన విషయాలు అనేక మౌలిక ప్రశ్నలను లేవనెత్తుతాయి. ఉదాహరణకు భక్తి, పుణ్యం, పాపం, స్వర్గం, నరకం మొదలైన భావాలకు దేశ్యపదాలేమిటి? తద్భవాలు తప్ప దేశ్య పదాలులేవా? ఇది కేవలం తెలుగుకు సంబంధించిన పరిస్థితేనా? ఇతర ద్రావిడ భాషల పరిస్థితి ఏమిటి? ఈ ద్రావిడ భాషలన్నింటిలోనూ వీటి సమానార్థక పదాలు 'కల్పించుకొన్నవి'కాకుండా, ప్రాచీనభాషలో లేకపోయినట్లయితే ఈ మత తాత్విక భావాలు ద్రావిడులు అరువు తెచ్చుకున్నవని భావించాలి. ద్రావిడుల పరంపరాగత మైన మత, తాత్విక విశ్వాసాలు, ఆలోచనలు ఏమిటి? వాళ్ళు అరువు తెచ్చుకున్న వేమిటి? మొదలయిన ప్రశ్నలకు భాషాపరమైన పరిశోధన చాలావరకు సరైన సమాధానాలను చెప్పగలుగుతుంది. ఈ రంగంలో ఇంతవరకు ఎటువంటి కృషి జరగలేదు.

అన్య దేశ్యాల విషయంలో అచ్చ తెలుగు కవుల దృష్టి తెలుగులోకి వచ్చిన సంస్కృతేతర భాషా పదాలన్నీ తద్భవాలేనన్నది. అందుకే వాటిని యథేచ్ఛగా వాడారు.

సుందరాచార్యులుగారు సామాన్య విద్యార్థులలాగా తేలిగ్గా, తొందరగా శ్రమలేకుండా డిగ్రీ తెచ్చుకొనే ప్రయత్నంగా ఈ పరిశోధనను చేపట్టలేదు. ఆయనకు ఈ ప్రక్రియ మీద ఉన్న అభిమానమే ఈ పరిశోధనకు కారణ మయింది. ఆంధ్ర, ఆంధ్రేతర ప్రాంతాలలో తిరిగి ఎంతో విస్తృతంగా సమా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చారాన్ని సేకరించారు. అచ్చ తెలుగు గురించి చెప్పడానికేముంది అనుకునే పరిస్థితుల్లో చూడండి ఎంత ఉందో అని చెప్పి చూపించారు సుందరాచార్యులు గారు. అచ్చ తెలుగులో మూడో నాలుగో గ్రంథాలు మాత్రమే నలుగురికీ తెలిసి ఉండగా దాదాపు నూరు గ్రంథాలను ఆయన పరిచయం చేశారు. సమాచార సేకరణ ఒక యెత్తు. దాన్ని పాఠకులకు ఆకర్షణీయంగా అందించడం మరో యెత్తు. ఈ రెండు పనుల్ని ఆయన అత్యంత సమర్థవంతంగా నిర్వహించారు. ఈ గ్రంథంతో అచ్చ తెలుగు సాహిత్యానికి సంబంధించి ప్రాథమికమైన సర్వే పూర్తయింది. ఇక ఇది ఆధారంగా అనేక దృక్కోణాలనుండి ముఖ్యంగా భాషా, సంస్కృతీ, సాహిత్యాంశాలమీద పరిశోధన సాగాలి. భావి పరిశోధకులకు తమ కృషి ద్వారా ఇంత పెద్ద గనిని తెరచిన సుందరాచార్యులుగారిని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను.

—డి. చంద్రశేఖర రెడ్డి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తొలి పలుకు

విశ్వవిద్యాలయాల్లో పరిశోధక విద్యార్థులకు ఎదురయ్యే ప్రశ్న కొత్త విషయం ఏంచెపుతావు? అనేది. తను శ్రద్ధగా అధ్యయనం చేసిన విషయంగూర్చి చెపితే ఎక్కడో, ఎవరో ఆ విషయం చర్చించారని చప్పరించేస్తారు. అందువల్ల ఆ ప్రశ్న నెదుర్కోవటానికి కొత్త విషయాన్ని గూర్చి విచారించేప్పుడు మా మామగారు 'అచ్చతెలుగు'ను గూర్చి ఎవరూ రాయలేదుకదా! అన్నారు. అప్పుడు యయాతి చరిత్ర, నీలాసుందరీ పరిణయం, అచ్చతెలుగు రామాయణం, వీటిని గురించిన కవుల చరిత్రలు, వ్యాసాలు చదివాను. చిన్నప్పుడు చదువుకొన్న సంస్కృతం ఎంతో ఉపయోగించింది. అదీకాక అచ్చతెలుగు పదప్రయోగం ఇంకా తెలంగాణాలో వాడుకలో ఉండటం, తొలికావ్యం మెదక్ జిల్లా 'పొట్లచెర్వు'లో రావటం, నేనా జిల్లావాణ్ణి కావటం, తొలి అచ్చతెలుగు పరిశోధకుని గౌరవం దక్కించుకోవాలనే పట్టుదలా ఈ సిద్ధాంత వ్యాసం రాయటానికి మరిన్ని కారణాలైనాయి.

ఉస్మానియా విశ్వవిద్యాలయం పిహెచ్. డి. ఇంటర్వ్యూలో ఆచార్య బిరుదురాజు రామరాజుగారు (తెలుగు శాఖాధిపతులు) 'అచ్చతెలుగు పరిశోధన కోసం వివిధ విశ్వవిద్యాలయాల్లో ఐదారుగురు రిజిస్టర్ చేసుకొని మానుకొన్నారు. నీవల్లకాదు' అన్నారు. 'చేస్తేనావంటివాళ్ళే చెయ్యాలి. అవకాశం ఇవ్వండి' అన్నాను. ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారు (డీన్, ఫాకల్టీ ఆఫ్ ఆర్ట్స్) తలూపగానే 'అయితే అచ్చతెలుగు రామాయణాన్ని తీసుకొని యం. ఫిల్. పట్టాకు వ్యాసం వ్రాయ'మన్నారు. రెండేళ్ళలో అది పూర్తిచేసి, "అచ్చ తెలుగుకృతుల పరిశీలనం" అనే ఈ సిద్ధాంత వ్యాసాన్ని పిహెచ్. డి. కి ఎన్నుకొన్నాను. ఈ రెంటికీ ఆచార్య నాయని కృష్ణకుమారిగారే పర్యవేక్షకులు. ఆమె ఉదారత, జిజ్ఞాసాగుణాలు, పండిత పక్షపాతం నేనీ పరిశోధన పూర్తి చేయటానికి కారణాలైనాయి. ఎక్స్టర్నల్ పర్యవేక్షకులుగా వచ్చిన ఆచార్య జి. ఎన్. రెడ్డిగారు మీరు సంస్కృతాంధ్రాల్లో గట్టి పండితులు. కేవలం 'అచ్చ తెలుగు స్వరూపాన్ని' క్షుణ్ణంగా చర్చిస్తే సరిపోయేది. ఇక ముందయినా మీదే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాయక తప్పదు, అని మెచ్చుకొన్నారు. ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తిగారు 'ఔ'నన్నారు. వారి సౌజన్యానికి కృతజ్ఞతలు.

పరిశోధనకోసం తిరుపతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యలిఖిత పుస్తకాలయం, మద్రాసులోని ప్రభుత్వ ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారం, తమిళనాడు ఆర్కీవ్స్, ఆరుద్ర గ్రంథ సంచయం, నెల్లూరు వర్ధమాన సమాజ గ్రంథాలయం, వేటపాలెం సరస్వతీనిలయం, బెజవాడలోని రామమోహన - వెల్దండ గ్రంథాలయాలు, రాజమండ్రి గౌతమీ గ్రంథాలయం, కాకినాడ ప్రభుత్వ ఆంధ్ర సాహిత్య పరిషత్పుస్తకభాండారం, విజయనగరం మహారాజావారిగ్రంథాలయం, హైదరాబాదులోని నిజాం కళాశాల గ్రంథాలయం, ఆంధ్ర సారస్వత పరిషత్తు గ్రంథాలయం ఉపయోగ పడ్డాయి. శ్రీకాకుళంనుండి చెన్నపట్నందాకా పండిత కవులెందరో నాకు ఆతిథ్యవసతి సౌకర్యాలు కల్పించారు. తిరుపతిలో శ్రీమాన్ ఎన్. సి. నరసింహాచార్యులుగారు, మిత్రులు డా॥ కే. జీ. కృష్ణమూర్తిగారు, మద్రాసులో పండిత తీర్థం శ్రీధరమూర్తి, ఆరుద్ర - రామలక్ష్మిగార్లు నెల్లూరులో శ్రీమాన్ —టి. ఎన్. సి. కుట్టిస్వామి అయ్యంగారు, రాజమండ్రిలో చి॥ డి. మురళీధరరావు, కాకినాడలో శ్రీ ఓలేటి అచ్యుత రామచంద్ర మూర్తిగారు, విజయనగరంలో విద్యా ప్రవీణ కె. వి. నరసింహాచార్యులు గారు పేర్కొనదగిన వారు. పాలెం ప్రాచ్య కళాశాల అధ్యాపకులు శ్రీరంగాచార్య, లింగమూర్తి గార్లు, వరంగల్ డా॥ కోవెల సంపత్కుమారాచార్యులు గారు లిఖిత ప్రతులందించి సోదర భావాన్ని వెలువరించారు. గుంటూరు నుండి శ్రీకర్రా ఈశ్వరరావుగారు ఆదిభట్ల నారాయణదాసు అచ్చు తెలుగు గ్రంథాలు దయతో పంపించారు. పురిపండా అప్పల స్వామిగారు దేశ్య ప్రాధాన్యాన్ని తెల్పి మారేపల్లి కవిగారి గ్రంథాలిచ్చారు. పరిశోధనారంభం నుండి పిహెచ్.డి. పట్టా తీసుకొనే దాకా రాత్రింబగళ్ళు నాతో ఉండి, లేఖక - పాఠకత్వాలు నిర్వహించిన సోదరుడు చి॥ కే. ఎస్. రామానుజాచార్యులు. సాధక - బాధకాలను తమ అనుభవంతో ఎప్పటికప్పుడు హెచ్చరించిన మిత్రులు డా॥ ఏ. గోపాలరావు (అడ్వకేట్) గారు.

ఈ వ్యాసాన్ని అచ్చతెలుగు ప్రక్రియకు సంబంధించిన 'ముడి సరుకు' గానే భావించాను. జానపద వాఙ్మయం, వచన వాఙ్మయం మొదలైన ప్రత్యేక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రక్రియా గ్రంథాల వంటిదే ఇది. భావి పరిశోధకులీ గ్రంథాన్ని ఆధారంగా చేసుకొని 'అచ్చతెలుగు స్వరూప-స్వభావాలు' పదబంధాలు, అన్యదేశ్యాలు, బిరుద నామాలు వంటి విషయాలనే కాక ఏ ఒక్క కవి గ్రంథాన్నైనా తీసుకొని పరిశోధన చేయటానికి కావలసిన సమాచారం పొందొచ్చు. అంతేకాక ఆంధ్ర సాహిత్యాధ్యాపకులకు, విద్యార్థులకు 'తెలుగు సాహిత్య చరిత్ర' అధ్యయనంలో మిగిలిపోయిన భాగాన్ని పూరించే గ్రంథంగాను ఇది ఉపయోగపడుతుంది.

పిహెచ్.డి. పట్టాకోసం విశ్వవిద్యాలయానికి సమర్పించినపుడు శిష్ట వ్యావహారికంలోనే దీన్ని సమర్పించాను. కాని ప్రచురించాలను కొన్నపుడు ఆలోచించక తప్పలేదు. చక్కని వాడుక భాషలో ఉంచేనే నేటి పాఠకులు చదువుతారనేది అనుభవ సిద్ధం. అదే విషయాన్ని మిత్రులు, సహాధ్యాపకులు డా॥ డి. చంద్రశేఖర రెడ్డి, శ్రీ కె. చక్రపాణి గార్లతో అన్నాను. నా కోరికను గుర్తించిన మిత్రులు చక్రపాణి గారు మొత్తం గ్రంథాన్ని తిరుగ రాశారు. మూల వ్యాసంలోని ఏ విషయం వదలి పెట్టలేదు. భాష మాత్రమే మారింది. అక్కడక్కడ పద్యాల్లో ఛందో భంగం, వర్ణాధిక్యాదులు మూల గ్రంథాల్లోనే దొర్లాయి. పాఠక-లేఖక దోషాలో, ముద్రారాక్షసాలో అయ్యుంటాయి. వాటి పరిష్కరణకు సాహసించక యథాతథంగా ఉట్టంకించటం జరిగింది. మిత్రులు చంద్రశేఖర రెడ్డిగారు ప్రెస్సు మాట్లాడటం మొదలుకొని గ్రంథం వెలువరచే బాధ్యత వహించారు. బంధ కవిత్వానికి ఉదాహరణ బొమ్మలు చి॥ సుధామ గీసి ఇచ్చాడు. "పద్మావతీ ప్రింటింగ్ ప్రెస్, హైదరాబాదు" అధినేత శ్రీనివాస్ గారు ఓపికతో చక్కగా ముద్రించి ఇచ్చారు. మిత్రులను గురించి ఏం చెప్పినా 'ఆత్మ స్తుతి' అవుతుందని భయపడుతున్నాను.

పట్టా పొందిన తర్వాత ప్రథమంగా 'పొట్లచెర్వు'లో ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా మిత్రులు యాదవాచారి, వారి సహోపాధ్యాయులు సన్మానించారు. పొన్నెకంటి తెలగన నివసించిన చోట మొదటి సన్మానం సార్థకమైందను కొన్నాను. తర్వాత మెదక్మండల సాహిత్య పరిషత్తు కార్యకర్తలు నర్సాపూర్, జోగిపేటల్లో సన్మానించారు. గత సంవత్సరం ప్రకాశం జిల్లా 'కందుకూరు' సాహితీ మిత్రులు "అచ్చతెలుగు ముచ్చట్లు" చెప్పించుకొని సన్మానించారు. ఈ సన్మానాలు గ్రంథ ప్రచురణ ఆవశ్యకతను చాటినై.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధైర్యం చాలక పదకొండేండ్లు గ్రంథ ముద్రణ మానుకొన్నాను. 'ప్రాయ మింతకు మిగుల పై బ్రాలకుండ' చూడాలను కొన్నాను. తెలుగు విశ్వవిద్యాలయం వారి ఆర్థిక సహాయానికితోడు గ్రంథపోషకులుగా మరికొందరు. మిత్రులు ముందుకొచ్చారు. వారిపేర్లు ప్రత్యేక పుటలో చూపాను.

సత్కార్యానికి ఆటంకాలు రావటం సహజం. ఒక సాహిత్య వర్తకుడు 'ఏభై పుటలకు సరిపడే విషయాన్నిస్తాను. ఏడువందల యాభై రూపాయలు పంప' మని రాశాడు. మరో సానుభూతిపరుడు తమ తాతగారి అచ్చుతెలుగు కృతులు పంపుతానన్నాడు. ఎన్ని జాబులు రాసినా జవాబురాలేదు. నాకుతెలియని విషయం వారివద్దలేదని నిర్ణయించు కొన్నాను. తెలిసినన్ని విషయాలు ఇందులో పొందు పర్చాను. ముందు ముందు మరికొన్ని కొత్త పుస్తకాలు దొరికితే భావిపరిశోధ కులు ప్రచురిస్తారు. "కాలోహ్యయం నిరవధిః" అంతా నేనే చేయాలనుకోవటం అత్యాశ. అంతానేనే చేశాననుకోవటం అజ్ఞానం కూడ. ఆంధ్ర సారస్వత పరిషత్తు 1973 లో నాకు ఆశ్రయం ఇచ్చింది. దాని నీడలోనే ఈ గ్రంథం వెలువరిం చటం ఆనందం కలిగిస్తుంది. పూజ్యులు సహృదయులు శ్రీ దేవులపల్లి రామానుజ రావుగారి పండిత పక్షపాతానికి కృతజ్ఞతలు. సహృదయులకు, సాహితీ పరులకు ఈ గ్రంథం ఆనందం కలిగిస్తే నాకృషి సఫలమైనట్టు భావిస్తాను. ఈ వ్యాస రచనలో నాకు సహాయ సహకారాలందించిన కవి పండితులకు, సహృదయ మిత్రులకు, కృతజ్ఞతలు.

శుక్ల విజయదశమి

9-10-1989 **కె. వి. సుందరాచార్యులు**

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రశంసాశీస్సు

శా॥ ఏదో బుట్టువుకాదు సార్థకముగా ఎం.ఏ. డిగ్రి పీహెచ్‌డి యన్
సాధింపంగను నచ్చదెల్గు పదముల్ సంశోధనం బందు నా
మోదించెన్ గద యూనివర్సిటియు నీమోదంబు నామోదమే
శ్రీదేవీప్రియ! సుందరాఖ్య గొనుమాశీః పుష్పముల్ యిచ్చితిన్
నాదౌవాక్ ప్రియమున్ శతాయువుగ నందంబొప్ప నారోగ్యమున్

1-1-1979 నీ శ్వశురుడు—

శాతాపురము తి.న.చ. వేంకట రంగాచార్యులు

ప్రశంస

మ॥ ఆచార్యత్వము శోభిలంగనపురా! యచ్చంపు యీ తెల్గువె
ల్గే చోద్యంబగు భంగినొప్పగను కోర్కెల్పండు శోధించి భా
షాచారిత్రము పెంపుచేసితిరి ధీశాలీ! నమోవాకముల్
ఆచార్యుండన నిట్లుగావలదె కావ్యానంద సంధాయియై

తే॥ అచ్చతెలుగు ముచ్చట్లను మెచ్చురీతి
వచ్చి వినియెడి శ్రోతల కచ్చుపడగ
వింగడించిన తీరు నవీనమగుచు
సుందరాచార్య! మాకు నానందమొసగె

5-3-1989 అలంకారం కోటంరాజు

కందుకూరు అధ్యక్షుడు, ఆహ్వానసంఘం

తే॥ అచ్చతెలుగు ముచ్చట్లు మాకంద జేసి
హితము గూర్చినయట్టి పండిత వరేణ్య!
నేటిసాయం సమయమున నేస్తులైన
సుందరాచార్య! తమకిదె వందనమ్ము

—భాషాప్రవీణ

5-3-89 పులి సుధాకరరావు

కందుకూరు తెలుగు పండితుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంకేత పదసూచి

అచ్చతెలుగు ఋతుసంహారము	- అచ్చ. ఋతు.
అచ్చతెలుగు రామాయణము	- అ. రా.
అప్పకవీయము	- అప్ప.
అభిజ్ఞాన శాకుంతలము	- అభి.
అయోధ్యాకాండము	- అయో.
ఆది పర్వము	- ఆది.
ఉత్తరార్ధము	- ఉ.
ఋతుసంహారము	- ఋతు.
ఆంధ్రకవి సప్తశతి	- ఆం.క.స.
ఆంధ్ర పద నిదానము	- ఆం.ప.ని.
ఆంధ్ర పద పారిజాతము	- ఆం.ప.పా.
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాదమి	- ఆం.ప్ర. సా.అ.
ఆంధ్ర భాషా భూషణము	- ఆం.భా.భూ.
ఆంధ్ర భాషార్ణవము	- ఆం.భా.
ఆంధ్రుల చరిత్ర - సంస్కృతి	- ఆం.చ.సం.
ఆంధ్రుల సాంఘిక చరిత్రము	- ఆం.సా.చ.
కవి కర్ణ రసాయనము	- కవి.క.ర.
కళాపూర్ణోదయము	- కళా.
కళావతీ పరిణయము	- కళా.ప.
కావ్యాలంకార చూడామణి	- కా.చూ.
కుమార సంభవము	- కు.సం.
చిలువ పడిగె రాతేని చరితము	- చి.ప.రా.చ.
చూడుడు	- చూ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దశరథ రాజ నందన చరిత్రము	- ద.రా.నం.చ.
దాశరథి చరిత్రము	- దా.చ.
దేశ్యనామార్థ కోశము	- దే.నా.కో.
నిర్వచనోత్తర రామాయణము	- ని.ఉ.రా.
పద్యము	- ప.
ప్రకరణము	- ప్ర.
ప్రభావతీ పరిణయము	- ప్రభా.
పారిజాతాపహరణము	- పారి.
పీఠిక	- పీ.
పుట	- పు.
పూర్వార్థము	- పూ.
భాగము	- భా.
భాగవతము	- భాగ.
బాలకాండము	- బాల.
మను చరిత్రము	- మను.
యయాతి చరిత్రము	- యయాతి.
యుద్ధకాండము	- యుద్ధ.
రఘువంశము	- రఘు.
రసిక జన మనోభిరామము	- రసి.
రాఘవ పాండవీయము	- రా.పా.
రుక్మిణీ పరిణయము	- రుక్మి.ప.
రుక్మిణీ పరిణయం (కళ్యాణము)	- రుక్మిణీ.
లక్షణ సార సంగ్రహము	- లక్షణ.
వసుచరిత్రము	- వసు.
విజయనగర సంస్థానము-ఆంధ్రవాఙ్మయ పోషణము	- వి.న.సం.
వృషాధిప శతకము	- వృషా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శతక కవుల చరిత్ర	- శ.క.చ.
శుద్ధాంధ్ర ఋతుసంహారము	- శు.ఋ.
శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నైషధము	- శు.ని.నై.
శుద్ధాంధ్ర మేఘ సందేశము	- శు.మేఘ.సం.
శృంగార శాకుంతలము	- శృం.శా.
సమగ్ర ఆంధ్ర సాహిత్యం	- స.ఆం.సా.
సర్వమధురము	- సర్వ మ.
సంచిక	- సం.
సంపుటము	- సంపు.
సారస్వత నీరాజనము	- సా.నీ.
సారంగధర చరిత్రము	- సా.చ.
సింహాచల మాహాత్మ్యము	- సింహా.
సీతా కల్యాణము	- సీతా క.
స్వీయ చరిత్రము	- స్వీయ.
సుందరా కాండము	- సుంద.
హరిశ్చంద్ర చరిత్రము	- హరి చ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయ సూచిక

వ. సంఖ్య. పుట.

మొదటి భాగం

1. అచ్చతెలుగు స్వరూప స్వభావాలు ... 1
2. తెలుగు సాహిత్యంలో 'అచ్చతెనుగు' స్థానం ... 8
3. అచ్చతెలుగులో రచనసాగిన కాలం ... 12
4. అచ్చతెలుగు కవులు - వారి జీవిత విశేషాలు ... 17

రెండవ భాగం

1. మొట్టమొదటి అచ్చతెలుగు కావ్యమేది ? ... 35
2. పద్యకావ్యాలు
   - అ. రామాయణ కథాత్మకాలు ... 42
   - ఆ. భారత కథాత్మకాలు ... 70
   - ఇ. భాగవత, పురాణ కథాత్మకాలు ... 105
   - ఈ. ఇతర కృతులు ... 155
   - ఉ. ఖండకావ్యాలు ... 181
   - ఊ. ద్విపద కావ్యాలు ... 188
   - ఋ. శతకాలు / స్తుతులు ... 195
3. గద్యభాగం
   1. కథలు ... 218
   2. వ్యాసాలు, పీఠికలు ... 220
4. దృశ్యభాగం
   1. నాటకం ... 226
   2. హరికథ ... 228
5. నిఘంటువులు

మూడవ భాగం

1. భాషానువాద పద్ధతి ... 263
2. అన్యదేశ్యాలు ... 269
3. చతుర్విధ కవిత్వాలు ... 274
4. నిషేధాలు ... 284

సూచికలు ... 289

అచ్చతెలుగు కృతుల పట్టిక ... 308

సంప్రదించిన గ్రంథాలు, పత్రికలు ... 316

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అచ్చ తెలుగు కృతులు - పరిశీలనం

మొదటి భాగం

ఉ. చల్లని వెన్నెలల్ చిలుకు చందురు చందము హాయిహాయిగా
మొల్లపు మల్లెతావులు గుబుల్కొను పోలిక మెల్లమెల్లగాఁ
దెల్లముగాఁ జవుల్ గొలుపు తేనియ తీరునఁదియ్య తియ్యగా
నుల్లముఁ గొల్లగొంపఁగడు నొప్పెడు నచ్చ తెనుంగు బాపురే ![1]

ఇటువంటి అచ్చ తెలుగును గుర్తించటం పన్నెండో శతాబ్దంలోనే జరిగింది.[2] ప్రత్యేకంగా అచ్చతెలుగులో కావ్యరచన పదహారో శతాబ్దంలోగానీ ప్రారంభం కాలేదు. లాక్షణికులు, కవులు నిర్వచించిన అచ్చతెలుగు స్వరూపం ఈ విధంగా ఉంది.

అచ్చ తెలుగు స్వరూప, స్వభావాలు :

నన్నయ తిక్కనాదులు 'తెనుంగునన్ మహాభారత సంహితారచన' 'ఆంధ్రావళి మోదముం బొరయునట్లుగ' సాగిస్తామని చెప్పారే కాని, తెలుగుభాషను గూర్చి మరేమీ చెప్పలేదు. నన్నయ తిక్కనల నడిమి కాలపు కవులు కవిరాజ శిఖామణి నన్నెచోడుడు, పాల్కురికి సోమన తమ కావ్యాలలో వాడిన భాషను 'జాను తెనుగు'[3] దేశి[4] అని పేర్కొన్నారు. కాని నన్నెచోడుడు తన 'కుమార సంభవం'లో వాడిన భాష నన్నయాదులు వాడిన సంస్కృత మిశ్రమైన తెలుగే. కాబట్టి జాను తెనుగంటే అచ్చతెలుగు కాదనీ, నన్నయాదుల మిశ్రాంధ్రానికీ దానికీ భేదంలేదనీ తేలుతున్నది. పాల్కురికి సోమన 'బసవ పురాణం'లో "అరూఢ గద్య పద్యాది ప్రబంధ-పూరిత సంస్కృత భూయిష్ఠ రచన"[5] కంటే "సరసమై బరగిన జాను తెనుంగు"[6] కావ్యరచనకు శ్రేష్ఠమని చెప్పి పూర్వ కవులు వాడిన మిశ్రాంధ్రాన్నే వాడాడు. అయినా పాల్కురికి సోమన 'వృషాధిప శతకం'లో "బలుపొడ తోలు చీరయును..."[7] అనే పద్యాన్ని జాను తెను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గన్నాడు. ఈ పద్యాన్ని పరిశీలిస్తే, సోమన 'బసవ పురాణం'లో గానీ నన్నె చోడుడు 'కుమార సంభవం'లోగానీ చెప్పిన జాను తెనుగుకు, ఈ పద్యంలోని జాను తెనుగుకు సంబంధం కనిపించదు. ఈ పద్యంలోని భాషను మనం అచ్చ తెనుగనవచ్చు. పాల్కురికి సోమన నాటికి 'అచ్చతెనుగు' అనేమాట వాడుకలో లేదు. తత్సమ శబ్దాలేవీలేని దేశ్యపద బహుళమైన భాష 'జాను తెనుగ'ని శతకంలో పాల్కురికి సోమన పేర్కొన్నా, అదే మాటను 'బసవ పురాణ' భాషకు కూడా వాడటంవల్ల సాంకేతికంగా ఈ పదానికి ప్రత్యేకమైన పారిభాషి కార్థం లేకుండా పోయింది అందువల్లే ఈ 'జాను తెనుగు' అనే మాటకు బదులుగా తత్సమేతర పదాత్మకమైన తెలుగుకు మరోపేరు ఆవశ్యకమైంది. అందుకే మూల ఘటిక కేతన 'అచ్చ తెలుగు' అనే పదాన్ని సృష్టించాడు.

తిక్కన సోమయాజి తన 'నిర్వచనోత్తర రామాయణం'లో తాను వాడదల్చుకొన్న భాషా నియమాలను తెల్పుతూ 'విద్వాంసుల మనములు వికసించు నట్లు, ఇంపారెడు పలుకులను హృదయమునకు హత్తుకొనునట్లు ప్రయోగింతు[8]'నని చెప్పి, దేశ్యాలయిన తెలుగు మాటలను ఎక్కువగా వాడి భావగాంభీర్యాన్నీ, కావ్య గౌరవాన్నీ ఇనుమడింపచేశాడు. 'నిర్వచనోత్తర రామాయణం' 'భారతా'లలో తిక్కన రచనను గమనిస్తే కేవలం దేశ్యపదాలను వాడి భావ గాంభీర్యాన్ని ప్రకటించిన పద్యాలెన్నో కన్పిస్తాయి. ఒక విధంగా ఎటువంటి భావాలనైనా వ్యక్తీకరించటానికి, మహా కావ్య రచనకు దేశ్య శబ్దాల ప్రయోగాన్ని సమర్థ వంతంగా చేయవచ్చుననీ ఆ భాషకు అటువంటి శక్తి ఉందనీ నిరూపించాడు. బహుశః అందుకే తిక్కన సోమయాజి శిష్యుడైన కేతన తన 'ఆంధ్ర భాషా భూషణం'లో అంతకు ముందెవ్వరూ చెప్పని 'అచ్చ తెనుగు'ను నిర్వచించి ఉదాహరణం చూపించాడు.

శ్రీనాథాదులు తమ రచనల్లో భాషావిషయాలను గురించి మాట్లాడిన వాళ్ళు కాదు. శ్రీకృష్ణదేవరాయలు సంస్కృతాంధ్రాల్లో సమానంగా కవిత్వం చెప్ప గలిగిన కవికి గండపెండేరం ఇస్తానని ప్రకటించాడనీ, అప్పుడాయన సభలో అల్లసాని పెద్దన తెలుగు సంస్కృత కవితారీతులను 29 పాదాల ఉత్పల మాలికలో[9] వివరించాడనీ చెప్తారు. ఈ ఉత్పల మాలికలో 16 పాదాలు అచ్చ తెలుగు కవితా ధర్మాలను వివరిస్తాయి. మృదుమధురాలయిన భావాలను కేవలం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు మాటల్లోనే చెప్పాలని పెద్దన అభిప్రాయ పడ్డాడు. అంతకుముందే కేతన 'అచ్చతెలుగు'ను నిర్వచించి ఉండటంవల్ల ఈ రచన అంతా సంస్కృత పద ప్రయోగం లేకుండానే జరిగింది. ఈ ఉత్పల మాలికను చూసే అడిదం సూరకవి తన 'కవి జనరంజనము'లో పై కవితా ధర్మాలనే చెప్పాడు. ఆయన పేరుతో ప్రచారంలో ఉన్న ఉత్పల మాలిక పెద్దన తోవలోనే నడిచింది.[10] సూరకవి తన తాత అడిదం బాలభాస్కర కవి "శుద్ధాంధ్ర రామాయణ ఘటనా వైదుషీ ధురంధరుడ"ని చెప్పుకొన్నాడు. ఈ గ్రంథాన్ని సూరకవి చూచి వుంటాడు. అందుకే తన ఉత్పల మాలికలో సంస్కృత పదాలను వాడలేదు. పై కవుల ప్రయోగాల్ని పరిశీలిస్తే 'జానుతెనుగు', 'దేశి', 'అచ్చతెనుగు' అనే మాటలు కొంత అస్పష్టంగానే వున్నట్టు కన్పిస్తాయి.

తెలుగు లాక్షణికులలో నన్నయ్యే మొదటి వాడనీ, ఆయన 'ఆంధ్రశబ్ద చింతామణి' మొదటి వ్యాకరణమనీ కొందరు భావిస్తున్నారు. అది నన్నయ రచన అన్న విషయంలో సందేహాన్ని ప్రకటించే వాళ్ళూ వున్నారు. అయితే ఈ వ్యాకరణంలో అచ్చతెనుగు ప్రస్తావన లేదు. తెలుగు భాషకు తొలి వ్యాకరణంగా తన 'ఆంధ్ర భాషాభూషణా'న్నే కేతన పేర్కొన్నాడు. 'ఆంధ్ర శబ్ద చింతామణి' దీనికంటే ముందుదని భావించే వాళ్ళు 'ఆంధ్ర భాషా భూషణం' తెలుగుభాషకు తెలుగులో రాసిన మొదటి వ్యాకరణంగా పేర్కొంటారు. కేతన 'ఆంధ్ర భాషా భూషణం'లో తెలుగు భాషా పదాలను తత్సమము, తద్భవము, అచ్చతెలుగు, దేశ్యము, గ్రామ్యము అని అయిదు భాగాలుగా వర్గీకరించాడు.[11] 'అచ్చతెనుగు'కు 'తల, నెల, వేసవి, గుడి, మడి, పులి, చలి' మొదలైన పదాలను ఉదహరించి ఎల్లవారికి తెలిసే ఈ పలుకులు 'అచ్చతెనుగ'న్నాడు.[12] దేశ్యాన్ని 'దేశితెనుగులు దేశ్యంపు తెనుగులు' అని రెండుగా విభజించి ఉదాహరణాలతో వివరించాడు.[13] అచ్చ తెలుగు కావ్యాలను పరిశీలిస్తే వాటిలోని భాష కేతన తెల్పిన ఈ అచ్చ తెనుగు మాత్రమే కాదు. ఆయనే "తత్సమంబు దక్క తక్కిన నాలుగు అచ్చ తెనుఁగులందు రఖిల జనులు"[14] అని చేసిన అచ్చతనుగు విభాగమే అచ్చతెలుగు కావ్య రచనా భాషకు సంబంధించింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కేతన మార్గాన్నే అనుసరించిన విన్నకోట పెద్దన తన 'కావ్యాలంకార చూడామణి'లో తెలుగు మాటలను తత్సమము, తద్భవము, సహజాంధ్ర దేశ భవము, దేశ్యోద్భవము, గ్రామ్యము అని అయిదు విధాలుగా వర్గీకరించాడు.[15] ఈయన దేశ్యాన్ని చెవులకు తీయదనం గలిగించేదీ, తెలుగుదేశంలో వ్యవహరింప బడేదీ అయిన అన్యదేశ భాషా పదాలని వివరించాడు.

కం॥ శ్రేయములై బహు దేశా
నేయములై చక్కదనము నెఱదనములునై
యా యా నెలవులఁ జెవులకుఁ
దీయములగు పలుకులెల్ల దేశ్యములరయన్.[16]

పెద్దన దృష్టిలో అచ్చతెనుగు పదాలు తత్సమ, తద్భవ, దేశ్యాలలో చేరక సహజాంధ్ర దేశభవాలలో చేర్తాయి.[17] కేతన 'అచ్చతెనుగు' అన్నదాన్నే పెద్దన 'సహజాంధ్ర దేశభవము' అన్నాడు. తెలుగుదేశంలో వ్యవహారంలో వుండే అన్యదేశ్యాలను పెద్దన దేశ్యాలన్నాడు. అచ్చతెలుగు కావ్యాల్లో పెద్దన దేశ్యమని వ్యవహరించిన అన్యదేశ్యాలూ, సహజాంధ్ర దేశభవాలూ కూడా కలసి కన్పిస్తాయి.

'ఆంధ్ర శబ్ద చింతామణి'లో 'తజ్జా సమాచ దేశ్యాగ్రామ్యా చేయం చతుర్విధా భవతి' అని తెలుగు పదాలు నాలుగు విధాలుగా వర్గీకృతమయ్యాయి. తన గ్రంథాన్ని కూడా 'ఆంధ్రశబ్ద చింతామణి' అని చెప్పుకున్న అప్పకవి దీన్నే అనుసరించి నాలుగు విధాలుగా విభజించాడు. తనకు ముందే కేతన, పెద్దనలు వివరించిన 'అచ్చతెనుగు'ను అప్పకవి పేర్కొనలేదు. కాని దేశ్యాన్ని శుద్ధాంధ్రము, అన్యదేశజాంధ్రము' అని విభజించాడు.[18] పూర్వ లాక్షణికుల లక్షణాలను, పొన్నిగంటి తెలగన 'యయాతి చరిత్రా'న్ని అప్పకవి చూచి నప్పటికీ 'అచ్చతెనుగు' అనే ప్రత్యేక విభాగాన్ని చెప్పలేదు. ఇతని దృష్టిలో పూర్వులు చెప్పిన 'అచ్చతెనుగు' 'దేశ్యం' దేశ్యంలోనే అంతర్భవిస్తాయి.

కవిసార్వభౌముడు కూచిమంచి తిమ్మకవి తన 'లక్షణసార సంగ్ర హం'లో—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం॥ సూరి జనుల్లోక వ్యవ
హారంబగు బాస దేశ్యమంద్రదదియె హితం
బారగ నచ్చతెనుంగని
యారూఢిగఁ గొందఱందు రగజాధీశా।[19]

లోక వ్యవహారమైన భాషే దేశ్యమని పండితులంటారు. దీన్నే కొందరు 'అచ్చ తెను'గంటారు అని చెప్పి ఉదాహరించక మానివేశాడు. అంటే అప్పకవి మతాన్నే సమర్థించాడన్నమాట.

'ఆంధ్రశబ్ద చింతామణి'ని అనుసరించిన తెలుగు వ్యాకరణాలన్నీ దేశ్యాన్నే 'అచ్చతెనుగ'నీ ఆ రెంటికీ భేదం లేదనీ భావించాయి. ఈ మార్గంలో ఇటీవలి వ్యాకర్తల్లో పేర్కొనదగిన పరవస్తు చిన్నయసూరి తన 'బాల వ్యాకరణం'లో 'తెలుగునకు వర్ణములు ముప్పదియాఱు'[20] అని అచ్చతెలుగు కావ్యాల్లోని బాషా వర్ణాలనే చూపించి "త్రిలింగదేశ వ్యవహార సిద్ధంబగు భాష దేశ్యంబు"[21] అని తెలుగుదేశంలో వ్యవహారంలో ఉన్న భాష దేశ్యమని నిర్వచించాడు. తరువాత అచ్చిక పరిచ్ఛేదంలో "సంస్కృత సమేతరంబైన ఈ భాషయచ్చ యనంబడు"[22] అని సూత్రించి తత్సమాలు తప్ప సంస్కృతభవ, ప్రాకృతసమ, ప్రాకృతభవ పదాలుకూడా తెలుగులో ప్రయుక్తమై అచ్చతెలుగు అవుతుందని వివరించాడు. చిన్నయసూరి చెప్పిన సూత్రానికి అనుగుణంగానే అచ్చతెలుగు కావ్యాలలో వాడిన భాష కన్పిస్తుంది. తననాటికి వున్న తెలుగు సాహిత్యాన్నంతా పరిశీలించాడు కాబట్టి పూర్వకవుల అచ్చతెలుగు కావ్యాలలోని భాషకు తగిన నిర్వచనాన్నే చిన్నయసూరి అందించాడు. అన్యదేశ్య పదాలను కావ్యాలలో వాడుతూ వున్నప్పటికీ వాటిని ప్రత్యేక విభాగంగా వ్యాకర్తలు గుర్తించలేదు. కొంతవరకు కేతన పెద్దనల దేశ్య విభాగం అన్యదేశ్యాల్ని సూచిస్తుందే తప్ప స్పష్టంగా వివరించలేదు. అప్పకవి తిమ్మకవులు అన్యదేశ్యాలను ఆంధ్ర దేశ్యాలుగానే పరిగణించారు. చిన్నయసూరి దీని ఊసే ఎత్తలేదు. ఏతావతా పందొమ్మిదవ శతాబ్దానికి తత్సమాలు, గ్రామ్యాలు తప్ప మిగిలిన పదజాలమంతా 'అచ్చతెలుగు'గా లాక్షణికులు గుర్తించారు. చిన్నయసూరికంటే కేతన అన్యదేశ్యాన్ని అధికంగా కల్పుకున్నట్టు గుర్తించవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆధునిక యుగంలో అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు, మారేపల్లి రామ చంద్రశాస్త్రి, నారు నాగనార్య మొదలైనవారు ఎక్కువగా 'అచ్చతెనుగు' కావ్య రచన చేశారు. పురాణేతిహాసాదులలోని కథనే ఇతి వృత్తంగా తీసుకున్నపుడు పొన్నిగంటి తెలగన నియామాలనే వీరు అనుసరించారు. అక్కడక్కడా వాడ వలసిన కొన్ని నామవాచకాలు, బిరుదులు మాత్రం తత్సమంలో వాడి తక్కిన దంతా అచ్చతెనుగే వాడారు. వ్యవహారంలోవున్న పదజాలాన్నే గ్రహించి అన్ని రకాల భావాలనూ, రసాలనూ వ్యక్తం చేయటానికి ప్రయత్నించారు. ఆది భట్ల నారాయణదాసు 'అచ్చ తెనుగు' ను దేశ్యం అనే అర్థంలో 'నాటు తెలుగు' అని వ్యవహరించాడు. "ఇద్దరు ముగ్గురు వేల్పులం గూర్చి తప్ప దక్కిన వేల్పులం గూర్చి నాటు పల్కులు లేమిన్నట్టి వేల్పునుడువు లన్దమకుఁదోచినట్లు తెలుఁగు మాటలల్లు వారు తారుమారు చేయవలసి వచ్చెన్గాని నేల దినుసులన్నిటి న్గూర్చిన పలుకులకు నాటు తెలుఁగున గొదువ సుంతయులేదు."[23] అని దేశీయ మైన ఇతి వృత్తాన్ని గ్రహించి రచన చేస్తే దానికి తెలుగు మాటలేచాలని నారా యణదాసు అభిప్రాయపడ్డాడు. లేని మాటను కల్పించుకోవలసి వచ్చినపుడు సంస్కృతాది అన్య భాషాపదాలను తద్భవాలుగా మార్చుకోవటం కన్నా, తెలుగు పదాలనే సృష్టించుకొని భాషకు పుష్టిని చేకూర్చాలని నారాయణదాసు ఉద్బో ధించాడు. చివరికి అనువాదాలు చేసేటప్పుడు కూడ మూలంలోని భావాలను తెలుగుమాటల్లోనే వ్యక్తంచేయవచ్చునని చెప్పాడు. షేక్స్పియర్, కాళిదాసు, వ్యాస, వాల్మీక్యాదుల పద్యాలను అనువదించి చూపించాడు.

అచ్చతెనుగంటే సంస్కృత సమాలుకాని తక్కిన పదజాలమంతా (అన్య దేశ్యాలతో సహా). అయితే తెలుగు కావ్యరచనలో ఇతి వృత్తమంతా సంస్కృత సాహిత్యం నుంచే వచ్చింది. కాబట్టి పాత్రల పేర్లు, బిరుదులు సంస్కృతంలోనే వుండటం, వాటిని మార్చి కృతకమైన పద బంధాలను కల్పిస్తే ఇంపుగా లేక పోవటం, అర్థావగతికి ఆటంకం కలగటం మొదలైన కారణాలవల్ల ఆ మేరకు సంస్కృత శబ్దాలను అంగీకరించటం జరిగింది. తొలి అచ్చ తెలుగు కావ్యకర్త పొన్నిగంటి తెలగన 'యయాతి చరిత్ర' పీఠికలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం॥ తెను(గునకు మాలు పేళ్ళిడి
పెన(చిన విన(గూడదనుచు బిరుదులు పేష్మన్
మును వేల్పు బాస వెంబడి
నునిచెద(గాదనకుడయ్య యుల్లము లందున్.[24]

అని ఈ విషయాన్నే తెలియచేశాడు. దాదాపు అచ్చ తెనుగు కావ్యకర్తలందరూ ఈ విషయంలో తెలగననే అనుసరించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. తెలుగు సాహిత్యంలో 'అచ్చతెనుగు' స్థానం

క్రీస్తు శకారంభం నుండి పదవ శతాబ్ది వరకు తెలుగు జనవ్యవహారంలో మాత్రం వుండేది. సాహిత్యస్థితి కెదుగలేదు సంస్కృత ప్రాకృతాలు రాజాస్థానాలలో ఆదరింప బడుతుండేవి. తెలుగునకా గౌరవం కలుగలేదు. ఆ పరిస్థితి ఒక్క తెలుక్కేగాదు. కొన్ని శతాబ్దుల తేడాతో దేశీయ భాషలన్నీ అదే స్థితిలో వున్నాయి. రాజరాజ నరేంద్రుని ప్రోత్సాహంతో మొదటగా నన్నయ 'తెనుంగునన్ మహా భారత సంహితా రచన బంధురుడ'య్యాడు. తెలుగుకు సాహిత్య స్థితికలిగిన ఈ దశ తొలిదశ. రెండు శతాబ్దాల తరువాత తిక్కన నన్నెచోడాది శివకవులు తెలుగును 'జానుతెనుగు'గా కూర్చుటకు ప్రయత్నించారు. వాళ్ళు చాలవరకు దేశ్యపద జాలాన్ని తమ కావ్యాలలో ఉపయోగించారు. సంస్కృత పద సముదాయాన్ని తగ్గించారు. తెలుగు వికాస పరిణామంలో ఇది రెండవ దశ. తర్వాత వచ్చిన శ్రీనాథాదులు తెలుగుకు సంస్కృతంతో సమాన ప్రతిపత్తి కల్పింప దల్చుకొని కొంత వెనకడుగు వేసినా, పదహారో శతాబ్దంలో పొన్నెకంటి తెలగనాదులు తమ భాషా స్వరూపాన్ని సంపూర్ణంగా ఆవిష్కరించ దలచి, తత్సమాన్ని బహిష్కరించి కేవల దేశ్యపదజాలంతోనే కావ్యాలల్లటం మొదలెట్టారు. తెలుగు భాషాభివృద్ధిలో ఇది మూడవదశ. ఈ క్రమంలో ఈ దశకు తెలుగు సాహిత్యంలో ప్రాధాన్యమేర్పడ వలసిఉంది. కాని దురదృష్ట వశాత్తూ తెలుగు దేశపు పండితుల, ప్రభువుల పరభాషా వ్యామోహంవల్ల తెలుగు సాహిత్యంలో ఇవి ఉత్తమ, మధ్యమ, అధమ దశలుగా భావింప బడ్డాయి. అచ్చతెనుగు ప్రక్రియ అధమ కావ్యప్రక్రియగా భావింప బడింది.[1]

ఆంగ్లం రాజభాష, బోధనా మాధ్యమంగా ఏర్పడిన గత శతాబ్దం వరకూ సంస్కృతం అభ్యసించిన వారు మాత్రమే పండితులుగా ఆదరింపబడేవారు. సాంఘిక, రాజకీయ, ఆర్థిక కారణాలవల్ల తెలుగువాళ్ళు ఆంగ్లాన్నభ్యసించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగుతో పాటు సంస్కృతాన్నీ నిరాదరించసాగారు. అప్పుడు స్వదేశీయ భాషోద్యమాలు బయలుదేరాయి. తిరిగి తెలుగు వాళ్ళను భాషాభిమానులుగా చేశాయి. మళ్లీ అచ్చతెనుగు ప్రక్రియలో గ్రంథ రచన సాగింది. అయినా అచ్చతెలుగుకు రావలసిన గౌరవం రాలేదు. కొందరు పండితుల సానుభూతిని మాత్రమే పొందగలిగింది.

మచ్చ వెంకటకవి "శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన కుశ చరిత్రము"నకు పీఠిక రాసిన పూండ్ల రామకృష్ణయ్య, 'అచ్చాంధ్ర నిర్గద్య నిరోష్ఠ్య సారంగధర చరిత్ర'కు పీఠిక రాసిన కే. బి[3] 'అచ్చాంధ్ర నిరోష్ఠ్య నిర్గద్య దాశరథ చరిత్ర'కు పీఠిక రాసుకొన్న కృతికర్త అబ్బరాజు హనుమంత రాయశర్మ పాకయాజి[4], అచ్చతెలుగు సాహిత్యాన్ని చిత్ర కవిత్వ ప్రధానమైందిగా పేర్కొన్నారు. చిత్రకవితలో శబ్ద, అర్థ, ఉభయ చిత్రాలలోను ఇది శబ్ద చిత్రానికి పరిమితమవ్వటమేకాక, శబ్ద చిత్రంలోగల గర్భ, బంధ, నియమ కవిత్వాలనే విభాగాల్లో 'నియమ' కవిత్వంగా మాత్రమే పేర్కొనబడింది.

"శ్లేష కవిత్వమువలెనే కేవల మచ్చతెలుగు కవిత్వమును ఆంధ్ర వాఙ్మయమునకంతగా నుపయుక్తము కాదనుకొనియెద" అని అభిప్రాయపడ్డాడు జాస్తి శ్రీరాములు చౌదరి. 'అచ్చతెలుగు కావ్యములు పాఠకుల మనముల కింపు నింపవు. కాని యచ్చ తెలుగుభాష మృతినొంద కుండుటకు కారణములగును"[5] అనీ అన్నాడు.

అచ్చతెలుగు రచనను 'నియమ' రూపమైన చిత్ర కవితగా భావించలేదు వీరేశలింగం పంతులు. ఈ ప్రక్రియలోనూ ధారాళమైన సహజమైన శైలినుపయోగించి పాఠకులను రంజింపవచ్చునని తమ 'రసిక జన మనోరంజనము'ను చదివిన వాళ్ళు అట్లాగే భావించారనీ చెప్తూ "ఇది యచ్చ తెలుఁగు పుస్తకమైనను చెప్పకపోయిన పక్షమున చదివెడు వారికది యచ్చ తెలుఁగుగా గనపడక మిశ్ర కావ్యము వలె ధారాళముగా నడుచును" అని అన్నాడు.[6]

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి "మాటలాడిన వడువున అచ్చ తెలుఁగు పద్యములు ధారాళముగా నుండు' అని భావించి 'ఆనందోదయము'ను రచించాడు.[7]

ఆదిభట్ట నారాయణదాసు "జాత్యముగామి నొప్పయిన సంస్కృత మెయ్యెడ జొప్ప"నని అన్న తిక్కన వలెనే "అతుకులుంచక పద్యము లల్ల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలయు, రసము చెరపక యమకము చెప్పవలెను. ఆంధ్ర కృతులలో ననవసర ముగా గీర్వాణము జొన్పరాదు" అని చెప్పి "తెలుగు పలుకు చేను వలనుగాఁ బెరుగదు, వేల్పునుడుపు కలుపుఁ బెరుకకున్న"[8] అనే అభిప్రాయంతో తాము రాసిన సాహిత్యాన్నంతా 'నాటు తెలుగు'లోనే రాసి చూపారు.

నారు నాగనార్యుడు "అచ్చ తెలుఁగన్న నాకిచ్చమెచ్చువచ్చు, తన తల్లి బాసఁ బేరాసను జదువరి యొకడు గలుగు; తన బాసయు, తన సీమయు, తన తల్లియు నొక్క టెగగ" భావించి అచ్చ తెలుగులో కావ్యాలల్లాడు.

అయితే స్వభాషాభిమానంతో అచ్చ తెలుగు ప్రక్రియ సాగినా, కొందరనుకొనేటట్లు ఇది సంస్కృత భాషా ద్వేషంతో బయలుదేరింది కాదు. ప్రాచీనార్వాచీన కవులందరూ సంస్కృతాన్ని సశాస్త్రంగా చదువుకొన్నవారే. తద్భవములు మార్చుకొనవలసినపుడు సంస్కృతం తెలీకపోతే వీలుకాదు. పైగా తెలగనాది మహాకవులు బిరుద నామాలుగా తత్సమాల్నే గ్రహించటం సంస్కృతంపై వాళ్ళకున్న గౌరవాన్నే సూచిస్తుంది. నారాయణదాసు లాంటి అతివాదులు కూడా సంస్కృతాన్ని చేర్చి తెలుగును సంకర పరచరాదనే భావించారు. వీళ్ళందరూ స్వయంగా సంస్కృతంలో మహా కావ్యాలు రాయగలిగిన పండిత కవులు. అందువల్ల అచ్చ తెలుగు ప్రక్రియ తెలుగు భాషా పరిపూర్ణతను చాటటానికీ, భాషాభిమానంతోనూ సాగిన ప్రక్రియ అనటం సమంజసం.

నిజానికి అచ్చ తెలుగు సహజమైన భాషా ప్రవాహం. కృతకమైన మిశ్రాంధ్రాని కలవాటు పడిన తెలుగు సాహితీ మూర్తులు దీన్ని కృతక భాషగా పరిగణిస్తున్నారు. సంస్కృతాన్ని పరిహరించినా అన్య భాషా పదాల్లేవా అంటున్నారు. ప్రపంచ భాషలను పరిశీలించిన భాషా శాస్త్రజ్ఞులు అన్యభాషా సాంకర్యం లేని స్వచ్ఛమైన భాష ఏదీ లేదనీ ఏక కంఠంగా నిర్ణయించారు. అందువల్లే అచ్చ తెలుగులోను ద్రావిడ భాషా కుటుంబపునుడులు, అన్యదేశ్యాలు తప్పనివయ్యాయి. భారత రామాయణాది ఇతిహాస కథలను గ్రహించి కావ్యాలల్లటం వల్ల ఆయా పద జాలాన్ని అవసరమైనంత వరకు అచ్చ తెలుగు కవులు వాడుకున్నారు. తెలగన బిరుదు నామాల్ని గ్రహించడం ఇందువల్లే. కేతన "తల్లి సంస్కృతంబు యెల్ల భాషలకును, దాని వలన కొంత గానఁబడియె, కొంత తాన కలిగెనంతయు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నేకమై తెనుఁగు బాసనాఁగ వినుతికెక్కె"10 అని తెలుగు భాషా ప్రత్యేకతను పేర్కొని, ఆ భాషా గుణాన్ని "తేటనాడిన దేశ్యంపు తెలుఁగులయ్యె" అనీ వివరించాడు.

తెలుగు సాహిత్యంలో నేటివరకూ అచ్చ తెలుగు సాహిత్యం అనాదృత వాఙ్మయంగానే పరిగణింపబడుతోంది. దీనికి కారణం- ఈ ప్రక్రియ ఆరంభం నుండే కవులు నియమ బాహుళ్యాన్నేర్పరచుకొని రాయబూనటం. అయితే మిశ్రాంధ్రంలోనూ నియమ కవిత్వం వుంది. మహారాశిగా ఏర్పడిన తెలుగు సాహిత్యంలో లెక్కకు రాక, అదీ అచ్చ తెలుగులాగానే అనాదృతంగా పరిగణింప బడుతోంది. ఐదు వందల సంవత్సరాల్లో అచ్చ తెలుగులో వెలువడిన గ్రంథాలు తెలిసినవీ, తెలియనివీ నూటయాభై కి మించిలేవు. వాటిలో సుమారు యాభై వరకూ నిఘంటువులే. ప్రసిద్ధులైన రచయితల ప్రబంధాలు కొన్ని నిరోష్ఠ్య నిర్వచనాది నియమభూయిష్ఠాలు.

నియమ భూయిష్ఠాలైన కావ్యాలనొదిలేసినా, తక్కిన రసవత్కవితా పఠన పాఠనాల్లో లేకా, పండితుల సానుభూతిని పొందకా మరుగున పడిపోయింది. ఏ ప్రక్రియ అయినా ప్రచారంవల్లనే గౌరవస్థితిని పొందుతుంది. ప్రచారం లేకే జానపద సాహిత్యం, వేమన పద్యాలూ నిన్నమొన్నటి దాకా అనాదృత వాఙ్మయం గానే పరిగణింపబడ్డాయి. ప్రచారానికో సాధనం పఠన పాఠనాలు. అందువల్లనే అచ్చ తెలుగు కృతులకు పీఠికలు రాసిన పండిత కవులందరూ ప్రథమశాస్త్ర పరీక్షకో, పట్ట పరీక్షకో పాఠ్యంగా నిర్ణయింపవలసిందని ప్రభుత్వం వారిని కోరవలసి వచ్చింది. కాని ప్రయోజనం లేకపోయింది. పఠన పాఠనాది ప్రచారంలేక అచ్చ తెలుగు ప్రక్రియ తెలుగు సాహిత్యంలో అనాదృతంగా మిగిలి పోయింది.

——

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. అచ్చ తెలుగులో రచన సాగిన కాలం

సమకాలీన తెలుగు సాహిత్యం స్థితి

ఏ భాషలో అయినా సాహిత్య ప్రాదుర్భావం సరళమైన భాషలో జరిగి పోనుపోను జటిలతను సంతరించుకుంటుంది. ఆది కావ్యమైన రామాయణ మంత సరళము, సుందరమైన కావ్యం సంస్కృత సాహిత్యంలో మరిలేదు. అలాగే నన్నయ భారతం కూడ ప్రసన్న కథా కలితార్థయుక్తమైంది. తెలుగు భారత రచనాకాలంలో భావం ప్రధానమై సరళంగా లలితంగా సాగిన భాష శ్రీనాథునితో ప్రౌఢమైంది. నాచన సోమనాదులు పదబంధ సౌష్ఠవాన్ని పాటించారు. పెద్ద నాదులు గూఢమయవస్తు కావ్యాలను వెలయించారు.

పదిహేనవ శతాబ్దం నుండి తెలుగు కవులు, సాహిత్య పోషకులు కొత్త పద్ధతినే కావ్యాలు వెలయించారు. అందువల్లే సంకుసాల నృసింహకవి 'కవికర్ణ రసాయనము'ను "అద్భుతముగా నెరిగింతు రతీంద్రియార్థముల్ ఘనమతులెల్ల వారికి నకారణ బంధులుగారె సత్కవుల్"1 అని చెప్పి తన కావ్యంలోని శృంగార వర్ణనలు చవిచూసిన యతి విటుడవుతాడనీ, వైరాగ్యవర్ణన విన్న విటుడు యతి అవుతాడనీ, అంతటి ప్రతిభతో కావ్యాన్ని రాస్తానని ప్రతిజ్ఞ చేసి నిర్వహించాడు.2 కేవల కల్పనా కథలు కృత్రిమ రత్నాలని, పురాణకథలు పుట్టు రత్నాలనీ, అందువల్ల పూర్వవృత్తాన్ని కల్పనా విభూతితో సానలదీరిన జాతి రత్నంగా తన 'వసుచరిత్ర'ను రాయబూనినట్లు రామరాజ భూషణుడు చెప్పుకొన్నాడు. ఇలాంటి ప్రతిజ్ఞలు చేయటానికి కవికుండవలసిన గూఢాహంకారం పుష్కలంగా వున్నరోజులవి. పింగళి సూరన కూడ 'వసుచరిత్ర'ను మించవలెననే కేవలం కల్పనలతో కూడిన 'కళాపూర్ణోదయము'ను రచించాడు. కృతిభర్త నాదెండ్ల కృష్ణ భూపతి "అత్య పూర్వకథా సంవిధాన వైచిత్రి మహనీయముగ రచింపు"3 మని కోరగా సూరన అపూర్వ ప్రయోగంతో కావ్య రచన చేశాడు. ఆకువీటి పెద వేంకటాద్రి విభుడు కోరగా శబ్దశాస్త్ర పాండిత్య పాటవం ప్రదర్శిస్తూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"రాఘవ పాండవీయము" అనే ద్వ్యర్థి కావ్యాన్ని రచించాడు సూరన. తన కావ్యంలో శ్లేషను నాలుగు రకాలుగా వుపయోగించి నాలుగు ఆశ్వాసాలలోనూ రామ భారత కథ-ను జోడించాడు.

అచ్చ తెలుగు కావ్యప్రాదుర్భావం: నూతన ప్రయోగ దృష్టి

పదహారో శతాబ్దంలో పొన్నెకంటి తెలగన కూడ తనకు పూర్వమందున్న కావ్యాల్లో అచ్చతెనుగు పద్యమొకటున్న నే హెచ్చని యాడునపుడు కొత్తమెల్ల నచ్చతెనుగున కూరిస్తే దాంట్లోని చందమెరిగిన పాఠకులు మెచ్చుకుంటారనీ, అబ్బుర పడ్తారనీ అచ్చతెనుగులో మొట్టమొదటి ప్రయత్నంగా 'యయాతి చరిత్రము'ను రాశాడు.[4] మరింగంటి అప్పన, ఇబ్రహీం కుతుబ్‌షా, అమీన్‌ఖాన్ మొదలైన వారందరు అచ్చ తెనుగునే ఇష్టపడ్డారు. విజయనగరంలో భువన విజయంకన్న తమ ఆస్థానం ప్రత్యేకతను సంతరించుకోవాలనుకున్నారు. శ్రీకృష్ణదేవరాయలు 'దేశ భాషలందు తెలుఁగు లెస్స' అని చెప్పినా, అతడు, అతని ఆస్థాన కవులు వాడిన భాష మిశ్రాంధ్రం. తెలుగు భాషాభిమానంతో అచ్చ తెలుగు కావ్యాలను రాయాలనుకున్న కవులకు తెలుగుదేశ సుల్తానులైన కుతుబ్ షాహీ రాజులు, ముఖ్యంగా ఇబ్రహీం కుతుబ్‌షా, మీర్‌జుమ్లా అమీన్‌ఖానులు ప్రోత్సహించారు. సాహిత్య చరిత్ర కారులంతా ఆ యుగాన్ని నూత్న ప్రయోగ కాలంగానే పేర్కొన్నారు.

ఇబ్రహీం కుతుబ్‌షా విజయనగరంలో తలదాచుకొన్నప్పుడు తెలుగు రాజుల ఆదరాన్నీ, తెలుగువారి వంటకాలనీ చవిచూసినవాడు. తెలుగు కవితాగాన మధుర్యాన్ని గ్రోలినవాడు; అంకితాల సంప్రదాయాన్ని తెలుసుకొన్నవాడు; సంస్కృత పదబంధ మిశ్రాంధ్రం కొంత కటువుగా తోచి తేట తెనుగున కవిత చెప్తే ఎలా ఉంటుందో వినాలని ఉవ్విళ్ళూరినవాడు.[5] అందువల్లే ఆయన అచ్చ తెలుగు కావ్యరచనకు ప్రోత్సాహాన్నిచ్చాడు. తాను తెలుగువాడు కాదు, సంస్కృతాభ్యాసం తగినంత లేదు, తెలుగు తీయదనాన్ని అనుభవించాడు. పైగా ఆ కాలపు నూత్న ప్రయోగదృష్టి ఆయన్నీ పనికి పురికొల్పింది. అప్పటికి చిన్న వాడైన మరింగంటి సింగరాచార్యులు కూడ తర్వాత అచ్చ తెలుగులో నిరోష్ఠ్య నియమంతో 'సీతా కల్యాణము' రాశాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ కాలంలో కవులు నూత్న ప్రయోగాన్ని చేపట్టటం, పోషకులు ప్రోత్స హించటం జరుగుతూ వుండేది. ఆనాటి ఉర్దూ సాహిత్యంలోను 'దక్కనీ ఉర్దూ' అనే నూత్న ప్రయోగం ప్రవేశ పెట్టబడిందని గోలకొండ కుతుబ్‌షాహీల చరిత్ర ఋజువుచేస్తోంది.[6]

తరువాతి కాలం

క్రి. శ. 1690 నుండి 1760 వరకు జీవించి, వివిధ ప్రక్రియల్లో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన కవిసార్వభౌముడు కూచిమంచి తిమ్మకవి. 'నీలాసుందరీ పరిణయము' 'అచ్చతెలుగు రామాయణము' అనే రెండు కృతుల్ని శుద్ధాంధ్రంలో రచించాడు. ఆ కాలంలో తెలుగు వారికి సుఖశాంతులు లేవు. అప్పటి తెలుగుదేశం విదేశీయుల దాడికి గురి అయింది. పాలకులు తమ ఇష్టాను సారంగా పన్నులు వసూలు చేసేవారు.[7] శతక రూపంలో అప్పటి కవులు దేశ దుస్థితిని భగవంతుడికి విన్నవించుకున్నారు.[8] మత సహనం శూన్యమయింది. ప్రభువులు ప్రజల ఇక్కట్లను గమనించకపోవటంచేత ప్రజలు తమ శక్తి సామర్థ్యాల మీదే బతకాల్సి వచ్చింది. కవుల్లోని సాంఘిక చైతన్యం వారి రచనల్లో ప్రతి ఫలించింది.

అయితే కొన్ని సంస్థానాలు సాహిత్యసేవ చేస్తూనేవున్నాయి. గద్వాల సంస్థానం రామాయణ భారతాది పురాణాలకు యథా శ్లోకానువాదాలు చేయించింది. మైసూరు, మధుర సంస్థానాలు వచన రచనలను వెలయించాయి. తంజావూరు సంస్థానం గేయ నాటకాలను రచింపించింది. పెద్దాపురం, విజయనగరం ప్రాచీన ధోరణి ప్రబంధాలను రాయించాయి. పీఠాపురం సంస్థానం తిమ్మకవి మొదలైన కవి పండితులచే సాహిత్యసేవ చేయించింది. ప్రబంధాల్లోని ప్రాచీన మహా పురుషులను నాయకులుగా చేసి రంకుశాస్త్రాలు కూడా వెలువడ్డాయి అనటానికి నిదర్శనం 'అహల్యా సంక్రందనము', 'శశాంక విజయా'లు.

కవులు పామర వ్యవహారాలను తీసుకొని పద్యాలల్లారు. శతకాలు, చాటువులు, వీరగాథలు వచ్చాయి. తిమ్మకవి లాక్షణికు డవటంవల్ల ప్రౌఢ సంస్కృత పదబంధాల్ని కూర్చి ప్రబంధాన్ని రాసినా, ప్రజలకు సన్నిహిత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైన దేశ్యంలో రామాయణాన్నీ, నీలపెండ్లిని రచించాడు. పామరులకు భగవంతుడు తప్ప వేరేపాలకులు లేరని చెప్పినట్లు భావించవచ్చును. రాజుల నతడు నిందించాడు.[9]

తిమ్మకవి కాలంలో తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలకు తగు ప్రోత్సాహం, సాంఘికంగా కొంత సానుభూతి లభించి అచ్చతెలుగు రచనకు దోహదం కల్గింది.

ఆధునిక కాలం :

ఆధునిక కాలంలో వీరేశలింగం పంతులుతో సాహిత్య విమర్శకులు మొదలవుతారు. ఈ కాలంలో సి. పి. బ్రౌను, మెకంజీ, వారాదరించిన దేశీయ పండితులు ప్రాచీనాంధ్ర సాహిత్యాన్ని వెలికి తీసి, వెలువరించి, అందులోని ప్రతిభా పాండిత్యాలకు నివాళి పట్టారు.[10] సాహిత్యం అందరికీ అందుబాటులోకి రావటంతో కవులు తమ శక్తిసామర్థ్యాలను చూప ఉత్సహించారు. ఆశువు అవధానాలు మెండైనాయి. వాటికై శాస్త్ర పాండిత్యాన్నీ, సాహిత్య పరిచయాన్నీ పెంచుకోసాగారు. ఈ యుగారంభంలో వున్న తెలుగు కవులందరూ 'సంస్కృతాంధ్రాల్నీ, వ్యాకరణాది శాస్త్రాల్నీ బాగానేర్చుకున్నవారు. దేశభక్తుల ప్రబోధాలు వారిలో జాతీయతను పెంపొందించాయి. తెలుగు భాషకు గౌరవ స్థానం కలగాలనీ, ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పడాలనీ వారు అభిప్రాయపడసాగారు. సంస్కృత పండితులైన తెలుగుకవి పండితులు సంస్కృతసాహిత్యంలో వున్న ప్రక్రియలను మించేట్లు తెలుగులోను అన్ని ప్రక్రియలు ప్రదర్శింపవచ్చు అన్న ఆలోచనతో అచ్చతెలుగు ప్రక్రియకు పచ్చని పందిరివేశారు. ఒక్క కందుకూరి వీరేశలింగం పంతులే అచ్చతెలుగులో నాలుగు ప్రబంధాలు రాశాడు.

ఆకెళట్ట నారాయణదాసు ఋగ్వేద మంత్రాలు మొదలుకొని అత్యాధునికమైన వ్యాసంవరకు 'నాటు తెలుగు'లో రాశాడు. పోను పోను నియమ బాహుళ్యంతో అచ్చతెలుగు కావ్యరచన సాగింది. ఈ రచనలో ఆధునిక కవులు ఆశ్చర్యకరమైన నేర్పును చూపించారు. శుద్ధాంధ్రము, నిర్గద్యము, నిరోష్ఠ్యము నిరూష్మములు, ఏకాదశాక్షరీ నియమాలను చేర్చి కవి సార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి 'శాకుంతలము'ను రచించాడు. ఆకాలంలో 'కావ్యం ఎలాం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టిది?' అన్నది చర్చనీయాంశంకాదు. 'ఎన్ని నియమాలు కలది?' అనే విషయమే ప్రధానమైంది. ఆ పండిత కవులయ దాసు శ్రీరామ కవి అచ్చతెలుగులో 'అభిజ్ఞాన శాకుంతల'మనే నాటకం రాశాడు. 'గౌరమ్మపెండ్లి'ని హరికథగా నారాయణ దాసు విరచించాడు. ఆధునిక కాలంలో ఇట్లా అచ్చతెలుగు రచన శాఖోప శాఖలుగా విస్తరించడానికి కారణం పండితులలోని పాండిత్య ప్రకర్ష, పోటీ, భాషాభిమానం, జమీందారులు అధికారులు వాళ్ళ కొనర్చిన సన్మానాలు.

రెండో ప్రపంచ యుద్ధం నాటికి (1942-45) ఆంగ్లేయ విద్యా విధానం మన దేశంలో పెరికి వేయరానంతగా నాటుకుపోయి, దేశీయులకు ప్రాచీన సాహిత్యాన్ని, శాస్త్రాలను అభ్యసించాలనే ఓపికనే హరించివేసింది. ఆంగ్ల సాహిత్యం, శాస్త్ర విజ్ఞానం మన వాళ్ళ నాకర్షించాయి. ఆ సాహిత్య పఠనం, ప్రపంచంలోని వివిధ ఉద్యమాల ప్రభావంతో అచ్చతెలుగు ప్రక్రియ అడుగంటింది. ఒకరిద్దరు పట్టుదలతో రాసినా పాఠకులు లేరు. ఆర్థికంగా ఎదగ దలచిన జాతి, పారిశ్రామికంగా ముందడుగు వేయ ప్రయత్నించటంవల్ల సాహిత్యాధ్యయనానికి సమయం కరువైంది. అలాంటి సమయంలో, ఆలోచనకు సమయం వెచ్చించటం వ్యర్థమని సాధారణ పాఠకులు భావించారు. సాహిత్య విమర్శలకు కొంతవరకు సంస్కృతాధ్యయనం, శాస్త్ర పరిచయం తక్కువవటంతో తెలుగు వాళ్ళైనా, వాళ్ళకు తెలుగు అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. దాంతో అచ్చ తెలుగు ప్రక్రియను సంపూర్ణంగా చిత్ర కవిత్వంగాను, కృత్రిమంగానూ భావించసాగారు. ఈ భావం సాధారణ పాఠకులలో వ్యాపించి అచ్చ తెలుగందే వారు మొహం పక్కకు తిప్పుకోసాగారు.

ఏ సాహిత్యంలో అయినా కొంత చిత్ర కవిత్వముండటం సర్వసామాన్యం. ఇది మర్చిపోయి అచ్చ తెలుగుతు సాహిత్యమంతా చిత్ర కవిత్వంగా ఎంచటం సరైన పనికాదు. ఈ ప్రక్రియలో 'యయాతి చరిత్రము'లాంటి రసవత్కావ్యాలెన్నో వున్నాయి. అచ్చతెలుగును చిత్ర కవిత్వంగా భావించటంతో పాఠ్యాలలో ఈ కావ్యాలను బహిష్కరించటం జరిగింది. ఇలా సాగిన నిరాదరణ విశ్వ విద్యాలయాలకూ పాకింది. తెలుగు సాహిత్య పరిశోధన ఆరంభమై మూడు దశాబ్దాలైనా, నాల్గైదు పరిశోధనా పీఠాలున్నా అచ్చ తెలుగు ప్రక్రియపట్ల నిరాదరణ అదే పద్ధతిలో కొనసాగింది.

——

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. అచ్చ తెలుగు కవులు - వారి జీవిత విశేషాలు

1. పొన్నికంటి తెలగనార్యుడు (1550-1600)

ఈయన అచ్చ తెలుగు కవులలో ఆద్యుడు. గోల్కొండ పాలకుడైన ఇభరాముషాహ పాలనలో వున్నవాడు. మీర్‌జుమ్లా అమీనుఖాన్ అనే సర్దారు ప్రోత్సాహంతో 'యయాతి చరిత్ర'ను రచించాడు. ఆశ్వాసాంత గద్యంలో 'శ్రీ మదన గోపాల మంత్ర ప్రసాద లబ్ధ సారస్వతుడ'నని, 'సుకవి జనవర్ణనీయవచో విభవుడ'నని 'భావనామాత్య తనూభవుడ'నని, పొన్నికంటి వంశ్యుడ'నని, 'తెలగనార్యుడ'నని మాత్రమే తెలుపుకొన్నాడు. 'యయాతి చరిత్రము' మొదటి ఆశ్వాసం 51 వ పద్యంలో అమీనుఖాను కుమారుడైన ఫాజిల్‌షా సిరంగరాయల వద్దకు వెళ్ళినట్లుగా ప్రస్తావనవుంది. అందువల్ల శ్రీరంగ రాయలు విజయనగరానికి రాజయిన తర్వాత ఇబ్రహీంషా మరణానికి ముందు 1574-81 మధ్యకాలంలో 'యయాతి చరిత్రము' రచింపబడినట్లుగా తెలుస్తుంది. తెలగన 17 వ శతాబ్దారంభమువరకు జీవించినట్లు ఊహింపవలసిందే కాని యితర ఆధారాలేమీలేవు. పీఠిక 16 వ పద్యంలో 'పొట్లచెర్వు'ను పేర్కొనడంవల్ల, గోలుకొండ చేరువలోనున్న నేటి 'పొటంచెఱ్వు' ఇతని నివాసమని విమర్శకులు భావిస్తున్నారు.

మరింగంటి అప్పనగారు తెలగనకు ఆప్తమిత్రుడని గ్రంథములోని పీఠిక తెల్పుతోంది.

2. మరింగంటి సింగరాచార్యులు (16 వ శతాబ్ది ఉత్తరార్ధం)

'తిరువేంగళాచార్యుల పుత్రుడు, తిరుమల దేశికుల పౌత్రుడు, మౌద్గల్య మహర్షి సగోత్రుడు. శ్రీ లక్ష్మీనృసింహావతార వేంకటేశ్వర వరప్రసాద లబ్ధ

AKP-2

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సకలైశ్వర్యధురీణుడు', 'ప్రసిద్ధ సారస్వత శారదా ప్రశ్న వివరణ శత ఘంటావధాన ఓష్ఠ్యేతర అష్టభాషా విశేష' ఇత్యాదులు ఈయన బిరుదులు.

ఈయన 'దశరథరాజనందన చరి'త్రాది వింశతి ప్రబంధ నిర్మాత, ఇబ్రహీం కుతుబ్‌షా దగ్గర మన్ననలందిన మరింగంటి అప్పనగార్కి ఆరవ తమ్ముడు. 'శుద్ధాంధ్ర నిరోష్ఠ్యసీతా కల్యాణము' ఈయన అచ్చ తెలుగు కృతి. మిర్యాలగూడెం తాలూకా వాడపల్లి నృసింహస్వామి ఆలయానికి స్థానాచార్యులుగా వున్నారు. ఈయన తెలుగులో నిరోష్ఠ్యరచనకు, చతురర్థక కావ్య నిర్మాణానికి ఈయనే ఆద్యుడు.

3. గణపవరపు వేంకట కవి (1650-1720)

ఈయన 'వేంకటేశ్వర ఆంధ్రము' అనే అచ్చ తెలుగు నిఘంటు కర్త. క్రీ.శ. 1674 లో తంజావూరు పాలకుడైన ముద్దళగిరిని ఆశ్రయించి 'విద్యావతీ దండకము' చెప్పటంవల్ల ఈయన దక్షిణదేశంలో జీవితం గడిపినట్లు చెప్పవచ్చు. ఈయన గొప్ప లాక్షణికుడు. ప్రబంధ రాజవేంకటేశ్వర విజయ విలాసాది ప్రబంధాలు, 'ఆంధ్రకౌముది', 'ఆంధ్రద్విరూపకోశము', 'ఆంధ్ర ప్రయోగ రత్నాకరము' మొదలైన శాస్త్రగ్రంథాలను రచించాడు. గద్యలో 'పెరంబూదూరి యతిరాజాచార్య వర్య-కరుణా కటాక్షము వలన ఆంధ్ర కవితా సామ్రాజ్య దురంధురుడనని', 'నందవర కులము'న జన్మించినట్లు, 'వాసిష్ఠ గోత్రుడన'ని, 'ఆశ్వలాయన సూత్రుడన'ని చెప్పుకొన్నాడు.[2] తల్లిదండ్రుల పేర్లు చెప్పలేదు కానీ, తన తండ్రి కార్యదక్ష ప్రవీణుడు, 'కామినీ జనపంచబాణుడు', అఖిల రాజన్యులొసగిన - మత్త సింధుర సైంధవాందోళికాది వస్తు ప్రశస్తి కలదనీ, 'సకల కళా విచక్షణు'డనీ చెప్పుకొన్నాడు.

'అమరకోశం'లో లా అచ్చతెలుగు నిఘంటువును నూట ఇరవైతొమ్మిది సీస పద్యాలలో వర్గ విభజన చేశాడు ఈయన.

4. కవి చౌడప్ప (17 వ శతాబ్ది)

కవి చౌడప్ప సీసములు' అనే ముప్పయి సీసాల నిఘంటు కర్త ఈయనే అని విమర్శకుల అభిప్రాయం. ఆ అభిప్రాయం సరైంది అయితే, ఈయన మట్ల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనంత భూపాల, తంజావూరి రఘునాథ నాయకుల పలుకుబడిలో, వారి ఆస్థానాలలో పేరు గాంచిన వాడు. పద్యమగు నిఘంటువులలో తొలి నిఘంటు కర్త ఈయన. దీనిలో శుద్ధ దేశీయ పదాలకే కాక, అచ్చతెలుగులో వాడబడిన అరబీ, పారశీక, ఉర్దూ పదాలకు అర్థాలీయబడ్డాయి. ఈయన నిఘంటువులో కప్పుమెయి రేని పేరిట ముప్పయి సీసాలు ఆంధ్రమున చెప్పినట్టు ఆరంభ పద్యం తెలియ చేస్తుంది. అందువల్ల కృతి ముప్పయి పద్యాలే.

5. మరింగంటి నరసింహాచార్యులు (17 వ శతాబ్దం)

ఈయన 'చిలువ పడిగె రాతేని చరితము'ను రచించినాడు. మౌద్గల్య గోత్ర సంజాతుడు, రంగమవ్వ వేంకటవరుల పుత్రుడు. అచిత్యమలగె ఈయన పితామహుడు, శింగరగురుడు ప్రపితామహుడు. దేవరకొండ తాలూకా కనగల్లు ఈయన నివాసం. సిరిసెనగండ్ల లక్ష్మీనరసింహస్వామి ఆరాధకులు వీరు. 'శల్వ పిళ్ళ రాయ చరిత్రము', 'నందనందనశతానందము', 'కృష్ణవిలాసము' మొదలైనవి ఈయన ఇతర కృతులు. గ్రంథం చివర గద్యరూపంలో రాసిన పద్యాన్ని బట్టి, చివరరాసిన ఒక వాక్యాన్నిబట్టి పన్నెండు రోజుల్లో 'చిలువ పడిగె రాతేని చరితము' ఈయన రాసినట్లుగా తెలుస్తున్నది. మరింగంటి అప్పన, సింగరాచార్యులు మున్నగువారు ఇతనికి నాల్గైదు తరముల పూర్వులు.

6. కూచిమంచి తిమ్మకవి (1690-1760)

ఈయన తల్లిదండ్రులు లచ్చమ్మ, గంగన్నలు; పినతండ్రులు జగ్గన, సింగన, నరసన్నలు; తమ్ములు సింగన, జగ్గన, సూరనలు: భార్య బుచ్చమ్మ; తిమ్మసచివుడు పితామహుడు. ఈయన కౌండిన్య సగోత్రుడు. ఈయన సోదరుడైన జగ్గన కుమారులు తిమ్మన, సింగన అనేవాళ్ళు ఈయనకు లేఖక పాఠకులు. పిఠాపురానికి చేరువనున్న 'కందరాద' ఇతని జన్మభూమి. ఇష్టదైవతము పిఠాపురంలోని కుక్కుటేశ్వరస్వామి. గురువు దెందులూరి లింగనారాధ్యుడు.

పిఠాపురపు మహారాజు రావు నీలాద్రి మాధవరాయనృపతి ఈయనకు 'కవి సార్వభౌమ' అనే బిరుదాన్నిచ్చాడు. 'అచ్చతెలుగు రామాయణము', 'నీలా సుందరీ పరిణయము' అనేవి ఈయన రెండు శుద్ధాంధ్ర కృతులు. 'రుక్మిణీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిణయము,' 'చిరవిభవ శతకము', 'రసికజన మనోభిరామము' సింహాచల మాహాత్యము', 'లక్షణసార సంగ్రహము' మొదలైనవి ఈయన ఇతర కృతులు.

ఏనుగు లక్ష్మణకవికి సమకాలికుడు - మిత్రుడు ఈయన.

7. పైడిపాటి లక్ష్మణకవి (17 వ శతాబ్ది అంతము)

కౌండిన్యసగోత్రీకుడు, ఏకాంబరమంత్రి పుత్రుడు, మహేశ్వర భక్తుడు అయిన పైడిపాటి లక్ష్మణకవి 'అచ్చతెలుగు నిఘంటువు'ను అమర కోశంలాగ రచించాడు. ఇటీవలివరకు ఇది పఠన పాఠనాల్లో ఉన్న గ్రంథం. అడిదము సూరకవి ఈ గ్రంథానికి పూరణంగా 'ఆంధ్రనామశేషము'ను రచించటంవల్ల ఆయనకన్న లక్ష్మణ కవిపూర్వుడు.

8. వైదరసు అప్పకవి (1710 ప్రాంతం)

చారిత్రకుల అభిప్రాయంలో ఇతడు అడిదం సూరకవికి సమకాలికుడు. 'భళిర కరివేల్పు శతకము'ను అచ్చతెలుగులో శృంగార శతకంగా రాశాడు. ఈయన విశాఖపట్టణం ప్రాంతంవాడని విమర్శకులు అభిప్రాయపడ్తున్నారు.

9. అడిదము బాలభాస్కర కవి (17 వ శతాబ్దం పూర్వార్ధము)

విశాఖపట్టణం జిల్లాలోని 'భూపాలరాజురేగ' (పూసపాటి) నివాసి. చిన లచ్చమంత్రి కుమారుడు, ప్రసిద్ధుడైన సూరకవికి తండ్రి. 'శుద్ధాంధ్ర రామాయణము' రాసినట్లుగా సూరకవి తన 'కవి సంశయవిచ్ఛేదము'లో ఇకార సంధికి 'నిగిడిరు వైపులన్వెడల నేటయినీటగుకోట' అనే పద్యాన్ని ఉదహరించారు. గ్రంథమలభ్యం. దొరికితే ఇదే అచ్చ తెలుగులో మొదటి రామాయణ మయ్యుండేది.

10. అడిదము సూరకవి (1750 ప్రాంతం)

అడిదము బాల భాస్కరుని కుమారుడు, నియోగి బ్రాహ్మణుడు ఈయన. 'కవి రంజనము', 'కవి సంశయ విచ్ఛేదము', 'రామలింగేశ్వర శతకము'- 'ఆంధ్ర చంద్రాలోకము' 'ఆంధ్రనామశేషము' అను ఐదు గ్రంథాలు రాశాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఆంధ్రనామ సంగ్రహము'నకు శేషగ్రంథముగా రాసిన 'ఆంధ్రనామ శేషము' అచ్చతెలుగు నిఘంటువు.

11. చట్రాతి లక్ష్మీనరసకవి (1747-1794)

ఈయన పూసపాటి నారాయణ గజపతి కాలంలో వున్నవాడు. కనకాంబ, వీరరాఘవులు తల్లిదండ్రులు. 'ఆంధ్రనామ సంగ్రహము' ఆంధ్రనామ శేషము' లలో చేరని తెలుగుపదములను కూర్చి 'విశేషాంధ్రము అను పేరుతో నిఘంటువును రాశాడు. దాంట్లో 250 పద్యాలున్నాయి. అముద్రిత గ్రంథమిది. గ్రంథాంతమున 'ఆంధ్ర సంగ్రహ-శేషాదులయందు, లేనియన్నిటిని గూర్చి నీ విశేషాంధ్రమందు వీరరాఘవ కనకాంబగారి పుత్రుడు, చాటరాతి లక్ష్మీనరసయ్య సుకవి' అని రాసుకొన్నాడు.

12. ములుగు పాపయారాధ్యుడు (1750 ప్రాంతం)

ఈయనకే వేమనారాధ్యుం సంగమేశ్వరారాధ్యులు అనే నామాంతరముంది. ఈయన తల్లిదండ్రులు ప్రమదాంబికా వేమనారాయణులు. సంస్కృత, మిశ్రాంధ్ర, అచ్చాంధ్రములలో కొన్ని సంస్కృత గ్రంథములను రాసినట్లు తెలుస్తోంది. కాని 'సర్వమధురము' తప్ప మరొక్క అచ్చతెనుగు కృతి లభ్యం కావటంలేదు. భావప్రపంచమున స్వీయమైన శివాద్వైతముకన్న కేవలాద్వైతమునే ఎక్కువగా భావించాడీయన. ఒకసారి అమరావతిలోని దేవ్యాలయమున 'ముక్తిద్వారము తల్పు తీయగదె చాముండాజగజ్జీవనీ' అని దేవిచే తలుపు తీయించుకొన్నాడట. రాజావాసిరెడ్డి వేంకటాద్రినాయని ప్రధాన పండితుడుగా గౌరవం పొందాడు. ఈయన 1750 లో నాయని మరణం తర్వాత కుమార ప్రభువు శ్రీ జగన్నాథనాయని ప్రేరణచే కాశీవిశ్వనాథునకు 'దేవీభాగవతము'ను అంకితం చేశాడు. తెలుగులో మొట్టమొదటి దేవీభాగవతమిదే. వంద సంవత్సరాలు జీవించాడనీ, చరమదశలో ఆశువుగా పదహారు పద్యాలు చదివి ప్రధాన కళాస్థానములో ఐక్యమయ్యాడని ఆయన శిష్యులు బండ్లమూడి రామస్వామి శాస్త్రిమున్నగువారు తెలిపినట్లు తాడేపల్లి వెంకటప్పయ్యశాస్త్రి వీరరాఘవ కనకాంబగారి ఉపోద్ఘాతములో రాశాడు.

13. కోటి వెంకనార్యుడు (1769-89 ప్రాంతం)

పాండ్యమండలపు ఏలికయైన రఘునాథరాయని కాలంలో వున్నవాడు కోటి వెంకనార్యుడు. సీతారామార్యుల పుత్రుడు; పరమేశ్వర కటాక్షముచే సర్వజ్ఞ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్వమును పొందిన వాడు. రఘునాథరాయడు వెంకనను పిల్చి "ఆంధ్రకృతు లందు గలుగనట్టి పదములకు నెల్ల నర్థమేర్పడెడురీతి నద్భుతంబుగ కృతిని చేయంగ వలయు నర్థమైన రససూర్తి యగుటయరుదె" అని కోరగా 'ఆంధ్ర భాషార్ణవము' అనుపేర అచ్చతెలుగు నిఘంటువును రచించాడు.

14. కానుకొలను నాయనప్ప (1804 ప్రాంతం)

వేంకటదాసు ఇతని నామాంతరము. 'చింతగుంట పాలెపురామా' అనే మకుటంతో అచ్చతెలుగులో 'తింత్రిణీ గర్తపురి పట్టాభిరామ శతకము'ను రచించాడు. చింతగుంట పాలెము బందరులోని ఒకపేట. దానికి సంస్కృతీకరణమే తింత్రిణీ గర్తపురి. తన పన్నెండవ ఏట 1816 లో నాయనప్ప ఈ శతకాన్ని రచించాడు.

15. సంబరాజు రామచంద్ర కవి (1810 ప్రాంతం)

ఈ కవి మహబూబ్‌నగర్ జిల్లాలోని వట్టెము గ్రామ కాపురస్థుడు. సంబరాడ్వంశీయుడు. నరసింగరాయ సత్కవి పుత్రుడు. వేంకటాచలరాయ విద్వత్పౌత్రుడు, హరితసగోత్రజుడు, సరస కవితా ధౌరేయుడు. ఇతని అచ్చ తెలుగు కృతి 'సుపాణి నీ పరిణయము' అసమగ్రము, అముద్రితము.

16. తిరుమామిడి రామస్వామి (19 వ శతాబ్ది పూర్వభాగం)

'కవ్వడి కైవారము' అను అచ్చ తెలుగు కిరాతార్జునీయమును రచించాడు. తండ్రిపేరు, ఇంటిపేరు కూడ అచ్చ తెలుగు పదాలలోకూర్చి గూఢంగా తెల్పాడు. ఈ కావ్యము పిఠాపురము మహారాజుకు చేరగా ఆంధ్ర సాహిత్య పరిషత్తున కిచ్చాడు.

17. బహుజనపల్లి సీతారామాచార్యులు (1827-1891)

మద్రాసు రాష్ట్రంలోని నాగపట్టణపు నివాసి ఈయన. ఈయన రచించిన 'ప్రౌఢవ్యాకరణము', 'ఆంధ్ర శబ్దరత్నాకరము' అనే గ్రంథాలు తెలుగు సారస్వతంలో ప్రామాణికాలైన వ్యాకరణ, నిఘంటువులు. అచ్చతెలుగు కావ్యాల లోని తద్భవాలను ఒకచోట చేర్చి 'వైకృతదీపిక' అనే గ్రంథాన్ని 1871 లో రచించాడు. ఈ గ్రంథము అచ్చతెలుగు సారస్వతానికి అత్యంతోపయోగకరము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

18. దాసు శ్రీరామకవి (8-4-1846—16-5-1908)

కామమ్మ, కన్నయ్యలు ఈయన తల్లిదండ్రులు. ఈయన వారికి ఒక్కగా నొక్క కొడుకు. పన్నెండేండ్ల వరకు తండ్రి సాయంతో ఆంధ్రాన్ని చదివాడు. ఆకిరిపల్లిలో సంస్కృత వ్యాకరణాది శాస్త్రాలు చదివేటప్పుడే అష్టావధానాన్ని నిర్వహించి నూజివీడు సంస్థానాధిపతులచే సన్మానింప బడ్డాడు. మాడభూషి వేంకటాచార్యులచే 'పదిరెండేడుల యీడునన్ గవిత జెప్పం బూనినా'డని మెప్పుపొందాడు. పిదప ఉపాధ్యాయత్వం, న్యాయవాదవృత్తి అవలంబించాడు. సంస్కరణోద్యమాలలో పాల్గొనడమేకాక అనేక శాస్త్ర గ్రంథాలు, ప్రబంధాలు, నాటకాలు రాశారు. 'దేవీ భాగవతము'ను అనువదించి చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి గారిచే సెబాసనిపించుకున్నాడు. 1894లో 'చక్కట్ల దండ' అనే అచ్చ తెలుగు నీతి శతకాన్నీ, 1901లో 'అచ్చ తెలుగు అభిజ్ఞాన శాకుంతలము'ను రచించాడు. ఈయన రాసిన 'తెలుగునాడు' అనే వీథి నాటకం తెలుగువాళ్ళ ఆచార వ్యవహారాల్ని చక్కగా చిత్రించిన గ్రంథం.

19. రామాయణం కృష్ణయామాత్యుడు (1847 ప్రాంతం)

ఈయన రామాయణం పాపయ మంత్రి పుత్రుడు, గంగయామాత్య పౌత్రుడు, భారద్వాజసగోత్రుడు, నందవర వంశ పావనుడు, చతుర్విధ కవితా చమత్కారముగలవాడు. 'దేశ్యనామార్థకోశము' అనే అచ్చతెలుగు నిఘంటువును రాశాడు. దాంట్లో మహా కవుల కృతులలో ప్రయోగింపబడిన దేశ్య పదాన్ని విచారించి అర్థమును తేటపరచ ఈ గ్రంథమును రాస్తున్నానని ప్రతిజ్ఞచేశాడు. రాచకొండ అపన్న నృసింహము 1897లో ఈ గ్రంథమును ముద్రించటంవల్ల అంతకు ఏభయ్యేళ్ళ ముందు ఈ కవి కాలంగా గుర్తింపవచ్చు.

20. కందుకూరి వీరేశలింగంపంతులు (16.4.1848 - 27.5.1919)

పున్నమ్మ సుబ్బారాయడు ఈయని తల్లిదండ్రులు. లోహిత సగోత్రుడు, ఆపస్తంబసూత్రుడు. పితామహుడు వీరేశలింగనామధేయుడే. అనేక గ్రంథాలు రాసినవాడు. 'గద్యతిక్కన' బిరుదాంకితుడు ఈయన. 1870 లో 'శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన నైషధము ను, 'రసిక జనమనోరంజనము' అనే మరో అచ్చ తెలుగు ప్రబంధాన్నీ, 1872 లో శుద్ధాంధ్రోత్తర రామాయణమును, 1879 లో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'శుద్ధాంధ్ర భారత సంగ్రహము' ను రాశాడు. అచ్చతెలుగు రచయితలలో తెలగన, తిమ్మనల తర్వాత లింగనగా 'పేర్కొనబడిన వాడు వీరేశలింగం పంతులు. ఈయన ఆధునికాంధ్ర సాహిత్యానికి యుగకర్త.

21. అల్లమరాజు రామకృష్ణ కవి (19 వ శతాబ్దం)

ఈతడా రామబ్రాహ్మణుడు, రంగధామాచార్యుని పుత్రుడు, ఎల్లనార్యుని మనుమడు, హరితసగోత్రుడు. పిఠాపురానికి చేరువలో నున్న చేబ్రోలు ఈయన నివాసం. ఇతని కృతి 'అచ్చతెలుగు భాగవతము' 1835 నాటికి తాను ఏడు గ్రంథాలు రాసినట్లుగా తన 'కవిచకోర చంద్రోదయము'లో చెప్పుకున్నారు.

22. ఓగిరాల జగన్నాథ కవి - గురజాడ శ్రీరామమూర్తి (1850 ప్రాంతం)

వీరు రాసిన శుద్ధాంధ్ర నిఘంటువు 'ఆంధ్రపారిజాతము', ఆకారాది క్రమమున కూర్చబడింది. 1888లో పిడుగు వేంకట అప్పారావు దీనిని ముద్రించాడు. కవుల జీవిత విశేషాలు తెలియరాలేదు.

23. కొట్ర లక్ష్మీనారాయణ (1850 ప్రాంతం)

కామాంబ మల్లయార్యులు ఈయన తల్లిదండ్రులు. మేనమామ అయిన శిష్టు కృష్ణమూర్తి శాస్త్రి వద్ద సంస్కృతాంధ్రాలు నేర్చాడు ఈయన. లలితాంబికా కటాక్షలబ్ధుడు. గోదావరి జిల్లా కాకినాడ తాలూకా 'కరప' కాపురస్థుడు. 'అచ్చిక భాషాదర్శనము' అనే నిఘంటువును 'శ్రీ లక్ష్మీ నారాయణీయము' అనే పేరుతో 1907 లో ప్రకటించాడు.

24. ఆకుండి వ్యాసమూర్తి శాస్త్రి (1850 ప్రాంతం)

ఆకుండి వెంకటశాస్త్రి అంతర్వాణుల పుత్రుడు వ్యాసమూర్తిశాస్త్రి, కేసన మూర్తి వ్యాసేశ్వర కృపాపాత్రుడు; ఆశ్వలాయన సూత్రుడు, ఆత్రేయస గోత్రుడు,సీతారామశాస్త్రికి అగ్రజుడు. ఆరు ఆశ్వాసముల కాళిదాస ఋతు సంహారమును శుద్ధాంధ్రములో రచించాడు. జయంతిభావనారాయణ ఈ కవి శిష్యుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

25. మచ్చ వెంకటకవి (1856-1903)

మంగమ్మ, గంగరాయలు ఇతని తల్లి దండ్రులు. వెంకటరాయలు పితామహుడు; తల్లిదండ్రులు పెట్టినపేరు కామసుందర వెంకటరాయలు; లౌకికవ్యవహారంలో వెంకటరావని సంతకం చేసేవాడట. ఇతని భార్యపేరు వెంకటరత్నమ్మ. గంజాము జిల్లాలోని 'జలుమూరు' ఇతని నివాసం. వీరిది తెలగ వంశము. ఈయన లక్ష్మీనృసింహోపాసకుడు, విద్యాగురువు తెవికిచర్ల శివరామ శాస్త్రి. వంశగురువు తిరుమల పల్లేరు ముడికుల అప్పలార్యుడు. వైదర్భీ పరిణయాది పెక్కు గ్రంథాల్ని రచించాడు. 'శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన కుశ చరిత్రము'ను క్రీ. శ. 1884 తారణ సంవత్సరములో ముగించాడు. 1898లో అముద్రిత గ్రంథ చింతామణి పత్రికాధిపతులు దానిని ముద్రించారు.

26. తూము రామదాసు (18-8-1856 - 29-11-1904)

తూమురామదాసు తండ్రి సర్వేశుడు; పసుపునూళ్ళ గోత్రజుడు; వేంకటేశ్వర కృపాపాంగలబ్ధ వాగ్వైభవుడు. ఈయన విద్యాగురువు శ్రీమాన్ ప్రకాపురం రంగాచార్యులు. సంప్రదాయ గురువులు కందాడ సింగరాచార్యులు. 'రుక్మిణీ కల్యాణము' 'గోపికా విలాసము' 'కాళిదాస నాటకము' మొదలైనవి ఈయన ఇతర రచనలు. అటవీశాఖలో ఉద్యోగం చేస్తూ ఆయా ప్రాంతాల్లోని భాషా విశేషాలను గమనించి 'ఆంధ్ర పదనిదానము' అనే అచ్చ తెలుగు నిఘంటువును 1896 - 1904 ల మధ్య రచించాడు.

27. అయ్యనకోట పార్థసారథి శెట్టి (1802 - 10-7-1918)

లక్ష్మమ్మ తిరుమల శెట్టి ఈయన తల్లిదండ్రులు; తాత నరసింహశెట్టి; ఈయన పూర్వీకులు అయ్యనకోటలో విలాతి దొరలను సేవించుట వల్ల అయ్యనకోట వారనే పేరు వచ్చింది. కుమ్మరకులము; వైద్య పట్టభద్రుడై ప్రభుత్వ వైద్యునిగా ఆంధ్రదేశమంతా తిరిగాడు. పెనుగొండలో ఉద్యోగము చేస్తున్న రోజుల్లో మన్మథ పుష్య బహుళ 13 నాడు (1896) 'సత్యవిజయము' అను 'శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానము'ను పూర్తిచేశాడు. ఈయన వైష్ణవ సిద్ధాంతోద్ధారక అద్దంకితిరుమల తాతాచార్య శిష్య ప్రశిష్యుడు. వట్టివేళ్ళ గోత్రోద్భవుడు. 'కుమారశతకము', 'కుమార నీతి రత్నావళి' మొదలైన ఎనిమిది గ్రంథాలు ఇతని ఇతర రచనలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

28. గిడుగు రామమూర్తి పంతులు (22-1-1940 న నిర్యాణము)

'సవర శబ్దానుశాసనుడు' అనే బిరుదు పొందిన గిడుగు రామమూర్తి వ్యావహారి కోద్యమాన్ని చేపట్టి సంప్రదాయ వాదులకు పిడుగయ్యాడు. 'గద్య చింతామణి', 'ఆంధ్రపండిత భిషక్కుల భాషా భేషజము', 'బాలకవి శరణ్యము' 'వ్యాసావళి' మొదలైనవి ఈయన రచనలు. 'ప్రాఁదెనుఁగు గమ్మ' అనే అచ్చ తెలుగు పద్య గద్యాత్మకమైన లేఖను రాసి (1919) గ్రాంథిక వాదులను అధిక్షేపించారు.

29. ఆదిభట్ల నారాయణదాసు (31.8.1864-2.1.1945)

నరసమ్మ వేంకటకవి ఈయన తల్లిదండ్రులు. తాత సోమభోక్త, 'ఆదిభట్టు' వీరి వంశ మూల పురుషుడు; స్వర్ణముఖీ తీరానగల అజ్జాడ గ్రామనివాసి; భారద్వాజసగోత్రజుడు; పెరూరు ద్రావిడులు. 'తెలుఁగు వారలకుండేట తెల్లముగ నుఁదెనుఁగులో నెల్లవిద్దెలఁ దెలుపనెంతు' అన్నది ఈయన ప్రతిజ్ఞ. స్వయంగా ఆంధ్రాంగ్ల సంస్కృతాది భాషలే కాక వేద వేదాంగాలను సంగ్రహంగా చదువుకొన్నవాడు. ఒరిస్సా మొదలు మైసూరు వరకు హరికథలు, అవధానాలు నిర్వహించి సన్మానాలు పొందాడు. 'హరి కథా పితామహ' అన్న బిరుదాన్ని అచ్చ తెలుగులో 'ఆట పాటల మేటి' అని చెప్పుకొనుటయే ఆయన కిష్టం. 'నా యెఱుక' మొదలుకొని 'నవరస తరంగిణి' వరకు అనేక గ్రంథాలు రచించాడు. 'అచ్చ తెలుగు పలుకుబడి' 'గౌరమ్మపెండ్లి', 'తల్లివినికి', 'నూఱు గంటె', 'సీమ పలుకువహి', మొదలైన 12 అచ్చ తెలుగు కృతులు రచించాడు. అచ్చ తెలుగును 'నాటుతెలుగ'ని వ్యవహరించేవాడు. వ్యాసాలు, పీఠికలు 'నాటు తెలుగు'నే రాశాడు. బాల్యంనుండి వున్న భాషాభిమానం ఎనభై ఏండ్ల వయసు వచ్చేసరికి తారాస్థాయి నందుకొంది. అచ్చతెలుగు రచయితలలో తెలగన మితవాది అయితే, దాసు అతివాది.

30. అడవి సాంబశివరావు (1864 ప్రాంతం)

ఈయన తల్లిదండ్రులు సీతమ్మ - పాపయామాత్యులు: అరువేల నియోగి బ్రాహ్మణుడు; సాంఖ్యాయనసగోత్రుడు', కృష్ణా జిల్లా కైకలూరు తాలూకా 'బొమ్మినంపాడు' గ్రామనివాసి; కలిదండి సీమలో వీరు దేశపాండ్యాలని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రసిద్ధి పొందినవారు; 1864 లో పుట్టి పన్నెండవ ఏటినుండే కవిత రాయటం నేర్చాడు. సదాచారపరుడై నరస్తోత్ర విముఖుడుగ ప్రవర్తించాడు. 'రామాభ్యుదయము' మొదలైన ఇరవై కృతులు రచించాడు. 'మేఘ సందేశము'ను ఏ దినమున చదివిన పాఠమును ఆ దినమునందే తెలుగుచేసి, వసురాయకవి కల్లూరి వెంకటరాయలు తమ అనువాదాలు ప్రకటించటం వల్ల చర్విత చర్వణ మవుతుందని శుద్ధాంధ్రంలో రాసి ప్రకటించాడు.

31. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి (20-10-1866 29-12-1960)

వేంకట సుబ్బసోమిదేవమ్మ వేంకట సోమయాజులకు ఎన్నో గండాలు గడిచి బతికి బట్టకట్టిన కృష్ణమూర్తిశాస్త్రి పదకొండవ సంతానము. తల్లిదండ్రులు పెట్టుకొన్న పేరు గరుడాచల కృష్ణమూర్తి; వెలనాటి వైదిక బ్రాహ్మణుడు; కౌశిక గోత్రుడు; ఇవటూరి నాగలింగ శాస్త్రివద్ద కావ్య నాటకాలంకార గ్రంథాలు సిద్ధాంత కౌముది అభ్యసించి, షోడశ కర్మాంత స్మార్తము, చయనాంత శ్రౌతము సాధించాడు. పన్నెండోఏట సంస్కృతంలో కవిత్వం రాశాడు; శ్రీనాథుని గ్రంథ పఠనంతో ప్రభావితుడై తెలుగు కవిత్వం రాయ మొదలెట్టాడు; వ్యవసాయంలో జేసిన అప్పును అనేక సంస్థానాలు తిరిగి, అవధానాలు చేసి తీర్చుకున్నాడు. 'కవిరాజు', 'కవిసార్వభౌమ' బిరుదాలు పొందాడు. "నేనెవ్వరి మీదకును మునుమున్న కాలుదువ్వను, నా కొత్తిడి గలిగించినపుడె ప్రతిక్రియకు యత్నింతును" అన్న కృష్ణమూర్తిశాస్త్రి ఆలాంటి సందర్భంలో శిష్యుడైనా, గురువైనా లెక్కచేయకుండా కోర్టుల నెక్కగల చట్ట. సామ్రాజ్య పట్టాభిషేకాది సన్మానాలందాడు; తెలుగులో మొదటి దినపత్రికను నిర్వహించాడు; 1950 లో ఆంధ్ర ఆస్థానకవిగా ప్రభుత్వంచే నియమింపబడ్డాడు. శతజయంతి ఉత్సవ కమిటీవారు లెక్కవేసి కృష్ణమూర్తిశాస్త్రి కృతులు 211 గా తేల్చారు. వాటిలో 'ఆనందోదయము', 'శుద్ధాంధ్రనిరోష్ఠ్య - నిరూష్మ నిర్వచనైషధశాఖరి శాకుంతలము' అనే రెండు కృతులు అచ్చ తెలుగు రచనలు.

32. జయంతి భావనారాయణ (1867-1917)

ఈయన రామనార్య వేంకమాంబల పుత్రుడు, భావనారాయణ పౌత్రుడు, కౌశికసగోత్రుడు, ఆపస్తంబ సూత్రుడు. ఆకుంది వ్యాసమూర్తి దేశిక పదసేవా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరాయణుడు. ఆంగ్లంలో షేక్స్పియర్ రాసిన 'సింబలైన్' అనే నాటక కథ ననుసరించి 'కళావతీ పరిణయము' అనే అచ్చ తెలుగు కావ్యాన్ని రాసి 1900లో ముద్రింపించాడు. ఈ కావ్యం 1905 లో పట్ట పరీక్షకు పాఠ్య గ్రంథంగా వుండేది. ఇతర ప్రబంధాల్లో ఎవరూ చెప్పనట్లు, తన నాటక కథలోని పాత్రల పరిచయం చేశాడు.

33. దేవులపల్లి నరసింహశాస్త్రి (1868 ప్రాంతం)

వైదిక బ్రాహ్మణుడు, ఆపస్తంబ సూత్రుడు, కౌండిన్యసగోత్రజుడు, కవుల కాకరమైన దేవులపల్లి వంశజుడు, సుబ్బమాంబ జగ్గయశాస్త్రుల పుత్రుడు. వెంకటరామార్యుల పౌత్రుడు, కామేశ్వరశాస్త్రి సోదరుడు, సుసర్ల సుబ్రహ్మణ్యా దీక్షితుల శిష్యుడు. రామచంద్రపురం తాలూకా మండపేట వాస్తవ్యుడు, ఆంధ్ర గీర్వాణ పండితుడు ఈయన. 'కలివిడంబము' (అనువాదం), 'దర్పదర్పము' (సంస్కృతభాణం), 'శుకసందేశము' (సంస్కృతకావ్యం), 'అచ్చాంధ్ర నిర్గద్య నిరోష్ఠ్య సారంగధర చరిత్రము' (చిత్రప్రబంధం) అనేవి ఈయన కృతులు.

34. మారేపల్లి రామచంద్రకవి (1874-1951)

వెలనాటి శాఖీయుడు, కౌండిన్యసగోత్రుడు, కనకదుర్గ శ్రీరాములు. పుత్రుడు, రామస్వామి పౌత్రుడు. ఈయన కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా కనక పల్లి అగ్రహారంలో భావ సంవత్సర ఆశ్వయుజ బహుళ ౧౦ నాడు జన్మించాడు. చదువుకునే రోజుల్లోనే 'కవి' అనే బిరుదాన్ని పొందాడు. అవధానాలు చేశాడు, నాటకాలాడాడు, జాతీయోద్యమంలో పాల్గొన్నాడు. అనేక గ్రంథాల్ని పరిష్క రించాడు, రచించాడు. భాషకు పరాధీనత పనికిరాదనే పట్టుదల గల మనిషి. 'నుడి కడలి', 'నన్నయ నుడులు', 'మేల్నుడి కడలి' ఈయన రాసిన అచ్చ తెలుగు నిఘంటువులు. 'నుడి కడలి' అముద్రితం. 'మచ్చు నుడులు' అనే పేరుతో 'మేల్నుడి కడలి'ని షష్టిపూర్తి సంఘంవారు ప్రకటించారు.

35. అబ్బరాజు హనుమంతరాయశర్మ పాకయాజి (1880 ప్రాంతం)

అలిమేలు మంగాంబా శేషాచలామాత్యుల పుత్రుడు, నరసయ్య పౌత్రుడు, కౌండన్యసగోత్రుడు, ఈయన చిలకలూరిపేటకు చేరువలో నున్న వేలూరులో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వృషనామ సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ ౨ బుధవారం జన్మించాడు. వృత్తి పరంగా అధ్యాపకుడు. 'వాణీ శతకము', 'శ్రీమత్సుగ్రీవ పట్టాభిషేకము' మొదలైన పది గ్రంథాలు రచించాడు. వాటిలో 'అచ్చాంధ్ర నిరోష్ఠ్య నిర్గద్య దాశరథి చరిత్రము'ను 1924లో ప్రకటించాడు. అంతకు ముందే 'అచ్చాంధ్ర నిరోష్ఠ్య నిర్గవ్య నృగ చరిత్రము'ను రాసినట్లుగా చెప్పాడు కాని గ్రంథమలభ్యం.

36. గోపిశెట్టి రామచంద్ర నాయుడు (1880 ప్రాంతం)

ఈయన రుక్మాంబ మునిసామి నాయుడుల పుత్రుడు, బంగారమ్మ గంగ నాయుడుల మనుమడు. 1901 లో మద్రాసు క్రిష్టియన్ కాలేజీలో ప్రథమ శాస్త్ర పరీక్షకు చదువుతూ, ఆంధ్ర భాషాభిరంజనీ సమాజ పోషకుల పారితోషికానికై లార్డ్ టెన్నిసన్ రాసిన 'డోరా' అనే ఆంగ్ల కృతికి అనువాదంగా 'సుమతి' అనే అచ్చ తెలుగు కావ్యాన్ని రాశాడు. దీనికి ప్రథమ బహుమతి లభించింది. ఇష్ట దేవతా ప్రార్థనం తరువాత తన గురువులైన కూరేశ శర్మ, పార్థసారథి శెట్టి, నరసయ్య శాస్త్రి, సూర్యనారాయణ శాస్త్రి, అనంతరాయలు, వేంకట శాస్త్రులకు నమస్కరించాడు. ఈయన కావ్యం రాసే సమయంలో ఈయన తండ్రి డిప్యూటి వాక్సినేషన్ ఇన్స్‌పెక్టరుగా తెలుగునాడంతా తిరిగి 'టెక్కలి'లో వుండేవాడు.

37. నల్లంతిఘళ్ చక్రవర్తుల ఠంయాల లక్ష్మీనృసింహాచార్యులు (1884-1959)

వెంకటమ్మ రంగాచార్యులు ఈయన తల్లిదండ్రులు నృసింహార్యుడు పితామహుడు, హరితస గోత్రజుడు. నల్లంతిఘళ్ చక్రవర్తుల అనేది ఇంటి పేరు, 'ఠంయాల' ఈయన పూర్వుడు సింగరగురుడు వేల్పుగొండ పాలకుడైన 'ధంసా' నుండి పొందిన బిరుద నామం. వరంగల్లులోని గోవింద నగరం (నేటి గిర్మాజీ పేట) ఈయన నివాస స్థానం. అక్కడి రామాలయానికి స్థానాచార్యులుగా వుండేవారు. ఈయన విద్యా గురువు దరూరి లక్ష్మణాచార్యులు, ఆధ్యాత్మిక గురువు మరింగంటి లక్ష్మణ దేశికులు, సంస్కృతాంధ్ర సాహిత్యాల్లోనే కాక జ్యోతిశ్శాస్త్రం లోను అభిమానం వున్న వాడు ఈయన. 'వేల్పుగొండ లక్ష్మీనృసింహ క్షేత్ర మాహాత్మ్యం' వగైరా అనేక గ్రంథాలు రాశాడు. అచ్చతెనుగులో 'కుబ్జాకృష్ణ విలాసము', 'రామాయణ సంగ్రహము' (బాలకాం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దము), 'కేకయరాజనందన చరిత్రము'లు రాశాడు. 'అష్ట ప్రహరి' కావ్యము తెలుగు సాహిత్యంలో ఒకానొక ప్రత్యేక ప్రక్రియ.

38. పూసపాటి వీరపరాజు (19 వ శతాబ్ది ఉత్తరార్ధము)

ఇతడు ప్రాక్పురి జమీందారైన దుగరాజాది బిరుదాంకితుడైన పెదమల్లప రాజు తమ్ముడు. విశాఖపట్టణం ప్రాంతంవాడు, పిల్లల్ని దృష్టిలో వుంచుకొని 'చినవజీరు శతకము'ను అచ్చతెలుగులో రాశాడు. అలభ్యము.

39. వేంకట రామకృష్ణ కవులు (1863-1939)

ఓలేటి వేంకటరామ శాస్త్రి కామేశ్వరమ్మ నారాయణ శాస్త్రిల కుమారుడు. వేదుల రామకృష్ణశాస్త్రి సూరమ్మ రామచంద్ర శాస్త్రిల కుమారుడు. వీరు మేనత్త మేనమామ బిడ్డలు,ఆరామ ద్రావిడులు,వడ్డెపాలెము పిఠాపురములలో కాపురములు. అచ్చ తెలుగులో 'దమయంతీ కళ్యాణము'ను రచించారు. అలభ్యం.

40. మంగిపూడి వెంకటశర్మ [1884-1951]

'విరుద్ధ భారతము.' 'బాలవితంతు విలాపము' మొదలైన కృతులను రచించిన ఈ కవి అచ్చ తెలుగు ద్విపదలో 'మద్దుకత' రచించాడు. ఈ కతను గూర్చి 'మెప్పు', వ్యాసం పురాణంసూరిశాస్త్రి 'వందేమాతరం గ్రంథాలయ సర్వస్వము' అక్టోబరు 1924 లో ప్రచురించాడు. కథ, భాష, వృత్తము దేశీయ మైన ఈ 'మద్దుకత' ప్రత్యేకత కలిగింది.

41. శలపాక వేంకట సూర్యప్రకాశ ప్రధాని [1890 ప్రాంతం]

రాజమాంబ వీరరాజామాత్యులు ఇతని తల్లిదండ్రులు. ఇతడు నందనంద నుని భక్తుడు. 'శుద్ధాంధ్ర నిర్వచన చంద్ర హాస చరిత్రము'ను ఏకాశ్వాస ప్రబంధంగా రచించాడు.

42. వైఖరి సుందర రామయ్య (1890 ప్రాంతం)

వైఖరి వంశోద్భవ శేషయార్యుని కుమారుడు, కౌశిక సగోత్రుడు, ఆపస్తంబసూత్రుడు, మద్రాసు సైంట్ గాబ్రియల్ హైస్కూలులో తెలుగు పండితుడుగా ఉండేవాడు. పోతన 'భాగవతము' ననుసరించి' శుద్ధాంధ్ర నిర్వచన రుక్మిణీ పరిణయము'ను రచించి 1915 లో ప్రకటించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

43. రాయవరపు గవర్రాజు (1890 ప్రాంతం)

వీర రాఘవ వేంకమాంబల పుత్రుడు, శంబర సూత్రుడు, గౌరిరాజు నాయకుడైన ఈయన 'శుద్ధాంధ్ర హరిశ్చంద్ర చరిత్రము'ను రాశాడు. ప్రమాది సంవత్సర ఫాల్గుణ శుద్ధ ౨ నాడు తండ్రి కలలో కనపడి, ఈ చరిత్రం రాయమని, దానివల్ల పుత్ర సంతతి కల్గుతుందని చెప్పటంతో ఆ రోజే మొదలు పెట్టి పది నెలల్లో పూర్తిచేశాడు. లోహితాస్యుని పునరుజ్జీవన పద్య రచన సమయంలో కవికి పుత్రోదయ వార్త అందిందట. శొంఠి రామశాస్త్రి ఈయన విద్యా గురుపు. ఈయన గోదావరి జిల్లా పిఠాపురం తాలూకా మూలపేట గ్రామస్థుడు. జానపాటి పట్టాభి రామశాస్త్రి ఈయన గ్రంథాన్ని పరిష్కరించి, పీఠిక రాసి, అభినవ సరస్వతి పక్షాన ముద్రించాడు.

44. జంగా హనుమయ్య చౌదరి (1890 ప్రాంతం)

లక్ష్మమ్మ శేషయ్యలు ఈయన తల్లిదండ్రులు, అప్పయ్య తాత, బెజవాడకు పడమరగా ఇరవై ఎనిమిది మైళ్ళ దూరంలోవున్న వీరులపాడు గ్రామ నివాసి, కమ్మ కులజుడు. 1922 లో 'శుద్ధాంధ్ర నిర్వచన సత్యా వివాహము'ను రాశాడు. వరంగల్ జిల్లా మధిర తాలూకా ఇల్లూరు అనే గ్రామానికి జమీందారైన జవ్వాది వీరయ్య ముద్రణ వ్యయాన్ని భరించాడు.

45. చిలుకూరి నారాయణరావు (1890-1952)

విశాఖపట్టణం జిల్లా ఆనందపురం గ్రామస్థుడు. అనంతపురంలో వుండేవాడు. తెలుగుకు ద్రావిడ భాషాజన్యత్వాన్ని ప్రతిఘటిస్తూ 'ఆంధ్ర భాషా చరిత్రము'ను రచించాడు. ఇతని 'ఆచ్ఛిక పద నిఘంటువు' అలభ్యం.

46. పాటిబండ పురుషోత్తమ కవి (1900 ప్రాంతం)

ఈయన 'కంస విజయము' అనే అచ్చ తెలుగు కావ్యం రాశాడు. గ్రంథం అలభ్యం. నిఘంటుకారులు ఈ గ్రంథాన్నుండి పదాలు గ్రహించినట్లు తెలిపారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

47. వడగరై తి. సు. మురుగేశం పిళ్ళై (1900 ప్రాంతం)

తమిళుడైనా, చక్కని తెలుగు కవితాధార కలవాడీయన. 'త్రిశిర గిరీశ శతకము' పూర్వార్ధాన్ని మిశ్రాంధ్రంలోను, ఉత్తరార్ధాన్ని అచ్చ తెనుగులోను రచించాడు. తిరుచానూరుకు త్రిశిరగిరి అని నామాంతరం. అక్కడి శివుని గూర్చి రాసిన కంద పద్య శతక మిది. రాక్షస నామ సంవత్సరం ధనుర్మా సారంభం నాడు ఈ శతకాన్ని రాశాడు.

48. గురజాడ పూర్ణచంద్ర కవి (1900 ప్రాంతం)

సాళ్వపత్యమాత్య పుత్రుడు, గురజాడ వంశ్యుడు, కౌండిన్యస గోత్రజుడు, ఆపస్తంబ సూత్రుడు, 'అచ్చ తెలుగు పార్వతీ పరిణయము'ను రచించి 1930లో ప్రచురించాడు.

49. రాళ్ళబండి నాగభూషణం - వెంకటప్పయ్య (1900 ప్రాంతం)

వీళ్ళు అన్నా తమ్ముళ్ళు, గుడివాడ తాలూకా కొమరుకొల్లు నివాసులు. కౌండిన్యస గోత్ర సుబ్రహ్మణ్య ప్రియ శిష్యులు. పేరమాంబా కామయార్యుల పుత్రులు. 'సర్వేశ్వరతారావళి', 'మహాలక్ష్మీ స్తోత్రము' మొదలైన మిశ్రాంధ్ర గ్రంథాలు, శుద్ధాంధ్రంలో 'శతకంఠ రామాయణము'ను రచించారు. నాదెళ్ళ పురుషోత్తమశాస్త్రి మొదలైన పెద్దల ప్రశంసలందారు. గూడవల్లి రామబ్రహ్మనికి 'శతకంఠ రామాయణము' నంకిత మిచ్చారు.

50. పోతా ప్రగ్గడ కృష్ణమూర్తి [1900 ప్రాంతం]

గంజాం జిల్లా పర్లాకిమిడి వాసి, శతమర్షణ గోత్రజుడు, పోతా ప్రగ్గడ నృసింహరాయ రాజమాంబల పుత్రుడు. 1939 లో అచ్చతెలుగులో 'విష్ణు పురాణ మును, 'తరిదాలుపు దళసరి' అనే పేరున, 1940 లో 'వన్నెలవాక' అనే వర్ణనాత్మక కావ్యాన్ని, 1945 లో 'శివానందలహరి'ని 'జేజేల మేలు వాని మేటి యింపునిట్టు' అనే పేరున, 1948 లో 'ఎఱుకువ - మఱుకువ' అనే నీతి బోధక కథా కావ్యాన్ని ప్రచురించారు. అన్నింటికిని పరిష్కర్తలు ములగాడ సూర్యనారాయణ శాస్త్రి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

51. కేశిరాజు సీతారామయ్య

కామాంబ లక్ష్మీనారాయణామాత్యుల కుమారుడు, హరితసగోత్రుడు, పశ్చిమ గోదావరి జిల్లా మలకపల్లి ఈయన నివాసం, వృత్తి కరణీకం. ఈయన 'దీన కల్ప ద్రుమ శతకము'ను పరమేశ్వరాంకితం గావించాడు. అచ్చతెలుగులో 'శృంగార శాకుంతలము'ను 'వింతగ సంతరింతు'నని రచించి 1959 లో ప్రచురించాడు.

52. చింతపల్లి రామకృష్ణశాస్త్రి (1930)

రామకృష్ణ శాస్త్రి గుంటూరు జిల్లా ఈమని గ్రామనివాసి, వెంకమాంబా సుబ్రహ్మణ్యావధానుల పుత్రుడు, రామయ దీక్షితుల పౌత్రుడు, పంచవక్త్రి వీర హనుమ దుపాసకుడు. ఈయన 'అచ్చ తెలుగు ఋతుసంహారము'ను రాశాడు. దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులు ఉచితంగా 1930 లో దీన్ని ముద్రించి ఇచ్చాడు. కృతి రచనాకాలం 'అబ్ధివసురత్నభూ విక్రమార్కశకము ప్రభవ చైత్రము' అని తెల్పాడు. పుట 29లో 'భానుమిశ్రకృత సంస్కృత' 'రస మంజరి'కి 'అచ్చ తెలుగు రసమంజరి' రచించినట్లుగాను, నాయికా నాయకుల లక్షణాదులు మిక్కిలి రసోత్కర్షంగా వర్ణింపబడినవనీ తెల్పాడు. అయితే ప్రతి దొరుకలేదు.

53. పోకూరి కాశీపతి (1900-1975)

గుంటూరు జిల్లా పల్నాటి సీమకు చెందిన బూదిలవీడు ఈయన నివాసం. విశ్వకర్మకులజుడు; భరస్వతసగోత్రుడు; పోకూరి వంశజుడు; రామలక్ష్మాంబా సుబ్బయాచార్యుల తనయుడు; లక్ష్మాంబా, చిన్నమాంబల విభుడు. 'శ్రీసారంగ ధరీయము' (త్ర్యర్థి కావ్యం), 'సిద్ధేశ్వర చరిత్రము' మొదలయినవి ఈయన కృతులు. అనేక సంస్థానాలలో చిత్ర కవితావధానాన్ని చేసి 'కవిసింహ' బిరుదాన్ని పొందాడు. 'శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానము'ను రచించి గద్వాల ప్రభువు సీతారామ భూపాలరావు బహద్దురుకు అంకితమిచ్చాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

54. నారు నాగనార్యుడు (3-7-1902—8-1-1973)

కడపజిల్లా రాజంపేట తాలూకా రాఘవరాజపుర అగ్రహారం ఈయన జన్మస్థానం. నివాసస్థానం రైల్వే కోడూరు చేరువలోని నాగవరము. విద్యాగురువు విద్వత్కవి భూషణ వేదం వెంకట కృష్ణశర్మ (కార్వేటినగరం), సంస్కృతాంధ్రాలు (అచ్చ తెలుగు) అభిమాన భాషలు 72. పద్య కావ్యాలు రాశాడు. వాటిలో 'మెచ్చులపచ్చ్రముచ్చిలి', 'మనువుపుట్టువు', 'ఊర్వశి', 'శకుంతల', 'వెన్నెలపెండ్లి', 'రామకత' శుద్ధాంధ్ర కృతులు. రామరాజ్య కాంక్ష ఈయన రాజకీయాభిమతము, శుద్ధాద్వైతము పరమాశయము, భగవాన్ రమణ మహర్షి పరమార్ధ గురువు, జ్ఞానాదేయ కైవల్యమే ధ్యేయం.

55. నిడదవోలు వెంకట్రావు (1904)

నిడదవోలు సుందరం పంతులు కుమారుడు. గుమాస్తాపని మొదలు యు.జి.సి. ఆచార్య పదవి వరకు నిర్వహించాడు. ఉదాహరణ వాఙ్మయాది గ్రంథాల్ని సంతరించాడు. 'మించుపల్లి', 'శ్రీరామ గీతామృతము' మొదలైన కృతులతోపాటు 'తెలుగు పొలుపు' అనే అచ్చ తెలుగు ఖండకావ్య సంపుటిని రచించాడు.

ఇలా అచ్చ తెలుగు ప్రక్రియను ఎందరో కవులు, రచయితలు సుసంపన్నం చేశారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అచ్చ తెలుగు కృతుల పరిశీలనము

రెండవ భాగము

1. మొట్టమొదటి అచ్చతెలుగు కావ్యమేది?

అచ్చ తెలుగు ప్రక్రియలో మొట్టమొదటి కావ్యము పొన్నెకంటి తెలగన రచించిన 'యయాతి చరిత్రము' అని కవుల జీవిత చరిత్రలు రాసిన చరిత్ర కారులన్నారు.[1] సాహిత్య లోకంలో కూడా ఈ కావ్యమే తొలికబ్బమని వాడుకలో వుంది. ఈ విషయాన్ని గ్రంథస్థాలైన ఆధారాల బట్టి నిర్ణయించవచ్చు.

పొన్నెకంటి తెలగన తన 'యయాతి చరిత్ర'లో

ఉ॥ అచ్చ తెనుంగుఁబద్దె మొకటైనను గబ్బము లోననుండినన్
హెచ్చని యాడుచుందు రది యెన్నుచు నేర్పునఁ బొత్తమెల్ల ని
ట్లచ్చ తెనుంగు నన్నుడువ నందలి చందమెరుంగు వారునిన్
మెచ్చరొ, యబ్బురంబనరొ, మేలనరో, కొనియాడరో నినున్.[2]

అనటంవల్ల అక్కడక్కడా ఏ ఒకటో రెండో అచ్చతెలుగు పద్యాలు కావ్యాల్లో వుండేవికాని మొత్తం కావ్యం అచ్చ తెలుగులో ఆయనకు పూర్వం వుండేది కాదని స్పష్టమవుతుంది. మరింగంటి అప్పన తెలగనను అచ్చ తెలుగు కావ్యం రాయమని ప్రోత్సహించారు. ఆపైన

కం॥ మున్నెవ్వరు నొడువని యీ
తెన్నిడి కడుమీఱి యచ్చతెనుఁగుం గబ్బం
బెన్నిక మీఱఁగఁ జెప్పిన
నిన్నుం బొగడంగఁ గలడె నెలతాల్పయినన్?[3]

అని అన్నారు. అంటే అచ్చ తెలుగు ప్రక్రియలో పొన్నెకంటి తెలగనదే మొదటి కావ్యం అనే విషయం స్పష్టమవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయితే పొన్నికంటి తెలగనకు ఇంచుమించు సమకాలికుడు, అప్పన తమ్ముడూ అయిన మరింగంటి సింగరాచార్యులు తన 'శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతా కళ్యాణము'లో 'యయాతి చరిత్ర' లోని పై పద్యాలను పోలిన రెండు పద్యాలను పీఠికలో రాశాడు. అవి

కం॥ "మున్నెవ్వరు నుడువని యీ
తెన్నెడ యెడ మీరి యచ్చ తెనుఁగు నిరోష్ఠ్యం
బెన్నిక జెప్పిన ప్రోడన్
నిన్నుం బొగడంగఁగలడె నెలతాల్పయినన్"

ఉ॥ "అచ్చ తెనుంగుఁబద్దె మొకటైనను గబ్బములోన నుండినన్
హెచ్చని యాడు కొందురొగి నెన్నుచు పెద్దలు గ్రంథమెల్లని
ట్లచ్చ తెనుంగునన్ నుడువ నందలి చంద మెఱుంగువారు ని
న్మెచ్చరొ, యబ్బురంబనరొ, మేలనరో, కొనియాడరో కడున్"[3]

ఇంచుమించుగా తెలగన పద్యాలూ, సింగరాచార్యుల పద్యాలు ఒకటిగా వుండటం వల్ల ఏ కావ్యం ముందు రచింపబడిందనే సందేహం రావచ్చు.[4] అయితే పై పద్యాల్లో ఉత్పలమాలలు రెండు ఒక్కటే పెద్దగా భేదమేమీ లేదు. కాని కందంలో తెలగన 'అచ్చ తెనుఁగుం గబ్బము' అని చెప్పగా సింగారాచార్యులు 'అచ్చ తెలుఁగు నిరోష్ఠ్యంబు' అని చెప్పటం వల్ల ఇరువురూ చెరో ప్రక్రియకు ఆద్యులని చెప్పుకొన్నట్లైంది. అంటే తెలగన అచ్చ తెలుగు ప్రక్రియకే ఆద్యుడు కాగా, సింగారాచార్యులు అచ్చ తెలుగులో నిరోష్ఠ్య ప్రక్రియకు ఆద్యుడయాడు.

సింగరాచార్యుని కృతుల వల్లే ఈ విషయం ఇంకా స్పష్టంగా ఋజువవుతుంది. ఇంతకు ముందే ప్రస్తావించినట్లుగా ఏ ప్రక్రియ అయినా సరళంగా ప్రారంభమై క్రమంగా జటిలతను సంతరించుకొంటుంది. తెలగన లాగ సింగరాచార్యుల దృష్టి వట్టి అచ్చ తెలుగులో కావ్యం రాయటంతో సంతృప్తి పడలేదు. దాన్నింకా మెరుగుపర్చాలని ఆయన ఉద్దేశం. 'రాఘవ పాండవీయ' కర్త పింగళి సూరనలా తానూ కొత్త పుంతలను తొక్కాలనుకున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. "రాఘవ పాండవీయ కృతి రత్నము పింగళి సూరనార్యుడే
శ్లాఘ సముద్ధరించెనది సర్వబుధ ప్రతతుల్ గణింప నా
హాఘనమయ్యె దానికెన యాంధ్ర నిరోష్ఠ్య మహాప్రబంధ మెం
తే ఘటియింపఁ జేయ నలుదిక్కుల యందు ప్రసిద్ధమయ్యెడున్."[5]

అంటూ 'ఆంధ్ర నిరోష్ఠ్య మహాప్రబంధము' మీదే ఆయన దృష్టి వుంది. ఆపైన

చం. "తెనుఁగునఁ గొన్ని కావ్యములు తెల్లముగా రచియింప వచ్చు జే
ర్కొనగ నిరోష్ఠ్య కావ్యములు గొన్ని యొనర్పగ వచ్చు గాక చ
క్కన నివి రెండు చందములు గ్రచ్చర గూరిచి నేర్పుచేత నె
వ్వరికి రచింప శక్యమగు వాంఛ యొనర్చితి దాని సేయగన్"[5]

అన్నారు. కేవల అచ్చ తెలుగు కావ్యం గానీ, కేవల నిరోష్ఠ్య కావ్యం గాని రాయవచ్చు. ఈ రెండింటిని గూర్చి ఒకే కావ్యం రాయటం కష్టం. అందువల్ల తను అలాంటి రచన చేస్తాడు. అచ్చ తెలుగులో 'యయాతి చరిత్రము' వుంది. నిరోష్ఠ్యంలో తానే అంతకు ముందు 'దశరథ రాజనందన చరిత్రము' రాశాడు. అందువల్ల ఆ రెండు నియమాల్ని ఒకే గ్రంథంలోనికి అన్వయించి తన రచనా పాటవాన్ని చూపిస్తాననీ స్పష్టపరిచాడు. అంతే కాక—

కం. "తొలుతటి సుకవులు ఘనులై
యిలనాంధ్ర నిరోష్ఠ్య కావ్య మేలా సేయం
దలచరొ! నాకు ప్రసిద్ధము
గలుగగ నొసరించు కొరకు గావలెనరయన్."[5]

అని అన్నారు. కవిత్రయం భాగవతం రాయకపోవటం తన భాగ్యంగా చెప్పుకొన్న పోతనలాగ తనకీ రెండు నియమాలు కూర్చు ఘనత దక్కటానికే తెలగన నిరోష్ఠ్యమును కూర్చలేదని కృతజ్ఞత చెప్పుకొన్నట్టుగా స్పష్టమవుతుంది.

ఇంకా—

చం. "ఇల కవితా ప్రయాసమగు నెన్నికమై యుభయార్థ కావ్యముల్
గల విపుడట్ల విన్నయది గద్దిక ముందర గల్గ నేర్చునే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు నిరోష్ఠ్యపుంగృతి యిదే మఱి తక్కఁగ నిప్పటందులన్
గలుగదు, వింటలేదె యిక కాగల జాడలు నెన్న నేటికిన్."[5]

అని 'తెలుగు నిరోష్ఠ్యపుంగృతి' గూర్చి చెప్పుకోవడంవల్ల, శుద్ధాంధ్ర నిరోష్ఠ్య రచనకే గాని, శుద్ధాంధ్ర రచనకు తాను మొదటివాణ్ణి కాదనీ చెప్పినట్లే.

అచ్చతెలుగు కావ్యరచనకు తెలగన ఓనియమం ఏర్పరచుకున్నాడు.

కం. 'తెనుఁగునను మాఱుపేళ్ళిడి
పెనఁచిన వినఁగూడదనుచు బిరుదులు పేళ్ళన్
మునువేల్పు బాస వెంబడి
నునిచెదఁ గాదనకుఁడయ్య యుల్లములందున్.[6]

బిరుదనామాలు తెలుగులోకి మారిస్తే కథావగాహన కష్టమవుతుందనీ, అందువల్ల తత్సమ పదాల్నే ఉపయోగిస్తాననీ, కాదనవద్దనీ సాహితీ మూర్తులను వేడుకొన్నాడు తెలగన. ఈ నియమాన్నే సింగరాచార్యులు—

కం. 'ఇల సురభాషల కొన్నిటి
తిలకింపగ వికటమనుచు తిరమగు నామం
బులు కథలు తెలియు కోసము
నిలిపితి కవి సమ్మతాన నిల్కడగాగన్"[7]

అంటూ తెలగన అభిప్రాయాన్ని విశదపర్చటమే కాక, తనకుముందు తెలగన నియమాన్నే తాను అనుసరిస్తున్నట్లూ స్పష్టమవుతుంది. అయితే తెలగన చెప్పిన ఒక్క నియమంతో సింగరాచార్యులు తృప్తిపడలేదు. తాను రాసేది నిరోష్ఠ్యం కాబట్టి ఆయనకు అదనపు నియమాలవసరమయ్యాయి.

కం. "తరమక ప్రతిపదములు ప
ల్మరు నరయుచు సముచితోక్త మార్గంబులనున్
దెరగులఁ దెలియుచు నర్థం
బెరగ గదగనుభయ సంధులెనయుట కతనన్"[7]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే.గీ. "అరయ క గ చ జ ట డ త ద నా ల య స హ
రద్వయమె గాని యొండక్షరములు సొరవు
మరియు నోత్వోత్వములు కొమ్ము మూమురియును
వలపదామీద సురభాష నిలుపరాదు."7

ఈ అదనపు నియమాలు నిరోష్ఠ్యానికి చెందినవేకాని అచ్చతెలుగుకు సంబంధించినవి కావు. నియమబాహుళ్యం తరవాతి రచనమని నిరూపిస్తుంది.

సింగరాచార్యులు అప్పనకు ఐదవ తమ్ముడు. తన కృతిని నరాంకితం కావించటానికి విముఖుడవటం వల్ల అతని 'మున్నెవ్వరు నుడవని...', 'అచ్చ తెనుంగు(బద్దె మొక బైనను...' అనే పద్యాలను అప్పన అమీనుఖానుకు అంకిత మివ్వటానికి ఇష్టపడ్డ మిత్రుడు తెలగన కావ్యంలో చొప్పించునట్లుగా భావించుటకు వీలులేదు. సింగరాచార్యులు అప్పనను 'దశరథరాజనందన చరిత్రము' లోను 'సీతాకళ్యాణము'లోను—

సీ. మత్తేభ నరహయమనుజేంద్ర మకుటాగ్ర
మిళితాంఘ్రియుగళుడప్పల గురుండు
నిగమ చేతస్తంత్ర నిపుణార్థ సంపత్తి
నతిశయిల్లెడు వేంకటార్యమౌళి
సంగీత నాటక స్వరకల్ప సాహిత్య
చిత్రకవితుడు నారసింహగురుడు
పరవాదికుమతుల పటుశాస్త్ర హరుణుడై
రాజిల్లు కోనేటి రాయశౌరి

గీ. వినుత శతఘంట బిరుదాంక విజయుడైన
జగ్గగురు కాంత దేశిక చంద్రునకును
అనుజులగు రంగనరసింగ రార్యఘనులు
నవని ప్రబలిరి యే సింగరాహ్వయుడను.7

తన సోదరులను ప్రస్తుతించే సందర్భంలో ముగ్గురు రాజుల చేతమొక్కులు గొన్నవాడని ప్రశంసించాడు. అందువల్ల అప్పన వంటి సహృదయుని శంకించి సింగరాచార్యులను అచ్చతెలుగు రచనకాద్యుడిగా తలచటం సింగరాచార్యులకే అపకార మొనర్చటం లాంటిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలగన, సింగచార్యుల తరవాతి వాడనే వాళ్ళు ఇంకో యుక్తి చెప్తారు. సింగచార్యులు పీఠిక ఆశ్వాసాద్యంత భాగాలను మిశ్రాంధ్రంలో రాశాడు. తెల గన వాటిని కూడ అచ్చ తెలుగులో కూర్చి వుండవచ్చుననీ, అందువల్ల 'యయాతి చరిత్రము' తరవాతి రచన అంటారు. కాని ఈ వాదనతో పసలేదు. తెలగన అచ్చ తెలుగు ప్రక్రియలో రాయాలనుకున్నాడు కాబట్టి ఆద్యంతము అచ్చ తెలుగు లోనే రాశాడు. కాని సింగరాచార్యుల దృష్టి నిరోష్ఠ్యం పైన నియమ బాహుళ్యం వల్ల కథాభాగాన్ని మాత్రం అచ్చతెలుగులోరాసి, పీఠికాదులను మిశ్రాంధ్రంలో రాసాడని భావించటం యుక్తం.

అచ్చతెలుగులో ఆదికవి తెలగన అనీ, 'యయాతి చరిత్రము' ఆది కావ్యమనీ అచ్చ తెలుగు రచయితలు తమ కృతులలో పేర్కొనటం పై అభిప్రా యానికి ఉపబలకమవుతుంది. మచ్చ వెంకటకవి తన 'శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వ చన కుశ చరిత్రము'లో

కం. 'చెన్నుగ(దెను(గుంగైతలు
దిన్నగ(జేసిన కడింది దిట్టల(దల(తున్
నన్నయ, నెఱ్ఱయ నలది
క్కన్న న్సింగన్న సూరయం దెలగయ్యన్' 8

అని మిశ్రాంధ్ర కవులను పేర్కొంటూ అచ్చతెలుగు ప్రక్రియకు ఆద్యుడు ఒక్క తెలగననే పేర్కొనటం ఆయనే అచ్చ తెలుగులో ఆదికవని స్పష్టమవు తుంది.

అబ్బరాజు హనుమంతరాయశర్మ పాకయాజి తన 'అచ్చాంధ్ర నిరోష్ఠ్య, నిర్గద్య దాశరథి చరితము'న

కం. 'తల(చెద నెర నిల జిట్టల
గలిగిన కతలన్ యయాతికత కతతేనెల్
జిలికెడి కఱదల దానిం
దెలి(గించంగ దెల(గన్నె తెల్గన్న ననేన్."9

తెలగనను 'తెల్గన్న'గా భావించాడు. ప్రక్రియకు ఆద్యుడైన వ్యక్తిని అలా భావించటం సహజం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జంగాహనుమయ్యచౌదరి తన 'శుద్ధాంధ్ర నిర్వచన సత్యా వివాహము'లో

గీ. తెలగనయు దిమ్మనయు నచ్చ తెలుఁగు గూర్చి
గొప్పతనమొందిరని నేను గూర్చుటరయ
కడలి దూకిన యనుమని గాంచి యొక్క-
కోతియును దూకి పడినట్టి రీతి గాదె'[10]

అంటూ తెలగనను సముద్రాన్ని లంఘించిన హనుమంతుడితో పోల్చాడు.

అయ్యనకోట పార్థసారథిశెట్టి 'సత్య విజయము'లో

కం. "మున్ను దెనుంగుఁ గయీ సరి
మిన్నల నన్నయ, నెఱ్ఱన మేటిల్లిన తి
క్కన్నను, సోమనఁదెలగన
నన్నువ మొల్లమ్మఁ దిమ్మయన్ మదిఁదలతున్'[11]

తెలగనను ప్రస్తుతించాడు.

ఇలా అచ్చతెలుగు కవులు తెలగనను ప్రస్తుతించటం వల్లనూ, కందుకూరి వీరేశలింగం మొదలుగాగల కవి జీవిత చరిత్రకారులు తెలగన్నే అచ్చ తెలుగు రచనకు ఆద్యుడని చెప్పటంవల్లా యయాతి చరిత్రమే అచ్చ తెలుగు కృతులలో మొట్టమొదటిదని నిర్ణయింపవచ్చు.

తెలగన, సింగరాచార్యుల కాల నిర్ణయానికి సరైన ఆధారాలు లేవు. సింగరాచార్యులు తెలగన, అప్పనల సమకాలికుడైనా వయో వ్యత్యాసం చేత తెలగనకన్న చిన్నవాడై వుండి వుండాలి. అప్పలాచార్యులకు, సింగరాచార్యులకు మధ్య ఒక్కొక్క సంతానానికీ రెండు సంవత్సరాల అంతరమున్నా సుమారు పది సంవత్సరాల వయో వ్యత్యాసముంటుంది. తెలగన అప్పనకు మిత్రుడు కాబట్టి అతని వయస్సూ ఇంచుమించు అప్పన వయసే వుండి వుండాలి. ఇబ్రహీం కుతుబ్‌షా 1581లో మరణించేనాటికే 'యయాతి చరిత్రము' రచింపబడినట్లుగా దాని పీఠికే చెప్తోంది. అప్పటికి తెలగన, అప్పనలు ఇరవై ఐదేండ్లవాళ్ళైనా, సింగరాచార్యులు పదిహేనేండ్ల వాడయ్యుంటాడు. అతడు తన గ్రంథంలో అప్పలాచార్యులు గూర్చి చెప్పిన ముగ్గురు రాజుల మొక్కుకొన్న సందర్భం నాటికే జరిగి వుండాలి. వయసురీత్యా పెద్దవాడైన తెలగన, సింగరాచార్యులకంటే ముందే అచ్చ తెలుగు ప్రక్రియ చేపట్టాడనటం సబబు.

పైన జరిగిన చర్చవల్ల అచ్చ తెలుగు కవులలో మొదటివాడు పొన్నెకంటి తెలగన అనీ, మొదటి అచ్చతెలుగు కావ్యం 'యయాతి చరిత్రము' అనీ సిద్ధాంత మైంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. పద్య కావ్యాలు

రామాయణ కథాత్మకాలు

శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతా కళ్యాణము (1600)

మరింగంటి సింగరాచార్యులు అచ్చ తెలుగు రచయితలో రెండవవాడు. ఈ కావ్యమును 'మున్నెవ్వరు నుడుపని యీ తెన్నెడమీరి యచ్చ తెనుఁగు నిరోష్ఠ్యం బెన్నిక(జెప్పిన' ప్రోడగా నిల్చినవాడు. సాక్షాత్తూ వేంకటపతి ఈ కావ్యాన్ని రాయమన్నట్టుగా చెప్పుకొన్నాడు. పుత్తడికి తావి కలిగిన రీతిలో అచ్చ తెలుగు, నిరోష్ఠ్యము అనే రెండు నియమాల్ని ఒక్కచోట చేర్చి రాశాడు. తొలుతటి కవులు ఇలాంటి కావ్యాన్ని రాయకపోవటం తన ప్రసిద్ధికి కారణమని వినయంగా ప్రకటించాడు. ఈ ప్రబంధ రచనలో 'ఒకరి తెరువు పోవను ఒకరు నా తెరువురారు' (ప. 1-30) అని తన ప్రత్యేకతను చాటుకొన్నాడు.

'తరుమక ప్రతి పదములు పల్మరునరయుచు సముచితోక్త మార్గంబుల నున్ దెరగులుఁ దెలియుచు నర్థం బెరగదగు' అని సలహా ఇచ్చాడు పాఠకులకు. ఉభయ సంధులున్నాయి. తొందరపడితే కష్టం తీరిగ్గా చదవండి అన్నాడు సింగరాచార్యులు (ప.1-32). కావ్యంలో తానుపయోగించిన అక్షరాలను క,గ,చ, జ,ట,డ,త,ద,న,య,ల,స,హ, రద్వయము, ఆపై ఓత్వోత్వాలు, కొమ్ము, మాముడి రావని పేర్కొన్నారు (ప. 1-33) 'తత్సమ పదములు తిరమగు నామములుగ కత తెలియు కొరకు కవిసమ్మతాన నిలిపితి' (1-34) అని అలానే పాటించాడు.

మహబూబ్‌నగర్ జిల్లా పాలెంలో వున్న శ్రీ రంగాచార్యుల వద్దవున్న ప్రతిలో కంటే S.V.O.R.I. No. R. 672 తాళపత్ర ప్రతిలో సింగరాచార్యులు తన కవిత్వాన్ని గూర్చి చెప్పికొన్నట్లొక పద్యం అధికంగా కన్పిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చం. అరువతె చన్నులుం బలె బయల్పడనీయక ఘూర్జరాంగనా
గురుకుచ యుగ్మముంబలె నిగూఢము గాక తెనుంగు దేశపుం
గరిత చనుంగవన్వలె నొకానొక యించుక గాను పించగా
సరసులు మెచ్చ జెప్పెదను సత్కవి శబ్ద పటుత్వ వైఖరిన్.

కనిపించీ, కనిపించని అందంలా తన కవిత్వం వుంటుందంటూ చెప్పుకొన్న సింగరాచార్యుల ఈ పద్యం పెద్దనాదుల ఆశుపద్యాల ననుకరించే టట్లున్నది.

సింగచార్యుల 'సీతా కళ్యాణము' మూడాశ్వాసాల కావ్యం. ప్రథమాశ్వాసంలో నిస్సంతులైన దశరథ మహారాజు వసిష్ఠుని అనుమతితో ఋష్యశృంగుని తీసుకరావటానికి వారవనితలను పంపటం, వారతన్ని తీసుకరావటం వరకూ వుంది. ద్వితీయాశ్వాసంలో రావణదుశ్చర్యలు, ఇంద్రాదులు విష్ణువును వేడటం, ఆయన దశరథ పుత్రుడై జన్మించడం, తాటకవధ, అహల్యా శాపం వరకూ వున్నాయి. తృతీయాశ్వాసంలో జనక పట్టణం, విశ్వామిత్రుడితో రామలక్ష్మణుల ఆగమనం, శివధనుర్భంగం, సీతాస్వయంవరం, పరశురామ ప్రతిఘటనతో కావ్యం పూర్తి అవుతుంది. చివరిభాగంలో పది పద్యాల్లో మిగిలిన రామకథ అంతా సంగ్రహంగా చెప్పబడింది.

కవి కథాభాగాన్నే నిరోష్ఠ్య, శుద్ధాంధ్ర నియమాలతో రాశాడు. ఆరంభము విశిష్టాద్వైత సంప్రదాయానుసారంగా విష్ణువును, లక్ష్మిని, పంచాయుధాల్నీ, పన్నిద్దరాళ్వార్లను స్తుతించాడు. కర్పరాద్రి నరసింహుడు సింగరాచార్యులకు ఇలా స్వప్నంలో కనబడ్డాడు.

ఉ. నల్లని మేను, తెల్ల తిరునామము, ముంజి, పసిండి జందెమున్
జల్లని గన్నులున్, కరుణ జిల్లెడు చూపులు, లేతనవ్వు భా
సిల్లగ కర్పరాద్రి నరసింహుడు తానగు వేంకటేశ్వరుం
డల్లన బ్రహ్మచారి గతి నగ్రమహీస్థలి నిల్చివేడుకన్ (పీ. 11)

కనపడ్డ విష్ణువు శుద్ధశ్రోత్రియుడైన వైష్ణవ బ్రహ్మచారి. ఆ బ్రహ్మచారికి పెళ్ళికావాలి. 'సీతాకళ్యాణం' రాయమని ఉద్బోధించాడయన సింగరాచార్యులకు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయోధ్యా నగరాన్ని చతురంగ బలాలతో, వరుస తీర్చిన అంగళ్ళతో, అచ్చర లేమలబోలు స్త్రీలతో అమరినట్లుగా వర్ణించాడు సింగరాచార్యులు.

సీ. నల్లని గట్ల తీరెల్ల రాగిడి సేయ
జాలినయట్టి హత్రీల చేత
కదలించి చేయెత్తి కడలినైనా జంగ
దాటనేరిచిన తత్తళ్ళ చేత
తలచిన జాడ కాతరినే తిరిగిరా
దగిన చక్కని యరదాల చేత
(న) యని చేత దిండి గయ్యాళి దంటతనాన
గేలిచేసేటి యక్కటీల చేత

గీ. సింది సించిన యంగళ్ళ చేత నింగి
చెనక రాగల సజ్జాలచేత కలికి
యచ్చరల కంటె నంతంత యెచ్చరిలిన
చాయ కన్నెల చేత రాచక్కి యలరె. (ప 1-2)

అంత చక్కని నగరాన్ని ఏలే దశరథునకు సంతతి లేదు. పిల్లల్లేని బాధను వసిష్ఠుని దగ్గర దశరథుడు వెళ్ళగక్కుకోవటం అతిదీనంగా వర్ణించాడు సింగరాచార్యులు.

కం. కాళ్ళన్ గజ్జియలందెల్
గల్లన, తలజడల నాడ గంటల్సెలగన్
జల్లగ సంతాడగ నెద
తల్లిందండ్రి సిరిచేత దనరరె బాలిన్ (ప 1-10)

గీ. నేల గలిగిన రానెలల్ నిలిబయయ్య
జియ్యలం గాన్కలియ్యంగ జెంగలించి
నల్కడల్ నిండ నేలిన నాయెడాట
సంతలర జెంది నాయడీ చక్కగాదె. (ప. 1-11)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామలక్ష్మణులు మిథిలా నగరానికి వెళ్ళేటప్పుడు అహల్యాశాపవిమోచనమైన తర్వాత ఆమె అంగాంగ సౌందర్యాన్ని వర్ణించక విడవలేదు సింగరాచార్యులు.

చం. బిగిచన్గట్లసి యాడ తీరయిన లేచెక్కిళ్ళు చక్క
న్నిగన్నిగ లీనంగ కరారికంటె సిరిడాల్నిండంగకై చిన్నియల్
తెగలైనల్దిసలాని చక్కగ చికిల్సేయం నెరాసిగ్గెదన్
దగలన తానెలజేరి కాళ్ళకడ చెంతన్ సాగిలెన్నాతిదాన్ (2-68)

శివధనుర్భంగమైంది. సీత శ్రీరాముని మెడలో వరమాల వేసింది. అప్పటి ఆమెరూపం, ముగ్ధత్వం చక్కగా వర్ణింపబడింది.

సీ. బాలనిల్కడ సంచచందాన నడచిన
నేల కెంజాయల నెఱసి నిండ
చకచకల్దేరిన చక్కని చెక్కిళ్ళు
చెరవి క్రేగంట దాల్చికిలి (సే) చేయు
కలయంగ దాల్చిన కైసేత చిన్నెల
తేటలంతంత నల్దెసల దనర
కలిగి లేదననిడి కడ్పల్ల నల్లన
చన్గట్ల కదిదిగి జరసికదల

గీ. తండ్రి యానతిలేచి చెంతల నెలంత
లెచ్చరించంగ చేరంగనేగి యతని
దండ దగ్గరి తగజాజి దండయెత్తి
యిచ్చతలడిగ దగలంగ నేసినంత (3-28)

సింగరాచార్యులు శ్రీరామ చరితమును మిశ్రాంధ్రంలో 'దశరథరాజ నందన చరిత్రము' గాను, శుద్ధాంధ్రంలో 'సీతాకళ్యాణము' గాను రచించినా, రెండు నిరోష్ఠ్యాలవటం వల్ల తారకనామమైన 'రామ' శబ్దాన్ని రెండు కృతుల్లోనూ వాడలేదు. 'సీతాకళ్యాణము' కర్పూరాక్షినృసింహ స్వామికి అంకితమిచ్చాడు. సింగరాచార్యుల కవిత్వం లక్షణయుక్తమై చక్కని దేశ్యపద గుంభితమైవుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అచ్చతెలుగు రామాయణము (1690)

కవిసార్వభౌముడు కూచిమంచి తిమ్మకవి రాసిన కావ్యం అచ్చతలుగు రామాయణం. ఆశ్వాసాంత గద్యంలో "తిమ్మయనామధేయ ప్రణీతంబైన యచ్చ తెలుఁగు రామాయణమను మహాకావ్యమందు బాలకాండము సర్వమే కాశ్వాసము"2 అంటూ తనకావ్యాన్ని మహా కావ్యంగా చెప్పుకొన్నాడు ఆయన. ఈ కావ్యంలో అష్టాదశ వర్ణనలున్నాయి కావ్యేతిహాసలక్షణాలు సంపూర్ణంగా వున్నాయి. అచ్చతెలుగు పదజాలం కొద్దిదవటంవల్లా, ఇతిహాసం పెద్దదవటంవల్లా అనవసర మైన సన్నివేశాలను కొన్ని వదిలేసీ, కొన్ని సూక్ష్మీకరించీ ప్రధాన కథను మాత్రమే చెప్తూ రామాయణాన్ని సంగ్రహించాడు తిమ్మకవి. అయినా మహాకావ్యం అనటానికి తగిన వాటిని వదలలేదు. పుత్రోత్పత్తి, పుర, నాయక వర్ణనలు, వివాహం, సూర్యోదయ సంధ్యానిశా వర్ణనలు, యుద్ధాలు, రాయబారాలు అన్నీ వున్నాయి.

గ్రంథంలో మొదటినాల్గుకాండలు ఒకభాగంగాను, చివరిరెండూ మరొక భాగంగాను గ్రహించాడు తిమ్మకవి.కారణం ఆనాటి సామాజికపరిస్థితులు, ఆయన ఆధ్యాత్మికదృష్టి కావచ్చు. రామాయణంలో సత్ఫలితాల నివ్వగల ఇరవై సర్గల్లో పదకొండు సర్గలు సుందర, యుద్ధకాండల్లోనే వున్నాయి. తిమ్మకవి అధిక ఫల ప్రదాలయిన భాగాలుకల సుందర యుద్ధకాండాల్ని ప్రత్యేకదృష్టితో రచించాడు.

'అచ్చతెలుగు రామాయణం'లో తిమ్మకవి అయోధ్యానగరాన్నిలా వర్ణిం చాడు.

సీ. మేడలా రతనంపుగోడలా యపరంజి
బేడలా యేవాడఁ బెంపెసంగు
మావులా చలితంపు టావులా చెంగల్వ
బావులా యేక్రేవఁ బసఁదనర్చు
గోడలా తుదిలేని పేఁటలా నెఱియాట
పాటలా యెచ్చోట నీటుచూపు
నట్టులా మగఁటాలమెట్టులా పచ్చఁటా
కట్టులా యేపట్ల బిట్టుమెరయు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. దేరులా కొమ్ము వేనుఁగు బారులా వ
సారులా చొక్కటపు రాచదారులా కొ
టారులా తీరులా గొనబారునౌర
ప్రోలియొయ్యార మేరికిఁ బొగడ నరిది (బాలకాండము ప. 8)

పద్యంలో పదాలన్నీ దేశ్యాలయినాయమకపు సొబగుతో సంస్కృత భూయిష్టమైన ప్రబంధాల సొగసును తలదన్నేట్టుగావుంది. తేటతెల్లని తెలుగు మాటలతో అయోధ్యానగరాన్ని నిర్మించాడు తిమ్మకవి.

కావ్యానికి ఆత్మ ధ్వని. అయోధ్యాకాండంలో అరంభంలోనే కథాసూచనమో అనేవిధంగా చంద్రోదయాన్ని వర్ణించాడు కవి. పద్యంచిన్నదైనా భావవిస్తృతి కలిగివుంది పద్యం -

గీ. పగలు సేయుచు వేడిమి మిగుల జగము
గ్రాచు జమునబ్బమున్నీటఁ గలిసెననియొ
తొగ వెలందుక నగియె నమ్మగువపెంపు
గని సయింపక తమ్మి మొగంబు మొగిచె. (అయోధ్యాకాండము 14)

పగటిపూట ఎంతో వేడితో జగాన్నుడికించే యముని అబ్బ సూర్యుడు సంద్రాన పడ్డాడని తొగవెలందుక సంతోషంతో నవ్వింది. ఆ మగువ పెంపును చూచి సహింపలేక తమ్మి మొహం ముడుచుకున్నది. తామరపువ్వు సూర్యునిచే వికసిస్తుంది. అతని అవస్థను కనలేక తానును దుఃఖించుట - తమ్మి మొగం ముడుచుటగాను, రాత్రి కలువ వికసించుట శత్రువగు సూర్యుడు అస్తమించుటచే నవ్వులుగాను వర్ణింపబడింది. ఈ స్వభావోక్తి రామకథకు అన్వయిస్తోంది. భరతుని రాజార్హతకు అడ్డుగావున్న శ్రీరాముడు అరణ్యానికెళ్ళటంతో కైక సంతోషించటం- కలువవికసించటానికి ప్రతీక. ఆమె సంతోషానికి కారణమైన తన కొడుకు శ్రీరాముని అరణ్యవాసం వల్ల కౌసల్య మనస్తాపం- తమ్మి మొగం ముడుచుకొనటానికి ప్రతీక. అంతేకాక సూర్యవంశసంజాతుడైన దశరథుడు దుఃఖసముద్రంలో మునగ్గా, కైక తాను రాజమాత అవటాన సంతోషంగా వుంది అనటాన్ని తొగ వెలందుక నగటంతోను, ఆ కైకకు సంతోషకారణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైనది, దశరథునికి కౌసల్యకు దుఃఖకారణమవటం తమ్మి మొగము ముడుచుట తోను గడుసుగా తిమ్మకవి సూచించాడు. సాధారణమైన దేశ్యపదాలతోనే సహృదయవేద్యమైన వ్యంగ్యాన్ని పోషించ వచ్చునన్టానికి ఇది చక్కటి ఉదాహరణ.

అరణ్యానికి వెళ్ళటానికి సిద్ధంగావున్న శ్రీరామునితో సీత ఇలా అంది.

ఉ. ఉడుగక బుత్తి మొత్తులిడ నోపి యొడళ్ళుల లేక యుండగాఁ
గడునెదలోఁ దలంచుకొని గాటపుమక్కువఁ బ్రోదిసేయు స
య్యొడయనిఁబాసి యాగడపుటో జలఁద్రిమ్మరునట్టి గట్టు వా
పడఁతుక యెయ్యెడం దలకుఁబాసిన వెంద్రుక గాదె యెన్నగన్
(అయోధ్యా కాండము ప. 72)

ప్రేమగా చూసుకునే భర్తను వదలియున్న పడతి తలనుబాసిన వెంట్రుకతో సమంగా చూడబడుతుంది. అందువల్ల నీతో వస్తానని సీత చెప్పే మాటలో 'తలకుబాసిన వెంద్రుక' అన్న ఉపమానం సమాజంలో అలాంటి స్త్రీలకున్న విలువను వ్యక్తపరిచే చక్కటి జాతీయం.

హనుమంతుడు లంకలో ప్రవేశించాడు. రావణాంతఃపురమిలావుంది.

సీ. పసిడిగోడలు పుల్గు పచ్చ తోరనములు
గొప్ప క్రొన్నెలబాల యుప్పరిగలు
పగరాలు దాపిన పగడంపుఁ గంబము
తెలుగంటి రాచ జాతిన్నియలును
బిల్లికన్ రతనంపు పెద్ద మందసములు
ప్రొద్దు గల్నాడెంపు మిద్దియలును
జెలువంపు ముత్తెంపు చలువ చప్పరములు
వలుద నెత్తమ్మి కెంపుల తలుపులు

గీ. మరియు వెలలేని ముత్తిగ మానికముల
యందలంబులు నుయ్యెల లరదములును
గవని కట్టులుఁ బెండియగ్గడియలును
బాలఁ జూచుచు సరగ లోపలికిఁ దూరె (సుందర కాండము ప. 8)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆకర్షణీయమైనవి రాజ ప్రాసాదాలు. 'పసిడిగోడలు' 'పగడాలు దాపిన కంబాలు,' 'రతనపు మందసాలు', 'ముత్తెంపు చలువ చప్పరాలు' అన్నీ బాగానే వున్నాయి. అయితే అవన్నీ చూసే తీరికలేదు హనుమంతుడికి. వాటినన్నిటిని పాఱజూస్తూ సరగ లోపలికి దూరాడు.

కుంభకర్ణుని మంత్రులు వానర వీరులతో చెప్పే మాటల్లోని భేదోపాయము, వాడిన పలుకుబడులు తెనుగుతనాన్ని వేనోళ్ళ చాటి చెప్పేవిగా వున్నాయి.

ఆ. ఓరి కోఁతి కూళలార కాఱడవులఁ
దూటి కాయ గసరు లేరుక తిని
బ్రతుకలేక రాచ గుదియతోఁ బొత్తూని
పొలసు విండ్ల నెదిరి పోరఁదగునె. (యుద్ధకాండము ప. 286)

ఆ. ఆలి నప్పగించి యంతటఁబోక మి
మ్మప్పగింపఁ దెచ్చెనట దలంచి
రాచవాని నమ్మరాదను మాట మీ
రెరుగరైతి రింకనేమి గలదు. (యుద్ధకాండము ప. 287)

'రాచగుదియ', 'రాచవాని నమ్మరాదనుమాట' అంతంత మాత్రపు వాళ్ళను వెను దిరిగేట్టు చేసేవే.

శ్రీరామ పట్టాభిషేకంతో సుఖాంతమై ముగుస్తుంది ఈ 'అచ్చతెలుగు రామాయణము'. వాల్మీకి రామాయణం చదివితే ఎలాంటి పుణ్యం కలుగుతుందో ఈ 'అచ్చతెలుగు రామాయణం' పఠించినా అదే కలుగుతుందంటాడు తిమ్మకవి.

గీ. తెనుఁగు చదువునఁ బున్నియం బెనయదనుచు
గొందఱాడుదు రాడిన గొఱత యేమి?
సిరిమరాయంచు నుడివిన చెనటి బోయ
నెఱ నిరాబారి యగుటయే గురుతుగాదె (యుద్ధకాండము ప. 594)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'తెలుగు రామాయణం చదివితే పుణ్యం రాదా? 'శ్రీరామ' అనటమే చేత కాని బోయవాడు చివరకు మహర్షి అయ్యాడే, అంతకంటే ఇంకేం పెద్ద సాక్ష్యం కావాలి మీకు?' అంటూ ప్రశ్నిస్తాడు తిమ్మకవి.

కథా విషయంలోను అచ్చతెలుగు భాషా విషయంలోను గ్రంథాంతంలో తిమ్మకవి ఇలా స్పష్టంగా చెప్పాడు.

గీ. పొత్తముం దొంటి పెద్దలు హత్తుకొలిపి
నట్టి తెఱగును నుడవులందన్ని యెడల
గుఱియఱసి చూచి నెమ్మది గూర్చినాడ
సందియం బెన్నకుడు నెఱజాణలెల్ల (యుద్ధకాండము. ప. 595)

అలాగే రామాయణ ఫలాన్నిట్లా తెల్పాడు-

గీ. పుడమి నీ పొత్తమెప్పుడు ప్రొద్దు నెలయు
జుక్కలును గలుగు నన్నాళ్ళునోరిది ప్రోద
లిండ్ల గోరిన గోరిక లిడుచు నిడమ
లుడుగజేయుచు దిరమయి యుండుగాత (యుద్ధకాండము ప. 596)

తిమ్మకవి రామాయణము అచ్చ తెలుగు ప్రక్రియలో అద్వితీయము. రామ కథను రాసిన వారు ఈ ప్రక్రియలో ఇంకా అయిదారుగురున్నా, ఈ కావ్యపు పటుత్వము, సరళత, తేటతనము, భాషా ప్రయోగం మరో కావ్యంలో కన్పించదు.

శుద్ధాంధ్ర ఉత్తర రామాయణము (1872)

1872 లో కందుకూరి వీరేశలింగంపంతులు కోరంగి ఆంగ్ల దేశ భాషా పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగ వున్నప్పుడు, కూచిమంచి తిమ్మకవి తెలిగింపగా మిగిలిన రామాయణంలోని ఉత్తర కాండకు 'శుద్ధాంధ్రోత్తర రామాయణము' అనే పేరుతో రచించాడు. అప్పటికే ఆయన 'నైషధము', 'రసికజన మనోరంజనము' అనే రెండు అచ్చ తెలుగు కృతులు కావించారు. అందువల్ల ఈ కావ్యంలో ఆయన కవితాధార కదళీపాకంలో కుదిరింది. దీన్ని పత్రికాధి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పతులు, పండితులు ఎన్నో విధాలుగా మెచ్చుకున్నారు.[3] కృష్ణా జిల్లా బృందావన పురంలోవున్న 'పురుషార్థ ప్రదాయినీ పత్రిక' ఈ కావ్యంలోని కొన్ని పద్యాలను ప్రకటించి 1872 మే నెలలో దీనిని గూర్చి సరసమైన పండిత కవిత్వం అని రాసింది. వావిలాల వాసుదేవశాస్త్రి గారు బందరుతో ప్రథమశాస్త్ర పరీక్షకు చదువుతూ 'పురుషార్థ ప్రదాయినీ పత్రిక' లో ప్రచురింపబడ్డ పద్యాలు చదివి ముగ్ధుడై, వీరేశలింగంపంతులుకు ఉత్తరం రాస్తూ ఆయన స్నేహాన్ని అర్థించాడు.[4] 'సమకాలము వారు మెచ్చరే కదా' అన్న చేమకూర వెంకన్నమాట వీరేశలింగం విషయంలో వమ్మైంది.

ఉత్తర రామాయణ కథా ప్రారంభం ఇలా వుంది—

గీ. రక్కసుల తేని తలలెల్లఁ జక్కఁ జేసి
పుడమి కూఁతును గైకొని వెడలియట్లు
గాలి కొమరుండు లోనుగాఁ గలుగు వారుఁ
దమ్ముఁడును దోడఁ జనుదేర నెమ్మి మీర

చం. అరదము లెక్కియక్కరణి నందఱుఁ గ్రందుగ వెంట నంటగా
సరగున నంది నాఁ బరఁగు చల్లని పల్లియఁ జేరు దారిలో
భరతుఁడు ముందుగా నెదురువచ్చి యరంకువఁ గాళ్ళ వ్రాలి తా
నరుదుగ వెంటఁ బెట్టుకొని యన్నను బల్లియ కిచ్చఁ దెచ్చినన్

సీ. నార చీరెలు విప్పి నాడెంపు వలి పెంపుఁ
బట్టు పుట్టంబులు బట్టు కట్టి
యదవి క్రొవ్విరులూడ్చి యందంపుఁ జందమ్ము
లరుదుఁగా దురిమిన సరులు దాల్చి
పెద పెద ముడివడ్డ జడలు చిక్కులు వాపి
సిరిమీఱు నును జాలు సిగలమర్చి
యెలు మటి నిడుపట్టె లెద లెంచి నుదురు లఁ
బదను కస్తురి బొట్లు కుదురు పఱచి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. మేలి రతనంపు రవణముల్ గీలు కొల్పి
తారు కైసేసి కొని యెల్లవారుఁ బొగడఁ
దమ్ము లిల్లాలు బంటులుఁ దానుఁ దరలి
యొప్పు మీఱంగ రాముఁడయోధ్య కరిగె.

'పురుషార్థ ప్రదాయిని'లో ఈ కావ్యము తొలి భాగము మాత్రమే ప్రకటింపబడింది. రెండవ ఆశ్వాసం వీరేశలింగం పంతులు ఎందువల్లనో పూర్తిచేయలేదు. అప్పటికే ఆయనకు పద్యకవిత్వంపై మక్కువ తగ్గి వచన రచనపై మోజు హెచ్చివుండాలి. లేకపోతే, తిక్కన, కంకంటి వారి కావ్యాలకు దీటైన 'అచ్చతెలుగు ఉత్తరరామాయణం' మనకు దక్కివుండేది.

ఈ కావ్యంలో చివరి పద్యం ఇది-

కం. తన బలిమి యెదిరిబలిమియుఁ
గనుఁగొనఁగా లేక త్రుళ్ళి కావరమున నొ
వ్వని వేరము పూనితిమిటు
మన పొగరులె యింతచేసె మఱి యేమిటికిన్.

రావణుడు స్వర్గం మీద దండెత్తినప్పుడు, దేవతల ఆలోచనతో ఈ కావ్యం అసంపూర్తిగా మిగిలిపోయింది. హితకారిణీ సమాజంవారు ప్రకటించిన నాల్గవ సంపుటం 'వచన ప్రబంధములు - పద్యకావ్యములు'లో ఇంతవరకే వుంది.

శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన కుశచరిత్రము (1893)

మచ్చ వెంకటకవి కృతమిది. అముద్రిత గ్రంథ చింతామణి పత్రికాధిపతులు పూండ్ల రామకృష్ణయ్య హక్కులుకొని,పీఠికాటీకాదులు చేర్చి ప్రకటించారు. పండితులు పూడిపెద్ది లింగమూర్తి పంతులు, బోదపాటి రాజన్న పంతులు, మండపాక పార్వతీశ్వరశాస్త్రులు, వద్దాది సుబ్బారాయుడు దీనిపై తమ అభిప్రాయాల్ని ప్రకటించారు.

మచ్చ వెంకటకవి 'వైదర్భీపరిణయము', 'హరిభజనకీర్తనకృతి' మొదలైన ఎనిమిది కావ్యాల రచయిత. సింహాచల నృసింహస్వామికి తన 'కుశచరిత్రము' సంకితం చేశాడు. పూర్వకవి స్తుతిచేస్తూ (1-14) తెలగనను కూడా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేర్చాడు. తమది తెలగకులమని (1-18, 19) తెలిపి తన పేరును ఈ విధంగా నిరోష్ఠ్యంలో సూచించాడు.

సీ. ఏ గుఱుతలరు నాతేనులయ్యెదునై
రహియించు దెనుఁ గక్కరానకుఁ గుడి
తట్టున నెఱసున్న దాఁకించి కటరాయ
లను నక్కరాలంట నెనయఁ జేర్చి
యుగ్గడించిన యంత నొౘరులకు నాసన్న
దెలియంగనగు నేను దెలుగునందు
సిరిదొర నెనరునుఁజేసి నల్దెఱఁగుల
గైతలల్లెదు జదుర్గలిగి చిన్న

గీ. నాఁట నుండియు సొగసులు నాట నీటు
గతులు రహినల్లి యతనికిఁ గడునొసంగి
యన్నిటఁ గొఱంతఁగానక జెన్నుదనర
నెల్ల గైసరులెంచంగ నెసఁగుచుండు. (ప. 1-24)

జటిలత పొందటం మొదలైన కవితలో తను పెట్టుకున్న నియమాలను ఇలా వివరించాడు కవి.

గీ. అట్లు గానగదఁగి యచ్చతెనుంగున
నోటితెరలు దగులు జోటులేని
కయిత సొగసు లలరఁగా నొనరించనిచో
హాయనంగఁ జేయదే యటంచు (ప. 1-26)

కం. సిరులలరఁ ద్రాచుఁ గన్నియ
గరితగ నక్కుశుఁడు గొన్న కతనోఁటి తెర
ల్దొరలని యచ్చ తెనుంగున
దొరగానని కయితఁ గూర్చ దొరకొంటిఁదగన్. (ప. 1-27)

సర్పరాజైన తక్షకుని కుమార్తె కుముద్వతిని కుశుడు వివాహమాడుట ఈ కావ్యంలోని ఇతివృత్తం. నోటి తెరలు దగులని (ఓష్ఠ్య స్పర్శలేని) అని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సింగరాచార్యులు చెప్పని పదాన్ని ఈ కవి వాడాడు. ఆరంభంలో పూర్వ రామాయణకథ నాల్గు పద్యాల్లో చెప్పాడు. మధ్యమలోకాన్ని కుశుడు వైభవంగా పాలించే తరుణంలో, నారదుడు వచ్చి, ఊర్ధ్వఅధోలోకాల్ని జయించి కీర్తిపొంద మని సూచించటంతో, స్వర్గంపై దండెత్తి, ఇంద్రుడి స్నేహాన్ని, ఆతడిచ్చిన కాన్కలను స్వీకరించి తిరిగివస్తూ హిమవత్పర్వతం మీద బదరికాశ్రమ ప్రాంతంలో నీలగిరిపై కుముద్వతిని చూసి, ఆమె విషయం తెల్సుకొని, మోహంతో విరహం పొంది, తుదకు నాగలోకంపై దండెత్తి, భోగవతీనగరంలో తక్షకునితో మైత్రి కుదుర్చుకొని అతని కూతురు కుముద్వతిని కుశుడు వివాహ మాడటం ఈ కావ్యంలోని కథ.

ఈ కావ్యాన్ని 1807కు సరిపోయే తారణ సంవత్సరంలో రాసినట్లు కావ్యాంతంలో కవి తెలిపాడు.

ఉ. ఆరసి యెంచ శాలిరథుఁ డన్దార దైతగు లెక్కలోన నిం
డారఁగఁ గొండలుం జదలు గౌరులు నేలయు గ్గలునంకెతోఁ
దారుణ నాఁజెలంగిరహి దార్కొనునేఁట నొనర్చి యిచ్చితిం
గోరికలూర దీనిఁగొని గోటున నేలఁక లచ్చియేలికా (3-132)

ఆశ్వాసాంత గద్యాన్ని సైతం నిర్వచన నియమంవల్ల పద్యంలోనే కూర్చాడు.

కం. తిన్నగ నచ్చతెనుంగునఁ
జెన్నారఁగ నోటి తెరలు సేరని నుడి నీ
సన్నం జెలంగ గుశకత
నెన్నఁగఁగొన గ్రుక్కయగుచు నిది యలరారున్ (3-135)

ఈ కావ్యంలోని ప్రబంధపు పోకడలను, కవితా చమత్కారాన్ని పరిశీలిద్దాం.

అయోధ్యా నగరంలోని నాల్గవ జాతివాళ్ళు బలరాముని మించి శ్రమిస్తూన్నట్లూ, అతనిలోని దురలవాట్లు లేనట్లు వర్ణింపబడ్డారు.

ఉ. కల్లు సెడంగఁ ద్రాగుచును గట్టికొనం దెలిగుడ్డ గానకా
చల్లని యేఱుఁ జీల్చియది చాలక యూరసుగూర్చి నెంచనౌ
నల్లనియయ్య యన్నయది నచ్చిక మెక్కడి దుక్కియార యం
చల్లనఁగాఁ దనందగుదురాతని నేలలు దున్నుదిట్టరుల్ (1-8)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామాయణం కాలంనాటి రైతులను, తరవాతి యుగానికి చెందిన బలరామునితో పోల్చి చెప్పటం సరికాదు. తనకు తెలిసిన రైతులను తన కవగాహనలో కొచ్చిన బలరామునితో పోల్చినట్టు సరిపెట్టుకోవాల్సివుంటుంది.

శరద్వర్ణనంలో పొలంలో పిట్టలను తోలే రైతుబిడ్డలు కవికి ఇలా కన్పించారు.

శా. బోటు ల్జేలఁ జెంతఁ గట్టెలగురుంజుల్దీర్చి తారెక్కియ
త్తేటుం జిల్కలఁ దోలఁగా గదఁగి యెంతేడాయు నజ్జంకునన్
నోటం గూఁతలు రాక నూరుకొని యుందుర్గందునల్లుంగు తా
తాటన్ గ్రొన్న జిల్కజోడు జిగికిన్ హద్దేదియక్కారునన్ (1-31)

మేరు పర్వతాన్ని కొండందారగా ఉత్ప్రేక్షించటంతో, కవి పర్వతాధిక్యతను సూచించాడు.

ఉ. కొండను జుట్టియున్న జిగి గుండుల తీఱు గనంగఁ గొండ లీ
కొండలతేని నిచ్చలును గొల్చుటకై చనుదేర నాతడున్
దండితనానఁ దన్నెనయుఁ దప్పల చిన్నెలొసంగి హెచ్చియ
క్కొండలఁ జుట్టునుంచి కొనితూర్చునెనోయనఁ దోచునెంతయున్ (1-55)

నీలగిరి మీది కన్యను చూచిన కుచుని మంత్రి ప్రవర్తన 'వసుచరిత్ర'లోని నర్మసచివుణ్ణి జ్ఞప్తికి తెస్తుంది.

ఉ. చందురు డాల గోడలనెసంగు గడాని తళత్తళ్ళ హిం
జెందఁ జెలంగు నొక్క యిలుసేరి నెలంతల కాళ్ళఁ గుల్కన
య్యందె ఝుళం ఝుళల్దనరినాతరు జీఁకటి చెట్ల చాటునన్
సందడి సేయకుండ నొక చక్కని నక్కుచుఁ జూచునత్తరిన్ (2-41)

ఉలూచి మంత్రికి కుముద్వతిని తెల్పిన విధం నిరోష్ఠ్య నియమానికి లొంగిన ఢొంకతిరుగుడు విధానం గమనించండి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ. కూకుడి నేడు నాల్గుల యొక్క (డైతగు
దెను(గక్క రానకు(గొన గదించి
దానికిం గుడితట్టుదా(జేర్చిదానికి
జడ్డ(గాలాకుడి దొడ్డగుఱుతు
దొడరించి దానికి(గుడితట్టు తీయుంచి
కూడనాడుడు దీని గురుతు దెలియ
నలదానికేగద తెలు(గు లాడెదు నుడి(
దెలితొగ తీ(గె నానలరుచుండు

గీ. నిట్టెసింగారి కిందగునట్టితేని
నన్నినేలలు దిరుగుచు నరయు(దండ్రి
యేను జెలి(దోడి కొనిచనియెల్లనేల
లందు దీనికి(దగు దొర నరయుచుండు (2-84)

ఈ అక్షర సంకేతం ప్రాచీన కవుల్లో కన్పించదు. ఇలాంటి కష్టాలు తొలగించటానికే బిరుదనామాల్ని తత్సమాలుగా కూర్చమని తెలగన శాసించాడు. మరింగంటి సింగరాచార్యులు నిరోష్ఠ్య నియమాన్ని పాటించినా పేర్ల విషయంలో తెలగనను అనుసరించాడు. ఈ హితోపదేశం లెక్కచేయని ఇలాంటి రచనలే అచ్చ తెలుగు కావ్యాలనుండి జనాన్ని పారిపోయేట్టు చేశాయి.

జలక్రీడ, మన్మథపూజ, చంద్రాదుల నింద మొదలైనవి యథాశాస్త్రంగా సాగాయి. అందులో వనవిహారాన్నీ, చెలికత్తెలచిలిపి తనాన్నీ, పిల్ల చేష్టలను కవి ఇలా వర్ణించాడు.

సీ. ఓర్తుగేలోర్తుని యొగినెల యట్లని
కాలరులన హెచ్చి కదు(దనర్తు
రొక చెలియొదలు దానొకతె గౌ(గిటజేర్చి
కోడెకా(డ నటంచు(గూడ(గద(గు(
గసుగాయ లందకగైయెత్తునొక చెలి
చన్నందుకొని యోర్తు జక్కలాగు
నొకతె యానెడితేనె నొకతె దొంగిలిచన
నొకతె యందున నోట నొకట(గ్రోలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. నిట్లు దొయ్యలు లెసఁగుచు నేచిగండు
గోయిలల గబ్బు జిల్కలఁ గొసరి కొసరి
యంచులను దోలి తేఁటుల నలఁచియాడి
రిచ్చగొని రాచకన్నియ హెచ్చిచూడ (2-11)

కుముద్వతీ పరిణయం తెలుగు ఆడపడుచు పెళ్ళే. చక్కెర, నేయి, తేనె చేర్చి కన్యాదాత వరునికిచ్చి ఎమర్కొనటం, కెందెర ఎత్తటం, దొరకేలు కన్నె కేలునకు యొజ్జలగ్గిడు నూలున గరియాలు (పసుపునూలు కంకణాలు) కట్టటం, తెలినీటి దారతో గట్టురాదాయ సైదొర(విష్ణువు)గా వరుని భావించి కూతుర్నివ్వటం, లగ్గిడు ౘ్రాడున హొన్నుదాళి చుక్క (మంగళసూత్రం), కట్టటం, రతనాల సేసలు చల్లటం, అగ్గింజిగినేయి గట్టియలు కాల్చటం, సన్నెకల్లు త్రొక్కించటం ఆరంజోతి నెరింగించటం మొదలైనవన్నీ వర్ణింపబడ్డాయి.
(ప 3-91 నుండి103 వరకు)

మొత్తంమీద ఈ కావ్యం చక్కని నియమపాలనతో పండిత పాఠకులను సంతోషపెట్టినా, సామాన్య పాఠకుడికి ఇబ్బంది కల్గిస్తుంది. ఆనాటి పండితుల పట్టుదలలు, పాండిత్య వీరము ఇలాంటి కావ్యాల పుట్టుకకు దోహదాలై అచ్చ తెలుగు ప్రక్రియలో కొత్తమలుపు తెచ్చినా, అచ్చతెలుగు ప్రక్రియనే తిరస్క రించే స్థితికి దారితీశాయి.

శుద్ధాంధ్ర నిర్వచన శతకంఠ రామాయణము (1900)

ఈ కావ్య రచయితలు రాళ్ళబండి నాగభూషణము, వెంకటప్పయ్య అనే సోదరులు. 'భూమిక'లో సదాశివరావు మూలాన్ని గూర్చి ప్రస్తావిస్తూ "దీనికథ మర్దనకవి రచితమగు సీతా విజయమునుండి గ్రహించి కొలది మార్పులతో రచించిరి" అని చెప్పాడు. ఈ సోదరకవులు సంస్కృతాంధ్రాల్లో పండితులు. అంతకుముందు కొన్ని మిశ్రవాక్యాలు రాసి, ప్రథమ ప్రయత్నంగా అచ్చ తెలుగులో ఈ కావ్యాన్ని రాశారు. అయినా మృదుమధురమైన శైలిలో అన్వయ కాఠిన్యం లేక శుద్ధాంధ్ర గ్రంథపఠనంలో అభిరుచి కలిగించేదిగా వుంది. "ఎడనెడ కతయొక్క నడకను దెల్పు తలకట్టు పేళ్ళను (ఉపశీర్షికలు) కల గలుపు బాసలో వ్రాసితిమి. గొట్టుమాటలు, గొగ్గినడకయు, తలతిరుగుడు ఫోకడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లను మా చేతనైనంత వరకు రాకుండగనే చేసితిమి" అని తమ 'విన్నపము'లో ఎలా పాఠకులను తమ దృష్టిలో వుంచుకొని రచన సాగించారో వివరించారు సోదర కవులు.

ఇది నాలుగాశ్వాసాల కావ్యం. శివుడు పార్వతికి కథ చెప్పినట్లుగా కూర్చబడిన గ్రంథం. ప్రథమాశ్వాసంలో కథ ప్రతాపలంక నేలుతున్న శతకంఠుడు తన పెదతండ్రి కొడుకులైన రావణ కుంభకర్ణులు చనిపోవటం తెలిసి, చెప్పుడు మాటలతో కినిసి, రావముడే తన వీటికి దండెత్తి వచ్చేట్లుగా చేయతల్చి, జడదారులను బాధింపసాగాడు; మునులు రాముని శరణుకోరారు. గుణవంతుడైన శతకంఠుడు తనవల్ల చావడని, సీతచే అతన్ని చంపిస్తానని ప్రతిజ్ఞచేసి రాముడు వాళ్ళను ఓదార్చి పంపటంతో ప్రథమాశ్వాసం అంతమవుతుంది. మగవానితో మరణంలేని శతకంఠుని సంహరించటానికి తమ్ముళ్ళు, విభీషణుడు ప్రోత్సహించినా ఏంచేయాలో తోచని స్థితిలో రాముడుండటం, అప్పుడు హనుమంతుడు తన 'లావు' చూపి రామునికి నమ్మిక కల్గించటం, దానికై ప్రయత్నాలు ద్వితీయాశ్వాసంలో వున్నాయి. తృతీయాశ్వాసంలో వసిష్ఠుడు, సీత, సుగ్రీవ విభీషణులు వెంటరాగా వానరసేనతో 'కడలి చౌకము' (చతుస్సముద్రములు) గడచి రాముడు ప్రతాపలంక చేరటం. హనుమంతుడు రాయబారానికెళ్ళి తనకు చెరుపుకలిగే తరి తానే ఆ 'రక్కెసతేని తలాటము' (కిరీటం) దిగిచి తేవటం, మరుసటి రోజు రాముడిపోరు వున్నాయి. ఏడురోజుల పోరాటంలో రాముడు శతకంఠుని తలలు నరుకుతూవుంటే, నేలపైబడ్డ తలలన్నీ ఒక్కొక్క శతకంఠులై నిలచి పోరటం, నిజమైన శతకంఠుడెవరో తెలియక హనుమంతుడు తన తోకను ప్రాకారంవలె చుట్టి సీతారాములను కాపాడటం, సీత రాముణ్ణి ఓదార్చి తాను యుద్ధం చేయటానికి ఆనతి పొందటం, ఆమె కొడు (యుద్ధదేవత) కానతీయగా ఆమడ వెడల్పు నాలుకచాచి దేవత రక్కసు నెత్తురు నేలబడకుండ చేయడం, సీత కోలతో మాయారాక్షసులను చంపటం, శతకంఠుడు మళ్ళీ మళ్ళీ బతకటం, నారదుడు వచ్చి సీతకు రాక్షసుని మృత్యురహస్యం చెప్పటంతో ఆనాటి యుద్ధం ముగుస్తుంది. మరునాటి యుద్ధంలో సీత 'వేడి వేలుపుటమ్ము' (ఆగ్నేయాస్త్రము)తో అతని బొడ్డులోని మ్రందినవారిని బలికించే 'తీవపేరి నరములు' (సంజీవకరణములనే నరాలు) మాడ్చి, ఒక 'పెనుసత్తి'ని వేస్తుంది. దాంతో శతకంఠుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూల్తాడు. అతని కొడుకు నీలకేతనుడు విభీషణుని వల్ల రాముని జేజేల మిన్నగా తెలిసికొని ఆయన కనికరంతో ప్రతాపలంక కొడయదయ్యాడు. సీతారాములు సాకేతానికి, మిగిలిన వాళ్ళు తమ తమ నగరాలకు చేరుకొనటంతో కావ్యం ముగుస్తుంది.

ఆశ్వాసాంత గద్యంలో 'బహువిధ కల్పనా సమంచిత శుద్ధాంధ్ర నిర్వచన శతకంఠ రామాయణ మహా ప్రబంధము' అని తామనేక కల్పనలను కల్పించినట్లుగా చెప్పుకొన్నారు. ఈ కావ్యాన్ని చదివిన నాదెళ్ళ పురుషోత్తమ శాస్త్రి 'సీత గెలుపు కత ముద్దుగుల్కుచున్న'దని అభిప్రాయపడ్డారు.[5]

ఈ సోదరుల కవిత్వం అలతి పదాలతో నిజంగానే ముద్దుగుల్కుతూ వుంది. ఉదాహరణకు ప్రథమాశ్వాసంలో వర్ణింపబడ్డ పూర్వ రామాయణ గాథను గమనించవచ్చు.

ఉ. వేమరుదీవనల్ పలుకు వేల్పులు నింగిఁ జెలంగుచుండగా
రాముఁడు రావణుందునిమి రాకొమరుల్ తన దొడ్డ సేఁత లెం
తోమురు వారఁ జెప్పుకొనఁ దొరపు వేఁడుక వీడు చేరెఁ దాఁ
జామయుఁ దమ్ముడుం దనదు చక్కని మక్కువ నేగుదేరఁగాన్ (1-60)

చం. తగనిటువచ్చి తల్లులకుఁ దానును నాతియు మ్రొక్కి మక్కువన్
దగిలిన బత్తి మ్రొక్కు పిన తమ్ముల నిర్వురఁ గౌగిలించి చూ
డఁగ జనుదెంచు వారు వెసదగ్గరి మమ్మిక నైనఁ బ్రోవఁ బూ
నఁగదెదొరా! యనంగ విని నవ్వుచు రోజులు పుచ్చుచున్నెడున్ (1-61)

గీ. ముగురు తల్లులఁ దమ్ములు మొనసి వచ్చి
యీవికన్ ఱేఁడు వగుమని యెలమిఁ బల్కి
నంతట వసిష్ఠు రావించి యదను గాంచి
కడఁగి తగినటు లొకనాఁడు గద్దె యెక్కె (1-62)

కం. అత్తఱిఁ గురిసిరివేల్పులు
క్రొత్త విరుల వాన మిగులఁ గోరిక లారన్
ముత్తైపు సేసలు చల్లిరి
ముత్తైదువ లెల్లఁ జూడ ముచ్చట లలరన్ (1-63)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. ఇట్లు తన తండ్రి గద్దెపై నెక్కి రాముఁ
డేపు మీరంగఁ దానేలఁ నేలదొడఁగె
వీసమంతేని నాయంబు విడవకుండఁ
దండ్రియును, నొజ్జయును నెల్ల దాన యగుచు (1-64)

చ. చదువని జన్నికట్టులును సాముసెఱుంగని రాచపట్టులుం
గొదువ గలట్టి కోమటులఁ గొట్టులు నింపని పేద కాపులుం
బదుగురు మెచ్చనట్టి పనిఁబట్టున జేయఁ దలంచు కూళలున్
వెదకిన లేరు నేలఁ గనిపెట్టెడు రాముని నాట నాఁడెటన్ (1-65)

గీ. కోరినపుడెల్ల వానలు కురియుఁ గాని
యొండు కలుగ దొకప్పుడు నించుకేని
పంట చేఁతకు రెట్టింపు పండుఁ గాని
పంట వలఁతికి లేమిడి పట్ట దయ్యె (1-66)

కం. ఇటు లప్పది తేరుల పే
రిఁటి యొడయని పెద్దకొడుకు తేఁడై పుడమిన్
దిటముగ నేలుచు జగముం
గటువునఁ బొరయం గనీకఁ గాచుచునుండెన్. (1-67)

ఇలా సోదర కవులు తమ కావ్యాన్ని తాము ప్రకటించిన రీతినే పాఠకులను దృష్టిలో వుంచుకునే రచన సాగించారు.

శుద్ధాంధ్ర రామాయణ సంగ్రహము (1925)

నల్లంతిఘళ్ చక్రవర్తుల తంయాల లక్ష్మీనరసింహాచార్యుల రచన ఇది. 'రామాయణ సంగ్రహం' అనటం వల్ల సంపూర్ణ రామాయణాన్నే రాయాలని కవి అనుకొని వుండిపుండాలి. కాని అముద్రిత కాగిత రాతప్రతిలో బాలాకాండం మాత్రమే వుంది.[6]

పీఠికలో కవి సంప్రదాయనుసారంగా విష్ణువు, లక్ష్మి, ఆళ్వారాచార్యులను ప్రార్థించాడు. విష్ణువు స్వప్నంలో కన్పించి, "అచ్చరలు వాక్రుచ్చరాని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మచ్చికలు వెల్లి విరియ నచ్చు తెనుఁగు మొదలైన కత లెన్నెన్నో పుట్టించితివి. ఇప్పుడు దెప్పరంబు దప్పించు సీతారాముల కతం జెప్పగా నీకుండగు నయ్యది దిరిసెన పుష్పముల మెత్తదనము నుడుగుంచే కైత కూర్పరు లెన్నెన్నో తీరులగు త్రోవలం బోయిరి... కావున నీవు బీతి, బత్తి, సంతోసంబు ముప్పిరిగొన విరివి గాకుండ మిక్కిలి తక్కువ గాకుండుమై రాములు పుట్టిన మొదలు నే యేడున నేపూటలనెయ్యది చేసెనో నయ్యది వివరింపుచు... శుద్ధాంధ్ర రామాయణ సంగ్రహంబను పేరకైత గావింపుమని చెప్పి కన్మొఱంగెన" (పీఠిక. 14) ఈ కైతను రాసినట్టు కవి తెలుపుకొన్నాడు. కవి తల్లితల్లి (మాతామహి) అయిన 'గోద' అనే ఆమె స్వప్నంలో

గీ. కైతగూర్పువారు కైత లెన్నెన్నియో
తొలుతసేసి సేసి తుదకు రాము
కతను జెప్పుమంద్రుగాదె లక్ష్మి నృసిం
హార్య జెప్పుమీవు నలరు సిరులు (పీఠిక. 19)

అని ప్రోత్సాహమివ్వటంతో, కవి వెంటనే వేల్పుగొండ వేల్పగు సింగనికి నప్పకోలు చేసి కథనారంభించాడు.కవి ఇదే తన చివరి గ్రంథంగా పేర్కొన్నాడు. అర్థాంతరంగా కావ్యం ఆగిపోయింది.

అయోధ్యానగరం, దశరథరాజు వర్ణన తరువాత సంతుకై వసిష్ఠునితో చెప్పుకొని రాజు విలపించిన విధం ఎంతో దీనంగా వుంటుంది.

గీ. తండ్రి తండ్రి తండ్రి తాతలు తనిసిన
సంతు గల్గజేయ చక్కదనము
లేక యెన్ని వున్న లిబ్బుల నదిగెడు
వారలుందురయ్య వరుసపుడమి. (ప. 43)

గీ. కొలము పెద్దల చాకినిక్కువము గాఁగ
దీర్చుటకు సంతులేమేటి దేననాడు
మది తలం పొదగూరుచు మనుపు మనుచు
వేడు కున్నంత నయ్యది విని తపసియు (ప. 45)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వసిష్ఠుడు పుత్రకామేష్టి చేయమని రాజుకు సలహా ఇస్తాడు. యజ్ఞంలో అగ్నిహోత్రుడు పాలబోనము (పాయసము) ఇచ్చి అంతర్హితుడవుతాడు. రామ లక్ష్మణులకోసం విశ్వామిత్రుడువచ్చినపుడు దశరథుడు ఆయన్నిలా ప్రార్థించాడు.

ఉ. ఊరికెరారుగాదె మరులుట్టిపడన్ తమయట్టి పెద్దలున్
మీరతలంపుజేసి యిటుమెట్టుచు వచ్చిన సద్దలెల్లి చే
కూరునా లేదొయంపు మదిగొంకక కోరుడు యెంతలైన నే
తీరుప నున్నవాడ యెడదీయకు లుర్రున దెల్పవేడెదన్ (ప. 84)

యాగరక్షణార్థం రామలక్ష్మణులను తనతో పంపమని కోరాడు విశ్వా మిత్రుడు. మాట ఇచ్చినందుకు వగచాడు రాజు.

ఉ. ఇచ్చటికేల వచ్చెరుసి, హెచ్చుగ వచ్చిన గోలె తొల్తనే
నిచ్చెద కోరుకొమ్మనుచు నేటికి బల్కితి, బల్కితింకబో
ముచ్చట దీర్చు బిడ్డలను పోరను సోకుల ద్రుంచగోరగా
వచ్చున జోగి యెంతటికి వచ్చెను యిట్టల నొటనేరనే (ప. 91)

విశ్వామిత్రుడు రామలక్ష్మణుల వెంటబెట్టుకొని బయలుదేరి, సరయూ నదీతీరాన ఆకలిదప్పులను పోకార్చే బల, అతిబల అనే మంత్రాలు ఉపదేశించే ఘట్టంతో కావ్యం ఆగిపోయింది. చివరి పద్యాలివి.

గీ. బిడ్డ! నీటిని చేగాని వేగిరమున
రమ్ము, తరుణము దాటగారాదు, దీన
నాకలి దప్పియు నీకుండ నట్టి మంత
రముల నిచ్చెద గైకొను రామ! నీవు. (ప. 108)

కం. బల యనె దతిబల యనియెడు
లలి మంతరములను చెప్పులను నోకంగా
దలపింపజేసి యచ్చొటు
దొలగిరి తొగుసూడు కొలము దొరలున్ రుసియున్. (ప. 110)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. ఇదియేటి పునెపుతోగో
మొదలు తుదన్ తెలిపి మమ్ము ముఱిపింపు మనన్
చెదరాదని యెదగల దశ
రథ కొడుకుల జూచి గాధిరాకొడుకనియెన్. (ప. 111)

ఈయన రాసిన 111 పద్యాల గ్రంథంలో చక్కని తెలంగాణా పలుకుబడి కన్పిస్తుంది.

అచ్చాంధ్ర నిరోష్ఠ్య నిర్గద్య దాశరథి చరిత్రము : (1927)

అబ్బరాజు హనుమంతరాయశర్మ పాకయాజి ఈ గ్రంథ రచయిత. శ్రీరామపట్టాభిషేకాంతం వరకు గల కథను మూడాశ్వాసాలలో ముగించటం, మూడు నియమాల్ని పాటించటం ఈ గ్రంథంలోని ప్రత్యేకత. ఇంతకంటే ఎక్కువ నియమాలు పాటించిన కావ్యాలు అచ్చతెలుగులో చాలా వున్నాయి. కాని వాటిలోవున్న సరళత్వం ఈ కావ్యంలో కన్పించదు. పాఠకులకు రాఘవ పాండవీయాదిద్వ్యర్థి కావ్యాలు చదివినంత క్లిష్టత కల్గుతుంది. కథ సరిగ్గా సాగకపోవటమే ఇందుకు కారణం. దీనికి టీక కావల్సి వచ్చింది. కవి అబ్బరాజు సీతారామశర్మ సహాయంతో 'సుజన రంజని' అనే టీక రాశాడు ఈ గ్రంథానికి. టీకతో కూడా ఈ గ్రంథం ప్రకటింపబడింది.

ప్రథమాశ్వాసంలో అరణ్యకాండం వరకు 146 పద్యాల్లోనూ, ద్వితీయాశ్వాసంలో సుందరాకాండం వరకు 104 పద్యాల్లోనూ, చివరి ఆశ్వాసంలో యుద్ధకాండము 273 పద్యాలలోను ఈ కావ్యం రాయబడ్డది.

కావ్యాంతంలో కవి ఇలా విజ్ఞాపన చేశాడు. దానికీ టీక అవసరమయింది.

కం. చేతనయినట్ల యల్లితి
నీతతి నెఱసెన్నక కనరే కయిరాయల్
కైతల నల్లిన నెఱకయి
లాతల దారి నిల కన్నెదారి నెఱి కతన్ (ప. 3-274)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టీక : కయిరాయల్ = కవిశ్రేష్ఠులు; కైతం...దారిన్ = కవిత్వము చెప్పిన కవిబ్రహ్మల మార్గమున; ఇల...కతన్ = రాముని కతన్; నెఱుసు = తప్పు; ఎన్నకతనరె = ఎంచకుండ జూడుడు.

ఈ కావ్యంలో ఇంకా చిత్ర కవిత్వముంది. ఉత్తర గర్భితార్థ చిత్ర గీతం (1-133), కంద గర్భిత మణిగణ నికరవృత్తం (2-105), పుష్పమాలికా బంధం (3-277) లాంటి చిత్ర కవితా పద్ధతులీ కావ్యంలో వున్నాయి. కవే ఇరవై పేజీల పీఠికను రాసి ఈ కావ్యం నియమ కవిత్వమనే శబ్ద చిత్రప్రధాన మైన కావ్యమని తెలుపుకొన్నాడు. చిత్ర కావ్యం అధమ కావ్యం.

శేషాద్రి రమణ కవులు 'తొలి పలుకు'లు రాశారు. ములుపట్ల వేంకట కృష్ణ శాస్త్రి, కోటీశ్వరశర్మ శాస్త్రి, మంత్రిప్రెగ్గడ భుజంగరావులు అభిప్రాయా లను సమకూర్చారు.

ఈ కావ్యంలో సాకేతనగర వర్ణన ఇలా సాగింది.

సీ. తెలిగంట్ల గిడిగిళ్ళ దెలిచెడి లెంకలే
 యెడఁ గాయఁ దగిన యట్టడల చేత
నగరి చానల జత నాల్కంల చానల
 జతసేయఁ జాల గడితల చేత
దిన్నని రతనాలఁ దీర్చి కట్టంగనై
 డాలడరెడి కట్టడాలచేత
నెక్కినా తనికి గైజిక్కి నాతనికి నా
 తటి లగ్గిడెడి యఱదాల చేత

తే. నింగి జాలానఁ దగిన యేనికల చేత
జెంగి కడలిఁ గడచెడి తేజీల చేత
దన రనగ రెల్ల జేసిన తాత చేత
చేతఁ గాదాయె నెన్నగా లాతిచేత (ప. 1-32)

ఈ పద్యం టీక ఇలా సాగుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగంట్లు = దేవతల యొక్క, గిరిగిళ్ళ = నమస్కారముల చేత, అట్టడల = కోటబురుజుల యిండ్ల, జత...బానల = నాగకన్యల, అగడిత = అగడ్త, లగ్గు + ఇడెడు = మేలొనగు, నింగిజాలు = ఆకాశవాహిని (గంగా), తాతచేత = బ్రహ్మసృష్టి, లాతి = ఇతరుఁడు.

ప్రబంధసిద్ధికై అక్కడక్కడా సూర్యోదయాది వర్ణనలు చేయబడ్డాయి. ప్రభాతవర్ణనం ఇలా సాగుతుంది.

ఉత్సాహ : ఆకసాన సాగి లింపికై యటింగెతెక్కదా
ర్లేక తాననైనఁ జేలకేగ నైరి సేద్యగాం
డ్రే కలంక లేక లంజలిండ్ల జారి చేరి ర
ట్టాకలంగడంక నింద రాణజంట కాండ్రకై (ప. 2-72)

టీక : తెక్కదార్లు = పక్షులు; లంజలు = విటకత్తెలు: అట్టాకలు = మరుగుచోట్లు, జంటకాండ్రకై = జంటకాండ్రైన విటులకయి.

రావణుడు యుద్ధరంగంలో రాముణ్ణి నిందించే మాటలో స్తుతినికూడ చొప్పించాడు కవి.

చం. కడలి నణంగినం గడిదిగట్టెడుజేరిన నేలడాగినం
జడలన తాల్చికన్నుఁ గయిసాచిన వేత్తెఱఁ గంటియైనఁ గా
నలసదయాదినం గడకనాగలిఁదాల్చిన జెట్ల నిల్చినం
గడకిఁక గల్కియైన నెదగట్టినిగాఁగ నిగండడంచెదన్ (ప. 3-188)

టీక : కడ...నన్ = మత్స్యమైన; కడి...రిన = మందరము క్రింద కూర్మమైన; నే...నన్ = వరాహమైన; జడ...గన్నన్ = నరసింహమైన, కయిసాచినన్ = వామనుడైన; నే... నీ = పరశురాముడైన; కా...నన్ = రాముడైన; నా...న = బలరాముడైన; జెట్ల...నన్ = బుద్ధుడైన, కల్కి = కల్కిమూర్తియైన.

రావణుడు అనాలోచితంగా రాముని కీర్తించటం, దశావతార వర్ణన చేయటం కొత్తగా కన్పించినా ఔచిత్య భంగం జరిగింది. దశావతారవర్ణనలో

AKP-5

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృష్ణుని స్మరించలేదు కవి. రామావతారం తరువాత వచ్చే అవతారాలను రామ కథలో, అందులో రావణుని చేత పల్కించటం అనౌచిత్యం. వైచిత్రికోసం ఔచిత్యాన్ని త్యజించాల్సిన పనిలేదు.

నిరోష్ఠ్య, నిర్వచన, శుద్ధాంధ్ర నియమాలతో కందుకూరి, మచ్చ, మరింగంటి, శ్రీపాద మొదలైన వారెందరో రాశారు. వారి కావ్యాల్లోని సహజత, సరళత ఈ కావ్యంలో లోపించాయి. తన కవితను చిత్రకవితగానే భావించి, టీకను రాసి పాఠకులకు కొంతవరకు సహకరించటం సముచితంగానే వుంది.

రామకథ (1971)

'రామకథ' నారునాగనార్యుని చివరికావ్యమేకాక, అచ్చతెలుగులో రాయబడ్డ ఆధునిక కావ్యాల్లో పేర్కొనతగిందికూడ. పూర్వ రామాయణమంతా ఆరు పాళ్ళుగా రాశాడీయన. ఇది తన 'డెబ్బది యొకటవ కబ్బము' (ప-3) గా చెప్పుకొన్నాడు. కావ్యారంభంలోనే 'రామకథ' రచనకు కారణం చెప్పుకున్నాడు.[7] తన గ్రంథాల్ని గూర్చి చెప్పుకుంటూ అచ్చ తెనుగులో ఆరు కావ్యాలు రాశానన్నాడు. దీన్ని ఆయన భాషాసేవగానే భావించాడు.[8]

'రామకథ' మహాకావ్యం. తగిన శబ్దార్థాలంకారాలు, వర్ణనలు చేర్చి మిగతా తన అచ్చ తెలుగు రచనలకన్నా మిన్నగా దీన్ని తీర్చిదిద్దాడు. నాగనార్యుని అచ్చ తెలుగు శుద్ధదేశీయమై సరళంగా వుంటుంది. సాంకేతిక పదాల చీకాకు వుండదు. 'అచ్చ తెలుగు రామాయణం' ప్రౌఢకావ్యమైతే, 'రామకథ' సరళమైన సరస కావ్యం. ఈ అంతరువు ఆ కవుల ప్రవృత్తిలోనే గోచరిస్తుంది. అయోధ్యాపుర వర్ణన యిలా సాగించాడాయన —

చం. పగటను గంచుకోట మిడి పల్కుల కాచరునై నపేట యు
త్తుగ దరమంపు బూవ్వెరియు తోట జగానడయాడి రచ్చలన్
నెగడినమాట సత్తెమున నిక్కి హహాహళి ద్రొక్కబాట । పొ
ల్పగ నపరంజి మూట సరిపోల్చె ఆ యుద్దెయెకా దయోధ్యకున్
(ప. 1-3)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రబంధ పద్యాల అందాన్ని సంతరించుకున్న పద్యాలివి—

సీ. నెవ్వ జవ్వనుల క్రొందీవె కౌనుల యంద
కుదిరిక సకుల చన్ గుబ్బ లంద
కదలిక కలుకుల కళుకు చూపుల యంద
పెనకువల్ బోటుల తనువులంద
వంకరల్ ముగుదల వ్రాలు ముంగురు లందఁ
యన్నె మింతుల పొల యలుక యంద
రాయిడీ చెలులతోరపు గౌఁగిళుల యందఁ
దొడి బడుటతివల నడకలంద

గీ. వ్రేఁగు పడుటన్న వెలఁదుల విడుచుటంద
ముడివడుట నన బోండ్ల క్రొమ్ముడుల యంద
దప్ప వేతొండుఁ గానక మెప్పుకోలు
వడసి యాణియ యేలు నా పుడమితేఁడు. (ప. 1-14)

సీ. కన్నెలా! మరునేస్ను గున్నలా: కపురంపు
దిన్నెలా! రతనంపు గిన్నెలనఁగ
కొమ్మలా! జాజిపూ రెమ్మలా! జాళువా
సెమ్మెలా: యపరంజి బొమ్మలనఁగ
బోటులా: ముత్తెంపు పేటలా! వలరాచ
తోటలా! వెన్నెల బాటలనఁగ
నింతులా! మరుచేతి బంతులా! రతియింటి
దొంతులా: వేల్పు బదంతు లనఁగ

గీ. చానలా! కాక పెఱతేనె సోనలా! వ
లంతి బిగితేజు జిగి కూనలా! పసందు
జాణలా! యనగట్టి వాల్సకులు గలరు
కాసె కొసగాలి గోవాళ్ళ నోసరించి (ప. 1-15)

ఈ పద్యాల్లో కూచిమంచి తిమ్మకవి (అచ్చ తెలుగు రామాయణం - బాల కాండం 7, 8) ముద్ర స్పష్టంగా కన్పిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీతారాములు వివాహమయి, అయోధ్య కెళ్ళే తరుణంలో ప్రవేశించిన పరశురాముని పలుకుల్లో వ్యక్తమయ్యే అభిమానం గమనించండి –

చం. అటఁజను దారిలో నడుమ యా 'జమదగ్ని' కొమారుఁడడ్డి యె
చ్చటి కిటులోవనెంతు రిఁక సాగదు నిల్వుడు బేసికంటి విల్
పుట పుటద్రుంచి తంట యిటుపోలునె? బీరముఁ గల్గెనేనిఁ ద్రుం
చుట కిదె నాదు విల్లు వెగఁజూపుమ! మేటి మగండవైనచో (ప. 1-129)

దశరథ మరణం విన్న సీతారాముల శోకంలో చక్కటితెలుగు జాతీయత ప్రతిబింబిస్తుంది.

చం. కడుపున జేయివెట్టి వడిగాగల బెట్టిన యట్టు లచ్చి హో
యెడి పలుకున్ వినన్ గలఁగి యేడ్వదొడంగెను 'రాము'డంటి యుం
డెడి నయిదోడు 'సీత' పలవించుటయ బ్రమె! చెంత నొంత నుం
డెడి జడదార్ల కన్నుల వియించె వనారిలి కావిరేకలన్ (ప. 2-65)

'కడుపున జేయివెట్టి కలబెట్టుట', 'కన్నులవియించుట'లాంటి ప్రయోగాలు వాళ్ళ దుఃఖాన్ని కళ్ళకు కట్టినట్లు కన్పింపచేస్తాయి.

నగరానికి తిరిగి రమ్మన్న భరతుడితో శ్రీరాముడు సత్యానికి బద్ధుడవటం మానవ ధర్మమనీ, అది లోక యాత్రకు జీవగఱ్ఱ అనీ వివరిస్తాడు.

గీ. సత్తెమునలేని మనుగడ జగతి కగునె
సత్తెమేలేక యెల్లప్డు జగము బ్రతికి
యుండినను మంగిననుగాని యొకటె సుమ్ము
గాన సత్తెంపు నడవడి మానలేను. (ప. 2-75)

మాయా మృగం రాముణ్ణి దూరంగా కొనిపోయే వర్ణనలో 'రంగనాథ రామాయణం' లోని స్వభావ చిత్రణ కొట్టవచ్చినట్టు కన్పిస్తుంది.

చం. అటునిటు దాటి తారి యెటొ యడ్డము దిడ్డము వచ్చి సొచ్చి య
ప్పటముగఁ జిక్కిదక్కనటు పర్విడి నుర్వును గ్రక్కి సొక్కి వే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సట(గలిగించి యాసలు వెసంబురికొల్పుచు డగ్గరించుచున్
దటుకున దూటి పొలుమనదాటున ముంగల దక్కినిక్కుచున్
(ప. 3-49)

పద్యంలో 'అటునిటు', 'తారితారి', 'అడ్డము దిడ్డము', 'వచ్చిసొచ్చి', 'చిక్కిదక్కి', 'గ్రక్కినొక్కి' మొదలైన జంట పదాలు మృగం దొరికీ దొరక నట్లు, చిక్కినట్లు కన్పించి ఆశ కల్పించటం, చిక్కక నిరాశ కలగటం ప్రతి బింబిస్తాయి; మృగం తన వుద్దేశం నెరవేరేటట్లుగా తారట్లాడటంలో గల నేర్పునూ సూచిస్తాయి.

సీత హనుమంతునితో పంపిన సందేశం 'ఉత్తర రామాయణం' (కంకంటి పాపరాజు)లోని సీత మాటలు గుర్తుకు తెచ్చేట్టుగా వున్నాయి.

కం. తలమానిక మొస(గుచునా
తల రాముని యడుగు దమ్ము(దవులు కొనన్ మ్రొ
క్కులు సెల్లించితి నను మీ
వల జెలబడు పక్కి(జూడ వలదా! యనుమా (ప. 5-77)

గీ. లక్ష్మణుని బలుమారు తలంచి తెలియ
గాడినంపుచు(బ్రా(చితిమందెననుము
దాని(దల(పక కాపాడ(దగునటంచు
మఱిమఱియు(బల్కుమన్న లక్ష్మణునితోడ. (ప.5-78)

రామరావణ యుద్ధంలో-

ఉ. ఆకలి గొన్న సింగమెటు లాదర బాదర వ్రంత వెల్వడన్
దూ(కి మెకాలపైన(బడి తొందర దందడి(జిందువందు గా(
బోకద(బెట్టు కట్టడిని బోరితమూని యెదుర్చు క్రో(తులన్
నూకలు పిండిసన్ దునియనున్ దుమురున్ దువజేసి తూర్పిడిన్(ప.6-98)

రావణుడు ఆకలిగొన్న సింగం మెకాలపైబడి చిందర వందరగా చీల్చే టట్లుగా నూకలు పిండిచేసి తుమురును తూర్పార బట్టినట్లు కోతులపైబడి బాధించా డట. తూర్పార పట్టటంలో అతనిక్రోధం బయల్పడుతోంది.

ఇలా అలతి పదాలతో, సరళంగా కావ్యాన్ని కూర్చిన నాగనార్యుడు కృతార్థుడైనా డనటంలో అతిశయోక్తిలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ - పద్యకావ్యాలు - భారత కథాత్మకాలు.

రామాయణం ఆది కావ్యమైనా అచ్చతెలుగులో వచ్చిన మొదటిగ్రంథం భారత కథనాధారం చేసుకునే వున్నది.

యయాతి చరిత్రము : (1550-1600)

పొన్నెకంటి తెలగనార్యుడు అచ్చతెలుగులో మొట్టమొదటి ప్రయత్నంగా (1574-81) 'యయాతి చరిత్రము'ను రచించి, ఇబ్రహీం కుతుబ్‌షా వద్ద మీర్ జుమ్లాగా పనిచేసిన అమీనుఖాన్ అనే సర్దారుడి కంకితమిచ్చాడు. ఆంధ్రేతరులకు అంకితమివ్వటం, హిందూ దేవతలచేత ముస్లిముల కాశీస్సులిప్పించటం వల్ల ఇది ప్రత్యేకతను సంతరించుకున్న గ్రంథం.

'మున్నెవ్వరు నుడువని తెన్నిడి అచ్చతెనుగు కబ్బము'ను రాయసమ కట్టిన తెలగన్నను మరింగంటి అప్పన 'అందుల చంద మెరుంగు వారు నిన్మె చ్చరొ, అబ్బురంబనరొ, మేలనరో, కొనియాడరో, నినున్' అని సంభావించాడు. అయినా అందలి చంద మెరుగకుండా అచ్చతెలుగు ప్రక్రియనంతా చిత్ర కవితగా, పనికిరాని పరిశ్రమగా తరువాతి సాహిత్యజ్ఞులు భావించటం శోచనీయం.

'యయాతి చరిత్రము' మహాభారతంలోని ఆదిపర్వంలోని కథే. తెలగన ఆ కథను పూర్తిగా గ్రహించలేదు. భారత కథ ఉపాఖ్యానం.'యయాతిచరిత్ర'ను ప్రబంధంగా మలచటానికి అవసరమై వర్ణనల్నీ శృంగార రసాన్నీ చొప్పించాడు తెలగన.

హస్తినాపుర మహారాజు యయాతి. వేటాట్టానికి అడవికి వెళ్ళి, మృగాన్ని వెంటాడుతూ చాల దూరం పోయి, అలసి, జాబాలి ఆశ్రమాన్ని చేరుకుంటాడు. జాబాలి రామోపాఖ్యానాన్ని ఆయనకు బోధించి, రాజధానికి పంపుతాడు. వస్తూ, కారడవిలో దాహంతో ఓ బావి చెంతకు వెళ్తాడు యయాతి. బావిలోనున్న దేవయానిని రక్షించి, ఆమె వృత్తాంతం తెలుసుకుంటాడు. దేవయాని కోరికమీద,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుక్రుని అంగీకారంతో ఆమెను వివాహమాడ్తాడు. వారికి యదువు, తుర్వసుడు అనే పుత్రులు పుడ్తారు. తరువాత దేవయానికి చెలికత్తెగావున్న వృషపర్వుని కూతురు శర్మిష్ఠను గాంధర్వ వివాహం చేసుకుంటాడు యయాతి. ఆమెవల్ల ఆయనకు ద్రుహ్యుడు, అనువు, పూరువులనే పుత్రులు కల్గుతారు. ఈ ఐదుగురు పుత్రులు పెరిగి పెద్దవాళ్ళై, ఆయన ఆజ్ఞానువర్తనులై వుండగా యయాతి పుడమినేలాడు అని తెలగన కావ్యాన్ని పూర్తిచేశాడు. తరవాతి కథను వదలి పెట్టాడు.

నన్నయ భారతం రాయటంలో దృష్టి ధార్మికత; వ్యాసాదుల ధార్మిక దృష్టితో యయాతి చరిత్రోపాఖ్యానంలో అనువైనచోటల్లా ఉత్తమ పరిపాలకులకు, పౌరులకు అవసరమయిన నీతులను చొప్పించాడు ఆయన. కాని తెలగన దృష్టి శృంగారాత్మక కల్పన. దేవయాని శర్మిష్ఠలు యయాతిని వివాహమాడటంవరకే కథ చెప్పి, దేవయాని, శర్మిష్ఠల వన విహారాలు, జలక్రీడలు, పుష్పాపచయాలతో పాటు, యయాతిని గూర్చిన వాళ్ళ విరహ వర్ణనలు చంద్ర మన్మథాది దూషణలు, పరిణయం, దంపతుల ప్రథమ సమాగమం, సూర్యోదయ అస్తమయాది వర్ణనలు మొదలైన వాటిలో తెలగన 'యయాతి చరిత్రము'ను శృంగార ప్రబంధంగా తీర్చిదిద్దాడు. ఈ మార్పుకు కారణం, ఆ రచనాకాలపు సమాజ పరిస్థితే. జైన, బౌద్ధ, నాస్తిక ధర్మాలు దేశంలో వ్యాపించిన కాలంలో ఆస్తిక ధర్మంపై ఆసక్తిని కలుగచేయటమే ప్రధానోద్దేశంగా నన్నయ రచన చేశాడు. తెలగననాటికి మహమ్మదీయ సర్దారులు కేవల శృంగారలోలులై వుండటంవల్లా, రాయల కాలంనుండి శృంగార కావ్యాలకు ఆదరణ లభించటంవల్లా తెలగన గ్రంథం శృంగార ప్రబంధమైంది.

మూలానికి భిన్నంగా కొన్ని చిన్న చిన్న మార్పులు చేశాడు తెలగన. దేవయాని, శర్మిష్ఠల వస్త్రాలు మారినప్పుడు మూలంలో దేవయాని 'రాక్షస గురుపుత్రిని, బ్రాహ్మణ కూతురను. నీ గట్టిన మైల గట్ట నేర్తునె' అని శర్మిష్ఠతో అంటుంది. కాని తెలగన రక్కసుల ఱేని కూతుర్తోనే 'నీ కట్టిన మైల కట్టుదునె కావర మేటికి వచ్చెనీ' (ప. 3-76) కని మొదట తిట్టించాడు. ఆ మాటకు దేవయాని 'ఉసురొక్కటియై బొందులు వెస రెండుగ నుండి వెల్వడుటకుగా గసరెద విపి తగపగునా పసివిడ్డవె' అని శాంతంగా పలికినా, శర్మిష్ఠ కేరడము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లాడ సాగించి. దేవయాని వినివిని 'నేసరినోర్వక ఎగసిన పగతో' 'నేనును రాక్షస గురువునకు కూరిమి కూతురను, నేలవేలుపుగన్నియను, నీవు గట్టిన పుట్టముందాలుపందగు నమ్మనా' కంది. ఆ మాటకు గయ్యాళి అయిన శర్మిష్ఠ దేవయానిని బావిలోకి తోసి వెళ్ళిపోయింది (ప 3-80).

ఈ మార్పుకు కూడ ఆ రచనా కాలంలో సంఘంలో వచ్చిన మార్పే కారణం. ఈ మార్పు నన్నయ తెలగనల అభిప్రాయ వ్యక్తీకరణ విధానంగా కన్పడుతుంది. నన్నయ వేద ప్రామాణ్యబుద్ధిని, వర్ణాశ్రమ ధర్మ నిర్వహణ పరత్వాన్నీ, అవసరమైన చోట బ్రాహ్మణ వర్ణాధికత్యను తెల్పుతాడు. ఈ ఘట్టంలో ఆయా వర్ణాలకు భిన్నాలైన చిత్తవృత్తులున్నట్లయితే తగిన ప్రతిఫల మనుభవిస్తారని చూపటానికే దేవయానిచే ముందు పల్కించినట్లుగా కనిపిస్తుంది. దేవయాని బ్రాహ్మణ కన్య. నిరహంకారియై, శాంతంగా వుండవలసింది. తద్భిన్నంగా చిత్రింపబడింది. కచునితోడి ప్రవర్తనవల్ల అధార్మికత కారణంగా బ్రాహ్మణ కుమారుణ్ణి వివాహమాడే యోగ్యత కోల్పోయింది ఆమె. రాకుమారి శర్మిష్ఠతో శాంతంగా కాక, అహంకారంతో పలకటంవల్ల, చివరకు శర్మిష్ఠ ఆమెకు సవతి అవటమేకాక, రాజమాత కూడ అయి ఆమె తగిన ప్రతిఫలాన్ని అనుభవించింది. ధర్మ వ్యతిరేకతను అటు వ్యాసుడూ, ఇటు నన్నయ సహించే వాళ్ళుకాదు. ఆపైన రాజ్యార్హత విలోమ సంతానానికి చెందటం ధర్మ సమ్మతం కాదు. అందువల్ల ఉత్తను క్షత్రియ కుమారుడైన పూరునకు రాజ్యార్హత కల్పింప బడింది.

తెలగన దృష్టి ధర్మాధర్మాలు చూపటంకాదు. తన కాలంలో కవిత్వంలో వచ్చే రసలోలుపత్వాన్నీ, మహమ్మదీయుల కామాంధత్వాన్ని చూపటం, తన నూతన ప్రక్రియా పద్ధతిని మాత్రమే మనసులో వుంచుకుని రచన సాగించాడు. ఆ కాలపు రాజుల నిరంకుశ ప్రవృత్తిని అహంకారాన్ని వ్యక్తం చేయదలచుకొనే మొదట శర్మిష్ఠతో దేవయానిని తూలనాడించాడు ఆయన. ఆనాటికి సంఘంలో బ్రాహ్మణులూ ప్రభువుల్ని కొలుస్తూ దీనంగా వుండటమే ఈ మార్పుకు కారణంగా కన్పిస్తుంది. ఈ మార్పువల్ల తెలగన సాధించిన పెద్ద ప్రయోజనమేం లేదు.

భారతంలో ఆఖ్యాన పద్ధతిలో కచదేవయానుల వృత్తాంతం తరువాత యయాతి చరిత్ర వస్తుంది. కాని తెలగన తన గ్రంథంలో వృషపర్వుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేవయానికి వివాహంచేస్తే కట్టు దప్పిన తనం, మొండితనం తొలగిపోతాయని శుక్రుడికి చెప్తే, అప్పుడు శుక్రుడు వృషపర్వునితో కచుని వృత్తాంతం చెప్తాడు. ఈ మార్పు ప్రబంధ పఠనాసక్తిని కలిగిస్తున్నది.

మూలంలో దేవయాని ఒంటరిగా వుండి తన వృత్తాంతాన్ని యయాతికి తానే తెల్పింది. తెలగన శకుంతల సంగతి అనసూయ దుష్యంతుడికి చెప్పినట్లుగా దేవయానిని వెదకటానికి వచ్చిన ఘూర్ణిక అనే చెలికత్తె యయాతికి చెప్పింది.

రామాయణ కథ మూలంలో లేదు. తనకున్న రామభక్తివల్లనో, పుణ్యాశ్రమ దర్శనంవల్ల కథానాయకుడికి శుభం కలుగుతుందనో, ఇభరాముణ్ణి రాముడిగా భావించినందువల్లనో జాబాల్యాశ్రమంలో రామేతివృత్తాంతాన్ని ఉపాఖ్యానంగా కూర్చాడు తెలగన. ఈ మార్పు అసందర్భంగా వున్నదని పరిశోధకులందరూ భావించారు. సూర్యవంశపు రాజుల్లో శ్రీరాముడికన్న కొన్ని తరాలు ముందున్న యయాతికి తరువాత జరిగిన రామకథ చెప్పటం సరికాదని వాళ్ళు భావించారు. కాని యయాతి చంద్రవంశపు రాజుల్లో మూలపురుషుడు. భారతంలో ఇది మొదటి ఉపాఖ్యానం. అంతకుముందే రామాయణ కథ జరిగినట్లు భావించిన తెలగన ఇలా రాశాడు. పౌరాణికులు ఒక్కొక్క మహాయుగంలో సృష్టి ప్రతిసృష్టి వంశాను చరితాదులు యథాతథంగా జరుగుతుంటాయని చెప్తారు. అందువల్ల పూర్వ మహాయుగపు కథను తరవాతి మహాయుగంలోని యయాతికి చెప్పినట్లుగా సమర్థించవచ్చు.

'యయాతి చరిత్రము' ఐదు ఆశ్వాసాల కావ్యం. ప్రథమాశ్వాసంలో పీఠిక తర్వాత రాజవర్ణన, నగరవర్ణన, వేటకు వెళ్ళటం వున్నాయి. ద్వితీయాశ్వాసంలో అనేక రకాలైన వేటల్ని గురించీ, ఆపైన జాబాల్యాశ్రమంలో రామకథారంభం వున్నాయి. తృతీయాశ్వాసంలో రామాయణాన్ని నలభయి పద్యాల్లో పూర్తిచేసి, దేవయానిని ఉద్ధరించటంతో మళ్ళా కథ చేపట్టాడు తెలగన. దేవయాని, కచుల వృత్తాంతాలు కూడా ఇందులోనే వున్నాయి. చతుర్థాశ్వాసంలో వసంత, ఉద్యాన, వనవిహార, పుష్పాపచయాలు వర్ణింపబడ్డాయి. పంచమాశ్వాసంలో యయాతి దేవయానుల సమాగమం, పుత్రోదయం, శర్మిష్ఠ యయాతిని కోరుకొనటం, పుష్పవృద్ధిని చూడవచ్చిన యయాతి శర్మిష్ఠను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూడటం, శర్మిష్ఠ పెళ్ళిచేసుకొమ్మంటే శుక్రుని ఆనతి కాదనలేనని యయాతి అంతఃపురానికి వెళ్ళిపోవటం, వారిరువురి వివాహం, ఉపాలంభాలు, ఓపలేని తమితో యయాతి మళ్ళీ ఉద్యానవనానికొచ్చి శర్మిష్ఠను గాంధర్వ వివాహం చేసుకోవటం, శర్మిష్ఠకు సంతానం కలగటంతో కావ్యం పూర్తవుతుంది.

తెలగన నన్నయ తిక్కనల పద్యాలను తన కథలో అవసరమైన వాటిని యథాతథంగా అనుకరించాడు. మొదటగా రంభారావణ సంవాదంలో తెలగన తిక్కనను అనుసరించిన విధానం పరిశీలిద్దాం. నిర్వచనోత్తర రామాయణంలో తిక్కన ఈ వృత్తాంతాన్ని ఇరవయ్యైదు పద్యాల్లో రాస్తే, తెలగన పది పద్యాల్లో పూర్తి చేశాడు.

తిక్కన రావణుడు రంభను—

మ. కనివేగంబున నడ్డమేగి యతఁడా కంపించు నక్కాంతకే
లనురాగంబునఁబట్టి, యెవ్వతెవు నీ? వత్యంత కౌతూహలం
బున నెచ్చోటికి బోయె? దన్న నది యంభోజంబు చందాననా
ననము జ్పృంభణమందఁ బెంజెమటమేనం గ్రమ్మఁగా నిట్లనున్.

చం. అతులిత ధైర్యసార కరుణాలయమానస! యేనురంభ, నా
పతి నలకూబరుం, డతని పాలికి బోయెద, నన్యచిత్తయై
యతివ ననంగ నెందు నిటు లడ్డము వత్తురె! నాదు పేరుఁ బో
పు తలఁపు వింటి, పాయునగపుందగు మాత్రయకాక యొప్పనే.

(నిర్వచనోత్తర రామాయణం 6-59, 60 పద్యాలు)

ఈ సందర్భంలో తెలగన రంభతో

తే. వడివడిం జని యాతఁడో వాలుగంటి!
నీదు పేరేమి? యెవ్వడు నీదు మగఁడు
పూని కాందారి మాందారి ప్రొద్దు కడను,
నెందుఁ బోయెదు తలితండ్రు లెవ్వరనిన. (2-89)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. రక్కసిరాయ! యే వినుము రంభను మిక్కిలి నన్పుకత్తెనై
జక్కులఱేని పట్టికిని జవ్వనమంతయు ఇన్నెగట్టి, రే
యొక్కతె నుండలేకతని యొద్దకుఁ బోవుచున్నదాననే
నక్కడలిందగుం గలుగుటందఱు విన్నదె చెప్పనేటికిన్. (2-90)

తెలుగు పలుకుబడి తేటపడేటట్లు తిక్కన 'ఎవ్వతె నీవత్యంత కౌతూహలంబున నెచ్చోటికి బోయెదు?' అని మాత్రమడిగినట్లు రాసి, రావణుడి మనోవృత్తిని తెలిపాడు. ఆమె భర్త సంగతిగాని, తల్లిదండ్రుల సంగతికాని రావణునకవసరంలేదు. అంత కుతూహలంతో పోయేపని తన పనే అని అతని ఊహ. కాని తెలగన మగడు, తల్లిదండ్రుల ప్రసక్తి తేవటం సందర్భోచితంగా లేకపోయినా 'కాందారి మాందారి ప్రొద్దుకడను, నెందుఁబోయెదు!' అని అనిపించటం సముచితంగా వుంది. తిక్కన రంభ 'అన్యచిత్తయై యతివపోతూండగా ఎందుకు అడ్డం వస్తావు నా పేరు, పోయే తలంపు విన్నావు. దారి వదలు. ఈ విషయం తెలిసిన రసికులు నవ్వి ఊరుకోదగున'ని చెప్పింది. అన్యచిత్తను పొందటంలో ఆనందం శూన్యం అని చెప్పకనే చెప్పింది. తెలగన రంభ చాటుమాటు లేకుండా సూటిగా చెప్తుంది. 'జక్కుల ఱేని పట్టికి ననుపుకత్తెనై జవ్వనమంతయు జన్నెగట్టినదానను. ఒకతె నుండలేకతని యొద్దకేగుతున్నాను. అందరికీ తెలిసిన విషయం కాన భయపడవలసింది కాదు. పరవిటుడు తనిసి విడిచిన సతి గవయగోరుట చెరకుపిప్పికి వెసనీగలు చేరునట్లు సుఖం దక్కదు' అంటుంది. 'అనుపుకత్తెను' 'జవ్వనమంతయు జన్నెకట్టె' లాంటి జాతీయాలతో భావగాంభీర్యాన్ని వెలుపరిస్తుంది.

తిక్కన వాడిన సామెతల్ని సైతం వాడాడు తెలగన. 'సిరిరామోకాలొడ్డుట' అనే సామెతను తిక్కన రావణునితో అన్పించాడు? తెలగన—

కం. సిరిరా మోకాలొడ్డిన
కరణిన్ బైకొనుచు నేన కదియఁగననునీ
వెరవుగ విడనాడుచునాక
తిరిపెపుఁ జెలిపట్టిఁ జేరఁ ఉవిదెద వేమీ (ప. 2-93)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని పలికించాడు. ఈ ఘట్టంలో పూర్తిగా తిక్కననను సరించినా, కంకంటి పాపరాజులా తెలగన శృంగారం కూడా కొంత పేలవంగా వుంటుంది. తిక్కన రచనలోని ఉదాత్తత తెలగనలో కన్పించదు. తిక్కన రావణుడు అనంగ క్రీడా సంగతి నెంగిలిగావింప రంభ, 'పగరాజుపై వచ్చి బలువిడిఁ బరిభవించినఁ దలంకిన పురశ్రీవిధమున, సమదద్విపము కేళిసలిపినఁ జాల నలంగిన యుద్యాన లక్ష్మి కరణి, ఘనలులాయము సొచ్చితన యిచ్చనాడినఁ గలఁగిన నెత్తమ్మి కొలను భంగి, గడుబెట్టిదపుగాలి సుడిసిన నెఱిదప్పి తిరిగిన మవ్వంపుఁదీగెమాడ్కి' వేఱచందమై యెంతయు విన్ననయ్యె.[10] తెలగన రావణుని శృంగారం రాక్షసంగానే వుంటుంది తెలగన రావణుడు "బలిమింపై బడి వలరాచపని యొనర్చి రక్కసిదొర పోగా—

సీ. బలిమితో బిగ్గరఁ బదినోళ్ళ నానఁగా
  సొంపలుఁ జిగిమోవి కెంపు తోడఁ
సెలగ చేతులఁగోళ్ళ, జీరనెత్తుటఁదోగి
  నజ్జునజ్జయిన చన్మొనల తోడఁ
గదిసి మైకందంగఁ గౌఁగిట బిగియింపఁ
  జొక్కిళ్ళు పోయిన సొమ్ముతోడ
మొనసిన తమిఁ బోఁకముడి దివ్వఁ బెనఁగఁగాఁ
  జినిగిన నుం జల్వ చేలతోడ
తే. నోపి కెఱుఁగక తన లావుచూపి కలయ
బడలి **యదవదమై** యున్న యొడలితోడఁ
గాఁక నీడ్చిన విడిన కీల్గంటు తోడ
వచ్చె నలకూబరుండున్న వలని కలిప (ప. 2-99)

పైన పెద్ద అచ్చులో ఉన్న పదాలు రావణుని రాక్షసరతిని స్ఫుటంగా స్ఫురింపచేయగలిగే జాతీయాలు.

యయాతి కథలో తెలగన నన్నయ ననుకరించిన భాగం అధికం. భారత కథను ఎన్నోసార్లు చదివి, ఆ విషయాన్ని అచ్చతెలుగులో ఎంత వరకు వివరింప వీలున్నదో అంతవరకు ఆ భాష లోతుపాతుల్ని గుర్తెరిగి అనుకరించా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డాయన. ఉదాహరణకు బావిలోవున్న దేవయాని యయాతికి కన్పించిన విధా నాన్ని ఇలా రాశాడు నన్నయ.

సీ. చనుదెంచి యమ్మహాజనపతి జలముపే
క్షించి యచ్చో విశ్రమించి చూచి
తత్కూపమున విలసత్కాల ఘనవల్లి
యన్నిష్ట సఖి నూదియున్న దాని
గురుకుచయుగము పై బరువెడి దొరగెడు
కన్నీరు పూరించుచున్న దాని
దన సమీపమునకు జనుల యాగమనంబు
పన్నుగా గోరుచునున్న దాని.

ఆ. వరుణ దేవుతోడ గరమల్గి జల నివా
సంబు విడిచి భూస్థలంబు వలని
కరుగుదేరనున్న వరుణేంద్రుదేవియ
పోనిదాని దేవయాని గనియె. (మహాభారతం-ఆదిపర్వం. ప. 3-140)

నన్నయ వాడిన విశేషణాలన్నీ వెనకముందులుగ తెంగనలోను కన్పడతాయి.

సీ. మాటమాటై యల్గి మఱుగుమైడాగిన
నీటిరాయని కూర్మినెలఁత యనఁగ
నామని తోడి సయ్యాటకై యచ్చోటి
కరుగుదెంచిన కాన సిరి యనంగ
జిలువ కన్నియలతోఁ జెలిమి గావింపగా
వచ్చిన వలరాచ లచ్చి యనఁగ
నదవిసోయగము నబ్బురమంది క
న్గొనగ జేరిన పాఁపకొమ్మయనఁగ.

ఆ. ననుగుఁ జెలిని బోలె నలరుఁ దీవియ నూది
నిగుడు మనములోని నెగులు చేతఁ
జప్పుడేమి యైన సరిగ నాలించుచు
నున్న దాని నొక్క యువిద గాంచి. (ప. 3-42)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యయాతి కన్నియలను చేరటం కూడ రెండిట్లోను ఒకే విధంగా వుంది.

గీ. అనిలుడను దూతవోయి దోడ్కొనుచు వచ్చె
దేవయాని పాలికి మృగతృష్ణ జేసి
కాననంబున గ్రుమ్మరు వాని వీరు
నతిపరిశ్రాంతుడైన యయాతి నంత.
(మహాభారతం, ఆదిపర్వం. ప. 3-156)

గీ. నాలిగాడ్పును కాలరి యోలి నరిగి
వారి వేసరి విరుల నింపారు తావు
లెల్ల గానుకగా నిచ్చి యెలమిఁ బిలువ
నచట వేఁటాడుచున్న యయాతి వచ్చి. (ప. 4-30)

యయాతిని వివాహమాడుమన్న నన్నయ దేవయాని పల్కులు తెలగన 'యయాతి చరిత్రము'లో అచ్చతెలుగు రూపుదిద్దుకొన్నాయి.

ఉ. నిగ్రహమేది నన్ను ధరణీవర కూపము వెల్వరించు నాఁ
డుగ్రమయూఖు సాక్ష్యముగ నున్నత దక్షిణ పాణిఁజేసి భూ
పాగ్రణి నాదు దక్షిణ కరాగ్రము వట్టితి కానమున్న పా
ణిగ్రహణంబు సేసి తది నీయెడ విస్మృతిఁ బొందఁ బాడియే.
(మహాభారతం, ఆదిపర్వం. ప. 3-160)

తరళం: కడఁగి విన్నువెలుంగు దాఁగుటిగాఁగ నబ్బలు కానలో
నడలుచున్న ననుం గనుంగొని యప్పుడర్మిలినూతిలో
వెడలదీయుచుఁ గేలుపట్టితివేకదా యిఁకఁ బెండ్లికిం
గడమలెల్లను సొంపులింతియెకాక మీరలెఱుంగరే (ప. 4-61)

ఇలాంటి పోలికలు కథంతటావున్నాయి. తెలగన వర్ణనాపద్ధతి విశిష్టమైంది. వసంత ఋతువర్ణనలో మోదుగమొగ్గలు మదపుటేనుఁగులను మర్దింప వచ్చిన సింహపుగోళ్ళని వర్ణించాడు ఆయన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. ఎలమి పైజాజి చూరంపు దీసుగులను
నొంచునామని యను తెఱనోటి మెకము
గోళ్ళనంగను దగుమోదుగులను మొగ్గ
లమరెదమరంగు మిన్నెల నలమి కొనగ. (ప. 4-5)

వసంత విజృంభణంలో వచనాన్ని చేర్చి, మిశ్రాంధ్రంలోలా, ముక్తపద గ్రస్తంలా తెలగన అచ్చతెలుగువచనం రాశాడు.[11]

చంద్రోదయ వర్ణనలో అంధకాసురుని చంపటానికుపయోగించిన విష్ణు చక్రంలా కన్పించాడట చంద్రుడు.

కం. కరమలరె తూర్పుమలఁ జం
దురుఁడాదట నిర్లసోఁకు దునుముటకై షే
గిర మాకసంపుగటి దే
వర పంపిన కెంపుజుట్టు వాలుంబోలెన్. (ప. 2-79)

చక్కని సామెతల్ని సందర్భానుగుణంగా వాడటంలో ఒడుపు చూపించాడు తెలగన. దేవయానిని అత్తవారింటికంపేతల్లి, భర్తననుసరించి ప్రవర్తించమని ఉపదేశిస్తున్న సందర్భంలో 'నీరుకొలది తామర' అన్న సామెతవాడాడు.[12] దేవయానిని పడకటింటికి పంపుతూన్న చెలికత్తెలు 'విదియనాడు కనబడని చంద్రుడు తదియనాడు తానే కనపడ్తాడ'న్న సామెత వాడారు.[13]

తెలగన కొన్ని ప్రాంతీయ పదాలుకూడా వాడాడు. 'గోలె'[14] అనే పదం 'నుండి' అనే అర్థంలో ఇప్పటికీ వాడుతున్నారు. అలాగే దేవయాని శర్మిష్ఠను యయాతికి పరిచయం చేస్తూ తన విషయం చెప్పేటప్పుడు 'ద్రొబ్బించు'[15] అనే మాటను 'నెట్టించు' అనే అర్థంలో ప్రయోగించాడు. 'సెలగ'[16] అనే పదం 'ఇరవై' అనే అర్థంలో ధాన్యపు లెక్కల్లో ఇప్పటికీ కన్పిస్తుంది.

ఇలా 'యయాతి చరిత్రము' అచ్చతెలుగు కావ్యాలలో మొదటిదై, తరవాతి కవుల కాదర్శపాత్రమైంది. తెలుగుతనాన్ని పుణికి పుచ్చుకున్న ఈ కావ్యం అంతటా సహజమైన సరళత్వం, చక్కటి భావవ్యక్తీకరణ కన్పిస్తాయి.[17]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిలువపడిగె రాతేని చెరితము[18] : (1770)

ఈ కావ్య రచయిత మరింగంటి వేంకట నృసింహాచార్యులు. ఈయన నిరోష్ఠ్యరచయిత అయిన సింగరాచార్యులకు నాల్గవతరంవాడు కథ దుర్యోధన వివాహం. ప్రసిద్ధమైన భానుమతీ పరిణయం కాక, 'శుభాంగి' అనే నాయికా స్వయంవరం ఇందులో కథ.

ఇది మూడాశ్వాసాల కావ్యం. మరింగంటి వేంకట నృసింహాచార్యులు తన ప్రపితామహుడైన సింగరాచార్యుల్లాగానే సంప్రదాయాన్ని పాటిస్తూ శిర్సన గండ్ల నరసింహస్వామినీ, లక్ష్మీనారాయణుల్నీ, పంచాయుధాల్నీ, గరుడునీ, పన్నిద్దరాళ్వారులనూ ప్రస్తుతించాడు.

నరసింహస్వామి కలలో కన్పించి అచ్చతెలుగు కృతి గొప్పదని[19] చెప్తూ

గీ. చిలువ టెక్కెంబు రాతేని చెలువుకతయు
నచ్చ తెనుఁగున మాకును నంకితముగ
యిమ్ము లెమ్మని దయయును యిచ్చయందు
నివ్వటిల్లంగ ననసేను నిదుర దెలసి (ప. 1-11)

కావ్యం రాయ సంకల్పించాడు.

సింగరాచార్యుల 'సీతా కళ్యాణము' లోని పద్యాల ననుసరిస్తూ 'మిగిలిన ఒకరి తెరువు నేను పోను' (1-13), 'వేలుపు బాసకు మారు పేళ్ళ నుడువుట చెల్లదు' (1-14), 'తెలుగు పదముల తరమక' (1-15) అంటూ కావ్యం రాయ మొదలెట్టాడు. తన వంశ వర్ణన తరువాత నరసింహుని పేర షష్ఠ్యంతాలు రాశాడు.

కావ్యంలో కథ ఇది. కళింగదేశపు రాజు చిత్రాంగుడు పక్క రాజ్యపు దైత్యకుడి కూతురు రూపవతిని వివాహమాడటం, వాళ్ళకు శుభాంగి జన్మించటం, ఆమె అంగాంగ వర్ణన, యౌవనం, వసంత వర్ణనలతో ప్రథమా శ్వాసం (26వ కమ్మలో) ముగుస్తుంది. రెండవ ఆశ్వాసంలో రూపవతి కూతురికై వరుణ్ణి చూడమంటే చిత్రాంగుడు బ్రాహ్మల్ని పంపుతాడు. వాళ్ళు హస్తినకు వెళ్ళి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాంధారీ పుత్రునకీ విషయం చెప్తారు. అతడు సపరివారంగా పయనమై కళింగ రాయని నగరి దాపలి పూదోటకు వస్తాడు. అతన్ని చూసిన శుభాంగి విరహంలో సెలగిపోతుంది. ఈ సందర్భంలోనే ద్రౌపదీ స్వయంవర ప్రస్తావన వస్తుంది. తరువాత శుభాంగి స్వయంవరం. చెలికత్తెలు సభలో రాజులను వర్ణిస్తూ దుర్యోధనుని దగ్గరకు శుభాంగిని తీసుకవస్తారు. వెంటనే ఆమె దుర్యోధనుని మెడలో దండ వెయ్యటంతో ఈ ఆశ్వాసం (51 వ కమ్మలో) ముగుస్తుంది. మూడో ఆశ్వాసంలో దుర్యోధనుడు శుభాంగిని హస్తినకు తీసుకుపోతూండగా 'గట్లగుములంబు పేరాదవు ఏడేలు నెరసరి (గిరివ్రజపురాధిపుడు - జరాసంధుడు) పాపపడిగెతేని' (సర్పధ్వజుని) అధిక్షేపించి యుద్ధానికి తలపడ్తాడు. యుద్ధంలో జరాసంధుని ఓడించి జయలక్ష్మితోపాటు తన నగరానికి వెళ్తాడు దుర్యోధనుడు. వాళ్ళకో కొడుకు పుట్టటం, బారసాల వర్ణన, కావ్య పఠన ఫలంతో కావ్యం సమాప్తమవుతుంది. (మొత్తం డెబ్బయి మూడు కమ్మలున్నాయి).

ప్రథమాశ్వాసం చివర ఆశ్వాసాంత గద్యానికి బదులు మత్తేభంలో కావ్య రచనా కాలాన్ని ఇలా ప్రస్తావించాడు కవి.

మ. జయసంవత్సర మాఘశుక్ల హరు నెత్తిం గొల్చుసుమవారముం
జయమౌ పంచమి యందు భానుదివినిం జన్నొందుగానేపునం
దయ యొప్పంగను నారసింహకృపచే నానంద మింపారగా
నియతిం జెందుచు ప్రథమ యాశ్వసమునుం నింపొందగా వ్రాసితిన్.

గ్రంథాంతంలో 'జయమాఘ కృష్ణప్రతిపద భానుని బిడ్డని వారము పగలు జరుగు వరకు చిలువపడిగె రాతేని చరితము పూర్తయినది,' అని వుంది. ఈ రెంటిని బట్టి మొత్తం కావ్యం కవి పన్నెండు రోజుల్లో రాశాడని తెలుస్తుంది.

చక్కటి కవితాధార వున్న కావ్యం ఇది. చిత్రాంగుడి నగరి అగడ్తను ఇలా వర్ణించాడుకవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. అగడతను యత్ర తామెర
నగటిన మొనలును చాలనెగడెంచూడం
దగి సాంద్రంబున యాడెడి
బెగడని నీరగ్గిగాంచ్చు పిల్లలనంగగన్

అగడ్తలో ఎఱ్ఱతామర మొగ్గమొనలు సముద్రంలోని బడబాగ్ని శిఖల్లా వున్నాయని ఉత్ప్రేక్షించాడు కవి. చిత్రాంగుని వర్ణిస్తూ, ఆయన ప్రతిగుణాన్ని ముగ్గురు దేవతల గుణాలున్నట్లు వర్ణించాడు ఆయన.

సీ. చిలువ పానుపువాని, చిలువ తొడవులవాని
చిలువమేపరికాని చెలువు గలిగి
గట్టు గొట్టినవాని, గట్టుదాల్చినవాని
గట్టు గూకెడువాని గరిమగలిగి
మెకము బెంచిన వాని మెకము నెక్కుడువాని
మెకము త్రుంచినవాని మిన్న తొదవి
నీరు గప్పిన వాని నీరు దాగిన వాని
నీరు జొచ్చిన వాని నేర్పుగలిగి

గీ. దయను బలిమిని దయ సిరి ధైర్యతేజు
మతికి వడికిని మగటిమిమైని యమ్మె
నీతి యాలంబు నేర్పున నెన్ని కెక్కె
పుడమి చితరాంగుడని యెడు యెడయడెలమి.

దుర్యోధనుడు కళింగానికి బయలుదేరిన విధం, కవికాలం నాటి గ్రామాధికారులు, జమీందారులు పెళ్ళికి తరలి వెళ్ళే పద్ధతిలోవుంది.

మ. తొడుములు డప్పు బేరులును తోరపుదక్కలు తమ్మటంబులున్
కుడి యెడ నుండు వారలను కొమ్ములునుం బెళగొమ్ముచిందము
ల్కడకతొ మోగనారవలి కన్నుల విల్తుని నన్నజాలు రుం
వెడపని తొడు నుం గుడపెనేల చెరంగుల నేతరాకకునీ.

నిశి వర్ణన ఇలావుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. సలుపగు మొగులులనుములుచు
పొలసుందినుమొత్తములకు పొత్తుంగత్తై
నొలవక నల్దెసలందును
బలిమిందమ్ముకొని నిండె బయలందెల్లన్.

దుర్యోధనుడి మెడలో దండ వేయటానికి వచ్చిన శుభాంగి ఇలా వుంది.

సీ. అంచబోదల విందు అంచు చీరె బెడంగు
మీగాలి మీదుగ మేలమాడ
పలుమానికంబుల చెలువు గుల్కెడునట్టి
యందియల్ నడుగుల సందడింప
మించు సంచును నొంచు మైనొప్పు రాతేండ్ల
ముద్దు కన్గవలపై ముసుగు నింప
కైదోయి నిడినట్లు కంకణ రవళిక
దల్చెడి నెద తేండ్లు డిందునొంద

గీ. బెళుకు వాల్జూపు మెచ్చ్కవ తళ్కు లొదవ
పొత్తు కత్తెలు నెడనెడ పొగడుచుండ
దండకును డాసి తెలిదమ్మి దండ కేల
నెత్తి రాతేని యరుతనుం బత్తి యిడియె.

శుభాంగిని పొలతులు పాన్పున చేర్చి—

కం. కన్నియ నేనిని నొయ్యన
నన్నులు దోకొనుచు వచ్చి యంరుల సెజ్జన్
పన్నుగ నొకరొక రెదురుగ
తిన్నగ గూర్చుండబెట్టి తెరవలు నగుచున్

ఎక్కడివారక్కడ వెళ్ళిపోయారు. కొన్నాళ్ళకు శుభాంగి మన్మథునిలాంటి
కుమారుణ్ణి కన్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. కలిమి చెలువ మున్ను కరివేల్పు దొర వలన
కమ్మవిల్తు తొల్త్రి గనిన యట్లు
కలికి చిలువ పడిగె గద్దరి వల్లను
గనియె నొక్క కొమరు గారవమున

దేవరకొండ ప్రాంతపు మరింగంటి కవులు ప్రాంతీయ పలుకుబళ్ళను ప్రయోగించి చక్కటి తెలుగుతనాన్ని ప్రదర్శించారు.

అచ్చ తెలుగు భారవి :[20] (1800 ప్రాంతం)

ఈ కావ్యంలో చివరి గద్య గా క్రింది పద్యం వుంది.

చం. ఇది సిరిగల్గు కల్వదొర నేనిన కన్గల పారుటయ్య పెం
పొదవు కొలంబునేల చెలినోమెడు వెన్నుని పేరు గల్గు మే
ల్మది గల యయ్య బిడ్డడసమన్పది తేరుల తేని పట్టి పే
ర దగిననాడు చెంచుకటి రాణపు పైదవ తున్క పెంపగున్

పై పద్యాన్ని మధిస్తే, కావ్య రచయిత తిరుమామిడి రామస్వామిగా తేల్తుంది.[21] పైగా 'కవ్వడి కైవారము' అనే గ్రంథాన్ని తిరుమామిడి రామ స్వామి రాసినట్టూ, దీన్ని బ్రహ్మశ్రీ అనంతపంతుల రామలింగ స్వామి యథా తథంగా ముద్రించినట్టూ, అందువల్ల భాషలో కొంత 'కొఱత' ఏర్పడిందనీ, కవి పద్దెనిమిదవ శతాబ్దాంతం వాడనీ పీఠికాదుల వల్ల తెలుస్తున్నట్టు గ్రంథ పరిచయ కర్తలురాశారు.[22] 'పదితేరుల తేనిపట్టి పేరబరగు'అన్న గ్రంథాంతర్గత సాక్ష్యంవల్ల కవి రామస్వామే అని నేను భావిస్తున్నాను. ఆపైన 'కవ్వడి కైవారము'అనే పేరుకూడ కవి పేర్కొన్నాడు.[23] నామవాచకాన్ని సైతం తెలుగు లోకి (అచ్చతెలుగు సంప్రదాయంలోకి) మార్చటం వల్ల ఇదమిత్థంగా చెప్పటం కష్టం. భారవి 'కిరాతార్జునీయా'ని కిది అచ్చతెలుగు కృతి.

ఈ కావ్యం బొబ్బిలి గోపాలస్వామికి అంకితమివ్వటంవల్ల, కవి స్వస్థాన మదే అయివుండాలి. కావ్యారంభం ఇలా సాగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. అని ఇట్లు వేల్పుపెద్దల
నసరుం గబ్బములు గూర్చు నెరవాదులబే
ర్కొని తులువ తెలివి కాంద్రం
గలయ బలికి యెద్దికతయొ గలదనునంతన్ (ప. 1-2)

గీ. తాల్మిలో జూపరుల కూర్మి దలగకుండి
నేలదొరతనంబుల వడ నెగడువాడు
దోసముంద్రోయు రెడ్డియం దొడ్డపేరు
వలతి నామతిప్రేరేప నెలమినొంది. (ప. 1-3)

గీ. చెంచునకు గవ్వడికి నైన గ్రిందుదనపు
పోరు కవ్వడిపై నలపోతు రౌతు
నెనరునెరుకు వివ్వచ్చుల నెనయు కబ్బ
మచ్చ తెనుగున రచియింతు ననుచుఁబూని (ప. 1-4)

కం. అబ్బురపు చైదములదగు
నిబ్బలు కబ్బంబు ముత్తైమెనయు పసిడినా
బొబ్బిలి గొల్లం రాయుని
నిబ్బరపుం సంతసంబు నెలకొన గూర్తున్. (ప. 1-5)

అంటూ బొబ్బిలిలో గోపాలకృష్ణుడు ఎందుకు నివాసమేర్పాటు చేసుకున్నాడో ఇలా ఊహించాడు కవి.

కం. వ్రేపల్లె నుండి వ్రేతల
పైవాటున కిచ్చగించు పనియేమిటికి
ట్లీప్రోల మించుబోడుల
చూపులు మేగందకుండ సొగయింపంగన్ (ప. 1-7)

సీ. అలగాపరి పూవులచ్చట దిగద్రోచి
నేలగాపరుల దానేలగల్గె
తరివెన్న ముచ్చిమి దొరల కుండగ వెల్మ
దొరలిచ్చునును పాలు దొరకసాగె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రక్కసుల్గెంటింప రాకుండ మన్నియ
పౌతుకాపరి కొల్వు బలిమియబ్బె
తక్కరీడను పల్కు దక్క నందరకోర్కె
లిచ్చువాడను మేలి మెచ్చువబ్బె

గీ. రావురాయడప్ప రంగరాయని కొలం
బయ్య లెల్లదనకు నెయ్యులగుచు
నిలుప బొబ్బిలనెడి నెరబ్రోల కరివేల్పు
గొల్లపల్లె విడిచి కూర్మి నిలువ (ప. 1-8)

ఆ స్వామి 'కప్పనము గావించి, అబ్బురపు లిబ్బులబ్బ నేగూర్ప నేర్పరచు క్రించు జెంచు కవ్వడికై వారంబను కబ్బంబునం బ్రబ్బు కత జతనం బెట్లన కవ్వడి యినుమను మనికి దీవిబుట్టువు తపసి కద జదువరి ప్రోడ యిట్ల నియె' అంటూ కవి కావ్యారంభం చేశాడు ప్రారంభ పద్యం 'కిరాతార్జునీయం' నుండి ఇలా అనువదించబడింది.

చం. సిరి తొలి పంగదంబు నది జెందిన రాయెకి మీని యేల్బడిం
దెరకువ లెల్ల గాంచుటకు దేకువ నెవ్వని బంచె బొమ్మ సా
రి రవణ మొప్ప నయ్యెరుకు తేడటులన్ గని డాయ వచ్చిన
ద్దరముల దిట్టముగ్గొనము ద్రోవగు పేరిపొలంబు చక్కిటన్ (ప 1-12)

ద్వైతమనే పేరుగల వనంలో బ్రహ్మచారి రూపంలో వున్న ధర్మజుని సమీపించాడని మొదటి శ్లోకానువాదం చేశాడు కవి.

కావ్యంలో కొన్ని పేజీలు లేవు.[24] ఉన్నంతవరకు చక్కటి గ్రంథమే. చతుర్థాశ్వాసంలోని క్రింది పద్యాల్లో చక్కటి కవిత్వం వుంది.

ఉ. దిట్టతనంబు దెండమున దేరెడు పేర్మి దలిర్ప జేయమే
దొట్టినచాయ మబ్బువలె దూకొని లో బొదరిర్లు కొల్పగా
మెట్టగు గిబ్బమూపు బలుమించుల కుత్తుక విప్పు రొమ్ముగ
న్పట్టగ నీటి కుప్ప దొలు పందియ నామనుచేసె బూనగన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. పచ్చలరంగు మేను నలుపజ్జల జూడ్కుల దప్ప నీటిలో
యచ్చపు బ్రొద్దు చాయవలె యా తొలు మానసి యయ్యు బీద యౌ
పొచ్చము లేని తేజు జగముం గెలిచే పని జూపు కట్టి నా
చిచ్చర కంటి జోదుగమి జేరెడు కొండను మమ్ము పిండగన్.

'కిరాతార్జునీయం'లో భారవి బంధ కవిత్వం, ఏకాక్షరద్వ్యక్షరాది వృత్తాలు కూర్చినట్లే ఈయనా ఆ ప్రయోగాలు చేశాడు. ఉదాహరణంగా—

గోమూత్రికా బంధం :

వీఁడే వేల్పా వీఁడే వెజ్జా
వేఁడ న్రాఁడా వీడం బోడా
వీఁడే బొల్పా వీఁడే రజ్జా
వేడం గోడా వీడం గీడా

ఏకాక్షర కందం :

మేమేమి మ్మో మేమా
మీమీ మామా ము మోము మిమ్మ మ్మే మో
మేమే మీ మీ మమ్మే
మూమూ మమ్మ మ్ము, మమ్మె మో మామమ్మా

విద్యున్మాలా వృత్తం :

రాలం గ్రాల న్రాదా లీలా
లాలీ దారా లంగ్రా లన్ రా
లాలామేవా లాగా లావా
వాలా గాలా వామే లాలా
చాయా జాజా సాగా యోజా
జాయో గాసా జాజా యాచా
వోయీ రావో యీదే యీవో
వోయీ దేయీ వోరా యీవో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ రెండు పద్యాల చరణాల్లో అనులోమ విలోమాలు లాటి సర్కసు ఫీట్లు కూడా వున్నాయి. ఈయన కవిత్వం ఆహ్లాదకరమే కాని చిత్రకవిత్వాన్ని చేర్చటం వల్ల కొంత క్లిష్టత నాపాదించుకొంది.

శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన నైషధము (1870)[25]

కందుకూరి వీరేశలింగం పంతులు 1870 సంవత్సరంలో చదువుకునే రోజుల్లోనే ఈ గ్రంథాన్ని రచించాడు. ఆ కాలంలో పద్యాలు రాసిన వారికేగాని, వచనం రాసిన వారికిగౌరవం లేదనే కారణంవల్ల ఆయన పద్యరచన ఆరంభించాడు. తనతొలి రచనలయిన 'మార్కండేయ, గోపాలశతకాల్ని చూసినవాళ్ళు మెచ్చుకుంటే కావ్యరచనకు సిద్ధపడ్డట్టుగా తనస్వీయ చరిత్రలో రాసుకున్నాడాయన. "మెచ్చుకున్న వారెట్టి వారైనను వారిశ్లాఘనల వలన కొంత యుత్సాహముగల వాడనై మరింత కఠినమైన కావ్యమును రచియించుట కున్ముఖుడనైతిని. మా పాఠశాలలో పలుమారు పఠించుచు వచ్చిన మిశ్రకావ్యమైన భారతములోని నలచరిత్రమును శుద్ధాంధ్ర చంపూ కావ్యముగ చేయనుపక్రమించితిని. అది కొంచెము చేసిన తరువాత నందులో విశేషమేదియులేదనియు, యీపరకెవ్వరునూ త్రొక్కని క్రొత్త త్రోవ త్రొక్కవలెననియు నా మనస్సునకు తోచినది. అచ్చ తెలుగు గ్రంథములను పొన్నెకంటి తెలగనార్యుడును, కూచిమంచి తిమ్మకవియు మాత్రమే రచియించిరి. నిర్వచన గ్రంథమును, నొక్క తిక్కన సోమయాజి రచించెను. నిరోష్ఠ్యగ్రంథముల నిద్దరు కవులు మాత్రమే చేసిరి. ఈ మూడు విధములైన ప్రయాసములను సమీకరింపజేసి ఏక గ్రంథమునందిముడ్చుట యెక్కువ ప్రశంసనీయమని తలచి మొదట చేసిన పద్యములను తీసివేసి 'శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన నైషధ' మను పేర గ్రంథరచన కారంభించి ముగించితిని." [26]

ఇలాంటి నియమ బాహుళ్యం కలగ్రంథాలు, కవిపడిన కష్టాన్నీ, కవికి కల శబ్దాధికారంవల్ల పండితుల మన్ననలు పొందుతాయి. గానీ అర్థ స్వారస్యాది యోగ్యతలను నిలుపలేవని ఆయన తరువాత భావించాడు. ఇప్పటికీ ఆయన ఈమాటే ప్రామాణికం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ కావ్యంలోని ప్రథమాశ్వాసంలో కుట్టితనాన పట్టుదలతో నీయండ చూచుకొని రచించానంటూ వాణినిస్తుతించాడు కవి.

కం. దుడుకున నింతకుఁ గయితె
న్నడు నెఱుఁగని కుట్టిగాన నచ్చతెనుంగన్
గడలిని నొంటిఁగ నీఁదఁగ
గడఁగితి నీయండఁజూచి కదలని కడకన్ (ప. 1-3)

కవి స్తుతిలో నన్నయ, ఎఱ్ఱన, తిక్కన, సూరన, శ్రీనాథులను పేర్కొన్నాడు. ధర్మరాజు 'నావలె కష్టములనుభవించిన వారెవరైన నున్నారా?' అని ప్రశ్నించగా మార్కండేయ ఋషి ఉదాహరణంగా నల కథను చెప్పి నట్లుగా ఆరంభింపబడింది.

గీ. తొల్లి జూదాన నలుఁడోడి తూలియకట
తనకుఁ గల సిరులన్నియు దాయ గొనఁగ
నొక్కరుఁడె చేటు లొందఁడే యుక్కుదక్కి
కానలోనఁ జిక్కని తన చానఁ దొఱగి (ప. 1-10)

గీ. అనినఁ గట్టియన్న యాకత యెఱుఁ గంగఁ
గోరుటయును గోర్కి కొనలు సాఁగఁ
జదురు గులుక నిట్లు జడదారి రాయండు
తెలియఁ జేయఁ గొడఁగెఁ దేరుగాను. (ప. 1-11)

గీ. ఎసఁగు నలుఁడనుతేఁడొక్కడెన్న రాని
దండు లెచ్చటఁ గనుఁ గొన్న నిండియుండ
నేలు నతఁడు నిషధయను నేలఁ దనదు
చేత లొరులెల్ల నగ్గించి చెలఁగుచుండు (ప. 1-12)

ఇవి మూడాశ్వాసాల గ్రంథం. నియమాలధికం కావటంవల్ల దమయంతి' దమదాంతుడు, దమనుడు అనే పేర్లను చెప్పాల్సి వచ్చినప్పుడు రాసిన పద్యాలు వీరేశలింగంకే తృప్తిని కలిగించలేదు. అందువల్ల గ్రంథాన్ని ప్రచురించేటప్పుడు పాఠాంతరాలుగా వేరే పద్యాల్ని 'నోటు'లో చూపాడు ఆయన. ఆ పద్యాలివి—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. దాకుఁ గుడి తట్టునఁ గుఱుచయా కదిసిన
యయి దయిదుల నాల్గగు తెనుఁగక్కరానఁ
దనరు దనుఁడను నొక జడదారి తేని
నాలుఁ దానును నిచ్చలుఁ జాలఁ గొలిచి (ప. 1-29)

పాఠాంతరం !

గీ. నేలగల యూళ్ళ నేళ్ళను నెఱిని దిరిగి
యెందు గోర్కి యీడేరక కుంది కడకు
దమనుఁడని యెడు నొక జడదారి తేని
నాలుఁ దానును నిచ్చలుఁ జాలఁ గొలిచి.

అలాగే—

గీ. ఒనరగా నేడు నాల్గుల యొక్కటగుచుఁ
దనరు తెనుఁ గచ్చరానను 'ద'-య 'ల' సందు
కూడిన దమయంతి యనఁ జెల్లు కూఁతు నోర్తుఁ
దనరు కొడుకుల నిద్దఱ గనియె నతఁడు (ప. 1-30)

పాఠాంతరం

అతని నెనరింత గడియించి యలరు కతన
గోరి దమయంతి యనఁ జెల్లు కూఁతు నోర్తు
దమనుఁడు దమదాంతుఁడు ననఁ దనరునట్టి
యనుఁగుఁ గొడుకుల నిద్దఱ గనియె తేఁడు.

నామవాచకాల విషయంలో పాఠకులను చీకాకు పర్చరాదన్న తెలగ నాదుల నియమాన్నే ఈయనా అనుసరించినట్లు స్పష్టమవుతోంది. ఓష్ఠ్యాల్లోను, ఓష్ఠ్యాలైన హల్లులను విడిచి ఓష్ఠ్యాచ్చులను గ్రహించాడు.

శ్రీనాథుడు 'శృంగారనైషధం'లో హంసవాక్యం 'తల్లిమదేక పుత్రక ...' అన్నది ఈ కావ్యంలో ఇలా వుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. అట్లు చిక్కియంచ యారాచరే తేడు
తనకుఁ గీడుసేయునని తలంచి
యేలిక కుడిచేత నాలుక తడియాఱ
నిలిచి కన్నుఁగొనల నీరు దొరఁగ. (ప. 1-19)

గీ. అఱకు గదిరి యొడలు దడదడలాడంగ
నోరురాక కొంత యూరకుండి
యెట్టకేల కింత యెద గట్టిసేసి కొం
చెలుఁగు సన్నగిలఁగ నిట్టులనియె. (ప. 1-20)

కం. ఏటికి నరుదెంచితి నీ
తోఁటకు నిందేల చెలులతోడ దిగితి న
న్నేటికి నేలికలోఁ గొనె
నేఁటికి నీ సేగి తలగ నెయ్యది తెఱఁగో. (ప. 1-21)

కం. అని తనలో ననుకొని కడు
నెనరు గలుగునట్టు గాఁగ నెట్టన నలునిం
గనుఁ గొనుచు నీరెలుంగున
ననియెం దన తెల్ల తెక్కలార్చుచుఁగణఁకన్. (ప. 1-22)

సీ. ఎల్లచో నారాక కెదురు చూచుచునుండు
నెలఁతుక యెద నెంత తలఁకె నొక్కొ
యేరేయి నన్నొంటి నిలుదాఁట నీకుండ
కన్నతల్లియదెంత కలఁగె నొక్కొ
తోడునీడల లాగు తొలఁగని చెలికాండ్రు
సోలినన్గనకెంత తూలిరొక్కొ
నేఁ జేరుట యెఱింగి నెనరునఁ జనుదెంచు
కొడుకులు తారెంత కుందిరొక్కొ.

గీ. కూడి యెల్లరిది తెలిసికొన్న యంత
గటకటా తాతనీచేతఁ గడకు నేఁడు
చక్కఁగాఁ జేసె నేనెద్ది సేయుదింకఁ
హా! నన్నేలు తేఁడ నేననదనయితి. (ప. 1-23)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రంథ శీర్షికను చూడంగానే భయం కలిగినా, ఆ గ్రంథం చదవటంలో వుండదు. కవి రచన సరళంగా తేటగా సాగిపోతుంది. కందుకూరి అచ్చతెలుగు కృతులు తరవాతి కవులకు ఒరవడులయ్యాయి. వారు చెప్పుకొనకపోయినా శ్రీపాద కృష్ణమూర్తికీ, నారు నాగనార్యునికీ ఈయనే మార్గదర్శకుడు. ప్రాచీన కాలంలో 'యయాతి చరిత్ర' కున్న ప్రసన్నత ఆధునిక కాలంలో కందుకూరి రచనలకుంది.

రసికజనమనోరంజనము (1871)

ఇది కూడ కందుకూరి రచనే. ఆయనే దీన్ని గురించి "నైషధము నారంభించినపుడే మిశ్రప్రబంధము నొక్కదాని నారంభించి 'రసికజన మనో రంజన'మను పేర 'చిత్రాంగదా పరిణయము'లో రెండాశ్వాసములు రచియించి తిని. అంతవరకు చేసిన తరువాత తెలుగు మిశ్రప్రబంధములు నూరుకొలది నున్నప్పుడిది వానిలో నొక్కటి యగునుగాని, దీని కాధిక్యమేమి కలుగబోవునను బుద్ధిపుట్టి దీని నచ్చతెలుగులోనికి మార్చినచో శ్లాఘ్యతరముగ నుండునని భావించి సాధ్యమైనంతవరకా పద్యములను తెలిగించియు సాధ్యముకానిచోట్ల క్రొత్త పద్యములను రచించియు నైదాశ్వాసముల శుద్ధాంధ్రప్రబంధమును జేసితిని. దీనిని జూచినవారచ్చ తెనుగులో నిటువంటి ప్రబంధము వేరొకటిలేదని మెచ్చు కొనజొచ్చిరి."[27]అని చెప్పుకొన్నాడు. కాని కావ్యంలో నాలుగాశ్వాసాలేవున్నాయి.

ఈ కావ్యాన్ని గూర్చి బహుజనపల్లి సీతారామాచార్యులు "అచ్చతెనుఁగు రామాయణము పాకముకంటే దమ యచ్చదెనుఁగు గ్రంథము యొక్క పాకము మేలైనదని నా నిజమైన యభిప్రాయము" అని కందుకూరికి రాసినట్లు ఆయన స్వీయచరిత్రంలో చెప్పుకున్నాడు. ఇంకా తన కావ్యాన్ని గూర్చి చెప్పుకుంటూ కందుకూరి "ఇది యచ్చ తెనుఁగుగాఁ గనపడక మిశ్రకావ్యము వలె ధారాళముగా నడచును" అని రాసిన అభిప్రాయం గ్రంథప్రాశస్త్యాన్నీ, భాషాసారళ్యతను వేనోళ్ళ చాటుతుంది.[28]

పీఠికలో కవి వంశవర్ణన వుంది. విష్ణువునకీ కావ్యాన్ని అంకితమిచ్చాడు ఈయన. జనమేజయుడు వైశంపాయనుడితో—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. పెద్దయును మా కొలంబునఁ బేరువడిన
క్రీడి యెట్లు చిత్రాంగద కేలువట్టు
వేడుకలు మీఱ నాలింతు వీనులలర
దాఁచ కానతీవయ్య యో తబసిరాయ. (ప. 1-26)

కం. అన జడదారియు వేనిం
గనుఁగొని సందియముతీఱ, గౌరవమూరన్
వినిపింపదొడఁగె గవ్వడి
మునుముద్దియఁ బెండ్లియైన ముచ్చట యెల్లన్. (ప. 1-27)

అని విజయుని మొదటి భార్య చిత్రాంగదా వివాహము చెప్పబడింది.

వధూవరులు ముద్దుముద్దుగా తలంబ్రాలు పోసుకున్నారు.

చం. ముురుగులు జాఱఁ జెమ్మటలు ముద్దు మొగంబునగాఱ ముత్యపు
స్సరులొక యోరఁజేరఁ జిరునవ్వులు మొల్కలుదేరనంటు జో
ళ్ళరుదెసలందుఁ జెక్కుల పయిన్వడిఁ దూగుచు డాలువాఱ నా
దొర తలఁబ్రాలు వోసె నలతొయ్యలి యౌఁదలమీఁద దోయిటన్.
(ప. 4-95)

ఉ. కౌనసియాడ ముంగురులు గ్రక్కనఁ జెక్కులమీఁద గూడఁ బెం
పూనిన గుబ్బదోయి పయినొక్కట పేరుల త్రొక్కులాడఁ బై
పైని బయంట యాడనును బంగరుగాజులు పట్టుపీడ నా
చానయుఁ గ్రీడి మీఁదను వెసందలఁబ్రాలనుబోసె దోయిటన్.
(ప. 4-96)

నాయికా నాయకులు శయనాగారం చేరటం, వాళ్ళ కలయిక కవి ఇలా వర్ణించాడు.

కం. మిక్కిలి సిగ్గున మునిఁగిన
యక్కలికిం జాన్పు చేర్చియా చెలువల్డా
మొక్కక సాకున నడచిన
నక్కొమ్మయు మోమువంచి యడుగుచు నిలిచెన్ (ప.4-112)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. అంతటనుగ్రీడి ముద్దియ నల్లఁజేరి
మేను చెమరింపఁ గెంగేలు మెల్లఁబట్టి
ముగుద విరిపాన్పు పయికి రాఁ డిగిచికొనుచు
వంచుకొని యున్న నెమ్మోము పయికి నెత్తి (ప. 4-113)

కం. వలపు బయల్పడ ముద్దిడి
వెలఁదుకతోఁ గూడి రేయి వేడుకనుండన్
బెలుచనఁ గొక్కొరొకోయని
వెలుపలఁ దగగోఁ్పుకూసెవేఁకువ తెలియన్ (ప. 4-114)

ఈ కావ్యంలో శృంగారం విస్తారంగా వున్నా కందుకూరి కొత్త కల్ప నలు కూడ కావించాడు. ఆయన సర్వకళాశాలా పరీక్షకు చదివే రోజుల్లో వసు చరిత్రాది శృంగార ప్రబంధాల్ని అమితంగా చదవటంవల్ల, అప్పటి రచన అయిన ఈ కావ్యంలోను శృంగారం చోటు చేసుకుంది. అయితే "ఈ కావ్యమున శృంగార రసమతి విస్తారముగా నున్నది" అని రాసిన కందుకూరి నాయికా నాయకుల సమాగమంలో చాల నిగ్రహాన్ని పాటిస్తూ, వెలదుకతో గూడిరేయి వేడుకనుండన్' అని మాత్రం చెప్పి ఆపేయటం కొనియాడతగింది.

వెంటనే సూర్యోదయ వర్ణన కావించి వాళ్ళ కాలం వెళ్ళబుచ్చిన విధం టూకీగా ఇలా ముగించాడు కవి.

గీ. అంతకంతకు ఎంత యొయ్యారమమర
నరమరలు లేని వలపుల ననఁగి పెనఁగి
చెల్వుఁడును జెల్వయును గూర్మి చెన్నుమీఱ
హాయిగా నుండి రచ్చోట నాయనెలలు. (ప. 4-120)

ఈ 'రసికజనమనోరంజనము' చేమకూరవేంకటకవి 'విజయ విలాసము' ను మించాలనే పట్టుదలతో కందుకూరి రాసినట్లుగా, అందులోని కథైక దేశమునే గ్రహించి కావ్యంగా కూర్చటంలోను, తెలుగు తీయదనాన్ని, చమత్కారాన్ని తన కవితలో మేళవించటంలోను స్పష్టమవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుద్ధాంధ్ర భారత సంగ్రహము (1872)

వీరేశలింగం పంతులు రాసిన ఈ గ్రంథం 'సభాపర్వం' కొంతభాగం 'ఆంధ్రభాషా సంజీవని' పత్రికలో మొదటగా ప్రకటింపబడింది. ఆయన దృష్టి వచన రచనవేపు మళ్ళటంతో దీన్ని ఆపేశాడు. కాని ఒక పనిమీద మద్రాసు వెళ్ళినప్పుడు, అక్కడ కొల్లా వేంకట సుబ్బరాయశెట్టి, ఆయన తమ్ముడు గురుసామిశెట్టి కోరటంవల్ల తానీ గ్రంథాన్ని పూర్తిచేసి వారి కంకితముగ ప్రచురించినట్లు పీఠికలో తెల్పారు.

కం. కొల్లా వారలు పెల్లుగ
నెల్లెడలను పేరువడుట నెన్నెన్నియు బా
పఱ్ఱనుఁ బలుసత్తరువులుఁ
గొల్లగ నిలుపుట యునెంచి కొలకొని మదిలోన్

తే. నేను నీకొని యిమ్మాడ్కి దీని వ్రాయఁ
బూనినాడను దెలుఁగునఁ బొలుపు మీఱ
వారి కెప్పుడు మేలును గోరునట్టి
కందుకూరి వీరేశలింగ మనువాడ

పీఠికలో చెన్నపట్నాన్ని సహజ సుందరంగా వర్ణించాడు కవి.

ఉ. ఎక్కడఁ గూడి నాయములనే మరు తీర్చెడు గొప్ప కొల్వువే
ఱెక్కడ నీడులేక తగునెక్కడఁ బిల్లల కన్ని విద్దెలం
జక్కఁగ నేర్పి తేఱుపఁగఁ జాలిన విద్దెల సాల యొప్పుఁదా
నెక్కడ గొప్పకోట యొకఁడింపగు దండులు నిండి యుండగన్

సీ. ఏనీటి తూర్పున నెసఁగును సంద్రంబు
డాయరాని యగడ్తయో యనంగ
నే ప్రోలినుండి తామింతలోఁ బొగబండు
లెల్లెడలకు నిచ్చ లేగివచ్చు
నేనేలఁ బొగ యోడలించుకలో దీవి
వారినై నను గొని వచ్చి నిలుచు
నెచ్చోట నాణెములచ్చొత్తు చుందెపు
...ను మీఱెడు ...సాం యుండె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. రాణి గారికి మాఱుగా రాచ లెంక ము
వెలయఁ జెల్లించు దొర తన కొలువు వారి
తోడ నెచ్చట నెప్పుడుఁ గూడియుండు
నట్టి చెన్న పట్టణమున కలరు వేడ్క—

ఇది మూడాశ్వాసాల కావ్యం. ఉత్తరగోగ్రహణం వరకు ప్రథమాశ్వాసం, ఉప పాండవుల మరణానంతరం అశ్వత్థామ ఆశ్రమ ప్రవేశం చేయటం వరకు ద్వితీయాశ్వాసం, ధర్మరాజు స్వర్గానికి వెళ్ళటంతో తృతీయాశ్వాసం, కావ్యం ముగుస్తాయి. సంగ్రహభారత మవటంలో ఇందులో గొప్పవైన వర్ణనలేం వుండవు. సంగ్రహమైనా చక్కగా గ్రథితమైందనటానికి అభిమన్యు వధ ఘట్టం చూస్తేచాలు.

అభిమన్యుడు కౌరవ వీరులనందర్నీ గాయపర్చి—

కం. రారాజు కొడుకు లక్ష్మణుఁ
బోరం బరిమార్చిపేర్చి పొరిగొనె నాకబల్
నారసమునను బృహచ్చలు
దోరించెను వారిబారి దొరలగ్గింపన్ (స. 2-70)

కం. నెత్తురులఁ దొప్పదోగియు
మొత్తములై పాఱుతనదు మొనకాంద్ర వెతన్
మెత్తనగని దుర్యోధనుఁ
డత్తఱిఁ జెయిపీచె నందఱాతనిఁ బొదువన్ (ప. 2-71)

సీ. వెఱపెల్లునను బాఱు విధమునఁ గర్ణుఁడు
వెనుకప్రక్కకు వచ్చి విల్లుతునిమె
ద్రోణుడిలోపల దోరించెఁదేజీలఁ
ద్రుంచెఁ గృపుఁడు తేరుఁదోలువానిఁ
గడఁగి నశ్వత్థామ కరవాలు నుఱుమాడె
నాటె శల్యుడు మేన నారసముల
మటిచేయఁగల దండిమగ లెల్లదొమ్మిని
బయఁబడి యలయింపఁ బొలుపడిరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. యేమిచెప్పుదు నభిమన్యుఁదేపుబెడగగక
మేను నెత్తుట గొత్తిల్లి మింటికెగసి
దుస్ససేనుని కొమరునిఁ దొడరివాని
గీటడంచియు నతని చేఁగెడఁసె దాను (ప. 2-72)

ఆ. అంత బొద్దుగ్రుంక నాలంబు చాలించి
మొనలఁ దివిచి కొంచు మొగమునందు
విన్నఁదనము తోఁప వెసవీటికినిబోయె
జమునిపట్టి కొండలమున మునిగి (ప. 2-73)

ఆయాఘట్టాల్లో తిక్కన మహాభారత ప్రభావం కన్పించేటట్లుగా కందుకూరి ఈ కావ్యరచన చేశాడు.

శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిరూష్మ నిర్వచనైకాదశాక్షరి శాకుంతలము (1936)

కవిరాజు శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి రచన ఇది. ఏకాశ్వాసం, వంద పద్యాలున్నాయి. 1936లో ముద్రింపిస్తూ సుమారు నలభై ఏళ్ళక్రితం రాసినట్లు చెప్పారు. పీఠికలో "కందుకూరి వీరేశలింగము పంతులుగారి శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన నైషధము చదివి మరికొన్ని నియమములతో నొక గ్రంథమల్ల వలయు నని సంకల్పించి యీ గ్రంథమారంభించి కొంతకాలము తరువాత శరీరారోగ్యము లేకుండియు నెట్లో పూర్తిచేసి యిట్లు ముగించితిని" అని రాసుకున్నాడు కవి.

అచ్చ తెలుగులో రాయటమే కష్టం. అందులో ప, ఫ, బ, భ, మ, వ, శ, ష, స, హ లు లేకుండ అకారాద్యచ్చులు స్వస్వరూపంలో దొర్లకుండ గ్రంథ మల్లటం మరీ కష్టం. దానికి తోడు పదకొండు అక్షరాలు మాత్రమే వాడ్తానని ప్రతిజ్ఞ చేయటం సర్కసు ఫీటే.

కం. తన జడ కరగలదట యా
యను నైదా ఱక్కరాల నతికియు నిందేఁ
దెనుఁగుగ నొక్క గరిత కత
నొనరింతు న్నీదు నంద నూన్కొని జేజే (ప. 2)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త, న, జ, వ, క, ర, గ, ల, ద, ఓ, య- అనే అక్షరాలలో కథ పూర్తిగా చెప్పటం దుస్సాహసమే.

శకుంతల కథను చెప్తానంటూ తేటతెలుగులో దాన్ని రాస్తానంటాడు కవి.

కం. తలకుం దగదని తలఁ కక
తెలియఁగ నగు కొలఁది దేట తెలుఁగునఁ జేయం
దలఁకొన్న గ్రుడ్డు గలుగులఁ
దెలియం జను నెంత కతకుఁ దెలుగెట్లనినన్ (ప. 5)

ప్రధాన పాత్రలైన శకుంతల, దుష్యంతుల పేర్లలోనే ఊష్మాలున్నాయి. అవి దొర్లకుండా జాగ్రత్త పడటంలో కవి చూపిన ప్రతిభ ద్రావిడ ప్రాణాయామంగా కన్పించినా నేర్పు మాత్రం కొనియాడ దగిందే అందుకే శకుంతలను సూచించటానికి 'గ్రుడ్డు గలుగులఁ దెలయఁ జను నెలత' అన్నాడు. ఇంకా—

తే. గ్రుడ్డు గలుగుల కతన నక్కూఁతురలరెఁ
గాన నానుడి దానికిఁ గలిగె నుక్కఁ
దగఁ గలుగు నక్కరాలఁ దొలినగు నద్ది
గలియగులుతాకె కయ్యెఁ గుంతల యనంగ (ప. 25)

'శ, ష, స, హ లూష్మములు. ఊష్మమనగా నుబ్బ, ఉమ్మ, ఉక్క అనియు నెంచితిన'ని పీఠికలో రాసి, పై పద్యంలో ఊష్మాక్షరాల్లో మొదటి అక్షరం ముందు గల 'కుంతల' అని శకుంతల పేరు సూచించాడు కవి.

ఏకాదశాక్షర నియమం చూడగానే, మారుమూల నిఘంటు పదాల్ని ప్రయోగించి కవి మనల్ని చీకాకు పరుస్తాడేమో ననిపిస్తుంది కానీ, కవి 'తేట తెలుఁగున జేయం దలకొన్న కతకు తెలుగెట్లనినన్' అని అన్నట్లే తేట తెలుగులో రాసి చూపారు. ఉదాహరణకు శకుంతల దుష్యంతుడి సభ కెళ్ళినప్పుడు సంభాషణ ఇలా నడిచింది.

కం. నీయాటక త్తె లాగులు
నాయెడ నానుడుగనైతి నడునడు త్రాల్గం
టీ! యని నోనాడిన నట
నాయక యిట్లనియె నలుక యొదల లెక్కన్ (ప. 81)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చం. దొరసని కన్నుగాన కొక దొడ్డ నెలంతుక నాటక త్తెగా
నరయక నాడినంతఁ నెగులందచె కాని కొలంత యింతయే
గరితకుఁ గాదు నేను నుడికత్తుల దండికిఁ గూఁతునైతినా
గరికరలాడ నేటికిటు కానక కారుల నాడి తయ్యయో (ప. 82)

ఉ. కట్టిడి నన్నుఁగూడి తటఁ గంటి కొలానికిఁదేజు తేగనై
నట్టియు నేలదారియగు నట్టియుఁ గుబ్బిడి తండొకింత యౌ
నట్టిరి నీడునేలకొని యాటకుఁ గాదితఁ డెల్లినేలనున్
దిట్టతనానఁనొంది గడతేరఁ గలండని లోనెఱుంగుడే (ప. 83)

కం. నన్ను గాదను దేనేఁ
గ్రన్నన నేగెదను కాని కన్నకొడుకితం
డెన్నుకొని తొంటికట్టున
కున్నెటిగా నేలునేలకుం దొరగాఁగన్ (ప. 84)

కావ్యం అర్థం చేసుకోవటానికి ఏకాక్షర ద్వ్యక్షర నిఘంటువులేకాదు. సామాన్య నిఘంటువులు కూడా అవసరం లేదు. అందుకై కవిపడిన శ్రమ ప్రతి పద్యంలోనూ కన్పిస్తుంది. పీఠికలో "ఈ యేకాదశాక్షర నియమంబునం జేసి 'చ' కారము కూడ లేకుండ జెప్పవలసి వచ్చినది. 'తలచి' యిత్యాద్యనేక స్థలములలో చకారము లేకుండ మరియొక విధముగఁ గథ సాగించుట కెంతయో శ్రమపడవలసి వచ్చినది," అని రాశాడు కవి. ఆయన ఎంత కష్టపడ్డా పాఠకుడి కంత శ్రమ కలిగించలేదు.

శృంగార శాకుంతలము (1940)

ఈ కావ్యరచయిత కేశిరాజు సీతారామయ్య. పిల్లలమర్రి పినవీరనలా ఈయనా భారతంలోని 'దుష్యంతోపాఖ్యానా'న్నీ కాళిదాసు 'అభిజ్ఞానశాకుంతలా'న్నీ జోడించి రసవంతంగా శృంగారరస ప్రధానంగా ఈ ప్రబంధాన్ని రాశాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ కావ్యం నాలుగాశ్వాసాలు కలది. హస్తినాపుర వర్ణన, ఆటవికుల ఆగమనం, మృగయాయాత్ర ప్రథమాశ్వాసంలోనూ, మృగంవెంట దుష్యంతుడు కణ్వాశ్రమానికి రావటం, చెలులతో వున్న శకుంతలను చూడటం, కణ్వశిష్యుని ద్వారా శకుంతల వృత్తాంతం తెలుసుకొనటం, పర్ణశాలకు వెళ్ళేటప్పుడు బెబ్బులి రాకతో ఆగటం ద్వితీయాశ్వాసంలోనూ, యజ్ఞరక్షణ, శకుంతలతో కలయిక ఉంగరమిచ్చి హస్తినకు వెళ్ళటం తృతీయాశ్వాసంలోనూ, కణ్వుడు తిరిగి రావటం, శకుంతల నభినందించటం, దూర్వాసశాపం, భరతుని జననం, శకుంతలను అత్తవారింటికి పంపటం, దుష్యంతుడు నిరాకరించటం, ఆకాశవాణి, అంగుళీయక దర్శనం, శాపనివృత్తి, భరత పట్టాభిషేకం, రాజనీతి బోధలు చతుర్థాశ్వాసంలోనూ ఉన్నాయి.

పీఠికలోనే చెప్పుకున్నాడు వ్యాస, కాళిదాస కథల్ని జోడించినట్లు.

కం. కొంతయు భారతమందటు
కొంతయు నా కాళిదాసు గోమునుకొని శా
కుంతల పెండిలిఁ జనుకత
ఎంతగనే సంతరించు వేడ్కఁదలిర్పన్ (ప. 8)

ఆరంభంలో హస్తినాపురవర్ణన చక్కని ప్రబంధ శైలిలో వుంది.

సీ. తొగవిందు జిగినెందు నగఁజెందు వగనొందు
మొగమెందు సొగసొందు మగతు లలర
పెనుపెంచకను కొంచకను నంచెలను మించు
లనసంచు గనుపించు నంచలలర
నెనలేని తను పూని ననుతా పనినిఁబూని
గొనబూను విను నాను కోట లమర
లలిమించి తలరించి యెలకోయిలల మించి
తులకించు వలనించు తోపు లమర

తే. నెల్లచోట్ల కెళాకుళ లింపుమీఱ
నెచటఁ జూచిన నేనుంగు లేపుఁజూప
నెల్ల వేళల గోడాలు నెసక మెసఁగ
వెంయు నేనుంగు పేరిటి వీడొకండు. (పు. 4.5)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఆ ఏనుంగు పేరిటి వీడు' లో చాతుర్వర్ణ్యాన్ని వర్ణిస్తూ, అక్కడి బ్రాహ్మణులు "బ్రాహ్మణో భోజన ప్రియః" అన్న లోకోక్తిని తప్పుబుట్టిన వారని చెప్పాడు కవి.

తే. తినుటకై పుట్టినామను తెంపువీడి
పుట్టినందుకు తిందుర పొసగినంత
తిందురందున నొక పాలు దిగిచివైచిఁ
దెలియ నాదనమేనులు తేలికగుట. (పు. 8)

వేటకెళ్తూ రాజు గొల్లపల్లిలో రాత్రి విడిది చేశాడు. ఆ రాత్రి విరిసిన వెన్నెల దేవతలకూ్కడా భ్రాంతిని కల్గించిందట—

సీ. వేల్పు పెద్దయు తన వెలలేని వెలిమావు
వెలినారిఁ గానక వెదకు చుండ
జుట్టు వాల్దొర తన చొక్కంపు వలమురి
తెలియన్నఁ గనలేక తెల్లవోవ
మిత్తి మార్తుడు తన గిత్త తత్తడి వెండి
కొండ గానక మదిఁ గుందుచుండ
వేగంటి తన నిక్కు వీనుల జక్కియుఁ
దెలిగారు గనుజూడ దిరుగు చుండ

గీ. జెందు వలదిందు చల్లని చందురుండు
మిసిమి కడసీమ నిండు నాకసమునందు
వెలయ దట్టంపు పండు వెన్నెలల మించి
కలయ జగమెల్ల నొక వన్నెగా నొనర్చె. (పు. 23)

కణ్వ శిష్యుడు చెప్పిన శకుంతలావృత్తాంతంలో మేనక విశ్వామిత్రుణ్ణి చేరిన విధం ఇలా వుంది.

సీ. అచ్చంపు వెలిపట్టు పంచడంబును మాని
చెంగావి పకలాతు చీరగట్టి
మల్లెమొగ్గల రైక నొల్లక నిగనిగ
జిగిమించు జంపరఁ జెన్ను తొడగి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నడిపించు పాపట యొడికంబు గాదని
ప్రక్కపాపటఁదీసి చక్కఁబఱచి
వజిరాల దుద్దులు గజిబిజి గాదని
యాగాడులోలకు లొనర దాల్చి

తే. జిలుఁగు మొకమాలు పాపోసులొనర తొడగి
సొబగువల్లెము మేనంటి చూపరులకు
లోని సింగారమును నెల్లఁబూని దెలుప
గొనబు తములంపు వలపు తా గుబులుకొనగ (పు. 48)

తన కాలపుస్త్రీల, ఫాషన్‌తో మేనకను దిద్ది తీర్చాడు కవి. కణ్వుడు శకుంతలను అత్తవారింటికి పంపేటప్పుడు కాళిదాసు రాసిన "శుశ్రూష స్వగురూన్..." అన్నశ్లోకాన్ని ఇలా అనువదించాడు కవి.

చం. చెలువగు బత్తి నొజ్జలకు సేవలొనర్పు మనంగు చైవుల
న్గల సవతాండ్రఁ బ్రేముడిని గాంచుచు చెల్వుడు దేననీపయి
న్నలిగిన దానికై యతని కన్నెము గాకుము కల్మి వీఁగుచే
నలకన బొందకెందు మగనాలి తనంబును గాంచునెందులన్ (పు. 107)

దుష్యంతుడు తిరస్కరించినప్పుడు, శకుంతల అభిజ్ఞానమయే ఉంగరాన్ని చూపటంలో ఆమె కోపం ఇలా వ్యక్తీకరింపబడింది.

ఉ. సన్నగఁబై పయిన్పొలుపుఁ జక్కెరనద్దు విసంబుమాడ్కినీ
వున్నది యే నెఱుంగకయ నోపితి నన్నెపుదాననైనయో
చెన్నటి తేడ యుంగరము చేడియకెట్టుల వచ్చునందునా
పన్నని తేనిపై విసరివైచెను నెల్లరు తెల్లవోవగన్ (పు. 115)

'చక్కెరనద్దు విసంబుమాడ్కి,' 'చెన్నటి తేడ,' 'విసరివైచెను' అనే ప్రయోగాలు శకుంతలాదుఃఖాన్ని చక్కగా వ్యక్తపరుస్తాయి.

ధారాళమైన కవిత్వంగల ఈ శృంగార శాకుంతలం మళ్ళీ మళ్ళీ చదివిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శకుంతల (1971)

నారునాగనార్యుడు "అచ్చతెలుఁగన్న నాకిచ్చ మెచ్చువచ్చు, నందులకు మూడు కబ్బము లచ్చతెనుఁగు నందు వ్రాసితి, నాల్గవయది మొదలిడి నాడ" అని 'శకుంతలా' రచన మొదలెట్టాడు. 'కొంద రెరిగిన పెద్దలే మందలింతు రచ్చతెనుఁ గేల చవిచాలనట్టిదనుచు' అని అన్నా 'తనతల్లి బాస పేరాసతో జదువరి యొకడు గలుగును,సంతోషింతును మనుగాకదాన జగముండినదాక వెలుంగుగాన నిలువో పసదే' (ప-8) అని సమాధానం చెప్పుకున్నాడు. ఈ మాటలు భవభూతి "కాలో హ్యయం నిరవధిః విపులాచ పృథ్వీ." అనే మాటను, ఆశను గుర్తుకుతెస్తాయి.

'శకుంతల' రెండొందల పద్యాలతో ఏకాశ్వాసంగా రాయబడ్డ కావ్యం. కథకూర్చటంలో భారత 'దుష్యంతో పాఖ్యానా'న్నీ, వర్ణనలో కాళిదాసును అనుసరించాడు కవి.

కాళిదాసు కణ్వాశ్రమ మిలా వుంది.

శ్లో. నీవారాః శుకగర్భకోటర ముఖభ్రష్టాస్తరూణామధః
ప్రస్నిగ్ధాః క్వచిదింగుదీ ఫలభిదః సూచ్యంత ఏవోపలాః
విశ్వాసోపగమాద భిన్నగతయః శబ్దం సహంతే మృగాః
తోయాధార పథాశ్చ వల్కలశిఖా నిష్యంద రేఖాంకితాః
(అభిజ్ఞాన శాకుంతలం 1-14)

నాగనార్యుని కణ్వాశ్రమం కనుక్కోటానికి కారణాలు వేరు.

చం. గొనబగు మావిచెట్ల కొసకొమ్మల గట్టిన కావి బొంతలున్
వెనుపయి వ్రేల వ్రేల్మిడిని వేసిన నేయి రగుల్కొనంబొగల్
కనబడి తావినల్దెసల గ్రమ్ముకొనంగని తేడు బోదలుం
దిన నెలవంచు జేరఁ జనె నెమ్మది నెమ్మిగడింది పొందుటన్ (ప. 29)

ప్రసిద్ధమైన "యాస్యత్య ద్య శకుంతలేతి హృదయం సంస్పృష్ట ముత్కంఠయా..." అని కణ్వావస్థను వర్ణించే కాళిదాసు శ్లోకానికి నాగనార్యుని అనుసరణ ఇలా వుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. అన్నియు వీడిన నేనే
తెన్నున దగులుకొని నలఁగి తిన్గద! గేస్తుల్
మిన్నక యోర్తురే బిడ్డలు
తన్ను విడచిపోవునెడ బదాబదగారే (ప. 1-32)

కం. అని తలచి బిడ్డలను మె
ట్టిన యింటికి బంప దట పటింతురు గ్రస్తుల్
మునుకొని 'రుసి' నగునాకే
పొనుపడె మదిసైచు వారెపో గొప్పనుచున్ (ప. 1-33)

తన్ను తిరస్కరించిన దుష్యంతుడితో శకుంతల చేసిన ధర్మోపదేశంలోని పద్యం ఒకటి నన్నయ పద్యంలా వుంది.

నన్నయ—

చం. నుతజల పూరితంబులగు నూతులు నూటికంటె సూనృత
వ్రతయొక బావిమేలు, మఱి బావులు నూటికంటె నొక్కస
త్క్రతునదిమేలు తత్క్రతుశతంబు కంటె సుతుండుమేలు త
త్సుత శతకంబుకంటె నొక సూనృత వాక్యముమేలు సూడగన్,
(మహాభారతం, ఆదిపర్వం 4-94)

అని రాశాడు. అదే భావాన్ని అనుకరిస్తూ నాగనార్యుడిలా రాశాడు.

గీ. నూయికన్న బావి నూరింతలవ్వాని
కన్న నూరురెట్లు - జన్నమంత
కన్న నూరురెట్లు - గద! బిడ్డయవ్వాని
కన్న నూరురెట్లు గాదె నిజము! (ప. 188)

కాని నన్నయలోని గాంభీర్యంకన్నా విషయాన్ని విడమర్చి చెప్పటంలో నాగనార్యుని నడక సూటిగా వుంది. ఏమైనా భాషలో సరళత పాటించి అచ్చ తెలుగు మార్గాన్ని చూపినవాడు నాగనార్యుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇ) పద్యకావ్యాలు - భాగవత పురాణ కథాత్మకాలు

నీలా సుందరీ పరిణయము (1690)

కూచిమంచి తిమ్మకవి రాసిన ఈ ప్రబంధం మూడాశ్వాసాలది. దీనికి మూలం ఎఱ్ఱాప్రెగ్గడ 'హరివంశము'లోను, పోతన 'భాగవతం' -దశమస్కంధం లోను, ఆచార్య సూక్తిముక్తావళిలోను కన్పిస్తుంది.

హరివంశంలో కాలనేమి పుత్రులు ఏడుగురు కుంభకుడి ఇంట వృషభాలై పుట్టి చెలరేగిన తరుణంలో, కృష్ణుడు నందాదులతో ఆతడి ఇంటికి వెళ్ళాడు. నందుడు గిబ్బల నడచిన వాడికి నీల నిస్తానని చెప్పటంతో, కృష్ణుడు ఎద్దుల గీటడగించి, నీలతో, నందాదులతో తన పల్లెకు వెళ్ళాడు. భాగవతంలో కోసలదేశపు రాజైన నగ్నజిత్తు, తన కూతురు నాగ్నజితిని వివాహమాట్టానికి, వాడి కొమ్ములు కలిగి పీరగంధం సోకి మదమత్తాలైన గోవృషభాలను ఏడింటిని కూల్చినవాడు తగినవాడని చాటిస్తాడు. కృష్ణుడు ఈ పందెంలో నెగ్గి నాగ్నజితిని వివాహమాడ్తాడు. ఆచార్య సూక్తిముక్తావళిలో కావేరీ తీరంలోని నిచుళాపుర రాజు ధర్మవర్ముడి కూతురు - నీలాంశతో పుట్టిన ఆమె - ఉద్యాన వనక్రీడలలో వేటకువచ్చిన శ్రీరంగపతిని (విష్ణువును) కామిస్తుంది. ధర్మవర్ముడు ఈ విషయాన్ని శ్రీరంగపతితో నివేదిస్తే ఆయన అనుగ్రహించి నీలను వివాహమాడ్తాడు.

అన్నీ కలిపి రాసిన గ్రంథం 'నీలాసుందరీ పరిణయము' కేశవ పంతుల నరసింహశాస్త్రి దీన్ని గూర్చి ప్రస్తావిస్తూ "నాగ్నజితి అని భావింపబడుచున్న నీలపెండిలి రుక్మిణీకళ్యాణాదుల పిమ్మట జరుగుటయు, దానికి కోడెల జయించుట పణముగా నుండుటయు శ్రీకృష్ణని నాయకత్వమునకు దగినవికావని యిట్లు నందవ్రజముననున్నపుడే నీలాకృష్ణుల ప్రణయమును వర్ణించి వారి నేకముచేసిన కవి ప్రశంసనీయుడు. హరివంశాది కావ్యములతో దీనికి పొత్తుకుదరకున్నను ఇది రసానుకూలమైన కల్పన మగుటచే సహృదయ హృదయ సంభావ్యముగా నున్నది"[29] అని ప్రశంసించాడు.

ప్రసిద్ధమైన ఈ ప్రబంధం చక్కనిజాతీయాలతో యాదవుల వేషభాషలను వెల్లడిస్తుంది. మిథిలానగరపు కాపు పెద్దలిలా వున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తరలము :

మొలకుఁ దెల్లని బట్టలేకయు ముచ్చటం గలు ద్రావుచుం
బొలముదున్నగ నోడి నాఁగలిపూని త్రిమ్మరునంచు ని
చ్చలును బల్కుచునుండు రా కటిసామియన్నను దట్టపుం
గలుములన్నేలుఁ గొంది యచ్చటి కాపుఁ బెద్దలు తద్దయున్ (ప. 1-38)

కుంభకుడనే గొల్లదొర కూతురు నీల, బ్రాహ్మణుడి వల్ల కృష్ణుని లీలలను విని వలచింది. కుంభకుడు బ్రాహ్మణుడితో తన కూతురికి కాబోయే వరుడి గుణాలిలా వుండాలని చెప్పాడు.

చం. కొలమును గల్మి తాల్మియును గూర్మియు దెంపును జవ్వనంబునుం
జెలువము విద్దెయున్ గొనముఁ జేవయుఁ బ్రోదతనంబుఁదెల్వియుం
గలిగిన పిన్నపాపనికిఁ గన్నెనిడందగు నంచుఁదీర్పరు
ల్వాలుకు దురట్లు గావున వలంతికి నీ కిఁకఁ జెప్పనేటికిన్ (ప 1-92)

ఈ గుణాలు కలవాడు 'వెన్నతెక్కలి వాడైన వేల్పు' అని బ్రాహ్మణుడు చెప్తాడు. ఎప్పట్నుండో కృష్ణుణ్ణే సంభావిస్తున్న నీల అతన్ని గూర్చి ఇలా తల పోసింది.

ఉ. ఎన్నఁడు సూతు ముజ్జగము లేలెడు వేలుపు మోముఁదమ్మి నిం
కెన్నఁడు విందు పీనుగపకింపుగ వెన్నుని ముద్దుఁ బల్కులా
వన్నెల బ్రోక యొాదలను వావిరిఁ బల్తెల ముత్తియంపుఁ బ్రా
లెన్నఁడు నింతు నింతులపుడెంతయు నెమ్మిని సంతసిల్లగన్ (ప.1-102)

బ్రాహ్మణుడు నీల గురించి కృష్ణుడికి చెప్తాడు.

తే. చక్కఁదనమును గొనమును జవ్వనంబు
మక్కువయుఁ బ్రోడ తనమును నిక్కువంబుఁ
దాలిమియుఁ గలుగు నిల్లాలి నేలువాని
కారయఁగ వేల్పు రాచప్రోల్గొరనేల (ప. 2-29)

కుంభకుడు ఆబోతులను పట్టిన వానికి నీలనిచ్చి పెళ్ళి చేస్తానని చాటింపు వేయటంతో నీల దుఃఖిస్తుంది, విరహంలో మగ్గుతుంది; ఆ పైన మన్మథావస్థలు వర్ణించబడ్డాయి. చెలికత్తెలు నీలను-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. కన్నియవుగాని ప్రౌఢవుగావు నీవు
పువ్వుఁ బోఁడిరొ సిగ్గల్లఁబోవనడచి
బలుదొసంగులఁ బొరలఁగఁ బాడెనీకు
నించుకేనియు మదిలోన నెంచవకట (ప. 2-87)

అని నిలదీస్తే, ఆమె వాళ్ళతో ఇలా అంది.

కం. అకటా ! బెడిదపు వలపుల
సెకలంబడి వ్రేగుదానిఁజేపట్టఁగ నా
ల్లక యిటువలె నెంతురె ని
ప్పుకల పయి న్నేయిచల్లు పోలిక మీఱన్ (ప. 2-112)

చెలులు తనకు బుద్ధి చెప్పటం వల్ల నిప్పుమీద నేయివేసినట్లు తన బాధ అతిశయించిందే కాని తగ్గలేదని చెప్తుంది.

సాయంకాల వర్ణనలో-

తే. రేవెలందుకఁ బెండ్లాడ రిక్కరాయఁ
డేఁగు దేఁగలఁడని వేల్పుటిగురుఁబోండ్ల
గములు గట్టిన కొత్తచెంగలువకోక
గములనఁగ సంజకెంజాయలమరెమింట (ప. 3-4)

సంధ్యకాంతులు చెంగలువకోకగా ఉత్ప్రేక్షింపబడ్డాయి.

మన్మథ, చంద్ర, వసంతాది దూషణలు, శైత్యోపచారాలు, మన్మథపూజ వగైరాలు ప్రబంధ పద్ధతినే సాగాయి. నీల పెళ్ళి మాత్రం తెలుగు పెళ్ళి చేయించాడు తిమ్మకవి. బాపనయ్యలు, 'మూరుతము' పెట్టారు. వధూవరులకు కాళ్ళ గోళ్ళు తీయటం, చమురు రాయటం, నలుగు లిడటం, 'అయిదువలు' పెళ్ళి తిన్నె మీదికి వధువును తీసుకరావటం, కాల్ద్రొక్కఁజేయటం, సేసబ్రాలల్లటం. తాలిబొట్టు కట్టటం, చీరె చెఱగులు ముడివేయటం లాంటి అన్ని తెలుగు ఆచారాలతో 'నీలా సుందరీ పరిణయము' కావించాడు కవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడకటింటికి వోజంకే నీలతో చెలికత్తె లిలా సరాగాలాడారు.

సీ. తడవయ్యె బిఱబిఱ నడవరాదెయటన్న
జెలిమీఁదఁ గన్నెఱ్ఱ చేసెదేమి?
నెనరొప్పఁ జెంగట నిలిచి వీడిన కొప్పు
దిద్దుక్రొన్ననఁ బోడిఁ దిట్టెదేమి?
పడఁకతో వెలియాకు ముడుపు లెమ్మెను జేతి
కొసఁగెడి తొయ్యలిఁగసరెదేమి?
నగుచు గందముదెచ్చి మగని కలందుమ
న్నను బండ్లు గొఱకుచుఁ గినిసెదేమి?
గీ. వాలుగంటిరొ! యిటువంటి వారె కారె
చొక్కి పెనిమిటి కౌఁగిట దక్కి పెనఁగి
పెక్కు దెఱఁగుల రాచిల్క జక్కిజోదు
పనుల గడితేటి ప్రోడలైతనరువారు. (ప. 3-96)

సర్వమధురము (1756) :

ఈ కావ్య రచయిత ములుగు పాపయారాధ్యుడు. ఈయన అనేక సంస్కృత గ్రంథాల్నీ, తెలుగులో మిశ్ర కావ్యాల్నీ, 'సర్వమధురము' మొదలైన అచ్చతెలుగు పుస్తకాల్నీ రాశాడని తాడేపల్లి వెంకటప్పశాస్త్రి ఉపోద్ఘాతంలో రాశాడు. కానీ 'సర్వమధురము' తప్ప మరే ఇతర అచ్చ తెలుగు కావ్యాలు లభించటం లేదు.

తన శివభక్తిని చాటే విధంగా అవతారిక రాశాడు ఆయన.

సీ. ఇల్లాలి నుదుటితో నెన యౌటనేకదా
కలువరే సిక పూవుఁ గట్టినాఁడు
ప్రోయాలి లేఁగౌను బోలుటనే కదా
మిను పెద్ద తలగాఁగ నునిచినాఁడు
జవరాలి చూడ్కితో సరియౌటనే కదా
బళి జింకపిల్లఁ జేబట్టినాఁడు
మంచాలి కీల్జెడ మాడ్కి యౌటనెకదా
చిలువ పెండేరమ్ముఁ జేర్చినాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. యింత సింగారమున నిచ్చపెలయు వేల్పు
కలఁడె వేఱొక్కఁడని నాదుకబ్బమునకు
నెల్లసింగార మొనగూర్ప నుల్లమునకు
వేడుకొనియెద జన్నంపు వేటకాని (ప. 1-9)

వెన్నుడు కవికి కలలో కనపడి -

కం. మేమొక తఱిఁ దమిఁ బెనఁగొన
శ్రీమతి నారాచపట్టిఁ జేకొంటిమి యా
భామకు మాకగు పెండిలి
సేమమ్మగు కబ్బముగను జేయఁగ పలయున్ (ప. 1-18)

అని కోరగా

'కలకంతునకు అప్పనం బొనర్చి యిక్కత నడచు తెరవు తేటపరుపం బూని, యిక్కబ్బం బచ్చ తెలుంగున బొసగించు వాడనై అయోధ్య, శ్రీమతి, అంబరీష, నారద, పర్వత, సర్వమధురంబులను పలుకుల కుందక్క మొదటి బాస నుడుల కుం బలుకుడు లేక చెల్లునది (1-26)' అని నియమాన్ని పెట్టుకొని పై పేర్కొన్న నామవాచకాలకు మాత్రం తత్సమాలు కూరుస్తాననీ, మిగిలిన వాటిని అచ్చతెలుగులోనే వాడ్తాననీ చెప్పాడు కవి.

కావ్యంలోని కథ :- అయోధ్యానగరాన్ని అంబరీషుడు పాలిస్తూండగా, సప్తఋషులు ఆయన నగరాని కొచ్చి యింత కీర్తి సంపాదించినా, వెన్నుని దలపని వాడి జన్మం వ్యర్థమని బోధిస్తారు. అప్పటినుండి రాజదంపతులు, రాకుమారి శ్రీమతి అనవరతం వెన్నుని నవవిధ భక్తి కొలుస్తూ, ఏకాదశీ నియమాన్నీ, హరివాసరత్రయాన్నీ నిష్ఠతో పాటిస్తున్నారు. ప్రతిదినం వెన్నుడి గుణాలు వింటున్న శ్రీమతి నారాయణుడికి తన హృదయ మర్పిస్తుంది. రాజు కూతురి స్వయంవరానికి యాభై ఆరుమంది రాకుమారుల్ని ఆహ్వానిస్తాడు. అప్పుడు దేవర్షులైన పర్వతనారదులు వచ్చి శ్రీమతిని చూసి ప్రేమతో విరహంతో రాజుని అడగలేక జంకి, చివరకు ఆమెని తమ కిమ్మని అడుగుతారు. ఒక్క పిల్లని ఇద్దరికెలా ఇవ్వాలని ఆలోచించి, రాజు కన్నె ఎవర్ని ఎన్నిక చేసినా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాళ్ళ కిస్తానంటాడు. దానికిద్దరూ బాధపడి, ఈ కష్టాన్నుండి గట్టెక్కించమని కృష్ణుని అడుగుతారు. ఆయన వారి కోర్కెల కాశ్చర్యపడి, ఇద్దరికీ వేరువేరుగా వాళ్ళు కోరినట్లుగానే 'ఎదుటివాడు కోతిరూపు నొందునట్లు' వరాలిచ్చి పంపేస్తాడు. శ్రీమతి ఈ కొండముచ్చుల్ని చూసి భయపడ్తే తండ్రి ఆమెను సేదతీరుస్తాడు. అంతలో శ్రీమన్నారాయణుడు వచ్చి ఆమెను వివాహమాడి ఆమె కోర్కె తీరుస్తాడు.

ఈ కావ్యంలో ప్రతి సన్నివేశం మధురంగా వుండటంవల్లే దీన్ని 'సర్వ మధురము' అని పిలవటం జరిగింది. చివరి గద్యంగా పద్యమేరాస్తూ మూడు విన్నపాలు చేశాడు కవి. మొదటి విన్నపంలో ఇలా అన్నాడు.

చం. ఇది యపరంజి సొమ్ము పయినింపుగ, గెంపులు చెక్కినట్టు లొ
ప్పిదముగ మింటి తెర్వరుల పెద్దల నిద్దర జెప్పు కబ్బమై
మొదవుల పాల తెమ్మలన ముచ్చటలంగల 'ముల్గు పాపయా
రదు' లొనరించు సర్వమధురంబున దొల్తిటి విన్నపంబగున్ (ప. 1-112)

విన్నపమే ఆశ్వాసం.

అంబరీషుని పాలనలో అయోధ్యానగరం సుఖశాంతులతో వున్నట్లు చెప్ప టానికి ఈయన ప్రబంధ కవుల ఫక్కినే వర్ణన సాగించాడు.

సీ. ఎత్తిబ్రేయుట జెట్టి మొత్తంపు బట్టుల
చేకట్లు రారాపు చిగురు బోండ్ల
యెసిరించి యూచుటుయ్యేలలపై జతగాండ్ర
రాకట్టు బిగువు టుంగ్రముల గముల
నడవడి లేమి నెంతయును జాలాండ్రుల
పడయుట వెనకయ్య పండువులను
లేదులేదను పల్కులేమల కొనుల
వలవైచి తిగుచుట వాలుగులను
గీ. గాకయొండొక్కచోలేక కలిమి బలిమి
చెలిమిదులకించి పంట నెచ్చెలిఁ జెలంగు
నెల్లవారల నేలుచుఁ దల్లి తల్లి
చూడునా నొప్పు నంబరీషుండు పుడమి (ప. 1-58)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. తామర తల యెత్తఁగలే
దాముద్దియ కన్నులకు బయంపడియో లే
కామోముచందురుండని
యోమో కాకున్నఁ గలుగునే యీ వింతల్ (ప. 2-6)

శ్రీమతి అంగాంగ వర్ణనం కావించి, ఆమె వెన్నునిపై పెంచుకున్న తమిని ఇలా వర్ణించాడు కవి.

సీ. అత్తమామల ముచ్చటా యింటిలో లేదు
చుట్టాల కతసెప్పఁ జూప సున్న
వచ్చిన వారిల్లు పదలుట లేదట
కలవట్టు సవతిదే బలిమి యచట
కలదాడుబిడ్డ యొకర్తు సందియటంద్రు
గడియ కెక్కువ తీరు గలఁడు తాను
వేనోళ్ళ బిలిచిన వినిపించుకోడఁట
డెంద మిచ్చినఁ గాని పొందుగనఁడు.

గీ. యెందు వెదకిన లేనివా డిట్టివాడు
నాతలంపెటు లీడేర్చునో తలంప
నెట్టుల విరాళి కదలికి గట్టుసేర్పు
నచ్చిన నెలంత లెవ్వరీ నంటుదీర్పు (ప. 2-34)

శ్రీమతిని చూసిన పర్వతనారదులు—

కం. వెనుకయు ముందుందోచని
ననవిల్తుని దాడి దవిలి నాన దొలఁగి తా
రను వెఱఁగని యదరున ఝు
ల్లని గుండెలు సెదరి బెదరి యారటపడుచున్ (ప. 2-81)

కం. ఒంటిగఁ గొండల చఱులం
దుంటకు నివ్వాలుగంటి తోడైనను మా
తొంట యొనర్చిన పున్నెపు
బంటగదా యంచుఁ దలఁపు పాలై రంతన్ (ప. 2-84)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇద్దరు ఋషులూ శ్రీమతిని కోరగా అంబరీషుడు—

గీ. కన్నియకు మెచ్చు నిర్వుర గన్నయంత
గలుగు నెవ్వనిమీఁద మా కన్నె సతని
కిచ్చువాఁడ మెలంగక మెచ్చినాడు
కోర్కెదీర్చుటకే మిమ్ముఁగోరినాడ (ప. 2-113)

అని తన నిర్ణయాన్ని తెలిపాడు. అప్పుడు ఇద్దరూ—

ఉ. ఎక్కడి గోడువచ్చె నితఁడేటికి నాజత నేగుదెంచె నే
నెక్కటిరాక తక్కితిని నీ తలఁపూదనిబాది యయ్యె నిం
కెక్కడఁజొత్తు గర్జమిపుడెవ్వరు లెస్సబొసంగఁజేయు వా
రక్కట యేమిసేయఁ దలఁపయ్యెనా బొమ్మిడికెట్టులో గదా (ప.2-116)

అని వాపోయారు. ఇద్దరూ ఒకే అమ్మాయి కావాలని విష్ణువుతో అంటే అతడు—

మ. కలవే యబ్రముపట్టి వెందునగరే కచ్చుల్ బిగంగట్టి యా
కలముల్ మెక్కుచు నిచ్చదెందములు జిక్కంబట్టి లోఁ గాంచున
య్యల కిట్లాట కలుంగునే పదతి యొయ్యారంబు మెచ్చయ్యెడిన్
వల వంతల్ సరియీడుజోడున గదా వారెందు నిట్లాదురే (ప. 2-136)

అని అనుకొన్నాడు. పర్వత నారదులు ఒక్కొక్కళ్ళే వెన్నుని వరంకోరారు.

కం. ఏ తెరువుబట్టి పోవుదు
నే తెఱగున నోర్చువాఁడ నింతికి నెదురన్
గ్రోతివలె నుండజేసవె
యాతనినని యడ్డుపడియె సడుఁగులదండన్ (ప. 2-142)

తాపసులకు తననిస్తారని తెల్సి శ్రీమతి ఇలా విలపించింది.

కం. నే నొక్కటఁ దలఁచినచో
దానొక్కటిఁదలచి జాలిదల కొలిపిదమిం
బూనక గట్టిడి తనమున్
మానక వెన్నుండు నన్ను మఱచెనొ కట్టా (ప. 3-6)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. పేదతలంపులట్లు మది బెట్టిన నాదు తలంపు లెల్లవ
మ్మైదటిఁ బట్టకుండు నొకొమాటలికేటికి నెట్టులైనఁదా
సాదుల పాలిపెద్దగని సామియ నాపలుకేలచెల్లు నీ
పైదలిపైఁదలిర్చు తమిపట్టు గనిల్పక యేలమానెడిన్ (ప. 3-12)

శృంగారభావాలెక్కువగాపున్నా, సీదాగా, పాఠకులకేమాత్రం కష్టం కలగకుండా, సరళంగా, తరళంగా సాగే ఈ కావ్యం మరపురానిది, మళ్ళీ మళ్ళీ చదివిస్తుంది.

సుపాణినీ పరిణయము (1810)[30]

సంబరాజు రామచంద్రకవి కృతమిది. ఈయన రెండువందల ఏండ్లలోపు వారు.[31] వట్టెము చెన్న కేశవస్వామికి అంకితమిచ్చారు కవి తన కావ్యాన్ని. 'కవ్వడి యనుంగు మనమని'కి 'చిల్కతపసి' ఈ కథ చెప్పాడు.

అముద్రితమూ, అసమగ్రమూ అయిన ఈ కావ్యంలో వున్న భాగాన్ని బట్టి కథనిలా ఊహించవచ్చు. ఒక పట్నానికి (పేరు దొరకలేదు) రాజు విష్ణు భక్తుడైన సుకేతుడు. ఆయన భార్య (పేరులేదు) త్రిమూర్తుల భార్యలను మించి నది. ఓ రోజు రాజు దగ్గరకు నారదుడు వచ్చి, "వెన్ను కరుణవల్ల నీకు నీలుడనే కొడుకు, సుపాణిని అనే కూతురు పుట్తారు. సుపాణినిని 'వేయి బుజాల జేని: (కార్తవీర్యార్జునుడు) కిచ్చి పెళ్ళి చేస్తావు. అనంతరం ఈ పట్నంలో అతని పేర జాతర సాగుతుంది. సంతతికై 'రేగులకాన' కు (బదరికాశ్రమం) వెళ్ళి 'ఎనిమిదక్కరముల మరువు' (అష్టాక్షరి మంత్రం) జపించు" అని ఉపదేశించి వెళ్ళిపోతాడు నారదుడు. పట్టమహిషి తన వెంటవస్తాననా్న, పట్టణం లోనే వుండమని నచ్చచెప్పి రాజు తనొక్కడే తపం చేయటానికి వెళ్తాడు. ఆయన చాల సంవత్సరాలు తపం చేస్తాడు. ఇంద్రుడు తపోభంగం చేయదల్చి అచ్చఱలేమల్ని, ఆమనిని, వలరాజును పంపిస్తాడు. కాని ఫలితం కలుగదు. ఇంద్రుడు వైకుంఠంలో విష్ణువును సందర్శించి రాజు తపాన్ని విరమింప చేయమని వేడుకొంటాడు. వెన్నుడు సరేనంటాడు. విష్ణువు ప్రత్యక్షమై రాజును వరం కోరుకోమంటాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రంథం ఇంతవరకే లభ్యమవుతుంది. తృతీయా శ్వాసంలో సుపాణినీ జననం, ఆమె విలాసాలు, కార్తవీర్యార్జుననితో పరిణయం వుండి వుంటాయి.

ఆయా ఋతువుల్లోని పండగల్ని, జనుల భోగాల్ని, వదలని రాజు తపో నిష్ఠను తెల్పటానికి ప్రవేశ పెట్టటం తెలుగు సాహిత్యంలో మరే కావ్యంలోను కన్పించదు. కవి వర్ణించిన పండగలు కొన్ని ఇప్పటికీ తెలంగాణా ప్రజలు జరుపుకుంటున్నవే.

కావ్యంలో రాణి ఈ విధంగా వర్ణింపబడింది.

సీ. తనకు మొగల్ పెక్కు లొనరక నిల్చెనా
పుడమి చేడియ నీడు బోల్పవచ్చు
విసపు చెల్వుని ద్రావ వెసఁబుచ్చ కుండెనా
గట్టు పట్టిని సాటిఁ బెట్టవచ్చు
నంచరి నొకరీతి ననయంబుఁ జూచెనా
కదలి కూతురు నుద్ది నుడవ వచ్చు
పదుగురితోఁ వాదు బలుకక మెలగెనా
నలువ రాణిని దీటొనర్పవచ్చు

గీ. ననుచు నెల్లవారలుఁ దనగొనము లెన్న
మెఱసె నారాజు గరితయై మెఱపుదీగ
నిగ్గురాయంచ లేగ వెన్నెలల సోగ
నాగ సిరిదూగ సయ్యెలనాగ బాగ (ప. 1-2)[32]

సుకేతుడి పరిపాలన ఎలా వుందంటే—

తే. వాని పుడమిన నెలమూడు వానలమరు
అదను గాకున్న పాలిచ్చు మొదవులలరి
జన్నములు నెపుడు జేతురు జన్నిగట్లు
పాడి నాలుగు చాప్పగఁ బరగి నడచు (ప. 1-3)

చం. కలుగరు దొంగ లెన్నటికి, కల్గరు రంకు లొనర్చు వారలున్
గలుగరు బొంకు మానిసులు, గల్గరు నేరముసేయు వారలున్
గలుగరు పేదసాదలును, గల్గరొకప్పుడు మందుకైన న
బ్బలుదొర యేలు నేలపయి పన్నుగ వాని గొనమ్ము లేమనన్ (ప.1-4)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సుకేతుడి తపశ్చర్య సందర్భంలో ఋతు వర్ణన, ఆయా ఋతువుల్లో వచ్చే పండగలు, వాటిని జరుపుకునే ప్రజల ఆచార వ్యవహారాలు కవి వర్ణించాడు. వర్షఋతువు చివర ప్రజలు జరుపుకునే మూడునాళ్ళ పండగ (దసరా) ఇలా వుంది.

మ. మరునాడుబ్బుచు రాచ......ల్తు ముజగాముప్వంపు పూదండ లొ
ప్ప రహిన్ దూకు గుఱ్ఱాలతో మిగుల తీవిన్మించి రాణించు చి
త్తరు బంగారు రదాలతో బలిసి చెంతం గొల్చి బల్మొకతో
తరచేనుంగుల గుంపుతో జనిరి పెద్దల్వెంట రాజమ్మికిన్ (ప. 2-41)

హేమంత వర్ణనలో ఇతర కవులకు తీసి పోడీయన.

సీ. వెండియు జిగిమంచు నిండి చెట్ల వెలింగె
పలుదెప్ప లొగిమింట తెలివెసంగె
కలువ పువ్వులు తేనె జిలుక బెంపు జెలంగె
రంగైన జాబిల్లి రాల్గరంగె
కపబాసి జక్కవల్ కరికరిచే గ్రుంగె
సొగసైన చుక్కలు సొంపడంగె
కడు,గారవమ్మున కదలి రాయుడు బొంగె
నెత్తమ్మిరేకులు నెటి ముడింగె

గీ. కప్పుచెలువొప్పు గొప్ప చీకటి తొలంగె
తెలువగ విబుజుంగులకు వాతెఱ లొసంగె
నెలచెలిమి పులుగు గుంపు వెన్నెలలు ద్రింగె
మొగడు జేరని నన బోడి వగల గ్రుంగె (ప. 2-45)

దీపావళి సందర్భంలో అప్పటి ప్రజల ఆచారా లిలా వున్నాయి.

తే. మంగళారతులంది సంపెంగ నూనె
తలకు దోగించి వెంటనే జలకమాడి
మేలికోకలు వెసబూన్చి మిగుల తొడవు
లొడలనలరించి నెత్తావు లదర దెసల (ప. 2-46)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చం. కులికెడు పూతలున్ విరుల క్రొంజిగి బొట్టులు దాల్చితీయనన్
జెలిగెడి సన్నసేవెలొగి జెన్నలరందిని రేయి పొద్దులున్
పలువురు గూడి దుందుడుల బొల్పడి ద్రిప్పుచు పూలజాజె మ
ల్లెలు గొనిగొల్లు రెల్లెడల లేమగువల్ మొగవాండ్లు నత్తటిన్ (ప 2-49)

ఇలాగే హోలీ, ఉగాది, సంక్రాంతి, వసంత నవరాత్రులు వర్ణింపబడ్డాయి.

ఇంద్రాజ్ఞచే సుకేతుడి తపం భంగం చేయటానికి వచ్చిన అప్సరసలు తమలో తాము పోటీపడి రాజు మనసు మార్చటానికిలా ప్రయత్నించారు.

సీ. అనటిపేరందిన యచ్చలదొరసాని
మేలైన తొడగుల్క మ్రోలనాడె
నెలతక్క పేరిటి నెలతుక చిరునవ్వు
మొగమున జేగురింప వగలుసల్పె
నూమిన్నయను వేల్పులేమ ముక్కననత్తు
ముత్తెముల్వెలు గొంచ ముచ్చటాడె
పుత్తడి పేరొందు పూవుబోడి మెఱుంగు
మిఱుమిట్లు గొన పాటమెఱుగుజూపె

గీ. జింక పేరిట జేజేల చివురుబోడి
సోగ కన్నులద్రిప్పుచు సొగసు సెఱపె
కొదవ తెఱగంటి బోటులు కొసరి కొసరి
వన్నెచిన్నెలు జూపిరి పలసిసట్లు. (ప. 2-29)

చక్కని ధారాశుద్ధికల ఈ కావ్యం పూర్తిగా దొరకకపోవటం విచారకరం.

శుద్ధాంధ్ర నిర్వచన రుక్మిణీ పరిణయము (1890)

ఈ కావ్య చరయిత వైఖరి సుందర రామయ్య ఇది ఏకాశ్వాస కావ్యం; ఇరవై ఎనిమిది పేజీల్లో, 138 పద్యాలు వున్నాయి. పోతన భాగవత దశమ స్కంధంలోని 'రుక్మిణీ కళ్యాణా'న్ని ఆదర్శంగా పెట్టుకుని రచన సాగించాడు. అయినా పూర్వకవులను స్తుతిస్తూ పోతనను పేర్కొలేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. మును తెనుఁగు బాసలోపల
నను వుగఁ గబ్బములు గూర్చియలరిన యా తి
క్కన నన్నయ తిమ్మయలన్
మును మదిలోనుంచి కబ్బమును నే గూర్తున్

అయినా ఈయన పోతనను చక్కగా అనుసరించాడు. రుక్మిణిని శిశుపాలుడికిచ్చే ఉద్దేశంలో వున్నాడు రుక్మి- భాగవతంలో పోతన ఆవిషయాన్నిలా చెప్పాడు.

ఉ. బంధువులెల్లఁ గృష్ణునకు బాలిక నిచ్చెదమంచు శేముషీ
సింధువులై విచారములు సేయగ వారల నడ్డుపెట్టి దు
స్సంధుడు రుక్మి కృష్ణునెడఁజాల విరోధముఁ జేసిమత్తపు
ష్పంధయవేణి నిత్తు శిశుపాలునకంచు దలంచెనంధుడై
(భాగవతం 10-1696)

అదే భావాన్ని సుందర రామయ్య మత్తకోకిలలో చెప్పాడు.

మ.కో. చుట్టలెల్ల తేనితోడఁ జుట్టువాలు జోడుకే
పట్టినిచ్చు టొప్పటంచుఁ బల్కుచుండ రుక్మి తా
నట్టు చేయఁగూడదంచు నాడి తనదు చెల్లెలిన్
జెట్టవట్టఁ దగినవాఁడు చేదినాటి జేదసన్ (ప-23)

ఈ పద్యంలో పెద్దలను కాదనే కుర్రవాడి దూకుడు కనిపిస్తుంది. అలాగే రుక్మిణి కృష్ణుడికిలా సందేశం పంపిస్తుంది భాగవతంలో—

సీ. లోపలి సౌధంబులోన వర్తింపంగఁ
దేవచ్చునే నిన్నుఁ దెత్తునేనిఁ
గావలి వారలఁగల బంధువుల జంపి
కాని తేరాదని కమలనయన
భావించితేని నుపాయంబు సెప్పెద
నాలింపు కులదేవ యాత్రఁజేసి
నగరంబు వెలువడి నగజాతకు మ్రొక్కఁ
బెండ్లికి మునుపదఁ బెండ్లి కూఁతు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. నెలమి మావారు బంపుదు రేనునట్లె
పురము వెలువడి యేతెంచి భూతనాథు
సతికి మ్రొక్కంగ నీవు నాసమయమందు
వచ్చి కొనిపొమ్ము నన్ను నవార్య చరిత. (భాగవతం ప. 10-1708)

ఈ భావాన్నే అచ్చ తెలుగుకవి మూడు పద్యాల్లో చెప్పాడు.

తే. కలనఁ జుట్టల నందఱఁ బొలియజేసి
గాని తేరాదు చెలినని మానవలదు
తేనెటీగలఁ బొరిగని గాని యల్ల
తేనెగొన వీలుగాదని మానఁదగునె. (ప. 42)

గీ. ఇంక నొకమాట వినుము నీ విదియుఁగాక
పెండ్లికని ముందు బందుగల్ బెండ్లి కూతుఁ
బ్రోలి వెలుపట దేవళమునను బత్తిఁ
గొండపట్టికి మ్రొక్కించుచుండు తఱిని. (ప. 43)

కం. ఉక్కు మెరయంగ నీవా
చక్కికి వడినేగు దెంచి జంకక నన్నున్
గ్రక్కున జేకొని యరదము
నెక్కి వెడలు టొకటి దక్క నేవెరవుగనన్. (ప. 44)

పోతన రచించిన పార్వతీ ప్రార్థన—

ఉ. నమ్మితినామనంబున సనాతనులైనయుమామహేశులన్
మిమ్ము బురాణ దంపతుల మేలు భజింతుఁ గదమ్మ మేటి పె
ద్దమ్మ దయాంబురాశివి గదమ్మ హరింబతిసేయుమమ్మనిన్
నమ్మిన వారికెన్నడును నాశములేదు గదమ్మ ఈశ్వరీ.
(భాగవతం ప. 10-1743)

ఈ కావ్యంలో నాలుగు పద్యాలయింది.

వనమయూరు. తల్లి నినువేఁడితిని తత్తరము తోడన్
తల్లడము మాన్పి తొలితప్పు లెవియున్నన్
ఉల్లమున నక్కటికబూని గడు బాళిన్
చల్లనను జూపి నను సాకుమిఁకసత్తి (ప 97)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మణిగణ నికరం

నమ్మితిన్నిను నాయెడ జాలిన్
అమ్మ నాకీఁక నాదరులిమ్మా
నిమ్మళంబును నిక్కపుహాయిన్
నెమ్మి గూర్చుము నిల్కడగాగన్ (ప.98)

కుస. సొగసులప్రోవా చారవకుతావా
జగముల తల్లీ చదురులవెల్లీ
తెగులుకువెజ్జా తెలివికినొజ్జా
మగువలమిన్నా మనుపుమునన్నున్ (ప.99)

తే. వేడువారల పాలిటి వెల్లిమ్రాన
పేదసాదల పాలిటి వేల్పుటావ
బత్తిగలవారి పాలిటి పట్టుకొమ్మ
నాదు మొఱవిని కావుము నన్నుసరగ (ప.100)

ప్రార్థనలో దీనత్వం లేదు.

రుక్మిణి అగ్నిద్యోతనుడితో ఇలా సందేశం పంపిస్తుంది.

ఉ. పిన్నటనాట నుండియును ప్రేముడి నీయెడ నాటె నాకునీ
చిన్నెలు వన్నెలుం జెలువుచేడెలు దెల్పఁగ వింటిఁగానగా
కన్నుల విల్తుడున్ మిగులఁగాఱియ వెట్టగ జొచ్చె నిన్నిటన్
మన్ననఁ జేసికావుమిక మానదునీయెడ గూర్మి ఎప్పుడున్ (ప.37)

కం. అక్కజముగ మెకములదొర
మెక్కగ నుంకించునట్టి మేతఁగడుపడిన్
నక్కమెసవగోరెడి క్రియ
మక్కువ నీ మీఁదగలుగు మగువను నన్నున్ (ప.38)

ఆ. చెట్టవట్టఁగ చివిరెను మట్టుమీఱి
యల్ల శిశుపాలుఁడను పేరనలరు తేఁడు
వేగిరమవచ్చి తీర్పుము వెతలనెల్ల
వేఁడుసాదుల పాలిటి వెల్లమ్రాన. (ప.39)

పోతననే అనుకరిస్తున్నాడని కవి ఉపయోగించిన అలంకారాలే చెప్పక చెప్తున్నాయి. అయినా సరసంగా, సరళంగా సాగే రచనఇది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుద్ధాంధ్ర హరిశ్చంద్ర చరిత్రము (1890)

రాయవరపు గవర్రాజు ఈ కావ్యరచయిత. అభినవ సరస్వతి పత్రికాధిపతి జానపాటి పట్టాభిరామశర్మ పరిశోధించి ప్రచురించాడు.

శంకర కవికృత 'హరిశ్చంద్రోపాఖ్యానము' దీనికి మాతృక.

గవర్రాజుకు తండ్రి కలలో కన్పించి—

ఆ. ఇదియుఁ గాక వినుము యింకొక్క యర్రంబు
నీకుఁ గూఁతు సంతె నెగడెఁగాని
కొడుకు సంతులేదు కొమరును గనునట్టి
చెలువుగూడ దీనఁ గలుగుననియె. (ప. 1-49)

కం. నా తండ్రి నాదు కలలో
నే తీరునఁ గైతసెప్ప నేమించెను నే
నా తీరుననే కబ్బపు
వ్రాఁతకు దొరకొంటి వీరరాఘవు పేరన్. (ప. 1-50)

అలా కావ్యం రాయ దొరకొని పదిమాసాల్లో కావ్యం పూర్తి చేశాడట కవి. పదోనెల్లో లోహితాస్యుడి పునరుజ్జీవన పద్యం రాసేటప్పుడు తనకు పుత్రుడు జన్మించినట్లు వార్త వచ్చిందట. అందువల్ల కవి ఈ కావ్యరచనకు అనుబంధ ఫలంగా పుత్రసంతానం కలుగుతుందని విశ్వసించినట్లు పత్రికాధిపతులు పీఠికలో చెప్పారు.

కావ్యారంభంలో కవి విద్య నేర్పిన గురువు శొంఠి రామశాస్త్రిని, పినతండ్రి కొండలరావును తలచి కవిస్తుతి నిలా చేశాడు—

చం. తెనుఁగున నచ్చతెన్గునను దేటగువేలుపు బాసఁగబ్బముల్
పొనరగ వెన్క నిప్పుడిఁక ముందటఁ గైతము గూర్చు పెద్దలన్
నెనరునఁదప్పులంగనక నిగ్గులనే కనుచుండ వేడెదన్
బనిపడి దోసముల్ వెదకు వారల జోక్యము నాకికేటికిన్ (ప. 1-8)

అయిదాశ్వాసాలు కల ఈ కావ్యం హరిశ్చంద్ర కథాత్మకం. అయోధ్యా నగర వర్ణనలో చక్కటి ధారాశుద్ధి కన్పిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ. పంటలన్నిటి కున్కి పట్టైన కాల్వల
నింపారు సరయు నానేలు గలిగి
మిన్నంట తెలగంట్ల మేడం పసనెన్ను
నెత్తైన కోటల యింపు గలిగి
మున్నేరు లిట పీట ముడివేయబడియెనా
లోఁతౌ నగడ్త యల్మొటలు గలిగి
చక్కని రాదఁజేయు తెక్కదాల్పులు డాఁగ
దంబు చెట్లున్న తోఁటలను గలిగి

గీ. పుడమి విరిబోడి కొక వింత తొడవనంగ
కలిమిచెలి కాపురము సేయు నెలవనంగ
మంచి మానిసి దిటువుల మంచెయనఁగ
వెలయు సాకేతమను పెద్ద వీడొకండు.

విశ్వామిత్రుడు హరిశ్చంద్రుడితో ఇలా నిష్ఠూరాలాడ్తాడు.

ఉ. నవ్వులు గావు జిత్తులిక నాయెదుటం గొనసాగిపోవు వా
క్రువ్వడు కల్ల పల్కులను కొందురు నిన్ను నెరుంగనట్టి వా
రెవ్విర నీ యెదన్నిజము లిచ్చెదనంచనలేదు నాఁగన
న్మివ్విరి బోండ్లతో జనెద నింటికి బొంకరి వంచుఁ జాటుచున్.
(ప. 2-192)

విశ్వామిత్రుడు అడుగుతున్న రాజ్యం, ధనం ఇవ్వటానికి జంకుతున్న హరిశ్చంద్రుడికి చంద్రమతి ఇలా ఉపదేశం చేసింది. మొదటి పద్యం నన్నయ 'నుతజల పూరితంబులగు...' అనే పద్యంలా వుంది.

ఉ. జన్నియలే మొనర్చినను జన్నము లెన్నియొ చేయుమండినన్
కన్నెలు నేలలుం మొదలుగాఁగల యావుల నిచ్చుచున్న నా
కొన్నయసుర్ల మేపినను గ్రోలఁ గొలంకులు, నూయి, చెర్వులె
న్నేనియొ నింపినం గలుగునే యొక నిక్కము గూర్చు పున్నెముల్
(ప. 2-198)

ఆ. అదియుఁ గాక వింటె యేనాఁట నెవరైన
నంత పుడమి నేలినట్టి దొరలు
మల్లు కొనను మోపమసురు నంతటి నేల
యైన, గొనుచుఁ బోయి రసఁగ తేఁడ (ప 2-199)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. ఉండవు ముజ్జగములు లుసు
ర్లుండవు కనఁబడు సదెద్దియును నుండదు మీ
రుండరు నేనుండను మఱి
యుండున దొక యస మెరుంగవో మరిచితివో (ప. 2-200)

తే. ఇది యెటింగియె కాదె మున్నిచ్చె బొట్టు
వెన్నునకు సోకుదార యొకండెన్నిక గను
తిగయడుగు తేగ మద్దాన నాగులు గనెనె
అన్నియావుల నే లీవి మిన్నగాదె (ప. 2-201)

కం. ఇచ్చెదనని యీ కుండిన
నచ్చెనటిని జముని లెంక లడ్డు గనక యే
తెచ్చియు నాల్కను గోయుదు
రిచ్చ ననుచుఁ గాదె యందురెల్లరు పెద్దల్ (ప. 2-203)

కం. కావున దోసము వచ్చెడి
త్రోవఁ జనక వేల్పు పెద్దతో నీడగు నీ
కావి వలువ దాల్పున కీ
వేవేడిన వెల్ల నిజము పీడక తేఁడా (ప. 2-204)

అని కర్తవ్య బోధ చేసింది చంద్రమతి.

బ్రాహ్మణుడికి అమ్మబడి మూటమోస్తూ పోతున్న చంద్రమతిని చూసి పురాంగనలు పరస్పరం చెప్పుకొని దుఃఖించారు. 'కాటుక కంటినీరు చనుకట్టు పయింబడ...' అన్న పోతన పద్యాన్ని పోలివుంది ఆమె వెళ్ళటం.

ఉ. కన్నుల గారు నీరు చనుకట్టును నాన్పఁగ జెక్కుదోయిపై
మున్న తొరంగ చెమ్మటలు బొట్టులు ముత్తెములట్లు మూపుపై
నున్న చెఱంగు పైనిబడి యొప్పఁగ నెన్నడు మల్లలాడగా
బన్నములెల్ల నేర్చు మలపట్టిని గొల్చుచుఁ బోవుచున్నెడన్ (ప. 4-193)

చం. చక్కదనంబు గోముగఁల చానఁగ దీనిని బుట్టఁ జేసి తా
నాక్కెడ బానిపై తలకు నోపని బర్వును మోయుచుండగా
నక్కట దీని నేర్పరచె నయ్యమొ బ్రహ్మకు బుద్ధి లేదొకో
యక్కటి కంబు సున్నయొకొ యన్నువ నోములపంట లిట్టివో (ప. 4-195)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొత్తం మీద ఈ కావ్యం ద్రాక్షా పాకంతో ప్రౌఢమై ప్రాచీనప్రబంధాల సరిజోడుగా వుంది.

సత్యవిజయము[33] (1896)

అయ్యనకోట పార్థసారథిశెట్టి రాసిన ఈ కావ్యం 'హరిశ్చంద్రోపాఖ్యానం' చివరకు సత్యం జయిస్తుందికాబట్టి 'సత్యవిజయం' అని పేరుపెట్టాడు.

అవతారికలో కవి విశిష్టాద్వైత సిద్ధాంతప్రవర్తకులైన రామానుజాచార్యులను, పన్నిద్ద రాళ్వారులను కొల్చి, అద్దంకి తాతయార్యులను తల్చి, నెల్లూరు 'తబసి' షిన్కి సాహెబును సమ్మానించి, తెలుగు కవితా లక్షణాలు చెప్పిన నందిరాజు వీరరాజుకుమొక్కి, కవిత్రయంతోపాటు సోమన, తెలగన, మొల్ల, తిమ్మనలను పొగడి, సమకాలికులైన కందుకూరి, పార్వతీశ్వరశాస్త్రి, వేంకటరత్నశర్మలను పేర్కొని, 'కైతదిద్ది వఱలించిన యానారణవరమిలు పేరిటి' కూరత్తాళ్వారులను తల్చి (పద్యాలు 9-15) తన కావ్యరచనను గూర్చి ఇలా చెప్పుకున్నాడు.

చం. ఇదివఱకెందరో కయిత లేర్పడఁబూని త్రిశంకు పట్టెయొ
ప్పిదమగు సుద్దిఁబల్కగల వేలుపు బాసపెనంగఁ దెల్గునన్
గుదురుగఁ జెప్పి రేనిపుడు కూర్చెద నచ్చ తెలుంగులోనని
బ్బది గల యా వజీరు కతఁ బన్నిన నెన్నినఁ బున్నెమేకదా (ప. 1-17)

తనది 'వెన్నుని యందంపుటుజ్జ దోయిఁ బుట్టి వినువాఁక చెలియతోఁ బుట్టులగుచు వఱలు నాలవ వారిలో వన్నెవాసి 'గలిగి యొప్పారు కుమ్మర కొలము' (1-20) అని చెప్పుకున్నాడు తన కులపు రచయిత్రి, తన నెల్లూరి సీమ కవయిత్రీ అయిన మొల్లను పేర్కొన్నాడు కావ్యం తను పెనుగొండలో ఉద్యోగంచేసేటప్పుడు రాశాననీ చెప్పాడు.

అయోధ్యానగరంలోని అలరుబోండ్ల వర్ణనలో ప్రబంధరీతి కొట్టవచ్చినట్లు కన్పిస్తుంది.

సీ. కొమ్మలో, పూవిల్తు నమ్మలో, చెలువంపు
గుమ్మలో, యపరంజి బొమ్మలొక్కొ
యింతులో, చెలువ పూబంతులో, నాడెంపు
దొంతులో, వేల్పుపడంతు లొక్కొ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కన్నెలో, వలరాచతిన్నెలో, క్రొమ్మించు
వన్నెలో, నెత్తావి గిన్నెలొక్కొ
ప్రోడలో, వలపించు వాడలో, వెలలేని
మాడలో, పసిఁడి క్రొన్నీడ లొక్కొ

గీ. వెలదులో, లేక తమినింపు చెలువు
లో, లేక యందంపు గలువలొక్కొ
పొలతులో, లేక మిసిమించు వలఁతులొక్కొ
యనఁజెలంగుదురయ్యెడ నలరుబోండ్లు. (ప. 1-54)

వశిష్ఠ విశ్వామిత్రుల ప్రతిజ్ఞలిలా వున్నాయి—

ఉ. ఒట్టు సుమీ వసిష్ఠుదకోటరి లేదు త్రిశంకుపట్టి దాఁ
గట్టిగఁ బట్టినట్టి నుడికారము డింపఁ గడింది చెట్టలన్
బెట్టి దిటంబు పట్టుడిపి, బెట్టెడలంబెను అట్టు దొట్టఁగా
బిట్టలయించి కట్టలుకపెట్టునఁ గల్లరి తేపె చేసెదన్. (ప. 1-106)

చం. తలవు సెలంగెనేనిఁ జని తద్దయు వానికి దీని మున్నుమున్
దెలిపి తిరంబు సైరణయుఁ దిట్ట తనం బెనయంగ జెప్పియే
వలనుననైన బొంకకని వైపొగినేరిపి వేఁడు కొమ్ముగీ
యలపును వానిపెన్నెలవు నాపయినేఁ గనుగొందునాపుడున్. (ప. 1-107)

చం. విడిముడి బాసినన్, నెలపువీడిన జుట్టలఁ గోలు పోయినన్
బడఁతి దొలంగినన్ బరువు బన్నము జెందిన మూలగొల్చినన్
గొడుకటునీల్గినన్, దుదకుఁ గొంతముచేఁదలవ్రేయనున్న నె
ప్పుడును త్రిశంకు పట్టి విను! బొంకడు వెండియు నెట్టివంతలన్ (ప. 1-112)

అంటూ వసిష్ఠుడు హరిశ్చంద్రుడికి రాబోయే కడగండ్లన్నీ వరుసగా చెప్పాడు. అయినా 'బొంకడు' అని నిబ్బరంగా చెప్పాడు.

కాలకౌశికుడు, అతని పడతి సంసార సరాగాలిలా వున్నాయి.

కం. ఔ సరె! నాయాసతితే
కీసరి నొక మెఱుఁగులాడి నింటికి గొనిరా
మీసరమా! యిదిగో! నీ
ఖోసర మడగింతు ననుచు మూతులు పొడిచెన్ (ప. 4-184)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చం. హొడిచి పిసాళి యచ్చెలియ ప్రోవగదేయని చేతులొగ్గి వేఁ
డెడు తన పెన్మిటిన్ మొనసి ఛీకొని 'పెత్తనమేటికింతః యె
క్కడ నయినన్ చౌకాలి మటిగాతికి గింజలుదేకతెత్తె యి
ప్పడుచుః' నటంచు మీఁటి సిగపట్లకు నెత్తిన జంకిపాఱుడున్. (ప. 4-185)

కాటికాపరిగా హరిశ్చంద్రుడిలా ప్రవర్తించాడు—

చం. తెగుబడి కీరువెత్తుకొని త్రిప్పుటొ, చచ్చినయూరి యెడ్ల మా
దిగలను గూడి మోసికొని తెచ్చుటొ, వీటను గస్తుపోవుటో
నగరున వెట్టిసేయుటలొ, నమ్మినబంటయి వీరబాహురేఁ
బగలన కొలగించి నెఱపన్ దగు కర్జము లెల్లఁజేయుచున్ (ప. 5-9)

కొడుకు చనిపోయినప్పుడు హరిశ్చంద్రుడు

గీ. కొడుకుపై వ్రాలి, పదఁబడి గ్రుచ్చియెత్తి
కొంచునక్కునఁ జెక్కునఁ గూర్మిఁ జేర్చి
మోము మోమున గదియించి ముమ్మరించు
నడలునదొరంగు కన్నీరు జడిగొనంగ. (ప. 5-156)

దుఃఖించాడు.

ఇలాంటి కావ్యాలే అచ్చ తెలుగంటే వున్న చిన్న చూపును తొలగించేవి.

శుద్ధాంధ్ర నిర్వచన సత్యావివాహము (1900)

కావ్యకర్త అష్టావధాని జంగా హనుమయ్య చౌదరి దీనికి పీఠిక రాసిన శేషాద్రి రమణ కవులు "కావ్యమున కథాంశమున కంటె వర్ణనాంశమునకే ప్రాముఖ్యత గలదు. 'ఇండియా', 'సబ్బున', 'మైచికిలీ యొనర్చుట' మొదలగు పదములు సూతునినోట మునులకు చెప్పించుట అంత బాగుగా లేదు" అని అభిప్రాయపడ్డారు. కాని కవి తన 'మనవి'లో "మొదట పరాయిమాటలైనను నానాటికి మన తెలుగు వారికందరికి బాగుగా తెలియుటచే నీ పలుకు లిపుడిట్లే వాడుట కెంతయో తగియుండును. వీనిని మరియొక రీతినిగాని, సంస్కృతము నకుగాని మార్చిన యెడల వంకర దారిని నడచినట్లుండును. కావునఁ దెలుగు వారి కందరికిఁ దెలిసిన పలుకులన్నియుఁ దెలుగనియే యెంచి మున్నిటి పెద్దలు వారినాటి కెరిగిన నుడువులను కబ్బమునందు వాడియున్నారు. ఈ బాట నెరిగి యుండియు నిప్పటివారు నాడు సూతుడు జడదారులకిట్టి కొత్త మాటలతోఁ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెప్పుట కలుగునాయని యడుగుచున్నారు. తెలుగు బాస పుట్టక ముందెన్నడో చలిగట్టు వద్దనున్న హిందీ బెంగాలీ తబిసులకు నూతుడీ తెలుగు పద్యములలో చెప్పుట మాత్రము పొసగునా?" అని జవాబిచ్చారు.

'తెలుగు వారికందరికిఁ దెలిసిన పలుకులన్నియుఁ దెలుగనియే' ఎంచటం చాల ప్రగతిశీల భావన. కాని ఈ భావాన్ని అచ్చతెలుగు కావ్యాల విషయంలో ప్రస్తావించటం అసందర్భం. తెలుగువారి వ్యవహారంలో వున్న పదాలన్నీ వాడితే అది అచ్చతెలుగు కాదు. అలా అయితే సంస్కృత పదాలు, తెలుగు వ్యవహారంలో వున్న ఉర్దూ, అరబ్బీ, ఫారసీ పదాలుకూడా తెలుగే. అవన్నీ ఉపయోగిస్తే అది అచ్చతెలుగు కావ్యంకాదు. పైగా ఈ ప్రక్రియ వాస్తవికతా వాదం ప్రదర్శించటానికి రాసింది కాదు. కావ్యంలోని పాత్రలన్నీ అచ్చతెలుగు అర్థం చేసుకుంటాయన్న ప్రాథమిక సూత్రంమీదే కావ్యరచన సాగుతుంది. అందువల్ల శేషాద్రి రమణ కవుల విమర్శ సబబే.

కావ్య పీఠికలో సమకాలికులయిన తిరుపతి వేంకటకవులు. వీరేశలింగం పంతులు, వావిలికొలను, జనమంచి, బహుజనపల్లి, త్రిపురనేనితో పాటు తన గురువైన వడలి వైకుంఠశాస్త్రిని కూడ పేర్కొన్నాడు. ఎంత చొరవ చూపినా అష్టావధాని హనుమయ్య చౌదరి వినయమెరుగనివాడు కాదు. పీఠికలో—

తే. తెలగనయు దిమ్మనయు నచ్చ తెలుఁగు గూర్చి
గొప్పతన మొందిరని నేను గూర్చుటరయ
కడలి దూకిన యనుమని గాంచి యొక్క
కోతియును దూకి పడినట్టి రీతి గాదె

అని చెప్పుకొన్నాడు. ముక్తికోరి కృష్ణుడికి కావ్యం అంకితమిస్తూ—

కం. తెనుఁగున జేసిన కబ్బము
లినుప నగలటంచు సందురీసున నిదియా
యినుమైన మేల్మియైనను
బెనుబత్తి నొసంగి నాఁడబెట్టుము తండ్రీ!

అన్నాడు. అంటే ఆ కాలానికే అచ్చతెలుగు కావ్యాలపై చిన్నచూపుందన్న మాట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇది నాలుగాశ్వాసముల కావ్యం. సత్యభామ శ్రీకృష్ణుని దగ్గరకు దూత నంపుతూ—

కం. వెన్నున కిట్లను చెలియో
యన్నా యొక మించుబోడి యందంబులకున్
దిన్నియ గా కన్నియ బలు
మన్నియ వన్నియల తావి మల్లియ తెలియన్

కం. కొమరిత సత్రాజిత్తున
కమరున్ మరువంపు మొలక యంపము గులుకన్
దమినేలా చిలుక మరుసకు
దములపు లేదీవ నీకు దగు గూర్పంగన్.

అంటుంది. సత్యభామను 'దములపు లేదీవ'తో పోల్చటం చాల చక్కగా వుంది.

శ్రీకృష్ణుని వైవాహిక స్నాన సందర్భంలో వర్ణన ఇలా సాగింది.

చం. చల్లని పిల్ల తెమ్మెరకు జారు పయంటను జక్క నొత్తుచున్
మెల్లన నల్గుబిండి గొనిమేన నలంది కడున్ దువారమై
చెల్లుచు క్రొంజివుళ్ళ నెన జెప్పగ రానటువంటి చేతులన్
చెల్లగు కూర్మిమై నలుగు బెట్టె నొకర్తుక యత్తరిన్ దగన్

సత్యను అత్తవారింటి కంపుతూ సత్రాజిత్తు ఆమెకిలా ఉపదేశించాడు.

సీ. మామల నత్తల మరదుల బావల
నాదు బిడ్డల గూర్మి నరయు మమ్మ
చేరి నీ దరినుండు చెలిమి నెలంతల
తోడ బుట్టువులట్లు జూడుమమ్మ
మగని యానతి వీడి మరియాద బోనాడి
పొరుగిండ్ల కెన్నడు బోవకమ్మ
పెద్ద లేరైనను బెరిమనింటికి వచ్చి
రేని పెన్పత్తి బూజించుమమ్మ

గీ. చెనటి పొలతులతో చెల్మి సేయకమ్మ
ఆట లందేని కల్లల నాడకమ్మ
పుట్టి నింటికి మరియును మెట్టి నింటి
కెంతయు యసంబు గూర్పగా నెంచుమమ్మ (పు. 133)

అలా హనుమయ్య కవిత సరళంగా సాగుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తరి దొలుపు దళసరి (1900)

ఈ గ్రంథాన్ని పోతాప్రగడ కృష్ణమూర్తి 'మొదటిపాలు' గా, 1930 లో సంతరించాడు. 'విన్నపము' లో వెన్నెలకంటి సూరకవి 'విష్ణుపురాణము' ను కొన్ని పట్లు పెంచి అచ్చ తెలుగులో రాసినట్లు తెల్పాడు కవి.

ఉ. వెన్నెలకంటి సూరకవి విష్ణు పురాణము వాసికెక్కఁగా
మున్నొనరించె నాంధ్రమున టోలల జానుతెనుంగు పద్దెముల్
పన్నుగ నద్దియే తొడరి పట్లొక కొన్నిటి బెంచి పల్కితిన్
బ్రన్నన నాకదంకకురు బాసటగాఁ జదువర్లు నిల్తురా.

ఈ గ్రంథాన్ని 'సోదించిన' బొబ్బిలి పాఠశాలాంధ్ర పండితులు ములగాడ సూర్యనారాయణశాస్త్రి 'ఉపోద్ఘాతము'లో "పద్యమునకుం బద్యమే యనువదింప బడియున్నదని చెప్పవచ్చును" అనీ, "మఱియు నీకృతికర్త ప్రకృతిలో ప్రజల యొక్కయు, ప్రభువులయొక్కయు ధర్మములను గుర్తించి మూలములో లేని 'పుడమిపాడి' యని వ్రాసిన నీతి యంతయు మిగుల హృదయంగమమై స్వభావోక్తిని, స్వానుభవమును వెల్లడించుచున్నది." (P. ii) అని అభిప్రాయాన్ని తెల్పాడు. కవి 'విషయసూచిక'ను "కదపట్ల తెలివిడిపట్టీ" అని పేర్కొన్నాడు. చదలవాడ వేంకటరాముడికి ఈ గ్రంథం అంకితమిచ్చాడుకవి. 'వాసుదేవ' శబ్ద నిర్వచనాన్ని ఈ క్రింది పద్యాల్లో తేట తెలుగులో తెలివిడి పర్చాడు.

ఉ. అంతయు దానయై తన మయంబుగ బొల్చెడు నీజగంబులం
దంతట నిండు తావరము లామెయి తాల్పులులేక మూలము
ట్టంతయుఁ బాడువారు నపుడట్టి ముకుందుడు నొంటి కాడనన్
సొంతము లేక కాలపురుషుండను పేరఁ జెలంగు నిమ్మెయిన్.
(ప. 103 పు. 23)

ఉ. అచ్చముకాఁగ నిల్వరమునై మొదలుందుది మేరలేనిదై
యెచ్చెములేక యెల్లపనులొప్పగఁ దానయనన్ గొలందులున్
నిచ్చలువెట్ట రానిదయి నిల్వయునుండక యెల్లదానయై
యచ్చగ నంతయుం దనమయంబుగ సావిపరంగు మీరుచున్. (ప. 104)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. వేడుక కాడనన్ వెలయు వెన్నుని బారిసమైన రూపు నాఁ
గూడును సావియన్నఁడన కొల్చిన రేపవలన్ సబాముతోఁ
జూడగఁ గాలపూరుషుడొ సర్వమయాత్మక వాసుదేవుడో
రూఢిగ ముందు వెన్కయు నెఱుంగము మిన్కుల విత్తుచెట్టుమై.
(ప. 105)

పై పద్యంలో మూడవ పాదంలోని తత్సమ పదాల కూర్పు అచ్చతెలుగుకు అతికేట్టు లేదు.

'పుడమిపాడి తెలివిడి' అనే భాగంలో (పు. 72) చెప్పిన నీతులు అన్ని కాలాల్లోను సమాదరింపదగేవి. విదుర నీతుల్లాగకాక సుమతి శతకాని పద్యాల్లా హృద్యాలు.

కం. ఒనరన్ మానిసి కొడలె
త్తిన లాతులు కాంచఁ గ్రిందు దీయుదురుగ పెం
పునన నమఱి తెలివి కలిమి
గనఁడె నాటిపనుల రసి కను మానిసియున్. (ప. 440)

గీ. విడివడవు పనులను వేరొకనిఁగదిసి
చేయనగు పనులను జేకొని పెద
వారితోడ నొలసి పాటించు పనులను
నొకరి పొత్తువలసి యుండుపనుల. (ప. 443)

లోకంలో కొన్ని పనులు కొందరివల్ల నెరవేరుతాయి. కొన్ని పనులు కొందరి సహాయంతో జరుపుకోవాల్సి వుంటుంది. ఈ విషయాన్ని తెలుసుకుని నడచుకోవటమే 'తెలివిడి' అంటాడు కవి. లోకంలో పలురకాలైన నడత కలిగిన వ్యక్తులుంటారు. ఇది తెలుసుకుని ప్రవర్తించటమూ 'తెలివిడే'.

కం. చక్కని నడతలు టక్కరి
తెక్కలి నడతలు దిగులుమదిఁ గొలుపునడతల్
చిక్కులఁ బెట్టునడతలెద
నొక్కడు వెలినొకడు తలపొదవిన నడతల్ (ప. 444)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అబద్ధాలు చెప్పి చెప్పి బతకటం పాము విషంకంటే ఎక్కువ బాధకలిగిస్తుందట.

గీ. పాముకాటున విసమెక్కి పడకయుండ
వచ్చుగారడంబు వలన వ్రయ్యలు తల
మెత్తబడియు జాపుండగ ముప్పుదప్పి
బ్రతుకవచ్చుగాని మొఱఁగబడి మనుబెట్లు.

రాజులకిచ్చిన ఉపదేశాలిలా వున్నాయి.

కం. తన బొక్కసముల్ పౌజులు
తన ప్రజలే కూర్చికూర్చి తనరగమడియు౦
తన బొక్కసమే పౌజే
తన ప్రజలరు మనుపలగును దలపగ దొరకున్ (ప.485)

కం. తన పౌజుల బలుపుగలిగి
మనుదురుకా తన ప్రజలిక మరియాప్రజలే
తన పౌజులు తన బొక్కస
మునింపుదురగుట నగు దన ప్రోదికుదువగన్ (ప.486)

రాజులకు బొక్కసాన్ని, సైన్యాన్ని కూర్చేది ప్రజలే. అందువల్ల అవి రెండూ ప్రజలను కాపాడటానికే ఉపయోగపడాలి. అలాకానప్పుడు పాలిత పాలకుల మధ్య పొరపొచ్చాలొస్తాయి.

ఈ 'తరిదాపుపు దళసరి' కావ్యాన్ని సహృదయులు తప్పక ఆదరిస్తారనే విశ్వాసాన్ని ప్రకటించాడు కవి.

ఉ. వెన్నుని చెప్పు నాకయిత వేయియు నంకములున్న నేర్పరుల్
పన్నుగ నుల్లమున్ మదియు ప్రటిల నొప్పులుకాలదంతురో
వెన్నెల తేఁడులో నెరసువీదనియున్కని నుండియున్ జగా
వెన్నెల వెల్లితో బుడమివేడ్కల దెప్పల దేర్చివెల్గదే (పు.3 ప.13)

"ఏకోహి దోషోగుణ సన్నిపాతే నిమజ్జతీందోః కిరణేష్వివాంకః" అనే కాళిదాసు సూక్తిని గుర్తుకుతెస్తుంది పైపద్యం.

ఈ విష్ణు పురాణాన్ని రచించటానికి తనకున్న భక్తే కారణమని చెప్పుకున్నాడు కవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మత్తకోకిలం.

తమ్మికంటి కతల్ పినందుచిదాక కుండెడు నందులో
నమ్మినామది బత్తిపెంపును నాదులావు దలంపుబ
ల్కిమ్ముగా దొదరంగ గొన్నిటి నెంచుచే కుడి నీటి సం
ద్రమ్ముదూసిలి సేరిత్రావుడు దప్పి తీరు కొలందికే. (ప. 15)

ధారాశుద్ధి కల కావ్యమే ఇది.

ఆనందోదయము (1902)

కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి రచన ఇది. ఆశ్వాసాంత గద్యంలో 'అధునాతనోభయ కవిమిత్ర' అనే విశేషణాన్ని రాసుకున్నాడీయన. కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి దేశ్‌ముఖ్ అయిన పోలేపల్లి వేంకట రాజేశ్వర రావుకు అంకితమిచ్చాడు కవి తన కావ్యాన్ని. మొదటగా ఆయన పత్రిక 'కలావతి'లో కావ్యం రెండాశ్వాసాలు ప్రకటింపబడ్డాయి. వేదాంతపరంగా వున్న 'జడ భరతోపాఖ్యానం' ఈ కావ్యంలోని ఇతివృత్తం. పీఠికలో—

కం. అవధానము లను విద్దెలఁ
దవిలితిఁ గడు కబ్బములను దగసలిపితినేఁ
గవి రాజను బిరుదందితి
నవునన శ్రీపాద కృష్ణదనియెడ వాడన్ (పీ. 13)

అని చెప్పి కావ్యం తాను రాయబూనిన పద్ధతిని గూర్చి

కం. మాటల నాడిన వడువునఁ
దేట తెలుంగునను కయిత తేలిక దారిం
బాటించి కబ్బ మల్లెద
దాటాదూటములు వచ్చుతఱి నవ్వకుడీ (పీ. 14)

అని - నిత్య వ్యవహారంలోని తేటతెనుగులోనే కావ్యమంతా రాయబూనినట్లు - ప్రతిజ్ఞ చేశాడు. కావ్యాన్ని పరిశీలిస్తే ఆయన తన మాట చెల్లించుకున్నాడనే అనిపిస్తుంది.

కావ్యం పేరు "జగంబులం బొగడంబడు భరతుండను నొడయని కత ప్రజలకెల్ల సంతసంబు పుట్టించు కతన 'ఆనందోదయం'బను పేర సచ్చతెలుగు కబ్బంబుగ నొనరింపవలంచి" (ప. 16) అని నిర్ణయించుకున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావ్యంలో మూడాశ్వాసాలున్నాయి. నైమిశారణ్యంలో శౌనకుడు సూతుడికి చెప్పిన కథను శుకుడు పరీక్షిత్తుకు చెప్తాడు. స్వాయంభువు, భరతుడి పట్టాభిషేకం, ఋషభుడు మోక్షం పొందటం వరకు ప్రథమాశ్వాసం. జింకను పెంచటంవల్ల ఆ మమకారాన్ని విడవలేక, తానే జింకగా పుట్టి, పూర్వసంస్కారం వల్ల వేటకాడిచేతిలో మరణించి, అంగీరసుడనే బ్రాహ్మణునికి భరతుడనే పేరుతో పుట్టి, విష్ణు భక్తిలో మునిగిపోయి జడుడిగ వుండటం వరకు ద్వితీయాశ్వాసం. తండ్రి పోయిం తర్వాత, సవతి సోదరులు చెప్పే పనులు చేస్తూ, ఎన్ని కష్టాలొచ్చినా సహిస్తూ, ఒక రాజకుమారుడికి జగన్మిథ్యాత్వాన్ని బోధించి ముక్తిని పొందటంతో కావ్యం పరిసమాప్త మవుతుంది.

వేదాంతాన్ని బోధించే గ్రంథమైనా సరళమైన భాషలో రసవంతంగా రచింపబడిన గ్రంథమిది. ఉదాహరణకు ప్రియవ్రతుడి పుత్రుడు అగ్నీధ్రుడు సంతతి లేక పోవటం వల్ల చింతించిన విధం జాలిగొలిపేదిగా వుంది.

చం. కడువఁగఁగట్ట గల్గినను గొల్లఁగ సొమ్ములు దాల్చి పొల్చినన్
మడతులపిండు గొల్చి కడుమన్ననజేయుచు నంటియుండి నం
గఁడగొని విద్దెలం జదివి క్రాలెడు వారయినం దలంపఁగాఁ
గొడుకులు లేని మానిసులు కుందుదురింతయుఁ గాదెనెమ్మదిన్ (ప.1-14)

బ్రహ్మను గూర్చి పుత్రసంతానానికై తపస్సు చేసేటప్పుడు వసంత ఋతువు ప్రవేశించింది. అప్పుడు-

చం. గమగమలాడు తావిఁ గడుఁగ్రమ్మెడు పున్గుజవాది పచ్చక
ప్రమునను పచ్చనాకు పొడి పచ్చిక చూరము మల్లె యత్తర
ప్డు మరు పసిండి గిండెనిడి యంపిగజేసిన మంచి చల్వగం
దము మెయినింద నొందొరులు దాలిచి పొల్చెదు రాల్మగళ్ళగిన్
(ప. 1-24)

తపోభంగం చేయటానికి బ్రహ్మ పంపిస్తే వచ్చిన పూర్వచిత్తి అనే అచ్చర మచ్చకంటి నెచ్చెలులతో కూడ వన విహారం సల్పింది. అందులో ఒకతె-

చం. చిలుకల ముక్కు నొక్కులను జెల్వగుమారెడుపండ్ల సూచి నె
చ్చెలులను గన్మొఱంగి యొక చేడియ వేడుక తోడ నాడ కిం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పలరఁగ నేగి వానికెనయై తగియుందన చన్నుదోయి నా
క్కులుగనరామికిన్వగచె గొంచెముగాని విరాళిఁ దూలుచున్ (ప. 1-31)

తాను పెంచిన జింక తనను వదలిపోగా భరతుడు దుఃఖించిన విధం కరుణ రసతరంగితంగా వుంది.

వృ. అకటా ! నాచిటిపాప నన్విడచి నీవడ్డింత లేకేగితే !
మొకమోటంబును బాసితే ! యడవినే మోసంబునుం జెందితే !
యొకలోయంబడి దారితప్పితె ! మెకంబున్నట్టి చోటంటితే !
సెకలోజొచ్చితె ! పచ్చికల్మెసంగుచుం జెర్లాడు చున్నిల్చితే ! (ప-1-32)

ఇంకా-

ఉ. కన్నులు ముక్కుమూసికొని కాల్గదలింపక నేమమంది నే
నున్నెడఁ జిన్నికొమ్ముకొన నొయ్యనగోకుచు మేనునాకుచుం
గన్నులు మోము మూర్కొనుచుఁ గాళ్ళపయిందలవెట్టి పండుచున్
నన్నెపుడంటియుండు నినునాతరమే పెడబాసి యుండగన్ (ప. 1-36)

పూర్వ పుణ్యసంస్కారంతో జన్మించి, హింసకు దూరంగా వుండదల్చి భరతుడిలా నడచుకున్నాడు.

సీ. పడిమెట్ట దడుగెట బడి చీమచచ్చునో
యను బీతునను బొలమందు నెపుడుఁ
గసవుమేయదు దాని కుసురు గల్గెడునది
తల[ద్రెంప నెంత యేద్చెడునొయనుచు
తెలచి నీరానదే చిఱుచేప నోటిలోఁ
బడినల్లు నోయనునెడఁద వగను
జేలదరికిఁ బోదు రాలి యెన్నుల గింజ
లల కాపరికిఁ జెడుగగు నటంచు
తే. తనదు కతమున నేరి కెత్తరిని గొదలు
గలుగ కుండగ నెండుటాకులును నెండు
గడ్డియును మేసి యిన్ని నీళ్ళడ్డి [త్రావి
[బదుకు నేవగించుచుఁ దన బామున కది (ప. 2-55)

అంగిరసుడికి కుమారుడిగా పుట్టినప్పుడు ఆ బాలుడున్న స్థితి ఇది-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శా. కన్నుల్విచ్చికనండు గిల్లులిడి నంగార్కార్మవండుగ్గు నుం
జన్నుం బాలిడఁ బోవనావనఁ డొగిన్గాల్సేతు లాడింపడే
సన్నల్ సూపిన నవ్వడెప్పుడును జాచందంబు నం బండులో
వెన్నుం జూచుచు నుండెగానఁగడు తెల్వింబుట్టునప్పట్టియున్ (ప. 2-89)

పల్లకీ మోసే భరతుణ్ణి వేదాంతిగ గుర్తించినరాజు 'తనరజెప్ప నేను దానయితి ననియెడు దారి నెనరు దోప దపసి రాయ!' (ప. 3-51) అని ప్రశ్నించగా భరతుడిలా ఉపదేశించాడు.

తే. పుడమి నీవులచే నింటఁ బొసగు పనుల
వలననెల నగ్గి ప్రొద్దులఁ గొలుపు చేత
బ్రాఁ బలుకులచే నెందుచే బమ్మమరయఁ
దగదు పెద్దల గొల్చినఁ దగినయట్లు. (ప. 3-59)

ఉ. ఇల్లను కాఁబుకానఁ దమరేదియొ కోరిమెలంగు చుండఁదా
రల్లన వచ్చి కోర్కులను నార్వురు దొంగలు పున్నెమన్న సొ
మ్మెల్లను దొంగిలించు కొని యేగిన యంతట దిక్కులేనిదై
యుల్లముపల్లటిల్ల గొదలొందెడు మానిసిపిండు మెండుగాన్. (ప. 3-58)

కం. పెనుబాము విసం బొడలె
క్కిన మందులడింప వచ్చు గెరలెడు చెలి చూ
పను విసముడుగక చెఱచున్
వినుమీ చెలిచూపు విసమొ విసమే విసమో (ప. 3-79)

చం. తెలియఁగ నెంతవారు నొగిఁద్రెళ్ళిర కాని యొకండు మిత్తిక
న్నుల మసిప్రామి పొల్చుట కనుంగొనియే వినియే యెఱుంగమీ
పొలిసెడు సంతయున్ వినియు బూమె లెఱింగియు నుట్టి గట్టియు
య్యెల లిటు లూఁగు చుందుమని యెంచుట వెర్రితనంబు కాదొకో
(ప. 3-83)

చం. దళముగఁ గంటికిం బొరలు దాకకమున్న నొడల్ వడంకుచున్
బడలక మున్నలో తెలివి మాసరిపోవక మున్న కాళ్ళు సే
తులు చెడిపోకమున్న తగు త్రోవఁ బోవలె నిండ్లుగాల బా
వుల నొగిఁ ద్రవ్వఁ బూనుటనుపోలునొకో తలపోసి చూడగన్ (ప. 3-86)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇలా ఈ కావ్యమంతా లోతైన అర్థాలతో, తేట తెలుగు మాటలతో రచించిన కవిరాజు, ఈ కథను భాగవతమునుండి గ్రహించినట్లు (ప. 3-104) చెప్పుకొన్నాడు. అలాగే ఈ కావ్యం రాసిన సంవత్సరాన్నికూడ పేర్కొన్నాడు.

చం. లలినాకసారెఁ గాంచి మఱలన్ మొన నుండియుఁ గాంచు నిచ్చలో
గలుగఁగఁ జేయునట్లు దరి గాంచిన యంతనఁదేట తెల్లమై
తెలిసెడునట్లు కబ్బమును తేలిక దారినిఁ దేట తెల్గునన్
బలికెను కృష్ణమూర్తి కవి వాసిగ దుర్మతి కార్తికంబునన్ (ప. 3-105)

ఇదే కావ్యాన్ని పిఠాపురం మహారాజు శ్రీ రాజారావు వేంకట కుమార మహీపతి సూర్యారావు బహద్దరు వారికి అంకితంగా 'బ్రహ్మానందము' అనే పేరున 1941లో ప్రకటించాడు కవి. 'తొలిపలుకు'లో 'ఆనందోదయ' ప్రసక్తి గాని, 'కలావతి' లోని ప్రచురణ సంగతిగాని చెప్పలేదు. ఆపైన "ఈ కబ్బమును కొన్నినాడుల క్రిందటనే రచించి యుంచితిని. దీని నెవ్వరికేని యొక్క మహారాజునకుం గానుక పెట్టవలయునని సంకల్పము కలిగినది. సర్వవిధముల సమర్థులు పిఠాపురం మహారాజావారని నిశ్చయించుకొని వారి దర్శనమునకేగి నా కోరిక యెఱుంగ విన్నవించితిని. అమ్మహారాజు 'నేను కృతిం గ్రహించుటకు సమర్థుడను గాను' అని శెలవు దయచేయించినారు. ఆ ప్రభువే యచ్చతెలుంగు కబ్బముల యభిరుచి యెఱింగిన ప్రోఢ యనియు నెంచి యయ్యేలిక యనుమతిం గొనకయే యిట్లాదొరపేర నీ గ్రంథము ముద్రించి ప్రకటించితిని." అని రాశాడు.

సహృదయులు సమ్మతింపని పని ఇది. పాత ప్రచురణను గూర్చిన ప్రస్తావనే లేకుండా ఆశ్వాసాంత గద్య పద్యాలను, పీఠికను మార్చి, కృతిభర్తను మార్చేయటం సరైనపని కాదు, శ్రీపాద కృష్ణమూర్తిలాంటి సాహితీమూర్తి చేయాల్సిన పని కాదు.

అచ్చతెలుగు కుబ్జా కృష్ణ విలాసము (1907)

ఈ గ్రంథాన్ని నల్లంతిపుర్ చక్రవర్తుల తంయాలక్ష్మీనృసింహాచార్యులు 1907 నాటికే రచించి 1932లో ప్రకటించాడు. విద్వాన్ ముదిగొండ వీరేశలింగ శాస్త్రి దీనికి పీఠిక రాశాడు.

కుబ్జను శ్రీకృష్ణు డనుగ్రహించటం కావ్యంలో కథ. మధురానగరాధిపతి ఉగ్రసేనుడు. ఆయన పెద్దకొడుకు కంసుడు. అతని ఊడిగపు దాసి కమల. ఆమె భర్త కోమలుడు. వాళ్ళకు సంతానం లేదు. గర్గమహర్షిని సేవిస్తే ఆయన వాళ్ళకో కూతురు పుడ్తుందనీ, కృష్ణుణ్ణి వరిస్తుందని చెప్తాడు. కొన్నాళ్ళకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుబ్జ పుడుతుంది. కావ్యంలో కుబ్జ పూర్వ వృత్తాంతం కూడ వర్ణింపబడింది. పూర్వం శూర్పణఖ శ్రీరాముణ్ణి వరించింది. వైఫల్యంతో అవమానానికి గురి అయి రావణుడికి సీతమీద అనురాగాన్ని కలిగించి తాను పుష్కరతీర్థంలో పది వేల సంవత్సరాలు శివుణ్ణిగూర్చి తపస్సు చేసింది. ఆయన ప్రత్యక్షమై ద్వాప రాంతంలో శ్రీరాముడే కృష్ణుడిగా అవతరించి, నిన్ను చేపడ్తాడని వరమిచ్చి అంతర్హితుడవుతాడు. శ్రీకృష్ణుడు ద్వారకా నగరానికొచ్చినప్పుడు కంసుని ఇంటికి సుగంధ ద్రవ్యాలు కొనిపోతున్న కుబ్జ కృష్ణుణ్ణి చూసి ఆ ద్రవ్యాలను గైకొనమని ప్రార్థిస్తుంది. తనకు నమస్కరిస్తున్న కుబ్జను పొదువుకొని శ్రీకృష్ణు డెత్తేటప్పుడు ఆమె పుట్టుకతోవున్న మువ్వంకల శరీరపు వక్రత్వాన్ని పోగొట్టుకొని సుందరియై నిలబడుతుంది. కృష్ణుడిపై మోహంతో పద్మిని అనే దూతికను కృష్ణుడి దగ్గరకు పంపితే, అతడు వచ్చి ఆమె మనోరథాన్ని తీరుస్తాడు.

కుబ్జా వృత్తాంతం భాగవతంలోను, గర్గ భాగవతంలోను వుంది. అతి చిన్నదైన ఈ కథను తీసుకొని, సమయోచితంగా సన్నివేశాలను కల్పించి మూడాశ్వాసాల శృంగార ప్రబంధంగా రాశాడు కవి. మధురానగరపు కోట కొమ్ములు 'చుక్కల తెరువు'ను తాకుతున్నాయి. ఆ నగర వర్ణన ఇలా సాగింది.

సీ. బంగారు గోడల బొంగారు మేడలు
రంగులెసంగి హొరంగు జూప
రవళింపు గచ్చులు రతనంపు రచ్చలు
నిచ్చలో మచ్చిక హెచ్చుఁ గూర్ప
మిన్నుదన్నెడు వెన్నువన్నె తిన్నెల చెన్ను
లరుదుగా జూపరులలర సేయ
పొలుపగు కోటలు పొందైన తోటలు
మినుపీడులెల్ల తచ్చనము లాడ.

గీ. ముత్తియంబుల చేరుల హత్తుచూరు
లలరఁ గస్తురిఁ జల్లిన యంగడులును
కలువతామర కెందొఁగల్ గలుగు చెఱువు
లాటపట్టగు లకిమి కాపీటి యందు. (ప. 1-62)

శ్రీకృష్ణుడి బాల్యవర్ణనం పోతన భాగవతాన్ని తలపిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. మగనాలి నొకతెఁ జేరియు
మగనికినిన్ దెలుపు తీరు మగపోఁడుములున్
దగ వివరింపఁగ నాకుం
దగుదువటంచని చెలంగు దమితో లాగెన్. (ప. 1-175)

కం. ఏమని చెప్పుదు మమ్మరొ
మా మా యిండ్లకును మెట్టి మసజవ్వనులన్
వేమారు కన్నుసన్నల
దామగ పని సేయఁజొచ్చు దగవె యశోదా! (ప. 1-176)

శ్రీకృష్ణుడి స్పర్శతో సుందరిగా మారిన కుబ్జావర్ణన నాయికా వర్ణనకు తగివుంది.

చం. నెలసరిఁ దూఁగు మోములలి నించిన కన్గవ నిండు పండు వె
న్నెల సరిఁదూఁగు చిర్నగవు నీటగు నాచును బోలు పెన్నెరుల్
నెలసరిఁ దూఁగు మైవలపు నిగ్గె నిగారపు బంగరంపు వ
న్నెల సరిఁ దూఁగు మై మెఱుఁగు వెల్తుక మిన్నకుఁ జూడనబ్రమై.
(ప. 2-14)

శ్రీకృష్ణుడు పద్మిని అనే చెలికత్తెతో కుబ్జకు పంపిన సందేశమిది—

ఉ. మాపటి ప్రొద్దు గుంక వినుమా చెలికానినిఁ గూడి నేడు నే
నాపె బిడారు జేర మురు వారఁగ వచ్చెద నంచు దెల్పుమా
చూపరి పూలవిల్తునకు స్రుక్కక గట్టితనంబు బూని తా
దూపిలి యున్న వద్దనుము తొయ్యలి మేల్తనమ్ము గ్రద్దనన్.
(ప. 3-124)

పరమాత్ముడి భక్త పరాధీనతను గూర్చి కావ్యాంతంలో కవి ఇలాచెప్పాడు.

మ. సనకుండు న్మొదలైన యోగులెదలో సంతోసముం జెంది చూ
చినఁ గానంబడనట్టి వేల్పునకుఁ దాచే దమ్ములం గల్గు చ
క్కని గందంబుల నిచ్చి సందులకు వేగన్వచ్చి మన్నించె క్రొ
న్ననవిల్దారి గలంచి నెల్తుకను రాణంగొన్ని నాళ్ళుండి యున్
(ప. 3-190)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుబ్జా శ్రీకృష్ణులకు ఉపశ్లోకుడు అనే కొడుకు పుట్టటంతో కావ్యం పూర్తవుతుంది. వేల్పుగొండ లక్ష్మీనృసింహస్వామికి కావ్యం అంకితమైంది.

శుద్ధాంధ్ర నిర్గద్య నిరోష్ఠ్య కేకయ రాజనందన చరిత్రము[34]

దీన్నికూడ నల్లంతిఘల్ చక్రవర్తుల తంయాల లక్ష్మీనరసింహాచార్యులు రచించాడు. 'కుబ్జా కృష్ణ విలాసము' తరువాత వచ్చిన గ్రంథమిది. మూడాశ్వాసములు గల కాగితపు ప్రతి, అముద్రితం. ప్రథమాశ్వాసంలో 165, ద్వితీయాశ్వాసంలో 148, తృతీయాశ్వాసంలో 147 పద్యాలు వున్నాయి ఆశ్వాసాంత గద్యంలో "శుద్ధాంధ్ర నిర్గద్య నిరోష్ఠ్య కేకయరాజనందన చరిత్ర యను శృంగార కావ్యంబు" అని పేర్కొన్నాడు.

సంప్రదాయ నమస్కృతుల తరువాత—

కం. తేజుగల హొన్ను తాచిన
తాజుదలను యెదను లచ్చి తళతళ దనరన్
జేజేల కొండ గనిలోఁ
రాజులుగా నండ నుండు నరసింగనికిన్ (ప. 1-26)

తే. ఇచ్చి నానేర్చు తీరుగ నచ్చ తెనుఁగు
కైత నొక్కటి సేయఁగ కలదఁ దలఁచి
కొసరు కొంటిని నిన్నెద కోర్కెలలర
నెసఁగ నేజేయు కత తెలగెట్టు లనిన (ప. 1-27)

అని నృసింహస్వామి (వేల్పుకొండ) కి అంకితమిచ్చినట్లు చెప్పి, కవి ఇలా ఆరంభించాడు.

తే. క్రీడి కొడుకు కొడుకు రేకంటు రేదొర
రాకొలాన గలుఁగు రాజుల కత
లను చిలుకల సన్నల లిరుసి నుడులను
నాలకించి యనియె తేలికగను (ప. 1-28)

కం. ఓ రుసి కన్నా కాయిక
కేరుచు నసి గలుఁగు దృష్టకేతుడు రాజున్
హూరు డనెడు రా కూతురు
నేరోకుచ చెట్టగొని యొనరెటి గించనిజన్ (ప. 1-29)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుకుడీ కథను చెప్పాడు. ఈ దృష్టకేతు కథకు మూలం భాగవతం.[35] కావ్యంలో కథ ఇది. కేకయనాడును పాలించే కేకయరాజు కొడుకు దృష్టకేతుడు. అతడు యౌవనారంభంలో వసంతఋతు శోభను చూడటానికి తండ్రి ఆజ్ఞతో ఉద్యానవనానికి వెళ్తాడు. ఆడుకునేటప్పుడు, వాళ్ళకో చిలుక పట్టు బడుతుంది. అది తన భాషలో, నెలరోజుల్లో రాజకుమారుడికి వివాహమవుతుందని చెప్తుంది. చిలుక భాష తెలిసిన చెలికాడొకడు రాజకుమారుడికావిషయం చెప్తాడు. అందు కతడు 'నీకు పక్షి భాష ఎలాతెలుసు' అని అడుగుతాడు. 'ఉద్దాలకుడు అనే ఋషికి పరిచర్యచేసి నేర్చుకున్నానని చెప్పి' ఆ మిత్రుడు చిలుకను రాజకుమారుడికిస్తాడు. 'శూరసేననాడును పాలించే శూరసేనుడి కూతురు శ్రుతకీర్తిని నీకు పెళ్ళి చేయిస్తాను, నన్నువదలు' అని కోరుతుంది రాజకుమారుణ్ణి చిలుక. దృష్టకేతుడు దాన్ని వదిలేస్తాడు. చిలుక ఉద్యానవనంలో ఆటలాడుతున్న శ్రుతకీర్తికి పట్టుబడి, కేకయరాజనందనుడిపై మరులు గొల్పి వెళ్ళిపోతుంది. నాయికానాయకుల విరహ వర్ణనలు, చివరకు వివాహంతో కథ ముగుస్తుంది.

ఈ కథ 'శృంగార నైషధం'లో హంసదౌత్యాన్ని పోలివుంటుంది. చిలుకను రాజకుమారుడు పట్టుకొన్నప్పుడు చిలుక ఇలా అంటుంది—

సీ. నాల్గుదారులనుండి నారాక కెదిరి చూ
        చెడు నింతియెద యెంత తలకె నొక్కొ
యేతటిలోనైన నిల్గొలనీకుండు
        తల్లి గుండియ యెంత తలకెనొక్కొ
యెుదలచాయల తీరు నొగి చెరలాడెడు
        చెలులెంత యెదను గాసిల్లరొక్కొ
యిలుఁ జేరినదిగోలె యెల్ల సేదలుఁ దీర్చు
        ననుఁగు కుఱ్ఱండ్లెంత తనికిరొక్కొ

గీ. యందరిది కనుక్కొన్నంత యలఁతఁ గదురు
గాన నన్నేల నన్నెలు గలుగు లగ్గు
లయ్యయో తాత నీచేత నరయ జిక్క
తుదకు కట్టడఁజేసెనొకదలకుంద (ప. 2-14)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ పద్యం "తల్లి మదేక పుత్రక..." అనే శ్రీనాథుడి పద్యాన్ని గుర్తుకు తెస్తుంది.

శ్రుతకీర్తి వర్ణన ఇలాసాగింది.

చం. సొగసుల కోరిగేరు నునుసోగ కనుందుగ చూడ్కి యెట్లలే
చిగురుల సౌరుకాలుజత చెన్నగు గట్టుల తీరు చాచి కెం
దొగలను గేరు కన్నుగెడతో లలినొందిన కన్నె నెంచగన్
దగతిగ కంటి త్రాచరుసుతాత చికాకగు రాచదిట్టరీ (ప. 2-36)

తే. గడ్డ లాకును నీరును గాలిగుడిచి
కచ్చడాల్గట్టి తిరిగెడు గట్టి జోగు
లైన చక్కెరసింగిడి సూనుజోదు
కాకలకు స్రుక్కకుందురె కలికి గనిన. (ప. 2-38)

శ్రుతకీర్తి విరహంలో కావించిన ఉపాలంభనం ఇలా సాగింది.

తే. అకట సిరిగల్గు దొరకుట్టు ననుచునిక్క
కన్నియలనేచె దేలరా కాటి తేని
కన్నులకు నేను కుశలిగా నిన్ను నిత్తు
చూడునాత్రాణ ననకోలబోడ జాణ. (ప. 3-22)

తే. చిచ్చునకు గాలితోడయి సొచ్చులాగు
నంకకాడగు సిరిచూలి యనుఁగుటల్లు
డనుచు నరుదెంచె దేలరానక్కటకట
నిసిని చెరలాడు చెడుగుకు నెనరుకలదె. (ప. 3-29)

తే. తియ్యటి గురుల గుడిచియు తొయ్యలులు చి
కాకునొందగ కూతలు కాఁకు నొంద
గూసిగ్రుడ్లెట్టఁ జేసిన గొఱకుఁగాదె
కోగిలా యింక నీ యిల్లు గూలఁగదనె. (ప. 3-34)

తే. క్రాలు గంటుల గుండియల్ కలఁతనొంద
నాదులను సేయ నీకేల యలరు నీరు
గ్రోలినెచ్చెలి యయ్యుంట గొఱకు గాద
తేటి నీత్రుప్పు చిట్టెలనాటు కొలను (ప. 3-35)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రుతకీర్తి చెలికత్తెలు, ధృష్టకేతుణ్ణి ఆమె ప్రేమించినట్లు శూరసేనుడికి తెల్పితే—

కం. అతడు నాకల్లుండుగ
తాత దొరకొనఁగఁ జేయఁదలచిన నిగ్గల్
గాతుగ నొక్కటి కిల్లా
కీతరి నయ్యూరఁ జేర్చుటే సరియనుడున్. (ప. 3-78)

అంటూ కేకయనాటి నుండి బంధువులను పిలిపించి జ్యోతిష్కులు ఏర్పరచిన లగ్నానికి కూతురి పెళ్ళిచేస్తాడు.

కం. లచ్చియు కటి జేజేయని
హెచ్చిన గాలివిని కన్నెయీగిని యొజ్జల్
నిచ్చలు తొలికైతనుడుగగ
నిచ్చెను నీరులుచెనల్లు చెయిని శూరుండున్. (ప. 3-117)

ఈ పెళ్ళి విందులో ఈనాటి వరంగల్ వైష్ణవుల తెలుగు వంటకాలను వడ్డించారు కవి.

తే.గీ. గారెలిడ్డెనాలు కర్జకాయలు చక్క-
లాలు దోసెలట్లు లడ్డు లిడి కు
డుకలు తేనియలును సుకియలౌగులనటి
సెలను చక్కెరలనుఁ జేసి తలుచు. (ప. 3-126)

కం. ఊరుం గాయలు నేతులు
తైరులు ససికురుజు రేగు తగిన నరంటుల్
కూరలు గరుడసరుల లలి
గూరిన కూడుండురీన కుదిరించి రొగిన్ (ప.3-127)

ఇలా ఈయన కావ్యాల్లో ప్రాంతీయ పలుకుబడి తొణుకుతూ వుంటుంది.

అచ్చతెలుగు పార్వతీ పరిణయము (1910)

మూడాశ్వాసముల ఈ ప్రబంధాన్ని గురజాడ పూర్ణచంద్రకవి రచించాడు. కథను కాళిదాసు 'కుమారసంభవా' న్నుండి గ్రహించినా, కల్పనల్ని, వర్ణనల్నీ స్వయంగా కూర్చాడు. మొదటి రెండాశ్వాసాలలో ప్రధాన సన్నివేశాల్ని వర్ణించి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తృతీయాశ్వాసంలో మేజువాణి, పూలరథంమీద వధూవరుల ఊరేగింపుతో పునరుజ్జీవనానికై శివుడర్ధ శరీరాన్ని పార్వతి కివ్వటం వరకు వుంది.

పురస్త్రీల తత్తరపాటు, మేజువాణి మొదలయిన కవికాలంనాటి సాంఘిక విషయాలున్నాయి కావ్యంలో. హిమవంతు డేర్పరచిన మేజువాణి ఇలాసాగింది.

తే. వలమలల్లుని(గూతును వరుసనంద
అను బిరాననటకు(జేర్చిరంగు మెఱ(గు
గల తివాసీలబరచి, యందెలమితోడ(
గూరుచుండ(బెట్టెను పెండ్లివారి నప్పుడు. (పు.40. ప.2)

తే. ఆహజారము నందున నాటవెలది
తుటుములెల్ల, ఝుంతకిట తోమ్మనుచును
వాయిదంబుల నడకను(బట్టియాట
లాడిరి మొయిళ్ళ మెఱుపుల యట్లనపుడు (పు.40 ప.3)

కం. పన్నీరు గుమాయింప(గ
నున్నని దువ్వలువ(గట్టెను విరుల దుఱిమెక
అన్నెలం(త గమియు(జక్కవ
చన్నులపై(జుట్టె బూవు సరులంగొమరై (పు.40 ప.4)

కం. అచ్చిగురాకుం బో(డులు
మెచ్చునటు నెల్లవారు మించిన యెలమిన్
ముచ్చె(పు(గనులం(దిప్పుచు
నెచ్చుగ(బాలిండ్లు నెగుర నెగిరిరి మిపులన్ (పు.41 ప.5)

తే. పాట పాటకు నడుమను 'బాగుబాగు
హాహ' యనుచు సంతసము దెల్పిరచటివారు
నదియు నిజమంద మౌకర్జమందరకును
సొబగు(గూర్చును చెలులకు సొమ్ములట్లు (పు.41 ప.6)

తే. అచ్చరలలోన గాణలు హాయిగూర్చు
పాటలను వీణెపలుకుల పాటతోడ(
గలిపిపాడిరి సామిముంగలను సామి
మెచ్చునటుల(జేతురులేంక మిన్న లెపుడు (పు.41 ప.7)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ వర్ణన కవి కాలంలో తెలుగునాట పెళ్ళిళ్ళలో జరిగే విషయాలే కాని పార్వతీ పరిణయ సందర్భంలో హిమవంతుడు ఏర్పరచిన దేవవేశ్యా నాట్యసభను తలపింప చేసేట్లుగాలేదు. భోగస్త్రీలు పురుషుల్ని ఆకర్షించటానికి అత్తరు పన్నీరు లలము కొనటం, సన్నని దువ్వలువలు ధరించటం, తలలో ఎదపైనా పూల దండలు తాల్చటం, అందర్నీ ఆకర్షించేందుకు కళ్ళుతిప్పుతూ, చన్నులెగ రేస్తూ కులకటం మొదలైన వెకిలిచేష్టలు, వాట్నిచూసి 'ఆహా, ఓహో' అనే సభికులు— దృశ్యం అంతా ఆనాటి తెలుగునాట జరిగే పెళ్ళిళ్ళే.

ఈయన కావ్యంలో కొన్ని విచిత్ర ప్రయోగాలున్నాయి. 'మామ మామ మామకు' అన్న ప్రయోగం షష్ఠీతత్పురుష సమాసంలో మొదటి మామ సముద్రుడు, అతడి గంగా సంబంధంవల్ల రెండవ మామ విష్ణువు, అదే గంగా సంబంధంవల్ల శివుడు సముద్రుడికి సోదరుడవటంవల్ల మూడవ మామ శివుడు. ఇదే ప్రయోగం బహువ్రీహ్యర్థంలో లక్ష్మి సంబంధంగా మొదటి మామ సముద్రుడు, గంగా సంబంధంవల్ల అతడికి విష్ణువు మామ, ఆ విష్ణువే గంగా సంబంధంవల్ల మామగా గలవాడు శివుడు మూడవమామ. ఇలాంటి ప్రయోగాలు పాఠకుడికి చీకాకు కల్గించినా కొంతవరకు మెదడుకు మేతగా పనిచేస్తాయి. 'తపసా దుర్లభం నాస్తి' అనే నానుడిని 'జోగితనము వలన బొందరానిదిలను గలదా!' (ప. 1-25) అని తెలుగు చేశాడు కవి

కవి కావ్యాన్ని 'మినుసిగదొరకు అప్పనము'గా కావించాడు. మొత్తం మీద ఈ కావ్యం, పాఠకుల్ని ఇబ్బందిపెడ్తూ, కవి అనుభవాన్ని అచ్చ తెలుగులో చెప్తూ సాగుతుందేకాని, ప్రతిభాసంపన్నమైన భావనాపటిమ కావ్యంలో కనిపించదు.

నిరోష్ఠ్య నిర్వచన శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానము (1921)

కవి సింహ పోతూరి కాశీపత్యవధాని రచన ఇది. ముఖపత్రం మీదే ఆనాటి కవులందరిలాగానే, తేటగీతిలో తనపేరు, కావ్యం పేరు, నియమాలు ఇలా తెల్పాడు.

తే. శ్రీలలరు నెలదారి జేజేదలంచు
నట్టికయి సింగడన దనరారు జాణ
కాశిరాయడు జేసినకయిత నోటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుఁగు గలియక నుడిలేక తీరి అచ్చ
తెలుగరిచ్చందు కత యన తేజరిల్లె.

చిత్ర కవితావధానాలుచేస్తూ, దేశంలోని సంస్థానాధిపతులచే సన్మానాలు పొందుతూ, గద్వాలకువచ్చి, శ్రీమంతు సీతారామ భూపాలరావు బలవంతు బహద్దరు సన్మానం పొంది, ఆయన కోరగా ఈ కావ్యాన్ని కవి ఆయన ఆత్మ శాంతికై అంకితమిచ్చారు. గద్వాల ఆస్థాన విద్వాంసుడు పుల్లగుమ్మి వేంకటాచార్యులు, 'కవిసింహ' బిరుదంతోపాటు యోగ్యతాపత్రాన్నికూడ కవికిచ్చాడు.

కావ్యరచనా కాలాన్ని తెల్పటానికి కవి కొత్త పద్ధతిని ప్రవేశపెట్టాడు.

ఆ.వె. తెల్గు లేఁచి కస్తి గల్గ గాకయి జేయు
నేసు క్రీస్తు సనిన యేండ్ల నెన్న
నిందు తొంటి యంజ క్రింది నాల్గంకెల
యేడుదొడరి దీర్చినాడ దీని.

తొలి పంక్తిలోవున్న తెలుగు వత్తుల గుర్తులను వరుసగా తెలుగు అంకెలుగా గ్రహిస్తే, కావ్యరచనా కాలం 1921 (౧౯౨౧) అవుతుంది.

నామ వాచకాల ప్రసక్తి వచ్చినచోట నిరోష్ఠ్య నియమం కవికీ, పాఠకుడికీ చిక్కును కలుగజేసింది. పాఠకుడు అక్షరాలను లెక్కపెట్టుకొని బిరుదు నామాన్ని గ్రహించాల్సివుంది. నాయిక 'చంద్రమతి' పేరు చెప్పటానికే ఓష్ఠ్యం అడ్డొచ్చింది.

తే. ఆ హరిశ్చంద్రుడనెడు రాయండొగిద్రతి
సందు సతనాలు గొక్కటైచనిన యచ్చ
తెలుగు సందక్కరాని నొందించనైన
చంద్రతినిగై కొనియె దొరసాని గాఁగ. (ప. 1-28)

చతుర్విధ కవితా నిర్వాహకు డవటంవల్ల కావ్యంలో చిత్ర కవిత్వాన్ని కూడ ప్రవేశపెట్టాడు కవి. సర్వలఘుసీసం (ప. 1-8), ద్విపాది (ప. 1-67), ఏకాక్షరి (ప. 2-76), సర్వవడిసీసం (ప. 3-11), ముక్తపదగ్రస్తం (ప. 3-77) ఈ కావ్యంలో దర్శనమిస్తాయి.

మూడాశ్వాసాల కావ్యం ఇది. నియమాలున్నా కావ్యం సుబోధకంగానే వుంది. 'అయోద్ద' అనే దొడ్డ ఊరిలో పూవులనమ్మే చేడియల వర్ణన ఇలా సాగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చం. తొలకరి తీగెలో యుదిరితున్కలొ లచ్చియనుంగు తూనరై
చిలుకలొ జాలులోఁ గలుగుచెందొగలో రతనాల తిట్టలో,
నెలజిగులో యటంచు కడు నీటుగ జూచుతుటారికాంద్ర కో
ర్కులు నిగురొత్త నుందురల కొట్టికయందున నాట చేడియల్.
(ప. 1-16)

మాలెతలు హరిశ్చంద్రునకిలా కన్పించారు.

మ. నడలా చూడఁగ గొరు నెన్నుదురులన్నన్ లేనెలన్దూరు నా
జడలా త్రాచులతీరు కన్నులు తొగల్ జానొందగాఁగేరు నా
తొడలా లేతయనంటి సొరు ననగుత్తుల్ నాఁజనుల్ దీరునా
నుడులా తేనెలుగారు చుక్కలిన చెన్నున్ గుల్కులే గోరుతొ. (ప. 2-48)

కొడుకు పోయినప్పుడు చంద్రమతి దుఃఖం అతి దీనంగా, కరుణరస స్ఫోరకంగా వుంది.

తే. చేతులాడక తొడయందు సిసును జేర్చి
నాయనుఁగు కూన నారతనాల తిట్ట
నన్ను గన్నయ్య నాయన్న నాకడాని
నేనెటుల నిన్ను గాల్చెడి దానసయ్య (ప. 3-86)

కం. నీనుడులు దేనెలొలుకుట
జానుగులో చక్కరాల జతయొౌట నొడల్
గానఁగ నెయిగారుటఁ దిన
గానాగఁడుగోరి నిన్ను కాటందెనొకో (ప. 3-87)

అచ్చ తెలుగు మెచ్చుల పచ్చముచ్చిలి (1961)

నారు నాగనార్యుడి 'శుద్ధాంధ్ర నిర్వచన పారిజాతాపహరణము'నకు అచ్చతెలుగు పేరిది. మిశ్రాంధ్రంలో ముక్కు తిమ్మన రాసిన 'పారిజాతాపహరణ' ప్రబంధానికి అనుసరణమిది. ఎనిమిదో పద్యంలో 'మెచ్చుల పచ్చ ముచ్చిలిన్ దప్పక కొంటి దొంటి కత' అని చెప్పాడు కవి. అచ్చతెలుగు కావ్యాలగూర్చి 'పలువురు జదవని వ్రాతల వలన్మేలేమి యంచు బలుకుట వినియు తల్లి బాసను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బలుకుట దప్పేయంచు' (ప. 10) ఈ కావ్యాన్ని రాశారు కవి. అచ్చతెలుగులో తాను రచన కావించటానికి దేశాభిమానమే కారణమన్నాడు -

తే. ఆచ్చతెనుఁగునఁ గబ్బములల్లి తల్లి
బాస మునుపటి కంటె సెబాసనంగ
వాసిఁ గూర్చిన తొంటి కయిాసరులను
వేడుకొని వారి కరిదిఁ బాడుకొనెద (ప. 2)

తే. నా యెదఁద బొంగువారుచున్నది యయారె
తల్లి బాసగు తెనుఁగున కుల్ల మలర
నేమి కానుక యిత్తుఁ గెంపెదఁదఁ జీల్ప
బొదము నెత్తురు పారాణి పూఁతఁదప్ప (ప. 3)

సంస్కృతానికి రాజాదరణ లభించినప్పుడూ, ఇతర భాషలు ప్రభుత్వ భాషలుగా చెలామణీ అయినప్పుడూ తెలుగు భాష రాపిడి పొంది వాసికెక్కలేదు. ఇప్పుడు తెలుగధికార భాషగావుంది. అందువల్ల అచ్చతెలుగుకు ఆదరం కలుగుతుందన్న ఆశను వ్యక్తపరిచాడు నాగనార్యుడు.

ఉ. రాచలికంపు దోసములు రచ్చలకెక్కు మొదల్ విదుల్ప బి
ట్టేచిననాఁడు వేల్పునుడు లేల్బడి చెసెడి నా దొరుల్ నె తా
బాచిననాఁడు నాతెలుఁగు తాయిడి యయ్యెనికేనిఁ దల్లిగా
జూచిననాడుఁ గబ్బమెటుఁ జూచెదరంచడియాస వ్రాసితిన్ (ప. 13)

కతము, కర్జము, కైకోలు, కయ్యము అనే పేర్లతో నాలుగాశ్వాసాలుగా కావ్యాన్ని రచించాడు కవి. కథలో మార్పులు చేర్పులు చేయక, 'తొంటికత'నే గ్రహిస్తానని కవి చెప్పాడు కాబట్టి, కొన్ని పద్యాల్ని పరిశీలిస్తే కవి తిమ్మన నెలా అనుసరించాడో తెలుస్తుంది.

శ్రీకృష్ణుడికి పారిజాతాన్నిస్తూ నారదుడు మనసులో ఇలా అనుకుంటాడు.

కం. ఇరువురలో నియ్యెడ నె
వ్వరికిత్తును దొలుత దీనివలన జెలిమికిన్
నెరసులు దొరయునొ! యమ్మత
కరి సత్యగొనమ్ముఁ దెలియగాఁ గ్రొత్తలొకో. (ప. 1-27)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. నాముంగలఁ గల రుక్మిణి
కీ మెచ్చులఁబ్రమాని పువ్వు నేనొసగెదఁబై
నేమగుఁ జూచెదగాకని
లోమదిఁ దలఁపులును యేలలుంబలె సూపన్. (ప. 1-28)

ఇదే సందర్భంలో తిమ్మన కృష్ణుడే అనుకున్నట్లు రాశాడు.

మ. ఇది భోజాత్మజ కిచ్చినం గినుకతో నేమంచు నూహించునో
మది సాత్రాజితి, దానికేనిపుడు ప్రేమంబంపినన్ దీని నె
ల్లదముం జేసిన జాడ దోచునొకొయా లెమ్మంచు నేనున్కిఁ జె
ల్లదువోయేరికిఁ బంపగానను లీలన్ రుక్మిణీ కాంతకున్
(పారిజాతాపహరణము ప. 1-54)

కృష్ణుడు రుక్మిణికి పారిజాతాన్నిచ్చినప్పుడు, నారదుడు రుక్మిణితో పుష్ప ప్రభావాన్ని వివరించే ఘట్టం నాగనార్యుడిలారాశాడు.

ఉ. కోరిన దానినేదయిన గొబ్బున నర్థమునాఁక లేక చే
కూరుచు నెట్టి బిట్టుచెడుగున్ విడిఁ బోనడఁ గాచునన్నిఁజన్
మీరిన దీనిఁబోలు నెదిమేలిగొనమ్ముల సొమ్ముయింపు సొం
పారఁగఁ దాల్చి మేల్మిఁ గనుమాసరిపాటి వెలందు లందఱన్.
(ప. 1-31)

కం. ఈ పూవుం దాల్చిన నీ
కే పడఁతులు మ్రొక్కకుందురిక మగఁడన్నన్
జేపవలెదఁ బాయక నీ
చూపుల తీపులనె ద్రావుచున్ గవగూడున్. (ప. 1-32)

కం. చలి మిరిఁ గూర్చును వేసఁగి
బలువిడి వేసవిని జలువపై కొను నీమె
చ్చులఁబ్రమానిపువు జగాజిగి
కొలఁదియె మేల్మేలు దానిఁ గొండాడుటెటుల్. (ప. 1-33)

నాగనార్యుడు నారదుడిచేత పుష్ప ప్రభావాన్నే చెప్పించాడు కాని, తిమ్మనలాగ "ఇన్ని దినంబులున్ సవతు లందరిలో నం సత్యభామ కన్నన్నల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ద్రిమ్మరున్ హరివశంవదుడై యనవిందు..." అనీ, "చక్కని దాననంచు, నెల జవ్వనినంచు, జగంబులోన బేరెక్కిన దాననంచు... విర్రవీగుచు గణింపదు కాంతల సత్య..." (పారిజాతాపహరణము పద్యాలు 1-65, 66) అనీ సత్యభామకు కోపం కలిగించే మాటలు చెప్పించలేదు. బహుశః ఆ పద్యాలకున్న ప్రసిద్ధి అచ్చతెలుగు పద్యాలకు కుదరదని వదలి నట్టున్నాడు.

ఈ మార్పువల్ల తరవాతి ఘట్టాన్ని కూడ కొంత చెడగొట్టుకున్నాడు నాగనార్యుడు. చాటునుండి విన్న సత్యభామ చెలికత్తెలు ఆ విషయం తమ రాణికి చెప్పటాన్ని తిమ్మన ఇలా రాశాడు.

ఉ. ఆకుసుమంబు దాల్చిన మహామహిమంబునఁ దోడి కామినీ
లోకము మచ్చరంబు మదిలోన దొరంగి భజించు చుండ న
స్తోక నిజప్రభావములు సూపెడు గద్దియమీద నెక్కి ము
ల్లోకము దానయేలుగతిలోల విలోచన యేమి సెప్పుదున్
(పారిజాతాపహరణము ప. 1-79)

ఉ. ఎంతటు లేడు నారదమునీంద్రుడు శౌరి వినంగ రుక్మిణీ
కాంతవినంగ నేను వినగా బలికెంబతి గూర్చుదాన నా
యంతటి వారులేరని యహంకృతి నెప్పుడు విర్రవీగుచున్
వంతున వచ్చు సత్యగరువంబిక జెల్లదటంచు మానినీ. (పై. ప. 1-80)

ఇదే విషయాన్ని నాగనార్యుడిలా రాశాడు.

ఆ. దానినెవతె తాల్చుఁ దక్కిన చేడియ
లలుక యడిగి వరపుఁడులుగ మెలఁగి
కొల్తురంట తేజకూనయై తానిల
బొలుచునంట మగని విలుచునంట (ప. 1-46)

ఉ. ఏమని జెప్ప వేల్పురుసి యెంతకు లేడల తమ్మికంటి కిం
ప్రేముడికత్తె పీవని యెఱింగియు నీచెలినే వినంగ నే
మేమొ తుటారపుంబలుకు లంతలు నంతలు సేసి చెప్పినన్
నామది బొక్కనీ మది దునాతునకల్ వలె పీలిపోవదే (ప. 47)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సవతి 'రుక్మిణీ కాంత వినంగ' అని రాయటంతో తిమ్మన సవతి ద్వేషాన్ని సత్యభామలో ప్రజ్వలింప చేశాడు. చెలికత్తె మాటలకు తిమ్మన సత్యభామ ఇలా కోపంతో ఎగసిపడ్తుంది.

శా. ఏమేమీ! కలహాశనుండచటికై యేతెంచి యిట్లాడెనా
యామాటల్చెవి యొగ్గితా వినియెనా యాగోపికా వల్లభుం
డేమే మాడెను, రుక్మిణీ సతియు నీవింకేటికిన్ దాచెదే
నీ మోమోటము నూని, నీరజముఖీ! నిక్కం బెరింగింపవే
(పారిజాతాపహరణము ప. 1-83)

చ. అతుల మహాను భావమని యవ్విరిఁ దానొక పెద్దసేసి య
చ్యుతునకు నిచ్చకంబొదవ సూడిద యిచ్చిన నిచ్చెగాక తా
నతడు ప్రియంబు కల్గునెడ కర్పణసేసినఁ జేసెగాక యా
మతకరి వేలుపుందపసిమమ్ముఁ దలంపగ నేలయచ్చటన్
(పై. ప. 1-84)

అయితే నాగనార్యుడి సత్యభామ ఇలా స్పందిస్తుంది.-

ఉ. క్రొన్నన దెచ్చియిచ్చి సరికొత్తవి కట్టుకతల్ బడాయి వ
ల్కన్నిజమంచు నమ్మెమన కన్నడు, నమ్మెనుగాక ! దానినా
యన్నన కిచ్చుగాక, మరియాదను బూది నొనర్చి, నన్నుఁదా
రెన్నగ నేల యద్దితగునే. బవిసార్చినయట్లు గాదొకో (ప. 1-51)

మ. పని పాటల్ విడియూరునాడుఁ దిరుగన్ బాల్వడ్డ బైరాగి పో
రను తిండిన్ బ్రదుకంగలాడచటి కాహా ! వచ్చెనా ! వచ్చి యే
మని చెప్పెన్ ? మనయంవగాడు బదులే మందించెఁ ? గన్నిటి రు
క్మిణి యేమాడెను దాఁపకంతయును గూర్మింబల్కరాదే చెలీ (ప. 1-52)

తిమ్మన పద్యాల్లోని భావం కుదిరినా, పద్యాలు వ్యత్యస్తాలై ప్రశ్నించే విధంలోనూ వ్యత్యాసం ఏర్పడింది. తిమ్మన క్రమం మెరుగ్గా కనిపిస్తోంది. అచ్చ తెలుగులో నాగనార్యుడు సత్యభామచేత 'మన యందగాడు బదులే మందించెఁ ?' అన్పించటం "గోపికావల్ల భుండేమేమాడెను ?" అనటం కంటె శక్తివంతంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వుంది. కృష్ణుడిపై సత్యభామకు కలిగిన ఏవగింపు చక్కగా స్పష్టపరుపబడింది. "ఆ ఏడుపు మొహంది రుక్మిణి యేమంది' అనటానికి 'కన్నీటి రుక్మిణి యేమా డెను ?' అనటం కూడ శక్తివంతమైన వ్యక్తీకరణే, "రుక్మిణీ సతియు" అనటం కంటే బాగావుంది.

ప్రథమాశ్వాసంలో ప్రసిద్ధికెక్కిన పద్యాలు పదుగురినోట నలిగిన పద్యాలు. "అనవిని వ్రేటువడ్డ యురగాంగన యుంబలె..." (పారిజాతాపహరణము ప. 1-82) "మాసిన చీరె గట్టుకొని మౌనముతోడ నిరస్తభూషయై వాసెన కట్టు గట్టి..." (పై. ప 1-99) "జలజాతాసన వాసవాది సురపూజా భాజనంబై తనర్చు..." (పై. ప 1-121), "ననుభవదీయ దాసుని మనంబున నెయ్యపుఁ గిన్కఁబూని తాచిన యది నాకు మన్ననయ..." (పై. ప 1-123) అనేవి నాగ నార్యుడి కావ్యంలో పూర్తిగా వదిలేయబడ్డాయి. సత్య దుఃఖించిన విధంమాత్రం.

ఆ.వె. ఒగరు తొగరు చిగురు వగరుచు సగమాని
క్రోల్చి క్రోల్చి గండు కోకిలమ్మ
పాటవోలె నేలపాలయి యేడ్వనీ
కేమివచ్చె దలపు లెందుజొచ్చె (ప 1-103)

అనే పద్యాన్ని చదివేటప్పుడు మూలంలోని "ఈసున బుట్టి డెందమున హెచ్చిన శోక దవానలంబుచే గాసిలి యేడ్చె..." (పారిజాతాపహరణము ప. 1-133) గుర్తుకువచ్చి పాఠకుడి హృదయం వుసూరు మంటుంది. ఈ కావ్యాన్ని మూలంతో పోల్చి చదివేకన్నా, ప్రత్యేకంగా చదివితే ఆనందం కలగ వచ్చు.

పారిజాత వృక్షంతో ద్వారకకు చేరిన సత్యభామ, దాన్ని తన పెరటి తోటలో నాటుకుని ఇలా ఆనందపడింది.

కం. చనుఁగవ బరువున గడువం
గిన కౌనసియాడఁ జెఱగు క్రిందికి నూడన్
బెనకువ సవరించుచుఁ గొ
ప్పున విరిసరులురలముడువ బోపుచు మఱిన్ (ప 4-88)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. చందురు మొగమ్ముఁ జెమ్మట సందడింప
గుబ్బలల్లాడ లేఁగౌను గునిసియాడ
బిందెతో నీరువోసె నా వేల్పు ప్రాని
కంచ నడవచ్చి 'సత్య' నెయ్యమ్ము హెచ్చ. (ప 4-84)

పంచమాశ్వాసపు కథ ఈ కావ్యంలో లేదు. నాగనార్యుడు తన కృతి రచనా కాలాన్నిలా తెల్పాడు.

కం. పందొమ్మిది పందల య
ర్వది యొకటవ యేట నాల్గవ నెలను మటి యి
ర్వది యవ నాటికి గబ్బము
తుది యయ్యెన్ నీ కొసంగుదును గొను రమణా! (ప 4-97)

కవి ప్రాచీన కవుల్లాగా అంకెల సంకేతాన్ని సంస్కృత పద్ధతిలో కాకుండా, తెలుగుదేశమంతా వాడుకలో వున్న క్రీస్తు శక సంవత్సరాన్నే తెలపటం ముదావహం. కావ్యరచనలో కవిదృష్టి ఎప్పుడూ పాఠకుడి మీదే వుంది. అక్షరాస్యుడైన తెలుగువాడు చదువుకుని ఆనందపడే పద్ధతిలో భాషను మల్చి కృతకృత్యు డయ్యాడు. పాండిత్య ప్రదర్శనం ఎంతమాత్రమూ సహించని కవి ఈయన.

మనువు పుట్టువు

నారు నాగనార్యుడు పెద్దన 'మనుసంభవా'నికి అచ్చ తెలుగులో రాసిన కావ్యం ఇది. 'మనుచరిత్ర'లో లాగానే దీన్లోనూ 'ఆరుపాళ్ళు' వున్నాయి. 'మనవి'లో "నే నిది వ్రాయుటకు వీను మిగిలిన కయిత నేర్చిన వాడననికాదు. జానుతెనుగు జక్కగా కూర్పగలవాడనని కాని కాదు. నాకుంగల యచ్చ తెలుగు పై నిచ్చలు హెచ్చు. మచ్చిక కివి మచ్చుముక్కలు" అని తెలుపుకొన్నాడు. నిజానికి ఓ కావ్యం ప్రసిద్ధమైంతర్వాత అదే ఇతివృత్తంతో వచ్చిన కావ్యం మొదటిదాని స్థానమాక్రమించలేదు. నాగనార్యుడు పెద్దన కాలేడు. అందువల్ల 'మనువుపుట్టువు'ను 'మనుచరిత్ర'తో పోల్చటం సరైనపనికాదు. అయినా నాగనార్యుడు ఎంతవరకు పెద్దన ననుసరించగలిగాడో గమనించాల్సిన విషయమే. ఆయనే -

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ.వె. అల్లసాని వారి యడుగుజాడల బట్టి
నడచినాడ గొంత విడచినాడ
దలచినట్లు నిలువు మలచితి జదువరు
లరయు కొరకు మేల్మి దొరయు వరకు (పు 7. ప. 50)

అని చెప్పటంవల్ల ప్రధాన కథ మాత్రమే చెప్పినట్లు స్పష్టమవుతుంది. దీనికి పీఠిక రాస్తూ పుట్టపర్తినారాయణాచార్యులు "అచ్చ తెనుఁగు వ్రాసినను మన చెవులకు వికృతముగ నుండక నిర్వహించుట ఈతని రచనలోని మరి యొక మేల్మి. ఇట్టిది భాషా దృష్టితో గొప్ప ప్రయత్నము. శక్తియు, రక్తియుగల నాగనార్యుడు ఇట్టిపని చేయగలడు." అని అచ్చతెలుగును వికృతంగా భావించినా, కవి ప్రయత్నాన్ని ప్రశంసించాడు.

'తొలిపాలు' లోని తొలి పద్యంలో నాగనార్యుడు అరుణాస్పద పురాన్ని వర్ణించాడు. ముందుగా, పెద్దన అరుణాస్పదపురాన్ని చూద్దాం.

మ. వరుణా ద్వీపవతీ తటాంచలమునన్ వప్రస్థలీ చుంబితాం
బరమై సౌధ సుధా ప్రభాధవళిత ప్రాలేయ రుఙ్మండలీ
హరిణంబై యరుణాస్పదంబనగ నార్యావర్త దేశంబునన్
పురమొప్పున్ మహికంఠహార తరళస్ఫూర్తి న్విడంబించుచున్
(మనుచరిత్ర ప. 1-49)

దాన్నే నాగనార్యుడు —

తే. మంచుకొండకు వింజము మలకు నడుమ
వరణయను నేటిక్రేవ మిన్నొరయు కోట
లొప్పు నరుణాస్పదంబను నూరు గలదు
పుడమి మెడనూలి రతనంపు దొడవనంగ (ప 1-1)

అని రాశాడు. పెద్దన పద్యంలోని "సౌధసుధా ప్రభాధవళిత ప్రాలేయ రుఙ్మండలీ హరిణంబై" అనే విశేషణాన్ని వదిలేసి 'మిన్నొరయు' అని సంగ్రహపర్చాడు. చిన్నపద్యంలో అంత ఇమడక కావచ్చు. మూలంలో "ఆర్యావర్త దేశంబునన్" అన్నదానికి ఎల్లలేర్పరుస్తూ 'మంచుకొండకు వింజము మలకు నడుమ' అని చెప్పాడు. విషయం సూటిగా, తేటగా చెప్పినా అరుణాస్పద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురపు వైభవం ఈయన పద్యంలో కన్పించదు. పెద్దన శబ్దంతో అర్థాన్ని స్ఫురింపజేసినట్లు నాగనార్యుడు చేయలేకపోయాడు.

ఆ పురంలో—

ఉ. ఆపురి బాయకుండు మకరాంక శశాంక మనోజ్ఞమూర్తి, భా
షాపరశేషభోగి వివిధాధ్వర నిర్మల ధర్మ కర్మ దీ
క్షాపర తంత్రుఁడం బురుహగర్భ కులాభరణంబ నారతా
ధ్యాపన తత్పరుండు ప్రవరాఖ్యుఁడలేఖ్యతనూ విలాసుడై
(మనుచరిత్ర ప 1-51)

తే. వండ నలయదు వేవురు వచ్చిరేని
నన్నపూర్ణకు నుద్దియౌనతని గృహిణి
యతిథులేతేరనడికి రేయైన బెట్టు
వలయు భోజ్యంబు లింట నవ్వారిగాగ (మనుచరిత్ర ప 1-56)

ఈ ప్రవరుణ్ణీ, సోమిదమ్మనూ నాగనార్యుడిలా వర్ణించాడు.

తే. నేల వేల్పుల తెగకు మానికము మేలి
గొనముల కొటారు చాగానకును బిడారు
నేర్పునకు దీవియోర్పున నిండు బావి
ప్రవరుడనువాడు పొగడితకైనవాడు (పు 5. ప 25)

ఆ వె. అలరువిల్తు కొమ్మయందాల పువుగొమ్మ
మిహిపసిండి బొమ్మ మించు గుమ్మ
యుదిరి నడకగ్రగమ్మ నొసపరిపై జిమ్మ
సొబగుదిమ్మవాని సోమిదమ్మ. (పు. 7-ప. 31)

ఈ వర్ణన కవి చెప్పిన 'తలచినట్లు నిలువుమలచితి' అనటం యదార్థమే అనిపిస్తుంది. పెద్దన సోమిదమ్మ సౌశీల్యాన్ని వర్ణించగా, నాగనార్యుడు ఆమె బాహ్య సౌందర్య వర్ణనకే పరిమితమయ్యాడు.

కొన్నిచోట్ల మూలానుసరణం కూడా స్పష్టంగా గోచరిస్తుంది. ఉదాహరణకు ప్రవరుడు వరూధినిని చేరి ఇలా ప్రశ్నించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మ. అతివా ! యెవ్వతెవీవు ? కొండదరినేలా యేకతంబుండ నా
కత నాక్కింత యెరుంగు మీ ప్రవరుడన్ గానంగనంగోరి వ
చ్చితి నీ యండకుఁ గండ్రగొవ్విటుల జేసెన్ నీకు మేలెంతొ క
ల్గుతనేనూరును జేరుదారి పలుకన్ గోల్పాటుఁ గోల్కొనగున్
(పు. 39 ప. 46)

దానికి వరూధిని ఇలా సమాధాన మిచ్చింది.

ఉ. ఎంతయు వింతనయ్యెఁదమరింతకు ముందెటనుండి వచ్చి తా
పుంత నెఱుంగ నంచిటులఁ బొంకెద వింతలు కన్నులుండ నిం
తంతనరాని యేకతము నందలి యింతుల చెంతఁజేరు తీ
రింతయగాకెరుంగవె యొకింతయుఁ జుల్కనయైతి మేనునున్
(పు. 39 ప. 48)

అయినా మూలంలోని అందం రాలేదు. పెద్దన ఇదే ఘట్టంలో ఇలా రాశాడు.

ఉ. ఎవ్వతెవీవు భీతహరిణేక్షణ ? యొంటి చరించె దోటలే
కివ్వన భూమి ? భూసురుడనేఁ బ్రవరాఖ్యుడుఁ ద్రోవతప్పితిం
గ్రొవ్వన నిస్నగాగ్రమున కుంజనుదెంచిపురంబు జేర నిం
కెవ్విధిగాంతుఁ ద్రెల్పగదవే ! తెరువెద్ది శుభంబునీకగున్
(మనుచరిత్ర ప 2.39)

ఉ. ఇంతలు కన్నులుండ దెరువెవ్వరి వేడెదు భూసురేంద్ర ! యే
కాంతము నందునున్న జవరాంద్ర నెపంబడి పల్కరించులా
గింతయకాక నీ వెఱుఁగవేమును వచ్చిన త్రోవచొప్పు, నీ
కింతభయంబు లేకడుగ నెల్లిదమైతిమి మాటలేటికిన్
(మనుచరిత్ర ప. 2.41)

మూలంతో పోల్చకుండా చదివితే 'మనువు పుట్టువు' కూడా బాగానే
వుంటుంది. సారళ్యంతో భావవ్యక్తీకరణ చేయటంలో నాగనార్యుడు దిట్టే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ) పద్యకావ్యాలు - ఇతర కృతులు

శుద్ధాంధ్ర మేఘసందేశము (1864)

ఇది అడవి సాంబశివరావు పంతులు కాళిదాసు 'మేఘసందేశా'నికి రాసిన అచ్చ తెలుగు కృతి కవి—

కం. ఇది యడవి సాంబశివ కవి
పదనొప్పెడు నచ్చతెలుగు బాస మెలకువన్
బొదలగఁ గూర్చిన కబ్బపు
చదువరు లెదమెచ్చు మేఘసందేశమగున్.

అని చెప్పుకొన్నాడు.

ఆయన 'మేఘసందేశం'లోని మొదటి శ్లోకాన్ని ఇలా అనువదించాడు.

చం. తనపని బ్రాలుమాలి నెలతన్ విడనాడి విరాళినేడు ద్రో
యనయిన తేని తిట్టుబడి నచ్చపుపెంపటి చేసెనేలకా
న్పునెలత మున్కలన్ బొసఁగు పున్నెపు నీల్సుర పొన్నతోటలన్
మని యెడునట్టి రామగిరి మన్కల జక్కడొకండు తావుగన్. (పూ. 1)

మూలాన్ని అతిక్రమించకుండా, భావాన్ని వదలక తెనిగించేనేర్పు కనిపిస్తుంది పద్యంలో.

ప్రసిద్ధమైన "ధూమజ్యోతి స్సలిలమరుతాం..." అనే శ్లోకాన్ని ఈ విధంగా తెలిగించాడు కవి.

ఉ. గాలియు నీళ్ళునగ్గి పొగ గ్రమ్మికయౌ మొయిలేడ దిట్టలై
గ్రాలెడు మానసుల్ నడపఁగా గల వారత లేదనంచు వాఁ
డోలిఁదలంప లేకడిగె నొందిన యగ్గలికిన్ జగంబునన్
మేలును గీఁడె ఋంగు పనిమేకొనునే వలవంత గ్రుడ్లకున్. (పూ. 5)

పద్యంలో మొదటి పదాల వరుస మార్చక తప్పలేదు కవికి. అలాగే నాలగవ పాదంలోని "కామార్తాహి ప్రకృతి కృపణాశ్చేతనా చేతనేషు"ను తెలిగించటం సాధారణంగా వుందేగాని మూలంలోని సొగసు వ్యక్తమయేట్టులేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్తరభాగంలో "ప్రాసాదాస్త్వాంతు లయితుమలం యత్రతైస్సైర్విశేషైః" అనే శ్లోకంలో భావం కింది పద్యంలో స్పష్టంగా రాలేదు.

చం. మెఱపులుగల్గునిన్ విలఁద మిన్నలచేఁ దెరగంటి రాచవిల్
దొఱలెడు నిన్నుఁ జిత్తరుల తోనుఱుయొప్పెడు నిన్ను మద్దెలల్
మెఱయుటలోన నీల్గఱడు పూనిననిన్ రతనంపునేలలన్
ముఱి పొడవైననిన్ జదలు ముట్టెడు కొప్పులమేద లెందుఱున్. (ఉ. 1)

అలాగే యక్షుడు తన భార్యను తెలిసుకొనటంకోసం వర్ణించి తెల్పిన "తన్వీశ్యామాశిఖరిదశనా..." అనే శ్లోకానికి రాసిన అనువాదం సరిగ్గాలేదు.

చం. అలతిమయిన్ గొనన్గలుగు నందపు పన్నులు దొండ పంటికిన్
దులయగుమోవి కౌన సదుతోరపు గుబ్బల పీకు లోతు షొ
క్కిలి బిఱుఁదుంబసన్ జదను గిల్కొను మేల్నడ జంకుటిట్టి మా
వుల నిరవొందు చామ విరిబోఁణుల గల్గగజేయు నల్వ చై
వుల తొలిచేత వద్దికలఁ బొల్పగు నియ్యెలనాగ నచ్చటన్ (ఉ. 21)

తన కృతిని భగవంతుడి కంకితమిస్తూ తన ఆధ్యాత్మిక దృక్పథాన్నీ, సదాచార సంపత్తినీ కావ్యారంభంలో తెల్పుతున్నాడు కవి.

చం. సిరులిరవొందు బల్వెలుగుచేఁ జగముల్వెలుగొందఁ జేయుచున్
శరముఁ బొగడ్తఁ బ్రాబలుఁకు గ్రద్దరి తీవెల వేరుదుంపయై
తిరముగఁ గొల్చువారలకుఁ దేజును బుత్తియు ముత్తినియ్యగా
వెరవరియైన యజ్ఞగము విందగు వేలుపు మమ్ము బ్రోచుతన్.

ఈ కావ్యంలో కవిత సారళ్యాన్ని సంతరించుకొంది. ఆరంభంలో ఆయనే 'చదువరులు మెచ్చు విధముగ' అని చెప్పుకొన్నట్లు ప్రశంసలను పొందే కావ్యమే ఇది.

అచ్చాంధ్ర నిర్గద్య నిరోష్ఠ్య సారంగధర చరిత్రము (1868)

దేవులపల్లి నృసింహశాస్త్రి రచన ఇది. కృతిలో 'ఉ, ఊ, ఒ, ఓ, ఔ, ప, ఫ, బ, భ, మ' లు ఉపయోగించలేదు. 'వ' మాత్రం గ్రహించబడింది. 'ఉ, ఊ'లను సంధిగతమయ్యేట్టు ప్రయోగించాడు కవి. గ్రంథ నామంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఓష్ఠ్యాక్షరం దొర్లకుండా జాగ్రత్త పడ్డాడు. ఆశ్వాసాంతంలో గద్యానికి బదులు పద్యమే రాసి కావ్యాన్ని నిర్గద్యంగా నిర్వహించాడు కవి.

'సారంగధర చరిత్రము' సుప్రసిద్ధమైన కథ. కవి, చేమకూర వేంకట కవి రాసిన 'సారంగధర చరిత్రము' నాధారంగా తీసుకుని కావ్యం రాశాడు. శృంగారంతో మొదలై కరుణరసంతో ముగిసే కావ్యం ఇది. ఈ కథ తెలుగు దేశంలో పాటలు, పద్యాలు, ద్విపదలు, యక్షగానాలు, నాటకాలు, ప్రబంధాలుగా రచింపబడి ప్రచారం పొందింది. నృసింహశాస్త్రి కావ్యం మూడాశ్వాసాలది.

కవి తన ఇంటి పేరు, తన పేరులోను ఓష్ఠ్యం రాకుండా ప్రథమాశ్వాసం చివర ఇలా తెల్పాడు.

తే. ఇద్ది జేకొటికయన నింటినన
దసరినట్టి జగ్గయ కందొనరగ నర
సింగయ యొనర్చినట్టి సారంగధర చ
రిత్ర యందలి తొలికత రిచ్చెనోలి.
'దేవులపల్లి'ని 'జేకొటిగ' అని రాశాడు.

తన ప్రబంధాన్ని చిత్ర ప్రబంధంగా పేర్కొన్నాడు ఈయన. చిత్ర కావ్యం అర్థ, శబ్ద, ఉభయాలని మూడురకాలు. అందులో ఇది నిరోష్ఠ్య, నిర్గద్య, శుద్ధాంధ్ర నియమాలు కలిగి వుండటంవల్ల, నియమ కవిత్వమనే శబ్దరూప చిత్రకావ్యం ఇది. ఉదాహరణకు, చిత్రాంగి సారంగధరుడితో అన్న మాటలివి —

తే. ఎన్నడైన నాయింటికి నీరలొక్క-
సారియే తెంచెదరెయని తీరనట్టి
యాసనేటికి నీడేరె నొరరోయ
దగినతీఁగగదా ! కాలికి దగినయట్లు

తే. అనిననతఁ డాకెతోడనిట్లనియెఁ దల్లి
నరగనన్నింత కొండగాఁ జాటనేల
నెనర రయఁగ నీకెంతయో నెగడెగాని
యాననొాసగిన నరిగెన నన్ననింలి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. నారతనాల సెజ్జనొకనాడయినంగనరాదె దానియా
సోరణగండ్ల తీరచటిజోకలనాయెకరాలఁ తొంగలిన్
దీరయినట్టి యాజగిలి తేటలనోడలఁ జాదలచ్చటన్
గోరిక తీరగాఁగెరలఁ గోఁదగదా యొకనాఁట కక్కటా (పు.8)

అని తన మోహాన్ని చాటిన పద్ధతిలో, కవి ఇన్ని నియమాలుగా పెట్టు కొన్నా సూటిగా తేటగా చెప్పటంలో ఆయన ప్రతిభ కన్పిస్తోంది.

కథ చివర్లో కొద్ది మార్పులుచేసి కవి సుఖాంతం చేశాడు. సారంగధరుడి కాళ్ళుచేతులు నరికితే బావిలోపడ్తాడు. 'చదలంచతేజి జియ్యచేడియ' (ఆకాశవాణి) 'ఓ జోగి నీదగ్గరకొస్తాడు, అతని వల్ల నువ్వుబాగవుతావు' అని చెప్తుంది. కొంత కాలానికి జోగిదయవల్ల కాళ్ళచేతులు వచ్చిన సారంగధరుడు పట్టణానికొచ్చి తండ్రికి కన్పించి ఆయనకు సంతోషం కల్గిస్తాడు. తండ్రి రాజ్యభారం వహించ మని కోర్తాడు. కాని సారంగధరుడు 'నీకింకో కొడుకు పుడ్తాడు, అతడేరాజవుతాడు' అని చెప్పి సన్యాసుల్లో కలిసిపోతాడు.

మొత్తంమీద ఈ కావ్యం సరసమైన కవిత్వంగా ఆనాటి పండితులచే మెప్పుపొందింది.

సుమతి (1885)

ఈ కావ్య రచయిత గోపిశెట్టి రామచంద్ర నాయుడు. ఇది ఆంగ్లకవి లార్డ్ టెన్నిసన్ "డోరా"కు అనుసరణ. కవిపీఠికలో "ఏను 1901లో ప్రథమ శాస్త్ర పరీక్షకు చదువుతరి 'శ్రీమదాంధ్ర భాషాభిరంజనీ' పోషకులగు మ. రా. రా. శ్రీ సమర్థిరంగయ్య శెట్టిగారు గద్యపద్య కావ్యములు రచించు సభ్యులకు పారితోషిక మొసంగుదురని తెలిసి తత్ప్రయత్నంబు జ్ఞానసాధకంబని నీ చిన్న కబ్బముం గూర్చితి. ఇదియ పారితోషి కంబునకుం దగినదని నిర్ణయింపబడియె" అని రాశాడు. అంతకుముందు 1900 సంవత్సరంలో కట్టమంచి రామలింగారెడ్డి 'ముసలమ్మ మరణము'నకు ప్రథమ బహుమతి లభించింది. రెండూ స్త్రీ ఔన్న త్యాన్ని తెల్పేకథలే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామచంద్రనాయుడ్ని ఈ కావ్య రచనకు ప్రోత్సహించింది పచ్చయప్ప కళాశాల ఆంధ్ర పండితుడు చిలకపాటి రామానుజశర్మ, క్రైస్తవ కళాశాలాంధ్ర పండితుడు రాయదుర్గం నరసయ్యశాస్త్రులు. 1907లో ఈ కావ్యాన్ని ముద్రించినప్పుడు తొమ్మిది పుటల్లో 'డోరా' ఆంగ్ల కావ్యం కూడా చేర్చబడింది. 'సుమతి' కథ చిన్నదైనా, కవి సందర్భానికి తగినట్లు నూతన వర్ణనాంశాలను చేర్చి కొన్నిచోట్ల కథను పొడిగించి రచన సాగించాడు.

ఇష్ట దేవతా ప్రార్థన తరువాత, కవి కూరేశశర్మ, పార్థసారథి శెట్టి, నరసయ్యశాస్త్రి, సూర్యనారాయణశాస్త్రి, అనంతరాయలు, వేంకటరాయశాస్త్రి మొదలైన కవి పండితులకు నమస్కారంచేసి, తన తండ్రి మునిస్వామి నాయుడు డిప్యూటీ వాక్సినేషన్ ఇన్‌స్పెక్టరుగా టెక్కలిలో నివాసమున్నట్లు రాశాడు.

తే. మేలి యెఱుకువదొరలెల్ల మెచ్చడెపుటి
వాక్సినేషనిన్స్పెక్టరు పనిని బడసి
తెలుగునాడుల బెక్కేండ్లు దిరిగి కొలిచి
యిపుడు టెక్కలి యను పీటనెసగు నతడు. (ప. 5)

తనను గూర్చి ఇలా రాసుకున్నాడు కవి.

కం. ఏనొక కొండిక నయ్యును
జానగు కబ్బంబు గూర్ప జాయిదుననగా
నానగలం చెడునైనన్
నానేర్చుకొలంది గూర్చినాడను దీనిన్. (ప. 17)

పై పద్యంలో 'జానగు' అనే పదం 'జాను తెలుగు'లోదికాదు; 'అందమైన' అనే అర్థాన్నే వ్యక్తపరుస్తుంది. గద్యంలో "'సుమతి' నామాంకితంబగు పద్యాంధ్ర కావ్యంబు" అని స్పష్టంగా పేర్కొన్నాడు కవి.

కథారంభంలో పెనుగొండ వర్ణన ఇలా సాగింది.

కం. సిరికిరవై కబ్బపుఁ గూ
ర్పరులకు నెలవై కడింది పగతుర కలఁతిం
జొరరాని మలల ఠావై
మురువుల కొండ పెనుగొండ పొదలు జగానన్. (ప. 23)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ నగరంలో—

తే. సేద్యమునఁ గల్మిఁ గాంచి మేల్చేలఁ గొలుచుఁ
గలిగి రంగదాసను కాఁపు గారవమునఁ
గొడుకు జవభద్రుడన మేనగోడలయిన
సుమతిఁ దగఁ జేర్చి ప్రొద్దుపుచ్చుచు మెలంగ. (ప. 28)

కొంత కాలానికి రంగదాసు సుమతీ జవభద్రుల వివాహం చేయనెంచాడు. అతని చెల్లెలు మరణించే సమయంలో కూతురు సుమతిని అతని కప్పగిస్తే, ఆమెను అతడు చాల ప్రేమతో పెంచాడు అయితే జవభద్రుడు సుమతిని పెళ్లి చేసుకోవటానికి అంగీకరించలేదు. అప్పుడు రంగదాసు కొడుకుతో—

కం. నడవడిని సుమతిఁ బోలిన
పడఁతి గలదె వారి వీరి పలుకులువిని యి
వ్వడ తలఁపులు పాల్పడి కడుఁ
జెడు తెలివునఁ బోకు తగవు చెప్పితిఁ జుమ్మీ (ప. 47)

అని హితవు చెప్పాడు. కాని జవభద్రుడు తండ్రి మాట వినలేదు. ఇంకో స్త్రీని వివాహమాడి, సంతానం పొంది, దరిద్రంతో కుమిలి చివరకు చనిపోయాడు. సుమతి జవభద్రుడి భార్య పిల్లలతో సంబంధం పెట్టుకోవటం, మేనమామ ఆమెను తిట్టటం, చివరికి కోడలు సుమతితో మామ దగ్గరకు రావటం, పిల్లవాడ్ని చూసి రంగదాసు మనసు కరగి పోవటం, అందరూ కల్సి వుండటంతో కథ పూర్తవుతుంది. టెన్నిసన్ 'డోరా' ను త్యాగమయిగా తీర్చిదిద్దాడు. 'సుమతీ' అంతే. తను ప్రేమించిన జవభద్రుడి కుటుంబానికై తన జీవితాన్ని వెచ్చిస్తుంది.

ఆమెను గూర్చి కవి ఇలా చెప్పాడు—

సీ. డెందమే కీడు నీకెందుఁ జేయలఁతిగా
కే ప్రొద్దు నెఱపాడి నెలయ ననియుఁ
దలఁపుల వెడఁగుఁ జేతలకును దిగువంగ
నెఱకువ తుదివోయి తఱఁగు ననియు
మేలుఁ గీడుగఁ జేయు మేనన్నిటం జిక్కి
కడిఁది బాముల బాము గుడుచు ననియుఁ
బలుకును జేతయుఁ దలపులు నను మూఁడు
తెఱఁగులు మదిఁ జిక్కువఱచు ననియు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. సుగములను బాసి యొక్కట జగము రోసి
తనకు దరిదాపు వేలుప యని తలంచి
మేటి బత్తిని మ్రొక్కుచు మెలఁగి తుదకుఁ
గన్నెరికమునఁ దన మనుగడను గడపె (ప. 155)

ఈ కావ్యానికి మూలం సంస్కృతేతి వృత్తం కాకపోవటంవల్ల, కావ్యంలో తత్సమ పదాలు లేకుండా దేశ్య పదాలలోనే రచింపబడింది. అచ్చ తెలుగు ప్రక్రియ కూడ ఈ ఉద్దేశ్యంతోనే మొదలయ్యిందనటానికి ఈ కావ్యం ఋజువు.

శుద్ధాంధ్ర నిర్వచన చంద్రహాస చరిత్రము[36] (1890)

శలపాక వేంకట సూర్యప్రకాశ ప్రధాని ఏకాశ్వాస కావ్యం ఇది. 'వైజయంతి' పత్రికలో ప్రకటింపబడింది. నూటయాభై పద్యాలతో పూర్తయిన ఈ కావ్యంలో కవి కథకు ప్రాధాన్యమిచ్చాడు, వర్ణనల కవకాశం లేదు. రచన సులభశైలిలో సాగింది.

చంద్రహాసుడు బాల్యంలో పడిన కష్టాల్ని కవి ఇలా వర్ణించాడు.

సీ. పైఁడిగిండు నాల పాలు బువ్వ గుడుచు
కూన చిప్పల గంజి నాన జొచ్చె
దాదులు బ్రతిమాలఁ దరల కుండెడు పట్టి
బువ్వ కింటింటికిఁ బోవజొచ్చె
నంచ బోదల తోడ నాడెడు కుఱ్ఱండు
కుక్కపిల్లల తోడఁ గూడియాడె
మెత్తని పాన్పుపై నత్త మిల్లెడు బిడ్డ
గుడి బొంత బాలపైఁ గునుకఁ జొచ్చె

గీ. బగట దాదుల చంకలఁ బరుగు వారు
రేపగళ్ళను నవ్వీటి త్రోవలందు
నడువ జొచ్చెను నెంతటి పుడమిఱేని
బిడ్డఁ డయినను వలఁతి యే విది గడుపఁగ (ప-9)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుష్టబుద్ధి అనే మంత్రి తన కొడుకు మదనుడికి లేఖరాస్తే, దాన్ని అతని కూతురు విషయ మార్చిన విధం ఇలా చెప్పాడు కవి.

సీ. సిరియును గొడుకులుఁ బరగఁ గోదండ్రును
 మనుమలు మనమరాండ్రనుపు మీఱ
మదనునకుఁ బొనరిమనుగాత యెప్పుడీ
 జాబును గొనువచ్చు చంద్రహాసుఁ
డను వీడు నిక్కము[illegible]న మిత్రుడగు నాకు
 నా సొత్తుఁ గైకొను నాస జెందెఁ
గనుకను వీని జవ్వనము మొగము తేఁట
 గనినా తలఁపు సరియని తలంచి

గీ. గొప్పవాఁడా యితరు లేక కొలఁదివాఁడ
సత్తి గలవాఁడ లేకను సత్తిలేని
వాఁడ మొఱకుఁడ మొఱకుఁడు గాఁడయనెడు
వెసనముఁ గొనక వీనికి విషము నిమ్ము (ప. 77)

సీ. సిరియును గొడుకులుఁ బరగఁ గోదండ్రును
 మనుమలు మనుమరాండ్రనుపు మీఱ
మదనునకుఁ బొనరి మను గాత యెప్పుడీ
 జాబును గొనువచ్చు చంద్రహాసుఁ
డను వీడు నిక్కముగనె మిత్రుడగు నాకు
 నా సొత్తుఁ గైకొను నాస జెందెఁ
గనుకను వీని జవ్వనము మొగము తేఁట
 గని నా తలఁపు సరియని తలంచి

గీ. గొప్పవాఁడా యితడు లేక కొలఁదివాఁడ
సత్తిగల వాఁడ లేకను సత్తిలేని
వాఁడ మొఱకుఁడ మొఱకుడుగాఁడ యనెడు
వెసనముఁ గొనక వీనికి విషయ నిమ్ము (ప. 78)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పై పద్యాల్లోని ముద్రాంకిత పదాలు తత్సమాలు. వాటి స్థానంలో దేశ్యాల్ని ఉపయోగించాలంటే కష్టం. అందువల్ల కవి వాటిని అలానే వాడాడు. సరైన పనే ఇది.

చంద్రహాసుడు వెళ్ళిన రాత్రి చంద్రోదయాన్ని కవి ఇలా వర్ణించాడు.

కం. తొగసూడు గ్రుంకెఁ దమ్ములు
మొగిడె నిరులు గ్రమ్మె రిక్క మొత్తవు వొడమెన్
దిగకాని తపసి కంటగ
లిగిన తుపాసి తగె మింటరేక వడువునన్.

కావ్యం చివర్లో మంత్రి చనిపోతే, 'చెరపకురా చెడేవు' అన్న నీతిని చెప్తాడు కవి.

తే. అచటనే యున్న యొక జాతియందు దలను
మోదుకొని మంతిరియుఁ గూడ మృత్తిఁ గొనియె
నొరులఁ జెరుపంగ దలఁచెడు నోగులెందుఁ
దామె చెడిపోవుదురు గాదె తప్పకుండ. (ప. 143)

ఆశ్వాసాంతంలో చతుర్విధ కందం రాశాడు కవి. ప్రతి ఆశ్చర్యార్థకం తర్వాతా ఓ కందం మొదలవుతుంది.

కం. మినుకుల తుదలను దనరెడు
గనుడా! పరువంపు గొల్లగరి తల మరుడా!
పెనుబొగడి కల నమరుల
చ్చను డా: సిరిచెలియ మగడ సైరణ దరుడా! (ప. 149)

కావ్యం చిన్నదైనా చక్కగా సాగింది.

శుద్ధాంధ్ర ఋతు సంహారము (1897)

రాజమండ్రి ట్రైనింగ్ కాలేజీలో సంస్కృత పండితుడైన ఆకుండి వ్యాస మూర్తి శాస్త్రి రచన ఇది. ముద్రితప్రతిలో పద్నాలుగు పుటలున్నాయి. కావ్యం ఆరాశ్వాసాలు గలది. గద్యంలో "శ్రీమహాకవి కాళిదాసు 'ఋతుసంహారము' తత్సంఖ్యాశ్వాసోదారము" అని చెప్పటంవల్ల ప్రతి కాళిదాసు శ్లోకానికి ఓ అచ్చ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలుగు పద్యం చెప్పవచ్చు. ఉదాహరణానికి వసంత ఋతు వర్ణనలో కవి కాళిదాసును ఇలా అనుకరించాడు.

శ్లో. ప్రఫుల్ల చూతాఙ్కుర తీక్ష్ణ సాయకో
ద్విరేఫమాలా విలసద్ధనుర్గుణః
మనాంసి వేద్ధుం సురత ప్రసంగినాం
వసంతయోద్ధా సముపాగతః ప్రియే. (ఋతుసంహారం 6-1)

శ్లో. ద్రుమాః స పుష్పాః సలిలం స పద్మం
స్త్రియః సకామాః పవనస్సు గంధిః
సుఖాః ప్రదోషాః దివసాశ్చ రమ్యాః
సర్వం ప్రియే చారుతరం వసంతే (ఋతు సంహారం 6-2)

అచ్చతెలుగు అనువాదం ఇలావుంది.

తే. తుమ్మెదల బారు విలుగొనయమ్ముఁ జేసి
నెఱివిరియు మావియలరు ఒన్కఁ అకుటమ్ము
లంది ననకారు జోదు వొందాస పడెడి
వారి యెడఁదల వ్రచ్చఁగ వచ్చె జెలువ (ప. 6-1)

తే. పూచుఁ జెట్టుల తమ్ములఁ బొలుచు నీరు
వలపు జెందుదు రతివలు వలచు గాలి
యింపుమునిరేలు సవపలు నెలవి యొసఁగు
నన్నిగడు సొంపె బిత్తరి యలరుతరిని. (ప 6-2)

శిశిర ఋతువును కాళిదాసు ఇలా వర్ణించాడు.

శ్లో. నఖపదజిత భాగాన్వీక్షమాణాః స్తనాగ్రాన్
అధర కిసలయాగ్రందన్త భిన్నం స్పృశన్త్యః
అభిమత రసమేతం నందయంత్య స్తరుణ్యః
సవితురుదయకాలే భూషయన్త్యాననాని (ఋతుసంహారం 5-15)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్లో. ప్రచుర గుడ వికారః స్వాదు శాలీక్షు రమ్యః
ప్రబల సురతకేళిః జాత కందర్ప దర్పః
ప్రియ జన రహితానాం చిత్త సంతాప హేతుః
శిశిర సమయఏషః శ్రేయసే వోఽస్తు నిత్యమ్. (ఋతుసంహారం 5-16)

పద్యం పద్యానికి కవి అనువాదం ఇలావుంది.

తే. గోటు గుబ్రిగమ్ముల పాలిండ్ల కొనలు గనుచు
బుడుకుచును బలుగంటుల మోవి చిగురు
లించు కలయిక వేసము లెన్నుచువిద
లంద మొనరించెదరు మోములందు వేగ (ప. 5-15)

చం. కడనెల జంట మీకిడును గావుత మియ్యది చాలవేలు తీ
పడరుప వర్ణనించుల నయంబును హెచ్చుగ బెల్లపుంబనుల్
పడఁతుల పొందు రంతువిదఁబాటి మరుండెను గంగఁ గ్రొవ్వుచే
నెదనుడి కింప జాలి తనకింపగు జాణలఁబాయు జంతలన్ (ప. 5-16)

కవి తప్పుల్ని సైరించమని పాఠకుల్ని కోరుకున్నాడు.

తే. నీవెనేనని పలుకుల నెలఁత పలుకు
కబ్బముల కూరుపరి తలకట్టు తలఁపు
లచ్చ తెనుఁగున గూర్చితి నరసి తప్పు
సైఁచి దిద్దఁగ వేఁడెదఁ జదువరులను.

అకుండి వ్యాసమూర్తిశాస్త్రి ఈ కావ్యం సరళంగా, సరసంగా సాగుతుంది.

ఎఱుకువ-మఱుకువ (1900)

పోతాప్రగడ కృష్ణమూర్తి రాసిన ఈ కావ్యం 'పంచతంత్రం' 'హితోప దేశం'లా నీతిబోధాత్మకం. 'ఎఱుకువ-మఱుకువ' అంటే 'జ్ఞానము-అజ్ఞానము' అనిఅర్థం. అచ్చతెలుగులో ప్రాపంచిక స్వభావాన్ని తెల్పటమే ఈ కావ్యప్రయో జనం అయినా 'తొలిపలుకు'లో విద్వాన్ ములగాద సూర్యనారాయణశాస్త్రి "వాడుక తగ్గియున్నయచ్ఛాంధ్ర భాషను సర్వజన విదితముగ జేయుటయే ఈ కవి ముఖ్యోద్దేశము" అని అన్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవి కావ్యాన్ని 119 పుటల్లో 775 పద్యాల్లో రాశాడు. 'విషయసూచిక'ను 'పట్టుపాళ్ళ తెలివిడి' అనీ, సమాప్తమయిందనటానికి 'ఇందలి యంతయు నెఱి నిండు' అనీ రాశాడు. కావ్యంలో 'పొగడిక, పేరాస, తానము, పొలము, పస, వెలిచవి, గండుతుమ్మెదలు, ఇలదేంట్లు, పేరాస, కక్కురితి, ఈవి, రాచపాడి, ఏలుబడిచొప్పు, ఒకటమేలొకట కీడు, జక్కవనెలపులుగులసెనవు, పిలుఁగుఁద నము, కారెనుముల పోరు, పిక్కుమెకము, దువ్వ, మొదటి కారెనుము, నక్క, సంగడము,' మొదలైన విషయాల గూర్చిన కథలున్నాయి.

గ్రంథారంభం 'పొగడిక'లో

కం. సిరినా భూమియసత్తియు
రురకముగాక తనలో నెఱుగక నడకయై
కొఱలుట నెన్నికతోవె
ల్వారించి పల్లాటలార్చు పఱువును గొలుతున్

కం. ఎఱుకరకము నెఱనిలువై
మఱుకువయెడ పదడపతన మాయవుసత్తిన్
బెరసిన వేడుకకాడై
పొరసివఱలెడు పెరుమాళ్ళఁబొగడుదనయమున్.

అని అజ్ఞానా జ్ఞానములకు కారణభూతుడైన భగవంతుణ్ణి స్తుతించాడు.

ఈయన కథారచననీ, కవితనీ తెలుసుకొనటానికి 'దుడుకుపోతు ఓంద్రము' అనే కథను పరిశీలిస్తే సరిపోతుంది.

కం. మును వచ్చిన పోతుకడఁకు
పొనుఁగువడి వెనుకకు జరుగఁబోయి మరిలి పా
తెను నెఱవడి వెంబడిఁ దవి
లెను రెండవ దుడుకుపోతు లేనిపగ గొనెన్ (ప. 123)

తే. వెంటఁ దఱిమి తఱిమి వెనువెంటఁ గూడ
లేక క్రమ్మఱి వచ్చెనా లేతకసవు
బీటిక దనున్న పోతుకాన్పించదుతని
వోపగా మేసి యయ్యెడిపోయె నెటకో (ప. 124)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. అటునిటుఁ బాఱు వలపుతోఁ
గటకట వడవడ వడవడికెడు కాళ్ళు తడబడన్
గటకట పడియిలఁ గూలెన్
గటుకునఁ గూలునాక ప్రాత దద్దడమువలెన్ (ప. 125)

కం. ఆపచ్చిపులు బయలులో
నేప్రక్కకు బోపమేత యెంతయులేదా
యాపోతున్నెడఁ బచ్చిక
యేపునఁబస హెచ్చెనాపెఱయిరవుల కన్నన్. (ప. 126)

కం. ఎదదనమేయు తలఁగడఁగ
లదుమేపురకున్న మేఁతలాడక యున్నే
యది యెల్ల ననెడు కక్కఱి
తిదొసఁగుల పాలుసేసె దిగులు కుడువఁగా. (ప. 127)

కం. తనకుఁగలదాని తోడం
దనియక యొరులు కలుములఁ బొదలుచు నున్నా
రని వారి సింజూపో
పనియెదఁ గొనఁ గోచుట పలుపాట్లకు మొదలౌ. (ప. 128)

సీ. అచక్కటికి వచ్చి యడవిఁ గ్రుమ్మరునక్క
పోతాకండెడ నెడఁ బొడగనియెను
కడుపుబ్బ కాఱియఁ గాళ్ళు విలవిల గొ
ట్టుకొనుచు నట్టునిట్టుఁ బొరలుచును
నుస్సురుస్సురనుచు నూర్పులంతంత క
డఁగి బొంది నుసురులుండంగ రాక
వెడలెడు తరియెదవెనసంగ లోఁ గ్రుద్దు
పడి పుడమిఁబడి చాపంగనున్న.

తే. యాయడవిదున్నఁ దాని డాయంగఁ బోయి
యించుకించుక కదలుట యెఱిఁగి కొండొ
క వడి నిలిచి చచ్చునిది యింకఁగల దెలచి
తిను కొలఁది గాఁగనని పొంతఁ దిరుగు చుండె. (ప. 129)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇలా పోతాప్రగ్గడ కృష్ణమూర్తి కవితాధోరణి, కథాకథన పద్ధతి సుబోధకమైవుంది.

కళావతీ పరిణయము (1900)

జయంతి భావనారాయణ షేక్స్పియర్ మహాకవి రాసిన 'సింబలిన్' నాటక కథ ననుసరించి రచించిన పద్యకావ్యమిది. పుస్తకంలో 105 పుటలున్నాయి. నాలుగాశ్వాసాలున్నాయి. ఇది నాటకం కాకపోయినా ఆంగ్ల నాటక పద్ధతిలో 'ఈ నాటక కథయందు వచ్చు పాత్రములు' అని పాత్రల పరిచయం చేశాడు కవి. ఈ కవి ఆకుండి వ్యాసమూర్తి దేశిక పదసేవా పరాయణుడు. అవతారికలో—

తే. కొలుతు నొజ్జల నాకుండి కొలపుఁబాల
వెల్లికిని నిండు నెలయయి వెలయువాని
నెల్లవిద్దెలకెల్లయై యెసఁగువాని
వ్యాసమూర్తుల బత్తి నివ్వటిలమదిని. (ప. 9)

అంటూ, ఆపై 10, 11 సీసాలలో తండ్రిని, తల్లిని ప్రస్తుతించాడు. తరువాత "ఈలుపుగల వాలు గంటులలో మేలుబంతి యనంగ్రాలు నొక ప్రోయాలి పెండిలికత నచ్చతెలుంగున నుడువం గడఁగునదునన సాంబశివుడు తోప నాముక్కంటి కప్పనంబుగ నతని కనికరంపు పెంపున నా యొనర్పం బూనిన కళావతి పెండిలికత తెలుంగెట్టిదనిన "(వచనం-15)అని కథా ప్రారంభం కావించి,

"బొలుపు తెచ్చు గుజరాతి పుడమికెల్ల
వెలయు సౌరాష్ట్రమనగను పీడొకండు" అంటూ నగరవర్ణనచేశాడు. ఇంకా ఆనగరం ఇలావుంది.

తే. కోటకొమ్మలఁ జెక్కిన గొప్ప గొప్ప
మానికంబులఁ జిగులచే మాపులెట్టి
యిరులు గ్రమ్మిన దివియల సరకుగొనక
వీటఁ జెరలాడుదురు లెంక కూటు వొగిని (ప. 1-24)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. ప్రోలిమేడల యొప్పును బొడవు చెలుల
చక్కఁదనము గని కల చందమెల్ల
నుడువదొరకొన్న నాకవేయినోళ్ళు గలుగు
పాప తేఁడును నాదడఁ బడకయున్నె (ప. 1-25)

చం. తన సరిబేసికంటియును దామరకంటియుఁ బూజలందుటన్
దనకుఁ గొరంత యౌట నెదఁదామర చూలికడింది కొందలం
బును బదినేల వేలుపుల పొల్పును దాలిచియెల్ల వారిచే
ననయముఁ బూజఁగాంచెనన నచ్చటి పౌరులు వొల్తురెంతయున్ (ప. 1-26)

ఆ నగరాన్నేలే రాజు—

తే. అక్కటిక నేలు రాజవాహనుఁ డనంగఁ
దనరు నెకిమీడు పజలనందఱనుదనదు
బందుగుల యట్ల కాంచుచుఁ బలువగముల
వెదకి కడతేర్చుచునువాడి వీడకుండ (ప. 1-36)

అతని భార్య—

కం. లీలావతి యనియెడుని
ల్లాలొక్కతె గలదుతేని కాబిడ మగనిన్
వేలుపువలెఁ దలకించుచు
నీలువు నందనకుఁ బుడమి నెనలేకలరున్ (ప. 1-45)

శత్రువు యుద్ధంలో మరణిస్తాడు. ఆ శత్రురాజు భార్య ఓ మొగబిడ్డను కని చనిపోతుంది. రాజవాహనుడు ఆ పిల్లవాణ్ణి రాణికప్పగిస్తాడు. రాజుకు కళావతి అనే కూతురు, వీరసేనుడు, విక్రమసేనుడు అనే కొడుకులూ వున్నారు రాణి దీర్ఘవ్యాధికి గురియై అగ్నిలో పడి మరణిస్తుంది. పెంచిన పిల్లవాడిపేరు విజయసారుడు. కొన్నాళ్ళకు రాజకుమారుల నెవరో అపహరిస్తారు. వాళ్ళజాడ తెలియదు. కూతురి పెళ్ళి చేసి అల్లుణ్ణి ఇంటనుంచుకోవాలను కుంటాడు రాజు. కాని మంత్రి మళ్ళీపెళ్ళి చేసుకోమని హితబోధ చేస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. ప్రెగడ వితమున హితవును వినిచికన్న
తల్లికై వడి నోరె మెంతయు నొసంగి
పనుల జానిసవలె పాటువడి సుగంబు
వెలవెలఁది వోలె గూర్చును జెలువమిన్న

('కార్యేషు దాసీ, కరణేషు మంత్రీ') అనే శ్లోకాన్ని కవి సమయానుగుణంగా ఆంధ్రీకరించాడు.

రాజవాహనుడు మంజుభాషిణిని పెళ్ళాడతాడు. ఆమె లీలావతిలాంటిది కాదు. తన మేనల్లుడైన చంద్రవర్మకిచ్చి కళావతి పెళ్ళి చేయాలనుకుంటుంది. దుఃఖంతో వున్న కళావతికి 'దళవాయి చిన్నబిడ్డడు' విజయసారుడు కన్పించి, ఆమె దుఃఖకారణం తెలుసుకొని తల్లిదండ్రుల కోరిక తీర్చటం బిడ్డల కర్తవ్యమంటాడు. అయితే ఆమె అతన్ని ప్రేమించింది. ఆమె అన్నీ వదిలేసి అతనితో రాగలదు. డబ్బు ప్రధానం కాదని చెప్తూ కళావతి—

ఆ. సిరులు హెచ్చెనేనిఁ జిక్కులు హెచ్చును
సిరులు హెచ్చకున్నఁ జిక్కుసున్న
సిరులు గలిగియుంటె సేమంబొ లేకుంటె
సేమమో తలంపు చెలిమికాఁడ (ప. 1-158)

తండ్రి వెళ్ళగొట్టినా ఫరవాలేదు.

తే. కూటికిని బేదనైనను గొలమునందు
నీవు సుంతైన బేదవు కావుకానఁ
గనికరంబున నీపాటి చనువొసంగి
పున్నియము కట్టుకొనఁ గదే వన్నెకాడ (ప. 1-186)

అంటుంది.దానికా చిన్నవాడు 'నెంతరా! నీమదిం గలుగు నిక్కువ మారయఁ గోరి యింతగాఁ బలికితి గాక' అని కళావతిని గాంధర్వ వివాహం చేసుకుంటాడు.

ఇలా కావ్యమంతా అలతి పదాలతో సరళంగా సాగింది. సంస్కృత పండిత కవులు ఆ వాఙ్మయంలోని సొగసుల్నీ, వివిధ ప్రక్రియల్నీ తెలుగు వారికి ఎలా పరిచయంచేయ ప్రయత్నించారో అలానే ఈ శతాబ్దారంభంలో ఆంగ్ల మభ్యసించిన యువకులు ఆంగ్ల సాహిత్యంలోని కావ్యాలను తెలుగువారికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిచయం చేయ ఉవ్విళ్ళూరి కావ్యరచన సాగించారు. అలాంటి వాటిలో ఈ కావ్యం ఒకటి.

అచ్చతెలుఁగు ఋతు సంహారము (1910)

గ్రంథ రచయిత చింతపల్లి రామకృష్ణశాస్త్రి 'విజ్ఞాపన'లో "సంస్కృతమునకు భాషాంతరీకరణమున సరియగు భావములుగల తెలుగు పదములు లభించుట కష్టము. అయినను మూలానుసారముగ సాధ్యమైనంతవరకు సాధించుకొని వచ్చితిననియే నాయూహ" అని చెప్పారు. పుస్తకాన్ని దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ముద్రించి ఇచ్చారు.

కృతి రచనా కాలాన్ని కవి ఇలా చెప్పాడు.

తే. అబ్ధి వసురత్న భూవిక్రమార్క శకము
ప్రభవ చైత్రంబునందు నిర్మాణమొందె
మత్ప్రణీతంబునై బుధుల్ మాన్యులగుటఁ
దప్పులం ద్రోచి గ్రహియింపుఁ డొప్పులెల్ల.

'శ్రీకృష్ణ పరమాత్మకు సమర్పితము'గా కావ్యాన్ని రాశాడు కవి.

కాళిదాసు గ్రీష్మ ఋతు వర్ణన యిలా చేశాడు.

శ్లో॥ ప్రచండ సూర్యః స్పృహణీయ చంద్రమాః
సదావగాహక్షమ వారి సంచయః
దినాంతరమ్యోఽభ్యుప శాంతమన్మథో
నిదాఘ కాలోఽయముపాగతః ప్రియే (ఋతు సంహారం 1-1)

కవి దీన్ని ఇలా తెనిగించాడు.

చం. చెలి నెటి వేఁడిమిన్ జెలఁగు చీఁకటి గొంగయుఁగూర్మిఁ గోరని
మ్ములఁదగు చందురుండు సతమున్ గడు లానమొనర్పఁ జల్లనై
వెలసెడి నీరునే పడఁగు వెన్నుని పాపడునున్ బగళ్ళ చా
ల్పుల సుధహాయియున్ గలిగి పొందుగ వేసవి వచ్చెఁ జూచితే (ప-1)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలాగే కాళిదాసు వర్షఋతు వర్ణనను,

శ్లో॥ విలోల నేత్రోత్పల శోభితాననై
ర్మృగైః సమతాదుపజాత సాధ్వసైః
సమాచితా సైకతినీ వనస్థలీ
సముత్సుకత్వం ప్రకరోతిచేతసః (ఋతు సంహారం 2-9)

కవి ఇలా అనువాదం చేశాడు.

చం. కదలెడి ముద్దుగుల్కు కనుగల్వలఁ జెల్వము నించు మోములన్
బొదలిన బిట్టు బీతునను బొల్చిన జింకల మూఁక నంతటన్
గదుకొన నిందు పెల్లిసుకఁ గల్గిన కానల చోటు లెంతయున్
మదికిఁ గడింది వేడుకలు మాటికి మాటికిఁ గూర్చుచుండెడిన్ (ప-37)

కాళిదాసు శరదృతు వర్ణనను,

శ్లో॥ తారాగణ ప్రవర భూషణ ముద్వహంతీ
మేఘావరోధ పరిముక్త శశాంక వక్త్రా
జ్యోత్స్నాదుకూల మమలం రజనీ దధానా
వృద్ధిం ప్రయాత్యనుదినం ప్రమదేవబాలా (ఋతు సంహారం 3-7)

చింతపల్లి రామకృష్ణశాస్త్రి ఇలా తెలుగు చేశాడు.

చం. కులికెడి రిక్కచాలు పను గ్రొత్తనిగారపు సొమ్ముదాల్చి మ
బ్బుల తెరచాటునన్ దొలఁగు పొల్పగు చందురుడన్ మొగంబునున్
గలిగి వెలంది వెన్నెల యనందగు తెల్లని పట్టు చీరచే
బొలిచిన రేయికన్నెయగు బోటి బలెన్ బురడించె నెవ్వడిన్ (ప. 63)

ఏకాశ్వాసంగా రాసిన ఈ కావ్యం 'అప్పన జేసితి సత్తి కొలఁది వెన్నునకు' అని రాశాడు కవి చివరగా.

తే. నాణెమగు నూట నలువది నాల్గు పద్దె
ములను సంపెఁగ కల్వదండలను గూర్చి
బత్తినప్పన జేసితి సత్తి కొలఁది
వెన్నునకు బెద్దలిది చూచి వేడ్కఁ గనుడి

కవిది ధారాశుద్ధి గలిగిన కవిత్వం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవరస తరంగిణి (1922)

దీనిని రాసింది ఆదిభట్ల నారాయణదాసు. షేక్స్‌పియర్, కాళిదాసు రచనల్లోని రసవద్ఘట్టాలను తెలుగు చేసి 'నవరస తరంగిణి' ని రచించాడు ఆయన. నలభై మూడు షేక్స్‌పియర్ గ్రంథాల్నీ, పన్నెండు కాళిదాసు గ్రంథాల్నీ సమగ్రంగా విమర్శనాత్మక పరిశీలనా దృష్టితో చదివి, రసవద్ఘట్టాలను ఎన్నుకొని, ఆయా ఘట్టాలను నవరసాల దృక్పథంతో విడదీసి, వాటిని నాడు తెలుగులోకి దక్షతతో అనువదించాడు. కవి గ్రంథారంభంలో రాసిన బృహత్తర పీఠికలో ఇరువురి కవుల తారతమ్యాన్ని, కథాకల్పనలలోని బాగోగులను చర్చించి, కావ్య ప్రయోజనం, నాటక ప్రయోజనం, చతుర్విధాభినయాలు, వాటిలోని సహజ కృత్రిమ బేదాలు, గీతవాద్య నృత్తముల తెన్నులు తెల్పి, వాటిపై తన అభిప్రాయాన్ని వివరించాడు. అలాగే ఆనాటి పండితలోకంలో వివాదం రేపిన మత, సాంఘిక, సంస్కరణోద్యమాలను గూర్చి తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా వ్యక్తం చేశాడు.

విజయనగర ప్రభువైన ఆనందగజపతి సమక్షంలో తరుచు జరిగే షేక్స్‌పియర్, కాళిదాసుల కవితా చర్చను కవి విని అప్పటికప్పుడే తెనుగులోనికి అనువదించి మహారాజాను ఆనందపరచేవాడు. ఈయన అనువాదాలు విని, ఆస్థానంలోని ఆంగ్లభాష రాని పండితులు షేక్స్‌పియర్ గొప్పదనాన్నీ, కవితా సౌందర్యాన్నీ తెలుసుకొని ఆనందించేవాళ్ళు. అలా ఆరంభమైన ఈ అనువాద వ్యాసంగం అలక నారాయణ గజపతి కాలం నాటికి గ్రంథంగా 'నవరస తరంగిణి' వెలువడింది. కవి మహారాజుకు "కాళిదాస షేక్స్పియరు కవితలపై ప్రేమపడెదవు గాన నర్పించినాడ" అనే విజ్ఞాపనతో అంకితమిచ్చాడు.

గ్రంథాంతంలో అనుబంధంగా గ్రంథస్థ విషయాలను తెలుసుకోవటానికి వీలుగా కాళిదాస షేక్స్‌పియర్ కవితా విశేషాల పట్టిక, వాళ్ళ కావ్య నాటకాల కథా సంగ్రహాల ఆంధ్రీకరణ వివరాలూ ఇచ్చాడు. తను రాసిన తెలుగు పద్యాల్లోని కఠిన శబ్దాలకు 'టిప్పణి' రాసి "ఆంధ్రజనోపకారమగునని యెంచి చదువరుల విశేష బోధకై విరచించినాడ'' అని ముగించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కృతాన్ని తెలుగు చేసేటప్పుడు మూలంలోని సంస్కృత పదాలు రానీయని నియమం కవి విశిష్టత. కాళిదాసు పద్యానువాదాలను పరికిస్తే కాళిదాసు 'రఘువంశం' లోని దిలీప వర్ణన—

శ్లో. ఆకార సదృశ ప్రజ్ఞః
ప్రజ్ఞయా సదృశాగమః
ఆగమైః సదృశారంభః
ఆరంభ సదృశోయశః (రఘువంశం 1-15)

దీనికి తెలుగు అనువాదం ఇలా సాగింది.

తే. సొగసునకుఁ దగినట్టి తెల్వి గలవాఁడు
తెలివికిందగు చదువుల వెలయు వాఁడు
చదువులకుఁ దగిన పనిని సల్పువాఁడు
పనికిఁ దగినట్టి పెంపునఁ దనరువాడు

అలాగే అద్భుత రసానికి సంబంధించిన పార్వతీ సౌందర్య వర్ణన—

శ్లో. ప్రవాత నీలోత్పల నిర్విశేష
మధీర విప్రేక్షిత మాయతాక్ష్యా
తయా గృహీతంను మృగాంగ నాభ్య
స్తతో గృహీతంను మృగాంగ నాభిః (కుమార సంభవం 1-45) ను

ఇలా తెలుగు చేశాడు కవి.

తే. బలుకరువలి యంచలి నల్ల కలువ మాడ్కి
వెలియు చుండెడు వాల్గంటి బెదురు చూడ్కి
యాడు జింకల నుండి యా చేడె గొనెనొ
యాపె వలన నేర్చుకొనెనో యాడు లేళ్ళు.

కరుణ రసానికి 'అజవిలాపం' తీసుకోబడింది.

శ్లో. స్రగియం యది జీవితాపహా
హృదయే కిం నిహితా నహంతి మాం
విషమ ప్యమృతం క్వచిద్భవే
దమృతం వా విష మీశ్వరేచ్ఛయా (రఘువంశం 8-46)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే ఈ పువ్వుల దండ యుసురెడ బాపిన యెడ
నా యెడద నిడగాననున్ జంపదేల
యగు విసము బ్రతికించు మందుగ నొకప్డు
కామనది వేల్పు టిచ్చ నొకట విసమవు.

శృంగార రసానికి పార్వతి స్థితిని వర్ణించే ఘట్టం—

శ్లో. తం వీక్ష్య వేపథుమతీ సరసాంగ యష్టి
ర్నిక్షేపణాయ పదముద్ధృత ముద్వ హన్తీ
మార్గాచల వ్యతికరాకులితేవ సింధుః
శైలాధిరాజ తనయా నయయౌ నతస్థౌ (కుమార సంభవం 5-85)

తే. వాని జూచి చెమటపట్టి వడకు పుట్టి
యడుగు పెట్టలేక యాగలేక
దారి నడ్డు కొండ తాకొన సుడివడు
వంక వలె వలిమల పట్టియుండె

షేక్స్పియర్ కవితకు వస్తే, హాస్యరసానికి సింబలిన్ లోని అనువాదం ఇలా సాగింది.

By medicine life may be prolonged
yet death will seize the doctor too(Cymbaline Act V, V)

ద్విపద. బ్రతుకు పొడ్గింపగా బడు మందు చేత
మృతి వైద్యునిం గూడ మ్రింగెడు గాని

అలాగే 'హామ్లెట్' నుండి—

None wed the second but who killed the first
(Hamlet Act III, II)

ద్విపద. తొలివాని జంపిన తొయ్యలి తప్ప
మలివాని పెండ్లాడి మనదెవతైన

ఆదిభట్ల నారాయణదాసు కొత్త తరహాలో రాసిన కావ్యం ఇది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉమరు ఖైయాము రుబాయతు (1930)

ఫారసీ భాషలోని ఉమర్ ఖయ్యాం 'రుబాయతు'ల్ని ఆదిభట్ల నారాయణదాసు తెలుగు సంస్కృత భాషల్లోకి అనువదించాడు. 'నాటు తెలుగు' అనువాదం ఈయన ప్రత్యేకత. 'రుబాయతు'ల ఆంగ్లానువాదం చదివి మురిసిపోవటం మామూలు. దాసు స్వయంగా ఫారసీ భాషను గురువువద్ద నేర్చుకొని మూలాన్నుండే సొగసు చెడకుండా అనువాదం చేశాడు. అందువల్ల ఇతరుల అనువాదాల కన్నా దీనికి విశిష్టత వుంది. తన్ను విజయనగర ప్రభువు సంగీత కళాశాలకు ప్రప్రథమ అధ్యక్షుడిగ గౌరవించిన సందర్భంలో విజయరామ గజపతి మహారాజుకు, రాణి లలితకుమారీదేవికి అంకితమిచ్చాడు కవి గ్రంథం చివర్లో పారశీక పద టిప్పణినీ, నాటు తెలుగు మాటల టిప్పణినీ కూర్చాడాయన. ఆనాటి ఆంధ్ర విశ్వ కళా పరిషత్తు ఉపాధ్యక్షుడు డా. సర్వేపల్లి రాధాకృష్ణ పండితుడు తొలి పలుకు రాశాడు.

ఈ గ్రంథంలో నారాయణదాసు ఉభయభాషా పాండిత్య ప్రకర్ష కన్పిస్తుంది. ఆయనకు తెలుగులో ఎంత పట్టుందో, సంస్కృత రచనలో అంత ప్రజ్ఞ వుండేది. గ్రంథంలో మొదట ఫారసీ రుబాయీ, తరువాత ఎడ్వర్డ్ ఫిడ్జరాల్డ్ ఆంగ్ల పద్యం, దానికింద సంస్కృత శ్లోకం లేదా గీతిక, ఆపైన తెలుగులో కందము, మంజరి మొదలైన ఛందస్సుల్లో పద్యం గ్రంథారంభంలో ఆంగ్ల సంస్కృతాంధ్రాల్లో పీఠికలు కవే రాశాడు.

ఉదాహరణకు కవి 'రుబాయీలు' ఇలా వున్నాయి.

తంగీయి మై ఈలాల్ ఖాహం వదీ వానీ
సద్దిరమ కీ బాయద్ వన స్ఫి నానీ
ఫ్హంగ హ్ మన్వ తూని షస్త దర్ వీరానీ
ఖుష్తర్ బూద్ ఆజ్ మష్లు కలి బుల్తానీ

Have with a bread beneath the Bough
A flask of wine, a book verse and there
Beside me singing in the wilderness
Oh! wilderness were Paradise enow.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్లో. ఇక్షుచ్ఛాయే కదుష్యాన్న మభీష్టం మధుపుస్తకం
త్వమత్రయది గాయన్తీ నూనం స్వర్గాయతే మహీ.

గీ. అరుణాసవమపి కాంక్షే మహాకవి కృతాని చాటు కావ్యాని
అర్థగాఢ్రిస మవశ్యం ప్రోత్సాహతాం మామకాంత్య విశ్వసితమ్
అప్యనవరత మహంత్వం పరిరభ్య పరస్పరం వసేవరహః
శత శతకోటి గుణం స్వాదిదం వనం చక్రవర్తినః సౌధాత్
(సానీ 685)

మూపు. పచ్చిక బీడచ్చోటన్
(కందం) మచ్చికతో నీవు కొలది మైమరపున నె
ల్గిచ్చిన పాటల గుల్కులు
నెచ్చెలి! మన కారు బ్రతుకునే మెచ్చదగున్.

రెండు. కోరుకొన్న కెంపు కోపు గంగాళముల్
(ఆటవెలది) మాటలల్లు వాని తేటబ్రాత
ఈవునేను వేడ్క నెనయ గల్గిన పాడు
తోడ నీడు కాదు దొరల మేడ.

మరో రుబాయీ—

గర్‌బర్ ఫల కంద‌స్త్ బూదీచూన్ యజ్‌దాన్
బరాస్త మీమన్ ఈన్ ఫల్కి రాజ మియాన్
ఆజ్‌నవ్ ఫలకీయ డిగర్ చునాన్ సాఖ్తమీ
కాజ దబ కామీదిల్ రసీదీ ఆసన్.

Ah Love! could you and I with fate conspire
To group this sorry scheme of things entire
Would not we shatter it to bits and then
Remould it nearer to the Heart's desire.

శ్లో. ప్రతి రుంధ్యావచేద్దైవ మహంత్వ మపి వల్లభే
శశ్వన్మిథః పరీరంభామృతం నైవపి చేవకమ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ. జివమహ రుఖిలేశ్వర ఇవ హంతకర గ్రాహ మగ్రహీష్యం చేత్
అద్యకి మనాశయిష్యం సుతరామప్యంత రిష లోకమముమ్
ఆదౌదివ మన్యన్నవ మేప యధేష్టం నకి మిహ మప్రక్ష్యమ్
తచ్చార్య భవిష్యచ్ఛేన్నా నిష్యత్కిం యధా సుఖం కోఽపి

(సానీ. 68రి)

మూపు. (కందం)
ఓ చెలి, నీవు న్నేను మ
రీ చప్పని బడుగు బ్రతుకు నెనయుట కన్నన్
దోఁచినటు పొలిసి కోరిన
యా చవిఁగొనఁ గ్రొత్త మందలందుట మేలౌ.

చెండు. (మంజరీ ద్విపద)
వేలుపునకు వలె నిన్ను నాకయిన
నున్న చోనిది మార్చు కొందునా నేను
కావించనా క్రొత్తగా నేల నెల్లఁ
గోరు కొన్నటు హాయి కుడువడెవ్వాడు. (సానీ 68రి)

ఇలా కావ్యమంతా చక్కని దేశ్యంలో మృదుమధురమై సాగుతుంది.

వెన్నెల పెండ్లి (1971):

ఈ కావ్యాన్ని నారునాగనార్యుడు 23.3. 1971 నాడు ప్రారంభించి 5.9.1971 నాడు పూర్తిచేసినట్లు కావ్యం చివర రాసుకున్నాడు. ఈయన రాసిన అచ్చతెలుగు కావ్యాల్లో ఇది ఎనిమిదవది. 'విన్నపము'లో "కొందరచ్చ తెనుగు చదువువారు లేరు. గాననీకైత పనికిమాలినదని నన్నెత్తి పొడిచిరి కాని నాటి నుండి నేటి వరకు వ్రాయుచునే యున్నారు. తెలుగుగడ్డ పుట్టిన తెలుగుబిడ్డలెల్లరు దల్లిఁబాసబ్రేముడి మెయి జదువుట లెంతేని సాజమని తలంతు. చేయూతనిచ్చినచో నిట్టివెన్నెని వ్రాయనోపికగలదు," అని చెప్పాడు. సి.వి. సుబ్బన్న శతావధాని సాయంతో, ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమీ రూ. 500/= సాయంచెయ్యగా కవి ముద్రింపించారు కావ్యాన్ని, కావ్యంలోని కథ కల్పితం.

'ప.మురి' అనే పేరుగల గ్రామంలో 'చందురుడు' అనేదొర వున్నాడు. అతని సొంటిలో—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. అందఱుఁ నెయ్యముఁ దియ్యము
డెందమునం దెంచి ప్రేముడిన్ మనుగడలం
దెందును నొచ్చెముఁ బొచ్చెముఁ
బొందక బ్రతుకుదురు ప్రజలు పొందెడుఁ గోర్కెన్ (ప. 17)

అక్కడి ప్రజల్లో ఎక్కువ తక్కువ భావనల్లేవు. తమలో వున్న దొస గుల్ని నెలకొక్కసారి రచ్చలో తీర్చుకుంటారు. గాంధీగారి ఆదర్శ గ్రామ స్వరాజ్యమది. కదురు, కవ్వము, కదలే దేశంలో కలిమికి లోటులేదంటారు కవి.

ఆ. బలిమికలిమిఁ గూర్పఁ బాడియుఁ బంటయు
దప్పకునికిఁ బాడి యొప్పటంచుఁ
దలఁచి ప్రొద్దుమొలవఁ దఱపుల తలుగుల
వదలి పాలుఁ గొందు రదను నందు (ప. 36)

కం. వలమురి ముమ్మొన వాలును
గలయెడ మేలొదవు పగిది కవ్వముఁ గదురున్
వెలయు తఱి లోటు పాటులు
నలంతి కలుగకచట మేల్మినందుదురు ప్రజల్. (ప. 37)

చందురుడోసారి వేగుతరిని అడవికెళ్ళాలని ముచ్చట పడ్తాడు. వెంటనే తగువారలు వెంటరాగా వింతలు విడ్డూరాలూ చూస్తూ, సొంతకతలు చెప్పుకుంటూ వెళ్తారు. కొంతదారి వ్యాహ్యాళి జరిపి, ఇంటిదారి పట్టగా మబ్బులేని వాన పోణిమి కనబడ్తుంది. వెంటనే అనుచరులు విడిదికి తగిన ఏర్పాట్లుచేస్తారు. మర్నాడు మునిమాపువేళ ఒక బాపడు గడగడ వణకుతూ చందురుడి దగ్గరకు వస్తాడు. అతని భయాన్ని పోగొడ్తానని అభయమిచ్చి అతని స్థితిని గూర్చి ప్రశ్నిస్తాడు దొర.

ఆ బాపడు ఇలా చెప్పాడు. 'సుడివాలను' నగరానికి 'వెలుగు'దొర ఏలిక. అతని ఏలుబడిలో ప్రజలు సుఖముగని హాయి చొక్కి మనిరి. అతనికి మరుని గరితకు సరిఅయ్యే 'వెన్నెల' అనే కూతురుంది. ఆ చెలికి రాకులమున తగిన వరుణ్ణి గురించి విచారించమనగా ఈ బాపడు బయలుదేరాడు. దోవలో క్రూర మృగములు వెంటబడితే అతిడీదొర శరణుజొచ్చాడు. ఆ బాపడు ఆ 'వెన్నెల' నీకు తగిన భార్య అని చెప్తూ—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. పేరే వెన్నెల నవ్వుల
తీరే వెన్నెలయి యారితేరిన వలపన్
సౌరే వెన్నెలయై పొలు
పారును వెన్నెలను బొగడనగునే తగునే (ప. 82)

చం. చిలుకకు గోరువంకకెద చెల్లిన మాదిరిఁ జందురుండవై
వెలసిన నీకు రూపుఁగొని వెన్నెల పేరిట వెల్గి వన్నె చి
న్నెలు బలుఁగున్ వెలుంగులను నెక్కొని వెన్నెలతో జగమ్ము న
వ్వుల చిలకించునున్ బసిడి బొమ్మకుఁ బెండిలి యెంత యేఁదగున్(ప.83)

అని వాళ్ళిద్దరి వివాహము జోడైనదని ప్రోత్సహించాడు. చంద్రుడు వెన్నెలను మెచ్చి 'నన్ను వెన్నెలకుఁబవగు చుట్టరిక మొకటి యొదవునా!' అని ఆనతిచ్చి అతన్ని పంపాడు. ఆ బ్రాహ్మణుడు వెన్నెలకడకేగి చంద్రుని గూర్చి—

కం. అన్నులమిన్నా! నీ వొక
వెన్నెలయిన 'చందురుండు' వెలసిన నాతే
డెన్నడు నీకన్నను గడు
మిన్నయి చెన్నొందు మందె మేలం బేలా (ప. 106)

అని చెప్పి ఆమెకు అతనిపై అనురాగాన్ని కలుగచేశాడు. వెన్నెలరాణి పెక్కువ జోతలిడి పాఱునితో

శా. నేనా చందురు తేని చందురుని మున్నేవింటి గైకొంటి న
వ్వానన్ మేల్మి గొనమ్ము పంట పలతిన్ బాగెమ్ము ముక్కాఁబు పం
పైనిండారుగఁ బండునట్లతడె నాయందోర్మిఁ బేర్మిన్ దలం
పైన క్కొల్పిన నంతకంటెఁ గలదే? యీ మన్కి విన్రొప్పగన్
(ప. 109)

అని తన అభిప్రాయం తెల్పింది. వెన్నెల బ్రాహ్మణితో

కం. ఈ పని నీ పని యని చని
నా పనుపున గొనక చక్కనంబోయి కడున్
బాపిడుల కోర్చి పేర్చిన
యోపిక సవరించు టెంతయో గొప్ప గదా (ప. 111)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. నీ యప్పు దీర్ప గలనా
యో యప్ప! కొంతంత దీర్చియొక మనుగడకున్
సాయము సేయుము నీ యెడఁ
జేయుదుమను 'రుక్మిణి'వలె జేజేల్స్వామీ (ప. 112)

అని ప్రార్థించింది. వెన్నెల విరహం, చంద్రుడి మదనతాపం, చివరకు వివాహం, విహారం వరసగా వస్తాయీ గ్రంథంలో.

ఈ కథ అంతా 'భాగవతం'లో 'రుక్మిణీ కళ్యాణఘట్టా'న్ని దృష్టిలో పుంచుకుని రచించినట్టు కవి చెప్పకపోయినా పై పద్యాలు పట్టియిస్తాయి. కావ్యం మొత్తం 214 పద్యాలున్నాయి. ఏకాశ్వాసం. ఇది చక్కటి నుడికారం సంతరించుకున్న కావ్యం.

ఉ) పద్యకావ్యాలు - ఖండకావ్యాలు

వన్నెలవాక (1900)

పోతాప్రగ్గడ కృష్ణమూర్తి రాసిన ఈ కృతి పలువిషయాల్ని గూర్చి వేరువేరుగా వర్ణించిన ఖండకావ్య సంపుటి. ఇందులో మొత్తం పది విషయాలున్నాయి. 'వేలుపుల గణుతి' అనే రెండవ విషయంలో పెరుమాళ్ళు, పెనిమిటి యెదనుండ సిరిననబోడి (లక్ష్మీనారాయణులు) ఎన్నిక, కన్నయ్య పొగడిక, ముక్కంటి మెప్పు, మోహినీవేషము, కట్టికాక, జనార్దన స్వామిపొగడ్త, పలుకుల జెలియగ్గింపు అనేవి వున్నాయి. ఐదో విషయంలో బరిమ, ఎరవు, ఉరవు, మెత్తన, మైవడి, ఉడుటు, మేలు, ఈను, దుడుకు, వెలుపులు, ఆటలు, కిటుకు, మోస, ఎలమి, కీడు అనే గుణాల స్వభావాలు వర్ణింపబడ్డాయి. ఆరవ విషయంలో బయలు, సంజెజాము, మబ్బు, నెల, ఆమని, తొలకరి, ప్రొద్దు, రేయి, దెసలు మొదలైన ప్రకృతి వర్ణనలు చేయబడ్డాయి. తరువాతవి మానిసి, మ్రాకులు, గుట్టలు, కడలి, పుడమి అనేవి.

ఈ పుస్తకానికి బొబ్బిలి సంస్థానంలోని హైస్కూలు సీనియర్ పండితుడు విద్వాన్ ములగాడ సూర్యనారాయణశాస్త్రి 'ఉపోద్ఘాతం' రాశాడు. అందులో "ఇందలి కవిత అతిశయోక్తి పొంతకు పోక స్వభావోక్తిచే మనోహరముగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నుండును" అని ఆయన అభిప్రాయపడ్డాడు. ప్రకృతి పరిదృశ్యమానాలయ్యే వస్తు విశేషాలను కవి స్వకపోల కల్పితాలయిన వర్ణనలతో నిర్వచించాడు.

'వేలుపుల గణుతి' అనే భాగంలో సిరిననబోడిని కవి ఇలా వర్ణించాడు.

శా. తల్లీయంచు నిసుంగు లాగున నెడందన్ బత్తిఁ దంచేరుకో
నెల్లప్పుందన వేయుఁ బేళ్ళనగ చాటినట్లు దౌవ్వేగి తా
నుల్లం బారగఁ ద్రోచురూపు పస సొంపొప్పార గ్రోలించు పా
ల్వెల్లిం బుట్టిన రాణి మేల్ చెయిదలం బెగ్రేచుతన్ మామదిన్.

(పు. 3, ప. 18)

'సందెజాము' అనే ఖండికలో—

కం. చీకటి పెనుభూతముపై
సోకిన మాటిన నెడపొడ చొప్పు మొదలుతోఁ
దేఁకులు నీలియడ పొడలఁ
దేఁకువ పుట్టఁ బొడవడిన తెలఁగుననుండెన్. (పు. 50 ప. 268)

చీకటి అనే భూతం పైనసోకిన ఎఱ్ఱని సంధ్యాకాంతులు పుట్టనుండి వెలువడిన నీలిపొడలుగల సర్పాల్లాగా వున్నాయట.

'గుట్టలు' అనే ఖండికలో—

ఉ. ఎండకు గాలికింజడి కొకింతవడిన్ వెలినుక్కతుండె మొం
దొండ జిలుమ్ముపట్టి పొరలూడి పొరిన్ సలియై తఱుంగుచో
గుండల మండలం దొడవి కూడెడు మన్నె ములుండ కట్టుగా
నుండును చీఁలఁట్లతికి యుంచెనుగాక మహీధ్రముల్ భువిన్.

(పు. 79 ప. 424)

ఎండకు, గాలికి, వానకు కొంతఎండి, ఆరి, తడిసి బయటవున్న బండి చక్రపు ఉక్కుతునక చిలుముపట్టి పొరలూడిపోయి, నుసిఐ తగ్గిపోతూండగా, బండిచక్రపు మధ్యభాగంలో చేరిన మన్ను ఎలా ఉండలు కడ్తుందో, అలా భూచక్రం మధ్య పర్వతాలన్నీ వున్నాయని క్రొత్త పద్ధతిలో ఊహించాడు కవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రంథంలో తాను మార్చిన పలువిషయాల్ని గూర్చి కవి ఇలా తెల్పాడు.

తే. పలునెరపులు పల్పోకలు పలుపనులుగఁ
బలుతగులఁ బడ పుడమి బ్రదిమివేరి
కాలికి మలఁకల లంకె చిక్కులు గొలుసు వ
యినముగఁ బరగుఁ బొత్తమందెల్ల యిడియు (పు. 80 పు. 486)

జీవితంలోవున్న అనేక రకాలయిన నేర్పులు, పోకడలు, పనులు, తగలా టాలు, చిక్కులు మొదలయినవాటిని గూర్చి రాశానని చెప్పాడుకవి. కవి అచ్చ తెలుగు రచనలో ఆరితేరినవాడని, అనుభవజ్ఞుడని కావ్యంలోని పద్యాలు, విష యాలు తెల్పుతున్నాయి.

నారాయణస్వామి ఖండకావ్యాలు[37] (1910) :

తి.ప. నారాయణస్వామి సింహాచలంలో స్వామి సేవలో కాలం గడుపుతూ' వాల్మీకి 'రామాయణా'న్ని నిత్యపారాయణంగా అధ్యయనం చేసేవాడు. అందులో తాను ముచ్చటపడ్డ భాగాలను వివిధ శీర్షికలతో అచ్చతెలుగులో ఖండకావ్యాలుగా రాశాడు. ఈయన ఖండికలన్నీ రామ కథాంశ కాలే.

మాయామృగం మరణిస్తూ రాముడి ధ్వనిని పోలిన ఆర్తనాదం చేయగా, సీత హడలిపోయి, లక్ష్మణుణ్ణి అన్నసాయానికి వెళ్ళమనటం, అతడు సీతనూర డించటం 'ఊరడింపు'లో ఇతివృత్తం. ఇందులో 26 పద్యాలున్నాయి ఆర్తనాదం వినటానికి ముందు సీత మనస్సులో ఆలోచన ఇది—

శా. మావీటన్నదోట వాటమగురేమన్నేని జామేడ కా
క్రేవన్ జాదికురాళ పుండె వలకున్ గ్రిందై చొకాటంపునె
త్రావుల్ జిమ్మెడు తమ్మిపూడిగియ చెంత న్జింకఁ గట్టించి యెం
తోవేడ్కన్గమి కాఁడు చూడమని పింతున్ గ్రచ్చుదైవారగన్. (ప. 4)

సీతపరుషాలాడితే, లక్ష్మణుడు అమెను ఊరడిస్తూ రాముడి ఔన్నత్యాన్ని గూర్చి పలికిన పలుకులు లక్ష్మణుడిలోని భక్తినీ, ఆర్తుల నాదుకొనే శక్తినీ తెలుపుతున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చం. అడలకుమమ్మ యింతదన యల్లెఁగదల్ప జగమ్ములెల్లదుం
దుడుకువడంగఁ జేయగలతోరఁపు బీరమునం జెలంగునీ
యొడయని కించు కంతయిన నోటమిగల్గిన గుండులుర్లవే!
కడలియు నెండదేః యడవిగాములుఁ దొల్లిటి జాడలీడవే (ప.12)

చం. అదియునుగాక కాననినునాద వడంకగడించి యన్నకై
కదలినఁ గూళరక్కసులు కంటునవెంతయు మచ్చరించినన్
బొదిమిన బాసచైనిలుచు పోటరిఁగానకఁ గాసిఁజెందెదో
వదినయ! యన్నకున్ సిలుగువచ్చుటదబ్బఱ యంచునమ్ముమా (ప.25)

'ఎదురుకోలు' అనే రెండో ఖండికలో 24 పద్యాలున్నాయి. ఇందులో పంపాతీరాన తిరుగుతున్న రామలక్ష్మణుల్నిచూసి భయపడ్డ సుగ్రీవుడు హనుమంతుని పంపించటం, అతడు ఋషివేషంలో రామలక్ష్మణుల్ని కలవటం, వాళ్ళకు సుగ్రీవ వృత్తాంతం విన్పించి తనతో వాళ్ళను సుగ్రీవుడి దగ్గరకు తీసుకువెళ్ళటం ఇందులో ఇతివృత్తం. మొదటి పద్యం—

శా. పంపన్వాసి తలంపు విన్నతన కున్బావన్నగ్రేశ్వుడాఁ
టింపం జాలుపుతేర్ల మన్నియనిబొట్టె ల్విచ్చుటల్గాంచియా
సొంపుగ్నుత్తుక కొమ్మటెంకి మగఁడచ్పోవచ్చు నవ్వారిగు
త్తింపన్దెమ్మెర కూనమేటియని యాత్తింబిల్చి దానిట్లనున్

సుగ్రీవుడు హనుమంతుడితో ఇలా అన్నాడు.

కం. ఏకతమున నేకతమున
నీ కానకు రాగతంబొ ? యేడ్తెరనెవనిం
జీకాకు నొందఁజేయుదు
రోకాకెవ్వాని మనుతురో కనుగొనెదే. (ప.5)

హనుమంతుడీలాంటి రూపాన్ని పొందాడు.

తే. వలుదసొర బుట్టినొకకేల నలుపు మెఱయు
లాఁత యొకకేలఁజేకొని లాఁతినెఱుఁగ
నట్టినిక్కపు బాసవాల్డిట్ట యనఁగ
దనరు వేసమ్ముఁగొనె నీటి తాతకూన (ప.6)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామలక్ష్మణులకు సుగ్రీవుని పరిచయంచేస్తూ వారికి సహకరించే విధా నాన్ని తెల్పుతూ హనుమంతుడు వారిని తీసుకురావటం ఇలా వర్ణింపబడింది.

మ. కలఁడీగట్టున జెట్టునట్టుగమి లెంకగ్గాఁ జొౌకాయ త్రిచే
నలువౌవాఁడును కోతిరాయఁడు దురానన్మబ్బు రాకూనయిల్
వెలరింపన్నెల పిందు.జేసికొని యోలిన్వాలిపై యోట మిం
దొలఁగంద్రోయఁగ బాసటై నిలుచు జోదున్గోరి మేకారుచున్ (ప.21)

మ. జగముంగంటి నినుంగుతోఁ జెలిమికిచ్చం జేయువారేనియ
జ్జగజెట్టీఁ డొకలెంకయై తనరెనిచ్చల్డోడు నీడౌచు మీ
వగలన్దీర్పఁగలాఁడు నిక్కమని తెల్పంబూననేలన్నఁగ్రో
లగనౌ పానక మెట్టిదంచు నననేలా యారగింపౌనెడన్ (ప. 23)

'మంతనము' అనేది మూడవ ఖండిక. 35 పద్యాలున్నాయి. ఇందులో శ్రీరాముడు వానరసేనతోకూడ సముద్రాన్ని దాటి సువేలాద్రి మీద దండు విడిసినప్పుడు లంకలోని రాక్షస స్త్రీలు తమలోతాము చర్చించుకొన్న విధం వర్ణింపబడింది. ఆరంభంలో—

శా. ఆ మాటల్విని రక్కెసల్మదులలో నారాటమే పారఁ దా
ర్మో మోటమ్ముమలనేది పెన్మిటులతో మున్నాడి కయ్యంబెదేన్
రామార్కోఁదగదంచు దెల్పఁదగు మేరన్జేయఁగా నెంచిమేల్
దీనుమ్ముమవ్వడి జేరిమంతనము లెంతేఁ జేసిరీ తీరునన్ (ప. 3)

అందులో ఒక రాక్షస స్త్రీ తోడివారితో రాముని వీరత్వాన్ని గూర్చి చెప్తూ, రావణుని యుద్ధానికి సిద్ధపడనీయకుండుటయే శ్రేయస్కరమని చెప్పింది.

స్వాగతము

బేసికంటి దొర విల్గొని తుంటల్
జేసి పిన్నపుడె జెట్టి యనంగా
వాసిగన్న పదవాలగు రాముం
డాసి గెల్వఁగలఁడా మన తేఁడున్ (ప. 6)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. మనయేలిక఻ గొని కడలిన్
మునుముంచిన వాలి యనెడు ములుచు నెఱుఁగదే
తన తూపున రాముండా
తన జంపెనటన్నతేఁ డతని గెల్చునటే (ప. 8)

ఉ. కావున నీవజీరుఁ డెసకంబెసలారఁగమన్ను చూలిపై
వావిరి నగ్గలించు వలవంత నడంచుచు రాముదేవేరిన్
వేవఁగలైన కానుకల వేకొని యాతని యజ్ఞదోయికిన్
గ్రేవలనుంచి వేఁడుకొన తేనికిఁ గీడు తొలంగిలగ్గగున్ (ప. 18)

అందుకు ఒక 'ఒంటి కంటి యసుర' (ఏకాక్షి) ఇలా అంది.

మ. దొర యెందున్గనరాని దొడ్డదొర యెంతో వేడ్కనమ్మానిసిన్
మరుపూముల్కుల కగ్గమైవలచెఁ బోమారాద కాజంత కూ
ర్మి రహింప న్దాలి వేల్పురాయునెనయన్మేలై చొకాటంపు బం
గరుకున్దావి యెసంగు నట్టులయి యక్కాచెల్మియింపారదే (ప. 16)

ఈ మాట విన్న ఉష్ట్రిముఖి అనే రాక్షసాంగన అది మన కవమానమని ఇలా చెప్పింది.

మ. పొలబోనంపు తుటారి కత్తియలు వేల్పుంగుబ్బె తల్జిక్కిరా
తలరుం బోదులుఁ బాఁప తొయ్యలులుఁ జెంతంజేరియే ప్రొద్దుఁ బ
న్నులకై యేరక మాని మానిసుల పూవుంబోడి నీకైదుమో
ముల తేడెంచెనటంచు విన్నఁదమ మోముల్వంచ రేరక్కసుల్ (ప. 30)

అప్పుడు మరొకటి మంతనాలు చాలింపుదని అంది.

మ. కలరింక న్మనసాటి తొయ్యలులు లంకంబెక్కు రాబోటులున్
బిలువంబంచి తలంపులన్దెలిపి పైపిలెంచి కయ్యంబులన్
దలకోరాదని యోమెలంగఁదగు వెంటంగాంచుటో సల్పిసి
గ్గులకున్దవ్వగు తీరునన్దిరుగు కీలున్జూడ మేలయ్యెడున్ (ప. 34)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మత్త కోకిలము.

కయ్యపున్దరియాట నిలదెసకంబు మీఱఁగవేగు వా
రొయ్యనన్దిరుగాడు చుండుదురోలి తేడి దివిన్నమే
వ్వయ్యఁజేయఁగ నప్పనంబిడువాడు లాడక మిమ్ముమే
మెయ్యెడన్గన నౌనొయించుక యేర్పరించి తొలంగుడీ మిమ్ముమే
మెయ్యెడన్గన నౌనొయించుక యేర్పరించి తొలంగుడీ (ప. 35)

ఇలా కవి యుద్ధకాలంలో స్త్రీ సహజ భయాన్నీ, ప్రజలమానసిక స్థితిని చక్కగా వర్ణించాడు. తనకాలంలో మొదటి ప్రపంచయుద్ధంపట్ల ప్రజల భయాన్ని ఆయన గమనించివుండాలి. నారాయణస్వామి కవిత్వం సరళంగా భావాలను సున్నితంగా వెలార్చేట్టువుంది.

తెలుగు పొలుపు (1930)[38]

తెలుగు నుడుల పొలపును పుణికి పుచ్చుకున్న అచ్చతెలుగు కావ్యమిది. రచయిత నిడదవోలు వెంకట్రావు. దీంట్లో 'తెలుగుతల్లి', 'తెలుగుకైసరి', 'తెలుగుకబ్బము', 'తెలుగుకైత' అనే నాలుగు ఖండికలున్నాయి. వెంకట్రావు కాకినాడ కళాశాల పండితుడుగా వున్నపుడురాసిన వాక్యమిది. వాఙ్మయోద్ధారకులు వావిళ్ళ వేంకటేశ్వర శాస్త్రులు దీనిని మొదటగా ప్రకటించారు.

కవి 'తెలుగుతల్లి' గూర్చి ఆరు పద్యాలురాశాడు. అందులో రెండో పద్యంలో

ఉ. కానగరాని పేర్మిఁదనకమ్మని పాలను రంగరించి పూఁ
దేనియ యుగ్గుఁబట్టి తమిదీరఁగ జాజుల తొట్లబెట్టి జో
జో ననుగన్నతండ్రి యని జోదగు కోయిలపాట పాడుచున్
తానయి పెంచునా తెలుఁగుతల్లిని గొల్చెద నెల్లవేళలన్ (పు1. ప. 2)

అని తన మాతృదేశభక్తిని ప్రకటించుకున్నాడు.

'తెలుగుకైసరి' అనే ఖండికలో 21 పద్యాలున్నాయి. అందులో మొదటి పద్యంలో,—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చం. ఎడములనాఁగి సూదిమొనకించుక చోటిడరాక యెక్కటన్
కడలకు నొత్తిగాలివలె కంటికినందక మింటి పోలికన్
నిడివి వెడల్పులేని యొకనిండు తనర్పున నొప్పు వేలుపుం
బొడవులెఱుంగనట్టి నెఱపోఁడిమిఁ దెల్పిరి తెల్గుకైసరుల్ (పు.2 ప.4)

అని కవిత్రయాన్ని శ్లాఘించాడు కవి.

ఇంకా—

ఉ. మున్నుడి పెంపు లెల్లమును మున్నుడి వోవని వేల్పు బాసలో
వన్నెల చిన్నెలం దెలుఁగు వాడికఁగాఁగ నొనర్చి రింపుగా
క్రొన్ననఁ గొమ్మ చేవ నాడగూర్చిన వారలు మేలి తెల్విచే
కన్నడ గించు వానినెద కన్నడిఁ జూపిరి తెల్గుకైసరుల్ (పు. 5 ప.)

అంటూ ఆయా కవుల ప్రత్యేకతలు చాటుతూ, అచ్చతెలుగు కవులు సంస్కృత సాహిత్యంలోవున్న పోకడలన్నీ తెలుగు భాషలోకి తీసుకవచ్చి, ఇది ఏ భాషకు తక్కువ కాదని నిరూపించారని కవి అచ్చతెలుగు కవులను స్తుతించాడు.

'తెలుగు కబ్బము' అనే ఖండిక పదకొండు పద్యాలు, 'తెలుగుకైత'లో ఒక సీస పద్యం వుంది.

తెలుగు పాకం తెలిసిన కవిగా, 'తెలుగు పొలుపు' కావ్యం వెంకట్రావును కవి లోకంలో నిలుపుతుంది.

ఊ) పద్యకావ్యాలు - ద్విపదకావ్యాలు

వేల్పుమాట (1929)[39]

ఆదిభట్ల నారాయణదాసు 'భగవద్గీత'ను స్వేచ్ఛగా తెలుగులో సంతరించిన కావ్యం 'వేల్పుమాట'. గీతా ప్రాధాన్యాన్ని వివరిస్తూ కవి 'వేల్పుమాట వివరము' అనే ఆరు పేజీల ఉపోద్ఘాతాన్ని రాశాడు. అందులో "వేల్పుమాట కంతకున్నిగ్గోప్పే కదా! ఓర్పు కలవారి కొండొరులతోఁ బొందుకుదురును. పొత్తున్నవారికిఁ దరిపి కొనసాగును. చదువురాతలన్నియు నోర్పులేని వారిపట్లఁ గీడులే" అని జీవితంలో మానవుడికి సహనం ముఖ్యమనీ, దానికి భగవద్గీతతోడ్పడుతుందనీ కవి చెప్పాడు. ఇలాంటి వేదాంతాలు అందరికీ పట్టవనీ, కొందరైనా తన గ్రంథాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆదరిస్తారని చెప్పాడు ఆయన; "నాతోటి పాటి పలుపురకే నావ్రాత సరిపడక పోవచ్చునుఁ గాని నాకంటె చవిగలవారికి నా తలంపులు కొంత సంతసము కలిగింపవచ్చుననుకొనెదను".

కష్ట సమయంలో మానవుడికి ఓదార్పు కలిగించే ప్రశ్నా ప్రక్రియను కూడ ఈయన తన గ్రంథంలో చేర్చాడు. చివర నోటులో "ఇరువదేడంకెలలో నెద్దియైన నొక యంకెను తలంచుకొని ఈ వేల్పుమాట పొత్తములో నెద్దియైన నొక పెడ తెఱచి మీదనుండి క్రిందివరకు లెక్కింపబడిన యిరువదేడు బంతులలోఁ దాఁదలచిన యంకెగల బంతి చదువుకొన్నపుడు తాననుకొన్న పని యేమగునో తప్పక తెలియగలదు". ఈ ప్రశ్నా విధానం భాగవత రామాయణాల సాయంతో శుభాశుభాల్ని తెలుసుకోవటం ఇప్పటికీ వాడుకలో వుంది. రెంటాల వెంకట సుబ్బారావు 'అదృష్ట దీపిక'నీ పద్ధతిలోనే కూర్చాడు.

కవి తన గ్రంథంలో కృష్ణార్జునుల పాత్రలను మాత్రమే తీసుకున్నాడు. 'భగవద్గీత' లోని అధ్యాయాల్ని, శ్లోకభావాల్ని యథాతథంగా తీసుకోలేదు. 'అందిక', 'పొందిక', 'అబ్బిక', 'మచ్చిక', 'ఎమ్మిక', 'నమ్మిక', 'కోరిక', 'చేరిక' అనే ఎనిమిది భాగాలుగా గ్రంథాన్ని విభజించి, 'భగవద్గీత' భావాలే కాక తాను చదివిన ఇతర వేదాంత గ్రంథాల భావాన్ని కూడా వివరించాడు కవి ఈ 'వేల్పుమాట'లో 'అందిక'లో ఇలా ఆరంభించాడు కవి.

గెల్పు. దారితోఁచకున్న, తన బత్తునునకు మంచి
నెరవు దెల్పునల్లి వేల్పుమాట
వినుము వెల్లడింతు, వివరించి తగులము
తెగులు మాన్చు వెజ్జ జగము నొజ్జ

తరువాతి కావ్యమంతా మంజరీ ద్విపద (బడి) లో సాగించి.

బడి. తనకు హాయిన్గోరి - తనతోటిపాటి
తగిన వారలు నొంపఁ - దరికొనలేక
నేరుపు మగఁటిమి - నెనరు నాయముల
వాసికెక్కిన మగ - వాఁడు కేల్మోడ్చి
విన్నవించెన్దన - వేల్పుతో నిట్లు

•••

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ములుచనై మూన్నాళ్ళ - ముచ్చట బ్రతుకు
పొడిగించు కొనలేని - పోనితంటాలు
గొనఁ జాల నెత్తురు - కూడునాకేల
మగవారల నడంచి - మగువల యుసురు
పోసికొనుట యొక - పోటరితనము
...

అంటూ విషాదయోగంలో వున్న అర్జునుడితో వేల్పుమై దువ్వి ఇలా అన్నాడు.

బడి. ఓ నిండు మగవాఁడ - యోపోటుబంటు
ఆడంగి తనమెట్టు - లబ్బె నీకిపుడు
పెద్దల పరువెల్లఁ - బెంటలోఁ గల్పి
పేరిలఁ జెడఁగొట్టి - పిరికివై నావ
నింగినేలల రెంట - నీ కెదురేది

అంటూ-

బడి. అంతయున్దెలిసిన - యట్లు పల్కెదవు
కటకటపడెదేల - కల్ల యిబ్బంది
ఎఱుకువ గలవార - లేది యెల్లైన
దల్లడిల్లరు బిగి - దప్ప రుల్లముల
నేను నీ నేబోదు - లెల్ల నిక్కముగ
నొక్కపోలిక మాఱ - కుంటి మెప్పటికి
పసితనమున్నిండు - పాయము ముదిమి
వలె మనకున్మేను - వచ్చుచుంబోవు (పు. 8)

అని ఒడంబరచ ప్రయత్నించాడు.

'పొందిక'లో అర్జునుడు

బడి. నవ్వించి తేడ్పులో - నన్న బ్రమౌర
నిండు తన్వింబొంది - నెమ్మేనుమఱచి
తనకంటె వేఱొండు - తలఁపనిజోగి
యులుకునాపలుకునా - యొరులకుమంచి
చెడ్డలు నీవలెఁ - జెప్ప నామనవి
యాలించు నాసంది - యంబయ్యోనెల (పు. 10-11)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంటూ—

బడి. ఏ తలంపున్లేక - యేపనిచేయఁ
దొడరుటకున్దారి - తోఁచదెద్దియును
నీపలు కొక్కటే - నీ యెఱుఁగలేక
పొగలెదు నన్నెటు - ప్రోచెదో వేల్ప (పు. 11)

అని ప్రాధేయపడ్డాడు. అందుకు కృష్ణుడు

బడి. నీయింటి మరియాద - నెరపుటకన్న
నీవు చేయఁదగు ప - ని యేదియు లేదు
మరియాద నడిపెడు - మంచిమానిసికి
దనయంత గోరిన - తన్విచేకూరు
తెలియవలసినదె - ద్దియు లేదుకాని
బ్రతుకెట్టు లోకుడు - వకదీరదబ్బ
ఏది యెట్లయినఁగా - నిమ్ము నీవారు
నడచిన త్రోవనే - నమ్మి కన్పొమ్ము (పు. 18)

అని కర్తవ్యాన్ని బోధించాడు.

చివర 'చేరిక'లో—

బడి. నడఁకువ మిగుల - మాఱాడని వాని
నన్నియెఱిఁగి యెట్ల - నట్లున్నవాని
దనకూర్మిబత్తునిఁ - దనలోనఁజేర్చి
యేలుచునుండెహోఁ - యిగనల్లవేల్పు
విన్నవించితినల్ల - వేలుపుమాట
తనర నారాయణ - దాసుడనిట్లు (పు. 80)

అని 'వేల్పుమాట'ను దాసు పూర్తిచేశాడు. గ్రంథంలో నాటు తెలుగులో జీవాత్మ పరమాత్మలనే భేదాన్ని, ఆ భేదాన్ని తొలగించుకొనటంలో జీవాత్మ పరమాత్మను చేరటాన్ని కవి వివరించాడు. చీకాకులలో వున్న మనిషి చదువుకొని ధైర్యం చిక్కబట్టుకోవటానికీ జీవయాత్రలో దారి చూపటానికి తర తమ భేదాలు లేకుండా అందరికీ ఉపయోగపడేట్టు రాసినట్టి గ్రంథం ఈ 'వేల్పుమాట'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అచ్చ తెలుగు పలుకుబడి (1929)

అచ్చ తెలుగు పలుకుబడిని గూర్చి ఆదిభట్ల నారాయణదాసు వర్ణనాత్మకంగా పదకొండు పుటల్లో, నూట పద్నాలుగు ద్విపదల్లో రచించిన లఘు కావ్యమిది. అచ్చ తెలుగు స్వరూప స్వభావాలు ఇందులో వర్ణింపబడ్డాయి. వృత్తాన్ని కూడ తెలుగులో అనువదించి కొత్తపేర్లు పెట్టే నారాయణదాసు ద్విపదను 'బడి పద్దెము' అన్నాడు.

తెలుగు సామెతలు, నానుడులతో తన భావాన్ని సూటిగా, గుండెకు హత్తుకునేట్టు చెప్పటం కవి ప్రత్యేకత. ఉదాహరణకు

బడి. తీయన మెత్తన తేఁట తెల్లంబు
నుడులలో నచ్చ తెనుంగు నయంబు
వాడుకన్దొలినాడు పల్కులన్దప్ప
మఱి లేదు మానిసి మాటల గొప్ప
అచ్చ తెలుఁగు వార లచ్చ తెనుంగు
తెలియని యెడ వారి తెల్వి దొసంగు
తేట తీయని యచ్చ తెలుఁగు రాకున్న
తెలియు వారికెద్ది తెలియుట సున్న
ఉట్టి కెగుర లేక యుఱుకునా మింట
తన్నెఱుంగక యొరన్దా గనునంట
తాబొత్తిటన్విన్న తన తల్లి పాట
తెలియ జాలకికెట్లు తెల్పుఁ బైమాట
తిన్నగాఁదన యిల్లు తెలియని బోసి
చుక్కల నెటు గడించున్గను మూసి
అందతెగ్గినమాట లాడిన బర్వు
బయలగునవి వింతపల్కు నచ్చెర్వు
...

పొత్తిటి పాట, తన యిల్లు చక్క బెట్టుకొనకుండుట, ఉట్టి కెగురలేనమ్మ తన్నుతానెరుగ కుండుట మొదలైన జాతీయాలతో కూర్చిన ఈ గ్రంథంలో పేరులోనే కాక, వాడిన భాషలోను అచ్చ తెలుగు పలుకుబడి అడుగడుగున కన్పడుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మద్దుకత (1933)

మంగిపూడి వేంకటశర్మ రచించిన ఈ కావ్యం తొలుత 'భారతి' లో ప్రచురింపబడింది. 1933 లో ఆంధ్ర పత్రికా ముద్రాణాలయంలో పుస్తక రూపాన ముద్రింపబడింది. దీనికి 'తొలిపలుకు' రాసిన గన్నవరపు సుబ్బ రామయ్య "తెలుగును సంస్కృతము నుండి విడదీయ వలసినదని ఈనాడు తెలుగువారు పట్టుదలతో కోరుచున్నారు. కోరదగిన కోరవలసిన కోరిక అది. కాని తెనుగు జాడ దప్పిన తన పదముల పాటును వడిగా చక్కదీసికొని ఒంటిమెయి నిలువజాలిన గాని సంస్కృతము చుట్టరికము నుండి విడివడ జాలదు. ఈ గుట్టును మనమున బెట్టుకొని నేటి కవి కుమారులు వేంకటశర్మ కవివలెనే తెనుగుదనముతో నొప్పులొలుకు తెలుగు పుస్తకములను రచియించి తెలుగు తల్లి నలంకరించి ఆమె బానిసతనమును రూపుమాపవలెను" అని అన్నాడు. కాని సంస్కృత సంపర్కం ఆదినుండి అచ్చ తెలుగు కవులు బానిసతనంగా భావించలేదు; సంస్కృతం తెలుగు భాషకు సౌష్ఠవం కూర్చినట్టు గానే భావించారు. 'అచ్చ తెనుంగుఁబద్దె మొకటైనను గబ్బములోననుండినన్ హెచ్చని యాడుచుందురది ...బొత్తమెల్ల నిట్లచ్చ తెనుంగు నన్నుడవ నందుల చంద మెఱుంగువారు నిన్ మెచ్చరొ, యబ్బురంబనరొ...' అని తెలగనాదులు అచ్చ తెలుగు రచనల్ని ప్రోత్సహించారే కాని, సంస్కృత భాషా సంబంధాన్ని నిరసించలేదు; ఆ పైన ఇతర భాషా సంపర్కాన్ని బానిసతనంగా భావించ లేదు. పైగా అచ్చ తెలుగు కవులు అన్య దేశ్య పదాల్ని గ్రహించి కావ్యాలు రాశారు. కొత్తదనాన్ని చూపటానికే అచ్చ తెలుగు ప్రక్రియను కవులు చేపట్టారు కానీ, ఇతర భాషల గాలి తగలకుండా తెలుగును దూరంగా తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో కాదు.

'ప్రశంసాలేశము'తో బులుసు వేంకట రమణయ్య "జాతి మతాచారము లతో సంబంధము లేని యిట్టి యుత్తమ ధర్మము నొక యదార్థ చరిత్రముతో మేళవించి శ్రీ మంగిపూడి వేంకటశర్మ గారు 'మద్దుకత' అను చిన్న గ్రంథము నాంధ్రలోకమున కర్పించుచున్నారు." అని రాశాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ 'యదార్థ చరిత్ర'మిది. ఒక ఎలుకకు ఇద్దరు భార్యలు. అతడికి చిన్న భార్య అంటే ఎక్కువ మక్కువ. ఒకప్పుడామె ఎలుక చెప్పటానికి బయటకు వెళ్ళినప్పుడు పెద్ద భార్య భర్తతో సవతి మీద లేనిపోని కొండాలు చెప్పి ఆమె సతీత్వానికి కళంకం కల్గిచ్చేట్టుగా అతన్ని నమ్మించింది. అతడు చిన్న భార్యను తిట్టరాని తిట్లు తిట్టాడు. తన పాతివ్రత్యాన్ని ఋజువు చేసుకోటానికామె 'తప్తమాషక పరీక్ష' నిచ్చి జయం పొందుతుంది.

'తప్తమాషక పరీక్ష' అంటే అగ్నిపరీక్ష లాంటిది. 'మడ్డు' అంటే తప్తమైన అయఃపిండం. లోహాన్ని కాల్చినప్పుడు అందులోని మాలిన్యం తొలగిపోతుంది. అలాగే సతీత్వానికి నింద కలిగినప్పుడు, తప్తలోహాన్ని పట్టుకుంటే, పతివ్రతకేం ప్రమాదం జరుగదు. నింద తొలగిపోతుంది. ఇలాంటి అగ్ని పరీక్షలు ఆచారంలో వున్నట్టు 'రామాయణం', ఇంకా ఇతర జానపద గాథలవల్ల తెలుస్తోంది. అంతేకాక పింగళి సూరన 'ప్రభావతీ ప్రద్యుమ్నం'లో సూర్యోదయ వర్ణనలో ఈ 'తప్తమాషక పరీక్ష'ను ప్రస్తావించాడు.[40]

కావ్యంలో ప్రధాన రసం ధర్మవీరం. వీరగాథలు సామాన్యంగా ద్విపద ఛందస్సులో వుంటాయి. ఈ గాథలు ఈ ఛందస్సులోనే రసావహములై వుంటాయి. అందువల్లే వేంకటశర్మా దీన్ని మంజరీ ద్విపదలో రాశాడు. ఈయన కవిత్వానికి మచ్చుతునకగా 'సవతుల జగడం' ఇలా వుంది.

ద్వి. మగడు నిన్నెచాల మరిగినాడనుచు
ఇంతగా త్రుళ్ళింతలేలనే సవితి!
మగవారిమక్కువల్ మగవారి చెలిమి
మగవారి పగలు నమ్మరాదుసుమ్మ !
పడుచుదనంబు లెప్పుడు నిల్వబోవు
చక్కదనమ్ములో సతములు గావు
అవిరెండుపోయిన యవలపూబోండ్ల
వగలునొద్దికలు గవ్వకు చెల్లఁబోవు
తనివి బాలలఁ గన్నతల్లి యౌదాఁక
మగవారు లాలించి మాటలాడుదురు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సకులమై జిగిబిగి సడలెడుదాఁక
పురుషు లనుసరించి బుజ్జగించెదరు
నేటి బోగాలెల్ల నిత్తెముల్‌గావు
నేటి సుకమ్ములు నిత్తెముల్ గావు
నేటి నెయ్యమ్ములు నిత్తెముల్ గావు
వనిత తానెంతటి వగలాడియైన
మగువతానెంతటి సొగసుకత్తైన
చాన తానెంతటి చతురురాలైన
మదతి తానెంతటి మాట వారైన
మిడిసి రాలఁగరాదు మినుమన్ను మఱచి (పు. 9,10)

ఇలా చక్కని ధారాశుద్ధితో దేశీయేతివృత్తంతో సాగుతుంది ఈ కావ్యం.

ఋ) పద్యకావ్యాలు - శతకాలు/స్తుతులు

ఖశిరకరివేల్పు శతకము (1710)

ఈ సీసపద్య శతకాన్నిరాసింది వైదరసు అప్పయ్యకవి. ఇది శృంగార శతకం. 136 సీసపద్యాల వ్రాతప్రతి లభించిందినాకు.[41] కావ్యంలో రాధను ప్రౌఢనుచేసి పచ్చిశృంగారంతో వర్ణించటం వల్ల రాధకృష్ణులు కినిసి కవిని గుడ్డివాణ్ణిగా చేశారనీ, ఆపైన 'వేంకటేశ్వర శతకం'లో అలమేల్‌మంగాదేవిని ముగ్ధగా వర్ణించటంవల్ల కవికి కళ్ళువచ్చాయనే ఒక ఐతిహ్యం వున్నట్లు వల్లూరి సూర్యనారాయణ పంతులు రాశాడు.[42] అప్పయ్యకవి రచన 'ఉపమాక వేంకటేశ్వర శతకము' 1881లో విశాఖపట్టణంలోని 'ప్రబంధకల్పవల్లి'లో ప్రకటింపబడింది. పాయక రాజమౌళికి అంకితమైన సీసపద్య శతకం ఇది

'ఖశిరకరివేల్పు శతకం'లో పద్యాలిలా వున్నాయి.

సీ. జిలుగు బుతేదారు చీరెపై నవరంజి
ఘంటల మొలనూలు ఘల్లురనగ
రవికాంతి హవళించు రవికె సందిలిబాజు
బందులు జన్మొ్మసలంది యాడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాపట జేర్చుక్క పచ్చలబందులు
పొదలుచు నుదుటిపై గదలు చుండ
రతనాల బేసరి జాను కెంపుబులాకి
యాణి ముత్తెపు నత్తు హవుసు మీర
కొదమ తుమ్మెద గుంపునదలించు కీల్జడ
యరవిరిపాన్పుపై బొరలు చుండ.

తే. వలపు లీడేర కళలూర వగలుమీర
నడుము జవ్వాడ పిరుదు లానంద మొంద
సరసముగ రాధ యుపరతి సలుపు వేళ
సోయగం బెంత సౌరెంత సరసమెంత

వెరగుపడు కొంతనొక కొంత వెరపు కొంత
చిరు చెమట లెంత శ్రమ కొంత సిగ్గు కొంత
దాని వగలెన్న వాణీశుకైన దరమె
ళశిర కరి వేల్ప పసిడి దువ్వలువదాల్ప.

గ్రంథంలో ప్రతి పద్యంలోని ఎత్తు గీతానికీ ప్రత్యేక సంఖ్య ఇవ్వబడింది. ఉప సంఖ్యగల పాదాలు గీతాలు.

౧. యెరుక లేకొక వేళ నీటుగా నిలుచున్న
కలువ దొలంగు నున్ దొడ బెడంగు
ముడిగొల్వ కొకవేళ తడియార్ప నిలుచున్న
పిరుదుల సందు పెన్నెరుల రంగు
సొమ్ము లేకొక వేళ యెమ్మెగా నిలుచున్న
మిసిమి చెలంగు నెమ్మెయి వెలుంగు
రవికెలేకొక వేళ హవుసుగా నిలుచున్న
పయ్యెదకొంగు గుబ్బల మెరుంగు

౨. 1. ఛళధళ ధళలు తన నిగన్ నిగులు తన చక చకలు
తసతశతతల తన ధగధగలతనని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. కదిశి యెట్లోర్తుయద పిదప రాధ
గనిగల పనచకచకల గదిసి యిట్లు

3. రాధవగ గన్న మది నిలుపరాదు రన్న
వెతలరిపెరాధ యవయవద్యుతులు నిన్ను

4. ఛశిర కరి వేల్ప పసిడి దువ్వలువతాల్ప.

౩. సొగసుగా నును కురులెగ దువ్వికట్టున
తళుకు బంగరు జరీతాడు చలగ
యెల నెలగల చన్ను లెన్నునెన్నుదుటిపై
జిలుగు కస్తురిరేక చెలువుమీర
నాడికెమై చెవుల నొప్పెడు నుప్పాశి
చౌకట్ల తెలిడాలు చౌకళింప
గుదిగూర్చి యెదజేర్చుకొనెడు గుప్పెడు కళ్ళు
బంగారు గొలుసుల రంగులీన

౪. సరిగె పనికట్టు హొంబట్టు చల్లడంపు
డంబుగనుపింపరుసారు డంబుకాశ
చెరగులల్లాడ పచ్చు నీయొరపయారె
ఛశిర కరివేల్ప పసిడి దువ్వలువ దాల్ప

౧౨౯. పక్కలో పవళించి పదముపై హవళించి
అచ్చోట గదియించి హాసు మించి
బిగి గుబ్బలానించి బిగియ సందొనరించి
పెదవి కెంపులు నించి బెదరణంచి
మోవిచ్చి తేలించి ముద్దాడి లాలించి
మున్నుగా గదియించి మోహరించి
నాలింగనంబులు నప్పుడు గావించి
హాసుమీరగ వేగ నతిరయమున

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౧౩౦. వేగనభిముఖమై మరసి విముఖమగుచు
భ్రమణ మొనరించి రమణ పరాకటంచు
మెరపులో వ్రాలు నీమేను యోరలెల్ల
యింక నొకసారి దయసేయ వే యొయారి
భళిర కరివేల్పు పసిడి దువ్వలువదాల్ప

ఇందులో చివరి సీసమిది—

౧౩౭. అందంద యగిసి వుయ్యెలలూగ రాగిడి
నెలవంక పైపైన జెలగుచుండ
కడువేడ్క బిళ్ళలజడ బెడంగు పిరుందు
తడబడ తొడలపై హవుసు గుల్క
మెరుగు మెరుంగు బంగారంపు బాజుబం
దులు చీలి చెండ్లందు దుమికి దెలుప
మగరాల నిగనిగన్నిగలు చెక్కులపైన
కమ్మ జాజులపాట యెమ్మె జూప

౧౩౮. ఆణిముత్యంబులా కధరమున జెలగ
కంకణంబులు కలహంస గతులు మ్రోయ
సుదతి రతిసేయ మొలనూలు రొదలుసేయ
భళిర కరివేల్పు పసిడి దువ్వలువ దాల్ప.

ఈ శతకంతోపాటు 'లావణ్యసీమ', 'కలువాయి', 'కాంతాలలామ' కవి చౌడప్ప శతకాల్ని చేర్చి శృంగార శతక సంపుటంగా కాపీ చేయబడింది. కవితా విషయంలో గొప్ప కావ్యమైనా, మనసుకు అనారోగ్యం కలిగించే రచన ఇది.

త్రిశిర గిరీశ శతకము[43] (1900)

ఈ శతక రచయిత తి. సు. మురుగేశన్ పిళ్ళై వడగరై. కందపద్య శతకమిది. మొదటి యాభై పద్యాలు మిశ్రాంధ్రంలోనూ, తరవాత యాభై పద్యాలు అచ్చ తెలుగులోను రాయబడ్డాయి. యాభై తొమ్మిదో పద్యంలో శతకాన్ని గూర్చి కవి ఇలా చెప్పాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. మినుసిక పన్నెలు తలమల
యునికి జొహారొడ్డ మోము నుత్తరిడింగి
ళ్ళన దుక్కణ బెంకణ మిడి
తిని మనుపుము చెంగనాలు త్రిశిర గిరీశా.

'తలమల' అంటే శిరగిరి; త్రిశిరగిరి అంటే తిరుచానూరట. అచటి శివుని గూర్చిన శతకమే త్రిశిర గిరీశ్వర శతకము.

ఇంకా అచ్చ తెలుగు పద్యాలిలా వున్నాయి.

కం. వలమురి దాలుపు నలువయు
వెలి గౌరవ జీరులిచ్చి వ్రేపుడు లెలమిం
గొలువ మునిమాపు పుత్తడి
దెలిడాలోల ముగునయుఁ ద్రిశిర గిరీశా. (ప. 51)

కం. ఆలుం బైకము బిడ్డలె
మేలంచును నీదు తమ్మి మెట్టల దలఁపం
జాలని నన్ బెంద్రోవం
దేలగ నెటుసేయ గలవా త్రిశిర గిరీశా. (ప. 63)

కం. తర మెరగని దొర లందఱిఁ
బరికించుచు లేచి కొలిచి బ్రతుకు గనక వే
సరి వనట కదలి మునుఁగకఁ
దిరము గనిన్ దలపఁ జేయు త్రిశిర గిరీశా. (ప. 82)

శతక రచనా కాలాన్ని ఈ క్రింది పద్యంలో కవి సూచించాడు.

కం. మున్ను నల్లద్రావుఁ డేటన్
మిను మణి విలందు నాడు వింటికి నేగన్
గని వనరి పొగలు చుందును
డిని దీపుస మొదవఁ దలఁచి తేటిలి నిటులన్

రాక్షస సంవత్సర ధనుర్మాసారంభంనాడు రాసినట్లు చెప్పుకొన్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలాగే తన నివాసం—

కం. నాకున్ జనన స్థలము పి
నాకియుఁ ద్రిశిరాఖ్య దనుజనాథుని కోర్కుల్
వీకనిడి గ్రావ రంగము
జేకొని త్రిశిరః పురంబుఁజేరి వసించున్ (ప. 6)

అని చెప్పుకొన్నాడు.

కవి శతకాంతంలో అష్టవిధకందాన్ని కూర్చాడు.

గర్భ ప్రథమకందము :

[1]తలఁతును [2]నెలిడాల్ నిలుపున్
[3]దలనెల నిలుపుని [4]వెలిమల తలగలు నెలపున్
[5]నిలుపునిఁ [6]దలజాల్ బలియుని
[7]నెలగలు గలుగను [8]బలుకులు నెలవున్ గలయన్.

పై పద్యంలో సంఖ్యలున్న చోటినుండి వేరే కందపద్య మేర్పడుతుంది. అలా మొత్తం 8 కంద పద్యాలేర్పడుతాయి. మొదటి పద్యానికి అర్థమిలా ఇవ్వ బడింది.

నెలడాల్ = చంద్ర జోతివంటి కాంతిగల, నిలుపున్ = ఒడలుగలవానిని, తల = తన శిరస్సునందు, నెల = అర్ధచంద్రుని, నిలుపున్ = నిలిపిపెట్టు కొన్న వానిని, వెలిమల = రజతాద్రి యొక్క, తలకలు = శిఖరమును, నెలవున్ = వాసస్థానముగా గలవానిని, నిలుపుని = దానొక్కడే కాలము గర్మములుఁ దలఁగి నిలుచు వానిని, తల = శిరస్సునందు, జాలు = గంగను దాల్చిన, బలియుని = వీరుని, పలుకుల = సకల భాషలకును, నెలవున్ = స్థానముగానుండు పరశివ మును, నెలగలు గలుగన్ = ఇహమందు ధర్మాచరణమునకు దోడుగానుండు సంపదలు నాకు సిద్ధించుటకును, కలయన్ = అద్వైతముగా గలసికొనుటకు, తలతున్ = ధ్యానింతును.

ఈ కవి తమిళుడైనా తెలుగులో చక్కనిధార నలవరచుకున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చక్కట్ల దండ (ఆగస్టు, 1894)

లౌకిక నీతుల ఈ సీసపద్య శతక రచయిత దాసు శ్రీరాములుపంతులు. 'పీఠిక'లో "ఈ చిన్న పుస్తకము పేరు 'చక్కట్ల దండ'. ఈ పేరు అచ్చ తెలుఁగు మాటలతో కూర్చబడినది. సంస్కృత పదములు అనగా తత్సమములు చేరకుండా ఈ గ్రంథము వ్రాయనైనది. కావున దీని పేరును అట్లుగానే యుండుట యుత్తమమని యేర్పరుపబడినది. చక్కట్లు = లౌకిక నీతులు. దండ = మాలిక. కావున లౌకిక నీతిమాలిక అను అర్థమిచ్చుచున్నది." అని రాశాడు కవి. శతకంలోని మకుటం 'అని పలుకు దాసురాము డిట్లచ్చ తెలుఁగు కబ్బమందము నిండఁ జక్కట్ల దండ'. శతకాన్ని సులభశైలిలో రాయటమేగాక లోకానుభవంలో వున్న వస్తువుల్నీ, గుణాల్నీ ఉదాహరణాలుగా ఇచ్చాడు కవి. స్వభావ విరుద్ధాలైన దేవతాపిశాచాదులు దృష్టాంతరాలుగా తీసుకోలేదు. మొదటి పద్యంలోను చివర 115 పద్యంలోను మంగళాచరణముగా దేవతల ప్రసక్తి వుంది. శతకాన్ని క్రీ.శ. 1894 ఆగస్టు, జయ సంవత్సర శ్రావణ శుద్ధ ౧ నాడు ఆరంభించి శ్రావణ బహుళ ౫ జయవారంనాడు రెండు ఝాములకు ముగించాడట కవి. అంటే 20 రోజుల్లో కవి శతకాన్ని రాశాడు.

'చక్కట్లదండ'లో కవిత్వం ఇలావుంది.

సీ. సిరికి బొమ్మన్చి మచ్చికసేయు నిచ్చలు
  వెన్నుండుఁదావేల్పు వేలుపయిన
మిన్నేటి చెలినెత్తి మీదఁ బెట్టుకమోచు
  ముక్కంటి జేజేల ముదకయయిన
పలుకు వెలఁది నోటఁబట్టి ముచ్చటలాఁడు
  బెమ్మ దాఁదెలుగంటి పెద్దయయిన
కలువకంటుల గద్దెఁ గదలనీ కాడింద్రు
  దెసరేండ్లు బాసవాల్దిట్టులైన.

తే. కస్తిరాసీక నిల్లాండ్రఁగాచు వారి
యింట సేమంబు దబుగకయుంట నిజము
అనిపలుకు దాసు రాముడిట్లచ్చ తెనుఁగు
కబ్బమందము నిండఁ జక్కట్లదండ. (ప. ౧)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ. బంగారు బొమ్మకు రంగుఁ బూయగనేల
పేఁడ బొమ్మకుఁ బూయఁ గూడుఁగాక
పాసెంబునకు నూఱుఁ బద్దనంజఁగనేల
చోడఁబలిని నంజఁగూడుఁగాక
పెద్ద మట్టికి గాలిబెట్టుఁ బెట్టగనేల
మేడిమ్రోకకుఁ బెట్టఁ గూడుఁగాక
వెండి గిన్నెకుఁ జింతపండు పుల్కాపేల
వాడి నిత్తడికిడఁ గూడుఁగాక.

తే. వాసిగలవారి కింకొక్క వాసితోడు
వల దలంతికి నెపుడు గావలయుఁగాక
అనిపలుకు దాసురాముడిట్లచ్చ తెనుఁగు
కబ్బమందము నిండఁ జక్కట్లదండ.

లాంటి నీతులేకాక—

సీ. వ్రాతకరణ మెప్డు వ్రాయుచుఁ గూర్చుండ
మేతకరణము దిను రయితు సొమ్ము
మంతరాల్జెప్పుచు మల్లుబొట్లుండంగ
నేగాని దిగమ్రింగు నెల్లు బొట్లు
కూచమ్మ కుండలోఁ గూర్చిబెట్టుచు నుండ
మాచమ్మ తాఁజేరి మాయఁ జేయు
కంపు నోరగు మామ గడియించు చుండగా
మంచి నోరల్లుండు మట్టు పఱచు.

తే. పాటుపడు వారలొక్కయప్పాటు వలన
కడుపు నింపించు కొనుచుంద్రు కడమవారు
అని పలుకు దాసురాముడిట్లచ్చ తెనుఁగు
కబ్బమందము నిండఁ జక్కట్లదండ. (ప. 81)

లాంటి లోకానుభవపు మంచిచెడ్డలను కూడా కవి ఎత్తిచూపాడు. 98వ పద్యంలో గ్రంథసమాప్తి విషయాన్నీ, 99వ పద్యంలో తన గ్రామం తిపాసీల నేతకు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రసిద్ధికెక్కిన 'ఏలూరు' అనీ చెప్పాడు. 100వ పద్యంలో మంగళాన్ని ఆశిస్తూ ఇండియా, ఇంగ్లీషుమాట, వేల్పుబాస, తెనుగు, స్టీమర్లు, రేల్రోడ్లు, హైస్కూళ్ళు, డార్విన్‌థీరీ, థియోసఫీ, నేషనల్ కాంగ్రెస్ మొదలగు వాటిని చెప్పి 'విక్టోరియా రాణి గెలుచుగాత' అని ముగించాడు.

కేశేల మేలువాని మేటి యింపునిట్ట (1900)

పోతాప్రగ్గడ కృష్ణమూర్తి రచించిన అచ్చతెలుగుస్తుతికావ్యమిది. జగద్గురు శంకరాచార్యుల 'శివానందలహరి' కనుకృతి ఈ గ్రంథం. కవి గ్రంథాలనన్నిటినీ సరిచూసిన విద్వాన్ ములగాడ సూర్యనారాయణశాస్త్రి 'ఉపోద్ఘాతము'లో "వీరు చాలావరకు శ్రీ శంకరాచార్య విరచితమగు శ్లోకాభిప్రాయమును బాగుగా పరిశీలించి యచ్చతెనుఁగు నుడుల వెలువరించిరి. ఆంధ్రీకరణము నారికేళ పాకము వలెతోచినను, నోపికతో పరిశీలించినపుడు మాత్రము భక్తిరస సంప్లావితమై హృదయంగమముగ నుండకపోదు" అని అభిప్రాయపడ్డాడు. గ్రంథపరిచయం కావించిన పం. ఆదినారాయణరావు "చర్చవలన ఒక్క పరమార్థము చదువరుల మనస్సునకు తోచవలసియున్నది. అచ్చతెలుగులు లేక శుద్ధాంధ్రములనునవి లాక్షణికులు పారిభాషికముగ నేర్పరచుకొనిన పదజాలమేగాని సర్వజన సామాన్యమున నున్నట్టిదికాదు. ఈ గ్రంథకర్తలలో పాండిత్య ప్రభావద్యోతనమునకై యత్నించువారు కొందరు. శ్రోతలను, పఠితలను అనాయాసముగ నలరింపజేయ యత్నించువారు కొందరు. అచ్చ తెలుగు గ్రంథరచనము మొదటి విభాగమునకు చెందినట్టిది." అని అన్నాడు.

నిజానికి పండితలోకంలో ఇలాంటి అభిప్రాయం కలగటానికి కారణం అచ్చతెలుగు గ్రంథాల్ని పరిశీలించక పోవటమే. ఆ పైన పఠనపాఠనాల్లో లేక పోవటం మరోకారణం, సామాన్యజనానికి పారిభాషిక పదాలలో పనిలేదు. కావ్యం మిశ్రాంధ్రంలోవున్నా, శుద్ధాంధ్రంలోవున్నా కావ్యం అలరించేటట్లయితే అది మిశ్రాంధ్రంలోవుందా, శుద్ధాంధ్రంలో వుందా అని ప్రశ్నించరు. పారిభాషిక పదాన్ని లాక్షణికులే ఏర్పరుస్తారు, సామాన్యజనంకాదు. సామాన్యజనానికి కావలసింది కావ్యంబాగుండటమే. ఇక పాండిత్య ప్రభావద్యోతనానికై ప్రయత్నించటం అచ్చతెలుగుకు మాత్రమే పట్టిన దుర్గతి కాదు. మిశ్రాంధ్ర గ్రంథాలకూ, సంస్కృత మహా కావ్యాలకూ కూడా ఆ గతి పట్టింది. 'ఆముక్తమాల్యద',

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'హర్షనైషధము' చదివిన పండితు లెందరో అందరికీ తెలిసిన విషయమే. 'ప్రబంధరాజ వేంకటేశ్వర విజయవిలాసము' వంటి ప్రౌఢప్రబంధాలు ఎంత ప్రచారం పొందాయో, అనులోమ విలోమాది కావ్యాలు, ద్వ్యర్థి త్ర్యర్థి, చతురర్థక కావ్యముల గతి ఎలాంటిదో, 'ప్రబోధచంద్రోదయము', 'సంకల్ప సూర్యోదయము' లాంటి నాటకాల స్థితి ఎలాంటిదో విజ్ఞులకు తెలియని విషయం కాదు. అందువల్ల అచ్చతెలుగు రచన పాండిత్య ప్రభావద్యోతనాని కన్నటం మొదట తేలిగ్గా, తరువాత ఈ సడింపుతో చేసిన ప్రచారం మాత్రమే. అచ్చతెలుగు గ్రంథాల్ని అధ్యయనం చేసిన వాళ్ళకీ విషయ సుస్పష్టం.

'శివానందలహరి' శ్లోకాలతో పోలిస్తే 'జేజేలమేలువాని మేటియింపునిట్ట' లోని పద్యాలిలా వుంటాయి.

శ్లో. స్మృతౌశాస్త్రే వైద్యే శకునకవితాగాన ఫణితౌ
పురాణే మంత్రేవాస్తుతి నటన హాస్యేష్వ చతురః
కథం రాజ్ఞాం ప్రీతిర్భవతి మయికోహం పశుపతే
పశుంమాం సర్వజ్ఞ ప్రథిత కృపయా పాలయవిభో॥

మత్తకోకిలం.
పాడియా చదువాట పాట పొవళ్ళ మంతులు మందులా
కీడు మేల్వలనా పురాణము కేరుపల్కుల కైతలా
యెడ రాయల మెప్పులేడయదే మెఱుంగని మోటఁగా
పాడుమెల్ల యెఱుంగు దేవర పాటియేపసరంబుతో

శ్లో. కలాభ్యాం చూడాలంకృత శశికలాభ్యాం నిజతపః
ఫలాభ్యాం భక్తేషు ప్రకటిత ఫలాభ్యాం భవతుమే
శివాభ్యామస్తోక త్రిభువన శివాభ్యాం హృదిపున
ర్భవాభ్యామానంద స్ఫురదనుభవాభ్యాం నతిరియమ్.

సీ. ప్రామిన్కుఁ జదువుచేర్పడ్డ యడుపొదయై
జడముడి హవళింపు జానువు నెఱి
పాళ్ళితోఁ దమతమ బతముల పంటయై
మాలిమిఁ దమ బంట్ల మనువుపాల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాడి పంటల యూగి పవట ముజ్జగముల
కడిమిమేల్ పూఁదటి కలిమి నెఱపు
మఱిమఱి తలపుల మఱిమఱి క్రొత్త క్రొ
త్త యెలమి యొనులు తలరుచునెద

తే. గ్రొత్త దోఁచుట లింపులం గ్రోల్చుచుఁదుమ
జోన యెఱుక యందార్చుటల్ జోకపఱచి
యదరు నాసత్తి సత్తిరాయలకుఁ గుదురు
గనొనరించు నీనా యెరిగ యగుఁ గాత.

గ్రంథంలో 31 పుటలున్నాయి. మూలశ్లోకాలతోపాటు అచ్చ తెలుగు పద్యాలు చేర్చబడ్డాయి పుస్తకంలో. తొలుత 'తలంపు'లో

కం. సిరిమగఁడు బొత్తువు మగఁడు
కఱిచేడియ మగఁడు తానకాయాయీము
వ్వురు దేవుళ్ళవఁడాదే
వరనాడెంపు గొనము లెదఁ బలుమఱు నెంతున్.

అని త్రిమూర్త్యాత్మకమైన పరబ్రహ్మను కవి స్తుతించాడు. గ్రంథం చివర

తే. అయ్య శ్రీ శంకరులు పేరియయ్యగారు
మును శివానందలహరి నా మనుసి గదణి
సొగడు సెప్పిరి తెనుఁగు నుడుగులనేన
ది పలికితి నాదణికి నింపుదేర మెంచు.

అని శివార్పణం చేశాడు. ఈ స్తోత్రం సూర్యనారాయణశాస్త్రి చెప్పినట్లు భక్తి రసప్లావితమైనా, నారికేళ పాకంలో వున్నది.

వెన్నుని వేయి పేర్ల వినకరి (1924-27)

'విష్ణు సహస్రనామము'నకు ఆదిభట్ల నారాయణదాసు తెలుగుసేత 'వెన్నుని వేయి పేర్ల వినకరి' మొదటగా విష్ణు సహస్రనామాన్ని అకారాది క్రమంలో కూర్చుకొని ఆ క్రమాన్ననుసరించే కవి పద్యానువాదం చేశాడు. కవి పీఠికగా 'వెన్నుని వేయి పేర్ల వినకరి వివరము 'అనే పేరున రాశాడు. అందులో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సహస్రనామ ప్రయోజనాన్ని గూర్చి చెప్తూ, అర్థం తెలియకుండా పారాయణం చేయటం వల్ల లాభంలేదంటూ "పిన్నట నాటనుండియు నలవాటుపడిన తెలుగు మొదలగు నాటు మాటలతో తెలిపినంగాని సగటున గొంతవరకైన వెన్నుని వేయి పేర్లు తెలిసికొన నలవి కాదనియు, వేల్పు బాసను వేల్పు బాసచే వేల్పు బాసరాని వారికెరింగించుట కొఱగాని పని యనియును నానేర్చిన కొలంది నచ్చతేట తెనుఁగున నిట్లు 'వెన్నుని వేయి పేర్ల వినకరి' చేసినాడను'' అని చెప్పుకొన్నాడు. అలాగే తాను వాడిన పద్యాల జాబితా కూడా ఇచ్చాడు ఆయన. ఆ జాబితా—

తేటగీతి = ఇలవేల్పు
సీసమాలిక = తల్లి
కందము = తండ్రి
మత్తేభవిక్రీడితము = పుట్టిల్లు
ద్విపద = సైదోడు
తరువోజ = కన్నబిడ్డ
సీసము = ఒజ్జ
శార్దూలవిక్రీడితము = పుట్టుచేవ
ఉత్పలమాలిక = పాలబువ్వ
చంపకమాలిక = పూలపాన్పు
మత్తకోకిల = ముద్దుపల్కు
హెచ్చరికలోని తాల్మిగాక / కవిరాజ విరాజితము = కోరనికోర్కె
ఆటవెలది = గెలుపు
మంజరి = బడి
భుజంగ ప్రయాతము = మేడ
పంచచామరము = పెండ్లి వేడుక
వనమంజరి = గొప్ప బ్రతుకు
మధ్యాక్కరము = చదువుసేర్పు
స్రగ్విణి = దొడ్డకాపురము
పృథ్వి = చక్కఁదనము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏకరూపావృత్తము = మంచి నడత
చూలులోని ప్రియంవద = పెద్ద పేరు
ఉపేంద్రవజ్రము = పెత్తనము
కవికంఠభూషణము = గంరపెండేరము
మణిమాల = వియ్యము
ప్రీతివృత్తము = బారసాల
మహాస్రగ్ధర = నగుమోము
మధురాక్కరము = ఇల్లాలు
మహాక్కరము = తెగువ
చెల్మికల్మలలోని యింద్ర వంశము = కైవారము
చుక్కానిలోని శిఖరిణి = పేల్గడవ
చంద్రశ్రీ = ఈవి
నోములోని సుముఖి = తనివి

ఈ పేర్లనే మరోచోట వాడవల్సి వచ్చినప్పుడు కవే వీటిని మరోపేరుతో పేర్కొనటం జరిగింది. తానేర్పరుచుకొన్న నియమాన్ని తానే వాడలేదు. ఆ తరువాత వారెవరూ పద్యాలకు కవి పెట్టిన పేర్లు వాడలేదు. ఈ రెండు కారణాల వల్లా ఆయన కొత్త పేర్లన్నీ ఆయన పుస్తకాల్లోనే వుండిపోయాయి. ఒక్కోసారి పాఠకులకు ఆ పద్యాలు ఏ ఛందస్సులో కవిరాశాడో, ఏ పద్యమో అన్న సందిగ్ధత కలిగిస్తాయి.

కవి తన, 'వెన్నునివేయిపేర్ల వినకరి'లో మొదటి విష్ణుసహస్రనామాల్ని తత్సమాలుగా పేర్కొని, ఆ పైన తన 'వినకరి'ని జతచేశాడు.

ఆరంభ పద్యం ఇలావుంది.

ఇలవేల్పు : కూడు గుడ్డల నొల్లక తోడివారి
మంచి కొఱకు నీ యెడ లప్పగించినావు
వెల్లడిగ మేలు దారి జూపించినావు
చదువులన్నిండు చిఱుబొజ్జ జగమునొజ్జ

పైనామాల వివరణ ఇలావుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తల్లి : వెన్నుని వెయిపేర్ల వినకరిగావింతు
నచ్చ తెలుంగున నవరుసవిను
మక్షరుఁడఱుఁగ బోడక్షరంబు చెడి వో
దక్రూరుఁడగు నెనరైన వేలు
పక్షోభ్యుఁడు కలఁతనంటఁ దక్షోభ్యుఁడు
కలఁగఁ దగ్రజుఁడు మున్గలుగు పెద్ద
యగ్రణియు మొనకాఁడు గ్రాహ్యుఁడుంబట్టు
పడఁడ చలుఁడు కదలఁడు మెదలఁడు
మఱియు నచింత్యుఁడు మదికందఁ బోవఁడ
చ్యుతుఁడు జారిపఁడ దచ్యుతుఁడు తఱుఁగఁ
దజుఁడు పుట్టంబోవఁ దజుఁడూరకుండఁడ
జుఁడు పుట్టినట్లగపడు, నజితుఁడు
లొంగఁడణువు కొద్దికిం గొద్దియు, నతీంద్రుఁ
డెక్కు వెక్కువునక తీంద్రియుండు
దొరకఁ డెద్దాని కతులుఁ డెనగనఁ దద్భు
తుండబ్బరం, బదృశ్యుండు తోఁచఁ
డావంతయు నధాత యానఁ డెయ్యదియున
ధిష్ఠానమగుఁ బాద దృతుడు చిక్కఁ
డెవ్వరికైన మఱెప్పట్టుల నధోక్ష
జుఁడు తగులండం తకుఁడు ముగించు

అలాగే మరికొంత వివరణం—

తండ్రి. తగ బద్మ నిభేక్షణుఁడున్
జగమంతయుఁ బెద్దచూపు నస్గనిపెట్టు
న్మిగులఁ బదము నుత్తమ మొం
టిగ నెద్దియుఁ గాక మిగిలెడి స్దన్విమెఱన్ (ప. 52)

గెలుపు. పద్మ జాలిగుండె బాబు ప్రద్యుమ్నుఁడు
సరిగ వెలుఁగుఱేఁడు జగమునందు
పొలుపుగాఁ బ్రధాన పురుషేశ్వరుఁడు మింట
నేల నున్నదెల్ల నేలురాజు. (ప. 53)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుట్టిల్లు.

వెలయంగాఁ బ్రపితామహుండు నెపుడుం బెత్తాతయో నెల్లవా
రలకెంతో ప్రభుపుండునుం జగము మీఁబంబెట్టు పుట్టిల్లుగాఁ
జెలఁగున్దాఁ బ్రభుఁ డెద్దియేని సలుపన్జెల్లున్ బ్రభుండౌను బె
ద్దలకుం బెద్ద ప్రభూతుఁడెందున గొఱంతంగాన దొక్కప్పుడున్
(ప. 54)

మొత్తం కావ్యంలో 192 పద్యాలున్నాయి. నిత్య పారాయణానికి కాక, అర్థజ్ఞానం కోసం రాసిన ఈ గ్రంథంలో, కవి శంకరాచార్యులు మొదలయిన వారి వ్యాఖ్యానాలు చదివి తెలుగులో సూటియైన అర్థాన్ని ఇవ్వ ప్రయత్నించాడు. పుణ్యం, పురుషార్థాలను కూర్చే ఈ "కావ్యం భాషా సౌష్టవమును గూడ గలిగి యున్నది"44 అని అన్నా కావ్య ప్రయోజనం మాత్రం సిద్ధించదు.

తల్లి విన్కి (1937)

'లలితా సహస్రనామ వివృతి' అని నామాంతరం కల ఈ గ్రంథాన్ని ఆదిభట్ల నారాయణదాసు తన చివరి రోజుల్లో రచించాడు. 'మట్టు' అనే తన పీఠికలో "తల్లి వేయిపేర్ల వినికి నింగి నేలల యందలి మొదలిదాల్పుల నెల్లనన్న తల్లి లీలన్గనఁ జాలినపుడే తల్లి విన్కిన్జాటి చెప్పిన మాటలల్లువాఁడు తానొద్దెక్కి నాతోటి వారలకు మేల్సలుపఁగలదని నా నమ్మకము" అని రాసుకొన్నాడు. అందులోనే "వేల్పునుడులన్బేర్కొను తల్లి వేయి పేర్ల విన్కికి నా నాటు తెనుఁగు పల్కు కూర్పులు కొంతవరకైన వివరము కాగలవని నా నమ్మకము. వేల్పును డులన్దిన్నఁగ బగడ నాటు పలుకుచేగాని (తద్భవము) పగడము నాటు తెల్గు నొడువుల న్వేల్పు నొడవులవలనగాని వివరింపనంతగా వీలుపడదు. గాని యేపో కొంత మేనమామ పోల్కిఁ జెప్పవచ్చును" అని వివరించాడు కవి.

'మట్టు' తర్వాత 'తల్లివిన్కికుదురు' అనే పేర ఈ సహస్రనామానికి ప్రధాన విషయమైన శ్రీమాతా పరతత్త్వాన్ని లౌకికంగా ఉదాహరణలతోపాటు ద్విపదల్లో సమర్థించాడు కవి. 'విష్ణు సహస్రనామ వికృతి'లో లాగ తత్సమ పదానికి వెంటనే వివరణ ఇవ్వటంకాక, ఈ రచనలో ప్రతినామానికీ మొదట అర్థం, తరువాత వివరణ, ఆపైన ఫలం చెప్పబడ్డాయి. కవి అనేకమైన ఆగమాల్నీ, ఉపనిషత్తుల్నీ, శ్రీవిద్య మొదలయిన వాటిని అధ్యయనం చేసి లేట తెలుగులో చేసినట్లు స్పష్టమవుతుంది. నామాల వివరణ ఇలావుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. శ్రీమాతా చెం. ఎల్లకల్మలకు బుట్టిలు గట్టుపట్టి
కని పెంచి పెంద్రోవ కన(బర్చు తల్లి
వరవులచే(గొలువన్బడు వేల్పు.

2. శ్రీమహారాజ్ఞీ గొప్పపదవినేలు గుబ్బలిపట్టి
పదనారు వంతుల(బరు(గు నిండువెల.

3. శ్రీమత్సిం హాసనేశ్వరీ నెఱసరిగద్దియ - న్నెలకొనువేల్పు
నింగినేలలనేలు - నిడుగట్టుపట్టి.

4. చిదగ్నికుండ సంభూతా కఱద కణుపు నుండి కలిగిన వేల్పు
చెప్ప(దరము కాని - జేజేలమిన్న
అడియరి వలవంత - లణచెడి తల్లి
కొలుచువారలమేలు - కొల్పెడు మినుకు.

997. శ్రీమత్త్రిపుర సుందరి కలిమి ముప్రోళ్ల నెలకొన్న గట్టు పట్టి
అడియని ముచ్చమేలలరించు వేల్పు.

998. శ్రీ శివా అందరికిన్మేలె యలరించు వేల్పు
తగునట్టు లెల్లరిన్దానేలు జేజే
డింగర్ల(హాయి(బండింపించు తల్లి

999. శివశక్త్యైక్యరూపిణీ ఉసురు వేలుపు పంచనాడ(గూడు నిలుపు
కాప్రేడు తాను పగడ యొమలప్ప
అడియని యదవొద - నలతెడి జేజే

1000. లలితాంబికా అన్ని దిస్సుల మించి యాటాడు పడుచు
లాలించి యడియను లగ్గిడు తల్లి
కోర్కులన్నిటి కెల్ల - గుబ్బలి పిల్ల
నింగి నేలలివి తానేయగు వేల్పు.

గ్రంథానికి సంపాదకుడు ఓరుగంటి నీలకంఠశాస్త్రి, ప్రకాశకుడు కట్టా ఈశ్వరరావు; 'దాసభారతి' నాల్గవ ప్రచురణగా 1975 లో ముద్రింపబడింది. గ్రంథానికి 'భూమిక' కట్టా ఈశ్వరరావు, 'తొలిపలుకు' ఆచార్య ఓరుగంటి నీలకంఠశాస్త్రి, 'తెను(గు రవ' అనే పేరున మిన్నికంటి గురునాథశర్మ, 'పరిచయము' రాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రి కూర్చారు. గ్రంథంలోని కొన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదాలకు నారాయణ దాసోపజ్ఞంగా గ్రంథం చివర సంపాదకుడు లఘుటిప్పణి కూర్చి పాఠకులకు అర్థం సుబోధకమయ్యేట్టు చేశాడు.

ఇలాంటి గ్రంథాల ద్వారా ఆదిభట్ట నారాయణదాసు అచ్చ తెలుగుకు వైదిక భాషాత్వాన్ని కలుగ చేసినట్టు చెప్పొచ్చు.

వేల్పువంద (1930)

ఆదిభట్ట నారాయణదాసు సింహాచల నృసింహస్వామిని గూర్చి రాసిన సీస పద్య శతకమిది. మకుటం 'రెంట త్రాగుడు తిండి మెట్టంటు వేల్ప' అనేది. 'రెంటత్రాగుడు' అంటే ఏనుగు, దానిని తినేది సింహం, ఆ సింహం పేరు గల 'మెట్ట' (అచలము) - అలా సింహాచలము వస్తుంది. దానిని 'అంటు' స్థానంగా ఏర్పరుచుకొన్న వేల్పు 'నృసింహుడు'.

గ్రంథారంభంలో 'మట్టు' పేర తొలిపలుకు రాస్తూ "నిక్కమని వక్కాణించు పెద్దలమాట నమ్ముకొని నావాడిన మాటలు విడిచి ఇట్లీ సీమ పలుకుల న్సీసము వంద నరసింగనిపై మతే మాటలల్లు వారైనఁ గూర్చనలవి కాని తీరున నా యిలువేల్పు నెనరు మైనేఁబన్న గలిగినాఁడను" అన్నమాట అక్షర సత్యం. అసంఖ్యాకాలైన శతకాల్లో ఇంతటి తేట తెలుగు పదాల్లో కూర్చిన శతకం మరోటి లేదు. ప్రతి పద్యంలోని గొట్టు పదాలకు అర్థాల్ని కవే 'మాయిమూల మాటల వివరము' అనే పేర గ్రంథాంతంలో ఇచ్చాడు. ఆరంభ పద్యమిది—

సీ. ఏమందు నన్నన్న యీవుగా కెవ్వఁడు
    నా మొఱల విని నన్గావ గలఁడు
నీకుఁ దప్ప మఱెవ్వని కయినఁ దరము కా
    దెందేని నా కోర్కిఁ బొందు సల్ప
నేల నాకీ సిగ్గుమాలిన బ్రతుకు ని
    న్బాగడ గన కీవెల్తి పూడుపెట్లు
నే ముదిసిన కొలంది సుమ్మమ్మ రంబుగ
    నా పన్కిరాని వంత పెనఁగొనియె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. నింగి నేలల యందెల్ల నిండు నిల్ప
కలిమి చెలి కొల్వ జాళువా వలువ తాల్ప
కనికరంబున నను గావు నెనరు పిల్ప
రెంట త్రాగుడు తిండి మెట్టంటు వేల్ప.

అని ఆర్తిని ప్రకటించాడు కవి.

బాల్యంలో తల్లిదండ్రులతో సింహాచలానికి గూడబండిలో వెళ్ళేప్పుడు కోమటిపల్లికి, బొబ్బిలికి మధ్య బండి బురదలో దిగబడ్తే, తన అన్న జగ్గావధాని బండిని లాగుకురావటం గుర్తుకు చేసుకుంటూ ఆ శక్తిని నృసింహుడే కల్గించినట్టు చెప్పుకున్నాడు కవి.[45]

సీ. ఎనిమిని రెండేండ్ల యీఁడుది వాఁడ న
న్నొక్కింపఁగాఁ గోరి మొట్టమొదట
నాతలిదండ్రులు నాతోడఁ బుట్టుల
తోడ నాకన్న యజ్జాడ నుండి
పొణక బండికిఁగోడె పోతులన్బూనిచి
కమతము నేరుపు కలిమి మిగుల
నెవ్వరు న్నాఁ దోవనెఱుఁగని యానాఁడు
వెరవు మైఁజొప్ప గావింపుచుండ

తే. ఇసుకలం దూబి నేలల నిరుసుమోయ
మునిఁగి పోయిన నుండ నా మొదటివాఁడు
దండి పైకెత్తఁ గలిగె నీయండ వలన
రెంట త్రాగుడు తిండి మెట్టంటు వేల్ప. (ప. 21)

నిందాస్తుతి ఇలా చేశాడు కవి-

సీ. నీనోరు నీరెట్ట నీకుఱ్ఱు నీయడ్లు
లీకాఁపుతొడ బిడ్డ యేల్కపాలుఁ
డిసుక చల్లిన రాలని సవురుమైఁగ్రిక్క
రిసిమూకలై కసిమసఁగఁ దక్క

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెగలింద్ర మేదరదేంద్ర మంగలి చాకి
చాఁతాని పొన్నారి సావలీఁడు
కైకోల గొడగర గాండ్ల మందులమారి
పట్రయెఱుకు బెస్త పాములాఁడు

తే. గొడ్డురాలన్నగళతెంపి కుంటి గ్రుడ్డి
పందె కాఁడంటు గాఁడులోవాడి కాఁడు
జోగి బవినీఁడు నీ చెంతఁ జొక్కచంద్రు
రెంటద్రాగుడు తిండి మెట్టంటు వేల్ప (ప. 26)

ప్రపంచంలోని పరిస్థితిని ఇలా సమీక్షించాడు కవి.

సీ. నాలుగు కాళ్ళమై తాలుపులల్లొట్ట
చలిపియేఁ చెడుములు చలఁ గనుగొని
యిరుగు పొర్గుల నూరకే నాగిలిచి విఱ్ఱ
వీఁగెడు వెంబర విత్తులఁగని
తొలిచదువుల యాను తెలిసినట్టుల నీల్గు
నాలిముచ్చుల కొంటెనక్కలరసి
తోడివారలతోడఁ గూడుపంచుకొని కు
డ్వక పెచ్చురేఁగు తుల్వలఁ బొడఁగని

తే. మంచివారలు బిఱబిఱ మడియుచుండ
చెనటి బందలు పెక్కేండ్లు మనుచునుండ
కాంచి నగ్గంటఁ దడినింక నించనీకు
రెంట ద్రాగుడు తిండి మెట్టంటువేల్ప (ప. 75)

చేయరాని పనులు చేసినందుకు పశ్చాత్తాపాన్ని ప్రకటిస్తూ కవి ఇలా అన్నాడు.

సీ. కూటమి కూడు కక్కూర్తితో నెల్లెడఁ
బట్ట గూడని కాళ్ళు పట్టినాఁడ
చదువరిననుకొని పదరి తగినవారి
నాడఁ జనని మాట లాడినాఁడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గొఱమాలి కడునడి గొంటునై సిగ్గటి
సలుపరాని పనులు చల్పినాఁడ
మూన్నాళ్ళముచ్చట మేనివసతికయి
గొంతెమ కోరికల్గోరి నాఁడ

తే. కస్తితప్ప నామనుగడన్పిస్తులేదు
బేడిజముపట్ట నిన్గొల్వవీలు కాదు
జాలి నామీఁద నీకిఁకనేలరాదు
రెంటఁత్రాగుడుతిండి మెట్టంటు వేల్ప (ప. 87)

'నూతేండ్లు హాయిగా' కావమంటూ వందోపద్యం రాశాడు కవి.

సీ. ఈ నాటుమాటలనేను నీ పేరునఁ
గూర్చితి వంద నీకూర్మిఁబట్టి
నాలోటులెంచక నన్ను మన్నించుమా
నీకువేయి జోహర్లు నేనొకర్తు
నినుగొల్చు వారలన్నీ దద్దడంబేలు
నెకిమీంద్ర సాకుమీవెల్ల తఱుల
నెదినాకు లెస్సయో యేనెఱుంగన్గాన
గోరని గోర్కెసంగము నెనరున

తే. ఇది చదివిఁవ్రాసి నీ గొప్ప యెందునేనిఁ
జాటు చాటపాటల కొల్పుసల్పునన్ను
గావు నూతేండ్లు హాయిగాఁగల్మితాల్ప
రెంటఁత్రాగుడు తిండి మెట్టంటువేల్ప (ప. 100)

ఇలా స్వానుభవాన్నీ, లోకానుభవాన్నీ జోడించి చక్కటి శైలి, భావాలతో కవి తన 'ఋలవేల్ప'కు ఆర్తితో విన్నవించుకున్నాడు.

మొక్కుబడి (1929)

'ఋక్సంగ్రహః' అనే నామాంతరం గల ఈ స్తుతిని రాసింది ఆదిభట్ట నారాయణ దాసు. 'మొక్కుబడి టూకీ వివరము' అనేపేర గ్రంథపరిచయం చేస్తూ పెద్దలేర్చికూర్చిన మూఁడుపందల నాల్గు ప్రోఁబల్కు పద్దములను దర్వ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గామార్చి యచ్చతెలుఁగు పద్దెములచేత వివరించి నాఁడను" అంటూ 304
ఋగ్వేద మంత్రాలకు స్వరాల్ని కూరుస్తూ కిందనే ద్విపదల్లో చక్కటి అనువా దాన్ని చేశాడు కవి. ఉదాత్తానుదాత్త స్వరిత స్వరాల్ని, 'స,ని,రి,' అనే సంకే తాల్ని సంగీతపరంగా వాడి కవి వాటికి వివరణ ఇచ్చాడు. వేదము సుస్వరంగా పలక దగిందవటంవల్ల దాన్ని అలాగే వీణెపై పలుకుట కనుగుణంగా దర్వుల్నీ, రవళుల్నీ కూర్చి నారాయణదాసు పాడేవాడు. అలాగే సంగీత కళాశాల విద్యార్థు లకూ బోధించేవాడు. "పెద్దలేర్పఱచిన పల్కుబడి వ్రాతల కట్టుపాట్లన్నియుం బ్రాఁబల్కులకే గాని తెలుఁగు మొదలగు నాటుపల్కుల కొక్కింతయు నక్కఱ లేదు." అందువల్ల స్వరాలు తెలుగు పద్యాలకు కూర్చలేదు. "మొత్తము మీఁద పదునాకంద్రు వేల్పులన్గూర్చిన ప్రాఁబల్కుల మొక్కుబడి టూకీ యంతట న్దామ్మిది చవులుం బల్కుబడికి బది తీరుల దర్వురూపులన్గల కల్పుగా నెల్లవడి రవలు లన్వెల్లడింపబడును. ప్రాఁబల్కుల పల్కుబడి సరిచేసుకొనుటకుఁ దప్పక ప్రాఁబల్కుల చదువరి వీణె నాసరా కావించుకొనక తీరదు" అంటూ కవి స్వరంతో చదవటానికి వీణ ఆవశ్యకతను గూర్చి నొక్కి చెప్పాడు.

కవి ఈ గ్రంథంలో కందాలకు 'తంద్రి' అనీ, ద్విపదకు 'సైదోఁడు' అనీ, మంజరికి 'బడి' అని పేర్లుపెట్టాడు. వరుణుని గూర్చినవి 41, ఇంద్రుడివి 66, ఉషాదేవివి 32, అశ్వినీ దేవతలవి 43, బృహస్పతివి 21, సూర్యునివి 19, మిత్రావరుణులవి 15, అదితివి 9, సరమవి 11 మంత్రాలకు స్వరాలు కూర్చి తెలుగులోకి అనువదించాడు కవి.

ఆరంభంలో—

శ్లో. ఆ జన్మసిద్ధః సహజ ప్రబుద్ధః
కృపాసముద్రః స్థిరయోగనిద్రః
అవేస్త్వమే వాఖిల వేద తత్వం
జగద్గురో సంశ్రిత దేవతాతరో

తంద్రి: మొక్కుబడి న్గావించితిఁ
జక్కగనే వేలు మిద్ది జగముల యొజ్జా
చొక్కపు ప్రాఁజదువుల పే
రెక్కిన యిలువెన్ను నిలుపు నెక్కటి గుజ్జా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొదటి మంత్రాన్ని ఇలా స్వరపరిచాడు కవి.

(౧) ఒంటి దర్వు, వంతులు ౯ వడి ౩
సా నీ స నీ స రి స నీ స రీ స స స సా ని సా ని నీ స
య చ్ఛి ద్ధి తే వి శో య థా ప్ర దే వ వ రు ణ వ్ర తం మి నీ మ
స రీ స సా
ద్య వి ద్య వీ

సైదోడు : నిన్నుఁ దిన్నఁగఁ గొల్వనేరని మమ్ము
మన్నించుమా రేపు-మాపునో వేల్ప.

'బృహస్పతి'ని గూర్చిన మంత్రానికి స్వరం, తెలుగనువాదం ఇలా వున్నాయి.

౧) ఒంటిదర్వు వంతులు ౫ వడి ౫ ఉసి ౪
ని సా రీ సా ని స రి సా స సా స సా ని సా రి ని సా రి
గ ణానాం త్వా గ ణ ప తిం హ వా మ హే క విం కవీనాము
ని సా రి సా స నా
పమశ్ర వ స్త మం
నీ ని సా నీ సా రి సా సా స సా స ని సా రీ నీ సా
జ్యేష్ఠ రాజం బ్రహ్మణాం బ్రహ్మణ స్వత ఆనృః శృణ్వ
నీ స రి సా ని సా రి సా
న్నూతిభిః సీద సాదనం

బడి : గొప్ప మెప్పులఁ జూటగొనఁ దగు జేజె
తగిన వేలుపుల యొదల మానికంబ
మామన వాలించి మాకోర్కె లిచ్చి
మంచి తెన్నున నడ్పుమము వేల్పుటొజ్జ

'సరమ'ను గూర్చిన ఈ క్రింది మంత్రం చివరది.

(౧౧) చౌదరువు వంతులు - ౧౨ పడి ౩. ఉసి ౧
నీ స రి స స స నీ స రీ ని సా సా రీ సా స స ని సా
దూ ర ఖి త ప ణ యో వ రీ య ఉద్గావో యంతుమినతీ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ని సా రీ
ర్చు తే న
స నీ స నీ సా స రీ నీ స రీ సా సా నీ సా రీ ని స రి సా
బృహ స్ప తి ర్యా అ విం ధ న్ని గూళ్హాఃసోమో గ్రా వా ణ ఋ ష య
ని సా రీ
శ్చ వి ప్రాః

బడి: జగమున కున్గీడు సల్పెడు మీకు
రవయంతయైన నోరక్క సులార
చక్కని సొమ్ములు చదువుల నేర్పు
కొలగా దొరుల మంచి కొలకుఁ బాటొందు
వారలకే యవ్వి - వన్నియన్దెచ్చు
వేల్పులకున్దగు - వింత సొమ్ములను
దొంగిలించిరి మీరు తుంటరుల్గనుక
దబ్బున జేజేలు - తన్నక ముందే
సొమ్ములు విడిచియె - చటకేనిఁ బొండు.

సంగీతంలోని తాళం, స్వరం, నాదం అనే వాటికి వరుసగా దర్వు, వడి, రవః (ఉసి) అనే దేశీయ నామాల్ని పెట్టాడు కవి. ఋగ్వేద మంత్రార్థాన్ని గ్రహించటానికి ఆయన అనువాదం ఎంతో ఉపయోగపడుతుంది ఇలా ఈ గ్రంథంలో నారాయణదాసు వేద జ్ఞాతృత్వమే కాక సంగీత ప్రావీణ్యత కూడ వెల్లడి అవుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. గద్యభాగము

కథలు, వ్యాసాలు, పీఠికలు

కథలు :

నూఱుగంటి

'ఈసపునీతి కథల' నుండి వంద కథలనేరుకొని పిల్లలకోసం నీతి పద్యాలతోపాటు నాటు తెలుగులో అదిభట్టనారాయణదాసు చిన్న చిన్న కథలు రాశాడు. అచ్చతెలుగు వచనంలో చక్కని కథలు వ్రాయవచ్చనటానికి నిదర్శన మీ కథల పుస్తకం. ముందుగా 'వివరము' రాస్తూ "జగమంతట న్మిగుల(దెలివిగలవారి చేత నెన్నిక కెక్కి యడు గడుగునకు మంచి తెలిపెడి ఈ ముచ్చటను వందల కొల(ది మూడు నాల్గు వేల యేండ్ల క్రిందట నొక పడమటి నాటు చదువరి మిన్న పన్నెను. మేల్మి వలె మెత్తనైన తెలు(గునందీ సామెతలున్న యెడల మఱింత వన్నెకెక్కునని యెంచి నూతేర్చి కూర్చినాడను." అనిచెప్పాడు రచయిత. తనకు ముందు ఈ కథలను తెలుగులో అనువదించిన వారిని గూర్చి రాస్తూ "ఇదివఱకు(దెలు(గు మాటలల్లు వారిలో(గొందఱు2 దయ్యమునుడికే తలవిఱిచి తమకు(దో(చినట్లెల్ల వ్రాయుచుండిరి. మఱికొందరావేల్పు పలుకులకు(దెను(గునుడుల మాసికవేసి. వేలకొకనికి నేర్చుకొన్న పిమ్మట(దెలిసి కొనంజాలు నట్లు వ్రాసిరి. కాని యొక్కరైన వేల్పుమాట లెచ్చట(గూర్పవలయునో, యవి యెంతవఱకు(గావలయునో, తెను(గెట్లు చెప్పినపుడందరికిందే(ట తెల్లము కా(గలదో యాతీరు సరిగా గుఱుతించినట్లగపడదు. వేల్పుమాటలకు తెలు(గస్తర వంటించుటకు(దప్ప మఱెందునకుంబనికి రాదనియో లేకొక్క తే(ట తెలు(గుననే మాటలు కూర్చినపుడందరికి(తెలియ వీలుకాదనియో యేమేమో వారి వారి తలంపై యుండవచ్చును." అనీ చెప్పాడు. ఈ 'నూఱుగంటి' కథల పుస్తకపు ప్రయోజనాన్ని గూర్చి కవి ఇలా చెప్పాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ. వె. నూరుకనులవాని తీరునఁ దెల్వితో
దీనిఁ జదువువారు తిరుగుచుండ్రు
నూరుగంటి యనెడి పేరు దీనికిఁ దగి
యుండ నిదియుఁ బెంపునొందుచుండు.

పుస్తకంలో మొదటికథ 'కోడిపుంజు-అవ.' ఇందులోకథ-ఒకకోడిపుంజు కాళ్ళతో పెంటను దువ్వి గింజలేరి తింటుంటే దానికొకఅవ దొరికింది. దానిని చూసి ఆ పుంజు తెక్కలు విదులుస్తూ "ఓరాయీ! నీవందముగానున్నావు. కాని నీవంటి వెయ్యి మానికలైన నాక బియ్యపుగింజపాటి కానేరవు కదా!" అని తల ఎత్తికూసింది. కథ నీతిని కవి ఇలా చెప్పాడు.

ఆ. తనకు దొరికినట్టి దానిమేలెఱుఁగక
పనికిరానిదనుచుఁ బలుకు జెనటి
పెంటపైని కోడి పెద్ద అవం జూచి
విలువకాని దనుచుఁ దెలుప లేదె? (పు. 1)

52 వ కథ 'గ్రుడ్డి కంటి దుప్పి'. ఓ అడవిలో ఓ దుప్పివుంది. దాని కన్నొకటి గుడ్డి. గుడ్డికంటి వేపు ఎవరయినా వచ్చి వేటాడు తారనే భయంతో అవైపు సముద్రంకేసి తిప్పి, మంచికన్ను అడవి వైపు తిప్పి మేయసాగింది. అయితే సముద్రం వైపునుండే వేటకాళ్ళు తెప్పపై ఎక్కివచ్చి గుండుతో కొట్టి దాన్ని చంపేస్తారు. ఈ కథలో నీతి -

ఆ. నేర్పుతోడఁ దిరుగ నేర్చిన వాఁడైనఁ
తనదు చావుఁ దప్పుకొనఁగ లేఁడు
కడలివైపు గ్రుడ్డి కన్నిడి కొని మేయ
గడుసు దుప్పి తన్నుఁ గాచుకొనెనె (పు. 42)

చివరి కథ "తోఁడేళ్ళు- జబ్బుతో నున్న గాడిదె". ఒక గాడిద జబ్బు పడి చావున కెదురుచూస్తోంది. ఆ మాట తెలిసి తోడేళ్ళు దానిని చూట్టానికి ఆ గాడిద పడివున్న పంచదగ్గర కొచ్చి, దాని పిల్లతో "నీతల్లి నెమ్మదిగా నున్నదా?" అని అడిగాయి. అది విని పిల్ల గాడిద "నిన్నటికంటె నేఁడు నెరవు" అని చెప్పింది. కథలో నీతి-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ. ఒరుల చావుఁ గోరి యుండియుఁ జెనఁటులు
వగపుతోడ నరయ వచ్చు చుందు్రి
తెగులు పడిన గాడిదెను జూడఁ తోఁడేళ్ళు
తారుమారు కూర్మి జేరఁ బోవె (పు. 75)

వ్యాసాలు; పీఠికలు

వ్యాసపీఠము[3]

ఆదిభట్ల నారాయణదాసు అప్పుడప్పుడు పత్రికల్లో రాసిన వ్యాసాలు, తన గ్రంథాలకు రాసిన పీఠికల సంకలనమే 'వ్యాసపీఠము' ఇందులో విమర్శనాత్మక వ్యాసావళి, సృజనాత్మక వ్యాసావళి అనే రెండు భాగాల్లో నలభయి మూడు వ్యాసాలున్నాయి. అందులో పదమూడు నాటు తెలుగులో రాసినవి.

తెలుగు వాఙ్మయంలో కందుకూరి వీరేశలింగం పంతులు అనేక వచన ప్రక్రియల్లో రచనచేసి 'గద్యతిక్కన' బిరుదు పొందాడు. అచ్చతెలుగు గద్యంలో నారాయణదాసు అంతటి వాడు.

రచయిత పదమూడు అచ్చ తెలుగు వ్యాసాల వివరాలు ఇలా వున్నాయి.

వేల్పుముచ్చట[4] : ఈ వ్యాసం మొదటగా 'వైశాఖి' అనే పత్రికలో ప్రకటితమైంది. ఆటపాట మాటలు ఇంపుగా వెల్లడించే నేర్పు ఎవరికైనా పుట్టుక తోనే రావాలిగానీ నేర్చుకుంటే రాదనీ, కలలోకూడ కల్ల పలకనివాడు నిక్కమైన బాపడే అనీ, పెద్దలు చెప్పిందంతా మంచిపలుకే అనీ, కంటికింపైనదే ఆట చెవి కింపైనదే పాట కావటంవల్ల ఆట చూడక పాట వినక అనుభవించటం ఎవరి తరం కాదనీ రచయిత ఈ వ్యాసంలో చెప్పాడు.

ఎచ్చరిక[5] : ఈ వ్యాసంలో రచయిత ఆటకాడు, పాటకాడు, మాటజ్జెగ వాడి తీరుతెన్ను లెలావుండాలో వివరించాడు. తొలి చదువులు పెరుమాళ్ళను పేర్కొని ఆడాలి, పాడాలి, మాటాడాలి అని ఆదేశించాయన్నాడు. "వదిగోరు వెచ్చ గుబ్బలఁ గ్రుమ్మ కౌఁగిలి గట్టిగ మొదలంటఁ బట్టుమోవి" అనటానికి బదులు 'సహసానఖంపచస్తన దత్త పరిరంభమామూల పరిపీడితాధరోష్ఠి' అని తెలుగులో రాస్తున్నందుకు విచారం వెలిబుచ్చాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంచిబ్రతుకు[6] : ఈ వ్యాసంలో రచయిత సంఘాన్ని గూర్చి తనకున్న భావాన్ని వెల్లడించాడు. ఇతరులకు మేలుచేయడమే జీవిత పరమార్థమని, తల్లి దండ్రులకన్న కొలువదగిన వేల్పులులేరనీ ఆయన అభిప్రాయపడ్డాడు; చాతుర్వర్ణ్యపు బ్రతుకు తెరువును వివరించాడు. వివాహ వ్యవస్థను గూర్చిన ఆయన అభిప్రాయాలు అద్భుతాలు. ఆయన భావాలతో ఏకీభవించినా లేకపోయినా అవి మనలో ఆలోచనలు కలిగిస్తాయనడంలో సందేహం లేదు.

మానిసులు[7] : ఇందులో దొరికిన జుట్టు, దొరకకున్న కాళ్ళు పట్టుకుంటూ ఇతరుల్ని బాధపెట్టి తను హాయిగా బతికే దుష్టులే లోకంలో ఎక్కువమందనీ, వాళ్ళు చేపలు, పాములు, కొన్ని పురుగులు, తమ తెగలను చంపి తినేవాళ్ళకన్న హీనులని రచయిత రాశాడు.

నాటుతెలుగు[8] : నారాయణదాసు రాసిన 'సీమపలుకు వహి' అనే అచ్చ తెలుగు నిఘంటువుకు పీఠికగా రాసిన వ్యాసం ఇది. నాటు తెలుగు శబ్దాల పట్టికను అకారాదిగ కూర్చి నాటుతెలుగును అర్థం చేసుకోవాలని ప్రయత్నించే వాళ్ళకు ప్రయోజనకరంగా ఈ వ్యాసం రాయబడ్డది. అలాగే తెలుగుభాషా స్వభావాన్నీ, సంస్కృతంతో దానికి గల భేద సాదృశ్యాలను, సంస్కృత శబ్దాల్లా కనపడే తెలుగునుడుల్నీ, తెలుగుగా భ్రమించే అన్యదేశ్యాల్నీ, రచయిత ఉదాహరణ పూర్వకంగా వివరించాడు.

ఋక్సంగ్రహము[9] : 'మొక్కుబడి' అనే నామాంతరంగా నారాయణ దాసు వెలయించిన 'ఋక్సంగ్రహము' నకు పీఠిక ఇది. ఇందులో దేవతల పేర్లు, ఋగ్వేద మంత్రాల ప్రభావం, వాటిని చదవటంలో పాటించాల్సిన స్వరాలు, వాటికి తను కూర్చిన తెలుగుపేర్లు మొదలయినవి రచయిత వివరించాడు. రచయిత వేద పాండిత్యంతో పాటు సంగీత సంస్కృతాంధ్రాల పరిణతి కూడ ఇందులో వ్యక్తం అవుతుంది.

భగవద్గీత[10] : 'వేల్పుమాట' అనే పేరుగల భగవద్గీతకు రచయిత రాసిన పీఠిక ఇది.తన ఎనభైయ్యవ యేట తనకు వంటబట్టిన తత్వాన్ని వెలారుస్తూ రచయిత రాసిన వ్యాసం ఇది. బతుక్కి కావాల్సిన సుఖాలను సమకూర్చుకొని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒరులను సుఖపెట్టి సుఖపడమనే ఆయన బోధ. శ్రీకృష్ణార్జునుల సంభాషణ రూపంలో మనుష్యులు పరస్పరం మైత్రితో మెలగటంకంటే కావలసిందిలేదని రచయిత ఈ గ్రంథంలో చెప్పాడు. మనిషికి ఓర్పుకావాలనీ, దానివలన మనిషి బాగుపడతాడనీ పుస్తకం చెప్తుంది.

విష్ణుసహస్రనామము[11] : 'వెన్నుని వేయిపేర్ల వినకరి' అనే గ్రంథానికి ఈ వ్యాసం పీఠిక. రచయిత వెన్నుడంటే పరాకు, మెలకువ, ఓర్పు అనే మూడు రూపాలలో జగమంతా తానే వ్యాపించినవాడుగా భావించాడు. 'కీడు లడంచి మేలును పెంచు వేల్పు వెన్నుడ'ని అన్నాడు రచయిత.

లలితాసహస్రనామము[12] : నారాయణదాసు 'తల్లివిన్కి' గ్రంథానికి ఈ వ్యాసం పీఠిక. తల్లిని తెల్సుకోటానికి వీలున్నది కాని, తండ్రిని తెల్సుకోటం కష్టం. అందువల్ల 'ఆడుది నిక్కము, మగవాడు కల్ల' అన్న మాట సత్యం. అందువల్లే తొంటిపెద్దలు తల్లినే వేల్పుగా నమ్మి కొలవటం తగవని చెప్పారని రచయిత చెప్పాడు. శాక్తేయానికి దగ్గరగావున్నా, ఈ భావం లలితాసహస్ర నామ వ్యాఖ్యలలో చెప్పబడిన సత్యం.

ఆయుర్వేదము[13] : తను రాసిన 'మన్కిమిన్కు' అనే ఆయుర్వేద పరిశోధనా గద్యగ్రంథానికి నారాయణదాసు రాసిన పీఠిక ఇది. ఇందులో రచయితకున్న ఆయుర్వేద శాస్త్రపాండిత్యం, జ్యోతిషం, సాముద్రికశాస్త్రాల పరిచితి స్పష్టమవుతాయి. ఆ రోగి జన్మనక్షత్రాదుల ప్రభావాన్నిబట్టి ఆయుర్వేదంలో ఔషధమివ్వాలనీ, దానివల్ల ఎంతటి రోగమైనా కుదురుతుందనీ రచయిత తన విశ్వాసం ప్రకటించాడు.

ఉమరుకైయాము ముచ్చట[14] : నారాయణదాసు అచ్చ తెలుగులో అనువదించిన 'ఉమరుకైయాము' కావ్యంలోని పీఠిక ఇది. దీంతోపాటు సంస్కృతంలోను, ఆంగ్లంలోను కూడ వ్యాసాలున్నాయి. వ్యాసంలో రచయితకు ఉమర్ ఖయ్యాంపై వున్న గౌరవం సద్భావం వెల్లడవుతాయి.

నేను-లోకము[15] : 'గౌరమ్మ పెండ్లి', 'వేల్పువంద' గ్రంథాల పీఠికలకు తన జీవితానుభవాన్ని జోడించి నారాయణదాసు రాసిన వ్యాసం ఇది. దీంట్లో చక్కని భావాల్ని వెల్లడించాడు రచయిత.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గౌరప్ప పెండ్లి[16]: ఇది ప్రత్యేక వ్యాసం కాదు. 'గౌరమ్మ పెండ్లి' అనే హరికథలోని వచనాలకు స్థితిని కల్పించటానికి, కథాభాగాన్ని సంకుచిత పర్చటానికి చేర్చిన వచనం ఇది.

నారాయణదాసు వచనాని కుదాహరణగా రెండు వ్యాసభాగాల్ని గమనిద్దాం :

"పాట తనకుఁ గిట్టదను వట్టిమోటప్రేలరియున్నీయని తేట నాటు మాటలలోఁ జవిలేదనిచాటు చెలుపంజూట యెద్దే మెలుఁగునటుకుల చవియను సామితకు న్దార్కాణముగా 'తినకచవి, చొరకలోఁతు తెలియునా' నాటు తెలుఁగున కలవాటుపడినకొలఁది నద్దాని సొగసు యెఱుంగ నగున్గాని. నోటిమాట సొంపు వ్రాతకు రానేరదు. కంటితో విని వీనులన్గన నగునా - నాటు తెలుఁగు పలుకేదో వేల్పునుడి మాఱు పాటునుడి యేదియోఁ దెలియనేర కెద్దినెనన గొందిలోఁ గట్టుమను నానుడిగాఁ దెలుఁగు మాటల కొక్కిరి బిక్కిరి పట్టే కవి లెలన్గుది గ్రుచ్చుచున్నారు. వేల్పునుడి వలెన్గన్పట్టు నాటు తెలుఁగు నుడుగుల వేఱువేఱు తలంపుల కట్టుమట్టు దెలుపు తలవాసి విఱుపు నొదవులన్గొన్నింటి నేనెన్నఁ గలిగిన యన్ని తెలుఁగు వ్రాతనిట్లు న్పేర్కొనెదను."

(వ్యాసపీఠము పు. 70)

'ఆయుర్వేద' మనే వ్యాసంలోని ఓ భాగమిలా వుంటుంది.

"వ్రాతలేని తొల్లింటి తఱియందు న్దొలు పల్కులన్దము తమ యయ్యవార్లు తమకెల్ల నేయే తెవుళ్ళెట్లు కలిగి ముమ్మరించునో, వానికి యేమందు లెట్లిచ్చి కుదుర్పవలయునో వేర్వేరఁజెప్పి, యగపర్చి, చేసి, చూపించుచుండువారు. కనుకఁ దొల్లింటి మందరు లెంతయో పాటుపడి యెట్టి యిడుమల కోర్చియైనఁ దమతోటి పాటి వారికే మాఱున్గొరక యే మందులిచ్చి తెవుళ్ళన్గుదిర్చి వాసి మీఱఁదమ మనుగడ లీడేర్చు కొనఁగల్గిరి.

(వ్యాసపీఠము పు. 122)

ఆయుర్వేదంలోని శాస్త్ర పరిభాషను తేట తెలుగులో కూర్చిన నారాయణదాసు ప్రజ్ఞ అపారం. కొన్ని పదాలు—

మందరి = వైద్యుడు, ఉసుఱుమిన్కు = ఆయుర్వేదము, చూలేర్పడుట = గర్భసముత్పత్తి, తొమ్మిది మింటి మినుకులు = నవగ్రహములు, విత్తనము =

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుక్రము, నెత్తురు = శోణితము, మైదినుసులు = ధాతువులు, ఆఱుకీసఱులు = షట్కోశములు, నెలనరము = సుషుమ్నానాడి, ఇగరిక = హవిస్సు, కుడువరి = భోక్త, అంట = త్వక్కు, ఎగయూపిరి = ప్రాణము, దిగ యూపిరి = అపానము, మేనినెల నొక్కలాగు గుండుగాలి = సమానము, డోసెగయు గాలి = ఉదానము, ఒడలంతట నలముకొను గాలి = వ్యానము, డోఁకించుగాలి = నాగము, తెలివినిచ్చు గాలి = కూర్మము, తమ్మించు గాలి = కృకరము, ఆవులింపించు గాలి = దేవదత్తము, పీనిగలో నుండు గాలి = ధనం జయము, మాపాకునరము = ఆప్యాయని, డబ్బాటుచావు = అపమృత్యువు, క్రొత్తడి = పతివ్రత, చిలుము = విషము, మొదటినరము = ఇడానాడి, తుది నరము = పింగళానాడి, కిరీటిపచ్చ = గరుడపచ్చ, తమ్మికెంపు=పద్మరాగము, పచ్చపూస = మరకతము, సిరాజి = పగడము, ముగ్గడ్డలు = త్రిమూలకములు, దోరయఱు తెవులు = రాజయక్ష్మ - లాంటి అనేక పదాలు వాడుకలో వున్నాయి, కొన్ని వాడుక నుండి తొలగిపోయాయి, మరికొన్నిటిని రచయితే స్వయంగా కల్పించాడు. వాడుకలో లేని కొన్ని స్వకపోల కల్పితాలు అర్థం కావటం కూడ కష్టం.

నారాయణ దాసు వచనం ధారాళంగాసాగి, సాంఘిక విషయాలు మొదలు కొని వేదాంతార్థాలు బోధించటానికి కూడా అచ్చతెలుగు సమర్థవంతమైందని నిరూపిస్తుంది. పానుగంటి 'సాక్షి' వ్యాసాల్లా అనేక విశేషణాల్ని ఒకచోట గుది కూర్చటం, జంటపదాల్ని వరసగా తెల్పటం, వాక్యం పొడుగ్గా పుటలకు పుటలు సాగటం, సంధిసమాసాల్ని పకడ్బందీగా అనుసరించటం. శాస్త్రీయ పదజాలాన్ని కూడ నాటుతెలుగు నుండి ఏర్చికూర్చటం ఈయన రచనలోని ముఖ్యలక్షణాలు. ఆరంభంలో నన్నయ, తరువాత తిక్కన, శివకవులు, మూడవదశలో తెలగ నాదులు ఈ శతాబ్దంలో నారాయణదాసు వంటివారు కొత్త పుంతల తెలుగు భాషను నడిపించారు.

ప్రాఁ దెనుఁగుకమ్మ[17] (1913)

సలక్షణమైన భాష దుర్గ్రాహ్యమని నిరూపించటానికీ, వ్యవహారిక భాషా వశ్యకతను స్పష్టం చేయటానికీ గిడుగురామమూర్తి పంతులు గ్రాంథిక వ్యావహా రిక భాషావాదాలు చెలరేగిన రోజుల్లో 1913 ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రికలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధంగా ఈ లేఖను ప్రచురించాడు. నాటుతెలుగు మాటలనే గ్రాంథిక పద్ధతిలో రాస్తే ఎంత అసహజంగా, దుర్గ్రాహ్యంగా వుంటాయో తెల్పటానికి ఉద్దేశించిన లేఖ ఇది. పత్రికాధిపతులు దీనికి 'పరిచయము' రాస్తూ, "కాని మాఱుమూల పదములను, మాఱుమూల రూపములను యేరి, గుదిగ్రుచ్చి, యెవ్వరికిఁ దెలియకుండుటయే పరమార్థముగ వ్రాయబడిన యీ వ్యాసము సుగ్రాహ్యమై, సరసమై, నిర్గళముగ వ్యవహరింపబడుచున్న సలక్షణ భాషకుదాహరణముగ సహృదయులగు నాంధ్రభాషాభిజ్ఞులు గ్రహింపగలరు. ఇట్టియపూర్వ కావ్యరచన శబరవాగను శాసనులగు రామమూర్తి పంతులు గారికే చెల్లినది గాని యితరులకలవడుట కష్టము" అని ఎగతాళి చేశారు.

ఈ లేఖలోని నాటుమాటలే ఆనాటి పండితులకు మారుమూల పదాలు, రూపాలై దుర్గ్రాహ్యాలయ్యాయి. లేఖలో వాడిన సంధులు, సమాసాలు అన్నీ సలక్షణాలే. అందుకుమాత్రం పండితులు ఆనందించారు. కాని దీనిపై మండపాక పార్వతీశ్వరశాస్త్రి పరిషత్ పత్రికలోనే 'ప్రాఁదెనుఁగుగమ్మపై నంపగమి' అనే పేర విమర్శాలేఖను రాశారు. ఆయన తప్పులెన్నుతూ ప్రాఁదెనుఁగులు వ్యాకరణ విరుద్ధములైన వాటిని చూపాడేకాని లేఖ మాత్రం మిశ్రాంధ్రంలోనే రాశాడు.

ఉదాహరణకు గిడుగు రామమూర్తి పంతులు లేఖలోని అచ్చతెలుగువచనం ఇలా సాగుతుంది.

"ఇక్కమ్మనుడులను నాయిచ్చమై నేను గూర్చితి. నానాల్క కనువగునట్టు, చదువరి వీనులకింపెడునట్టు. పద్దెంబులివియని పేర్కొవ్వ నేను, బద్దెంబులని పల్కిఁ ప్రాఁబడిఁ బరికించి కీడనిదూరఁగఁ దగదేరికేని గద్దెకూర్పునకునై కట్టడిలేద. గద్దెయో దీని గడియింపనురాదె ? చుక్కలు, గుఱుతులు నానేర్చినట్లు చదువంగ నొనగూరు పొంటెనునిచితిని.దప్పెనిఁబెద్దలివి యుఱకయ చదువుంద."

ఈ లేఖరాయటంలో రామమూర్తి పంతులు ఉద్దేశం తెచ్చి పెట్టుకున్న వ్యాకరణ ప్రయోగాలు ప్రవాహరూపంలో వున్న భాషకు సహజం కాదని చెప్పటానికే కాని, అచ్చతెలుగు మంచిచెడ్డలను గూర్చిన చర్చ చేయటం కాదు. వ్యవహారంలో వుండే అచ్చతెలుగు పదాలు వాడటానికి ఆయనకెలాంటి అభ్యంతరమూ లేదు. పండితులపై పంతంతో నాటుతెలుగులో అచ్చతెలుగు రచయితలననుసరిస్తూ రాసిన లేఖ మాత్రమే ఇది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. దృశ్యభాగము

నాటకము, హరికథ

నాటకం :

అచ్చతెలుగు అభిజ్ఞాన శాకుంతలము (1909)

దాసు శ్రీరాములు పంతులు ఈ నాటక రచయిత. కాళిదాసు నాటకానికి ఇది అచ్చతెలుగు అనువాదం. అలభ్యం. బ్రిటీషు మ్యూజియం, లండనులో ఒక ప్రతి వున్నట్లు కవి కొడుకు దాసు పద్మనాభరావు (విజయవాడ) చెప్తున్నాడు. కవి సంపూర్ణ సాహిత్యాన్ని గూర్చి సిద్ధాంతవ్యాసం రాస్తున్న కవి మనుమరాలికి కూడ ప్రతి లభ్యం కాలేదు.

కాని 'అముద్రిత గ్రంథ చింతామణి' పత్రికలో 'అభిజ్ఞాన శాకుంతలము' పేరులోని 'జ్ఞా' అక్షరాన్ని గూర్చిన విమర్శ వచ్చింది. 'ఒక విద్యార్థి' అనే పేర వచ్చిన ఈ విమర్శ 'జ్ఞా' అనే వుండాలని శాస్త్రపరంగా నిరూపించింది. పత్రికాధిపతులు కూడ ఇది దోషమని ధృవీకరించారు.[1]

1910లో దాసు శ్రీరాములు ఈ విమర్శకు ఈ క్రింది విధంగా సమాధాన మిచ్చారు.[2]

1. 'జ్ఞ' అను వర్ణము యొక్క రూపమెట్లున్ననేమి? లోకులు దానిం జూచి 'జ్ఞ' యనియే చదివిరి కాని మరియొక వర్ణమని తలంచుటకు అవకాశ లేశమునుఁ గానరాదు.
2. నేను రచియించిన గ్రంథములోని భాగమైననుగాదే!
3. నేను దాని నట్లుగనే వ్రాయుమనిన సాక్ష్యమైన లేదే!
4. నేనట్లే వ్రాయుమని చెప్పనవసరము కానరాదే!
5. నేను రచియించిన యచ్చ తెలుఁగులో నావర్ణమే రాదే!
6. లైటిలు పేజీగాని ప్రతి పత్రములో వ్రాయు వ్రాతగాని నేను వ్రాయ వలసిన యవసరము లేదే! ఇంత మాత్రమైన మీరు విచారింపరైతిరి గదా!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. దాని రూపమును(గొందఱొక విధముగాను మఱికొందఱొక విధముగాను వ్రాయుటను యిప్పుడు నేను చూచితిని

8. ఇంక నెవ్వరెవ్వరో యట్లే వ్రాసిరని మీరును వ్రాసి యుంటిరి. ఇచట (1) అర్థవిచారముత్తమము, (2) శబ్దవిచారము మధ్యమము, (3) వర్ణ విచారము అధమము, (4) ఇంక వర్ణరూపవిచారము అధమాధమము అనక తప్పదు.

ఈ జవాబులో ఆనాటి పండితుల దుడుకుతనం కన్పిస్తుంది. తప్పులను కూడ ఒప్పుకోకుండా తప్పుకోటానికి ధార్ష్ట్యం ప్రదర్శించేవాళ్ళు. ముద్రారాక్షస మేమో అన్న సంశయంతో ఆనాటి పాఠకులు కూడా ఉదాసీన భావం వహించే వాళ్ళు కాదు.

వీరేశలింగం పంతులు 'స్వీయచరిత్ర'లో 'అభిజ్ఞానశాకుంతలా'ను వాదం గూర్చిరాస్తూ, "నేను దీనిని రచించిన తరువాత దాదాపు పదేండ్లకు దీనికంటె నెక్కువ మనోహరముగ నుండవలెనని క్రైస్తవ కళాశాలా పండితులగు రాయ దుర్గము నరసయ్యశాస్త్రిగారు, శాకుంతలమును మరల(దెనిగించిరి. ఈ రెంటి కంటెను నధికరమ్యముగా నుండవలెనని రెండు మూడేండ్ల తరువాత చెన్నపురి క్రైస్తవ కాళాశాలా సంస్కృతపండితులగు వేదం వేంకటరాయశాస్త్రి వెండియు(దెనిగించిరి. తరవాత మఱిరెండేండ్లు తాళి మూటికంటెను ముద్దుగా నుండవలెనని దాసు శ్రీరామపంతుల వారింకొక భాషాంతరము చేసిరి."[3] అని అన్నాడే కాని కవిగ్రంథం అచ్చతెలుగు రచన అని చెప్పలేదు.

యన్. ఎస్. సుందరేశ్వరరావు 'దాసు శ్రీరాములు - నాటకకర్త' అన్న వ్యాసంరాస్తూ, "వీరు శాకుంతల ముద్రారాక్షసములను కేవలము అచ్చతెలుగు లోనికి చక్కగా అనువదించిరి (1898)" అని డా॥ పోణంగి శ్రీరామ అప్పారావు రాసినట్టు చెప్పాడు. అలా అచ్చతెలుగు నాటకంగా 'అభిజ్ఞాన శాకుంతలం' గూర్చిన చర్చసాగింది కాని, 'ముద్రారాక్షసం' అచ్చతెలుగు నాటకమో కాదో తెలియటంలేదు. కవికొడుకు పద్మనాభరావుకూడా 'శాకుంతలం', 'చక్కట్లదండ' మాత్రమే శుద్ధాంధ్ర గ్రంథాలుగా తనకు తెలుసని చెప్పాడు. ఏమైనా అచ్చ తెలుగులో నాటకాలు అలభ్యాలు. నాటకంలో విభిన్నపాత్రలకు ఎలాంటి భాష కవి వాడివుంటాడో అన్న జిజ్ఞాస మాత్రం మిగిలిపోయింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హరికథ :

గౌరమ్మపెండ్లి (1940)

ఆదిభట్ల నారాయణదాసు దీన్ని అచ్చతెలుగులో హరికథగా రాసి గానం చేసేవాడు. రచనా కాలాన్ని గూర్చి కథాంతంలో ఇలా చెప్పాడు.

ఆ. ఆట పాట మాట మీటు కూటంబుల
సాటిదాఁటు మేటి చదువరమొన
కాంద్రు దీని నెమ్మిగను డెన్బదవపడి
న్గానక్క మొదటి వేల్పున కిడినాఁడ

తన కిష్టమున్నట్టు కవి శ్రోతలమెప్పును పొందేట్టు 'గౌరమ్మ పెండ్లి'ని గూర్చి రాశాడేకాని కాళిదాసాదుల కథలజోలికి పోలేదు. అందువల్ల పాత్రశీలాన్ని పరిశీలించేటప్పుడు లాక్షణికుల నియమాలు సరిగ్గా పాటింపబడ్డాయా అన్న సంగతి ఆలోచించకూడదు.

ఇందులో కథ ఇది. బ్రహ్మవరాన హిమవంతుడికి గౌరమ్మ పుట్టింది. తగిన భర్తకోసం ఆమె తపస్సుచేస్తే, బ్రహ్మ శివుడేవచ్చి ఆమెని పెళ్ళాడుతాడని చెప్తాడు. ఓసారి శివుడు వికార వృద్ధరూపంలో గౌరిదగ్గరకు వచ్చి తన్ను ఆమె గులాము చేసుకోమంటాడు. ఆమె తల్లిదండ్రుల నడగమని చెప్తుంది. అప్పుడు హిమవంతుడక్కడకొస్తాడు. అతనికి శివుడని తెల్సినా, ఆయన్ని భార్యని పోషించుకోగలిగిన సత్తా చూపించమంటాడు. శివుడు వెళ్ళిపోయి, మళ్ళీ గౌరికి కన్పించి పెళ్ళి అగచాట్లు తనకెందుకని చెప్పి, గౌరమ్మ సందిట అడిమిపట్టినా ఆగకుండా వెళ్ళిపోతాడు. అంతలో చెరువులో ఓ బ్రాహ్మణ బాలుణ్ణి మొసలి పట్టుకొని మింగబోతూంటే, ఆ పిల్లవాడు అరుస్తాడు. దానికి గౌరమ్మ తన తపస్సు ధారపోయటానికి సిద్ధమై బాలుణ్ణి విడవమంటే ఇంతమాత్రానికే తపస్సును వ్యర్థం చేసుకుంటావా అని మొసలి, బ్రహ్మణ బాలుడు అదృశ్యమవుతారు. మళ్ళీ ఆమె తపస్సు చేయబోతే శివుడు ఆమెను ఇంటికి వెళ్ళి తల్లిదండ్రులతో వివాహ ప్రయత్నాలు చెయ్యమనీ, తను వచ్చి ఆమెను వివాహమాడ్తాననీ చెప్పి అంతర్ధాన మవుతాడు. పెళ్ళి పందిరిలో గౌరమ్మ ఒడిలో పంచ శిఖల బ్రాహ్మణ బాలుడు నిద్రిస్తుంటే వేల్పులు సహించలేక ఆయుధాలతో కొట్టబోతారు. వాళ్ళ చేతులలాగే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిలిచిపోతాయి. బ్రహ్మ ప్రార్థిస్తే శివుడు వాళ్ళని కనికరిస్తాడు, గౌరమ్మను పెండ్లాడతాడు.

హరికథ ఆరంభంలో కవి గణపతి స్తవం కావిస్తాడు.

ఆ. తేట సీమపల్కు, తేనియనిగ్గన్న
తల్లి పెండ్లి యంగరొల్లెలిడెద
అంకులందు మొదటి యంపు నీదే మొక్కు
నిక్కికొక్కు నెక్కి దక్కువేల్ప

పెండ్లి అవలి - ఏడుకుఋచల కొలగల చప్పట్లు :

ఎత్తుగడ: వినునీ తల్లి పెండ్లి పాట కద
వింతగ నానాటి మాట

తోడు : వేడుకలూరి యోరి పిళ్ళారి ॥వి॥

అడుగు: కాల్దొక్కువలె వేద్కలేదు నీ కన్న వేలుపుఁ గనరాదు
కుడుముల తిండి కాఁడ - గొప్పబొజ్జగలాఁడ ॥వి॥ (పు-1)

అని గణపతినే శ్రోతను చేసికొని కవి కథ ఆరంభించాడు. గణపతి స్తవంలోనే తన కాలపు సమాజ స్థితిగతులను కూర్చి కూడా ఇలా చెప్పాడు.

కాపి ఆ॥ మూ॥ కు॥ కొ॥ చ :

ఎ. ఎదటఁ గలిసె నాల్గు తెగల వారికున్న మురువు

వెరి. మొదలూడెన్గపుతోనె - ముదితల తొలి పరువు ॥ప॥

అ. ౧. పాలుఁదయ్యె బానిసీడు - పంతులుగా కాపు
తీటిపోయెఁదక్కు రెండు - తెగల కన్ను కైపు ॥ప॥

౨. బిడ్డల తల్లులకు మొదటి - పెండ్లి సాఁగఁజొచ్చె
గొడ్డుఁగోసి కొనెటి మాల - కోవెల జొరవచ్చె ॥ప॥

౩. ఎల్ల తెగలవారు కలిసి - యెంగిలి కుడిచెదరు
బొల్లి మాటలం బసింది - పొంటె సదంగెవరు ॥ప॥ (పు. 3)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తపస్సు చేసుకుంటున్న పార్వతి దగ్గరకు శివుడు ఈ విధంగా వచ్చాడు.

సీ. పలముగ వాచి పిల్కలు పెట్టి చీమూరు
నడుగుల నొరసి వ్రేలాడు పుచ్చె
బొడ్డు కయికి నంద(-బోనట్లు పొడవుగా
ముడుతల(దో(గాడు-పొరక పొట్ట
యెండి పోయిన లో(తు-గుండియకిరుతట్టు
సొట్టయై కదలాడు వట్టి రెట్ట
ముటిగి పోయిన ముక్కు-మొటి పెదవులు, పాచి
వట్టి విస్తుం గ్రమ్ము-మిట్ట పండ్లు

తే. పుసులు వాటెడు మిడి గ్రుడ్లు - బురక బొ(ది
యెలుక జానుగ ల్వెట్టిన - వ్రేల్లు టెల్లు
గూను నడ్డి మొలన్ద - గుల్కొన్న పో(చ
గలుగు ముత్తియ విటి పాలు - డులికి పలికె (పు. 7)

పై పద్యంలో కాళిదాసు వర్ణించిన బ్రహ్మచారికానీ, శ్రీనాథుడు వర్ణించిన కపట బ్రహ్మచారికానీ కనపడడు. కథాగానంలో పరవశించి భక్తితో తలమునక లయిపోతున్న పామర శ్రోతలకు బహుశః నారాయణదాసు శివుడే స్ఫురించి, వికారరూపం కన్పించకపోయి వుండవచ్చు.

పార్వతితో శివుడిలా అన్నాడు.

వేడి ఆ॥ నా॥ కు॥ కొ॥ చ.

ప. నీ(కు దగిన యెయ్యార(పు మగ(డ-నే(డే యీడేటెన్నీ మనుగడ ॥నీ॥

వె. నాకీడైన మిటారి వినవే - నన్నీ గులాముగ నేలుకోవే ॥నీ॥

అ౧. ఎమ్మెకా(డ నీ - డెదిగిన వా(డ - రమ్ము నాతోడ రజ్జునయి కే(డ ॥నీ॥

౨. నిన్ను బెండ్లాడ వేచియుంటి - నీ వేలు మది యిమ్ముదిచీ(కు కుంటి
అన్ను పూస వేఅను కొనకు మోసి - యన్నన్న నన్ని(క బెట్టకు గాసి ॥నీ॥

కలువ దండ: వెంబర బోడి బొల్లి ముది - వెక్కసి యెగ్గడి పాలుడంచునీ
కమ్మని మూతి త్రిప్పకయె-గాది(గ(గన్కొను నన్ను దిన్న(గా
నెంబెటికంబు మానుకొన - వే నిను నమ్ముక వచ్చి నా(డనే
నిమ్ముగ గౌ(గిలించుకొని-యేలుము డబ్బున వాలు(గంటిరో (పు.8)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శివుడికై పార్వతి విరహంతో ఇలా విలపించింది.

నోటి పగ ఉ॥ ఏ॥ కు॥ కొ॥ చ॥

ఎ. తగునా చలము పట్టుట - నమ్మిన యాఁడు
దానిని నుసులు పెట్టుట

వె. అగడు సల్పెదవేల - నకటా యిఁక దాళఁ జాల
మగుడన్నా పెంపు నిల్ప - మగడా రా నెలతాల్ప ॥త॥

అ. నేరకెందుకుఁ బొమ్మంటి - గోరిక దీర
నిగ్గూడ నైతి ముక్కంటి
తారసిల్లిన కలిమి - దక్కించు కొనకుంటి
గేరించు మగవాఁడా - గిత్త తత్తడి ఱేఁడా. ॥త॥

సీ. అలరువిల్తుని తము - రడఁచిన నీకాఁడు
దానిపైఁ గోరిక - తగులదేమొ
గడసు చిత్తరి బూట - కపుమాట నమ్ముడి
తగవు కాదని పాటి - తప్పెదేమొ
చదలేఱు నాయేర - లెదురయి నిన్దన
బిగి కౌఁగిటన్గ్రుచ్చి - విడువదేమొ
నామంచి తలితండ్రు - లేమటి నీవెడ
వాలకమున కొప్ప - జాలరేమొ

తే. పిన్న జాబిలి మూడవ - కన్నునింగి
నేల లేలెడు నేరుపు - నిండుతన్వి
యెదు రెఱుంగక మఱి మఱి - బ్రతుకు వేడ్క
గౌరు ముక్కంటులకు వంతు - గాఁజెలంగు

గు. ఇటుముక్కంటియు మెట్టుపట్టి కవయై - నింపారు చెల్వంబుతో
నెటు లెందేనియుఁ దాము కాని దినుసే - దేలేని యట్లెల్లము
చ్చటల న్మెచ్చికఁ దోఁచువాఁడు మగ యోజన్గ్గాల్చునవ్వారి బా
సటయై కోరని కోర్కు లిచ్చెదరు-పెల్చన్వేల్పు కన్నాకులై (పు. 24)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ హరి కథలో రాగ తాళాలకు నారాయణదాసు తెలుగు పేర్లు పెట్టాడు. తాళానికి నడకను సూచించాడు. రాగానికి ఆయన పెట్టిన పేరు 'అవలి'. ఆయన వాడిన రాగాల మారు పేర్లివి.

నోటి పగ అవలి = ముఖారి రాగం
లేనెల అవలి = శంకరాభరణ రాగం
వెన్నెల అవలి = పూర్ణ చంద్రిక
పెండ్లాము అవలి = కాంతామణి
పొలము గౌరు అవలి = కేదారగౌళ
కలిమి అవలి = శ్రీరాగం
దొరకొలువు అవలి = దర్బారు
ఆమని అవలి = వసంతం
పెండ్లి అవలి = కల్యాణి
పద్యాలకు వాడిన ప్రతినామాలు.
తుమ్మెదకంటు = చంపకమాల
కలువదండు = ఉత్పలమాల
ఏనుగు చెలలాట = మత్తేభవిక్రీడితం
బెబ్బులి చెలలాట
పులి చెలలాట = శార్దూల విక్రీడితం
గండు కెంపు కంటి = మత్తకోకిల
మాట = వచనం

అచ్చతెలుగులో నలుగురు మెచ్చుకునేటట్లు కథను రాయటమే కాక పదుగురెదుట పాడియాడి వినిపించాడు నారాయణదాసు. శ్రవ్య, దృశ్య కావ్యముల కూడలి అయిన హరికథ అచ్చతెలుగులో ఇది ఒక్కటే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. నిఘంటువులు

చౌడప్పసీసములు (17 వ శతాబ్దం)

కవి చౌడప్ప రచించినట్లుగా భావింపబడే ఈ నిఘంటువులో 31 సీస పద్యాలున్నాయి. మట్ల అనంతభూపాలుడు, తంజావూరి రఘునాథ నాయకరాజుల ఏలుబడిలో వారి ఆస్థానాల్లో పేరు పొందిన చౌడప్పే ఈ సీసాలు రాసివున్నట్లయితే కాలక్రమానుసారంగా ఇది తొలి పద్య నిఘంటువవుతుంది. దీనిలో శుద్ధ దేశీయ పదాలకేకాక, అరబ్బీ, ఫారసీ, ఉర్దూ భాషాపదాలకు కూడ అర్థాలు ఇయ్యబడ్డాయి. నిఘంటువు మొదట్లో రెండు కంద పద్యాలున్నాయి. 'కప్పుమెయితేని' పేరిట ముప్ఫయి సీసపద్యాలు ఆంధ్రంలో చెప్పానని (ప.2) కవి అన్నాడు. అందులో పద్యాలిలా వున్నాయి -

సీ. రాణి నాటెంకి కఠాణి దుల్లడులుపై
 తాణి నాగజరీ పఠాణి మావు
రేన రాతిరి నయారె భళాన బాపురే
 గు పల్లముల కోరయనంగ
బుయి నాగ యోని గెల్పు యనాజయింపుమ
 బ్బుయ నాగమొగులు గబ్బుయన త్రుళుల
కొంటకు కొనుట దోకంట దోడ్తెచ్చుటా
 కొంట నాకలియు నూకొంట వినుట

తే. చుంచు నాకందు కొప్పుగ్గడించు టిల్లు
లెంచ నెకసెక్కెము తురంగ లించు టడరు
సూరిజన కల్ప వరదండ శూక తల్ప
డంబు కరివేల్పు పిట్టసిడంబు దాల్ప (ప. 6)

సీ. రంగనా జిగినా వెలుంగు బురింగు చె
 రంగ నాదిన్నెల రంగు లనగ
సింగంబనా హత్తి గొంగ దిక్కాపు బే
 రంగ నాదండ కురంగటనంగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సొంగ నాలాల ముసుంగనాముసుఁ గుపే
        రంగ నాదాటు సివంగి మెకము
కంగ నానుగ్గు సారంగంబు లేడికొ
        రంగె నారాలు టనం బరంగు

తే. నింగి నా బయలు గృంకె మునింగె నాగ
సంగడీ డన నేస్తు హొరంగు మిన్న
నంగదన గోడు సౌరు పులుంగు సాని
బంగరు జరీ బెడంగు ముఖుంగు దాల్ప (ప. 10)

ఈ గ్రంథం చివరి భాగంలో క్రిమిదష్టమై కొన్ని పద్యాలు అసమగ్రంగా వున్నాయి.

అందులో ఒకటి—

సీ. దరికప్పునకు డాగుకరయ మాటికిక
        రయనాఁగను గచ్చి, గిరికివేల్ప
లగ్గుగారాము బలాయంట చెల్వొందు
        మేలు నా వ్రేతల పా...
... వకు విలసిల్లు
        కలమనాకట్టి సంగాతిమన్నె
చీరెత్రాటికిని మంచిది యంట కొాగిబేరు
        వల్లెనాఁ గను గొల్లకల్లరీడ

గీ. నెమ్మియున వా ...
వింటి కొన హెచ్చులోపు కమరు. (ప. 80)

శ్రీ వేంకటేశ్వరాంధ్రము[2] (1650 - 1720)

ఈ పద్య నిఘంటు రచయిత ప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాసాది గ్రంథకర్త గణపవరపు వేంకట కవి. "సర్వలక్షణ శిరోమణి అను నాంధ్ర నిఘంటువు నందు" అని గద్యంలో చెప్పటం వల్ల అది దీని నామాంతర మని తెలుస్తోంది. రచయిత 'అమరకోశా'న్ని దృష్టిలో పెట్టుకొని తన నిఘంటు వును వర్గాలుగా విభజించాడు దీనిని దేవతాప్రకరణం, మానవప్రశంస, స్థావర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిర్ణయం, తిర్యగ్జాతి భేదం, నానార్థ వర్గ నిరూపణం గల ఏకోల్లాసంగా రచయిత రాశాడు. ఇరవైనాల్గు పుటల గ్రంథంలో 129 సీస పద్యాలున్నాయి.

ఆరంభంలో—

కం. శ్రీభామా నర్మోక్తిక
ధాళవ నిజమందహాస ధాగధగ శ్రీ
శోభాంచిత తత్కుచ కుం
భా భోగవిలాస వేంకటాచలవాసా.

అని తిరుపతి వేంకటేశ్వర నామాంకితంగా రచన మొదలెట్టాడు.

ఈ పద్యం దేవవర్గులోనిది—

సీ. శ్రీకరంబుగను దేశీయముల్ తద్భవ
ములు తెన్గు పదములు గలయఁ జేర్చి
దైవత మానవ స్థావర తిర్య గా
ఖ్యల నాల్గు వర్గువులలరఁ గూర్చి
నానార్థ వర్గువులో నూటయిరువది
యెనిమిది పద్యము లనువు మీఱ
సీసములుగ వివరించి యాహ్వయముల
తుదలందు సంస్కృత పదము లునిచి

తే. యమరసింహ సమానమై యమర సకల
కవులు బొగడంగ లోకోపకారముగను
క్షితిని నాంధ్రనిఘంటు గాఁ జేసినాఁడ
నంకితంబుగ నీ పేర వేంకటేశ

అని అచ్చతెలుగులో చేరిన దేశ్యతద్భవనామాన్ని ఒకచోట కూర్చి, వాటి చివర సంస్కృత సమ పదాల్ని చెప్తాననీ, తద్వారా లోకోపకారమవుతుందనీ రచయిత తెల్పాడు.

నిఘంటువులో మొదటి పద్యమిలా వుంది—

సీ. పెరుమాళ్ళు నల్లదేవర కట్టి సంగాతి
వెడవిల్తునయ మచ్చ యెదదమేటి
యడుగు చెమ్మటలాడు గుడుసువాల్నెరజోదు
బూరగొమ్ము తుపాకి పొట్టివడుగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంట వలఁతి నంటు పాప పానుపుదంట
తరిగట్టు మోపరి గరుడి రౌతు
జిడ్డు సంద్రపుటల్లుఁ డుద్దకేల్ దొరబిడ్డ
వేకంటిసైదోడు వెన్నదొంగ

తే. తాత తండ్రి సిరిమగఁడు తమ్మికంటి
మొసలి దాయొంట్ల దారి క్రొంబసవుడాలు
సాలునాదాల్పు వెలదీవి పాలెగాఁడు
వెన్నుఁడన నీదు పేళ్ళు శ్రీవేంకటేశ.

ఈ గ్రంథం పిల్లలు కంఠస్థం చేయటాని కనువుగా, ధారణకు సులభంగా వుండే దృష్టితో రచింపబడింది.

ఆంధ్రనామ సంగ్రహము[3] (1680)

ఈ పద్యనిఘంటువును కాశీవిశ్వనాథుడికి అంకితంగా రచించింది పైడి పాటి లక్ష్మణకవి. దీన్లోనూ, 'అమరకోశా'న్ని అనుసరించిన వర్గవిభజన వుంది. దేవవర్గులో 42 పద్యాలు, మానవవర్గులో 81, స్థావరవర్గులో 37, తిర్యగ్వర్గులో 20, నానార్థవర్గులో 29 పద్యాలు వున్నాయి. గ్రంథం చిన్నదైనా తెలుగునిఘంటువుల్లో మిన్నగా, పుట్టిననాటి నుండి పఠన పాఠనాల్లో వుండి ప్రచారం పొందింది, పలుమార్లు పలువురచే ప్రకటింపబడింది. వావిళ్ళవారు టీకను రాయించి, ఆయా పదాలకు కఠినమైన చోట్ల వ్యాకరణాంశాలు చేర్చారు. అడిదం సూరకవి దీనికే శేషనిఘంటువును రాశాడు. దీంతోపాటు 1966లో వావిళ్ళవారు 'ఆంధ్రనామ సంగ్రహము'ను ప్రకటించారు.

దేవవర్గులోని మొదటి పద్యం ఇలా వుంది.—

సీ. ముక్కంటి యరపది మోములు వేలుపు
మినుసిగదయ్యంబు మిత్తిగొంగ
గట్టు విల్తుడు గఱకంతుడు మిక్కిలి
కంటిదేవర బేసి కంటివేల్పు
వలిమలల్లుడు మిన్నువాఁక తాలుపుకొండ
వీటిజంగము గుజ్జువేల్పు తండ్రి
వలరాజు సూడు జక్కులఱేని చెలికాఁడు
బూచుల యెకిమీఁడు పునుక తాల్పు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. విసపుమేఁ తరి జన్నంపువేఁటకాఁడు
బుడుత నెలతాల్పు వెలియాల పోతురౌతు
తోలుదాలుపు ముమ్మొనవాలు దాల్పు
నాఁగ (భవ దాఖ్యలొప్పునంధక విపక్ష) (ప. 6)

ఇలా తెలుగు పర్యాయపదాల నన్నిటినీ ఒక్కచోట చేర్చి, వివరించేటప్పుడు మాత్రం సంస్కృత పదాల్ని ఉపయోగించి రాశాడు రచయిత. పైపద్యంలో కుండలీకరణముంచిన విధంగ ప్రతి పద్యంలోను వివరణాత్మక పదం తత్సమమై వుంటుంది.

కం. ఎదయన డెందంబనఁగా
మదియనఁగా నెడఁదనంగ మఱియుల్లము నా
(హృదయమునకు నివి యెసఁగును
విదితంబుగ నాహ్వయములు విశ్వాధిపతీ) (మానవవర్గు ప. 22)

ఇలా రాయబడ్డ ఈ 'ఆంధ్రనామ సంగ్రహము'ను ఒక తరం పూర్వం వరకు పెద్దలు తమ పిల్లలతో అమరకోశంతో పాటు చదివించేవారు.

ఆంధ్రనామ శేషము[4] (1750-1780)

ఈ పద్య నిఘంటువును అడిదం సూరకవి రాశాడు. 'ఆంధ్రనామ సంగ్రహం'లో చెప్పని తెలుగు మఱుగులన్నింటిని గూర్చి 'ఆంధ్రనామ శేషము' అనే పేర రచయిత చెప్పటంవల్ల (ప. 3) ఇది 'ఆంధ్రనామ సంగ్రహాని'కి పూరకంగా భావించాలి. సూరకవి మహాకవి. 'నిగ్రహానుగ్రహ సమర్థుడి'గ చాటువుల్లో పేరెన్నిక గన్నవాడు. ఐదు ప్రత్యేక వాఙ్మయ శాఖలకు చెందిన 'కవిజన మనోరంజనము' (కావ్యము), 'రామలింగేశ్వర శతకము', కవి సంశయ విచ్ఛేదము (లక్షణ గ్రంథం), 'ఆంధ్ర చంద్రాలోకము' (అలంకార గ్రంథం) ప్రస్తుత గ్రంథమైన 'ఆంధ్రనామ శేషము'ను ఆయన రచించాడు.

ఈ నిఘంటువును రామచంద్రాపురంలోని ఈశ్వరుడికి అంకితం చేశాడు కవి. ఇందులో 78 పద్యాలున్నాయి. వర్గ విభాగం లేదు. చివరి ఆరు పద్యాలు (72-77) నానార్థకాలుగా కూర్చబడ్డాయి. తెలుగు కవీంద్రులకు 'తెలుగుం గబ్బపు మర్మము తేటతెల్లము గాఁగన్ దెలియగఁ జెప్పితి' (ప. 78) అని గ్రంథరచన చేశాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉదాహరణకు—

కం. తలియజ్ఞ చనన సమయం
బు అఁదనఁగను సరకుసేయకుండెన నఁగఁ జే
శ్శాలపగు గణింపఁడనుటకుఁ
(గరిచర్మాంబర త్రినేత్ర గౌరీమిత్రా). (ప. 4)

తే. పెంపుసెందెను దామర తంపరయ్యెఁ
బ్రజలెనెగడెను గొనసాగె బలిసె పెరిఁగె
ననఁగరేకెత్తె ననఁగఁ బేళ్ళయ్యెవృద్ధి
పొందెననుటకు (శేషాహి భూషితాంగ) (ప. 5)

ఈ పద్యాలు చూస్తే పైడిపాటి లక్ష్మణ కవిలాగా కేవల నామవాచకాన్ని మాత్రమేకాక, భాషాపరిపూర్ణతకై క్రియాపదాన్నికూడ చేర్చి సూరకవి తెలుగుకు సంపూర్ణ నిఘంటువుగా ఈ 'శేషా'న్ని రచించాడనవచ్చు. అట్లాగని కేవలం క్రియలు చేర్చిన నిఘంటువు మాత్రం కాదుఇది. కవులు వాడినవీ, వ్యవహారములోవున్నవీ, 'ఆంధ్రనామ సంగ్రహము'లో చెప్పనివీ అయిన పదాల్ని పేర్కొన్నాడు కవి.

ఉదాహరణకు—

కం. పొలయలుక యనఁగ నెయ్యపు
టలుకయనం బ్రణయ కలహమలరారుఁ గుచం
బుల కొప్పు నామములుగు
బ్బలనంగాఁ జన్నులనఁగ బాలిండ్లనఁగన్. (ప. 62)

తే. చౌటి మున్నీరనఁగ నుప్పుసంద్ర మనఁగ
రాజిలుచునుండు లవణ వారాశి పేళ్ళు
కాలువన బట్టెయనఁగను జాలనం గఁ
గుల్యకభిధానమై పొల్చు (గుధర నిలయ). (ప.63)

అలాగే నానార్థాలు ఇలా వున్నాయి.

కం. వడియనఁగా గాలంబగు
వడియన వేగంబునకును వర్తిలు బేరై
మడియనఁగే దారంబగు
మడియనఁగా శుద్ధికిని సమాహ్వయమయ్యెన్. (ప. 72)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. ఈఁడనఁగ వయసుపేరగు
నీడన సామ్యంబునకును నెసఁగును బేరై
నాడన రాజ్యము పేరగు
నాఁడనఁ దత్కాల మందనఁగఁ బెంపారున్. (ప. 73)

ఈ నానార్థక పద్యాలను చూసే తరువాతివాళ్ళు ప్రత్యేకంగా నానార్థక నిఘంటువులు, శతకములు రాయటం మొదలెట్టారు. ఈ నిఘంటువుకూడ 'ఆంధ్రనామ సంగ్రహము'తో పాటు 200 సంవత్సరాలపాటు పఠన పాఠనాల్లో వుండి తెలుగు భాషాబోధనలో ఎంతో ప్రయోజనకారిగా వున్నది. ఇదే అనేక ముద్రణలను పొంది వావిళ్ళ వారిచేత టీక, అకారాది శబ్దాను క్రమణికల కూర్పును పొందింది.

ఆంధ్రభాషార్ణవము (1760)

'ఆంధ్రామరము' అని నామాంతరం కలిగిన ఈ పద్యనిఘంటువు రచయిత కోటి వెంకనార్యుడు. అచ్చతెలుగు నిఘంటువుల్లో ఇంతపెద్ద నిఘంటువు మరిలేదు. కవిదీన్ని మాతృభూత స్వామికి అంకితమిచ్చాడు. కోటి వెంకనార్యుడు పాండ్య, చోళ, రఘునాథనాయకాది మహీపాలురచే సత్కృతుడు. 'ఉద్దండకవి' బిరుదాంకితుడు రఘునాథ తొండమాను ప్రేరణచే నిఘంటువును రాశాడు;

ఈ నిఘంటువు రచనకు రఘునాథరాయలు వేంకనార్యునికిలా ప్రేరణ కలిగించాడు.

తే. దేవతల భాషగావునఁ దెలుఁగు కన్న
సంస్కృతము మిన్నయాయుక్తి సరియెతెలిసి
రసికుఁడగు వాఁడు తనదుజాబు సికలోనఁ
దులసినేయిడు కొనునొ జాదులనెయిడునొ (ప. 10)

తే. కాన యీ యాంధ్ర కృతులందుఁగలుగునట్టి
పదములకు నెల్ల నర్థమేర్పడెడు రీతి
నద్భుతంబుగఁగృతిని జేయంగవలయు
నర్థమైన రసస్ఫూర్తి యగుటయరుదె (ప. 11)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రంథావతరికలో తన ప్రతిభాదికమునే కాక తెలుగుభాషా విశిష్టత కూడ తెల్పాడు కవి. నిఘంటువులో స్వర్గ, వ్యోమ, దిక్కాలాది వర్గముల విభాగాలతో మూఢు కాండలున్నాయి. ఉదాహరణకు నిఘంటువు ఇలావుంది.

సీ. గట్టుల యెకి మీఁదుఁగన్న వాల్గంటిని
జెట్టఁబట్టుక యేలినట్టి దిట్ట
మున్నీటి రాచూలి ముక్కాకెం జెదలోనఁ
గ్రొవ్విరిగాఁదాల్చుకొన్న మేటి
గబ్బుచెంక మొకంబు గట్టికళవసంబు
కుబుసంబుగాఁ జేసికొన్నదంట
ప్రాఁబల్కు గుబ్బముల్పన్ని సిస్తగునట్టి
పుడమితేరెక్కెడి పోటుకాఁడు

తే. జముపగఱ బూచులదొర తొల్లిఁగమయ్య
మినుసికగలాఁడు ముక్కంటి యనఁగ నిట్లు
యౌగికంబుగ భవదాఖ్య లలరియుండు
ధాతృనుత పాదజలజాత మాతృభూత

ఈ నిఘంటువులో తత్సమపదాలకు సరైన అచ్చతెలుగు పదాలివ్వబడ్డాయి. సి. పి. బ్రౌను[6] తయారు చేయించిన పదసూచికలోని ఆద్యంత పదాలు కొన్ని—

అ	తృ	౧-౨-౨	ఏవకారార్థము
అంకవన్నె	ద్వి	౩౭౪	అశ్వపార్శ్వావలంబి రజ్జువు
అంకకాడు	తృ	౧౬	ప్రధానుడు
అంకు	ద్వి	౨౬౪	దంష్ట్రామూలము
హాయలు	ప్ర	౧౭౭	విలాసము
హాయల్బండి	ద్వి	౩౭౬	కంబళి వ్యూహము
హారగు	ప్ర	౧౭౭	విలాసము
హారవల	ద్వి	౨౮౫	వన్నెగల కోక
హోరాహోరి	తృ	౧౧౫	అవిచ్ఛిన్నము

ఇది చక్కటి నిఘంటువు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశ్య నామార్థకోశము[7] (1837)

160 పద్యాలున్న ఈ చిన్న నిఘంటువును రామాయణం కృష్ణయమంత్రి రచించాడు, వేంకటాచల వాసునికి అంకితమిచ్చాడు. ఇది ఏకాశ్వాస గ్రంథం. గ్రంథారంభంలో—

తే. చలువజోతి యనాఁగ జాబిలి యనంగ
కువల యంబున వెన్నెల గుత్తి యనఁగ
వెన్నముద్ద యనాఁగను విశదము గను
నాల్గు పేళ్ళొప్పు శశికంజస గిరి నివాస

కం. వలి మొల్క యనఁగ నాయజుఁ
డిల కట్టి యనం గిరీటి కింపగు బేరౌ
చలిమిరి మలయన హిమగిరి
వెలయుంగిత్తనఁగ నగ్ని వేంకట నిలయా

ఇందులో పది పుటల శబ్ద సూచి వుంది. ఉదాహరణకు—

అంకిలి చేయు క్రి.	=	అడ్డుపడు	౧౪౩-౪౫౪
అంగ దట్టము	=	పావడ	౨౯-౯౬
అంజ	=	పాదము	౫౪-౧౫౧
అంటెలు	=	బొంత, దుప్పటి	౩౪-౧౦౬
అంటొట్లు	=	వానవెలసిన పిమ్మట చూరు నుండి పడెడి నీటి బొట్లు	౪౮-౧౩౮
అండె	=	వసంతము లాడెడి క్రోవి (సీతారామాచార్యులు ఈ పదాన్నే 'అందె' శబ్దంగా సూచించాడు).	౭౯-౨౪
అకరు	=	పుష్పములలో నుండు మృదు పదార్థము కేసరము	౪౭-౧౩౨
ఎలుక	=	తెక్క ద్ర. ఇలుహు	
ఎలుకువ దప్పు క్రి.	=	తెలివి తప్పు	౮౭-౨౨౦

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాగము	=	ఈవి ప్రా. ఛాగో / సం. త్యాగః	౧౧౪ - ౩౬౦
వఱువాత	=	ప్రొద్దున ద్ర. వెడవారె ప్రాతఃకాలము	
వలి మొల్క	=	1. భీముడు 2. హనుమంతుడు	౪ - ౨
హరివాణము	=	పళ్ళెము	౨౩ - ౮౩
హెరవళి	=	చిత్రవస్త్రము	౩౧ - ౧౦౨
హోరాహోరి	=	ఎడతెగక, అవిరామము	౧౨౬ - ౩౯౩

ఇలాంటి అపురూప గ్రంథం తొలి ముద్రణతోనే చెల్లిపోయింది.

ఆంధ్ర పద పారిజాతము[8] (1850)

అకారాది క్రమంలో కూర్చబడ్డ ఈ నిఘంటువును రాసింది ఓగిరాల జగన్నాథకవి, గురజాడ శ్రీరామమూర్తి. దీన్ని పిడుగు అప్పారావు ముద్రింపించాడు. ఉదాహరణకు ఇందులో పదాలు—

పుట 36లో—

ఆగుట	=	అడ్డగించుట, నిలుపుట, ఆకర్షించుట
ఆగుబ్బతిల్లుట	=	వృద్ధినొందుట
అగుబ్బ	=	యుగపత్తు
ఆచక్కి	=	ఆస్థానము
ఆంచికొనుట	=	అపహృతి చేయుట

పుట 329లో—

తెలివిడి	=	దృష్టాంతము, తెలియఁ జేయుట
తెలివికత్తె	=	వివేకము కలది
తెలుపల వాడు	=	తిలఘాతకుడు, వస్త్ర భేదక స్త్రీ, గోరక్షక జాతుడు, తిలకర్మోపజీవి
తెలుంగు, తెలుఁగు	=	(త్రిలింగ) ఆంధ్రభాష

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుట 473లో—

పరిచాళిక	=	మల్లయుద్ధములోని విశేషము
పరిఢవిల్లుట	=	ఇది యన్యదేశ్యము, నడచుట, అతిశయిల్లుట ఉ. భావజ వికారములు కడు పరిఢవిల్ల
పరి పరి	=	బహు ప్రకారము ఉ. వాహకుల్ పరిపరి లాగులం గుదియ బట్టుచు రాజై

లక్ష్మీనారాయణీయము[9] (1870)

ఈ శుద్ధాంధ్ర ప్రతిపదార్థ పర్యాయపద నిఘంటువును కొట్ర లక్ష్మీ నారాయణశాస్త్రి సలభై వేల పదాల్ని అకారాది క్రమంలో ఎనిమిది సంవత్సరాలు శ్రమపడి కూర్చాడు. పీఠికలో "అచ్చాంధ్రము, మిశ్రాంధ్రము అని తెలుగు రెండు రకములు అచ్చ తెలుగు కూడ ఆదిలో ప్రత్యేకముగ సకల జనుల వ్యవహారమందును, కవుల గ్రంథములందు నుపయోగించిన దేశ భాషగ నుండి యిప్పటికి పూర్తిగ క్షీణావస్థకు వచ్చినది గాని అచ్చటచ్చట కొన్ని శుద్ధాంధ్ర ప్రబంధములు పద్య పర్యాయ నిఘంటువులు రచింపబడినవి. భాషాభివృద్ధికి నిఘంట్వాద్యాధారములు లేక క్షీణావస్థ ఘటించినదని బోధించుచున్నది. దేశ మందంతట సంస్కృత పద ప్రచార మధికమగుటచే శుద్ధాంధ్ర పదములు కర్ణ కఠోరములుగ వినబడుచున్నవి. శ్రవణ భాషణములకు దూరములైన వట్లుండుట సహజము. కొందరు అచ్చిక పదములు ప్రబంధముల వ్రాయగూడదనియు ప్రస్తావించుచున్నారు. కాని యీ భాష వ్యాకరణాది విషయములు విభక్తి చంద్రిక మొదలగు చిన్న పుస్తకములచే అల్ప కాలములో నేర్పనగును". అని అంటూ "నిరాధారముగనున్న శుద్ధాంధ్రమునకు ముందు నిఘంటువును వ్రాయుదు గాక" అని నిశ్చయించుకొని నిఘంటువును రాయటం మొదలెట్టారు.

అచ్చిక పదస్ఫురణ లేనప్పుడు తత్సమాధారంగా పర్యాయ పదాల్ని గ్రహించటానికి పదమూడు పుటల 'అనుబంధం'లో ఇలా కూర్చాడు నిఘంటు కర్త.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తత్స	అచ్చ	తత్స	అచ్చ
అంకురము-	ఇరుగు	అ(త్రార్థకము-	ఇంచుక్
అంగరక్ష-	అంగరేకు	అధముడు-	అనద
అవసతమగు-	అత్తమిల్లు	అబద్ధోక్తి-	కల్ల
అత్యంతము-	అనయమున్	అభిగమనము-	ఎదిరించుట

నిఘంటువులో ఆరంభ పదాలిలా వున్నాయి.

అ = ఒక అక్షరము

1. శ. వై. అన్య (మఱియొక దాని లేమిని తెలిపెడి) "కుల ప్రయుక్తమగుచున్న సనాతన ధర్మమి త్తెఱంగ" (భార. విరాట. ఆ. ౧)

2. (తనంతట అను అర్థమును తెలిపెడిని) ఉ. "ఇమ్మగ సర్వధర్మములు నీవ యెఱుంగుదు" (కళా. ఆ. ౪)

3. (బొత్తిగా అను అర్థమును తెలిపెడి) తే.గీ. "కులము పాడినడపఁ దలఁపఁడ పతి" (భార. ఉద్యో. ఆ. ౩)

పుట 590 లో—

మురువు=1. శ (గర్వము) చూ. ౧. అడటు. తే. "అతనిమేని సోయగంబును బీరంబు చొప్పు మురువు, తడవుగాఁ జూచియ."

2. శ. (సౌందర్యము). ౨. అంగము

3. శ. విణ (సుందరము) పై

4. ఆం. ౨౫౨ (మంజులము) చూ. ౨ అందము

5. సా. (శృంగారగర్వము) చూ. ౨, గరువ తనము

6. శ. భూ. ౧ మురు

7. శ. చూ. ౨ మురుగు

8. సా (విలాసము) చూ 3. అగ్గలిక

'శబ్ద రత్నాకరం'లా ఇది ఎంతో ఉపయోగకరమైన నిఘంటువు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేల్‌నుడి కదలి[10] (1875)

మారేపల్లి రామచంద్ర శాస్త్రి దీన్ని ప్రమాణాంధ్ర నిఘంటువుగ రాయ బూనాడు. తాను కూర్చిన అచ్చతెలుగు పదాలు కొన్ని 'మచ్చునుడులు'గ ఆరు పుటల గ్రంథాన్ని 1945 లో యలమంచిలి శ్రీరామలింగేశ్వరాలయ సత్రయాగ నిర్వాహకుల ధనసహాయంతో ప్రకటించారు. రెండు పుటల పీఠిక రాస్తూ "వ్రాల వరుసను వెలువడిన తెనుగు నుడి దండలలో హెచ్చుగ పనికి వచ్చినదియు, పనికి వచ్చుచున్నదియు, కీర్తిశేషులు బహుజనపల్లి సీతారామాచార్యులు గారి శబ్ద రత్నాకరము ఐనను అదియు లోట్లు లేనిది కాదు. కాన ప్రయత్నించి దాని కంటె మంచి నిఘంటువు వ్రాయదగునని సుమారు నలుబది యైదేండ్ల క్రిందటనే తలంచితిని. అట్టి యెడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు సర్వంకషమైన తెలుగు నిఘంటువు ప్రకటింతురని తెలువ నాపని సడలించితిని. కాని దాని మచ్చు నుడులు చూడ అది ఉత్పత్తి వ్యుత్పత్తులు సరిగా తెలుపదనియు సర్వంకషము కాదనియు తేటపడె. అందుచే నా ప్రయత్నమును మరల మొదలిడి పనిచేయు చున్నాను." అని రాశాడు. అసలు నిఘంటువు వెలువడ లేదు కనుక మచ్చు నుడులు కొన్ని పరిశీలిద్దాం. 'సూర్యరాయ నిఘంటువు'లో కంటే ఇందులో అచ్చ తెలుగు పదాలు హెచ్చుగా వున్నట్టు '+' గుర్తుతో నిఘంటుకర్త కొన్ని పదాల్ని ఉదాహరించాడు. అవి-

అంక - నా. పే. ౧. వై. పు. గు (√ అంకు + అ) చేరునది, చేర్చునది. సీ. "అంతంతం బసిబిడ్డ లడ్డంబు నుడిసిన జంకించి **మిన్నంకం** జౌకళించు (బో. ఆ. 6)

అంక - 3. ఊరు. A village ము. కోలంక, బొడ్లంక, వక్కలంక 4. మనుగడ; బ్రతుకు.

అంకసరి - నా.పే తరము. A generation. గు. (అంక + సరి) మనుగడ, మొత్తము, "ఎన్నో అంకసరుల నుండి మేమిక్కడ ఉన్నాము". (నా)

అంకారించు - ఉ.ఎ.చె. 'ఒడ తెరచాపఎత్తి కొనినడచు' √ హంకార్నా

మూడవ పేజిలో___

ఇలాకా - ఆ.ప పే. ౧ సంబంధము, ౨ శాఖ √ ఇలాకహ్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాంబనిఘంటువు[11] (1890)

19వ శతాబ్దంలో ప్రసిద్ధుడైన కస్తూరిరంగకవి ఈ నిఘంటువును శివుడి కంకితంగా రచించాడు.[12] తనను 'నిస్తుల లక్షణకవి' అని (ప. 96) తెలుపు కున్నాడు. సుకవి తతులకు తారకమవుతుందని (ప. 97) దీని ప్రాశస్త్యాన్ని వివరించాడు. గ్రంథవిషయాన్ని గూర్చి తొలి పద్యంలో "దేశీయములు, తద్భవ ములు కూర్చి దైవ, మానవ, స్థావర, తిర్యక్ సంజ్ఞలతో నాలుగు వర్గులుగ వ్యర్థశబ్దములు, కుంటినడక, కొఱత రానీయక ఉర్వీజనుల కుపకారముగ నాంధ్రనామ నిఘంటువును సీసశతకముగ" చెప్పెదనని ప్రతిజ్ఞచేశాడు. ఉదా హరణకు—

సీ. ముక్కంటి తొలిపట్టి మొట్టికాయల మెప్పు
గొప్ప బొజ్జ గలాఁడు గుజ్జువేల్పు
గబ్బుచెక్కిళ్ళ మెకము మోముగలసామి
కలుఁగు లాయపుఁదేజి బలుసిపాయి
గుంజిళ్ళు పెట్టించుకొను మేటి బళ్ళారి
కుడుము దాలుపు పెద్ద కడుపువేలు
పొంటి పల్లుదొర ముక్కంటి పందుల మెక్కు
దేవర చిలువ జందెముల మేటి

తే. జమిలి తల్లుల బిడ్డ పెద్దమెయి ప్రోడ
చేటవీనుల దణిపని చెఱుపువాఁడు
మొదటి వేలుపు వెనకయ్య పుంజుదారి
పెద్దయనఁదగు గణపతి పేళ్ళసాంబ (దేవవర్గు ప. 2)

సీ. పిన్నకొండికవాఁడు చిన్నపడుచు చోఱ
పసివాఁడ నెడిపేళ్ళు బాలునకగుఁ
జతురుపేళ్ళగుదిట్ట జాణ దంట వలంతి
వెరవరిప్రోడ నేర్పరి యనంగఁ
జెలికాఁడు సంగాతి చెలిమిరి గాదిలి
సకియ సంగడికాఁడు సంగడీఁడు
చెలినే స్తియనఁ జను స్నేహితునకుఁ జెల్మి
నంటుమాలిమి పొందనంగ మైత్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. కొఱలు గుఱుచటింగణ గిడ్డగిఱుక గుజ్జు
పొట్టియన నామనాఖ్యతా గట్టివాయి
జాఁగ జంత గయాళియు నాఁగదనరు
ధూర్తవనితకు దురిత విదూరసాంబ (మానవవర్గు ప. 5)

సీ. పావాలు, పావలు పావుకోళ్ళన జెల్లుఁ
బాదుకాభిఖ్యలు పాయపోసు
తాడ్పులు పాపోసులుద్దముల్ మెట్లు చె
ప్పులనఁగ బాదరక్షలకుఁ దనరు
నంగడి బాజారనంగ విపణిపోల్చు
గొనమల్లెనారి నాగుణము పరగు
మొన యొడ్డనఁగ వ్యూహమునకగు బెడబొబ్బ
యార్పున నట్టహాసాఖ్యలెసఁగు

తే. లావుసత్తువ యనఁగ బలంబుచెలఁగు
నట్టమొండె మనఁగఁగ బంధాఖ్యలలరు
దూలననతీఁట యనఁగఁ గండూతికొనరు
శంబరాహిత మదభిదాడంబసాంబ (మానవవర్గు ప.44)

నిఘంటువు పద్యాల్లో అచ్చతెలుగు కవులువాడిన పదజాలమేకాక వ్యవహారంలోవున్న ఇతర తెలుగుపదాల్ని రంగకవి చేర్చాడు. మానవవర్గు చివర, ఈ వర్గులు "సమ్మదమున జేసితి. దీనిని వినిసజనులు భళా! చొక్కమ్మ యెంతయు ననఘుమ్మ" అంటారని (ప. 53) కవి రాసుకున్నమాట యదార్థం.

ఇంకా —

సీ. జముకాణము తివాసి జంబుకాణంబు నంగఁ
గంబళాఖ్యలగు బంగారు హొన్ను
జాపవా పుత్తడి మేలిమి బంగరు
పసిడి హొన్నుకడాని పైఁడియుదిరి
యునసువర్ణము పొల్చునపరంజి కుందనం
బనఁ దప్తకనక మౌఁదునుక తునియ
చిదురుప చిదురునాఁ జెలఁగు ఖండమునకుఁ
బొదిగ్రోగు వామియుఁ గ్రోవుతిట్ట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. కుప్పయన రాశికగు సజ్జయుప్పరిగయు
మహలు మేడయనంగ హర్మ్యమగుఁద్రోవ
దారితెన్ను తెరువనఁ బంధంబు వెలయు
రవిరజంబన లవము పేళ్ళవును సాంబ (స్థావరవర్గు ప. 67)

ఈ వర్గు చివర నిఘంటుకర్త, "దీనికి సవరణ వ్రాసినను, వినిన, చది విన మానవులకు విద్యామతి వైభవశాలురుగా నొనర్చుమని" సాంబుని వేడు కొన్నాడు. తానెంత పరిశీలించి రాసినా, నాగరికత పెరుగుతూన్నప్పుడు, తన కాలంలోనూ తనకు తెలియనివి వున్నట్లయితే సవరణ రాయమని పండితులను కోరటంలో రంగకవి ఉదారత, భాషా సేవాభిలాష ద్యోతకమవుతున్నాయి.

ఆపైన -

సీ. గురువన నొజ్జకుఁ బరువునకుఁ జెలంగు
నారి నా యల్లెకు నాతికెనయు
నూరన బల్లెకు నూరువునకుఁ బొల్చుఁ
దమి యన రాత్రికిఁ దమికి నమరు
గరియన దంతికి గప్పునకుఁ దనర్చుఁ
జింతనాఁ దింత్రిణి చింత యొనరు
మూల యనఁ గఁ గోణమునకు రిక్కకుఁ జెల్లు
మనువన బ్రతుకును మనువు నగుఁ

తే. గూట మన శిఖరమునకు గుంపున కగు
జాతియన నన్వయము నకు జాతి కెనయుఁ
బురి యనఁగ నెమ్మి తోఁకకుఁ బురికిఁ దనరు
సకల సుర చక్రవర్తి శ్రీ సాంబమూర్తి (నానార్థవర్గు ప. 95)

నానార్థవర్గులోని ప్రతి పద్యంలోని పదాలకు సంస్కృతాంధ్రాల్లో అర్థాల వివరణ వుంది. పై పద్యంలోని పదాల వివరణ —

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

	పదము	సంస్కృతమయినపుడు	తెలుగయినపుడు
1.	గురువు	ఉపాధ్యాయుడు	బరువు
2.	నారి	స్త్రీ	అల్లెత్రాడు
3.	ఊరు	తొడ	గ్రామము
4.	తమి	రాత్రి	కోరిక
5.	కరి	ఏనుగు	కటి, నలుపు
6.	చింత	విచారము	చింత చెట్టు
7.	మూల	నక్షత్రము	కోణము
8.	మనువు	ఒకరాజు	బ్రతుకు
9.	కూటము	కొండకొన	గుంపు
10.	జాతి	జాజిపువ్వు	కొలము
11.	పురి	పట్టణము	నెమలి పింఛము

ఈ నిఘంటువుకు కూడ అకారాది శబ్దానుక్రమణిక రాయించి వావిళ్ళవారే 'ఆంధ్రనామ సంగ్రహ, శేషము' లతో పాటు నిఘంటుత్రయాన్ని ఒకే సంపుటంగా కూర్చారు.

దేశిపద నిఘంటువు[13]

కర్తపేరు తెలియని తాళపత్ర ప్రతిఇది. 22 నుండి 80 సంఖ్యగల పుటల్లో నాలుగు మాత్రమే లభ్యం. ఉదాహరణకు 22 వ కమ్మలో—

అరిడి = అబ్బురము;	అలిమి = ఉంచి;	అంగార్చి = పొగడి;
అట్టిద = అటువంటిద;	అసలు = బురద;	అలవు = బలిమి;
అశ్చిరేమె = కొదవ;	అంగద = వెత;	అన్నువ = పైకము;
అన్ను = స్త్రీ;	అరచె = కూతె;	అడ్డసాళ్ళు=పాచికలు;
అగ్గలము = అధికము;	హైసరి = శాబాసు.	

ఈ ప్రతి విద్యార్థులెవ్వరో సాహిత్యాధ్యయనం చేస్తూ రాసుకున్న ప్రతి పదార్థాల పుస్తకంలాగా వుందికాని నిఘంటువులాగ కన్పించదు. గత శతాబ్దంలో రాసుకున్న తాళపత్రములివి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వైకృత దీపిక[14] (1900)

దీనికర్త బహుజనపల్లి సీతారామాచార్యులు. ఆయన పీఠిక (పు. 6-9)లో "ప్రాకృత సమంబులును, తద్భవములును, సంస్కృత సమంబులకంటె విలక్షణమైయున్నను దేశ్యములతో కలిసి తత్సదృశాకారములుగ వ్యవహరింపబడుటం జేసి వానికి, బ్రత్యేక పుస్తకమొకటి లేక దేశ్యమునకంటె భేదమెఱుంగుట దుష్కరముగానున్నది. అవి విద్యార్థులకు బొత్తిగాఁ జాలినవికావు. కాబట్టి వానికిఁ గొంతవఱకుఁ జాలియుండునట్లుగ అభినవదండి అడిదము సూరనలోనుఁ గాగల తొల్లింటి పండితులు సూచించిన సొప్పు నవలంబించియట్టి వికృత పదంబు లిప్పటికి రెండు వేలమున్నూట యిరువదేనింటికిఁ దగ్గకుండునట్లేర్చి యర్థములను, ఆద్యప్రకృతులగు సంస్కృత శబ్దములను చేర్చి "వైకృత దీపిక" యను పేరఁ బ్రచురింపఁబడెను". అని గ్రంథ ప్రాధాన్యాన్ని వివరించాడు. దీన్ని రాయటానికి అనేక నిఘంటువుల్నీ, శాస్త్ర గ్రంథాల్నీ నిఘంటు కర్త పరిశీలించాడు.

సంస్కృతాది శబ్దాలు వికారం పొంది తెలుగులో కలిసేటప్పుడు వర్ణలోపాగమాదేశ వ్యత్యయ భిన్నత్వాదులు చాల ఏర్పడుతున్నాయి. ఇలా అనేక వికారాలు పొందింది కనుకే ఆంధ్రభాషకు 'వికృతి' అనే పేరొచ్చింది.

నిఘంటు అనుబంధంలో కూడ 117 పుటలున్నాయి. పదిపదాలు మాత్రం అనుబంధంలో చూపబడ్డాయి. రచయిత చూపిన తొమ్మిది విధాలయిన వికృతులకు ఉదాహరణలనుకంటే—

1) వర్ణలోపమునకు

వికృతి	అర్థము	ప్రకృతి
ఒజ్జ	గురువు, పురోహితుడు, యాజకుడు	ఉపాధ్యాయః
తామర	ఒకానొక నీటిపువ్వు	తామరసమ్
వెన్నుడు	పెరుమాళ్ళు	విష్ణుః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వికృతి	అర్థము	ప్రకృతి
2) వర్ణాగమమునకు—		
అట్టడి	యదార్థము, వాకిటి మండపము మీదకాని కొత్తళము మీదకాని ఏర్పరచినది	అట్టః
అరదము	తేరు	రథః
ఏలకి	ఒకానొక తీగ	ఏలాః
3) వర్ణాదేశము:-		
ఇంగలము	నిప్పు	అంగారః
ఉంగుటము	బొటనవ్రేలు	అంగుష్ఠః
కంబము	గుంజ	స్తంభః
4) వర్ణవ్యత్యయము:-		
చంక	బాహుమూలము	కక్షః
గుఱ్ఱము	అశ్వము	ఖరుః
చిచ్చు	నిప్పు	శుచిః
5) సంయుక్తత:-		
అగసియ	ఒకానొక చెట్టు	అగస్త్యః
పడవ	చిన్నదోనె	ప్లవః
6) అర్థముతోపాటు అర్థ భేదమును కలిగి యుండుటకు:-		
అక్కజము	అధికము, అశక్యము, ఆశ్చర్యము	అక్షయః
ఇచ్చ	వాంఛ, అభీష్టము, చిత్తము, యదృచ్ఛ	ఇచ్ఛా
గని	బంగారులోనగునవి పుట్టు చోటు, బిలము	ఖనిః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

	వికృతి	అర్థము	ప్రకృతి
7)	కేవలార్థభేదము:-		
	అగ్గువ	చౌక	అర్ఘః
	అవగడము	అకార్యము	అవకటః
	గందము	చందనము	గంధః
	తొండము	ఏనుగుచేయి	తుండమ్
	నిజము	సత్యము	నిజమ్
8)	లింగభేదము:-		
	అయ్య	పూజ్యుడు, తండ్రి	ఆర్యః
	అలిసంద	ఒకానొక కాయ, ధాన్యము	అలసాంద్రః
	పంచదార	చక్కెర	పంచసారః
	బిచ్చము	తిరిపము	భిక్షా
	విడియము	తాంబూల	వీటికా
9)	ధర్మిపదములు, ధర్మముగా మారుట :-		
	కంచర	కంచులోనగు వాని పని	కాంస్యకారః
	టక్కు	మోసము	ఠక్కః
	టెక్కలి	మోసము	తస్కరః
	మయిల	మురికి, నలుపు	మలినమ్

ఇది చక్కని ఉపయుక్త గ్రంథం.

నన్నయ్య నుడులు[15] (1932)

ఈ నిఘంటు కర్త మారేపల్లి రామచంద్రశాస్త్రి, 'ఆంధ్ర మహాభారతం' లోని నన్నయ రచనలో వున్న తెలుగు పదాల నన్నింటిని 'చెయిది పొడలు' (క్రియా పదాలు), నాటి నుడులు (దేశీయ పదాలు) అని రెండు భాగాలుగా సంతరించారు. 'చెద్యి పొడలు' మాత్రమే లభ్యం.[16]

ఈ నిఘంటువు నన్నయపదాల్ని మాత్రమే తెల్పినా వెయ్యేళ్ళుగా ఆ క్రియా పదాలే యే ప్రాంతాల్లో ఎలా ప్రయోగింపబడుతున్నాయో తెలుసుకొనటానికి ఎంతో సహాయపడుతుంది. 'తత్సమం' అనటానికి రచయిత 'సరినుడి' అన్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంకేతాన్ని వాడాడు. అచ్చతెలుగు కవులందరి లాగానే రామచంద్రశాస్త్రి సంస్కృతమంటే ద్వేషించేవాడు కాదు. దేశ్యాన్ని ఆయన ఎక్కువగా ఆరాధించేవాడనటానికి ఈ సంకేతాలు నిదర్శనాలు.

ఈ 'నన్నయ్య నుడులు' 222 పుటల నిఘంటువు. 'అ' మొదలుకొని 'స్రొ' అక్షరం వరకు వున్న క్రియాపదాలన్నీ ఇందులో కూర్చబడ్డాయి. ఉదాహరణకు కొన్ని—

అందు - పొ. చె. పొందు (మ. పాండురాజు) "ఘోర తపంబు చేసె ముని బృందం బద్భుతం బందగన్" (ఆది ౫-౬౪), "మృగా కులోగ్ర వనంబుల కరుగ నేల? ఇడుమలంద నేల?" (అర ౨-౭౨) "కొడుకున్ చూచి కుంతి తద్దయ విస్మయంబంది" (ఆది ౫-౨౭) "దానశీలంబునకు విస్మయంబందుచున్నచో" (ఆది ౪-౧౫౮), "విస్మయంబందిరి" (ఆది. ౬ - ౨౧౩), "పాండవులు జయం బందుదురు (స. ౨ - ౩౦౦), శత్రుషడ్వర్గ జయమందునది" (ఆది. ౩ - ౨౦౬) "ముదమందె అయ్యుధిష్ఠిరుఁడంతన్" (స. ౧ - ౧౭౧) - (పు-1).

అబు - అబన్ = క్రంచబు నీరిలో ముంచుచు (ఆది. ౫ - ౧౬౬).
అబంగన్ = క్రంచబంగ చంపుదురు (ఆది. ౫ - ౫౬).
అటి = జవమ టి యున్నన్ (ఆది. ౨ - ౧౩).
బలమటి కామక్రోధంబులు రెండు జయింపబడి, తపోవీర్య బలంబులఁ జేసి చేయునవి నిచ్చలునెవ్వనియేని పాదసంవాహంబుల్ (ఆది. ౭ - ౯౪) (పు-18).

మసలు - మసలక :-

మసలన్ = మీయానతిచ్చినట్లు మసలవలవదు (ఆది ౧-౧౧౭)
మసలితిన్ = ఇన్ని దినంబులేల మసలితి చెపుమా(ఆది.౧-౧౧౬)
మసలినన్=మన్మథార్తనై మసలిన నసుర వచ్చి (ఆది ౬-౨౧౪)
మసలిరి = కొడుకులేల మసలి రొ (ఆది ౭-౨౧౯)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మసలుచున్ = పవన విచలద్వీచీ లాలితసముద్రపు విద్రుమ
మాలాపులిన స్థలముల మసలుచు లీలన్ (ఆది ౮-౧౩౭)
మసలెన్ = నేడును కచుండు రాక మసలెన్ (ఆది ౩-౧౧౩)

నన్నయ వాడిన క్రియల్నీ, వాటిరూపాల్నీ ప్రయోగాలతో కూడా చూపే ఈ నిఘంటువు భాషావిమర్శకులకు మార్గదర్శకమయ్యే గ్రంథం.

ఆంధ్రపద నిదానము[17] (1856-1904)

తూము రామదాసకవి రచన ఇది. తూము రంగయ్య ప్రకటించగా, శేషాద్రిరమణకవులు 'తొలిపలుకు' రాశారు.[18]

'ఆంధ్రపద నిదానము' 1565 పద్యాలున్న సటీక శుద్ధాంధ్ర నిఘంటువు కవి వరంగల్లు వాడవటంవల్ల తెలంగాణంలో వ్యవహరింపబడే దేశ్యపదాల్ని కూడా ఇందులో చేర్చాడు. 'అమరం'లో లేని పనిముట్ల పేర్లు, జాతీయ వాచకాలు వస్తునామాలు స్వయంగా పరిశీలించీ, సమకూర్చీ, కొన్ని స్వయంగా కల్పించీ పద సముదాయాన్ని పెంపొందించాడు. సంస్కృతభాషా సంబంధంలేని ఆంధ్ర భాషా విస్తృతిని గ్రహించడానికీ, శుద్ధాంధ్ర భాషా స్వరూపాన్ని తెలుసుకోటానికీ ఇరవయ్యో శతాబ్దంనాటికి తెలుగు పదాలుగా గ్రంథస్థాలైన శబ్దాలను గుర్తించటానికీ, ఏ యే పదాలకెన్ని పర్యాయ పదాలున్నాయో గుర్తించటానికీ, ఈ నిఘంటువు ఉపయోగిస్తుంది.

ఈ నిఘంటు రచనావశ్యకతను గూర్చి కవి ఇలా తెల్పాడు.

సీ. ఆంధ్రభాషా పటిమాభ్యాస మొనరించు
బాలుర కతిసులభంబు గాఁగ
అఖిలాంధ్రమిళిత వాక్య స్వరూపంబగు
శబ్ద రత్నాకర సఖ్యమునను
ప్రతి శబ్దమునుగూర్చి పదములు రాసుల
నమరించి నామలింగాను శాస
సముగతి వర్గాళి నామావళి గూర్చి
తనరార తెలుఁగు వృత్తములఁ గూర్చి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ. యాంధ్ర పద నిదానమనియెడు నిఘం
టువు రచింతు పేళ్ళ దివరలందు
జాడఁదెల్పనిడుదు సంస్కృత పదములఁ
జిత్తగింపు మౌని చిత్తహారి (ప. 6)

అని నిఘంటువును విద్యార్థుల ఉపయోగార్థం రాసినట్టు చెప్పుకొన్నాడు. ఉదాహరణకు స్వర్గవర్గులోని రెండో పద్యం—

సీ. తెలుగంట్లు జేజేలు దేవుళ్ళు చదలు కా
పులు బాసవాళ్ళు వేల్పులును మింటి
తెరవర్లు జన్నపుఁదిండ్లు జేజేల్ విను
తెలవరలును గంగిదిండు లనఁగ
వినుద్రిమ్మరు లనంగ వేలుపులనఁ గను
దేవతాహ్వాయము లౌ దేవదేవ
దేవుడు దయ్యంబు దేవర ముప్పోక
లాడ నభవదాహ్వాయమ్ము లౌను

తే. వెలయు నప్సరసలకు నభిఖ్యలయ్యె
యచ్చరలనంగఁ దెలుగంటు లనఁగ వేల్పు
గరితలనఁగను బుదమిలోఁ గలుషవార్థి
తరణి చరణాంబుజాత విధాతృ నేత

దీనికి టీక ఇలావుంది—

తెలుగంట్లు, జేజేలు, దేవుళ్ళు, చదలు కాపులు, బాసేవాళ్ళు, వేల్పులు, మింటి తెలవర్లు, జన్నఁపుఁదిండ్లు, జేజేలు, వినుతెలవరులు, గంగిదిండ్లు, విను ద్రిమ్మరుల్లు, వేలుపులు - యివి దేవతలకుఁ బేర్లు దేవుడు, దయ్యము, దేవర, ముప్పోకలాడు - యివి భగవంతుని పేళ్ళు. అచ్చరలు, తెలుగంట్లు, వేల్పు గరితలు - యివి అప్సరసలకుఁ బేళ్ళు. వారి వర్గులో—

తే. ప్రాఁచినీరాకు నాచన వారిపర్ణి
పేళ్ళ, దిమ్మ నదుద్దన వెలసెకర్ణి
కాఖ్యలకును కైవడి ముస్తెయనగముస్తె
యనఁగ కైవర్తి కాఖ్యలౌ నంబుజాక్ష (ప. 276)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టీక : (ప్రాంచి, నీరాసు, నాచు అన వారి పర్ణి పేరు. దిమ్మ, దుద్దు అన కమ్మ కర్ణిక పేళ్ళు, కైవడిముస్తె, ముస్తె అనగ కైవర్తి పేళ్ళు.

నానార్థావ్యయవర్గులో—

కం. ఊరకయన వ్యత్యార్థమ
కారణమును విప్రయత్నగతి సూచన నే
రౌరా పోయన నిశ్చయ
మారయగ ననాదరమున కర్థము దెలుపన్ (ప. 753)

టీక : ఊరక = అకారణము, ప్రయత్నము చేయమి, ఔరా పోరా = ఇవి అనాదరణార్థకములు

సీమ పలుకు వహి[19] (1939 - 43)

ఇది 'అచ్చ తెలుగు మాటల పేర్పు కూర్పు' అనే పేరుతో ఆటపాటల మేటి అజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు రచించిన నిఘంటువు. రచయితే 'కుదురు' అనే పేర పదిహేను పుటల పీఠికను రాశాడు. కేవలం అనేకార్థాలూ, ప్రతి పదార్థాలేకాక భావార్థాల్నికూడా చేర్చి ఎంతో శ్రమతో రాసిన నిఘంటువు ఇది. గ్రంథం అసంపూర్ణం.[20]

ఉదాహరణానికి నిఘంటువులో పదాల వివరణ ఇలా వుంది.

అ = ౧ (మఱియొకదాని లేమిని తెలిపెడి)
౨ (తనంతట అను దాని తెలిపెడి)
౩ (బొత్తిగా అనుదాని తెలిపెడి)

అంక = ౧ (ప్రక్క) ఆంచల, ఇడుపు, ఇరుగు, ఇరువు, ఇట్టియలు, ఓర, కడ, కెడ, కెడమ, కెలంకు, కెలను, కెలవు, కెళవు, కోపు, క్రేవ, చక్కి, చక్కియ, చెంప, తట్టు, నిట్టు, ప్రక్క, పక్కియ, పక్కె, పలుగడ, పొరుగు, పొరువు, పొర్లు, ప్రక్క, బగి, బగులు, బరి, బరివాగె, మయి, మెయి, మే, మేను, మై, లెంప, వయిపు, వలను, వైపు, సంగడి, సూరెలు

౨ (మెడమీదనున్న కాడి మెడ కిందకి దెచ్చుకొనుట) అంకె, అణకె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

32వ పుటలో—

అని = (పోరాటము) ఆలము, ఏద్దెబ, కంగారు, కంగెస, కయ్యము, కలుకు, కలన, కలను, గొడవ, గోడనాడము, చివ్వ, జగడము, తబాయి, దురము, పడవ, పెనఁకుము, పెనుఁకువ, పోటు, పోట్లాట, పోరాట, పోరాటము, పోరితము, పోరు, చివరము, మేడము, లడాయి.

౨. (అల్లిక మొదలు)
౩. (వీరుఁ దెలుపునది) సని, సాని
౪. (తలఁచుటను దెలుపును)
౫. (కతమును దెలుపును)
౬. (గొప్పదనమును దెలుపును)
౭. (పలికి)

నిఘంటుకర్త తను రాసిన 'కుదురు'లో ఇతర నిఘంటు కర్తలు తత్స మాలో, అన్యదేశ్యాలో తెలుసుకోక దేశ్యాలుగ భ్రమపడిన పదాల్నీ, దేశ్యాలనే భ్రమతో చెప్పిన తద్భవాల్నీ, కొందరు దేశ్యమనీ కొందరు కావనీ వేరువేరుగా పేర్కొన్న పదాల్నీ, సంస్కృత పద సంబంధం లేకున్నా తద్భ వాలవలె కన్పించిన నాటు తెలుగు మాటలను తద్భవాలుగా ఆయా నిఘంటువు లలో చేర్చిన వాటిని విడతీసి చూపాడు.

ఆంధ్రనామ సర్వస్వము [21] (1971)

అకారాది క్రమంలో కూర్చిన ఈ నిఘంటుకర్త ముసునూరి వెంకటశాస్త్రి. 'శబ్దార్థ దీపిక' అనే మిశ్రాంధ్ర నిఘంటువును 80000 పదాలతో వెలువరించే టప్పుడు శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి, ఇతర మిత్రులు ప్రోత్సహించిన కారణంగా 50000 పదాలతో ఈ శుద్ధాంధ్ర నిఘంటువును కూర్చినట్లుగా 'తొలిపలుకు'లో వెంకటశాస్త్రి చెప్పుకొన్నాడు. ఈ నిఘంటువులో అచ్చతెలుగు కవులు వాడిన దేశ్యాల్నీ, సంస్కృత ప్రాకృతభవాల్నీ, వివిధ మాండలికాల్నీ రచయిత పేర్కొ న్నాడు, పదిహేనువేల వికృతి పదాల్నీ, వాటి రూపాంతరాలకు మూలరూపాలుగా సంస్కృత పదాల్నీ ఇచ్చాడు; దాదాపు పదివేల పదాలకు వ్యుత్పత్తులనిచ్చాడు;

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొన్ని దేశ్యపదాలకు సొంతంగా వ్యుత్పత్తిని కల్పించాడు తెలుగులోవున్న పద్య గద్య శుద్ధాంధ్ర నిఘంటువుల్నీ, మిశ్రాంధ్ర నిఘంటువుల్నీ, 'ఆంధ్ర వాచస్పత్యము', 'శాసన శబ్ద కోశము', ఇంకా అనేక శుద్ధాంధ్ర కావ్యాల్నీ పరిశీలించి, విశేషశ్రమకోర్చి ఈ 424 పుటల నిఘంటువును వెంకటశాస్త్రి తయారుచేశాడు.

ఉదాహరణకు కొన్నిపదాలు—

అ - అచ్చులలో మొదటి అక్షరము, బొత్తిగా, తనంతట, కాల విలంబనము లేమి, అవధారణార్థకము, ఆనంతర్యార్థకము, ఉద్దేశార్థకము, నిశ్చయార్థకము, ప్రశ్నార్థకము, భావార్థకము, శాసార్థకము (పుట - 1)

ఒ - ఒక అక్షరము, ఒకటి, ప్రశ్న, కామవు, ఆదేశము, సంశయము మొ॥ వానిని తెల్పును.

ఒంకాము
ఒంకి (కు) } పంగలకొయ్య, కొక్కెము, వంకె రూ. ఒంకెము

ఒం (కియ) కె - (వ్యంకమ్) చిలుకకొయ్య (పుట - 128)

గరికట్టు
గరకొను } గడ్డకట్టు, ముద్దకట్టు, గనికట్టు (పుట - 282)

జంట - జత, తోడు, సాయము, పూర్వాభాద్ర - ఉత్తరాభాద్ర, జమట, దంట

జంటనలు హజ్జ

మెకము - శరభమృగము, అష్టపాత్తు

జంటపిట్ట - జంటకూడి యుండు పక్షి (పుట - 393)

ఢగా, ఢకీలు - శస్త్రముల తాకుడు, తలపైమొట్టుట, పొట్టేళ్ళు ఢీకొనుట మున్నగు వాని ధ్వనికి అనుకరణము (పుట - 424)

ఇలాంటి నిఘంటువులు అనేక పదాలకు అర్థాల్నీ, నానార్థాల్నీ తెల్పుతాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. అలభ్యాలు

శుద్ధాంధ్ర రామాయణము (17 వ శతాబ్దం)

కవి అడిదము బాలభాస్కరుడు. అడిదము సూరకవి తన 'కవి సంశయ విచ్ఛేదము' లో 14 వ పద్యంలోని ఇత్వసంధికి ప్రమాణంగా 8 వ ఉదాహరణగా "చం. ... డాల్, నిగిడిరు వైపులన్వెడల నేటయి నీటకు వీటి కోటి ... " అని మాత్రం రాశాడు. 1700 ప్రాంతంలో వున్న ఈయన రామాయణం దొరికి నట్లయితే తిమ్మకవి రామాయణానికి సమకాలికమై వుండేదేమో.

దమయంతీ కళ్యాణము (20 వ శతాబ్ది పూర్వం)

దీని రచయితలు వేంకట రామకృష్ణ కవులు. "ఆంధ్ర రచయితలు" లో మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి వీరిని గూర్చి ప్రస్తావించాడు. నిఘంటు కారులు కూడా ఈ గ్రంథాన్ని ఆధారంగా పేర్కొన్నారు.

అచ్చాంధ్ర నిరోష్ఠ్య నిర్గద్య నృగ చరిత్రము (20 వ శతాబ్ది పూర్వం)

రచయిత అబ్బరాజు హనుమంతరాయశర్మ పాకయాజి. తన 'దాశరథి చరిత్రము' పీఠికలో (ప. 17) ఈ పుస్తకంలోని క్రింది పద్యాన్ని కవి ఉదాహరించాడు.

సుగంధి: టక్కకొండొనర్చి గిడ్డ డక్కఁజేసికోగనో
తెక్కలీఁడ ! కొంచె దిట్టి తెక్కలింద్ర నంగనే
లెక్కసేయ నింతయేని లేచి తర్ల రోరినీ
నక్క జిత్తెటింగితింక నన్నెఱింగితే యిసీ- (ప. 3-15)

అచ్చైన వాటిలో రెండోదిగా, దాని వెల ఒక రూపాయిగా 'దాశరథి చరిత్రము' వెనుక అట్టపై ముద్రింపబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కంస విజయము (1900)

పాటిబంద పురుషోత్తమ కవి రచన ఇది. 'యాయాతి చరిత్రము' (1957) వావిళ్ళ వారి ప్రతి పీఠికలో క్రీ.శ. 1900 నాటిదని ఉట్టంకింపబడింది.

అచ్చ తెలుగు రసమంజరి (1910)

'అచ్చ తెలుగు ఋతుసంహారము' పీఠికలో "ఇది భానుమిశ్ర మహాకవిచే రచియింపబడిన సంస్కృత గ్రంథమున కాంధ్రీకరణము. నాయికా నాయకుల లక్షణాదులు మిక్కిలి రసోత్కర్షముగ వర్ణింపబడినవి" అని దీని గూర్చి రాయటంవల్ల ఇది అలంకార శాస్త్రానికి సంబంధించిన గ్రంథంగా ఊహించాల్సి వుంటుంది. అచ్చయినదో లేదో తెలియదు. ప్రతి దొరకలేదు. గ్రంథకర్త చింతపల్లి రామకృష్ణమూర్తి శాస్త్రి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి లీలా విలాస మందిరము, ఈమని, గుంటూరు జిల్లా.

శుద్ధాంధ్ర భారత సంగ్రహము

బి. సుబ్బారాయుడు శెట్టి వచన ప్రబంధంగా రాసినట్టు 'ఆంధ్రవాఙ్మయ సూచిక'లో కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు సూచించాడు. దొరికితే ఇది అచ్చతెలుగు వచనంలో ఒక గద్య కావ్యమయ్యేది.

అచ్చతెలుగు భాగవతము

రచయిత అల్లమరాజు రామకృష్ణ కవి. పందొమ్మిదో శతాబ్ది ఆరంభంలో వున్నట్టు 'ఆంధ్రకవి సప్తశతి'లో బులుసు వెంకటరమణయ్య (పు. 185) తెలిపాడు.

చిరుతవజీరు శతకము

పూసపాటి విరపరాజు సీస శతకంగా దీన్ని రాశాడు. 'ఆంధ్రకవి సప్తశతి' (పు. 223) లో' 'శతకకవుల చరిత్ర' (4 వ భాగం పు. 608) లోను పేర్కొనబడ్డది.

తింత్రిణీగర్త పుర పట్టాభిరామ శతకము

రచయిత కానుకొలను నాయనప్ప. 'శతకకవుల చరిత్ర' (4 వ భాగం పు. 641) లో, ఈ కావ్యంలోని పద్యంగా ఉదహరించినదిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. నెక్కొ్కను నిక్కఁపు నుక్కువఁ
జిక్కుచు నీ చక్కఁదనఁపు జిగి చెక్కెరకేఁ
దక్కితిఁ జిక్కితి మ్రొక్కితి
పక్కన నగ చింతగుంట పాలెపు రామా

1816 లో కవి తన పన్నెండో ఏట రాశాడట. 'ఆంధ్రకవి సప్తశతి' (పు. 109) లోనూ దీని ప్రసక్తి వుంది.

విశేషాంధ్రము (1747-94)

చట్రాతి లక్ష్మీనరస కవి రచన ఇది. కనకాంబా వీరరాఘవుల పుత్రుడు. పూసపాటి నారాయణ గజపతి సంస్థానపుటుద్యోగి. ఇది 'ఆంధ్రనామ సంగ్రహ శేషము'లను చూసి అందులో లేని అచ్చతెలుగు పదాలతో కూర్చిన నిఘంటువనీ, అముద్రితమనీ 'విజయనగర సంస్థానము - ఆంధ్ర వాఙ్మయ పోషణము' (పు. 62) లో రాయబడి వుంది.

శుద్ధాంధ్ర నిరోష్ఠ్య యుగ గీత

ధనకుధరం రామానుజాచార్యులు దీన్ని రాశాడు. 'ఆంధ్ర వాఙ్మయ సూచిక'లో దీని ప్రస్తావన వుంది.

వేంకటేశ్వర శతకము (1930)

ధర్మవరము మణిహారి గోపాలసూరి దీని రచయిత. గ్రంథము కపిలవాయి లింగమూర్తి (నాగర్ కర్నూలు) వద్ద వున్నట్టు తెలిసింది. నాకు లభించలేదు. 'గోల్కొండ కవుల సంచిక' (1934. పు-22) లో ఇందులోని ఐదు పద్యాలు ప్రచురింపబడ్డాయి. ఉదాహరణకు-

ఉ. తియ్యని పువ్వఁదేనియల తేటలఁ నీటుగఁ గ్రోలు మేటితేం
ట్లెయ్యెడనైన నుమ్మెతల కేగిన లాగున లాతి వేల్పులం
జయ్యన డాయబోకెపుడు చక్కఁగ డెందపుఁదమ్మి నిల్పని
న్నొయ్యనఁ గొల్తునక్కటిక మూనఁగ రాదొకొ వేంకటేశ్వరా.

భక్తవినతి :

గడ్డము రామదాసు దీని రచయిత. 'గోలకొండ కవుల సంచిక' (పు. 58) లో నాలుగు పద్యాలు అచ్చయినాయి. మకుటాన్నిబట్టి 'శ్రీరామ శతక'మనిపిస్తుంది. మచ్చుకో పద్యం—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ. చలినట్టు దిండి సెజ్జను బరుండినదిట్ట
పొత్తి పొత్తియలకా పోయినావ
కడలి కరళ్ళ తూకమున(దూ(గునొయారి
తొట్ల తు(గాకుల(దొల(కినావ
డొస(గలో బమ్మగ్రుడ్డుల నాపికొనుతొంద
యుగ్గుబాలకు(జాల నుబికినావ
యడుగున మిన్నేటి యలంతి గాంచిన తండ్రి
తల్లి పుడికెడు నీట(దనిసినావ

తే. అపునవు నొకానొకప్పుడు దవులదొడ్డు
సన్నమున(దార్చిమైకొని యున్నవేమొ
మేలు రతనాల పెట్టి నెమ్మేటి జెట్టి
బంతితేర్దొర పట్టి హొంబట్టు దట్టి.

వేల్ప :

ఈ శీర్షికతో వట్టెము పాపకవి శతకాన్ని రాసినట్టు వారి వంశీయుల వల్ల తెలుస్తోంది. ఒక పద్యం మాత్రం 'గోలకొండ కవుల సంచిక' (పు. 27)లో ప్రచురింపబడింది. అది—

సీ. కొమరు వీనులకంటి గమికా(డు మెత్తగా
నత్తమిల్లిన మేటి సత్తివేల్ప
నెట్టిన పొలిదిండ్ల పొట్టక్రొవ్వడగింప
జుట్టుకై దువుబట్టు దిట్టవేల్ప
పుట్టు(గట్టున(గనుపట్టు వెట్ట వెలుంగు
బోని మానికమెద బూన్పు వేల్ప
మబ్బు బాబాబువ్వ గొబ్బున గొని నిక్కు
పక్కి వెన్నెక్కి పెంపెక్కు వేల్ప

తే. పొన్నుజిగి దువ్వలువ దాల్చియున్న వేల్ప
పెందెరువునందు నెపుడు పెంపొందు వేల్ప
బత్తులకు బుత్తి ముత్తు లేర్పఱచు వేల్ప
పెల్లదపు పొగడిత నివ్వటిల్లు వేల్ప.

ఇలా అజ్ఞాతంగా నా దృష్టిలోకి రానివి, ఉన్నవని తెలిసినా లభ్యంకానివి, కాలగర్భంలో కలసిపోయినవి ఎన్నో వున్నాయి. గొప్పవాళ్ళుగా కీర్తింపతగిన కవులు వెలికిరాకుండా తెరమఱుగున పడిపోయారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ భాగం

అచ్చ తెలుగు కృతుల భాషా సాహిత్య విశేషాలు

1. భాషానువాద పద్ధతి

భారతీయుల కందరికీ వైదిక పురాణాది వాఙ్మయంలోని లోకసంగ్రహణంచేసిన నాయకులే ఆదర్శ పురుషులు. అచ్చ తెలుగు రచయితలకూ కావ్యేతిహాస పురాణ కథలన్నీ ఆదర్శ పాత్రాలే. అందువల్ల అచ్చ తెలుగు రచయితలకు సంస్కృత సాహిత్యంలోని బిరుదునామాలు తీసుకొనక తప్పలేదు. ఇది తత్సమాలను వాడకూడదన్న నియమానికి ఇబ్బంది కలిగించింది. తత్సమాలు వాడకుండా ఆయా అర్థాల్ని వెల్లడించిన విధానం తెలుగు సాహితీ పాఠకులను ముప్పతిప్పలు పెట్టింది; ఈ ప్రక్రియపట్ల అనాదరంకూడ కలిగించింది. ఈ అనువాదంలో ఇరవయి శాతం మాత్రమున్న నామ వాచకాలే ముఖ్యమైనవి. అనువాదవిధానమంతా అర్థాన్ని, భావాన్ని వెల్లడించటానికి చేసిన ప్రయత్నం. అలాంటి అనువాద విధానానికి ఉదాహరణలు స్థాలీపులాక న్యాయంగా కొన్ని కృతులనుండి, కొన్ని పదాల్ని మాత్రం ఇక్కడ పరిశీలించటం జరిగింది.

ఈ అనువాద పద్ధతికీ సంస్కృత సాహిత్యమే ఆదర్శమయింది. వాల్మీకి 'రామాయణం' లోని 'లక్ష్మణాగ్రజః', 'భరతాగ్రజః', 'నవపంచవర్షాణి', 'చీరాజినజటాధారీ' మొదలైన పదబంధాలున్నాయి. ఇదేకాక అష్టోత్తర సహస్ర నామాది స్తోత్రాలు కూడా ఇలాంటి పదబంధ రచనకు ప్రేరణ కలిగించి వుంటాయి. భావాన్నీ, అర్థాన్నీ. వస్తువును సర్వాత్మనా అనుసరించే వాక్యవటం వల్ల అచ్చ తెలుగు రచయితలు ఈ సమాసానువాద కల్పనలో కూడ సంస్కృత సాహిత్యాన్నే అనుసరించారు.

దేవతలకు సంబంధించిన నామవాచక పదాలననువదించేటప్పుడు సంస్కృతంలోని సమాసవిధానం, సమాసాంతాది కార్యాలు తెలుగులో లేక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోవటంవల్ల అచ్చతెలుగుకవులు వ్యుత్పత్తి అర్థాన్ని గ్రహించి కొన్ని పదాల్నీ, సంస్కృత సమాసాల విగ్రహవాక్యాలను అనువదించీ, కొన్ని పదాల్ని భావార్థం మాత్రం తెలిపేటట్లూ, సంస్కృతంలోలా పదానికి పదంచేర్చి చెప్పటమూచేశారు.

వ్యుత్పత్తి అర్థాన్ని వెల్లడించే పదబంధాలు :

కఱి వేల్పు - నీలా 1-3, 1-101 కఱి దేవర (యయాతి 2-79) కట్టి జేజే (నీలా 1-30) నల్లని దొర (నీలా 1-80)	కృష్ణః అనే పదాన్ని వివరించేవి
గట్టుదొరపట్టి (ని.హరి 1-87) కొండ కూతురు (కుశ.చ 3-128) గుబ్బలులఱేని గారాబుకూతు (నీలా 1-13) చలిరాయిగన్నట్టి కన్నె (ని.సీతా 2-16) వలిగట్టు దొరపట్టి (నీలా 1-12)	పర్వతపుత్రీ పార్వతీ
నాల్మొగంబులప్రోడ (నీలా 1-5) నలునోళ్ళదిట్ట (కుశ.చ.పీ. 22; 1-97) నల్వ (నీలా 2-41) సత్తిలయ్య (ని.సీతా 2-5) నాలుగు మొగములతడు (యయాతి 1-22)	చతుర్ముఖః
పల్కుముద్దియ (నీలా 1-5) పలుకులేజవరాలు (యయాతి 1-20) నుడి చాన (కుశ.చ 2-67) కూతనాతి (ని.హరి 3-128)	వాగ్దేవి
చాలు పేరిఁటి నసబోడి (యయాతి 3-12) నేలగన్నయట్టినెలత (ని.సీతా 3-35) నేఁచూలి (యయాతి 3-22)	సీతా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

ఈరైదుతలల రక్కసు (కుశ.చ 1-16)	
ఈరయిదు నోళ్ళనలరారు జిగిసోకున్ (కుశ.చ 1-67)	దశకంఠః
చాల్పుందలల్ గల్గు రాకాసి (నీలా 2-41)	
పురిపులుగులు (నీలా 3-11)	బర్హిః
మొసలి తాల్పేల్పు (నీలా 3-41)	మకరాంకః
పూవిల్తుడు (యయాతి చ. 1-4)	పుష్పధన్వా
తావిగట్టు (యయాతి చ. 2-61)	మలయగిరిః
పుట్టఁబుట్టినదిట్ట (నీలా 1-8)	వాల్మీకిః
బన్నంపుఁగూటి దొరలు (నీలా 3-51)	యజ్ఞాన్నభుజః

విగ్రహవాక్యాల యథానువాదాలిలావున్నాయి.

వెలిదీవి పాలెగాడు (చంద్రహాస ప-1)	శ్వేతద్వీపవాసీ
వెలిదీవి నేలువాడు (చంద్రహాస ప-126)	శ్వేతద్వీపాధిపతిః
సుడి వాల్దాలుపు (నీలా 1-95)	చక్రాయుధః
పసిడి దువ్వలువదాల్పు (నీలా 1-105)	పీతాంబరః
వెన్నముచ్చు (నీలా 2-42)	నవనీతచోరః
వినువాక తాల్పు (వెన్నెలపెండ్లి ప-93)	గంగాధరః
ఏను మోముల మేటి(యయాతి. చ. 1-19)	పంచముఖః
బుడత నెలతాల్పు (నిరో. హరి 2-53)	బాలేందుశేఖరః
లచ్చనన్న కొడుకు (కుశ. చ. 3-26)	లక్ష్మణాగ్రజసుతః
చాలు తేఱుల యెకిమీడు (శ.రా.సం. 1-102)	దశరథః
చాల్తేర్లనాయడు (నిరో.సీతా. 3-31)	దశరథః
చుక్కలరాయడు (యయాతి 4-41)	తారాధిపతిః
వేయి గన్నుల వేల్పు (యయాతి 4-57)	సహస్రాక్షః
పూవింటివాడు (యయాతి 1-19)	పుష్పధన్వా
తొగలినెచ్చెలి (నీలా 1-88)	కమలాప్తః

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావార్థాన్ని మాత్రం చెప్పే పదాలు :

పాలమున్నీటి గారాబుపట్టి మగడు (నీలా 1-113)	శ్రీపతిః
అలరు విల్దాల్పు తండ్రి (నీలా 2-85)	విష్ణుః
అడుగు చెమ్మలాడు (చంద్రహాస ప. 22)	విష్ణు పాదోద్భవీ గంగా
ఏనుగుగొంగ తేరెక్కుగోతి (కు.శ.చ పీ. ప. 4)	సింహవాహనా (పార్వతీ)
మేలిమిమెట్ట వింటిదొర (చంద్రహాస ప. 148)	మేరుధన్వా
ఈ రైదు వాలకములు నొప్పారుతేడు (వేల్పువంద ప. 83)	దశావతార ప్రభుః
నెలయల్లుని కలను కట్టు (కుశ. 3-122)	అనంగ బంధాః
దండు సన్నచ్చర (కుశ 2-3)	వరూధినీ
తండ్రి తండ్రి (వేల్పువంద - ప. 64)	జనకజనకః (లోకానికి తండ్రి బ్రహ్మ, అతని తండ్రి విష్ణు)
వలిమలయల్లు వాని తలవాడని పువ్వు (నీలా 4-43)	చంద్రః
చిచ్చర కంటి దొరకంటి పేరింటి పేరులు (నీలా 1-60)	రుద్రాక్షమాలాః
తిగకంటికాయ (కుశ 1-71)	నారికేళః
తమ్మి పూవింట నెలకొన్నదంట (యయాతి 1-43)	లక్ష్మి
పాలకడలందుఁ బొడము పడతుక మొగడు (సుపాణి 2-69)	విష్ణుః
వ్రేతల మేలు తుపాసి (చంద్రహాస ప. 4)	గోపీజనోద్ధారకః (కృష్ణః)
నుడుగుల చెలిమామ (యయాతి 2-44)	విష్ణుః
నలునోళ్ళ దిట్ట తండ్రి (కుశ. పీ. 22)	విష్ణుః
పులుగు హుమావజీరు (నీలా 3-18)	గరుడవాహనః (విష్ణుః)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుబ్బలులలతేని గారాబు కూతు మగడు (నీలా 1-13)	శివః
గుబ్బలి దొర యిల్లటపల్లుడు (నీలా 1-14)	,,
లిబ్బుల దొర చెలికాడు (నీలా 1-18)	,,
తొలి వేల్పుటయగారు (యయాతి 3-155)	రాక్షస గురుః (శుక్రః)
అనటి పేరందిన అచ్చరదొరసాని (సుపాణిని 2-29)	రంభా
నెలతళుకు పేరిటి నెలతుక (సుపాణిని)	చంద్రికా, జ్యోత్స్నా
నూమిన్నయను వేల్పులేమ (సుపాణిని)	తిలోత్తమ
జింకపేరిటి జేజేల చిగురుబోడి (సుపాణిని)	హరిణీ
పుత్తడి పేరొందు పూవుబోడి (సుపాణిని)	సువర్ణా
తలనేఱు దాల్చునొడయడు (కుశ. చ 1-106)	గంగాధరః
తెలిగట్టు మనికి పట్టైన దిట్ట (నీలా 1-12)	కైలాసవాసః

ఈ సమసాలన్నీ వర్ణనాత్మకాలైన విశేషణాల్ని వెలువరిస్తాయి. ఇట్టి పదబంధాల్ని గుర్తించటానికి సంస్కృత సమాసాలు స్ఫురించవలసి వుంటుంది.

సంస్కృతంలోలా పదానికి పదం చేరిన సమాసాలు :

పాలేఱు (నీలా 2-41)	క్షీరాబ్ధిః
తమ్మి పూఁజూలు (నీలా 2-41)	పద్మగర్భః
తమ్మిపొక్కిటి వేల్పు (యయాతి 2-120)	పద్మనాభః
సీతేలిక (నిరో. హరి పీ. 1)	సీతాపతిః
పైడికంటి రాకాసి (యయాతి 4-106)	హిరణ్యాక్షః
ఆటతోట (కుశ. 2-98)	క్రీడోద్యానమ్
ననదేనె (కుశ, 2-47)	పుష్పరసః
చలియిసుక (కుశ. 2-6)	హిమవాలుకా
విరాలపువెట్ట (కుశ. 2-36)	విరహాగ్నిః
సిరిగందము (నీలా 3-34)	శ్రీగంధః
సింగారపుతోట (నీలా 3-24)	శృంగారవనమ్
పుట్టుగట్టు (నీలా 3-143)	ఉదయాద్రిః

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గిబ్బతొలివేల్పు (నీలా 1-3)	వృషభాసురః
పితరదొర (నీలా 1-22)	పితృపతిః
తొమ్మిది పాతరల్ (నీలా 1-37)	నవనిధయః
తిగరేకలు (నీలా 1-60)	త్రిపుండ్రః
ఆకుటిల్లు (శకుం. 31)	పర్ణశాలా
ఐదు బూతముల్ (శకుం. - 176)	పంచభూతాని
గాలియల్గు (వేల్పువంద - 16)	వాయ్వస్త్రః
రేగుజెట్టుఁబట్టు (నిరో. హరి 2-6)	బదరికావనమ్
నడిగ్రుక్క (నిరో. హరి 2-133)	మధ్యమాశ్వాసః (ద్వితీయాశ్వాసః)
నలుదెరగుల దండలు (నిరో. హరి 3-33)	చతురంగ బలాని
అగ్నియలుంగు (నిరో. హరి 3-54)	ఆగ్నేయాస్త్రః
సొన్నలింగడు (నిరో. హరి 3-57)	హాటకేశ్వరః
తొలిజాములు (నీలా 1-108)	పూర్వజన్మాని
గాలిచూలు (యయాతి 1-33)	వాయుపుత్రః
ప్రాతచదువుల తుదలు (యయాతి 2-51)	వేదాంతాః
వేడి వెలుగుపట్టి (యయాతి 2 - 115)	సూర్యనందనః
కాని చొప్పు (యయాతి 3 - 137)	అకార్యః
సోబనపుజలకము (యయాతి 4 - 86)	మంగళస్నానమ్
దున్న రక్కసు ద్రుుంచగన్న గొండి (కుశ. పీ. 4)	మహిషాసుర మర్దనీ
పలుకుఁబోటిగేస్తుడు (నీలా 2 - 119)	వాక్పతిః
జానవాకంటి రేద్రిమ్మరి (నీలా 2 - 41)	హిరణ్యాక్షః
బండి తోల్వేల్పు (నీలా 3 - 52)	శకటాసురః
నెలఁటాల మాడువుల్ (నీలా 1 - 27)	చంద్రకాంత శాలాః
ముత్తిగరతనములు (నీలా 1 - 30)	నవరత్నాని
మేలుకమ్మ (వెన్నెల - 123)	శుభపత్రికా
చెడని యొడలు (కుశ. చ. పీ 12)	అప్రాకృత శరీరః (ముక్తిః, మోక్షః)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెల్ల తాగ తీగ (కుశ. చ. ప 4)	కుముదలతా (కుముద్వతి)
నలుదెరంగుల కైతలు (ని. హరి పీ. 17)	చతుర్విధ కవితాః
నలుదారులొనగూడు గయితలు (ని. హరి 1 - 33)	చతుర్విధ కవితాః
లగ్గు జైందించు నుడులు (ని. హరి 1 - 87)	ఆశీర్వచనాని
లగ్గిడురొదలు (ని. హరి 3 - 109)	ఆశీర్వచనాని
గ్రద్ద బారాలు (ని. హరి 3 - 57)	మరకతాని (గరుడ పచ్చలు)
పొన్న దాళి చుక్క (కశ. చ. 3 - 96)	మంగళసూత్రమ్
ఎనిమిది రెండు పండువులు (వేల్పువంద-96)	షోడశకర్మాణి
గొంతుల దగులు నీరు (కుశ. చ 2 - 59)	కంఠదఘ్నమ్ జలమ్
వెట్ట చెవుల తపసిరాయడు (నీలా 2 - 2)	ఉగ్రశ్రవాః
తెలిగంటి దొరతాలు (యయాతి 1 - 3)	ఇంద్రనీలమణయః
తమ్ముల విందురాలు (యయాతి)	సూర్యకాంత మణయః
వార్వంపుటగ్గిపిల్లలు (యయాతి 1 - 80)	బడబాగ్ని శిఖాః
కారగ్గి (ని. సీతా 1 - 18)	దావాగ్నిః
తాతజోగి (ని. హరి 2 - 2)	వ్యాసః

ఇలాంటి పదబంధాలు సంస్కృత పరిచయం లేనివాళ్ళకు దురవగాహాలయి, అచ్చ తెలుగు సాహిత్యమంతా ఇలాంటిదే అన్న భ్రాంతి కలిగిస్తుంది. ఈ భ్రాంతిని కల్గించటంలో అచ్చ తెలుగు రచయితలూ కొంతవరకు బాధ్యులే. 'నూమిన్న యను వేల్పు లేమ', 'నెలతప్క పేరిటి నెలతుక' లాంటి డొంక తిరుగుడు పద బంధాలు పఠితలకు అచ్చతెలుగు రచనల నర్థం చేసుకోవటంలో మరింత కష్టం కలిగించాయి.

2. అన్యదేశ్యాలు

వీటినే 'ఆదేయపదాలు', 'ఎరువుపదాలు' అని భాషాశాస్త్రజ్ఞులు పేర్కొంటున్నారు. ప్రతిభాషలోను అన్యదేశ్యాలుంటాయి. ఏ భాషాసమూహానికైన చుట్టు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పక్క ప్రాంతాల భాషా ప్రజలతో సంబంధ బాంధవ్యాలు వుండటం అనివార్యం. ఆ భాషాపదాలు ఈ భాషలోకి రావటం సహజం. అలాగే విదేశీ పరిపాలనవల్లా, మత ప్రచారాలవల్ల వర్తకవాణిజ్యాలవల్లా ఒక భాషలోని పదాలు మరోభాషలోకి వస్తాయి. మొదట్లో అవికొత్తగా కన్పించినా, కొంతకాలానికి ప్రజలకలవాటయి, అవి కూడా స్వదేశ భాషాపదాలుగా మార్తాయి. అలా తెలుగులో చేరిన పదాల్ని లాక్షణికులు 'అన్యదేశజాంధ్రము' అన్నారు. కొత్త ప్రక్రియను చేపట్టిన అచ్చ తెలుగు రచయితలు 'అన్యదేశజాంధ్రాన్ని' తమ రచనల్లో ప్రయోగించటానికి సందేహించ లేదు. సంస్కృత పదాల్ని మాత్రమే పరిహరించ ప్రయత్నించారు తెలుగులో చేరిన అన్యదేశ్యాలు చాలకొద్ది.

వైష్ణవమతం ఆంధ్రదేశంలో ప్రాచుర్యం పొదటంతోపాటు కొన్ని తమిళ పదాలుకూడ తెలుగులో చేరాయి, ఉదాహరణకుకొన్ని—

అడియాలము (వెన్నెల ప. 142)	చిహ్నం
తిరుచూరుకొను (కుశ.చ 2-24)	వైష్ణవులు ధరించే ఎఱ్ఱని చూర్ణం
తిరుచూరురేక (కుశ. చ 3-75)	వైష్ణవులు ధరించే ఎఱ్ఱని చూర్ణం
తళియ (కుశ. చ 2-26)	విస్తరి, ఆకు
సొన్నతళియ (చంద్రహాస ప. 26)	విస్తరి, ఆకు
తిరుముడి (వేల్పువంద ప. 80)	దేవతా శిరోవేష్టనం
తిర్ముడి (వేల్పువంద ప. 18)	దేవతా శిరోవేష్టనం
తిరువడి (వేల్పువంద ప. 27)	శ్రేష్ఠమైన పాదం
తిరుకాపు (వేల్పువంద ప. 56)	భగవదభిషేకం
తిర్వళిక (వేల్పువంద ప. 86,93)	దీపం
తిరువళికెలు (సుపాణిసీ 2-51)	దీపాలు
పెందిరవడి (వెరియతిరువడి) (వేల్పువంశ ప-86)	గరుత్మంతుడు. ('శిరియ తిరువడి' అని వైష్ణవులు హనుమంతుణ్ణి అంటారు.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరు	శ్రేష్ఠమైన (ఈ పదాన్ని భగవత్సంబంధంగా వైష్ణవులువాడటం సంప్రదాయం)
తావడములు (వేల్పువంద ప. 27)	మాలికలు
తాపళంబులు (నీలా 1-99)	మాలికలు
పెరుమాళ్ళు (వేల్పు ప.29)	భగవంతుడు
అడియడు (వేల్పు ప. 48)	దాసుడు, పాదానతుడు
సాదము (వేల్పు ప. 66)	ప్రసాదము (నివేదన చేసిన అన్నం)
ఇడ్డెన (వేల్పు ప. 66)	ఇడ్లీ
కోవెల, కొవెల్ (వేల్పు ప. 86)	దేవాలయం (కోన్ + ఇల్)
కోవెలచాయ (యయాతి 3. 26)	దేవాలయం.

వైష్ణవ సంప్రదాయంతో పాటు కొన్ని తమిళ పదాలు తెలుగులో చేరినట్లే శైవ వాఙ్మయంలో శైవ మత ప్రాబల్యంతో కొన్ని కన్నడ పదాలు ఆంధ్ర వాఙ్మయంలోకి వచ్చాయి. 'హొన్ను', 'హజ్జ' లాంటి బంగారం, పాదం అనే అర్థాలు కల పదాలు కన్నడ భాష నుండి వచ్చినవే.

కాకతీయుల తర్వాత మహమ్మదీయులు గోలుకొండ, రాయచూరు రాజధానులుగా ఆంధ్రదేశాన్ని పరిపాలించారు. అప్పటి నుండి ఇతర ద్రావిడ భాషా పదాల కన్నా ఫారసీ, అరబ్బీ, ఉర్దూ పదాలు తెలుగులో ఎక్కువగా చేరాయి. అవి లోక వ్యవహారానికి సంబంధించినవి. పరిమితమైనవి, 15, 16 శతాబ్దాల్లో పాశ్చాత్యుల రాకతో డచ్చి, పోర్చుగీసు, ఫ్రెంచి, ఆంగ్లేయ పదాలు తెలుగు సాహిత్యంలో చోటు చేసుకున్నాయి. ఈ శతాబ్దం మొదట్లో రాసిన అచ్చ తెలుగు కవులు వాటిని తమ గ్రంథాల్లో వాడారు.

ఉదాహరణకు—

వసూల్సేసుక (చంద్రహాస ప. 28)	ఉ. వసూల్
విలాతు లింటికిన్ (యయాతి 4-128)	పరులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విలాతి (వెన్నెల ప. 29)	విలాయత్ = విదేశం
ఫిరంగి హంగున (వెన్నెల ప. 64)	అగ్నితో కూడిన మరణాయుధం
ఫిరంగి గుండ్లు (వెన్నెల ప.195)	పై ఆయుధంలో ఉపయోగించే గుండ్లు
కైజారు (కుశ. చ 3-81)	పిడిబాకు
నగారాలు (కుశ. చ 3-84)	వాద్య విశేషం
దివాణము (వెన్నెల ప. 151)	ఉన్నతోద్యోగుల సభా మండపం (దీవాన్ = మంత్రి)
గడియారము (వెన్నెల ప. 178)	ఘడీ, ఘడియాల్
పట్కారు (వేల్పువంద ప. 31)	వస్తువులను పట్టుకొనే కత్తెరవంటి సాధనం
సీలూడ దీసిన చందాన (వేల్పు ప. 77)	ఇం. సీల్ (Seal)
వజీర్లు (యయాతి 1-18)	మంత్రులు, ప్రభువులు
తేజీలిచ్చి (యయాతి 1-8)	తేజ్ = వేగము - గలది - గుఱ్ఱము
తేజీదోలి (యయాతి 2-31)	తేజ్ = వేగము - గలది - గుఱ్ఱము
హుజురు (యయాతి 1-57)	ఉ. హుజూర్ = ప్రభువు, రాజు.
ఫౌజులతో (యయాతి 1-115)	ఫౌజ్ = సేన (లు)
దట్టీలు (యయాతి 1-102)	వస్త్రములు
బరాబరులు (యయాతి 4-159)	ఉ. బరాబర్ = ఒకే వరుసలో నుండుట
దస్కతులు (ని. హరి. పీ. 3)	దస్తూరి, సంతకము.
గాడీల (ని. హరి పీ. 22)	గాడీ = బండి, ప్రయాణ సాధనం
కురిచిని (ని. హరి 1-68)	కుర్చీలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుస్సెగద్దె (ని. హరి 1-4)	(కుర్చీ భవము) ఎత్తైన ఆసనం
తగాద (ని హరి 1-53) (2.24)	పేచీ, పోట్లాట
కస్తి (ని. హరి 1-86)	కస్త్, కష్టం.
(తొలి) హిసా (ని. హరి. 1-97)	భాగం
(దుగ) హిసాల్ (ని. హరి. 2-193)	,,
(తిగ) హిసా (ని. హరి. 3-187)	,,

దుగ, తిగ పదాలుకూడా దో, తీన్ అనే పదాల రూపాలే - అవి ప్రాకృత భవాలు.

కచేరి కేగుదెంచి (ని. హరి 2-3)	కార్యాలయం
చెడ్డీల నూని (ని. హరి 2-6)	చిన్న లాగూలు
శిన్నుగ (ని. హరి 2-12)	(సెన్ పదభవమై ఉంటుంది) పన్ను
లుంగీలన్ (ని హరి 2-45)	నాలుగు మూరల పంచె
జరీన (ని. హరి 3-46)	తొందరగా (జల్ద్)
గులాలు (సుపాణిని 2-54)	'గులాబి' రంగుకల చూర్ణం
జంగిలి (ని. సీతా 1-29)	సమూహం (జంగల్ = అడవి అనే పదం దట్టమైన అనే భావార్థంలో చేరి వుండవచ్చు)

ఈ అన్యదేశ్యాలు చాలవరకు తత్సమాలుగానే వాడబడ్డాయి. సంస్కృత, ప్రాకృతాల్లాగా ఇవి తద్భవాలు (వికృతులు) చేయబడలేదు. అన్య దేశ్యాల వికృతులు లేకుండటంవల్లే చిన్నయసూరి కూడా "తత్సమేతరంబైన ఈ భాష యచ్ఛయనంబడు" నని సూత్రించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. చతుర్విధ కవిత్వాలు

తెలుగుకు సంస్కృత మర్యాద, ప్రతిష్ఠను కల్పించదలచిన అచ్చ తెలుగు రచయితలు తమ కృతుల్లో చతుర్విధ కవిత్వాన్ని నిర్వహించారు. ఆశు, బంధ, గర్భ, చిత్ర కవితాపద్ధతులే చతుర్విధ కవిత్వాలు.[1] ఇవి రచయితల ప్రతిభా వ్యుత్పత్త్యభ్యాసాలను ద్యోతకంచేసే, పాఠకుల శక్తిసామర్థ్యాలనూ పరీక్షించే కసరత్తులు.

ఆశుకవిత్వం: అష్టావధానం, శతావధానం, సహస్రావధానాలలో పృచ్ఛకులు అచ్చ తెలుగులో పద్యమల్లమని అడగటం, ఒక్కొక్కసారి అవధానులే ఆశుకవితాధారలో అచ్చ తెలుగు పద్యాలు చెప్పటం జరుగుతూండేది. అచ్చ తెలుగు కూడ అవధానాలలో స్థానం సంపాదించుకొనటానికి క్రింది ఉదాహరణలే తార్కాణం.

1912 వ సంవత్సరంలో ఓ రోజు రాజమండ్రిలో జరిగిన అవధానంలో వీరేశలింగం పంతులు 'నఖలు నఖలు బాణః' అన్న కాళిదాసు 'శకుంతల' శ్లోకాన్ని ఆంధ్రీకరించమని అవధాని ఆది భట్టనారాయణదాసు నడిగాడు. నారాయణదాసు ఆశువుగా —

తే. పలచు పలవయ్య యీ యిర్రి తలిరుమేన
నమ్ములేయుట పూవుల కగ్గి యిడుట
లేడి పిల్లల నిలుకడ లేని బ్రతుకు
లకట యెచ్చట నీ వాడి యలుగు లెచట (నా యెఱుక పు-106)

వితంతు వివాహం, వేశ్యా నిరసనం మొదలైన విషయాలలో వీరేశలింగం పంతులుతో భేదించిన నారాయణదాసు పై పద్యాన్ని చెప్పి, "ఏమయ్యో! ఒక శ్లోకమునకు రెండు పద్యములు చెప్పవలెనా! మీపద సౌష్ఠవ మన్నాళ్ళాలోచించి, యాలోచించి తుదకు బీరకాయ పీచువలె చేసినారు"[2]. అని వీరేశలింగం పంతులు రాసిన 'శకుంతల'ను వాదాన్ని వెక్కిరించాడు. ఆ మరుసాటి అవధానంలో వీరేశలింగం పంతులు 'పచ్చిక బయలు' పై ఒక పద్యం చెప్పమంటే నారాయణదాసు ఇలా చెప్పాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ. అల దెక్కటి నంటి యాడెడు మిడతల
వేడాడు గోరల మాటలకును
ఆబోతు మూపుల నలరు నెట్టింతల
వలన నూరెడు నీల పాటలకును
గూళ్ళలో బరపుల కొరకు నాదో కల
వెంబడు కాకుల వేటలకును
జిరురాలపై జిలజిల జారు సెలయేటి
నీటిపై లకుముకి దాటులకును
తే. చెలగి యుబ్బుచు నిసుక దిన్నెలను గంతి
బరుగు లిడుచుండు బసుల కాపరుల గలిగి
చుట్టు చెట్టులు నొకవంక చిట్టివంక
బరగు పచ్చని పచ్చిక బయలు గంటి (నా యెఱుక. పు-126)

తిరుపతి వేంకట కవులు హరిహరుని అచ్చతెలుగులో ఈవిధంగా ఆట పద్యంలో వర్ణించారు.

సీ. తాల్చెనెవ్వాడు కెందమ్మి దండం బోలె
నెమటొమ్ముపై సిరులిచ్చు చాన
మ్రింగె నెవ్వండు నేరెడి పండు చందాన
కడలిలోఁ బుట్టిన కాఱు విసము
పూనె నెవ్వడు వెన్నముద్ద కుద్దిగ గేలఁ
దెల్ల సంచుల నించు నల్ల సంకు
నానె నెవ్వడు మల్లెయలరు గుత్తుల పేరు
పోల్కిగా మెదనిండఁ బుక్కదండ
తే. వేవెలుంగుల దొరయను రే వెలుంగు
నెవని కన్నులు నిప్పు దన్నెవని నెక్కు
డట్టి మున్నీటి యల్లుడు నట్టిమంచు
కొండ యల్లుండు మీకుఁ గోర్కుల నొసంగు.[3]

బేసి పాదాల్లో 'హరి'ని సరిపాదాల్లో 'హరు'ని వర్ణించి తెలుగు తీయదనంతో హరిహరమూర్తిని ప్రత్యక్షింప చేశారు తిరుపతి వేంకట కవులు. తిక్కన తీర్చిన హరిహరనాథుడు ఈ పద్యంలో తేటగా, స్పష్టంగా దర్శనమిస్తాడు.

14-9-1911 నాటి 'గుంటూరు కాలేజీ శతావధానము'లో వేలూరి శివరామ శాస్త్రి 'లచ్చి'ని గూర్చి ఆటవుగా ఇలాచెప్పాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ. చిల్కవజీరువాఁడుగయిసేయు దొదంబురుడించి యేనుఁగుల్
కల్కుచు దొండముల్ పయిఁదగుల్కొన మేటికడాని కుండలం
బిల్కుచు నీరుపెన్మిటియుఁ జెల్వుగఁ జెంతన బొల్చియుండునా
కుల్కుమిటారి లచ్చిఁ బురికొల్పెద నామది నూదియుండగన్.[4]

'తాటిచెట్టు'కు విష్ణువుతో పోలిక కల్పిస్తూ—

సీ. పులుఁగులదొర తన్నుఁ గొలిచి యుండుటఁ జేసి
అచ్చియొడ యఁడన వచ్చుదీని
అకసమ్మల్లనఁ గైకొనుటం జేసి
అచ్చినెయ్యుండన వచ్చుదీని
ఆకుపచ్చని పించియలు గలుగుటం జేసి
అచ్చి నెచ్చెలి యనవచ్చు దీని
కల్లు ద్రావెడి యన్న కాచి యుంటం జేసి
అచ్చి తేఁడని యనవచ్చు దీని

తే. కాననిప్పుడు నోఁకుమూఁకలకుఁ గొంగ
యంచుబల్కెద మిగులనొయ్యారముగను
జెట్టులంచును బొలిచెడి యట్టి మణియ
గూడి యలరారు బలుదిట్టు తాడిచెట్టు.[5]

ఇలా అవధానాల్లోనూ అచ్చ తెలుగు ప్రక్రియ పేరులోకి రావడమేకాక కవుల రచనాశక్తిని, వ్యుత్పత్తిని సవాలు చేసేట్టుగా నిలచింది.

బంధ కవిత్వం :- జంతు, వస్తు రూపంలో క్రమ పద్ధతి ననుసరించి అక్షరాలను బంధిస్తూ పద్యమల్లటం 'బంధకవిత' అప్పకవి మొదలైన లాక్షణికులు కొన్ని బంధాలను తమ లక్షణ గ్రంథాల్లో చూపారు. బంధకవితకు పరిమితులు లేవు. కవులు తమకుతోచిన బంధంలో రాయవచ్చు. కొందరు కవులు దేవతాస్తుతులలో ఈ ప్రక్రియను కూర్చారు. విష్ణుస్తుతిలో మత్స్య, కూర్మ, ఖడ్గ, పుష్పమాలా రూపబంధాలను, లక్ష్మీస్తుతిలో అష్టదళపద్మ, చక్రబంధాదుల్ని, చామర, గోమూత్రికాబంధాన్ని, శివస్తుతిలో కుండలి, శూల, డమరు మొదలైన వాటితోపాటు పుష్పమాలికాదులతోనూ కూర్చారు. ఆయా బొమ్మల్లో అక్షరాల్ని క్రమ పద్ధతిలో కూర్చుకొని పద్యాన్ని చదవ వలసివుంటుంది.

ప్రాచీన కావ్యాల్లో బంధపద్యాలు మాత్రమే వుండటంవల్ల పాఠకులు బొమ్మల్లో వాటిని కూర్చుకొని చదవలేక బాధపడేవారు. అలాంటి బంధాల్ని కొన్ని ఉదాహరణకు బొమ్మలలోకూడ పరిశీలిద్దాం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కు. చ. ఊ. 1. ప. 115

Forwarded free of cost, and with the ... of Education ... of India, NEW ...

చ॥ సరిసరిఁ జేరి రంగెసఁగు సన్నసరుల్దగనేగ లోఁగ జం
కరిగురిగేరి నేలగని గట్టిగఁ దిట్టినఁ దోననానఁ బె
ట్టెర నెర సీర వియ్యు జిగి జిల్కఁ జిరకున లోనలోనఁ దా
గురుగురు దూరు నేలగడి గల్గఁగఁ గూడెడు నీడు పేఁడుగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



గోమూత్రికా బంధము
(అచ్చతెలుగు భారవి)

వీఁడే వేల్పు వీఁడే వెజ్జు, వేఁడన్రాడా వీడంబోడా
వీఁడే బాల్పు వీఁడే రజ్జు, వేడంగోడా వీడంగోడా

మద్దెల బంధము



మేలుగడించుచుదుసాలున్
గ్రాలగ పక్కి హుమాయున్
మేలుగ నెక్కి హుసారిన్
బాలగ బ్రోచె దుమారా
(ఉ.3,ప.125)

(కుబ్జాకృష్ణ విలాసము)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri





మత్స్య బంధము

భద్రికావృత్తము :-

రారకన్నుయ హూటాహూటీ
కోరిఁ జేరితిని మేరగా!
గారవించి కౌలఁద్రోలగా
మేరయార యెదనెంతురా

(కు కృ వి 8-3: ప 123)

*

ఖడ్గ బంధము

సుగంధి వృత్తము: (కు.కృ.వి 8 3: ప 124)

ఏటిబోటి మేటిలోన నిక్కునిక్కు చక్కఁగా
గాటమైన నీటిబండు గట్టుదారి యేలికా
కాటిఱేఁడు బమ్మగొల్వ కట్టువిచ్చి బ్రోవఁగా
గాటమిచ్చు నీటిబాగి కార్హారంగు మై చూకా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కుండలి బంధము

వాటు

ఉ॥ బంగరు నక్కు సాటవచ్చెతటుక్కన వెట సామితె
స్సంగలవారు బత్తి మది సంతసమ్మైలలితారుచున్ననన్
రంగనినుం దలంచిరి సరాసరి గబ్బగు నున్న చిన్ని టెం
కింగొన బ్రోవుమయ్య గిడిగిళ్ల కిలార్చిన వేమ చేగమై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గర్భకవిత్వం : ఒక పద్యంలో మరో పద్యం కూర్చటం ఇందులో ప్రత్యేకత. కవి శక్తినిబట్టి, రెండూ, మూడు అంతకు మించీ పద్యాలు ఒకే పద్యంలో కూర్చినవారూ వున్నారు. ఇలాంటి గర్భకవిత అచ్చతెలుగు కృతుల లోనూ వుంది. ఉదాహరణకు—

కందగర్భ చంపకమాల :

అల [సిరినేల నీలల హాయ, ల్గురి యంగడు గూడు తేఁడగో
టల రజగా] లనన్నిఁటిని నాడఁగఁ జేసెడు గారడీఁ డ ని
చ్చలు [సరిలేనిఁ గ్రొన్నెనరుజ, క్కరహిం గనులందు హెచ్చుఁగాఁ
గల యతఁడా] యనింగడిఁదిఁ గ్రాలిన సోఁకులఁ గూల్చురాయడా!
(కుశ చరిత్రము 2-130)

కుండలీకరణములోనిది గర్భకందము.

కంద, గీతి గర్భచంపకమాల :

ఇల (సిరిరాయఁడా! [కదలినే, నెటి టెంకిగ గన్నతేఁడ!] నీ
టల రతఁడా) జగా [లదర నన్నింట నాడెడియాటకాఁడ!] డా
ల్గల (కటినాయఁడా! [జడలగ్రాల్ తెలిగంటికి సంగఁడీఁడ] తి
ట్లడఁచతఁడా) రహిం [దడయ కన్నిటఁగాచెడి దంటకాఁడ!] జే.
(కుశ చరిత్రము)

(...) గుర్తుగల కుండలీకరణములోనిది కందం. [...] గుర్తుగల కుండలీకరణములో నున్నది తేటగీతి.

'కుబ్జాకృష్ణ విలాసము' (3 - 114) 'చతుర్విధకంద గర్భ ప్రమితాక్షర వృత్తం' వుంది. అది—

1. నెల ప్రొద్దు కన్నుఁగవని, గ్గులమై
2. కొలఁమ్రబ్బు పైరగురిగొ, టైలమిన్
3 గలనీరు వామియిలుగ, ల్గులలీ
4. నలసేల్పనే గొలుతునా, కలిమిన్

ఇందులో ప్రతి చరణమాదిగా నాలుగుకందాలు చదవవచ్చు.

ఇలాంటిదే 'చతుర్విధకందం'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. [1]వరుస మనిచితి వేసదే
వరలను [2] రుసిగమిని బ్రోచి వాడిమి నెసగన్
[3]బెరసు పజజదిపి యెలమిని
విరివిని [4] ససిబుడమికిచ్చి వెలఁగితివి సరిన్
(కుబ్జాకృష్ణ విలాసము 3 - 119)

పై పద్యంలోని అంకెలనుండి ప్రారంభిస్తే నాలుగు కందాలొస్తాయి. అలాగే శలపాక సూర్యప్రధాని రాసిన 'చంద్రహాస చరిత్రము' (ప. 149)లో చతుర్విధ కంద పద్యముంది.

మురుగేశం పిళ్ళైవడగరై రచించిన 'త్రిశిర గిరీశ శతకము' (ప. 101) లో అష్టవిధకంద మిలావుంది.

7923

కం. [1]తలతును, [2] నెలడాల్, నిలువున్
[3]దలనెల, నిలువుని,[4] వెలిమల తలగలు నెలవున్
[5]నిలువుని,[6] ద్రలజాల్ బలియుని
[7]నెలగలు, గలుగను[8] బలుకుల నెలవున్ గలయన్.

ఒక్కొక్క అంకెనుండి పద్యం ప్రారంభిస్తే. ఎనిమిది కందాలు వస్తాయి.

చిత్రకవిత్వం :- సర్వలఘు. ఏకాక్షరి, ఏకపాది, ద్విపాది, త్రిపాది, తలకట్లు. గుడుసులు, కొమ్ము, అనులోమ విలోమాది విధంగా అనేక చిత్రాల్ని చేసేకవిత్వమే 'చిత్రకవిత్వం'. ఇలాంటివి ప్రాచీన కవుల గ్రంథాల్లో అప్రయత్నంగా దొరలు తుంటాయి. కాని దీన్ని బుద్ధిపూర్వకంగా, ఔచిత్యాన్ని బట్టి రాసి సరసులను సంతోష పెట్టటమే చిత్రకవితా ప్రయోజనం. ఈ ప్రయోగం లో కవికున్న శబ్దాధికారం ప్రస్ఫుటమవుతుంది.

కూచిమంచి తిమ్మకవి 'అచ్చతెలుగు రామాయణము' (అరణ్యకాండ ప. 114)లో 'సర్వలఘుసీసా'న్ని కూర్చాడు. మచ్చవేంకటకవి 'కుశచరిత్రము' (1-133)లో 'ఉత్తర గర్భితార్థ చిత్రగీతా'న్ని రచించాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తే. కనఁగనై నది, యాః యందగ తైసీత
నేలదారి రాయడ ః కొన నేల యంద
యేకతాన నాచే జారి యిచట నంత
నంత నడయాడ నీచేత నడలడంగ

ముద్రాంకిత పదానికి 'రాజు-పర్వతము' అనే రెండర్థాలు చెప్పికొని, కనగనై నది, అని సమాధానంగా చదవాలి. 'కనగనై నదియాః' అని ప్రశ్నార్థకంగా చదివితే అర్థం కుదురుతుంది.

పోకూరి కాశీపత్యవధాని తన 'నిరోష్ఠ్య నిర్వచన శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానము'లో కొన్ని చిత్రాలు చేసి చూపాడు. చండాల కన్యకల విషయంలో విశ్వామిత్రుడితో హరిశ్చంద్రుడన్న మాటల్ని ఆయన 'ఏకాక్షరి'లో వాడాడు.

కం. నె నెన్నైనను నీన
న్నానా నేనాన నూననా నన్నన నౌ
నానిన్ను నెన్ననన్నా
నానేనున్నాన నాని నా నన్నన్నా (2.76)

చండాల కన్యల చూసి హరిశ్చంద్రుడు స్నేహితుడితో అనే మాటలు 'ఏకపాది ఉత్సాహవృత్తం'గా రాయబడ్డది.

నాఁడుదానిఁ గాననేరనా తుటారి జోడుగా
నాడుదానిఁ గాననేరనా తుటారి జోడుగా
నాడుదానిఁ గాననేరనా తుటారి జోడుగా
నాడుదానిఁ గాననేరనా తుటారి జోడుగా

హరిశ్చంద్ర విశ్వామిత్రుల సంభాషణ 'ద్విపాదికందం'లో రాశాడు కవి.

ఆ లిచ్చోఁ గొలయగు నా
నేలఁ దొనరఁ గూడు హొన్ను నే యిడుచుండున్
ఆలిచ్చోఁ గొల యగునా
నేల దొనరఁ గూడు హొన్ను నే యిడుచుండన్ (ప 1-67)

హరిశ్చంద్రుడి కోరిక మీద చండాలాంగన పాటలో సంగీతశాస్త్ర రాగాలపేర్లు తెలిపే 'రాగకందం' రచించాడు కవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆలించగదే **కన్నడ**
నేలాసకి కోర్కులిడని దిది **సిరి** యగునే
గోలన్ గద యీ **నాట** జ
గాలలి నీ **తోడి** గూడఁగన రాదానాన్

నక్షత్రకుడు నీళ్ళు తెచ్చి యిమ్మని హరిశ్చంద్రుణ్ణి అడిగే సందర్భంలో 'తలకట్లు'తో కూర్చిన పద్యం వుంది. దాహంతో మాట తడబడటం అలా సూచింపబడింది.

ఆ. అనఁగఁ దనకడ కరయఁగ తడయకఁ జన
నచటఁ గదలక నత డడలఁ గగడ
గడదడ నలనట దగఁ దనరఁగఁ గడఁక
దగనడఁచన వఁగలయఁగనఁ దలఁచ. (2-109)

విశ్వామిత్రుడు నక్షత్రకుడితో మాట్లాడే సందర్భంలో ఉపయోగించిన 'గుడుసుకందం' అతనికినుక తెల్పుతోంది.

కం. కినిసి సిరిఁ దీసి నీలిగి
తిని సిగ్గిఁడి కింగిరికిని దిగి తీరితిఁగి
త్తిని జీరి నుంచి చిక్కిఁడి
తిని జియ్యా యింతి కీరితిని నిల్చిరిసి. (2-135)
'కొమ్ముల కందా'న్ని విశ్వామిత్రుడి నోట పలికించాడు కవి.

కం. ఉబుకూళుడు త్రుళ్ళుచుఁజు
చ్చులు కుం జూడ్కులును జూచుచు దుడుకుదురుసున్
దులు తున్నులు సున్నుదు టుం
గులు కూనుచు కూతు లూసుకున్ జూకురుసూ. (2-71)

ఇలా అచ్చ తెలుగులో ఎందరో కవులు తమ ప్రతిభా వ్యుత్పత్తులు ప్రదర్శించే విధంగా చతుర్విధ కవిత్వాలనుకూర్చి పాఠకుల నలరింప ప్రయత్నించారు.

4. నిషేధాలు

అచ్చ తెలుగు ప్రక్రియ అంటేనే నిషేధంతో కూడుకున్నది. సంస్కృత శబ్దాన్ని పరిహరించి, అచ్చ తెలుగు పదాలలోనే రచన సాగించాలన్న నియామ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లతో ప్రారంభమైన ప్రక్రియ ఇది. దానికి తోడు అచ్చ తెలుగు రచయితలు ఇంకా కొన్ని నిషేధాల్ని ఏర్పరచుకున్నారు.

అచ్చ తెలుగు ప్రక్రియ ప్రవర్తకుడు పొన్నెకంటి తెలగన 'యయాతి చరిత్రము'లో అచ్చ తెలుగు ప్రక్రియకు విధించిన ప్రధాన నియమం ఇలా చెప్పాడు.

కం. తెనుఁగునను మాఱుపేళ్ళిడి
పెనఁచిన విసఁగూడ దనుచుఁ బిరుదులు బేళ్ళున్
మునువేల్పు బాస వెంబడి
నునిచెదఁ గాదనకుడయ్య యుల్లము లందున్. (1-14)

కేతన తన 'ఆంధ్రభాషా భూషణము'లో చెప్పిన "తత్సమంబు దక్క తక్కిన నాలుగు, నచ్చతెనుఁగులందు రఖిలజనులు" అని తత్సమ పదాలను వదలి తద్భవ, దేశ్య, గ్రామ్య, అచ్చ తెలుగు అనే విభాగాల పదజాలమంతా అచ్చ తెలుగు కావ్యాలలో ఉపయోగింప బడాల్సివుంది. కాని కేతనే వీటిలో "గ్రామ్య మనగ నెవ్వరునొప్ప, రొరులఁ దెగడుచోట నొప్పు నదియు" (ప-26) అంటూ గ్రామ్యపదాల్ని బహిష్కరిస్తే, మిగిలిన మూడు విభాగ పదజాలాల్నే సాహిత్యంలో వాడవల్సి వుంటుంది. కాని తెలగన సంపూర్ణంగా తత్సమాలను వదలటం భావ్యంకాదని ఉంచాడు. దానికి కారణం వుంది. తన రచనకు గ్రహించిన కథా వస్తువు ప్రసిద్ధమైన భారతేతిహాసము లోనిది. అందులోని వ్యక్తుల పేర్లను, బిరుదులను మార్చి తెలుగుచేస్తే కావ్యానికి శరీరభూతమయిన ఇతివృత్తమే అర్థం కాకుండా పోయే ప్రమాదం వుంది. అందువల్ల బిరుదునామాల్ని "వేల్పుబాస వెంబడి నునిచెద, కాదనుకుడయ్య" అని చెప్పి బిరుదునామాలు తప్ప తక్కిన దంతా అచ్చతెలుగులో రాశాడు ఈ సంప్రదాయాన్నే పాటించినవాడు రెండవ అచ్చతెలుగు రచయిత - మరింగంటి సింగరాచార్యులు. తన 'శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతాకళ్యాణము'లో ఇలా వివరించాడు ఆయన.

కం. ఇల సుర భాషల కొన్నిటి
తిలకింపగ వికట మగుచు తిరమగు నామం
బులు కథలు తెలియు కొరకై
నిలిపితి కవి సమ్మతాన నిక్కడ గాగన్ (1-34)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథలు తెలియటానికి కవి సమ్మతాలైన బిరుద పదాల్ని తత్సమాలుగానే వాడానని ఆయన చెప్పాడు. అంటే అచ్చతెలుగు ప్రక్రియకు ప్రధానమైన నిషేధం సంస్కృత సమ పదం. అదైనా బిరుదు నామాన్ని వాడవచ్చునని తెలగన, సింగరాచార్యులు చెప్పారు. కాని తరువాతి కవులు కొందరు బిరుదు నామాన్ని కూడ తెలుగుచేసి కావ్యం అర్థం కాకుండేటట్లు చేశారు. తొలి అచ్చ తెలుగు కృతికర్తలైన తెలగన, సింగరాచార్యుల ఈ ముందు చూపులేక అచ్చ తెలుగు ప్రక్రియను అవహేళనకు, సాహిత్య కసరత్తుగా నిరసించే స్థితికి తీసుకు వచ్చారు.

అచ్చతెలుగు రచయితలు ప్రయోగించిన మిగిలిన నిషేధాలన్నీ అటు సంస్కృత కవులూ, ఇటు మిశ్రాంధ్ర రచయితలూ ఉపయోగించినవే. వాటిలో ఒకటి నిర్వచనం. ఈ నియమాన్ని తెలుగు సాహిత్యంలో మొదట ప్రవేశ పెట్టినవాడు తిక్కన సోమయాజి. ఈయన 'నిర్వచనోత్తర రామాయణము' ఈ నియమంతో రాయబడ్డదే. సాధారణంగా కవులు కథ చెప్పేటప్పుడు గద్యాన్నీ, వర్ణించేటప్పుడు పద్యాన్ని రాయటం పరిపాటి. తిక్కన కథను నడిపేటప్పుడు కూడ వచనాన్ని వాడనని ప్రతిజ్ఞచేసి అలాగే కావ్య రచన సాగించాడు. ఆయన ఇలా అన్నాడు-

ఉ. జాత్యము గామి నొప్పయిన సంస్కృత మెయ్యెడఁ జొన్పవాక్య సాం
గత్యము సేయుచోసయిన గద్యము తోడుఁగ జెప్పిపెట్ట దో
ర్గత్యము దోఁపఁ బ్రాసము ప్రకారము వేరగు నక్షరంబులున్
శ్రుత్యనురూపమంచు నిడ, సూరుల కివ్విధమింపుఁ బెంపదే. (1-14)

వాక్య సాంగత్యం సాధారణంగా గద్యంలోనే జరుగుతుంది. అందువల్ల అక్కడ కూడా 'గద్యము తోడుఁగ జెప్పిపెట్ట'నని ఆయన ప్రతిజ్ఞ చేశాడు. ఈ సంప్రదాయాన్ని పాటిస్తూ అచ్చతెలుగు కవులు కూడ 'నిర్వచన కుశ చరిత్రము' అనీ, 'నిర్గద్యదాశరథి చరిత్రము' అనీ గ్రంథాలు రాశారు.

తరవాతి నియమం నిరోష్ఠ్యం - అంటే ఓష్ఠ్య వర్ణాలు వాడకుండ మిగిలిన అక్షరాలు మాత్రం వాడటం. అప్పకవి—

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కం. పావన పాఫాబాభా
మావాయను నాఱు లిపులు మఱి పద్యములో
భావింప దొరలకుండిన
భూవలయము నన్నిరోష్ఠ్యము పిసాళించున్ (అప్పకవీయం 4-365)

అని ప, ఫ, బ, భ, మ - అనే అక్షరాలు ఓష్ఠ్యాలని నిర్వచించాడు.

మరింగంటి సింగరాచార్యులు తన 'శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతాకళ్యాణము'లో

తే. అరయఁగ గచజటడతదనాయిలసహా
రద్వయమె కాని యొండక్షరములు చొరవు
మరియు నోత్వౌ త్వములు, కొమ్ము మాముడియును
వలవదామీన సురభాష నిలుపరాదు (1-33)

అంటూ అప్పకవి చెప్పిన వర్ణాలతోపాటు ఉ, ఊ, ఒ, ఓ, ఔ అనే అచ్చుల్ని కూడా నిషేధించాడు. అంటే ప, ఫ, బ, భ, మ, వ, ఉ, ఊ, ఒ, ఓ, ఔ అన్న వర్ణాలు లేని రచనే నిరోష్ఠ్యమని తేలుతోంది. కాని వీరేశలింగం పంతులు మొదలైన కొందరు అచ్చులను గ్రహించి కేవలం ఓష్ఠ్యాలైన హల్లులను మాత్రమే వదిలారు. అలా రాయబడ్డదే 'శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన నైషధము'. మచ్చ వేంకట కవి, హనుమంతరాయశర్మ పాకయాజి మొదలైనవారు ఓష్ఠ్య స్పర్శ గల వర్ణాలనన్నిటిని నిషేధించి కావ్యాలు రాశారు. అందువల్ల ఓష్ఠ్య నియమం ఆయా కవుల సామర్థ్యాన్ని బట్టి మూడు విధాలుగ వున్నట్లు గుర్తింప వచ్చు. కొందరు అచ్చులు, హల్లులు, ఓష్ఠ్య స్పర్శగల వాటినన్నిటిని వదలి కావ్య రచన సాగించారు. కొందరు ఉ, ఊ, ప, ఫ, బ, భ, మ లను వదలి ఓ, ఔ లతో చేరిన విశిష్ట హల్లులను చేర్చుకొని రచన చేశారు. మరికొందరు ప, ఫ, బ, భ, మ, వ అనే ఓష్ఠ్య హల్లులను మాత్రం వదలి నిరోష్ఠ్య రచన కావించారు. ఎలాగైనా అందరూ ఓష్ఠ్యాలను నిషేధించినవారుగానే పరిగణింప బడ్డారు.

పై శుద్ధాంధ్ర, నిరోష్ఠ్య, నిర్వచన నియమాలతోపాటు నిరూష్మాన్ని కూడా నియమం చేసుకుని శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి 'శాకుంతలము' రచించాడు. ఈ ప్రక్రియలో ఓష్ఠ్యాలతో పాటు శ, ష, స, హ అనే ఊష్మ వర్ణాలు కూడ నిషేధింపబడ్డాయి. ఊష్మ వర్ణాన్ని నిషేధించటం మరో ప్రక్రియ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లోనూ కనిపించదు. 'శకుంతల, దుష్యంతుడు' మొదలయిన పదాల్లో ఊష్మాలే వాడాల్సి వుంది. అయినా ఊష్మాలు నిషేధించి రాయ సాహసం కలిగిన వాళ్ళు అచ్చ తెలుగు రచయితలు.

పై నాలుగు నియమాలతో పాటు కొన్ని అక్షరాల్ని మాత్రమే గ్రహించి కావ్య రచన చేశారు కొందరు కవులు. అలా చేయటానికి ఎంతో ప్రతిభ, పాండిత్యం, భాషపై ఆధిపత్యం కావాలి. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి శుద్ధాంధ్ర, నిరోష్ఠ్య, నిరూష్మ, నిర్వచన, ఏకాదశాక్షరి 'శాకుంతలా'న్ని రాశారు. అందులో వున్న ఏకాదశాక్షరాలు త, న, జ, డ, క, ర, గ, ల, ద, ట, య అనేవి. అంటే అచ్చులను కూడా నిషేధించాడన్నమాట. అచ్చులు లేకుండా వర్ణాలు పలకటం దుర్ఘటం. అందువల్ల అకారాద్యచ్చులు స్వస్వరూపాలతో దొర్లకుండా పై పదకొండు అక్షరాలతో మాత్రమే రాశానని శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి పీఠికలో చెప్పాడు. అంటే అచ్చులన్నీ అవసరమయి ప్రయోగింపబడితే సంధుల్లో పై పదకొండు అక్షరాల్లోనే రావల్సివుంటుంది.

ఇలా అచ్చ తెలుగు కవులు నిషేధా లేర్పరచుకొని రచనలు చేశారు. ఈ నిషేధాలవల్లే అచ్చ తెలుగు ప్రక్రియ సాహిత్య పాఠకులకు కొంతవరకు దూర మైంది. ఇలాంటి నిషేధాలున్న కృతులు మిశ్రాంధ్రంలో వున్నట్లే ఈ ప్రక్రియ లోనూ కొన్ని మాత్రమే వున్నాయి. కాని అచ్చ తెలుగులోవున్న కృతులే తక్కువ. ఉన్న వాటిలో కొన్ని నియమబాహుళ్యాన్ని చేపట్టటంతో మొత్తం ప్రక్రియే 'చిత్రకవిత' అన్న అపప్రథకులోనయింది. అచ్చ తెలుగు కవులు సదుద్దేశంతోనే నియమ రచన సాగించారు. అచ్చతెలుగులో కూడా అన్ని నియమాలు ప్రదర్శించవచ్చునని నిరూపించటమే వారి ఉద్దేశం. పర్యవసానం - రసవత్కావ్యాలుకూడ పండిత,పామరులు చప్పరించి వదలివేసే స్థితి ఏర్పడింది. ఒక విధంగా ఉత్సాహవంతులైన పాఠకుల మెదడుకు పదును పెట్టాయి ఈ కావ్యాలు. కవుల పరిశ్రమ, వారి పాండిత్యం, తెలుగు పదాలలోని జిగిబిగి ఇలాంటి కావ్యాలు వెలారుస్తాయి. అందువల్ల ప్రతి సాహిత్యంలోనూ ఇలాంటి రచనా వైవిధ్యం వుండటం పండితులకు ఆనందదాయకం, నిఘంటు రచనకు ఉపయోగకరం, భాషా సౌష్ఠవానికి నిదర్శనం అనటంలో అతిశయోక్తిలేదు. బిరుదు నామాలు మాత్రమే తత్సమాల్ని గ్రహించి మిగిలిన రచన అంతా అచ్చ తెలుగులో వుండే కావ్యాలు పండిత పామరులకు ఆనందం కలిగించాయి. తేట తెలుగులోని మాధుర్యాన్ని చవిచూపాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొదటి భాగం

1. అచ్చతెలుగు-స్వరూప స్వభావాలు

1. తీర్థం శ్రీధర మూర్తి గారి "అచ్చతెనుఁగు మెచ్చుకోలు".

2. తజ్జా సమాచదేశ్యా గ్రామ్యాచేయం చతుర్విధా భవతి।
ప్రకృతి ద్వయజాతజ్జా తుల్యాతుసమా ప్రవాహినీ దేశ్యా॥
(ఆం. శ. చిం. సూ. 46. సంజ్ఞా) వావిళ్ళ 1968.

3. "సరళముగాగ భావములు, జాను దెనుంగున నింపు పెంపుతోఁ
బిరిగొన వర్ణనల్ ఫణితి పేర్కొన నర్థము లొత్తగిల్ల బం
ధురముగఁ బ్రాణముల్ మధు మృదుత్వ రసంబున గందళింప న
క్షరములు సూక్తులార్యులకు గర్ణ రసాయన లీల గ్రాలగాన్"
(కు. సం. 1-38.)

ఉరుతర గద్య పద్యోక్తుల కంటె
సరసమై పరగిన జానుదెనుంగు
చర్చింపగా సర్వసామాన్యమగుట
గూర్చెద ద్విపదలు గోర్కిదైవార. (బసవ. 1-165, 6)

4. మును మార్గ కవిత లోకం
బుగ వెలయఁగ దేశి కవితఁ బుట్టించి తెనుం
గున నిలిపి రంధ్ర విషయం
బునఁ జనఁ జాళుక్యరాజు మొదలుగఁ బలువుర్. (కు. సం. 1-23)

5,6. ఆరూఢ గద్య పద్యాది ప్రబంధ
పూరిత సంస్కృత భూయిష్ఠ రచన
మానుగా సర్వసామాన్యంబుగామి.
జాను తెనుఁగు విశేషము ప్రసన్నతకు. (పం. చ. పీఠిక)

AKP-19

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. బలుపొడ తోలు చీరయును పాపసరుల్ గిలుపాడుకన్ను వె
న్నెల తలఁజేఁదు కుత్తుకయు నిండిన వేలుపుటేఱుపల్కు పూ
సలు గల తేని లెంకవని జానుదెనుంగున విన్నవించెదన్
వలపు మదిన్ దలిర్ప బసవా! బసవా! బసవా! వృషాధిపా!.
(వృ. శ. 67)

8. తెలుగు కవిత్వము చెప్పం
దలఁచిన కవి యర్థమునకుఁ దగియుండెడు మా
టలుగొని వళులుం బ్రాసం
బులు నిలుపక యొగిని బులిమి పుచ్చుట చదురే. (ని. ఉ. 1-7)

అలవడ సంస్కృత శబ్దము
తెలుఁగు బడి విశేషణంబు తేటపడంగాఁ
బలుకు నెడ లింగ వచనం
బులు భేదింపమికి మెచ్చు బుధ జనము కృతిన్. (ని. ఉ. 1-8)

జాత్యము గాని నొప్పయిన సంస్కృత మెయ్యెడఁ జొన్ప వాక్యసాం
గత్యము సేయుచో నయిన గద్యముతోడుగఁ జెప్పిపెట్ట దౌ
ర్గత్యము దోఁపఁ బ్రాసము ప్రకారము వేఱగు నక్షరంబులన్
బ్రత్యను రూపమంచు నిడ సూరుల కివ్విధ మింపుఁబెంపదే.
(ని. ఉ. 1-14)

లలిత పద హృద్య పద్యం
బులన కథార్థంబు ఘటిత పూర్వాపరమై
యలతి యలతి తునియల కా
హల సంధించిన విధంబు నమరగ జేతున్. (ని. ఉ. 1-16)

9. అల్లసాని పెద్దన ఉత్పల మాలిక—
పూఁత మెఱుంగులుం బసరు పూప బెడంగులుఁ జూపు నట్టివా
కైతలు జగ్గు నిగ్గు నెనగావలె గమ్మున గమ్మన న్వలెన్
గాతిరియుం బవల్ మఱపురాని హొయల్ చెలియారజంపు ని
ద్దాతరి తీపులం బలెను దారసిలన్వలె లోఁదలంచినన్
బాఁతిగఁ గైకొనన్వలెను బైదలి కుత్తుకలోని పల్లటీ
కూఁతలన న్వలెన్ సొగసు కోర్కులు రావలె నాలకించినన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జేతికొలంది గౌగిటను జేర్చినఁగన్నియ చిన్ని పొన్ని మే
ల్మూతల చన్నుదోయివలె ముచ్చట గావలెఁ బట్టి చూచినన్
డా తొడనున్న మిన్నుల మిటారపు ముద్దుల గుమ్మ కమ్మనౌ
వాతెఱ దొండపండువలె వాచవిగావలెఁ బంట నూఁదినన్
గాతలఁ దమ్మిచూలి దొరకైవసపుం జవరాలిసిబ్బెపు
న్మేతెలి యబ్బురంపు జిగి నిబ్బర పుబ్బగు గబ్బి గుబ్బ పెం
బూతల నున్నకాయ సరిపోఁడిమి కిన్నెర మెట్ల బంతిసం
గాతపు సన్నబంతి బయకారపు గన్నడ గౌళపంతు కా
సాతత తానతానల పసందివుటాడెడు గోటు మీటు బల్
మ్రోతలు నుంబలెన్ హరువు మొల్లముగావలె నచ్చతెన్గులీ
రీతిగ...— (స్వారోచిష మను సంభవము-పీఠిక)

10. అడిదం సూరకవి ఉత్పల మాలిక :-

పైపయి రంగులంగదిసి పిన్నగు బోగపుటన్ను వన్నెఁబెం
పై పనుపడ్డ కబ్బముల కబ్బురమౌ పెరమాను మేలువా
ల్చూపుల ప్రాపుఁబన్ వలపు జూపుచు నీటగు మాట తేటలన్
దీపులు పుట్ట నెట్టనఁ బదింబదిగా నెదఁజొక్కి చొక్క పున్

బూప చనుంగవంగదిసి పోఁడిమి వేఁడమిటారపుం గటా
రీపస మీఱనారు జిగురించెడి మించదరంగడంగి మే
లీపని యంచు నెంచి మది హెచ్చుగ మెచ్చగ నిచ్చ వచ్చిన
ట్లోపినయంతవట్టు బిగియౌ తొగ వాతెర నూర్పు నేర్పులన్

దాపగు ముద్దుగుమ్మఁగని తద్దయుఁ గద్దఱి పైఁడి ప్రోదిపెన్
గోపు లెటింగి చేయు నలకోయిల కూకల దాయనింపుసొం
పై పొనరన్ వలెన్ జవులనంటిన దంతటనాని విచ్చికన్
మోపిన పేరుటామని గనుంగొననౌ సొగసైన తేటలన్

దూపెడలించి పెంచదగు తోరపు గొజ్జగి పూల చాలతీ
రై పొనరన్ వలెన్ జవుల నందిన యమ్మరు తేరు దారిలోఁ
బై పవళించు మేడగది పందిలి యందలి పట్టెమంచమం
దాపని మున్ను బూటకపు టందము చిందగ నందగత్తె చే

సాపియొసంగు వీడెము పసల్ వలపుల్ మొలపింపగావలెన్
దేపకు దేపకిప్పగిదిఁ దెన్గొనరించెడుపట్ల... (కవిజనరంజనం-పీఠిక)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

11. తత్సమంబు నాగఁ దద్భవంబననచ్చ
తెనుఁగు నాగ మఱియు దేశ్యమనఁగ
గ్రామ్యభాషనాఁగ గలవైదు తెఱఁగులు
వేఱవేఱ వాని విస్తరింతు. (ఆం. భూ. 19)

12. తల నెల వేసవి గుడి మడి
పులి చలి మడుఁగూరుపేరు బూరుగు మగవాఁ
డలుకయని యెల్ల వారికిఁ
దెలిసెడి యా పలుకు లచ్చ తెనుఁగన బరఁగున్. (ఆం. భూ. 22)

13. ఎఱుకువ నెత్తమ్మి యెరగలి యెసకంబు
నాసలింతి తేఁటి వెక్కసము నెమ్మి
మక్కువ చెచ్చెర మచ్చిక పొచ్చెము
కడిమి యేత్తెఱ లగ్గు కలవలంబు
వెన్ను విన్నదనంబు వీనులు వెన్నటి
యెక్కలి తివురుట యుక్కు మేటి
బాగు తొయ్యలి బోఁటి పససన్నసరిజోటి
వేనలి పొలపంబు విన్ను మన్ను
నెల్లి కొలఁబులుట వీచోపులుల్ల మువిద
వీఁక కాఱియ గ్రద్దలు వేఁట గ్రేణి
కాను పొలిండు లోగి మొగి గనయమిట్టి
తెఱఁగు పలుకులు ధరదేశి తెనుఁగు లయ్యె.

తెమ్మెరలేమావి తెలిగనుక్రొన్నన
వలరాజు రేతేఁడు వాలుగంటి
యలరులపిండు తెక్కలికాఁడు క్రొమ్మించు
కెమ్మోవి కెంజాయ కమ్మతావి
కడలి తామరకంటి వెడవిల్తుఁడెడకాఁడు
నలువ కలువ కంటి నాన సెగ్గ
మెఱనాగ ముద్దియ చెలువ చిగురు బోఁడి
తెఱప తలిరుబోఁడి మెఱుగుబోఁడి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదరు విసువుట పరిగమి పసలు నసదు
ప్రొద్దురేయెండ తబ్బిబ్బు పోటు మట్టు
తనివి వలవంత చెంత మంతన మనంగ
దేరనాడిన దేశ్యంపుఁ దెనుగులయ్యె. (ఆం. భూ. 23, 24)

14. తత్సమంబు దక్క తక్కిన నాలుగు
నచ్చతెనుఁగులందు రఖిల జనులు,
నందులోన గ్రామ్య మనఁగ నెవ్వరునొప్ప
రొరులఁ దెగడుచోట నొప్పునదియు. (ఆం. భూ. 27)

15. భువిలోఁ దత్సమమును ద
ద్భవమును సహజాంధ్ర దేశభవమును దేశ్యో
ద్భవమును గ్రామ్యమునాఁ బం
చవిధములై తెలుఁగుఁ బలుకు జాతము పరగున్. (కా. చూ. 9-11)

16. శ్రేయములై బహుదేశానేయములై...... (కా. చూ. 9-10)

17. ఈ మూడు తెలుంగులలో
నేమిటనుం దొరలకున్న నెల్ల జనులకున్
లోమిగులఁ దేటపడి యెడు
నామాటల యచ్చ తెనుఁగు లన నెగ డొందున్ (కా. చూ. 9-18)

18. జలశయన యాంధ్ర దేశ్యం
బులు రెండు దెలుంగు లయ్యె భువి శుద్ధాంధ్రం
బులు నన్య దేశ జాంధ్రం
బులు నాఁగామెపలినామ పుర వర ధామా! (అప్ప. 1-105)

19. లక్షణసార సంగ్రహం—1-19.

20. బాల. సంజ్ఞా. సూ. 3.
(అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ, అం, అః, క, గ, చ, చ, జ, జ, ట, డ, ణ, త, ద, న, ప, బ, మ, య, ర, ల, వ, స, హ, శ. ముప్పది యారక్షరాలు)

21. బాల. సంజ్ఞా. సూ. 21.

22. బాల. అచ్చిక. సూ. 1.

23. వ్యాసపీఠము. పుట 67.

24. యయాతి చరిత్రము 1-14.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. తెలుగు సాహిత్యంలో 'అచ్చతెలుగు' స్థానం

1. భాషా పాఠములు పు. 271-300
2. మచ్చ వెంకట కవి - శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన కుశచరిత్రము - శ్రీమత్సరస్వతీ నిలయ ముద్రాక్షరశాల, నెల్లూరు 1893.
3. దేవులపల్లి నృసింహశాస్త్రి - అచ్చాంధ్ర నిర్గద్య నిరోష్ఠ్య సారంగధర చరిత్రము - సుజనరంజనీ ముద్రాక్షరశాల, కాకినాడ 1898.
4. అబ్బరాజు హనుమంతరాయశర్మ పాకయాజి-అచ్చాంధ్ర నిరోష్ఠ్య నిర్గద్య దాశరథి చరిత్రము - ఆంధ్ర గ్రంథాలయ ముద్రాలయము - బెజవాడ 1927
5. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక - సంపుటి 18 సం. 3
6. కందుకూరి వీరేశలింగం పంతులు - స్వీయచరిత్ర - భా. 2 ప్ర. 2 పుట. 142
7. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి - ఆనందోదయము - శ్రీకలావతీ ముద్రాక్షరశాల, రాజమండ్రి 1902
8. ఆదిభట్ట నారాయణదాసు - మేలుబంతి పు. xvii, xix
9. నారు నాగనార్యుడు - శకుంతల - శ్రీవేంకటేశ్వర ముద్రాక్షరశాల - చిత్తూరు 1971
10. కేతన - ఆంధ్రభాషా భూషణము. ప. 13

3. అచ్చ తెలుగులో రచన సాగిన కాలం

1. సంకుసాల నృసింహకవి - కవి కర్ణరసాయనము పీఠిక ప. 8.
2. యతి విటుఁడు గాకపోవుటెట్లస్మదీయ, కావ్యశృంగార వర్ణనాకర్ణనమున ?
విటుఁడు యతిగాక పోరాదు వెస మదీయ, కావ్య వైరాగ్య వర్ణనా
కర్ణనమున

—కవి కర్ణరసాయనము పీఠిక ప. 22

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. రాఘవ పాండవీయ కథ రమ్యముగా నొక కావ్యసృష్టి నా
హా ఘటియింపఁగా వశమె యాంధ్ర కవీంద్రులకైనఁదావక
శ్లాఘన పూర్వకోక్తి యలంఘ్యము గావునఁ గోవిందానుకం
పాఘన బుద్ధిఁ జూవెదఁ జమత్కృతి మత్కృతి మత్కవిత్వమున్
—రాఘవ పాండవీయము 1-15

4. అచ్చ తెనుంగుఁ బద్దె మొకటైననుఁ గబ్బము లోననుండినన్
హెచ్చని యాడుచుందు రది యెన్నుచు నేర్పున బొత్తమెల్ల ని
ట్లచ్చ తెనుంగునన్ నుడువ నందుల చంద మెఱుంగు వారెదన్
మెచ్చరొ! యబ్బురంబనరొ? మేలనరో! కొనియాడరోనినున్
—యయాతి చరిత్ర 1-12

5. ఆరుద్ర - సమగ్ర ఆంధ్ర సాహిత్యం 8 వ సంపుటం 1, 14 ప్ర.

6. సురవరము ప్రతాపరెడ్డి - ఆంధ్రుల సాంఘిక చరిత్ర
ఖండవల్లి సోదరులు - ఆంధ్రుల చరిత్ర సంస్కృతి —
కొమర్రాజు లక్ష్మణరావు - మహమ్మదీయయుగము - 1 వ భాగము
పుట 121 - 144

7. చూ. పై. 5. 12 వ సంపుటం.

8. వేమన సింహాద్రి, భద్రాద్రి మొదలైన శతకాలు.

9. కూచిమంచి తిమ్మకవి - సింహాచల మాహాత్మ్యము పీఠిక
కూచిమంచి తిమ్మకవి - అచ్చ తెలుగు రామాయణము -
వావిళ్ళ రామస్వామి శాస్త్రులు
అండ్ సన్స్ మద్రాసు 1920 - అయోధ్యాకాండము ప. - 32-35

10. డా॥ కొత్తపల్లి వీరభద్రరావు-'తెలుగు సాహిత్యముపై ఇంగ్లీషు ప్రభావము'
—బ్రౌణ్యయుగము - సికిందరాబాదు - 1960

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవ భాగము

1. అచ్చతెలుగు కృతుల పరిశీలనము

1. మొట్ట మొదటి అచ్చతెలుగు కావ్యమేది?

1. కందుకూరి వీరేశలింగం పంతులు - ఆంధ్ర కవుల చరిత్రము.
2. పొన్నెకంటి తెలగన, యయాతి చరిత్రము-వావిళ్ళ ప్రచురణ మద్రాసు 1966 పీఠిక 12, 11 పద్యాలు.
3. మరింగంటి సింగరాచార్యులు, శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతాకళ్యాణము - Ref No. R 672 S. V. O. R. I. తిరుపతి పీఠిక 11, 12 పద్యాలు.
4. నిడదవోలు వెంకటరావు 'సమగ్ర ఆంధ్ర సాహిత్యము' - భారతి ఫిబ్రవరి 1966 పు. 48.
   శ్రీరంగాచార్య - 'యయాతి చరిత్రము మొట్ట మొదటి అచ్చతెలుగు కావ్యమా?' భారతి జూన్ 1972 పు. 29.
5. చూ. పై 3. పీ. 20, 27, 29, 31 పద్యాలు.
6. చూ. పై 2. 1-14.
7. చూ. పై 3. పీ 34, 32, 33, 52.
8. మచ్చ వెంకటకవి - శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన కుశ చరిత్రము-శ్రీమత్సరస్వతీ నిలయ ముద్రాక్షరశాల, నెల్లూరు 1-14.
9. అబ్బరాజు హనుమంతరాయ శర్మ పాకయాజి - అచ్చాంధ్ర, నిరోష్ఠ్య, నిర్గద్య దాశరథి చరిత్రము - ఆంధ్ర గ్రంథాలయ ముద్రాలయము - బెజవాడ 1927.1-11.
10. జంగా హనుమయ్య చౌదరి - శుద్ధాంధ్ర నిర్వచన సత్యా వివాహము - ఆంధ్ర గ్రంథాలయ ముద్రాక్షరశాల - బెజవాడ 1925. పీ - 6 పు.
11. అయ్యనకోట పార్థసారథి శెట్టి - సత్య విజయము - ఫ్రీడం ప్రెస్ మద్రాసు - 21, 1968. 1-13.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. పద్య కావ్యాలు

ఆ) రామాయణ కథాత్మకాలు

1. మరింగంటి సింగరాచార్యులు - శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతా కళ్యాణము Ref No. R 672. S V.O.R.I. తిరుపతి. శ్రీరంగాచార్యులు - పాలెం, మహబూబ్‌నగర్ జిల్లా-వ్రాతప్రతి.

తిరుపతి, పాలెం ప్రతులను పరిశీలించటం జరిగింది. తిరుపతి తాళ పత్ర ప్రతి తృతీయాశ్వాసము బాగా శిథిలమై అసంపూర్ణంగా ఉంది. శ్రీరంగాచార్యుల వ్రాతప్రతిలో తృతీయాశ్వాసంలో రెండుచోట్ల కొన్ని పద్యాలు లోపించినట్లుగా సూచింపబడినా అందులో ఇతివృత్తం సంపూర్ణంగా వుంది. ఈ గ్రంథం మొదట 'ప్రబంధ కల్పవల్లి' అనే పత్రికలో ప్రకటింపబడినట్లు ఆ తరువాత 1910లో గుంటూరు గుంటుపల్లి ముత్తయ్య గ్రంథంగా ముద్రించినట్లుగా చివరి నోటులో "ప్రతి రాసుకొన్నవారి పేరు అందులో లేదు. సుమారు వంద సంవత్సరముల క్రింది ప్రతులు. రెండవ ప్రతి చివర సంప్రదాయిక నమస్కారములుగలవు. బి. గోపాల కృష్ణయ్య అని యిటీవల వ్రాయబడిన పేరు ఇంగ్లీషులో గలదు అని శ్రీరంగాచార్యులు రెండు ప్రాచీన వ్రాత ప్రతులను చూసి తన ప్రతిని సిద్ధంచేసుకొన్నట్లుగా రాసుకొన్నారు.

2. కూచిమంచి తిమ్మకవి - 'అచ్చ తెలుగు రామాయణము'- వావిళ్ళ రామస్వామి శాస్త్రిలు అండ్ సన్స్-మద్రాసు, 1920.

3. "ఈ పద్యములు అచ్చ తెలుగు భాష యందు మధురమైన కదళీ పాకమున నాతి కఠినముగ పదగుంభనయును, యుక్తి చమత్కారములును గలిగి రసయుక్తమగునటుల బహు సరసముగ రచింపబడినవి. కవిత్వము బహు జాతీయముగాను, మృదువుగాను, సరసముగాను ఉన్నదని ఇచ్చట గొప్ప పండితులును, శాస్త్రజ్ఞులును, కవీశ్వరులును వక్కాణించి యున్నారు. నిశ్చయముగా నిది సరసమైన పండిత కవిత్వము". -కందుకూరి వీరేశలింగము స్వీయ చరిత్ర భాగం 2 ప్ర. 2 పుట 146.

4. "భవదీయ స్తవనీయ కవితా ధౌరంధర్యము ప్రతి మాసమున పురుషార్థ ప్రదాయినీ ముఖమున జూచుచున్నాడ తారు పాఠశాలా ప్రధానోపాధ్యాయులరై నుండియు గొలంది తీరిక చేసుకొని నిఖిల భాషాభి వర్ణనాభిలష

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాణులై సౌజన్యపూర్ణులైన యెల్లరచే మెప్పు వడయుచున్నప్పుడు నాకొని యాట సంద్రపు కాకి రెట్టం బోలదెట్లు ? ... ఇట నేను '73న 7.A చదువుచున్నాడ. దీనుడనగు నన్ను మీ స్నేహిత కోటిలో జేర్చుకో వలెను". —కందుకూరి వీరేశలింగము. స్వీయచరిత్ర భాగం 2. ప్ర. 2 పు. 147 నుండి.

5. రాళ్ళ బండి సోదర కవులొనర్చిన
సీత గెలుపు కతను ప్రీతి వినితిఁ,
దప్పు లేమి లేక దారాళగతి గల్గి
ముద్దు గుల్కుచున్న దొద్దికఁదగి
—శుద్ధాంధ్ర నిర్వచన శతకంఠ రామాయణము - అభిప్రాయము-నాదెండ్ల పురుషోత్తమశాస్త్రి-(1925)

6. ఈ అముద్రిత గ్రంథం కోవెల సంపత్కుమారాచార్య (వరంగల్) వద్ద నేను చూడటం తటస్థించింది.

7. కం. ఎందఱో వ్రాసిన యీ కత
యెందుల కిఁక వ్రాయు టెంత యెబ్బెరికమంటం
చందురు కొందఱు రాముని
యందలి ప్రేముడిని వ్రాసి తచ్చ తెనుఁగునన్.

కం. తిమ్మన యచ్చ తెనుంగున,
గమ్మని రామకత వ్రాసెఁ గద! వలదిఁక బో
ఏొమ్మనకుఁ దేరి కైతను,
దిమ్మన యొక పొంతకలిగి తీరు నిజముగా.

నారు నాగనార్యుడు - రామకత - శ్రీ బాలాజీ ప్రెస్ - చిత్తూరు (1972) పద్యాలు 4, 5.

8. గీ. అచ్చ తెలుఁగారు తెనుఁగులో నర్వదారు
కబ్బములు వ్రాసి నే నూడిగమ్ము పలు పలుకు
వెలది నీ యడుగుల బత్తి సలిపినాడ
నిబ్బరపు టెద గబ్బముల్ నిలుపు మమ్మ.

పై. ప. 7.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ) భారత కథాత్మకాలు

9. కం. విచ్చలవిడియై యున్నెడ,
మెచ్చక నను(ద్రోచి పోవమేలే? తమకం
బచ్చుపడినట్లుగా సిరి,
వచ్చిన మోకాలు సూపు వారుం గలరే.

తిక్కన - నిర్వచనోత్తర రామాయణం (6-79)

10. పై. (6-77)

11. పొన్నెకంటి తెలగన - యయాతి చరిత్రము - వావిళ్ళ ప్రచురణము - మద్రాసు, 1966; 4-13.

12. కం. మగదేకొల(దిని నడపిన
దగనట్లే నీరు కొల(ది తామరవై యే
పగి దిన్నడచెదవో నీ
దగు నేరుపు చూతమింక నలరుం బోడీ.

పై. ప. 4-129.

13. తే. మగువ యెన్నడు సిగ్గున మగని(జూడ
నట్టి గోలవు నిన్నన నగునె యైన
విదియనాడేరు పడకున్న(దదియనాడు
కాన(బడియెడు పనికింత కనలనేల.

పై. ప. 5-69.

14. తే. హాళి నే(టేట మీరు వే(టాడు కతన
నిప్పుడే(డాది గోల్ సామి యే(గుదేమి
నేల యీనిన తెఱగున నోలి నెపుడు(
గడమినెడ యీక తిరుగు మెకంబు లడవి.

పై. ప. 1-106.

15. 'నీట ద్రొబ్బించిన నెల(తగాదె'

పై. ప. 4-57.

16. 'సెలగ చేతులగోళ్ళ(జీర నెత్తుట దో(గి నజ్జునజ్జయిన చన్మొనలతో(డ'

పై. ప 2-99.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

17. భారతి, మార్చి 1965. వ్యాసం "అచ్చతెలుగు కూర్పు-తెలగన్న నేర్పు" శ్రీ అనంతం పుట. 9-14.

18. 'చిలువ పడిగె రాజేని చెరితము' తాళపత్ర ప్రతి 'శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పుస్తక పరిశోధనా సంస్థ' (Sri Venkateswara Oriental Research Institute) లో వుంది. (No. R 662). ఇంకో ప్రతి హైదరాబాదు విజ్ఞాన చంద్రికా గ్రంథమాలనుండి ఆంధ్ర సారస్వత పరిషత్తుకు, అక్కడనుండి స్టేట్ ఆర్కివ్స్‌కు చేరినట్లు వినికిడి. ఇది లభించలేదు.

19. సీ. పాట కవితకన్న పద కవిత్వము మేలు
పదకైత కెక్కుడు బరుగు చాటు
చాటు కయితకన్న శతకంబు యెచ్చగు
శతకంబు కంటెను చెలగు గద్దె
గద్దె కయిత కన్న కడు దండకము యెచ్చు
కడు దండకము కన్న కలపవల్లి
కలపవల్లి కన్న గన బంధకయితంబు
బంధ కైత కన్న బరగు కబ్బ
గీ. కబ్బములనెల్ల తెనుగుల కబ్బ మెచ్చు
అట్టి కబ్బంబు కెచ్చగు నలనిరోష్ఠ్యం
బానిరోష్ఠ్యంబు కెచ్చగు నచ్చతెనుగు
అచ్చతెనుగుల గలిపింప నలవె గవికి.

మరింగంటి వేంకట నృసింహాచార్యులు-చిలువ పడిగె రాజేని చరితము-తాళపత్ర ప్రతి - పై - 19; ప - 1-10.

20. ఈ గ్రంథప్రతి కాకినాడలో తప్ప ఎక్కడా దొరకలేదు. ఇది ఆంధ్ర సాహిత్య పరిషద్భాండాగారము, కాకినాడలో నెం. 4507 పుస్తకంలో తృతీయ భాగంగా కాగితపు వ్రాతప్రతి లభించింది. దీన్ని పిఠాపురం మహారాజు పరిషత్తు కిచ్చాడు. కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్తు రిఫరెన్స్ నెం. 21/20 పుస్తకం. గ్రంథం చివర 'ఇది సరిచూచుట నయ్యెను' అని ది. 12-10-1924 వ సం॥ అమలాపురపు వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రివ్రాలు" అని వుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

21. ఆంధ్ర పరిషద్భాండాగార పరిశీలకులు ఈ పుస్తకం నెం. 4507 క్రింద కవి రామయ్య, లేక దశరథరామయ్య అని ఊహించారు.
22. ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక. సంపుటి 26. సంచిక 4. పుట 202.
23. శా. పేరుల్మున్నుగ నచ్చపుందెనుఁగు గాఁచె పొందు నిక్కబ్బముం
గారామారగ బల్కుపొందికల చొక్కం బౌనటు ల్చెంచుతో
మీరం గవ్వడి బోరి మెచ్చుకొని సామేచానయౌ వేల్పు జె
న్నారన్నన్నన సేయ జొక్కుకత గొల్లయ్యా మదిం గూర్పుమా
తిరుమామిడి రామస్వామి - అచ్చతెలుగు భారవి
24. నాల్గో పేజీలో 31-41 వరకు శ్లోకాలు తొలగిపోయినట్లు రాయబడి వుంది. ఐదో పేజీలో 25-40 వరకు శ్లోకాలు లేవు.
25. ఈ గ్రంథం ఆ కాలంలోనే అన్ని కళాశాలల వారూ పట్ట పరీక్షకు పఠనీయ గ్రంథంగా నిర్ణయింపబడింది.
26. కందుకూరి వీరేశలింగం పంతులు - స్వీయ చరిత్రము 2 వ భాగం. 2 వ ప్ర. - పుట. 140.
27. పై. పుట. 142
28. ఆ కారణంగానే ముద్రణ పొందటం తోనే నాటి పండితుల మెప్పు పొందడమే కాక ప్రథమశాస్త్ర పరీక్షకు పాఠ్య గ్రంథం అయింది.

ఇ) భాగవత పురాణ కథాత్మకాలు

29. కేశవపంతుల నరసింహశాస్త్రి-ప్రబంధ పాత్రలు-నీలా సుందరి-పుట-67.
30. ఈ కావ్యం అముద్రితం. అసంపూర్ణంగా నాకు లభించింది. 'సుపాణినీ పరిణయ'పు తాళపత్ర ప్రతి మహబూబ్‌నగర్ జిల్లా వట్టెము గ్రామ వాస్తవ్యులగు రామచంద్ర శాస్త్రి, కపిలవాయి లింగమూర్తి (నాగరు కర్నూలు) కివ్వగా వారు వ్రాత ప్రతి సిద్ధం చేసి దయతో నాకందించిరి. దీని గూర్చి లింగమూర్తే నాకు చెప్పారు. మూడాశ్వాసాల కావ్యమని పిస్తోంది. దొరికినంత వరకు, ప్రథమాశ్వాసంలో కొంత పోగా మిగిలిన సగం భాగం, ద్వితీయాశ్వాసంలో కొంత పోయి మిగిలిందీ వుంది. తృతీయాశ్వాసం అసలే లభించ లేదు.
31. అలా అని వట్టెము గ్రామ కరణం, కవివంశీయులు చెప్తున్నారు. ఈయన కార్తవీర్యార్జున సార్వభౌమా గణ్య కారుణ్య పాత్రుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

32. ఇందులో దొరికిన పద్యాలు వరసగా లెక్కింపబడి, ఆయా పద్యాల్ని ఆయా సంఖ్యలతో ఇవ్వటం జరిగింది.
33. ఆనాటి పండితులు మచ్చ వెంకట కవి, వావిలి కొలను సుబ్బారావు, కోలా చలం శ్రీనివాసరావు మొదలైన వారూ, ఆంధ్ర భాషా సంజీవనీ అముద్రిత గ్రంథ చింతామణి మొదలైన పత్రికలూ, కవినీ, కవితా పద్ధతినీ వేనోళ్ళ ప్రశంసించారు. 1968 లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ మరుపూరు కోదండరామిరెడ్డి 'మున్నుడి'తో అజ్ఞాతంగా వున్న ఈ కావ్యాన్ని ప్రచురించింది.
34. ఈ కావ్యం వ్రాత ప్రతి కోవెల సంపత్కుమారాచార్య (వరంగల్) వద్ద దొరికింది.
35. "కైకేయో ధృష్ట కేతుశ్చ శ్రుత కీర్తి మవిందత"
భాగవతము, స్కంధము 9, అధ్యాయం 24, శ్లో. 21
చూ. వాచస్పత్యం 5 వ భాగం. పు. 3905, 6
36. 'వైజయంతి' లో ప్రకటింప బడ్డ ఆ కాయితాల్నే పదిహేను పుటల గ్రంథంగా 'శుద్ధాంధ్ర నిర్వచన చంద్రహాస చరిత్రా'న్ని ప్రకాశకులు కూర్చారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాదులో మాత్ర మొక ప్రతి వుంది.
37. తి. ప. నారాయణస్వామి గూర్చి పురిపండా అప్పలస్వామి చెప్పగా విన్నాను. ఆయన కృతుల కోసం కవి మనుమడైన టి.పి. రామచంద్రా చార్యులకు జాబు రాశాను. ఆపైన ఆయన్ని సింహాచలంలో స్వయంగా కలుసుకొన్నాను. నారాయణస్వామి జీవితాన్ని గూర్చీ, ఆయన సంపూర్ణ రచనల గూర్చీ ఆయన్ని అడిగాను. కాని ఆయన రచన లేవి నాకు లభించలేదు. ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక సంపుటి 21, సంచిక 2, 6, 3 ల్లో వరసగా 'ఊఁఅడింపు' 'ఎదురు కోట' 'మంతనము' లు లభించాయి. వాటిని గూర్చి ఇక్కడ ప్రస్తావించాను.
38. 'మించుపల్లె' కథా కావ్యంతోపాటు ముద్రణ పొందిన ఈ 'తెలుగుపొలుపు' మద్రాసు, ఆంధ్ర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల పట్ట పరీక్షలకు పాఠ్యంగా వుంది.
39. చూ. సారస్వత నీరాజనము పు. 522-529.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

40. ఉ. 'ఏఁగలనైన నాండెఱుఁగ నీవవిభుండవు సందియంబు నా
పై గలదేని చూడు' మని ప్రాగ్దిశ గౌతమదార జారునిన్
దాఁగడు నమ్మఁజేయుటకుఁ దక్కక యెత్తెడునట్టి యెఱ్ఱ గాఁ
గ్రాగిన మడ్డు చంద మెసఁగన్ గనుపట్టె నినుండు నుష్ణతన్
ప్రభావతీ ప్రద్యుమ్నము 5-60 చూ. పరిష్కరణము. పాఠ నిర్ణయము
పేజీ XXXV E.S.S. 8/1970.

41. G.O M.L. Madras-Telugu D 1489, B 524 పుట 109
ఈ ప్రతిలోని తొలి పద్యం లేదు.

42. ఆంధ్రపత్రిక 30-7-1918.

43. ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక, సంపుటి 21, సంచిక 1.

44. చూ. సారస్వత నీరాజనము పు. 500-550.

45. ఆదిభట్ల నారాయణదాసు - 'నాయెఱుక' - పు. 61-62.

3. గద్యభాగము - కథలు, వ్యాసాలు, పీఠికలు

1. ఈ పుస్తకం 1976 లో డా॥ మన్నవ గిరిధరరావు సంపాదకత్వంలో దాసభారతి ప్రచురణ - 8గ తృతీయముద్రణ పొందింది.
2. కందుకూరి 'నీతి కథామంజరి - 1893 ; కందుకూరి మొదలయిన వారిని గూర్చి చెప్పినమాట.
3. ఆదిభట్ల నారాయణదాసు-వ్యాసపీఠము-సం. ఆచార్య యస్.వి. జోగారావు 1974
4. పై. పు. 7-13
5. పై. పు. 14-19
6. పై. పు 20-31
7. పై. పు 32-33
8. పై. పు 67-90
9. పై. పు 91-99
10. పై. పు 100-105

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

11. పై. పు 106-109
12. పై. పు 110-121
13. పై. పు 122-138
14. పై. పు 139-144
15. పై. పు 222-236
16. పై. పు 245-246
17. గిడుగురామ్మూర్తి పంతులు - ప్రాఁదెనుఁగు కమ్మ - ఆంధ్ర సాహిత్య పరిషత్ పత్రిక, 1913 సంపుటి 2 పుటలు 256-274. మద్రాసు, గవర్నమెంట్ ఓరియంటల్ మాన్‌స్క్రిప్ట్ లైబ్రరీ, రిఫరెన్స్ నెం. 295
18. పై. గవర్నమెంట్ ఓరియంటల్ మాన్‌స్క్రిప్ట్ లైబ్రరీ, మద్రాసు రిఫరెన్స్ నెం. 296

4. దృశ్యభాగము - నాటకము, హరికథ

1. అముద్రిత గ్రంథ చింతామణి, 1909 సంపుటి 13, సంచిక 9, 10 (నవంబర్-డిసెంబర్)
2. పై. 1910 సంపుటి 14, సంచిక 1,2,3 (జనవరి, ఫిబ్రవరి, మార్చి)
3. కందుకూరి వీరేశలింగం - స్వీయచరిత్ర భాగం. 2 పు. 189.

5. నిఘంటువులు

1. మద్రాసు ప్రాచ్య లిఖితపుస్తక భాండాగారము. రిఫరెన్స్ నెం. 863. జి. ఓ. ఎమ్. ఎల్. బులెటిన్, మద్రాసు సంపుటి 3, సంచిక-2 పుటలు-55-70. నిడదవోలు శివసుందరేశ్వరావు పరిష్కరించి ప్రచురింపించినది.
2. గణపవరపు వేంకట కవి - 'శ్రీ వేంకటేశ్వరాంధ్రము' సుజనరంజనీ ప్రెస్, కాకినాడ, 1898
3. పైడిపాటి లక్ష్మణ కవి - 'ఆంధ్రనామ సంగ్రహము' వావిళ్ళ ప్రచురణము, 1966

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. ఆడిదము సూర కవి - 'ఆంధ్రనామ శేషము', వావిళ్ళప్రెస్, మద్రాసు 1966

5. కోటి వెంకనార్యుడు - 'ఆంధ్ర భాషార్ణవము', వావిళ్ళ ప్రచురణ, మద్రాసు 1931

6. 'ఆంధ్ర భాషార్ణవా'నికి వ్రాతప్రతులు, ముద్రితప్రతులు ఎన్నోవున్నాయి. దీనిని గూర్చి తొలుత పరిశ్రమ చేసినవాడు సి. పి. బ్రౌనుదొర, పద సూచికను తయారు చేయించి "ఇది నేటి వరకు ముద్రితము కాకుండుట శోచనీయము" అని 1850 ఆగష్టులో రాసి సంతకము చేశారు.

7. గోదావరి మండలంలోని జగ్గమ్మపేటలో దోషదూషితమైన ప్రతి దొరికితే, మరోప్రతి లేక పోవటం వల్ల, గ్రంథం నశించి పోకుండా వుండాలన్న ఉద్దేశ్యంతో, యథామాతృకగా రాచకొండ అప్పల నరసింహం, విశాఖపట్టణంలో ఈ 'దేశ్యనామార్థకోశము'ను ప్రకటించాడు. పరవస్తు వేంకట రంగనాథస్వామి అయ్యవారు 'అకారాది శబ్దసూచికా' విన్యాస పూర్వకంగా శోధించాడు. సూచికలో శుద్ధ పాఠాల్నె గ్రహించాడు. లభించిన మట్టుకు పోలికగల ప్రాకృత ద్రవిడ శబ్దాల్ని చేర్చారు.

8. ఓగిరాల జగన్నాథకవి - గురజాడ శ్రీరామమూర్తి 'ఆంధ్ర పద పారిజాతము' శారదా నిలయ ముద్రాక్షరశాల, మద్రాసు 1888. దొరికిన ప్రతి మిక్కిలి పాతది.

9. కొట్ర లక్ష్మీనారాయణ శాస్త్రి - 'లక్ష్మీనారాయణీయము', శ్రీ సకలానంద ముద్రాక్షరశాల, కడప, కాకినాడ తాలూకా, 1907.

10. మారేపల్లి రామచంద్రశాస్త్రి- 'మేల్‌నుడి కడలి', ఆనందప్రెస్. మద్రాసు, 16-10-1945. మొత్తం నిఘంటువును పురిపండా అప్పలస్వామి విశాఖపట్టణం కవితా సమితి ద్వారా ప్రకటించాలని అనుకున్నారు.

11. కస్తూరి రంగకవి. 'సాంబ నిఘంటువు', వావిళ్ళ ప్రచురణము, మద్రాసు 1966.

12. ఆ రోజుల్లో 'వేంకటేశాంధ్రము'ను వైష్ణవ నిఘంటువుగ, దీనిని శైవ నిఘంటువుగ పలువురు పండితులు వ్యవహరించే వారు. భారతి, ఆగష్టు 1966.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

13. శ్రీ వేంకటేశ్వరా ఓరియంటల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్, తిరుపతి, రిఫరెన్స్ నెం. 1378.
14. బహుజనపల్లి సీతారామాచార్యులు - 'వైకృత దీపిక' - మీనాక్షీ విలాస ముద్రాక్షరశాల, మద్రాసు, 1900.
15. మారేపల్లి రామచంద్ర కవి - 'నన్నయ నుడులు', కవితా సమితి, విశాఖపట్నం 1967.
—విశాఖపట్టణ కవితా సమితి తమ గ్రంథావళిలో 25 వ ప్రచురణగా ఈ గ్రంథాన్ని 1967 లో ముద్రింపించారు. వ్రాత ప్రతుల మహారణ్యాన్ని ఛేదించి గ్రంథాన్ని తయారుచేసిన ఘనత పురిపండా అప్పలస్వామికి దక్కుతుంది. ముద్రించటానికి తెన్నేటి విశ్వనాథం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు ధన సహాయం చేశారు.
16. 'నన్నయ నుడులు' రామచంద్ర శాస్త్రి జైల్లో వున్న కాలంలో రాశాడు. 1951 లో దీన్నే 'నుడికడలి' అనే పేర ప్రెస్ కాపీ సిద్ధం చేయటానికి అనకాపల్లికి వెళ్తూ రచయిత ఉయ్యూరులో మరణించాడు. ఆపైన 'నాటి నుడుల' భాగము 'కళపడాఘాటు'లో దొంగలపాలై, 'చెయ్యి పోడలు' మాత్రం తెలుగువారికి దక్కింది.
17. తూము రామదాసు - 'ఆంధ్ర పదనిదానము' - భవానీ ముద్రణాలయం, కాకతీయ గ్రంథమాల, 1930.
18. ఈ నిఘంటువును పూర్తిచేసి తృతీయ కాండను సంస్కరించి టీక రాయనారంభించిన కవి చనిపోవటంవల్ల, మూడవ కాండ సంస్కరణం శేషాద్రి రమణ కవులే చేశారు.
19. ఆదిభట్ట నారాయణదాసు - 'సీమ పలుకు వహి' - సాయిబాబా పవర్ ప్రెస్, విజయనగరము-2, 1967.
20. నిఘంటువులో అకారము మొదలుకొని కంది, కందు వరకు మాత్రమే ముద్రింపబడ్డాయి. తరువాతి పదజాలమంతా విజయనగరంలోనే వున్నట్లూ, నేటి వరకూ లభ్యం కానట్టూ 'దాస భారతి' ప్రచురణ కర్త కర్రా ఈశ్వరరావు (గుంటూరు) తెల్పాడు.
21. ముసునూరి వెంకటశాస్త్రి - 'ఆంధ్ర నామ సర్వస్వము', అనంతా ప్రెస్, రాజమండ్రి, 1971.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మూడవ భాగం

అచ్చతెలుగు కృతుల భాషా సాహిత్య విశేషాలు

1. వేదం వేంకటరాయశాస్త్రి - గణపవరపు వేంకట కవి రాసిన 'ప్రబంధ రాజ వేంకటేశ్వర విజయవిలాసము'కు రాసిన 'ఉపోద్ఘాతం' - పు. XIX నుండి XXXVII.
2. ఆదిభట్ల నారాయణదాసు - 'నా యెఱుక'.
3. తిరుపతి వేంకట కవుల కవితా వైభవము - పుట 20 - యువభారతి ప్రచురణ.
4. వేలూరి శివరామశాస్త్రి - 'గుంటూరు కాలేజీ శతావధానము' పు-6.
5. పై - పుట 16, 17.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అచ్చ తెలుగు కృతుల పట్టిక

1. అచ్చ తెలుగు అభిజ్ఞాన శాకుంతలము — దాసు శ్రీరాములు పంతులు
2. ,, ఋతుసంహారము —చింతపల్లి రామకృష్ణశాస్త్రి
   ఆంధ్రగ్రంథమాల, మద్రాసు
   (ప్రభవ చైత్రము)
3. ,, కుబ్జాకృష్ణవిలాసము —నల్లం తిఘళ్ చక్రవర్తుల లక్ష్మీ
   నరసింహాచార్యులు
   సరస్వతీ పవర్ ప్రెస్
   రాజమండ్రి (1953)
4. ,, పలుకుబడి —ఆదిభట్ట నారాయణదాసు
   సుజనరంజనీ ముద్రాశాల
   కాకినాడ, (1929)
5. ,, పార్వతీ పరిణయము —గురజాడ పూర్ణచంద్రకవి
   ది ఓరియంటల్ పవర్ ప్రెస్
   తెనాలి (1939)
6. ,, భాగవతము —అల్లమరాజు రామకృష్ణకవి
7. ,, భారవి —తిరుమామిడి రామస్వామి
   ఆంధ్ర సాహిత్యపరిషత్తు
   కాకినాడ. Ref 21/20
8. ,, మెచ్చుల పచ్చముచ్చిలి —నారు నాగనార్యుడు
   శ్రీ లలితాప్రింటర్స్,
   కడప (1961)
9. ,, రామాయణము —కూచిమంచి తిమ్మకవి
   వావిళ్ళ రామస్వామి శాస్త్రులు
   అండ్ సన్స్ మద్రాసు (1920)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10. అచ్చాంధ్ర నిర్గద్య నిరోష్ఠ్య సారంగధర చరిత్రము — దేవులపల్లి నృసింహశాస్త్రి
సుజనరంజనీ ముద్రాక్షరశాల
కాకినాడ, (1898)

11. అచ్చాంధ్ర నిరోష్ఠ్యనిర్గద్య దాశరథి చరిత్రము — అబ్బరాజు హనుమంతరాయశర్మ
పాకయాజి,
ఆంధ్ర గ్రంథాలయ ముద్రాలయము, బెజవాడ, (1927)

12. అచ్చాంధ్ర నిరోష్ఠ్య నిర్గద్య నృగ చరిత్రము ,,

13. ఆంధ్రనామ శేషము — అడిదము సూరకవి,
వావిళ్ళ ప్రెస్, మద్రాసు (1966)

14. ఆంధ్రనామ సర్వస్వము — ముసునూరి వెంకట శాస్త్రి,
అవంతీ ప్రెస్, రాజమండ్రి,
(1971)

15. ఆంధ్రనామ సంగ్రహము — పైడిపాటి లక్ష్మణ కవి,
వావిళ్ళ ప్రచురణము, (1966)

16. ఆంధ్ర పద నిదానము — తూము రామదాసు,
భవానీ ముద్రణాలయం,
కాకతీయ గ్రంథమాల, (1930)

17. ఆంధ్ర పద పారిజాతము — ఓగిరాల జగన్నాథ కవి -
గురజాడ శ్రీరామమూర్తి
శారదా నిలయముద్రాక్షర శాల
మద్రాసు, (1888)

18. ఆంధ్ర భాషార్ణవము — కోటి వెంకనార్యుడు,
వావిళ్ళ ప్రచురణ, మద్రాసు,
(1931)

19. ఆనందోదయము — శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
శ్రీకలావతీ ముద్రాక్షరశాల,
రాజమండ్రి, (1902)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

20.	ఉమర్ ఖైయాము రుబాయతు	—ఆదిభట్టనారాయణ దాసు
21.	ఊరడింపు, వేడికోలు, మంతనము (ఖండికలు)	—తి. వ. నారాయణ స్వామి ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికలు
22.	ఎఱుకువ - మఱుకువ	—పోతా ప్రగ్గడ కృష్ణమూర్తి శ్రీగాయత్రీ ప్రెస్, శ్రీకాకుళం (1948)
23.	కళావతీ పరిణయము	—జయంతి భావనారాయణ వైజయంతీ ముద్రాక్షరశాల, చెన్నపురి, (1900)
24.	కంస విజయము	—పాటిబండ పురుషోత్తమ కవి
25.	గౌరమ్మ పెండ్లి	—ఆదిభట్ట నారాయణదాసు కన్యకా పరమేశ్వరీ ముద్రాక్షర శాల విజయనగరము, (1940)
26.	చక్కట్లదండ	—దాసు శ్రీరాములు పంతులు వాణీ ముద్రాక్షర శాల ఏలూరు (1895)
27.	చిలువ పడిగె రాతేని చరితము	—మరింగంటి వేంకట నృసింహాచార్యులు. Ref. R. 672, SVORI తిరుపతి.
28.	చిఱుత వజీరు శతకము	—పూసపాటి వీరపరాజు.
29.	చౌడప్ప సీసములు	—కవి చౌడప్ప. Bulletin G.O.M.L., మద్రాసు (1950) Vol. III-2.
30.	జేజేల మేలువాని యింపునిట్ట	—పోతాప్రగ్గడ కృష్ణమూర్తి. సుజన రంజనీ ముద్రాక్షరశాల, రాజమండ్రి (1945)
31.	తరిదాలుపు దళసరి	—పోతా ప్రగ్గడ కృష్ణమూర్తి, నూతన ముద్రాక్షరశాల, బొబ్బిలి (1939)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

32. తల్లి విన్కి —ఆదిభట్ల నారాయణదాసు, దాస భారతీ ప్రచురణ-4, (1975).

33. త్రిశిర గిరీశ శతకము —మురుగేశం పిళ్ళై వదగరై.

34. తింత్రిణీ గర్త పుర పట్టాభిరామ శతకము —కానుకొలను నాయనప్ప.

35. తెలుగు పొలుపు —నిడదవోలు వెంకటరావు - నాగార్జున ప్రింటింగ్ వర్క్స్, హైద్రాబాదు. (1959)

36. దమయంతీ కల్యాణము —వేంకట రామకృష్ణ కవులు.

37. దేశ్యనామార్థ కోశము —రామాయణం కృష్ణయామాత్యుడు. సకల విద్యాభి వర్ధినీ, విశాఖ పట్టణము, (1897)

38. దేశి పద నిఘంటువు —Ref. No. D 1378. SVORI తిరుపతి.

39. నన్నయ్య నుడులు —మారేపల్లి రామచంద్రకవి కవితాసమితి, విశాఖపట్నం, (1967)

40. నవరస తరంగిణి —ఆదిభట్ల నారాయణదాసు

41. నిరోష్ఠ్య నిర్వచన శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానము —పోకూరి కాశీపతి శ్రీలక్ష్మీముద్రాక్షరశాల, గద్వాల సంస్థానము. (1930)

42. నీలాసుందరీ పరిణయము —కూచిమంచి తిమ్మకవి. వావిళ్ళ ప్రచురణము మద్రాసు. (1958)

43. నూఱుగంటి —ఆదిభట్ల నారాయణదాసు వెల్కం ప్రెస్ ప్రైవేటులిమిటెడ్ గుంటూరు-2. (1976)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

44. ప్రాఁదెనుఁగు కమ్మ —గిడుగు రామమూర్తి పంతులు

45. భక్త వినతి —గడ్డం రామదాసు

46. భళిర కరివేల్పు శతకము —వైదరసు అప్పన్నకవి.
GOML Ref. 7/D 1489
మద్రాసు.

47. మడ్డుకత —మంగిపూడి వెంకటశర్మ
ఆంధ్రపత్రికా ముద్రణాలయము
మద్రాసు (1938)

48. మనువు పుట్టువు —నారు నాగనార్యుడు
అజంతా ప్రింటర్స్.
కడప (1966)

49. మేల్నుడి కడలి —మారేపల్లి రామచంద్రశాస్త్రి
ఆనంద ప్రెస్,
మద్రాసు, (16-10-1945)

50. మొక్కుబడి —ఆదిభట్ట నారాయణదాసు
వేదవ్యాస ముద్రాక్షరశాల
విజయనగరము, (1929)

51. యయాతి చరిత్రము —పొన్నెకంటి తెలగన్న
వావిళ్ళ ప్రచురణము
మద్రాసు (1966)

52. రసికజన మనోరంజనము —కందుకూరి వీరేశలింగం పంతులు
హితకారిణీ సమాజము
రాజమండ్రి. (1950)

53. రామకత —నారు నాగనార్యుడు
శ్రీ బాలాజీ ప్రెస్,
చిత్తూరు. (1972)

54. లక్ష్మీనారాయణీయము —కొత్త లక్ష్మీనారాయణశాస్త్రి
శ్రీ సకలానంద ముద్రాక్షరశాల
కడప, కాకినాడ. తా॥ (1907)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

55. వన్నెలవాక —పోతాప్రగ్గడ కృష్ణమూర్తి
నూతన ముద్రాక్షర మాల
బొబ్బిలి. (1940)

56. వ్యాసపీఠము —ఆదిభట్ల నారాయణదాసు
దాసభారతీ ప్రచురణ-3. (1974)

57. విశేషాంధ్రము —చత్రాతి లక్ష్మీనరసకవి

58. వెన్నుని వేయిపేర్ల వినకరి —ఆదిభట్ల నారాయణదాసు
సిటీ ప్రీమియర్ ప్రెస్,
విజయనగరము. (1927)

59. వెన్నెల పెండ్లి —నారు నాగనార్యుడు
శ్రీ బాలాజీ ప్రెస్,
చిత్తూరు. (1971)

60. వేల్పు —వట్టెము పాపకవి

61. వేల్పుమాట —ఆదిభట్ల నారాయణదాసు
శ్రీవేదవ్యాస ముద్రాక్షర శాల
విజయనగరము. (1929)

62. వేల్పుపంద —ఆదిభట్ల నారాయణదాసు
శ్రీ విద్యా ముద్రణాలయము,
విజయనగరము. (1935)

63. వేంకటేశ్వర శతకము —మణిమణిహారి గోపాలసూరి

64. వైకృత దీపిక —బహుజనపల్లి సీతారామాచార్యులు
మీనాక్షీ విలాస ముద్రాక్షర శాల,
మద్రాసు. (1900)

65. శకుంతల —నారు నాగనార్యుడు
శ్రీ వేంకటేశ్వర ముద్రాక్షర శాల
చిత్తూరు, (1971)

66. శ్రీ వేంకటేశ్వరాంధ్రము —గణపవరపు వేంకట కవి
సుజనరంజనీ ప్రెస్
కాకినాడ. (1898)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

67. శుద్ధాంధ్రోత్తర రామాయణము —కందుకూరి వీరేశలింగం పంతులు
హితకారిణీ సమాజము,
రాజమండ్రి. (1950)

68. శుద్ధాంధ్ర ఋతు సంహారము —ఆకుండి వ్యాసమూర్తి
వివేక వర్ధనీ ప్రెస్,
రాజమండ్రి. (1897)

69. శుద్ధాంధ్ర నిర్వచన చంద్రహాస చరిత్రము —శలపాక వెంకట సూర్యప్రకాశ ప్రధాని
Ref. No. కా. 180 A.S.P.
హైద్రాబాదు,

70. శుద్ధాంధ్ర నిర్వచన రుక్మిణీ పరిణయము —వైఖరి సుందర రామయ్య
వేదం అండ్ కంపెని
మద్రాసు. (1915)

71. శుద్ధాంధ్ర నిర్వచన శతకంఠ రామాయణము —రాళ్ళబండి నాగభూషణం,
వెంకటప్పయ్య (1925)

72. శుద్ధాంధ్ర నిర్వచన సత్యావివాహము—జంగా హనుమయ్య చౌదరి
ఆంధ్ర గ్రంథాలయ
ముద్రాక్షరశాల
బెజవాడ (1925)

73. శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్గద్య కేకయ రాజ నందన చరిత్రము —నల్లంతిఘళ్ చక్రవర్తుల వేంకట లక్ష్మీనరసింహా చార్యులు

74. శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన కుశ చరిత్రము —మచ్చ వేంకట కవి
శ్రీ మత్సరస్వతీ నిలయము
ముద్రాక్షర శాల
నెల్లూరు (1893)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

75. శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచన నైషధము —కందుకూరి వీరేశలింగం పంతులు హితకారిణీసమాజము రాజమండ్రి. (1950)

76. శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిరూష్మ నిర్వచనైకాదశాక్షరి శాకుంతలము —శ్రీపాద కృష్ణమూర్తి శ్రీ లలితా ముద్రాక్షరశాల రాజమండ్రి (1936)

77. శుద్ధాంధ్ర నిరోష్ఠ్యయుగగీత —ధనకుధరం రామానుజాచార్యులు

78. శుద్ధాంధ్ర నిరోష్ఠ్య సీతా కల్యాణము —మరింగంటి సింగరాచార్యులు Ref. No. R 672, S.V.O.R.I. తిరుపతి.

79. శుద్ధాంధ్ర భారత సంగ్రహము —కందుకూరి వీరేశలింగం పంతులు హితకారిణీ సమాజము రాజమండ్రి. (1950)

80. శుద్ధాంధ్ర భారత సంగ్రహము (వచన కావ్యము) —బి. సుబ్బారాయుడు శెట్టి.

81. శుద్ధాంధ్ర మేఘ సందేశము —అడవి సాంబశివరావు. ప్రబోధినీ ముద్రాక్షర శాల. దుగ్గిరాల. (1912)

82. శుద్ధాంధ్ర రామాయణము —అడిదము బాలభాస్కరకవి.

83. శుద్ధాంధ్ర రామాయణ సంగ్రహము —నల్లంతిఘళ్ చక్రవర్తులురంయాల లక్ష్మీనరసింహాచార్యులు.

84. శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము —రామవరపు గవర్రాజు, చంద్రికా ముద్రాక్షరశాల. గుంటూరు. (1920)

85. శృంగార శాకుంతలము —కేశిరాజు సీతారామయ్య ముముక్షువు ముద్రణాలయము, ఏలూరు. (1959)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

86. సత్యవిజయము —అయ్యనకోట పార్థసారథి సెట్టి, ఫ్రీడం ప్రెస్, మద్రాసు -21 (1968)

87. సర్వ మధురము —ములుగు పాపయారాధ్యుడు, శైవ ప్రచారిణీ ముద్రాక్షర శాల వరంగల్ (శా.శ. 1846)

88. సాంబ నిఘంటువు —కస్తూరి రంగ కవి వావిళ్ళ ప్రచురణము. మద్రాసు (1966)

89. సీమ పలుకు వహి —ఆది భట్ట నారాయణ దాసు సాయిపవర్ ప్రెస్. విజయనగరము (1967)

90. సుపాణినీ పరిణయము —సంబరాత్రామచంద్ర కవి.

91. సుమతి —గోపిశెట్టి రామచంద్ర నాయుడు, ఆనంద ముద్రాక్షర శాల చెన్నపురి. (1907)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంప్రదించిన గ్రంథాలు.

1. అప్పకవీయము —కాకునూరి అప్పకవి
2. ఆచార్య సూక్తి ముక్తావళి —నంబూరి కేశవాచార్య
3. ఆదిభట్ట నారాయణదాస చరిత్రము —M. V. R. కృష్ణశర్మ
4. ఆంధ్ర కవి సప్తశతి —బులుసు వేంకట రమణయ్య
5. ఆంధ్ర కవుల చరిత్రము (1, 2, 3, భాగాలు) —కందుకూరి వీరేశలింగంపంతులు
6. ఆంధ్ర భాషాభూషణము —మూల ఘటిక కేతన
7. ఆంధ్ర రచయితలు —మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి
8. ఆంధ్ర వాఙ్మయ సూచిక —కాశీనాధుని నాగేశ్వరరావుపంతులు
9. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము —కె. వి. లక్ష్మణరావు పంతులు
10. ఆంధ్ర శబ్ద చింతామణి —నన్నయ భట్టారకుడు
11. ఆంధ్ర హరికథా వాఙ్మయము —వి. సీతారామాంజనేయ భాగవతార్
12. ఆంధ్రుల చరిత్ర సంస్కృతి —ఖండవల్లి సోదరులు
13. ఆంధ్రుల సాంఘిక చరిత్ర —సురవరం ప్రతాపరెడ్డి
14. ఉత్తర రామాయణము —కంకంటి పాపరాజు
15. కవిగారి మనుగడ —జయంతి సుబ్బారావు
16. కవి జన రంజనము —అడిదము సూరకవి
17. కవి సంశయ విచ్ఛేదము —అడిదము సూరకవి
18. కావ్యాలంకార చూడామణి —విన్నకోట పెద్దన
19. కుమార సంభవమ్ —కాళిదాసు,
20. కుమార సంభవము —నన్నెచోడ కవిరాజు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

21. కందుకూరి వీరేశలింగ కృతగ్రంథ ములు (6వ సంపుటము) —కందుకూరి వీరేశలింగం పంతులు
22. ఖుతుబ్షాహీ సుల్తానులు ఆంధ్ర సంస్కృతి —బి. రామరాజు
23. గుంటూరు కాలేజీ శతావధానము —వేలూరి శివరామశాస్త్రి
24. తిరుపతి వేంకట కవుల కవితా వైభవము —యువ భారతి
25. దశరథ రాజనందన చరిత్రము —మరింగంటి సింగరాచార్యులు
26. దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయము —నిడుదవోలు వెంకటరావు
27. దువ్వూర వెంకటరమణ శాస్త్రి స్వీయ చరిత్రము —దువ్వూరి వెంకట రమణ శాస్త్రి
28. నవ్యాంధ్ర సాహిత్య వీథులు —కురుగంటి సీతారామ భట్టాచార్య
29. నా యెఱుక —ఆదిభట్ల నారాయణదాసు
30. నా వాఙ్మయ మిత్రులు —వేకుమళ్ళ కామేశ్వరరావు
31. నిర్వచనోత్తర రామాయణము —తిక్కన సోమయాజి
32. ప్రబంధ పాత్రలు —కేశవ పంతుల నరసింహ శాస్త్రి
33. ప్రభావతీ ప్రద్యుమ్నము —పింగళి సూర కవి
34. పారిజాతాపహరణము —నంది తిమ్మన
35. బాల వ్యాకరణము —చిన్నయ సూరి
36. భాషాచారిత్రక వ్యాసములు —తూమాటి దొణప్ప
37. భాషా పాఠములు —విష్ణుభొట్ల సూర్యనారాయణ
38. మనపండితులు-కవులు-రచయితలు —కోవెల సంపత్కుమారాచార్య
39. మను చరిత్రము —అల్లసాని పెద్దన
40. మరుగున పడిన మాణిక్యాలు —బి. రామరాజు
41. మహమ్మదీయ యుగము —కె. వి. లక్ష్మణరావు పంతులు
42. మేఘ సందేశ —కాళిదాసు.
43. మేలు బంతి —ఆదిభట్ల నారాయణదాసు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

44. వ్యాస సూచికల సూచి —ఆం. ప్ర.సా. అకాడమీ ప్రచురణము
45. వ్యాస రాజి —జే. సూర్యనారాయణ
46. విజయనగర సంస్థానము-ఆంధ్ర వాఙ్మయ పోషణము —నిడదవోలు వెంకటరావు
47. శతక కవుల చరిత్రము —వంగూరి సుబ్బారావు
48. శ్రీమదాంధ్ర మహాభాగవతము —బమ్మెర పోతన
49. శ్రీమదాంధ్ర మహా భారతము —కవిత్రయము
50. సమగ్ర ఆంధ్ర సాహిత్యం —ఆరుద్ర
51. సాహిత్యోపన్యాసములు —ఆం. ప్ర. సా. అ. ప్రచురణలు
52. సారస్వత నీరాజనము —దాస భారతీ ప్రచురణము
53. స్వీయ చరిత్రము —కందుకూరి వీరేశలింగం పంతులు
54. సుకవి మనోరంజనము —కూచిమంచి వెంకటరాయలు.

పత్రికలు

1. అముద్రిత గ్రంథ చింతామణి సంచిక — 1-5-1893, 18-5-1898, అక్టోబరు 1898, మార్చి 1903, నవంబరు, డిసెంబరు 1909, జనవరి, ఫిబ్రవరి, మార్చి 1910.
2. ఆంధ్ర సాహిత్యపరిషత్పత్రిక. సంపు. 18-సంచిక 3, సంపు. 20-సంచిక 1,3, సంపు. 21 - సంచిక 2,6, సంపు. 23 - సంచిక 6, సంపు. 24 - సంచిక 1, సంపు. 26 - సంచిక 1,4,

   పుస్తక భాండాగారము 2,3 భాగములు 1913.
3. గోలకొండ కవుల సంచిక. 1934
4. జయంతి సంపుటం 1. సంచిక 4.
5. భారతి. అక్టోబర్ 1929, సెప్టెంబర్ 1942, మే 1962, మార్చి 1965, ఫిబ్రవరి, మే 1966, మార్చి 1968, ఏప్రెల్, జూన్ 1972, ఆగస్టు 1977.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. మహాకవి దాసు శ్రీరాములు శత జయంతి సంచిక ఏప్రిల్ 1975.

7. సాహితి. అక్టోబర్. 1963.

8. సాహిత్యోపన్యాసములు 8. (ఆం. ప్ర. సా. అ. ప్రచురణము)

9. నెలవంక— ఆంధ్ర సారస్వత పరిషత్ప్రాచ్య కళాశాల వార్షిక సంచిక 1977.

7923

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిచయం

కోయిల్ కందాడై వెంకట సుందరాచార్యులు

జననం : ఏప్రిల్ 4, 1937

విద్యార్హతలు : 1952 వరకు సంస్కృతాధ్యయనం
1957 విద్వాన్ (A) తిరుపతిలో
1970 ఎం. ఏ. (తెలుగు) ఉస్మానియా విశ్వవిద్యాలయం
1976 ఎం. ఫిల్. ,,
1978 పి. హెచ్‌డి. ,,

ఉద్యోగం : 1961 నుండి 1973 వరకు ప్రధాన తెలుగు పండిత పదవి ముఫీదుల్ అనాం హైస్కూలు, హైదరాబాదులో.
1973 నుండి ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల, హైదరాబాదులో తెలుగు ఉపన్యాసకులు.
1980 నుండి ఎం.ఫిల్, పి. హెచ్‌డి. విద్యార్థులకు మార్గదర్శకత్వం.

అభిరుచి : సంస్కృతాంధ్రాల్లో శాస్త్ర-సాహిత్యాల అధ్యయనం, అధ్యాపనం. సంస్కృతాంధ్రాల్లో వ్యాసరచన, ఉపన్యాసం.

రచనలు : అచ్చతెలుగు రామాయణంలో భాషావిశేషాలు.
అచ్చతెలుగు కృతులు - పరిశీలనం.
విభిన్న విషయాలపై వివిధ పత్రికల్లో, ఆకాశవాణిలో వ్యాసప్రసంగాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar